క. సైరంధ్రి వచ్చి నిన్నుం, బేరుకొనుచుఁ దేరు గడుప ♦ వెఱవరి వని నీ
సారథ్యంబునఁ బార్థుఁడు, పోరుల విజయంబు నొందె ♦ ము న్నని చెప్పెఁ. 132

ఉ. *చెప్పిన డెప్పరంబు దెగఁ ♦ జేసికొనం దలపోసి నిన్నుఁ దే
జెప్పి యన్నమాటబడిఁ ♦ జేసి యిటం జనుదెంచితిం బ్రియం
బొప్పఁగ నన్నుఁ జూచి తగ ♦ నుత్తరుసారథి వై తలిర్పు మీ
చొప్పున కొప్పవేనియును ♦ జూచెదు న న్నొక సైనదానిగఁ. 133

వ. అనిన నాతిం డట్ల యగుంగాత దీని కింత యేమిటి కని చానితోడ నుత్తరుఁ డున్న
చోటికిఁ సత్వరంబునం జనిన నతం డతనిం గని యి ట్లనియె. 134

చ. ఎఱుఁగుట గట్టువాలు వచి♦యిచ్చెను నిఁక ముసు నీవు కట్టికిఁ
నెఱి గలిగించినట్టిఁడవు ♦ నీరథ చోదకతఁ జయించి నే
డిఱి నతఁ డెల్ల చో ట్లపుడు ♦ డెప్పర మై యని నచ్చె నా కిటఁ
గొఱ వడనీక సాది వయి ♦ కూర్చుము నాకు జయంబు వేర్పడఁ. 135

తే. అని బృహన్నల యను రాడ♦తనయ నృత్త,గీతవాద్యవిచిత్రములఁ బృథ♦గ్విధనివుణత
కలదు గా నయ్య సంగ్రామ♦కార్యమంఁగ, గెలదె తే ర్మడ పెనుపాటి♦తెలివితేట. 136

వ. అనిన నుత్తరుండు వెండియు ని ట్లనియె. 137

క. కాని మ్మెంతటిదానికి, నై నం జాలుదువు నాకఁ ♦ నాడఁగఁ గా ది
ట్లే నెఱుఁగకున్నఁ జెప్పను, బూనుము రథ మెక్కి తారిగ♦ములఁ బట్టు మిఁకఁ. 138

వ. అని యం గుంతీసుతుండు కొంతవడి నట్టనిట్టాడియు నందలం చన కని తెచ్చి యిచ్చిన
కవచం బంది పుచ్చుకొని దానిం దలిచినవాఁడిపోలె మీఁది కెత్తిపట్టి నిట్టనట్టుగఁ
గాయంబునం గప్పకొనుటయు నెం దు న్నకన్యాజనం బెల్ల బిట్టు నవ్వ నప్పట్టున
నుత్తరుండు వెంబరవిత్తువలె నై నవాని చక్కటికిం జని దానిఁ జక్కఁ జేసి తాను
నెక్కఁ చక్కని బొందగంబు దొడి ధనుర్బాణపాణియై సింగంపుసిడంబునం డంబు
మీఱుతే రెక్కి సారథి నెక్కిం చి పృష్ఠానోన్ముఖుం డయ్యె నయ్యెడ నుత్తరాపరిభృతి
కన్యాజనం బా బృహన్నలం దిలకించి. 139

చ. కదనమునందు భీష్ముముఖ♦కౌరవయోధుల గండడంచి స
మ్ముదమును బొంది రావుటకు♦ముందఱ ముద్దులు మీఱఁగట్టుచున్

---

* ఒక్కసైనదానిగ = చచ్చినదానిగ అని భావము; ఇట రథిసారథిన్యాయము తిక్కనభారతములోఁ
దాఁటుమాఁటుపడినది; బృహన్నలకే రథికసారథ్యములు గలుగునట్లు వర్ణింపఁబడి యున్నది.

* మృదువులు సూక్ష్ములు మిసిమి ♦ మించిన వై చనువారిచీరలఁ
గొదుకక బొమ్మపొత్తికల♦కుం గొనిపె మ్మన నెమ్మి నవ్వుచుఁ. 140

క. నరుఁ డను నుత్తరుఁ డక్కుఱువరుల ననిఁ గెలిచి జయము ♦ వడసినయేనిఁ
బరికించి తెత్తుఁ బొత్తిక, లరుదారఁగ ననుచు నడపె ♦ నశ్వములు నొగిఁ. 141

వ. అట్లు కదలి చనుచున్న వారి వలగొని కన్యాజనంబును బ్రాహ్మణసమూహంబు నెదురుగా వచ్చి. 142

తే. నరునకుఁ ఖాండవం బేర్చు♦నాఁడు విజయ, మెట్లు గలిగించె నట్లు నేఁ ♦ డీరణమున
మనబృహన్నల రాజవృత్తినకుమిగుల, జయము గలిగించుఁ గావుతఁ♦బ్రియముదోఁప.

వ. అని దీవించి రంత భూమింజయుండు ధనంజయుం జూచి మనరథం బతిరయంబునం బోవని మ్మంతలోన నరుల నెల్ల నుఱుమాడి గోవులం దెచ్చెద ననిన నర్జునుండు నట్లు గావుత మని వారువంబులపగ్గంబులు నడలించి ధే యునిన నవి వాతవేగంబున నాకసం బొరయునవియుంబోలె బరీతనిలయపరిసరంబునకుం బ్రచుటయును. 144

ఉత్తరుఁడు కురుసేనం గని భయపడి పగచుట.

చ. చరణసముద్ధితాధికర♦జఃపటలంబు సమీరణాహతిఁ
ధరణితలంబు వీడి గగ♦నంబునకుం జని కూడి సాంద్ర మై
పరఁగ లతావితానములు ♦ పాదపముల్ కడుఁ జిక్కి నై యటఁ
హరునము వెంచుచుం దగ మ♦హావనమో యనఁ జేయుదానినిఁ. 145

చ. కరిఘటలుఁ రథంబులును ♦ గంకరలుఁ దురగంబులుఁ భటో
త్కరములు శింశుమారఝష♦కర్కటకాదులు మొత్తమై నిరం
తరమును సంచరింపఁగ ఘ♦నం బయి పొంగి మహారవంబునఁ
బరిపరి మోహయుసాగరము♦భంగి భయంకర మైనదానినిఁ. 146

క. గురుగాంగేయాంగమహీ, శ్వరముఖయోధాగ్రగణ్య♦సంరక్షిత మై
గురువులువాఁ డెమదానిఁ, గురుబలము జూచి వెఱచి ♦ కుతిలగుచుచుఁ. 147

వ. భయోద్విగ్నమానసుండై మేను గరుపాఱఁ దేరిపై ఱిచ్చపడి వెచ్చ నూర్చుచు వై రాటి కిరీటిం జూచి నుడిబడి తడబాటునం బడ ని ట్లనియె. 148

మ. రథనాగాశ్వభటధ్వజవ్రజసమా♦క్రాంతంబు నానావిధా
యుధసందోహకృళానుకీలకలితా♦త్యుగ్రం బుదగ్రావ
ప్రథితద్రోణకృపావగాతనయక♦ర్ణదోర్బాహ్లీకము
ఖ్యధనుర్వేదవిదగ్రిగణ్య మరిసై♦న్యం బెన్న సామాన్యమే. 149

* కొదుకు = సంకోచించు;

తే. వేల్పులకు నైన సీసేన♦విధముఁ జూడఁ, బిచ్చలించెను మన మన్నఁ ♦ బిన్న ననుఁ జెప్ప నేమిటి కిటు చూము♦చెమ్మట లయి, మేను గరుపాతి వడఁ కెసు♦మిసిమి సెడఁగ.

వ. ఇట్లు మాన్యత చెడం బలికి సామాన్యుండును మందుండు నగునుత్తరుండు తత్తఱం పడి ఛద్మవేషధారియు నసామాన్యుండు నగునవ్యసాచిసమీపంబునం బడి పరిపరి విధంబులఁ బరిదేవనంబు సేయుచు మతియు ని ట్లనియె. 151

మ. విను మాతండ్రి త్రిగర్తలం గెలువఁగా ♦ విచ్చేసె నిచ్చ వహా
ధిని యెల్ల గొలువంగ నింట నిడి నన్ ♦ దీండ్రించునొండొక్కఁడుఁ
ననుఁ గూడం గనరాఁడు కొండిక నొకం♦డ న్నేర్వ నాజిఁ మహా
స్త్రనిధుల్ శతుల్రులు వారిఁ దాఁకుటకు నే♦రం దేరు మల్లింపుమా. 152

వ. అనిన బృహన్నల యి ట్లనియె. 153

ఆర్జునుండుత్తరు నూరార్చి తాను రథికుఁ డగుట.

చ. భయమున దీనమూర్తి వయి ♦ బమ్మరిలం బడి తీవు శత్రుసం
చయ మది నూచి నవ్వుటకు ♦ సల్వెద విట్టులు దిట్ట వోవుఁ
దెయిదము చాలుఁ జాలు నిటు ♦ సెల్లదు వుల్లసిలంగఁబోకు మే
మియుఁ దెగి నేయ రింతకు న♦మిత్రులు నేత్రము త్రిప్ప రిద్దిన్. 154

మత్తకోకిలము. స్త్రీలచెంగటఁ బొరుపోక్తులు ♦ చెప్పి యిప్పుడు న న్నిం
దోలు మశ్వములఁ రయమ్మునఁ ♦ దోడుగ మ్మని వేఁడి నీ
వేల యిట్లు వడంకుచుంటివి ♦ గృధ్ర మామిషఖండముఁ
బోలె నాల నరుల్ గహించిరి ♦ పొడ్చి గెల్చెము వారలఁ. 155

ఆ. పౌరుషంబు లాడి ♦ పఱతెంచి నీ విట్లు, పగఱ గనినమాత్ర ♦ భయము గదురఁ
బసి మరల్ప కిట్లు ♦ పఱచిన నాంఱను, నగుదు రపయశంబు ♦ నగును దాన. 156

తే. ఈవు సైరంధ్రియును నన్ను ♦ నేర్చరింపఁ, దేరుగడవుట కికొని ♦ తెగువ వచ్చి
పగఱ గెలువక నే నెట్లు ♦ మగుడ నేఁతు, నుండు మొక్కింతతడవు తి♦రుండ మగుచు. 157

వ. అనిన నుత్తరుండును. 158

ఉ.*ధనముఁ గోధనముఁ హరించుకొని ప్ర♦త్యర్థుల్ ప్రయాణంబు చే
సినను జేయఁగ నిమ్ము కొమ్మలు ననుఁ ♦ జిక్కొట్టుచుం జూచి న
న్వినను నవ్వఁగనిమ్ము కిమ్మి నమరో♦ర్విం బర్వసీసేనతో
ననిఁ నేయఁ సమకట్టఁ జాలఁ జని ప్రా♦ణాపాయముం బొసెదన్. 159

* చిక్కొట్టు = చీచీ యనుట.

తే. అనుచు మానాభిమానము ♦ లాయుధములు,శరశరాసనములు విడి ♦ సరభసమున
దేరిపై నుండి ధరణికి ♦ దిగ్గ నుతికి,పఱచె నిలువారి వట్టి ద♦ర్పంబు మెట్టి. 160

వ. అట్లు పఱచుటయు ఫాల్గునుం డెలుం గెత్తి పిలుచుచు. 161

ఆ. ఓతి్రయునకు నిట్లు ♦ చన దాలమునఁ బలా,యనముసేఁతికంటెఁ ♦ బ్రాణములను
విసుట శ్రేయ మనుచు ♦ నుడివిరి పెద్దలు, నిలుము నిలుము మాట♦తెత్తియ వినుము. 162

వ. అని తాను నరదంబు డిగ్గ నుతికి దీ్ఘ వేణీభరంబును ధనశాంబరయుగళంబును జలింపఁ
బఱచువాని ననుసరించి పఱవం జొచ్చె నాసమయంబున గౌరవసేనావారం బా
బృహన్నలం దిలకించి. 163

సీ. నివుఱు గప్పిన నాస్య♦నిష్పతెఱుంగున, నరయ నౌ నిది వేష ♦ మగునె యేమొ
మగపోడిమియుఁ గాదు ♦ మగువతయునుం గాదు, ద్వివిధమై యిమ్మూర్తి♦తేజిల్లుఁ
బేడిరూ పిది చూడఁ ♦ గీడిసారూప్యము, శ్రీంది యున్న ది దేమి♦చిత్ర మొక్కొ
తలయుఁగంరము భుజం♦బులునడతయును నరుఁ,బుడికివుచ్చుకొనిన♦ట్లడరుచుండె

తే, సురలలో నింద్రునిం బోలి ♦ నరులలోన,నరుఁడొకఁడమేటిమతియొక్క♦నరుఁడయోగి
యొంటి నిటు లోట దక్కి మ♦హోన్నత మగు,కౌరవాధీనిఁ దాఁకఁ ♦ జేరఁగలఁడె. 164

ఉ. నిన్న సుశర్మ దక్కినవు♦నేలను గోవుల ద్రోలఁ బోలిలో
నున్నజనం బటం జనఁగ ♦ నుండిన వాఁ డొకఁ డుత్తరుండు లో
నెన్నిక బాలభావమున ♦ ని ట్లితనిం గొని వచ్చి భీరుఁ డై
వెన్నిడి పాఱుచుఁ నరుఁడు ♦ వెక్కొని పట్టెను నిక్క మింతయుఁ. 165

వ. అని పలువురు పలుదెఱంగులం బలుకుచున్నసమయంబు ధనంజయుం డెయిది
నూఱడగులలోనం గూడముట్టి కేశపాశంబునం బట్టిన నుత్తరుం డార్తుం డై పరిదేవ
నంబు నేయుచుఁ గృపణంబుగా ని ట్లనియె. 166

ఉ. ఓసి బృహన్నలా! ప్రతికి♦యుండిన భద్రము లొందవచ్చు నఁ
బాస మనంబునం దిడి కృ♦పామతి వై నను వీడివుచ్చు మీ
దోసిలి యొగ్గి మ్రొక్కెదను ♦ దొడ్డతనం బతి పాణిదానముఁ
జేసినపుణ్యము బడయఁ ♦ జెల్లెడి నీ కని వేఁడి వెండియుఁ. 167

తే. కనకనిష్క శతంబును ♦ గనకరథము, గనకబద్ధవై దూర్యాష్ట♦కమును మతియు
మత్తమాతంగదశకంబు ♦ నిత్తు నీకుఁ, బుడమి ప్రతికింపుమీ నన్ను ♦ విడిచివుచ్చి. 168

వ. అని నష్టచేతస్కుండై యనేకవిధదీనాలాపంబు లాడుచున్నవానిం బట్టి బలాత్కా
రంబునం దేరుకడకుం దొడికొనిపోయి సవ్యసాచి సాంత్వనపూర్వంబుగా ని ట్లనియె.

చ. వెఱవకు మయ్య! నీ వరుల♦వేఁడిమి కోడి దురం బొనర్పఁగా
నతిముఖిఁ గాంచితేని విను ♦ మాహవదోహల మేర్పడంగ నే
మతిమఱి శత్రుసైన్యముల ♦ మార్కొని పోరెద లెమ్ము నీ వికన్
బఱపుము వారువమ్ములను ♦ భాజితకృత్యము పూని పూనికన్. 170

శా. మద్బాహాబలరక్షితుండ వగుచున్ ♦ మానొప్పి సారథ్యముల్
హృద్బోధంబునఁ జేయునీపయి నొకిం♦తే శత్రువాతంబు నే
తద్బాధావమందు సోక దనుచున్ ♦ ధైర్యంబునం బొంది సు
పద్బంధుఁ బగుగోగణంబు మరలిం♦పం జూపు ముద్యన్మతిన్. 171

వ. అని పలికి కిరీటి వైరాటి నాశ్వాసించి భయపీడితుండును విచేష్టితుం డగువానిం బట్టి బలాత్కారంబుగ రథం బెక్కించి తాను నెక్కి శమీవృక్షాభిముఖంబుగాఁ జనుదెంచుటయు నంత నవిక్రియాపధరుం డగురథికుం జూచి కౌరవసేనావారంబు నివ్వెఱపడి యున్ననమయంబునం బొడకట్టును త్వాతంబు లవలోకించి భారద్వాజుం డెల్లరు వినఁ నిట్లనియె. 172

భీష్మద్రోణాదులు బృహన్నలం జూచి పరిభవించుట.

సీ. గులకఠాల్ గుమియుచు ♦ ఘోరవాతము వీచెఁ, గావిరి గ్రమ్మె నా♦కాశ మెల్ల
మేఘసంఘాతంబు ♦ మిగుల కూఁకొం బయ్యె, దిననాథబింబంబు ♦ దీప్తి దఱిఁగె
వివిధశస్త్రాస్త్రములో ♦ నెన జాజి వనుచుండె, వఱిగు లఱవఁ జొచ్చె ♦ వెఱపుదోప
గజము లశ్వమ్ములు ♦ కన్నీళ్లు విడిచెను, సిడములు దనుయంత ♦ చెదరు చుండె
తే, చీన ఘోరాహావం బగుఁ ♦ దెల్ల మెల్లఁ, మూఁకలుఁ మొగ్గరంబుఁ ♦ మొనసియుండుఁ
డాల రథీంద్రుఁ డినుఁ గానఁ♦డేల డాఁప, ననుచు దేవవ్రతునిఁ జూచి♦యనియెనిట్లు.

మ. ప్లవగాధీశ్వరకేతనుం డితఁడు క్లీ♦బం బైనవేషంబునన్
భువిఁ బొల్పొందుచు నుండె నేఁ డరయ నీ♦భూరిప్రభావుండు భూ
ధవునిఁ గెల్చి మరల్చు గోవులను వ♦త్తెంచి గావింపఁగాఁ
దవు నిం దెన్నఁడు వాని నోసఁ డెసురం ♦ దథ్యంబు వాక్కచ్చితిన్. 174

వ. మఱియును. 175

చ. *నరపతి భోనివాఁడు రణ♦నూరుఁడు ధీరుఁడు నీఁ డసన్నురా
సురు లని కెత్తి వచ్చినను ♦ జుల్కన నల్కఁ నెదిర్చి పోరెఱుఁ
బురహరుఁ డీతనిం గరుణఁ ♦ బ్రోచె వనంబుల డస్సి వచ్చె నీ
నరుఁ డెదిరించి నొంచు నిట ♦ నల్వుర నాలుగునారనంబులన్. 176

* ప్రాభృతకృత్యము = సారథ్యము.

క. నావుడుఁ గర్ణుం డి ట్లను, నీ వెప్పుడు విజయుగుణము ♦ లెఱిఁగించుచు మ
మ్మీవరునఁ దెగడుచుందువు, నీవలఁ మాకు వచ్చు ♦ నెగు లెల్లపుడుఁ. 177

ఁ. విప్రవర్య! తెలియ ♦ వివరింపవయ్య నా,కన్న రాజరాజు♦కన్న నెన్న
నాతఁ డేమిట ఘనుఁ ♦ డగు ననునంత ను,యోధనుండు వలికె ♦ నుద్ధతుఁ డయి.

ఆ. ండనిమ్ము దాని ♦ నోకర్ణ యీవచ్చు,నట్టివాఁడు పార్థు ♦ డగునయేని
మనకుఁ బబ్బమట్టి దనఁ దగుం గాదె వా, రరుగ వలదె మరల ♦ నడవులకును- 179

క. అటు గా కొకమేడియ యగు,నటు లైనఁ సునిశితంబు ♦ లగువిశిఖములఁ
బటుశక్తి నేసి నేలం, దటుకున శయనింపఁ జేసి ♦ తనరెద నాజిఁ. 180

వ. అనిన విని భీష్మద్రోణకృపాశ్వత్థామ లాలె మ్మని వానిపౌరుషం బభినందించునట్టు
లై రట్టియెడ విచ్చుఁడు జమ్మిం శేరవచ్చి మత్స్యరాజనందనుం గాంచి యిట్లనియె.

ఉ. నావచనమ్ము నమ్ముము రథమ్ము రథ్యములఁ వహింపు మీఁ
జీవమెయిం బడల్పుడఁగఁ ♦ జేసెద నీరివుసైన్య మిట్టినా
కై వడికిఁ సమర్థులు ♦ గావు త్వదీయము లైనశస్త్రముల్
గావున సన్యముల్ గొనఁ ద♦లంచితిఁ జెప్పెద నాలకింపుమీ. 182

ఉత్తరుం బుచ్చి బృహన్నల జమ్మినుండి గాండివంబు గొనుట.

శా. ఈచె ట్టిక్కు ము పాండునందనులు ము ♦ న్నిం దెల్లకోదండనా
రాచంబుల్ కవచంబులుఁ ధనువులుఁ ♦ రథీంపఁగాఁ బెట్టి న
త్యాచారం బొనరింప నేగిరి కుమా♦రా! వింటె యందుఁ గుణ
ప్రాచుర్యంబున గాండివంబు మిగులఁ ♦ వర్ణింపఁగా నొప్పెడిఁ. 183

శా. వేలుం గోటులు నుండ మేటి యగున♦ద్వి ల్లల్లపార్థుండు దా
నాలంబందు ధరించి శాత్రవులఁ దూ♦టాడుఁ నిమేషార్ధమం
దేలా పెక్కులు నాదులావునకు న♦య్యిష్వాసమే పోలు భూ
పాలాత్మోద్భవ! దానిఁ దెచ్చి యిడు మీఁ ♦ బాతింతు నీవైరులఁ. 184

వ. అనిన నిరీక్షించి మహీక్షిన్నందనుండు కుంతీనందనుదిక్కు మొగం బై యి ట్లనియె.

చ. అకట! బృహన్నలా! నను నృ♦పాత్మజు మంత్రవిదుఁ వ్రతస్థునిఁ
వికృతశవంబు ముట్టు మని ♦ నీ వనుటల్ తగునే మనంబునఁ
నికృతి దలంచి తే మనుదు ♦ ని న్నెవరో యిటఁ గట్టి పీనుఁగుఁ
దికమక నొంద కేగి రని ♦ నే వినుచుంటిని దొంటినుండియుఁ. 186

వ. అని గర్వించి పలుకు భూమింజయున కాధనంజయుం డి ట్లనియె. 187

తే. అకటకట! నిన్ను మత్స్యవంశాభిజాతు, నిర్ధచారిత్రు శుచిగాత్రు ♦ నెఱిగియెఱిగి
యిట్టినిందుఁబనికి నే ♦ నేల పుత్తు, శవము గా దది శస్త్రాస్త్రచయము గాని. 189

వ. నీ విందు సందియంపడకు మనిన నతం డొండొడ శక్తుండు గాక తేరు డిగి భూరుహం బెక్కుటయు నక్కొంతేయుం డ త్రెత్తి యుత్తరుం జూచి యిట్లనియె.

తే. దింపుము నగాగ్రమునునుండి ♦ తెగువ నాయుధములకట్టడలింపుము♦తనిలియున్న
యట్టిపరివేష్టనము విప్ప♦మనుచుఁ దెలియఁ, నానతిచ్చుటయును విరాటాత్మజుండు. 190

ఉత్తరుఁడుగాఁగా నర్జునుఁడస్త్రాదుల నిరూపించి చెప్పుట.

చ. వెసకఁ శరంబులం బొదిసి ♦ వేష్టనపత్రము విచ్చి హెచ్చి పై
బెజిగెసుదివ్యతేజమున ♦ వెల్గుచు వ్యాళములట్లు లొప్పి పె
ల్లుఁగ నానరించుగాండివము ♦ లోనగునింములఁ జూచి చిత్తమం
దెఱుకఁ చెడంగ నుండి యొకఁయింతటిలోఁ బరికించి యిట్లనున్. 191

సీ. *శతకోటిసౌవర్ణ♦నుతబిందుయుతి మగు,నరచాప మొక్కఁ డే♦వ్వానియధిపుఁ
తనసీయకవచాతి♦దంశితము సుచార్మ్యమును సుగ్రీహము వేని♦ధనువో యిద్ది
కా చనసురగోప♦కములు వెన్నుఁ గల,మేటివి ల్లిది తాల్చు ♦ మేటి వేఁడొ
కార్తస్వరార్కవి♦గ్రహములు మూఁ డింకఁ, గల విది యెవ్వాని♦కార్ముకంబొ
తే, కనకశైలభనహాసీముల్ ♦ గలిగి మణిని,చిత్రిత మగువి ల్లిది వేని♦చేతియదియొ
నల్లనై పందిచెపులబా♦ణములు పదియు, నేను పులులును గలధను ♦ వేనియదియొ. 192

క. గురుభారసహము ఘనము, బరకాయవిభేదనాతి♦బలదక్షము నై
పరికింప భయప్రదమై, పరఁగుగదాదండ మిద్ది ♦ వట్టిదు నెవఁడో. 193

వ, మఱియు నిందు నాశీవిషసమస్పర్శంబులును బరకాయవిభేదనదక్షంబులును జంద్ర బింబార్ధదర్శనంబులును శిలాశితంబులు నగు నానావిధమార్గణంబులును నిశితనిస్త్రింశంబులును గఠోరకుఠారంబులును భిండివాలతోమరమునలముద్గరంబులులోనుగా ననేకవిధాయుధంబులు పెక్కులు గల వివి యన్నియుఁ బొండవులయం దెవ్వ రెవ్వ రే వేవి ధరింతురో చెప్ప మనిన నతం డతనికిట్లనియె. 194

సీ. వినుము చెప్పెద నన్ను ♦ మును నీ వడిగినట్టిఘనకార్ముకం బది ♦ గాండివంబు
శాత్రవజైత్రమై ♦ చనుదాని ధరియించు, నాఖండలాత్మజుం ♦ డనుదినంబు
నెల్లశత్రులు లొక్క♦మై త్తది యొకయెత్తు,గాఁ దలఁతురు త్రిలో♦కములయందు
దానిఁ గైకొని గెల్చె ♦ దైత్యదానవకోటి, నాకప్రయాణము♦నందు నరుఁడు

---

* మరగోపకము = ఆరుద్రపురుగు. కార్తస్వరము = బంగారము

లే, దాని వర్షసహస్రము ♦ దాల్చె బ్రహ్మ, వేయునేనూఱువర్షముల్ ♦ పాయ కాప
జాపతి గొనెఁ బంచాశీతిసమలు శక్రుఁడూనె సోమఁ డేనూఱేండ్లు ♦ వూనె నంత.

చ. *వరుణునకుం బ్రగమంబునను ♦ వచ్చెను వచ్చిన దాని నాతఁ డా
దరమున నూఱువర్షములు ♦ దాల్చి ధనంజయుచేతినుండి పెం
పిరవుగొనఁ ధనంజయున ♦ కిచ్చె నతండును నర్వదేనువ
త్సరములు దాల్చి పోల్చెదు ముదమ్మున నమ్మహనీయచాపముఁ. 196

వ. అని మఱియును. 197

సీ. †కనకరూపగ్రహం♦బును సుపార్శ్వం బైన,వి ల్లది భీముండు ♦ వేడ్కఁ దాల్చు
నింద్రగోపంబుల ♦ నెసఁగుకోదండరా,జముఁ బాండవాగ్రజుం ♦ డమరఁ దాల్చు
సూర్యబింబములతో ♦ సొంపొందునిష్వాస,ము ది సకులుఁడు ♦ ప్రియముమారఁ దాల్చు
శలభపంక్తులతోడ ♦ సొరుమీఱునశరా,సన మది సహదేవుఁ ♦ డొనరఁ దాల్చుఁ

తే, బంచశార్దూలలక్ష్మణ♦భ సమాన, మై వరాహాకర్ణ ము లగు♦నాశుగములఁ
బదిటినొకమూఁ వూన్వంగ♦నొదవునట్టి,మహితచాపమునకులుండు♦మఱియుఁదాల్చు.

ఆ. కాలదండమట్లు ♦ బ్రాలుచు రివ్వుకోటి, కాలమందు భీతి ♦ నావహిల్ల
నొనరుపంగఁ జాలు♦ఘనగదాదండముఁ, బూను భీముఁ డెప్పు ♦ భుజములందు.

వ. ‡మఱియు సర్పవిషోపమంబులును శీఘ్రగాములు నగుశిలీముఖంబులు బర్హిర్ముఖ
నందనుండును జంద్రబింబార్ధదర్శనంబులును రివ్వుర్రయుకరంబులు నగుపక్ష్వేడనం
బులు భీమసేనుండును హరిద్రవర్ణంబులుఁ హేమపుంఖంబులు నగుమార్గణంబులును
బాంచనఖకోశనిష్పీడ్యం బగునిస్త్రింశంబును సకులుండును భాస్వరాకారంబులును
జిత్రకిరీయోపేతంబులు నగుసంబకంబులును గోకోశనిష్పీడ్యం బగుకార్ముకంబును
సహదేవుండును నిశితంబులును ద్విసర్వంబులు నగుపృషత్కంబులును జిత్రకోశం బగు
నిస్త్రింశంబును యుధిష్ఠిరుండును ధరించి ప్రథనంబునం బ్రసిద్ధి కెక్కిరి. 200

క. నావుడు నుత్తరుఁ డిట్లను, నీవరశస్త్రాస్త్రములు మ♦హితయశు లగునా
దేవాంశభవులు పాండు,పుత్రావరవరసుతుల వనుట ♦ సంతస మయ్యెన్. 201

మ. తమశస్త్రాస్త్రము లిందుఁ బెట్టి త్రిజగ♦ద్వర్ణ్యప్రతాపప్రభూ
తమహోద్యోగులు వార లెందుఁ జనిరో ♦ స్వారాట్సుతుం డెట్టిరీ

---

* ధనంజయుఁడు = 1 అగ్ని 2 అర్జునుఁడు.

† ఇంద్రగోపము = నురగోపము, ఆర్ద్రపురుగు.

‡ ప్రక్ష్వేడనము = బాణము. పాంచనఖకోశము = పులితోలంతిత్తి. గోకోశము = ఆవుతోలంతిత్తి.

తి మెలంగం దగెనో యుధిష్ఠిరుఁ డెటుల్ ♦ దీపించునో భీముఁ డే
క్రమముం బూనునొ మాద్రిపుత్రు లెటు లి♦క్కాలంబు వేఁగింతురో. 203

ఆ. అకట మాయజూద ♦ మది వచ్చి రాజ్యంబు, వోవ వైభవంబు ♦ వోవ వారు
వనులఁ బడిన వారి ♦ వదలక చనియె ద్రుపదకుమారి యెట్లు ♦ పడునో యిపుడు.

క. అలమట దీర్పవె నాకుం, గలతేఱఁ గంతయును దెలియఁ ♦ గలిగితి వేనిఁ
దెలిపి బృహన్నల! యనుచుఁ, బలికెఁ నగుమోము దోప ♦ ఫాల్గునుఁడు దయఁ

అర్జునుం డుత్తరునకుఁ ద న్మెఱతింగించుట.

ఉ. †దాఁపటికం బిఁ కేల విను ♦ తథ్యము సెప్పెద నేన పార్థుఁడిఁ
భూపతిచెంతఁ గంకుఁ డనఁ ♦ బొల్చెనువాఁడు యుధిష్ఠిరుండు ఓ
సూపుఁడు భీముఁ డశ్వగుణ♦శోధకుఁడే నకులుండు గోపుఁడై
దీపితుఁ డైనవాఁడు సహ♦దేవుఁడు నాఁగ నెఱుంగు ముత్తరా. 205

క. సైరంధ్రి యగుచు ద్రుపద,జ్యోర్మణినిపుత్రి యెప్ప ♦ నలరుచు నుడిగం
బౌరమణికతఁ గాదే, ఘోరగతిం ద్రుంచెఁ గీచ♦కుల భీముఁ డటఁ. 206

వ. ‡అనిన సంశయాకులచిత్తుండై తత్తఱంపడి యుత్తరుఁ డత్తాపత్యున కిట్లనియె. 207

మత్తకోకిలము. నందియం బగు నాకు మిక్కిలి ♦ నవ్యసాచివి నీవయేఁ
విందుఁ జెప్పము వానికిం బది♦పే ళ్లగు న్వినియుంటి ము
న్నెందు వచ్చెనొ తేటతెల్లగ ♦ నెల్లవాని నెఱింగి నా
డెంద మెంతయు నంతసించుఁ గ♦డిందినమ్మిక నొందుచుఁ. 208

వ. అనిన నతం డతనిం గని యర్జునుండు ఫాల్గునుండు జిష్ణుండు కిరీటి శ్వేతవాహనుండు భీభత్సుండు విజయుండు కృష్ణుండు సవ్యసాచి ధనంజయుండు ననునివి మున్ను నీ విన్ననానామధేయంబులు గానోవు నీపేళ్లు వచ్చినవిధంబును వివరించెద నవహితుండ వగు మని మఱియును. 209

నీ. జనపదంబులు గెల్చి ♦ ధనమంది యుండుట, నను ధనంజయుఁ డని ♦ జనులు పిలుతు
రని శత్రువుల నెల్లఁ ♦ దునిమి జయముఁ గొన్న,కతన విజయుఁ డంచుఁ♦గలిగెఁబేరు
కలన శ్వేతాశ్వములో ♦ గలరథం బెక్కుట, శ్వేతవాహనుఁడు నాఁ ♦ జెప్పఁబడుదు
నుత్తరఫల్గునీ♦యుక్తకాలంబునఁ, బుట్టి ఫాల్గుననామ♦మునకు నైతి

తే. వానవుల నేయునాఁడు సు♦త్రామ మడలరి,నాతలం బెట్టి సూర్యాభ♦మై తలిర్చు
నట్టిమేటికిరీటి మెం♦డందుకతన, ననుఁ గిరీటి యటంచు భూ♦జనులు మఱియు.

† సూపుఁడు=వంటలవాఁడు. ‡ తాపత్యుఁడు=తపతిపంశియుఁ డగునర్జునుఁడు.

తే. కలన భీభత్సు మొనరించు♦కతన నింను, సందు భీభత్సుఁ డండు♪ న ♦ న్నున్మదీయ
గాండివము రెండుచేతులఁ♦గ్రాలఁ దివిచి, సమర మొనరించుట♣ సవ్య♦సాచి నైతి.

క. అమలినవర్ణము గలిగియు, నమలినకర్మమును గలిగి ♦ యలరెడుదానఁ
ర్జునాహ్వాయ, మమరించిరి నాకు విబుధు ♦ లమలవిచారా. 212

తే.*పాకశాసని నోట నే ♦ బగఱఁ గలనఁ, జెండఁ గలవాఁడ నగుట జి♦ష్ణుండ నైతి
బాల్యమున నల్పు గొని యాడు♦వాఁడ గానఁ, గృష్ణుఁ డనువేరుమాతండ్రి♦ప్రీతిఁ బెట్టె.

వ. అనినం జిత్తం బిగురొత్త నుత్తరుం డభినందనం బాచరించి మించినవేడ్క ని ట్లనియె.

ఉత్తరుం డర్జును నెఱింగి పారథ్యంబువఁ గృతనిశ్చయుం డగుట.

ఉ. స్వాగతమయ్య నీ కివుడు ♦ శత్రునిబర్హ్ణ చూడఁగంటి ని
స్సీగతిఁ బుణ్యలోకమున ♦ నేఁ జరితార్థుఁడ నైతి నాభయుం
బేగె మనంబునం బ్రియము ♦ మెచ్చె నెఱుంగక యేమొ పల్కి♣ నీ
కోగు ఘటిల్లఁ జేసితి న♦యో సయిరింప ననుగ్రహింపవే. 215

ఉ. భీతభయుండ నై యిపుడు ♦ వీరవరేణ్య! భవద్భుజంబునం
బ్రీతిమెయిఁ♣ హయంబులను ♦ బేరణ చేయఁగ నుంటి నన్ను నీ
వీతటి నెందుఁ బో మ్మనిన ♦ నే నిటె పోయెద జంకు డొంకు నా
చేతమునందుఁ జేడ్పడఁగఁ ♦ జేయవు చెప్పితిఁ జిత్తగింపుమీ. 216

చ. అనవుడు నర్జునుం డనియె ♦ నాత్మ పియమ్మునఁ బొందె నాకు నీ
వనునుడు లాలకించుట భ♦యం బది వీడుము నేఁడు గూడుని
య్యనియెడు నూడు లెల్లు వెగ ♦ డుండెడరో ననుఁ దాఁకి చూడు మో
జననుతనామ! శత్రుముల ♦ నంతనచేయుఁ ను న్బరంబునఁ. 217

క. స్వర్ణాలంకృత మగుచుఁ, వర్ణింప దగినయట్టి♦పరఖడ్గంబుఁ
నిర్ణయము చేసి చేకొని, తూర్ణంబుగ రమ్మ రిపులఁ ♦ గోలఁగ వలయుఁ. 218

వ. అనిన నుత్తరుండు సత్వరుండై తత్తదాయుధంబు లెల్ల నల్లనం గొని వచ్చుటయుం
గని ముచ్చటఁ బడి ధనంజయుండు భూమిఁజయుం జూచి యి ట్లనియె. 219

చ. నరవరనందనా! వినుము ♦ నానుడి నానుడి నాక వీక నే
దురమున శత్రులం దునిమి ♦ తోడ్కొని నచ్చెద నాల నెల్ల మ
ద్వరభుజవర్గ్యవృత్తము ♦ నవధ్వజసంకుల మాయుధవ్రభో
త్కరపరిరక్షితం బగుర♦థం బసు ప్రో లని లోఁ దలంపుమా. 220

* నల్పుఁగొనియాడు=అనఁగా నల్లనిపస్తులతో నాటలాడుకొనువాఁడని తెలియం దగుం

క.*గాండీవముఁ గైకొని నే, భండనమున నుండఁ బాండభవజ్యేష్ఠుఁ డజ
య్యుం డగు నరిసైన్యంబుల, కొం డేటికి వెఱవ కింక ♦ నోవైరాటీ. 221

వ. అనిన నుత్తరుండు వెండియు. 222

తే. వెఱతునోటు రణంబున ♦ విష్ణు జిష్ణుఁ, బోనిని న్నే నెఱింగిన♦దాన నైన
బ్రమయుచుంటి నజ్ఞానావృ♦తమతి నగుటఁ, జేసి నీయంగలక్షణ♦స్థితుల నరసి. 223

చ. పురుషవరేణ్య ని న్నెటులు ♦ పొందఁగ నయ్యెనొ షండభావ మి
ష్టరయఁగ నిట్టివేషమున ♦ నైనను నీవు ప్రతీపసూనుపాణి నాఁ
బరఁగుచు నుంటి వేకతము ♦ వచ్చెనొ చెప్ప ననుగ్రహింపవే
కరము భజింతు నావుమను ♦ గట్టి విరాటజుఁ గాంచి యిట్లనున్. 224

తే. నిజము చెప్పెదఁ దెలియు మ♦గ్నిజనియోగ, మునను బూనితి వ్రతమిట్లు♦పొనర నొక్క-
పత్సరం బది కడచన♦వచ్చె నేఁడ, వేడినిం గాను నృపపుత్ర ♦ కీడిఁ గాని. 225

వ. అనిన మత్స్యమహీవల్లభాత్మజుండు వెండియు. 226

అ. ఇట్టికీ బరూప ♦ మెందేని యుండునే, తర్క- మేల చేయ ♦ దయతెఱింగు
గాదె చెప్ప టిట్లు ♦ కలతెఱుం గెల్ల నా, వెఱవు దీర్తె నిన్ను ♦ నెఱిఁగికొంటి. 227

క. నీతోడఁ గూడి యమర, వ్రాతంబులతోడ నైన ♦ రణ మొనరింపఁ
గాతరతఁ బొంద నింకం, బ్రీతి మెయిం దేరు గడప ♦ మెలఁగెద నిచటఁ. 228

శా. సారథ్యంబున శీఘ్రతుండ నగుటఁ ♦ సంగ్రామరంగంబునఁ
దేరుం బూనెద నీకు సమ్మద మెదఁ ♦ దీపింప సమ్మాతలి
ప్రారంభంబును దారుకోన్నతియు నా♦పాలం బ్రకాశిల్లి నా
పే రెందుఁ వెలుఁగొందునట్టిగతికిఁ ♦ విఖ్యాతికిం భాత్రమై. 229

సీ. †వుడమిఁ గా లిడుట కఁ♦బడకుండఁ గుడి నేగు,సుగ్రీవమున కిది ♦ జోడు వచ్చి
యెడమఁ గాడిం గొని ♦ వడివడిం జనుమేఘు,పుష్పంబునకు నిది ♦ పురుసు వచ్చి
వలపలిచక్కి ♦ భోభళలీలఁ బఱచెను,శైబ్యంబునకు నిది ♦ సాటి వచ్చి
దాఁపలిచక్కి ♦ నిస్తంద్రతం గొనిపాఱు,నిది బలాహకమున ♦ కెత్తు వచ్చి

తే. యిట్టిరథ్యంబులం బూన్చి♦నట్టిరథము, దీని శ్రీకృష్ణునింబోని♦తేజ మెసఁగ
నెక్కి- నాదగుసారథ్య ♦ మిచ్చగించి, చించిచెండాడు మరుల గో♦చిహ్నుఁడ వయి.

వ. అని పలికె నంత పార్థుండు మెలికలు వడినకృష్ణకేశంబుల శ్వేతవస్త్రంబున నెత్తి కట్టు
గొని శుచియై కోదండాదులకు నమస్కరించి కాంచనన్నాహం బగునమరస్యంద

---

* వైరాటి=విరాటపుత్రుఁడు. † నుగ్రీవము, మేఘపుష్పము, శైబ్యము, బలాహకము, ఇవి వాలుగ శ్రీకృష్ణుని రథమును వహించెడురథ్యములు.

నంబునం దమర్ప నయ్యవి తమతమరూపంబులఁ బృథానందనుం గాంచి పాంచజలు
లయ్యె నప్ప డతం డెల్లశస్త్రాస్త్రంబులకుం బ్రతిమిల్లి ప్రహృష్టవదనుండై ముట్టి
కరతలంబునం బట్టి గాండీవం బెక్కు వెట్టి ధనుష్టంకారంబు గావించుటయును. 231

ఖా.కొండం గొండ వడిఁ వడిఁ బడినలాఁగు ల్దోవ దీపించుచుఁ
మెండై తాఁక మహారవం బొకఁడు భూఁమిం బుట్టి బిట్టేచి బ
హ్మాండం బంతయు నిండె నంత వివులం ♦ బై వీచె జంఝానిలం
బొండొంటం బడె నుల్క లెల్లెడలఁ జె ♦ ట్లుట్టూఁత లూఁగెం గడుఁ. 232

తే. అర్జునుం డట్లు గనయంబు♦నందు గొనయ, మెక్కు వెట్టినమాత్రఁన ♦ మిక్కుటమగు
నమ్మహాధ్వని విని కాగ♦వాళి గలఁగెఁ, బిట్టపిడు గొదలం బడి♦నట్లు దోఁప. 233

వ. అత్తఱి నుత్తరుండు మఱియును. 234

ఉ. ఒక్కఁడ వీ వొకిం తయిన ♦ నోట యెఱుంగ వితఁ డ్ మహారథుల్
పెక్కురు పెక్కుశస్త్రములఁ ♦ బేర్మి నెఱింగినవారు వీరు నే
డొక్కటికయ్య మయ్యెడి నొ♦కిం తనరా డెటు లింతసై న్యముం
జక్కడఁతో యటంచు నెద ♦ చాల భయంపడుచుండె ఫల్గునా. 235

వ. అనిన నించుక నవ్వి వివ్వచ్చుండు వైరాటిం గని. 236

సీ. భూమయాతఁ డ్ ప్రగర్వ♦కోనినగంధర్వులఁ, జెండుఁడప్పుడు సహా♦యుం డెవండు
ఖాండవంబున నిఁద ♦ గండడఁగించెను, నప్పుడు నాకు స♦హాయుఁ డెవఁడు
పౌలోమముఖ్యులఁ ♦ బట్టి తుఁంచెడుకాలఁ,మం దందు నాకు స♦హాయుఁ డెవఁడు
పాంచాలి వరియించు♦పట్టునరాజుల, నోర్చునప్పుడు సహా♦యుం డెవండు

తే. గురుని శకుని ధనదుని ♦ వరుణు నగ్ని,యమునిఁ గృపుఁ గృష్ణు బలిఁగొల్చి♦నట్టినాకు
వీ రనఁగ నెంత నృపపుత్ర ♦ వెఱపు విడిచి,రథ మధిష్ఠించి నడపుము ♦ రథ్యములను.

ఆర్జునుఁడు రథంబెక్కి దేవదత్తంబు పూరించుట.

వ. *అని వానిం దనరథంబునకు సారథిం జేసి మహారథశ్రేష్ఠుం డగునర్జునుం డాహ్లాదంబున
శమీవృక్షంబునకుఁ బ్రదక్షిణంబు గావించి సర్వాయుధంబులును సంతరించుకొని
రథంబుపైఁ గలసింహకేతనం బెడలించి శమీమూలంబునం బెట్టించి విశ్వకర్మనిర్మి
తం జగుమహామాయం దలంచి సింహలాంగూలంబును వానరలక్షంబును నగునిజ
ధ్వజంబు గోరి వైశ్వానరుం బ్రార్థించుటయుం దత్ప్రసాదంబునంజేసి భూతంబు
లెల్ల ధ్వజంబునం దావేశింప సపతాకంబును సోపాసంగంబు నగుహిరణ్మయరథం బాక

* సోపాసంగము = అమ్ములపొదులతోఁ గూడినది.

నంబునుండి దిగి వచ్చుటయుం గని విప్పచ్చుంపు వలగొనుచుం దాని నధిష్ఠించి
బద్ధగోధాంగుళిత్రాణుఁడును ప్రగృహీతశరాసనుండు నై యుత్తరాభిముఖుండై
కపిధ్వజంబు కంపింపం గదలి మహాప్రాణంబునంజేసి శంఖంబు పూరించుటయు రోమ
హర్షణం బగునమ్మహారవంబున. 233

తే. అవని మోఁకరిలం బడి♦హాయము లపుడు,దండి చెడి బెండుపడి యుత్తరుండునొగలఁ
గూబరమ్మాతగాఁగొని♦కూలఁ బడియె,ననురుచెడినట్లుమూర్ఛో♦మునురుగొనఁగ. 240

వ. అయ్యవసరంబున. 240

తే. వాగెలం బట్టి యెత్తి వా♦ర్వములమేను,నిమిరి నూలొక్కనఁ జేసి యం♦నిమిషవిభుని
సుతుఁడు భూమింజయునిఁదట్టి♦సాగపుసీర్చి,తేర్చెబిగియఁగాఁగిటఁగూర్చి♦తెలిపెనిట్లు.

చ. జడియకుమయ్య! నీ వెఱఁదఁ♦ క్షత్రియపుత్రుఁడ వై విషాదముం
బడుదువె యిట్లు యుద్ధముల♦మధ్యమునఁ ఘనశంఖరావముల్
కడుఁగొనుమంసభిధ్వనుఁడు♦ క్రాలుగజంబులబృంహితంబులుఁ
విడివడ నాలకింపవొగొ♦ వింతయె నీకిఁక నింత యేటికిఁ. 242

క. ఈకరణి శంఖగానము, నీకర్ణము సోఁకినంత♦నే రెప్పు లగయఁ
బ్రాకృతునిం బోలి విషణ్ణాకృతివై పడుట నీకు♦ ననుపమ మొగో. 243

వ. అనిన నుత్తరుం డల్లన నిట్లనియె. 244

శా. *వింటిం దొల్లియు శంఖనిస్వనములుఁ♦ భేరీమహారావముల్
గంటిఁ జవ్వను లెన్ని యేని యిటు నం♦ఖధ్వాన మెండేనిఁ గా
నుంటఁ విం‡తెయె నీధ్వజాగ్రతిరథం♦బుగ్రంబు నీ
వింటం బుట్టిననిస్వనంబు జగదు♦ద్వేలమ్ము సాభీలముఁ. 245

మ.†అకటా! కేనకాంతిఁ గర్వమడి భూ♦నూన్యాకాశముల్ గాదుకం
టికిఁ గానంబడవయ్యెఁడిఁ ధనుఖనఁ♦ దీపించుశబ్దంబు మూ
టికి నాశోత్రములం బగిల్చెడి రథో♦డ్డీనధ్వనుల్ నామదిఁ
వికలత్వంబును బొందఁజేసెడిని నా♦ర్వేరంబు కా కెట్లగున్. 246

క.†అనవుఁడు మతిర్యుఁ నూలొక్కనఁ, బొనరిచి విజయుండు నిరాట♦పుత్రునిఁ గని యి
ట్లను నోయి! వెఱకుదృఢముగఁ, గొని రశ్ములఁ బదము లూఁది♦కొనినిలుము నాగఁ.

క. అని యూశ్వాసించుచుఁ బాం, డునృపాలాత్మజుఁడు మతియు♦నుం గడుఁ బూన్కిం
గొని యెత్తె దేవదత్తం, బనిమొన విద్విషులగుండె ♦ లవిసి పడంగఁ. 248

---

* జవ్యములు = యుద్ధములు. ‡ ఆర్వేరము = కలత. † రశ్మిలు = పగములు.

మ.*వసుధామండల మెల్ల దద్దఱిలె నీ♦ర్వాముల్ గలంగె న్వసీ
విసరం బెల్లెడఁ బెల్లగిల్లి పడె ను♦ర్వీధ్రంబు లుద్భూత లూఁ
గె నమస్తస్థలులందుఁ జీఁకటులు మూఁ♦గెం జేడ్పడెఁ జంతువుల్
దెన లీ♦రై దును నిండి మెండుకొనుపో♦ల్కిఁ దేవద త్తధ్వనిఁ. 249

దోణాచార్యుఁ డర్జునుం జూచి నిమిత్తంబు లభివర్ణించుట.

వ. ఇట్లు ప్రచండగాండీవధనుర్జ్యానినాదమేదురస్యందనసేమినిస్వనసమేతం బైననిజశంఖ
స్వనంబున భూతలం బెల్ల నవియించుచుం బఱతెంచుధనంజయుం గాంచి ధనురా
చార్యుఁ డెల్లరు విన దుర్యోధనునిదిక్కు మొగం బై యిట్లనియె. 250

క. ఉఱికినగతి రథఘోషము, పఱతెంచెడు భూతలంబు ♦ బ్రద్దలు వాఱఁ
గుఱుతింప నిమ్మహారథుఁ, డఱుకర లే దగును విజయుఁ ♦ డన్యుం డగునే. 251

వ. అని మఱియును. 252

సీ. తనరార వస్త్రశే♦ఖ్రములు వార్వంబుల,నఁతోమకాంతులు ♦ నన్నగిల్లె
వెలుఁగ వగ్నులు నేయి ♦ వేల్చిన నినుఁ డున్న, యెడ నెదిరి మృగంబు♦లడలు గుమచుఁ
గాకులు గ్రద్దలుఁ ♦ బో కాడు సిడములు, శకునంబు లపసవ్య♦నరణి నడచు
గోమాయు వఱచుచు ♦ వేమాఱుఁ దిరుగాడు, నేనాముఖంబునఁ ♦ జిత్రగతులఁ

ఆ, దెలియ దుర్నిమి త్త♦ములు శత్రుసాశన, మగుతెఱంగు దోఁచు ♦ నఖలయోధు
లును వివర్ణముఖము♦లను బరాభూతు లై, బెండువడి మెలంగు ♦ చుండి రివుడు.

ఆ. సవ్యసాచిబాణ♦జాలంబులం బడి, నీదుసేన లెల్ల ♦ నెఱి దొఱంగఁ
జూచి పీడితుండ ♦ వై చేడ్పడియె దీవు, నిక్క మింతవట్టు ♦ నృపలలామ. 254

క. మన మెల్లగోవ్రజంబుఁ, మును ముఁ బోవంగఁ బుచ్చి ♦ మొగ్గరముగ మూఁ
క నమర్చి పేర్చి పోరం, జను నేమఱుపాటు లేక ♦ నన్నద్ధుల మై. 255

వ. అనిన దుర్యోధనుండు భీష్మద్రోణకృపాదులం గలయఁ బరికించి యి ట్లనియె. 256

దుర్యోధనుండు నిమిత్తములు పరికుంచక మాటాడుట.

క. నేనును గర్ణుఁడు చెప్పిన,దానిన కొని మఱియు నివుడు ♦ తగఁ జెప్పెద నా
మానసమునందుఁ దృప్తిం, గానమి మీ రహితంపు♦గతి విన నెప్పఁ. 257

సీ.†అజ్ఞాతవాసార్థ ♦ మైనత్రియోదశే,వర్షంబు నిండక ♦ వాసవి యిటు
వచ్చెనేనియు వెండి ♦ వనవాస మొనరింప, వలయును గదె పాండ♦వులు క్రమమున

---

* నీర్వాములు=సమూహములు. † వాసవి=ఇంద్రసుతుఁడు. కట్టి=అర్జునుఁడు;
మల్లడిగొను=పెనఁగొను;

నిది వణంబుగఁ దొల్లి ♦ యొదవిన నమయంబు,విడనాడి రాఁ గట్టి ♦ వెడఁగై చెవుఁడ
వచ్చినవాఁడేని ♦ వానిలోభమె కాని, మనమోహమో కాని ♦ మల్లడిగొను
లే, నిందు హీనాతిరిక్తము ♦ నెఱుకపఱుపఁ, గలఁడు భీష్ముఁడు కార్యంపు♦గతియు ద్వివిధ
మొక్కరీతిగ నుండి వే♦ఱొక్కరీతి, నగు నెఱుఁగలేరు బుధు లైన ♦ స్వార్థమందుఁ.

చ. నవసవగాఁ బృథానుతుల♦జాడ యెఱింగియ కాఁడె మాత్స్యులం
దవులఁ ద్రిగర్తులం బనిచి ♦ తత్పరతఁ మన మిందు నచ్చి గో
నివహములఁ గ్రహించితిమి ♦ నిర్జరనాయకు లెత్తి వచ్చినఁ
బవరము చేయ నౌ నిపుడు ♦ భాండవు లైనను జెప్ప నేటికిఁ. 259

క. ఇతఁ డర్జునుండయేనిఁ, మతి నలరుచుఁ బణము తెలిపి ♦ మఱియు నడవికిఁ
మితి వెట్టి వుత్త మొండొక,గతి యైనం బొడిచి గెలిచి ♦ కడతేర్ప మనిఁ. 260

ఉ. ఇచ్చటికేగుదెంచుతఱి ♦ నీవిష యేశుఁడు పాండవేయులుఁ
వచ్చిన నోహటింప కొక♦వంకగ నుండి యెమర్ప మాచు ముఁ
హెచ్చుగ నాడి తేరులప♦యిఁ మెయి నేరిచి యిట్లు తిచ్చుమై
నిచ్చటఁ జూచుచుండి రిఁక ♦ నే మనువాఁడను ద్రోణభీష్ములఁ. 261

మ. *అనికన్నఁ యశ మిచ్చునట్టి దెదియే ♦ నాశింపఁగా లేదు గో
ధనముం బట్టినయిట్టివట్టునను సు♦త్రాముండు గానీ యముం
డును గానీ పయి కెత్తి వచ్చినను దో♦డ్తో గెల్చుటో చచ్చుటో
పొనరింపం దగుఁ గాని రిత్త పురికిం ♦ బో నొప్పనే మానికిఁ. 262

క. మానసము గలుగునట్టిరు, మానసమున నిట్టినీతి ♦ మఱిక మఱుకువం
బూనక గురునిం గా దని, వూనుఁడు ధైర్యంబు శస్త్ర♦ముఁ ననికిఁ దగఁ. 263

మ. †మత మెవ్వానిది యెట్టిదో యెఱుఁగుదుఁ ♦ మా దేశికుం డెప్పుడుఁ
మతినేయుం బృథ కన్నబిడ్డలవయిఁ ♦ మాపై ననిష్టంబు వి
శ్రుతముం జేయుచునుండు వింటిరి కదా ♦ సుస్తోత్రపాఠంబు లా
గతుఁ డౌవానిని బెద్దనేసి భయముం ♦ గల్పించె నానేనకుఁ. 264

ఆ †అశ్వహేషితముల ♦ నరసి నిమిత్తముల్, తెలువువాఁడుఁ గాలె ♦ దేశికుండు
బూతువోలెఁ బొగడి ♦ శ్వేతవాహను నాదు, వాహినులఁ గలంచె ♦ ద్రోహ మనకం
మత్తకోకిలము. పట్టినప్పుడు కట్టినప్పుడు ♦ పాఱినప్పుడు గుట్టముల్
పెట్టుగా నకలించు నెప్పుడు ♦ బిట్టు వీడెడు వాయువుల్

---

* మాని = మానముగలవాఁడు; ‡ దేశికుఁడు = గురువు. † బూతు = బట్టుకాఁడు.

పట్టి నెట్టన మోచియు మబ్బులు ♦ పర్వతాపళి ప్రయ్యు నీ
వట్టి వై ననిమిత్త కోటులఁ ♦ బాటిసేయఁగఁ బాడియే. 266

తే. మమ్ము ద్వేషించి రోషంబు ♦ మది వహించి, కాక విజయునిఁ బొగడంగఁ ♦ గారణంబు
కలదె వానిపౌనర్భవ్యకార్య మొకఁడు, తెలియవచ్చెనె గురునకుఁ ♦ దెలుపుఁడయ్య. 267

తే. కానఁ బరగుణవాదులఁ ♦ గానఁబోక, గోగణంబులఁ గాపాడుఁ ♦ గొనుచు శౌర్య
మినుమడింపఁగ సేనల ♦ నెల్లకడల, మొగ్గరము చేసి పోరుట ♦ లగ్గు మనకు. 268

కర్ణుఁడు ద్రోణాచార్య నధిక్షేపించి పలుకుట.

వ. అని పలుకుచున్ననమయంబునఁ గర్ణుండును. 269

సీ. ఆచార్యు లగువార ♦ లర్హులు పూజింప, నన్న సంస్కారదోషాదులందు
యజ్ఞకర్మములందు ♦ సూన్య వ్యశ్వరథచర్చ లందు విచిత్రహాస్యాదులందు
నుపవనంబులయందు ♦ నుష్ట్రఖరాజావి, కర్మస్థలందు దోగ్ధగమ్మలందు
నిష్టకథాకథ ♦ నేద్ధగోష్ఠులయందు, వేదశాస్త్రేతిహ ♦ ద్విద్యలందుఁ

తే, *భ్రాష్టులను విశేషజ్ఞులుఁ ♦ బండితులును, గాని యిట్టిసంస్పోటాది ♦ కములయందుఁ
గానివారలు వారలఁ ♦ గడలఁ బెట్టి, కార్యగతులఁ దెఱుంగులు ♦ గాంచు టొప్పు. 270

చ. వడిగలవీరుఁ డొక్కరుఁడు ♦ వచ్చెను వానిని జూచి యెల్లరుఁ
బడిసి వడంకుచున్నయటు ♦ జాడ గనుంగొన నయ్యె నక్కటా
యెడ గలుగంగ నుండుఁ డతఁ ♦ డిందనుతుం డగునేని యిందుఁ జే
నుడుగక నేన నిల్వెద మ ♦ హోదధివెల్లువ వేలయో యనఁ. 271

మ. †నతపర్వంబులు రుక్మపుంఖములు తీ ♦ క్ష్ణప్రోజ్జ్వలాగ్రంబులుఁ
నుతిపాతోన్నతకాలపృష్ఠవిగళ ♦ న్నూత్నాశుగవ్రాతముల్
సతతంబుఁ బవనాశనోద్భటగతుల్ ♦ సంధిల్లఁగా నేగి పా
ర్థతనుత్రాణము నించి మించు శలభ ♦ వ్రాతం బగంబుం బలెఁ. 272

క. నారాచక్షేపణవి, న్సారనృసింహస్వరంబు ♦ పర్వి జగమునఁ
భేరీధ్వానము తెఱఁగున, భూరితరం బగుచుఁ దోఁపఁ ♦ బోరెద నాజిఁ. 273

మ. ‡పదుమూఁడేఁడుల కిష్టు వెండియును భీ ♦ భత్సుండు సంస్పోటమం
దొదవె న్నా కతిమైత్రిమై దొడరి నే ♦ నుద్యద్గతిం బెక్కు లా

---

* సంస్పోటము = యుద్ధము. కడలఁ బెట్టి = దూరముగ నునిచి యని యర్థము.

† కాలపృష్ఠము = కర్ణనివిల్లు పేరు; పుంఖము = వీడి; ఆశుగము = బాణము; పవనాశనవము = పాము.
అగము = చెట్టు. తనుత్రాణము = కవచము

‡ పదరము = బాణము.

ప్రదరంబుల్ సువిసర్జనం బొనరుపన్ ♦ వానిన్ ప్రహింపంగ నా
ప్రతివేశుం డనఁ బ్రాతుఁ డయ్యెడిని గుం♦తీనందనుం డియ్యెడన్. 274

ఉ. విల్లిది కాలపృష్ఠ మున ♦ విశ్రుతి కెక్కిన దెల్లదిక్కులన్
దెల్లము గాఁగ నే నతని ♦ దోడ్తనఁ జాలనివాఁడఁ గాను మీ
రెల్లరుఁ జూచుచుండుఁ డని ♦ యెట్లగునో శలభంబులట్ల నా
భల్లము లారయం దగి న♦భంబున నిండి ముసుంగు వెట్టెడిన్. 275

తే.*ధార్తరాష్ట్రునితో నేను ♦ దవిలి మున్ను, మాటలం జేసిన♦మేటిఋణము
తీర్చి మొదలంట శుచి నయి ♦ తేజు గంసు, నాలమం దిప్ప డర్జునుఁ ♦ గూల నేసి.

సీ. ఇందాశనిం బోలు♦నింద్రనందను నోర్తు, గలన నుల్కల మద♦గజము నట్లు
శత్రుభృద్వరు జిష్ణు ♦ నస్త్రంబులం బట్టి, కట్టెదఁ బెనుఁబాము ♦ గరుడి యట్లు
శరదీప్తి వెలుఁగున♦న్నరు నార్చివుచ్చెద, శరధారలన్ వహ్నిఁ ♦ జలద మట్లు
మచ్ఛరాసనముక్త ♦మార్గణంబులు పార్థుఁ, బొందు వల్మీకముల్ ♦ భోగు లట్లు

తే.†రుక్మపుంభాశుగముల స♦రునికి శేబ,రమును గావింతుఁ గర్ణికా♦రముల నచల
మునుబలెం జూడుఁడయ్య రా♦మునికృపాతి, రేకమునఁ గొన్ననాధను♦ర్విద్యమహిమ.

శా.‡నావాలమ్ముల భూతనంచయముతో ♦ నర్తించునవ్వానరేం
ద్రావానధ్వజముఁ ధరాతలమునం ♦ దార్చు లెలంగం బడం
గావింతుఁ రథరథ్యసూతసహితుఁ ♦ ఖండింతు నాఖండలా
త్మావిర్భూతుని నాదురాహృదయశే♦ల్యం బుద్ధరింతుఁ వడిఁ. 278

ఉ. చూడ నిష్టమేనిఁ ♦ జూచుచుండుఁడు తేరు, లెక్కి నాపొనర్చు♦నెక్కటినమ
రమ్ము కాదయేని ♦ రయమునం బొండు గోధనముఁ గొంచు వీటి♦దారిఁ బట్టి. 279

వ. అనిన విని గర్వించుచుఁ గృపాచార్యుండు సూర్యసూతితనయుం గని. 280

కృపుండు కర్ణుం గర్వించిచలుకుట.

శా. ఓరాధేయ! బుధావిధేయ! విను నీ♦యుల్లం బెల్లప్పుడున్
బోరే కోరుచు నుండుఁ గార్యగతికిం ♦ బో దెప్పమం దప్ప లా
పోరం బెక్కులు గాన దాని బుధు లె♦ప్పుం జెప్పరో ప్పంచు శౌం
తారంభంబున నర్థసిద్ధి వడయన్ ♦ హర్షింతు రధ్యాత్మలన్. 281

---

* మాటలం జేసినబుణ మవఁగా నే పర్జునుం జంపుదు నని చెప్పినమాట యని గ్రహించువాది.

† కర్ణికారము = కొండగోఁగుపువ్వు; ఇది యెఱ్ఱగా నుండును.

‡ నావాలమ్ములు = నారాజాయొక్క వ్యాపకయోగము; ఇక్కడ రాజా దుర్యోధనుఁడు అని గ్రహించువాడి.

తే. దేశకాలబలంబులఁ దెఱఁగు లెఱిఁగి, నలిపినం బోర విజయంబు ♦ సంభవించు
నెఱుఁగ కిట్లు పొనర్చిన ♦ నెంతవాని,కేని విఫలంబ యై చేటు ♦ దాన వచ్చు. 282

క. అది యట్టిద యగుఁ గావున, మది నారసి చూడ నివుడు ♦ మన మాతనితోఁ
గదనంబు సేయఁ గడఁగుట, పొడలినకార్యంబు గామి ♦ పొడకట్టె నిటక్. 283

క. ఒక్కరుఁడు నరుఁడు మనకుఁ, జిక్కెఁ సామాన్యుఁ డనుచుఁ ♦ జిత్తమునందుఁ
మిక్కిలిమక్కువ సేయుము, వక్కట మీఁ దెఱుఁగ వింత ♦ యైన స్వీనుమా. 284

సీ. ఏకాకియై కాదె ♦ వీఁక నాఖండలు, నోర్చి ఖాండవవనం ♦ బేర్చి పేర్చి
నేకాకియై కాదె ♦ లోకేశ్వరుం డైన,మాయాకిరాతుని ♦ మట్టుపెట్టి
నేకాకియై కాదె ♦ యేకవీరుం డైన,చిత్రసేనుం డోడఁ ♦ జివ్వఁ బేసి
నేకాకియై కాదె ♦ లోకకంటకు లైన,కాలకేయాదుల ♦ గండడంచె

తే, నరయ నేకాకియై కాదె ♦ ధరణిఁ గలుగు,నరులఁ బరిమార్చి దిగ్విజ♦యంబు చేసె
వెలయ నేకాకియై కాదె ♦ వృష్ణివరులు, మెగడుపడఁ దెచ్చెను సుభద్ర♦వినవె కర్ణ. 285

ఉ. *నీవును నిన్నఁ బోలుధర♦నీధవకోటులు మేటులై కనుం
గో వడి యంత్రమత్స్యమును ♦ గొట్టి మగంటిమిఁ గృష్ణఁ బట్టి నాఁ
డావిజయుం డొకండ కదె ♦ యట్టియెడం దనతోడఁ బోర నై
కావరు లైనవా రెటు వి♦కావికలై చనిరో యెఱుంగవే. 286

క. చట్టుపలఁ బగులఁగొట్టిన,జెట్టియు ననహాయశూర♦శేఖరుఁ డగునా
దిట్ట నెదిరింప లేఁ డని, చెట్టకు నీ కిట్టు తెలియుఁ ♦ జెల్లుం జెపుమా. 287

సీ. కస్సని లేచిన♦కాలాహిఁ గైఁ బట్టి, వ్రేళ్ళుల గోఱులు ♦ వెటికినట్లు
చెలరేఁగి వన మెల్లఁ ♦ గలయఁ గుమ్మరుమద,గజముపై నెక్కిఁగఁ ♦ గడఁగినట్లు
బగ్గున మండుకా♦ర్చిలో నూనెగు,డ్డలతోడ దుముకఁగఁ ♦ దలఁచినట్లు
గళమునం దొకగండ♦శిలఁ గట్టుకొని వార్ధి, దిగి కరంబుల నీఁదఁ ♦ దగిలినట్లు

తే, సర్వశస్త్రాస్త్రవిద్వరి♦ష్ఠతవహించి, గండుమిగిలినపార్థుని ♦ భండనమున
వీఁక నెదిరింప నెంచితి♦వెట్టి వగుచుఁ,దులువ నినుఁ బోలుదుర్మతి♦,గలఁ డెయొకఁడు. 288

మ. ‡మనచేతం బదుమూఁడువర్షము లసా♦మాన్యక్రియం గస్తి కై
వనటం బొంది విపాశకేసరివలెఁ ♦ వచ్చెఁ గుణధ్వాన మి
వ్వీనమెల్లం బడి మాఱుమోయ నిటు వి♦వ్వచ్చుండు రౌద్రాకృతిఁ
మన కెల్లఁ భయ మావహిల్లెడి ననిఁ ♦ మల్లాడినం దెల్ల మై. 289

---

* కావరులు = దుర్మదులు. ‡ విపాశ కేసరి = కట్టువిడినసింహము. మల్లాడు = పెనఁగాడు.

క. కప్పవడి కూపవహ్నికిఁ, బొప్పదునిప్పార్థుఁ జైనకఁ ♦ జూచినమనలఁ
జెప్పనది యేమి జమునకు, నప్పనమై పోక యుండు♦మా నూతనుతా. 290

తరువోజ. వినుమట్టి దగుఁ గాన♦విడిచి వాక్కలహ♦విధ మీవు నేను బృ♦థ్వీధవుండు నది
తనయుఁ డాచార్యుఁ డా♦తనితనయుండుఁ ♦దక్కునుంగలవారుఁ ♦ దవిలి సైన్యంబు
దనరంగ వ్యూహమై ♦ తవులంగఁ జేసి ♦ దండధరుం డనం ♦ దగి వచ్చువాని
ననిఁ దాఁకి పోరుద ♦ మది లెస్సయూర్గ ♦ మగు సాహసము దగ♦దయ్య నీ కివుడు.
వ. అవు డశ్వత్థామ కర్ణునిదిక్కు మొగంబై. 292

—•—◆ అశ్వత్థామ కర్ణదుర్యోధనులం దూలనాడుట. ◆—•—

ఉ. గోవుల గెల్చి తే మవియు ♦ గోష్ఠము దాఁటవు సేమ దాఁటి పైఁ
బోవుట గల్ల దింతకును ♦ బొంచెము లేనిగతిం బురప్రవే
శావసరంబు గా దరిము♦ఖాంతరవర్తుల మిట్టిపట్టుచ
నీ విటు లేల సి గ్గరుగ ♦ నిల్చి వచింపఁగ నైతి వక్కటా. 293

తే. *పెక్కు సంగ్రామములయందు♦నుక్కడంచి, శత్రవసమూహములనెల్ల♦జయముఁ గాంచి
తద్ధనము లెల్లఁ గైకొన్న ♦ధన్వి యైన, దంభముల నిట్లు గాఁము రా♦ధాతనూజ. 294

తే. †దహనుఁడు దహించు నెంతయు ♦ మిహిరుఁ డెరియ
వెలుఁగు సచరాచరంబు లై ♦ వెలయు నెల్ల
లోకములఁ దాల్చు వసుధ నీ♦లోన నున్న
గరువ మేరికి నున్నట్లు ♦ కనము కర్ణ. 295

సీ. నలువ నిర్మించెను ♦ నాల్గువర్ణములకు, విహితకర్మంబులు ♦ విస్తరిల్లఁ
జదివి విప్రుండు య♦జనయాజనంబులు, నలుపు సంతుష్టిమై ♦ సంతతంబు
విల్లంది వైరుల ♦ నెల్లఁ దున్మి ధనంబు, వడసి రాజు యజించి ♦ వఱలుచుండుఁ
గృషివిత్తమున నకి♦ల్బిషకార్యములు చేసి, వైశ్యుండు ధర్మత♦త్పరతఁ దనరు
తే, నాలుగవజాతి మూఁడవ♦ర్ణముల కెవుసు, నలిపి శుశ్రూషణము పుణ్య♦నరణిఁ జనును
వైతసీవృత్తి వంచన♦వలనఁ గాంచి, యిహపరములు సెడం జైసు ♦ నెవ్వఁ డైన.

ఉ. క్షత్రియుఁ డైనవాఁ డెవుసు ♦ శత్రుము వట్టి రణాంగణంబునఁ
శత్రులఁ గొట్టి తద్ధనము ♦ సర్వముఁ గైకొను టొప్ప ధర్మ మై
ధాత్రి దురోదరప్రియుఁ డ♦ధర్మపరుం డగువాఁడు హీనుఁ డై
పాతత లేక దుర్గతుల♦పా లయి పోవు మహీశుఁ డేనియున్. 297

---

* ఇట్లు గాఁడు = నీవలెం గాఁ డని భానము. † మిహిరుఁడు = సూర్యుడు;

మ. *కితవుం డీకురువంశపాలనుఁడు దుఃఖార్తుం బడఁ వంచనా
వ్రతముం బూని దయారసంబు విడి తా ♦ వైతంసికుం డట్టి ధా
ర్మికుఁ దాల్చెఁ సహదేవునే నకులునే ♦ శ్వేతాశ్వునే భీమునే
పితృనాథాత్మజునే ననిం గెలిచెనే ♦ వే యేల నీ జెప్పఁగఁ. 298

క. నమ్మినబంటవు కురువం,శమ్మున కీ వైన వారి ♦ సంగ్రామమునఁ
గ్రమ్మ్రొక్కొని పొడిచి గెలిచి యా,శమ్మునఁ గా వైతి ప్రజలు ♦ సమ్మతి నొందఁ. 299

వ. అని యంతం బోక దుర్యోధునికిఁ మొగంబై. 300

చ. అని మొనకట్ట లేక కిత♦వాధమపంపున నేకనస్రు వై
చనుదుపదాత్మజఁ గథకు ♦ జంకక శ్రీంకక తెచ్చి పాపముం
బొనరిచి తీవు తత్కృతికి ♦ భూతలమందుఁ బిపీలికాదు లై
నను మతిసేయ వన్నను మ♦నంబునఁ దత్పతు లెట్లు సైఁతురో. 301

తే. పండితుఁడ వయి పెక్కుఁబు ♦ పలికి తీవు, చాలు నీక ధార్తరాష్ట్రినా♦శమున కిట్లు
వుట్టి వచ్చెను విజయుండు ♦ పూర్వవైరమంతయును దీర్చివుచ్చు నే ♦ రడ్డ మైన. 302

తే. గరుడగంధర్వయక్షరా♦క్షసపిశాచ,గుహ్యకాదులఁ జీరికిఁ ♦ గొనఁ డతండు
నీ వనఁగ నెంతవో వాసు♦దేవనముఁడు, వాని నగ్గింప నెవ్వ నె♦వ్వాని కైన. 303

క. దివిజులలోనం దివిజుం, డవు మనుజులలోన మనుజుఁ ♦ డవు నర్జునుఁ డీ
భువిలోన వాని కీ డఱఁ, దవినజనుం డొకఁడు లేమి ♦ తథ్యం బరయన్. 304

ఉ. వుతు్రిన కెత్తువచ్చు నని ♦ పోల్చి వచించెను ధర్మశాస్త్రముల్
ఛాతు్రినిఁ బుత్రుఁడో యనఁ బ♦శంసలు నెక్కొనకారణంబునం
భూతిఁ గాంచి మిత్రుఁ డన ♦ వచ్చి ప్రియంబున సాత్యకిత్రునిఁ
స్తోత్రము చేయఁగాఁ దగదె ♦ ద్రోణుని కిందున నింద వచ్చునే. 305

శా. జూదం బాడినయట్లు పాండవులనం♦తోభింపఁగాఁ జేసిన
ట్లాదాయాదులరాజ్యము గొనినయ ♦ ట్లాద్రోవదిం గొల్వులో
వాదుల్ సెల్లఁగ నీడ్చిన ట్లగునె వి♦వ్వచ్చుండు వచ్చెఁ రణ
ప్రాదుర్భావమునఁ జయింపుఁ డరి ♦ లే♦వ్వ స్నేహ నీమామయున్. 306

క. మివులుం గాలాంతకుఁడున్, బవనుండున్ మిత్తి బాడ♦బజ్వలనుండున్
గవిసినను లోక మంతయు, మివులకయుండంగఁ జేయు ♦ మెఱసి నరుఁ డనిన్. 307

---

* కితవుఁడు = జూదరి. వైతంసికుఁడు = కిరాతుఁడు. శ్వేతాశ్వుఁడు = అర్జునుఁడు.
పితృనాథాత్మజుఁడు = ధర్మరాజు.

ఉ.*గాండివ ముడ్డసాథులను ♦ గ్రిక్కడు గ్రక్కెడుఁ జండకాండముల్
గొండలఁ బిండి నేయుటకుఁ ♦ గూడ సమర్థము లవ్వి కాలకా
లుం డన నర్జునుండు మిగు♦లుం దగు లుండనియట్లు మాఁకళం
ఛెండు దురోదరం బనఁగఁ ♦ జేయు మనిఁ సహమాతులుండ వై. 308

తే. గోవదము వట్టికొని మత్స్య♦భూవుఁ డేగు,దేఁ బొమ్మకు మంటిమేకాని ♦ దేవరాజ
సుతుఁ డనినఁ గాదు యోధులు♦మతి సెడంగ, నెట్లు సొచ్చినఁ జొత్తు రే ♦నట్లుగాను.

ధీష్మ్మడు ద్రోణాదుల ప్రతిజ్ఞ మించఁ జేయుట.

వ. అని పలుకుచున్న సమయంబున గాంగేయుండు గాంధారేయుం గాంచి యి ట్లనియె.

క. ద్రోణుఁడు శారద్వతుఁడుఁ, ద్రోణాయని నుడివినట్టి♦నుకు లెల్లఁ గడుఁ
రాణ లెసంగెడుఁ గర్ణని,బాణంబులు నుమలు నొక్క♦పదనుఁడ బొదలుఁ. 311

తే. తెలిసి యాచార్యు లగువారు ♦ దెలిపినట్లు,దేశకాలంబు లెఱిఁగి భూ♦మీశుఁడెవ్వఁడుఁ
జివ్వకుం గాలుద్రివ్వుట ♦ శ్రేయ మట్లు, కాకయుండినఁ గీడగు ♦ లోకమందు. 312

తే. సూర్య తేజమ్కు లగువట్టి♦సూము లేఁగు, గనికి నెత్తి వచ్చిన మోహా ♦ మందఁ డినుఁడ
కభ్యుదయము గోరినపండి♦తా గగణ్యుఁడ, డెట్టివాఁడును స్వార్థసుం ♦ దెఱుఁగలేఁడు.

వ. అని కృపద్రోణాశ్వత్థామలదిక్కు మొగంబై. 314

సీ. కలఁగకు మాచార్య ♦ కర్ణవాక్యములకుఁ, గాదు వైరమువకుఁ ♦ గాల మిద్ది
ఱుమియింపు మెడఁద నా♦చార్యనందన వని, గలము చాలినయంత ♦ కలఁత విసుము
కినియఁబోకుము సైఁపు ♦ మనుచుంటి నోక్కప, గంముమీఱినపగ♦తుండు వచ్చెఁ
బొలుచుమీశకడన స్త్ర్ర♦ములుశస్త్రములుసూర్య్య,నెడఁబ్రకాశమ♦హోలెఁ♦గడిమిమెఱసి

తే, వేదములునాల్గునుఁ ♦ ధనుర్వేదమొకఁడు, తెలిసిబ్రాహ్మ్యంబుఱొత్తిం♦బుఁగలిగివెలుఁగు
మీకు భార్గవరాముఁడు ♦ గాక లోక,ములను బోలించి చూచినఁ ♦ గలఁడె యొకఁడు.

క. భేదమునకు సమయుం బీది,గా దని మది సైఁచి కార్య♦గతి కభిముఖులై
వాదులకుఁ గాక మీరలు,నా దగునుడి విశ్వసించి ♦ నడ నర్థింతుఁ. 316

వ. అనిన నశ్వత్థామ యి ట్లనియెఁ. 317

ఉ. మ మ్మిట్టు లంట న్యాయ మగు♦మార్గము గాదు కురుప్రవీర! రో
షమ్మును జేసియుఁ గురుఁడు ♦ సద్గుణనందనుఁడై వచించె నె
య్యమ్మునఁ జేసి శత్రుగుణ ♦ మైన గురూత్తరదోష మైన న్యా
య్య మ్మని తోఁచిన ట్లనఁగ ♦ నౌ నని శాస్త్రము చెప్పుచుండదే. 318

* దురోదరం బనఁగఁ జేయు మనిఁ = అనఁగా దురోదర మెట్లు చేసితివో అట్లు యుద్ధము చేయుము అని యర్థము.

క. పుత్రప్రతిమానుం డగు,చాత్రునిగుణగణము లిట్లు ♦ చాపగురుఁడు తా
స్తోత్రము సేయం దగు నీ,మాత్రమునకు సూతసుతుఁడు ♦ మారొక్కా నగునే. 319

వ. అంత దుర్యోధనుండు శాంతనవప్రేరితుండై కర్ణుం బురస్కరించుకొని గుర్వంతికంబు నకుం జని ప్రాంజలియై యి ట్లనియె. 320

క. క్షమియింపుమయ్య మము మా,నితతోక్తుల కాత్మ శాంతి ♦ వెలయింపు మభే
ద్య మగుగతి మొగ్గరంబుల్, సమకూర్పుము కరుణఁజేసి ♦ చాపాచార్యా. 321

వ. అని ప్రార్థించినం బ్రహసన్ముండై ద్రోణాచార్యుం డి ట్లనియె. 322

తే. తొలుతఁ బలికెఁభీష్మునిఁపలుకుబడిన, యలుక వోయేఁ బ్రహసన్ముఁడ ♦ నైతి దీని
కింత యోటికి మరల నీ ♦ విట్లు పలుక, నేల యని యోధముఖ్యులఁ♦బోలఁ జూచి. 323

మ. అరి దుర్యోధనుదిక్కు మోమయినఁ జేఁయం జాలనట్లీరు ఘో
రరణంబుం బొనరించి మించి తెగువన్ ♦ రక్షించుఁడీ మాన మె
ల్లరుఁ బ్రోవై విడకుండుఁ డొక్కమొగిఁ దెల్లంబే కదా మీకు భీ
కరుఁడై గాసిలి నచ్చి నిచ్చటికి నిఁక్కొంతేయుఁ డెంతే పగఁ. 324

వ. అని పలికి దుర్యోధనుం డింతకుము న్నడిగినసమయకాలంబు నిరూపింప నిలింపనదీ
నందనుం డర్థాం డనిన సతంబును. 325

భీష్ముఁడు సమయం బగుట యెఱింగించి పాండవుల నగ్గించుట.

సీ. *తెలియంగవినుఁడయ్య ♦ కళలుఁగామ్నలుముహూ,ర్తములుదినములువ♦త్సములుమాన
ములు ఋక్షములు గ్రహ♦మ్ములుఋతువులువత్స,రములుగాఁగాలచ♦క్రమ్మిదిరుగుఁ
గాలవిభాగంబు ♦ గలిగి జ్యోతిర్వ్యక్తి,క్రమమున, నై దేసి♦సముల కొక్క
మాసద్వయము హెచ్చి♦ మసలు నత్యధికమా,నము లై దు నీరారు♦తుపలుఁ గాఁగ
తే, నిండు బదుమూఁడువర్షముల్ ♦నిన్నటి కని, నేఁ దలంచెదఁ బాండవుల్ ♦నిలుపుకొనిన
ప్రతిన సెల్లెను గాన భీ♦భత్సుఁ డెడఁద, నిట్టినిశ్చయ మెఱిఁగి తా ♦ నిచట వచ్చె. 326

ఉ. పాండుకుమారు లెల్లరును ♦ బండితవర్యులు ధర్మతత్పరుల్
కొండొకలోభమార్గమున♦కుం గడగట్టకువారు గారు ధ
ర్మం డన నై తదగ్రజుఁడు ♦ మోహము లే కతిదుష్కరంబ యై
యుండినఁ బూన్కి దీర్చుటక ♦ యుంచును ధర్మము తప్పఁ డెప్పుడున్. 327

---

* ఇందుఁ బాండవులు వనవాసమునకుఁ బోయినదినము మొదలుకొని యైదేసిసంవత్సరములకు రెండు నెలలచొప్పున పెచ్చినయధికమానము లయిదు, దినములు పదిరెండు, వయి మాటితో 13 సంవత్సరములు నిండె నని చెప్పఁబడి యున్నది.

చ. *వఱిగినధర్మపాశముల ♦ బద్ధుల నై పడి వేచియుండియున్
దటి వడి విక్రమంబునను ♦ దాయల నోర్చి రణాంగణంబునన్
జిఱుముచు రాజ్యముం గొని భుఁజింపఁగ నుండిరి కాని పాండవుల్
తెఱుకువ లేక నీతి చెడఁ ♦ ద్రిమ్మరువారలు కారు చూడఁగన్. 328

మ. అనృతం బాడిరి పాండునందను లధ♦ర్మానక్తు లై రంచు నిం
దను బొందన్ మది నెంచ రట్టియది యై♦నం జత్తు రువ్వెత్తుగన్
వినుఁడీ కాలమునందుఁ బొందఁ దగుదా♦నిన్ గోత్రభిద్దుష్ట మై
నను శత్రుంబునఁ జేసి కొందురు నిజా♦నంతపీభావమునన్. 329

క. కావున మన మెల్లరమును, జీవమెయిం దాఁకి విజయ♦సింహముతోడన్
భూవలయ మెంచు తెఱఁగునఁ, బోవలయుం గార్యసిద్ధి ♦ మూలము గాఁగన్. 330

ఉ. †ఆలమునన్ జయాజయము ♦ లయ్యెడుఁ గాని జయంబె యీ ననం
జాలము వైరమున్ మదిఁ బొ♦సంగ నెనంగఁగ వచ్చినట్టి డా
భీలదవానలం బనఁగఁ ♦ బేర్కొన వచ్చినవానవాత్మజుం
డేల విలంబనం బరయుఁ ♦ డి ప్డనిసేయుటొ సంధిసేయుటో. 331

తే. అనిన దుర్యోధనుం డను ♦ నాపగేయు, డెన మొగంబయి సంధి యె ♦ ల్లనఁగు బాండ
వులకు నే రాజ్య మీ నింత ♦ కలహమునక, కాలుద్రవ్వితి దానికై ♦ కడఁగ వలయు.

భీష్ముండు ప్రకృతకార్యము నిర్ణయించి చెప్పుట.

వ. అనిన గాంగేయుం డట్లయిన యీ జెప్పినట్లు సేయు మని వెండియు. 332

సీ. ‡బలఁగంబులన్ నాల్గు♦పాళ్లుగ జేసి నీ, వొకపాలు గొని చను ♦ మూరు వట్టి
కదువులం గొని వెన్క♦ గదలంగ వలయు వే, ఱొకపాలిమూఁక నీ♦కూఁత యగుచుఁ
గడరెండుపాళ్ల తోఁ ♦ గడుకొని మే మేగు, దెంచుభీభత్సుని ♦ నొంచఁ గలము
ద్రోణుండు కర్ణుండు ♦ దోణపుత్తుండును, నేను గృపుండును ♦ నిలువరింతు

తే. మిం ద్రు నై నను మత్స్యభూ♦మీంద్రు నైన, వేల మకరాలయంబును ♦ బోలె శంక
విడువు మన నట్లు ♦ గావించి ♦ వెడలె మున్ను, ధార్తరాష్ట్రుఁడు తన్నోలి♦దారి వట్టి.

వ. అనంతరం బక్కురుపితామహుం డెల్లమూఁకల నొక్కమొగ్గరంబు గావించి దాని మధ్యంబున నాచార్యుండును దక్షిణంబునం గృపుండును నుత్తరంబున నశ్వత్థామయు నగ్రభాగంబున నంగరాజును నిలువ నియమించి తాను బశ్చాద్భాగంబున మోహరించి నిలిచియుండె నయ్యవసరంబున. 333

---

* చిఱుంగు = విజృంభించు; తెఱుకువ = వివేకము. † ఎసఁగు = విజృంభించు;
పేర్కొన వచ్చిన = స్తుతింపఁదగిన. ‡ ఊరు = ఇట పాప్తి సాధురమును గ్రహించుటది.

సీ. రథఘోషమునఁజేసి ♦ పృథివీతలం బెల్లఁ, గులపర్వతాళితోఁ ♦ గ్రుంగఁబాఱ
గాండీవమౌర్వీప♦చండటాంకృతిఁజేసి, పొరిఁబొరి దశదిశల్ ♦ బూరటిల్ల
దేవదత్తోద్ధవా♦రావంబునంజేసి, దిగ్గజంబులు ద్రెళ్లి ♦ మొగ్గతిల్లఁ
బ్లవగధ్వజపతా♦పటలంబునంజేసి, మేదినీస్థలి మిఱు♦మిట్లు గొలుప

తే, వీతిఖురఘట్టనంబున ♦ విస్ఫులింగ, ములు నభోభాగ మంతయు ♦ మునురుకొనఁగ
దాయలమనఁబు లెల్లను ♦ దల్లడిల్లఁ, బ్రళయభైరవుఁ డన వచ్చె ♦ ఫాల్గునుండు. 337

వ. ఇట్లు దతీయ వచ్చినగాండీవిం గాంచి దోణుం డెల్లరు విన ని ట్లనియె.

ద్రోణాచార్యుం డర్జునుం బ్రశంసించుట.

మ బళిరే! పార్థునిగాండివం బళినికిం ♦ బ్రత్యర్థి యై కర్ణశ
ష్కులికల్ ప్రీలఁగ మోయు నాధ్వజముపైఁ ♦ జూపట్టుశాఖామృగం
బలఘూదారగతిన్ జ్వలించి బలరి♦న్యాయంబునన్ సాధ్వనం
బొలుకుం జిందము చిందువం దయి బలం ♦ బూగాడఁ గావించెడిన్. 338

శా. నాపాదంబుల రెండుమార్గణములున్ ♦ నాశోత్రయుగ్మోపకం
ఠాపాతంబుగ రెండుబాణములు న♦య్యాఖండలాతోద్భవుం
డాపద్బాంధవుఁ డేసి మ్రొక్కి కుశల♦వ్యాహారముం జేసె నా
హా! పుత్త్రీపతినూను వీనిఁ జిరకా♦లావాప్తి వీక్షించితిన్. 339

తే. వనుల వసియించి పండ్రెండు♦వత్సరములు, చేసి యతిమానుషం బైన♦చేత లీత
డిట్లు గురుభక్తి మెయి నాకు♦నెఱుఁగ వినిచె, నేను ధన్యాత్ముఁడన్ వీనిఁ♦గాననగుట.

మ. శరియున్ ఖడ్గియు ధన్వియుం గవచియున్ ♦ శస్త్రాస్త్రియున్ శంఖయున్
బరమస్యందనియుం బతాకియును శ♦శ్వత్తూణియుం జక్రియున్
వరగోధాంగుళియుం గిరీటియును నై ♦ వర్ణింపఁగా నొప్పు నీ
సురరాణ్నందనుఁ డిప్డు నిష్పగిడిన్ ♦ శోభిల్లి భళ్లంబులన్.

వ. అని ప్రశంసించుచుండఁ బాండవమధ్యముండు కురుబలంబుల నెల్లఁ గలయం గనుం
గొని మత్స్యమహీవల్లభాత్మజాదిక్కు మొగంబై యి ట్లనియె.

చ.† హయములఁ దోలి వాహినికి ♦ నంతల నింతలఁ దేరు ద్రోవ ని
ర్మ్మయనమునం దెవం డయిన ♦ నడ్డిన నాతని నొడ్డి దొడ్డరా
జయినసుయోధనుం గదియ ♦ నై వడి వానిశిరంబుపైఁ బడన్
నయమున నెంచుచుఁ బది ♦ నాకు మహోత్తరపర్వ ముత్తరా.

† అయనము = మార్గము.

శా. భారద్వాజుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గర్ణుఁడున్
బారుల్ దీరి మెలంగుచుండి రరిసై న్యంబంపు నం దందుఁ గ్రం
దై రాజొక్కఁడు గానరాఁ డివు డిటం బ్రాణంబు దక్కించుకో
నోరాజిం గొని దక్కినంపుదెన కేగుం బోలు వేగంబునన్. 344

క. విడిచి రథానీకములన్, వడి వడి చుక్రోధనుండు వజులువలనికిన్
నడిపింపు రథము వానిం, బొడిచి గెలిచి కొందు గోనమూహముల నటన్. 345

తే. అనుచు వైరాటి రశ్ముల నట్టెపట్టి, నడల విడిచి హయంబులం జనఁగ నూలు
కొలువుచుం దృటిమాత్రిలోఁ గురువిభుండు,చనినచక్కటి నరదంబుచనియెనంత.

ఆర్జునుండు కారవబలంబులం ద్రోలి గోవుల మరలించుట.

తే. సరికుగొనక మహారథవరుల నెల్ల, దిగవిడిచి సవ్యసాచి వే నుగుతెఱఁగున
నరుగుటలు సూచి తచ్చిత్తమరయ నెఱిఁగి,కృపుఁ డనియె నిట్టులెల్లరకుపు తెలియ.

తే. రా జిట లేమిఁ జూచి పరరాజభయంకరుఁ డైనపార్థుఁ డీ
యోజమెయిన్ గమించెడిని నొంచెడి మించినకిన్క వెన్కొనం
గాఁ జను నెల్లవారలకుఁ గాలభుజంగమభీషణాకృతిన్
రోఁజుచు నుండె గాండివము రుద్రుఁడు చాలఁడు వాని కియ్యెడన్. 348

తే. జిష్ణుఁ డగువాని నెదిరింపఁ గృష్ణుఁ డైన,జిష్ణుఁ డైన నోడెదు నని చెప్ప నొరులఁ
జెప్పఁగావలయునె జెగజెట్టి యైన,వానిచేనడిఁ గురురాజు వచుట నిజము. 349

ఆ. ధనము లేల మనకు ధాన్యంబు లవి యేల, పసు లివేల శత్రుజవిసర మేల
నరశరాధ్ది మునిఁగి నావ నాఁ బొడ వతి,కారవేశ్వరుం డొకండ యైన. 350

వ.‡అని బలంబుల నెల్లఁ బురికొల్పుచున్నసమయంబునఁ బురుహూతపుత్రుండు ధృతరాష్ట్రవృత్తినిసేనావారంబుఁ జేరం జని తనపేరు చెప్పి యప్పుడు ముప్పిరిగొనుకోపం బున నమందగతిం జిందంబు పూరించి ధనువు సారించి కేతనంబునం గలభూతంబు లార్వ మూర్ఛిరవంబు గావించి నిరంతరంబుగ శరపంపరలం బరఁగించి విక్రమించుటయుం గని మూఁకలు చీకాకు పడి చిందఱవందఱై చెదరి చేతులెత్తి మ్రొక్కి పిక్కబలంబు చూపె నట్టియెడ. 351

శా. మూర్ఛానంజనితారవంబు రథనేమ్యారవంబుం బతా
కోర్ధ్వారావము శంఖరావము కలంబోగ్రారవం బొక్కఁ డై

† జిష్ణుఁడు=జయశీలుఁడు; అర్జునుఁడు; ఇంద్రుఁడు. ‡ పిక్కబలంబుచూపె=అనఁగాఁ బళాచె నని తాత్పర్యము.

యుర్వి బ్రమోయుముఁ దోఁక లెత్తుకొని భీతుల్యదోర్వికమున్ బొంది గో
పర్వాహమ్బును విచ్చిపాఱి మరలెఁ ♦ సాధ్యంబు గా కేరికిఁ. 352

క. అంభారవంబు సెలఁగం, గుంభిని యద్రువంగ విఱిగి ♦ గోగణము వడిఁ
జృంభించి మరలి పాఱెఁ, స్తంభించి బలంగ మాఁగఁ ♦ జాలక యుండఁ. 353

వ. అంత. 354

ఆ. కురుబలంబుఁ దోలి ♦ గోపుల మరలించి, మత్స్యపురికిఁ బుచ్చి ♦ మానధనుఁడు
ఘనుఁడు సవ్యసాచి ♦ కౌరవేశ్వరు నెదు,ర్కొ-నఁగ నచోటు రథము ♦ చనఁగఁ దోలె.

క. అనవుడు విస్మయపడి ముని,జను లిట్లని రొక్క-నరుఁడు ♦ శౌర్యస్ఫూర్తిఁ
ఘను లగుపెక్కు-రఁ జేరికిఁ, గాన కెట్లు దురంబునేఁ ♦తుం దిగెఁ జెపుమా. 356

వ. అనుటయును. 357

ఆశ్వాసాంతము.

ఉ. సీకరుణాకటాక్ష మెవ ♦నిం జనఁగాఁ బ్రబరించి మించునో
యాశ్రితపాణిపద్మనుం ద్రిజగ ♦దంచితవిగ్రహుఁ డై మహోన్నత
శ్రీకలితుండు నై త్రిదశ ♦శేఖరుఁ డై చెలువారు వానికిఁ
లోకము లెల్లఁ దెల్లముగ ♦ లోఁబడ నోఁ గద లోకరక్షకా. 358

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవివితతి వేంకటయజ్వాగ్రపుత్ర
నమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునందు
విరాటపర్వంబునం దృతీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

విరాటపర్వము—చతుర్థాశ్వాసము.

కనకవల్లీకాహ్వ
తోక్తకనదాదిత్యుఁ డగుచు ♦ గురుతరతేజ
శ్రీకుఁ డయి లోకతమమున్
బోకార్చెచుఁ దమాళిఁ ♦ బోవుము దేవా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు గోగణంబుల నెల్ల మరలించి మరలనిశౌర్యంబున దుర్యోధనాభిముఖుం డయి చనుచున్నభీభత్సుం గాంచి కురు ప్రవీరు లెల్లరు నల్లంతదప్పులం గూడముట్టిన నతండు మిట్టిపడి విరటుపట్టిం గని యిట్లనియె. 2

ఉ. కాంచనరూపరజ్జువులఁ ♦ గ్రాలెడువార్ధములం గ్రహించి నీ
వెంచఁగ సూతకృత్యము వఁహించి వికోధనమూహమందు దీ
పించెడునట్లు నేయు పటిఁ ♦ బెద్దపగ న్నను మాత్కొనంగ నుం
కించెడు సూతజుం డనిఁకిఁ ♦ భుజగర్వ మఖర్వ మారయన్. 3

క. కురుపతిప్రాపున మిక్కిలి, గరువం బెసలార నుండుఁ ♦ గలహోత్సుఁడై
బిరుదుమగం డాతనిపరి,సరమున కే నరుగఁ దలఁతు ♦ సరగం జనుమా. 4

వ. అనిన నుత్తరుం డట్ల యగుం గావుత మని వాతెరయంబున హాయంబులం దతీవి కొని చనియె నంతఁ జిత్రసేనుండును శత్రుసహుండు జయుండు ననుమహారథులు రథవ్రాతంబులతో నంగరాజాంగరక్షకులై నంగరంగంబునుండి ముంగల వచ్చి విన్న చ్చుం దాఁకి విచ్చలవిడి పెచ్చుపెరుగుటయును. 5

ఆర్జునుండు చిత్రసేనాదులం జంపి కర్ణుం బాఱఁదోలుట

తే. నొచ్చి విన్నచ్చుఁ డెంతియు ♦ పెచ్చి కినుక, గదుర నెదిరినవారలఁ ♦ గదలనీక
మునురుకొని గాండివంబున ♦ విసరి శరవ్రరంపరలఁ ద్రెళ్ల నేసె నా♦రథికవరుల. 6

క. ఆసంకులసమరంబున, గానంతయు నెదఁ దలంకు ♦ గానక భటులన్
వీసర వోఁ దెగ నేసెన్, వానవి తనలావు జనులు ♦ వర్ణింపంగన్. 7

చ. అనిమొనఁ జతురంగసేనముఖు ♦ లట్లు వడంగ వికర్ణుఁ డొక్కఁ డే
రొనరఁగ నెక్కి వచ్చి బహు♦లోగశరంబుల భానులేయుఁ బో
లినసరుఁ గాఁడ నేసి నొగి♦లించిన నిచుక నవ్వి క్రొవ్వుఁ గ
వ్వినగజమట్లు కన్గొనల ♦ వీరవరేణ్యుఁడు కెంపు నింపుచున్. 8

చ. పిడుగులపిల్లలో యనఁగఁ ♦ బోలొక్కఁడ వచ్చినచిచ్చుటంపటి
గడిమిమెయిన్ గుణధ్వనుల ♦ గర్జిలుగాండివవారిదమ్మునన్
విడుచుచుఁ దాఁకుదెంచు నరి♦వీరుల నొంచుచు నవ్వికర్తనున్
దొడసి సిడంబుతోడ నిలఁ ♦ దున్నిపడిం బొనరించెఁ జాపమున్. 9

క. ఛిన్నధ్వజధనుస్కం డై, ఖిన్నుం డగుచుఁదమ పోరి♦కిం గాక వడిన్
ద న్నెల్ల రరసి నవ్వఁగ, బన్నముసకు సైఁచి చనియెఁ ♦ బ్రాణభయమునన్. 10

తే. అట్లు వెన్నిచ్చి ధార్తరా♦ష్ట్రావరజుఁడు, వెఱచఱచి సాఁతినంతన ♦ వికమించి
మించువిన్వచ్చుఁ గని కోప♦గించి తాఁకు, దెంచె శత్రుంతపుఁడు శర♦సంచయమున. 11

మ. †అలశత్రుంతపశస్త్రవిద్ధుఁ డగుభీ♦మానంతరప్రస్తుతుం
డలుకన్ వానిని వానిసూతు నయిదీ♦ర్ఘ దైనవాలంపహో
లలఁ గోకో యని యార్చి యాయసులప♦ట్లన్ ♦ గాఁడఁగా నేసి మూఁ
కల కెల్లం దవవాఁడి సూపె నగటన్ ♦ గాలాంతకప్రఖ్యుఁడై. 12

తే. అంత నద్దాన విగతాసు ♦ వై నిమేష,మాత్రమునఁ గూలె నేల కా♦ఖ్యాతియవరుఁ
డైనశత్రుంతపుఁడు వాత♦హతి నగాగ్ర,మందు నుండి మహానగ♦మట్లు తెరలి. 13

కా. వీరాగ్రేసరుఁ డైనవానవి రణా♦విర్భూతకౌతూహల
స్మేరాస్యుం డయి కౌరవాధికబలో♦త్సేకమ్మునం గాండివ
కూర్చేపాస్త్రసముతోడఁ గుమ్మరఁగ వీ♦రుల్ వాతెరుగ్గాగమా
కారంబుం గొని సంచలించి రచటన్ ♦ గాలాంతకభ్రాంతిమై. 14

ఉ. పార్థపృషత్కసంహతుల♦ బాధహతిం బడి పార్థివోత్తముల్
సార్థకజన్ములై యనురు♦లన్ విడి కొందఱు స్వర్గమందిర
త్యర్థిభయానకం బయిన♦యట్టిశరీరము నమ్మి కొంద ఱ
భ్యర్థితజీవు లై వెఱచి ♦ పాఱిరి వారక కాందిశీకు లై. 15

---

† భీమావంతరవర్తిస్తుతుండు = భీమునితెరువాతఁ దెవ్వఁదగినవాఁడు-భీమునవెనుకాఁ డని భావము.
శత్రుంతపు నైదు సూతు నీరైదు బాణముల నని క్రమము.

ఆ. పరఁగ నట్లు చేసి ♦ బొణపరంపర్, నమురతలమునందు ♦ సవ్యసాచి
కలయఁ దిరిగె నాల్గు♦కెలఁకులు వేన ని, వనము నేర్చుదావ♦నహ్నికరణి 16

తే. ఆమునిఁ రాలి పడినకా♦కాకుగములు, నెగురఁ గొట్టినమనుడిగాలి♦పగిది నెల్ల
పగతురం దోలి రణభూమిఁ ♦ దగ మెలంగె, నతిరథ శ్రేష్ఠుఁ డాతఁ డ♦ప్రతిహతముగ.

మ. *ఎదురింపనియు లేక వీఁకమెయి న ♦ ట్లిచ్ఛావిహారంబుగా
గదనంబుం బొనరించుకృష్ణసఖునిం ♦ గర్వించి సంగ్రామజి
త్తెదిరించెం దనలావు సూపుమ నఁగ ♦ డీకొంచి చూడ్కిమ్రుం డై
చిదిమెన్ | వేల్మిడి వానిశీర్ష మనఘుని ♦ జిందాడ నొక్కముష్టిన. 18

కర్ణుం డర్జును నెదిరించి పోరి పలాయనుం డగుట.

ఉ. తన్మనిసూతుఁ జూచి కరుఁ♦డమ్మ రథంబులు జాలువాఁడఁ జి
త్తమ్ములకోప మూర నిభృ♦ధమ్మగువీర్యము నేర నూతఱుం
డమ్మెయి నమ్మహారథుని ♦ కడ్డముగా జని దొడ్డనాతివా
లమ్మున నొడ్డి రాఁకెకు ను♦ఘాడిసి పత్తమహాహ్వయుం బలెన్. 19

తే. రాకి వైకర్తనుఁడు చూచి♦ రణకేళికారంబు, లజ్జనునిగా నెనంచ లయ్యఁ డంచి
వావురఁ బ్మలమెయి నెత్తి ♦ పట్టుసాఁచి, వేసి నో నేసె సారథి♦ చేయికోయి. 20

మత్తకోకిలము. అగ్గతిం దనమీఁదఁ దచ్చెమ♦నంగరాఁ దెదిర్చి వో
రగ్గలం బగునల్క ఫాల్గునుఁ ♦ డట్టె నుల్కిరయమ్మునన్
దగ్గ కగ్గరుమం డహిం బలె ♦ దర్వ మేర్పడ వాడికిన్
మొగ్గలం బగుకమ్మ్ల మన్మెయిఁ ♦ ముల్కి-ముల్కియుఁ గీలొక్కన్. 21

క. నరుము గర్ణుఁడు గైకొని, కర మరుగుగఁ బోరుచుండ ♦ కాంచుచునంచున్
గురువరు లవ్వీరులనం,గర మరయుచునుండి రొంకు ♦ కనుఁగొనకుండన్. 22

ఉ. ఘూర్ణిలుచున్నవం బరఁగ ♦ గోల్లును మేట్లును మేల్శరంబులన్
శీర్ణము కీర్ణ మై పడఁగ ♦ జెక్కడఁ జేయుము మించె నాతనిన్. 23

చ. నరథగజాశ్వసారథు ల♦సాసులు భీమ్మశుభాస్త్రసోమ్ము లె
ల్లరు నవు డర్జునాంబకము♦లన్ వెలువల్లంట నుగ్రి సాగరో

*కీర్ణము=పడలినది, కీర్ణము=కప్పఁబడినది; పడగ=పొక్కము.

ర్వరఁ గనరాక వీఁక చెడి ♦ వర్తిలుచుండిరి బెండ్లుమోలె నై
కర మరుదార నట్టియెడఁ ♦ గర్ణుని కర్ణుఁ డుదీర్ణకోపుఁడై. 24

ఆ. విజయబాహుముక్త♦వివిధవృషత్క-ములో, నమమఁ దునిమివైచి ♦ కడిమి మెఱయ
నార్చె సత్రుసమితి ♦ నలఁదే గర్ణుఁడు స్ఫులిం,గముల వెలుఁగువహ్ని♦కరణి నవుడు.

మ. కడతాళధ్వనులుక్ జయధ్వనులు శెం♦ఖధ్వానముల్ మ్రోయఁగాఁ
గురువీరుల్ పరమోత్సవంబునను గో♦ర్కుల్ క్రేళ్లువాఱంగ నె
ల్లరు మే ల్మే లని మెచ్చి రిచ్చకొలఁదిక్ ♦ లాలించి లీలాగతిక్
గురురాజప్రియు సంగభూవిభునిక్ ♦ ఘోరాస్త్రశస్త్రాంచితున్. 26

ళా. ఆలోనం గరలాఘవంబు మిఱియక్ ♦ హర్షించి ధర్షించుచుక్
హాలుంగోలల వాసవాత్మభవుఁ డా♦వైకర్తనిక్ ప్రేసి వే
తూలాడం బొనరించెఁ దూలమును వా♦తూలంబుపోలెక్ రథం
బాలక్ష్మింపఁగ నయ్యె నాజికి దవీ♦యం బై క్షణార్ధంబునన్. 27

తే. అట్లు సూతసూతిం దోలి ♦ హర్షి మెసఁగఁ,గుంభసంభవునిం గృవుఁ ♦ గురుపితామ
హునిఁ గనుంగొనె భరతవం♦శోత్తరుంబు, సోత్తరుం డయి యుప్పొంగఁ♦జిత్తమవుడు.

తే. అట్లు మే న్వొంగ హర్షించు♦నంతలోనఁ
దెఱపి గని వచ్చి వెండియుఁ ♦ దీక్షమార్గ
ణములఁ దీర్ణాంభవ్రుఁడు మే♦ఘము తెఱఁగున
మెఱసి వర్షించె నరుమీఁద ♦ మేఱ మీఱి. 29

వ. ఇట్లద్దఱు నుద్దవిడిం గవిసి మహాస్త్రశస్త్రవివర్షనం బగుసభ్యామర్దంబున సబ్బమండ
లాంతరగతచంద్రసూర్యమండలంబులవిధంబున మంచుచుం బీఱుతివియ కొండఱుం
గడవ మీఱి పోరాచుచు సకలదనానందంబు గావించుచుండి రానమయంబున గంచు
మిగిలి రాధేయుండు. 30

ఉ.*ఉత్తరు మూఁడుబాణముల ♦ నుర్విపడం బ్రహరించి నాల్గిటక్
దత్తములం బడల్పఁడే బొ♦నర్చి సిడంబు శరత్రయంబునన్
మొత్తి నెగుబ్బుచుం గని ప♦బోధితసింహముమీఁదికిఁ జూడ్కికిక్
మెత్తనగానితేజముఁ ♦ మిక్కిలి యక్కురవీరుఁ డుక్కునన్. 31

చ. కవదొనలక్ మహాస్త్రములు ♦ గాలఁగ గాండివశింజినిస్వనం
బవిరళమై దిశాంతలము ♦ మంతటఁ బర్వఁగ దర్వ మేర్పడక్

---

* మిక్కిలి=అతిశయించి.

రవిజునితేరు మార్గణప♦రంపరఁ గొట్టి మునుంగు వెట్టి నా
రవి జగముఁ నిజాంశువిస♦రంబున ముంచి రహించుచాడ్పునన్. 32

శా. అంతం బోవ కమానుషక్రియు నతం ♦ డాకర్ణపూర్ణంబుగా
నంతంతఁ నిజచాపముం దిగిచి ది♦వ్యాస్త్రాళి సంధించి దు
ర్దాంతం బైన ప్రచారముం గలుగ సూ♦ర్యప్రోద్భవుం డాకి పో
దలిమి దూలనీయకును ♦ నెల్లికో! తల్లడమంది భ్రాంత యౌ
నేలిక కట్లుఁ బల్కఁ దలసె ♦ నిప్పుడు గీష్మతి పల్కఁ బట్లుగాఁ
గాలము నెంచి చెయ్యు మిఁక ♦ నా కను కవ్వలికార్యసిద్ధికిన్. 208

శచీదేవి నహుషుని వంచించుట.

మ. అని ప్రారింపఁ బ్రసన్నచిత్త యయి యఁ♦య్యబ్జాక్షి లోకత్రయా
వనముం గోరి భవద్ధితం బొనరుపఁ ♦ బ్రస్తుతు నవ్యక్తనం
బును మీ రేగుఁ డటంచు దేవమునులం ♦ బో నాడి నమీడి యై
జనయెఁ నూత్నిను రేఁడు చెంతికు బృహ♦స్పత్యోక్తి దోషంబునఁ. 209

తే. రూపలావణ్యవతి యయి ♦ యేపుమీఱి
మెఱుఁగుతెఱఁగునఁ దనచెంత ♦ మెఱయుమెఱుఁగుఁ
బోడిఁ గనుఁగొని కాముని♦వాడి కన్ను
మగుచు నహుషుండు పౌలోమి ♦ కనియె నిట్లు. 210

క. ముల్లోకంబుల కింద్రుఁడ, నెల్లరు భక్తిఁ భజింతు ♦ రిందుముఖీ నీ
వుల్లమున నన్నుఁ గైకొని, వల్లభునిగ నేలుకొనఁగ ♦ వలదే చెపుమా. 211

వ. అని పలికినం బొలోమి భయోద్విగ్న యై ప్రవాతప్రకంపితకదళివలెం గంపించుచుఁ గృతాంజలి యై యి ట్లనియె. 212

చ. హరిహయుఁ డేరికిం దెలియ◆న ట్లయి పోయెను నట్టిఁ డయ్యెనో
ధరపయి నెందునేఁ గలిగి ◆ తా మతి వచ్చునె రాఁడొ నిశ్చయం
బరసినవెన్క బీతతిన◆స్వాంతమునన్ నినుఁ గూడి యుండ నే
నిరతముఁ గోరుచుంటిఁ గరు◆ణింపవె నా కెడఁ గొన్నినాళ్లుగన్. 213

తే. అనిన నవ్రీతుఁడై నవ◆ఘాముఁ గేంద్రుఁడు, డట్ల యగుఁ గాక నీమగఁ ◆డై నశక్తి
నాగమనకార్య మెఱిఁగిన◆యంతమాత్రఁడనే నహంగమ వగు మన ◆కింపువదన 214

వ. అని యంపివుచ్చిన నచ్చిగురాకుఁబోఁడి బృహస్పతికడకు నుగిడి చనియె నది యంతయు విని దేవత లెంతయుం జింతించుచుఁ దేవాదిదేవుం డగువిష్ణుదేవునిపాలికిం జని ప్రార్థించి బ్రహ్మహత్యాభిభూతుండై పోయినపురుహూతు నప్పాతకంబు వాయ ననుగ్రహింపవే యనిన నతండు వారి కిట్లనియె. 215

మత్తకోకిలము. వాజిమేధము నాకుఁ గూరిచి ◆ వానిపుం డొనరించినన్
దేజ మీఁ బుఁగఁ దత్ఫలంబునఁ ◆ బ్రీతిఁ బాతక మించ మీ
రా జగన్ మతి లోక మెల్ల వి◆రాజమానవిభూతిమైఁ
దేజరిల్లెదు దుష్టకర్మగ◆తిం జెందు న్నహంపుం డొగిన్. 216

వ. అని యానతిచ్చుటయు. 217

తే. అమృతమున కెత్తువచ్చునా◆రాయణో క్తివిని నహుచార్య్య లగుసురల్ ◆మునులతోడ
వెడలి వెదకుచు విష్ణుఁ దు◆న్నెడకు నరిగి,యశ్వమేధము చేయించి ◆రతనిచేత.

వ. అతండు నయ్యశ్వమేధప్రభావంబునం జేసి తనకుం గలబ్రహ్మహత్యం బెడబాసి దానిం బెక్కుభాగంబులు చేసి భూరుహంబులందును భూధరంబులందును భూమియందును నదులందును మదవతులందునుం బెట్టి తానువిగతపాపుండై యమరావతీపురంబున కరిగి యుట. 219

క. వరదానంబున దుస్సహ,తరతేజోంచితుని నహుషు ◆ ధైర్యసీమాద్రిం
బరికించి బలనిషూదనుఁ, డరవాయిం గొని గమించె ◆ నగపడకుండన్. 220

వ. అట్లింద్రుండు దుస్సహతేజుం డగునహుషునిం జూడనోపక యెవ్వరికిం దెలియకుండఁ మతీయుఁ బలాయితుం డగుటయును. 221

—◆◆◆— శచీదేవి యుపశ్రుతి వారాధించి యింద్రునికడ కరుగుట. —◆◆◆—

తే. వనజియుఁ బ్రోష్ఠపఁ◆ ... ◆ ... ◆ ... ◆ ...
తగునె నీ కిట్లని కడింది ◆ లెవాతహఁ గొని,శో కసంత ప్తచిత్త యై ◆ నుక్కి నుక్కి.

తే. ఇడితినే నగ్ని వేల్చితి♦నేని గురులఁ, గొలుతునేఁ గ్రొత్తడిసయేనిఁ ♦ బలుకుబడి న
సత్య మించెయు లేదేని ♦ నిత్యభక్తిఁ, దలఁతు నారాతిదేవత ♦ పొలుచుఁ గాక.

వ. అని నిశ్చయించి యుత్తరాయణపర్వృత్తంబు మత్తమోత్తనుంబు నైనయుపశ్రుతి
యనంబడుదాతిదేవి నారాధించి దేవరా మున్నడేశంబు చూపు మని ప్రార్థించు
టయు నయ్యుపశ్రుతి సాకారయై సాహిత్యరించినం గని ముభుక్షుకొంగన నిజాంతరం
గంబున సంతసించి నీ వెవ్వ రవ్వా యెతిగిఁవు మనిన నామె నే నుపశ్రుతి యను
దాన నీసత్యశీలంబులఁ జేసి నీ కిట్లు వర్ణనం బిచ్చితి నీవు మహాపతివ్రతవు నేఁడు
నియమవ్రతంబున న న్నారాధించితివి కావున నీకు నీనాథునిం జూపెద రమ్ము భద్రి
మ్మగు నని చెప్పుచు నప్పుడోమజు దోర్ద్వాసు పెక్కు వనంబు లత్రి మించి మేటి
పర్వతంబు లెల్లం దాఁటి హిమవదుత్తరపార్శ్వంబున మహాసముద్రమధ్యంబున
బహుయోజనవిస్తీర్ణం బై నానాద్రుమలతావృతం బై నమహాద్వీపంబున శతయోజ
నాయతంబును జలపూర్ణంబు నగునొక్కసరోవరంబుం బొసగని తన్మధ్యంబున మట్ట్ల
దోపగీతంబులును బంచవర్ణవర్ణతంబులును సుగంధబంధురంబులు నై కోట్లకొలంది
నల్లిబిల్లిగ నల్లుకొని యున్నపుల్లారవిందంబులు నేతాదినందనదాయకంబు లగుటయు
నందు గౌరవర్ణంబై మహోన్నతం బగునొక్కపద్మనాళంబు భేదించి దానిలో
నణుస్వరూపుండై బిసతంతుసన్నవిష్టుండై కిట్టదళం బొందుచున్న పురందరునిం జూపి
తా నదృశ్య యయ్యె నయ్యింద్రాణియు నింద్రుని విశ్రుతంబు లగుపూర్వకృత్యం
బులం జేసి బహుప్రకారంబులఁ బ్రశంసించు చున్నంత నాతం డాతన్వీం గాంచి
యి ట్లనియె 224

ఉ. ఎందు కిదు వచ్చి లివు ♦ డి నిట మెండుటయె మ్లేచ్ఛులంగ మో
నుందరి నీకు మార్గమును ♦ జూప గ వచ్చినవారు వేరు నా
కుం దగఁ జెప్ప మన్న శచి ♦ కోరిక లీరిక లెత్తి గ్రొత్తరా
జు దపడంగ వచ్చి దిన♦మ్ము బభుశ్రేసు నీఁగు నింగిచే 225

అ. కండకావరమునఁ ♦ గానక మాఁకు నా,థోడిపాఁడుఁ గోరె ♦ దుష్టుఁ డగుచు
నేను గొంతకాల ♦ మెడ చేసికొంటి ని,ట్లున్న నుక్కి వుఁ డు ♦ నన్నుఁ జెఱుకు. 226

క.*దీనికి నే వచ్చితి నినుఁ, గా రఁగఁ జిత్తంబుచేసి ♦ శ్రీతుభుగ్వర నా
కీనాటి కుపశ్రుతివై, కానంబడె దోసపాటు♦ గా దూ యగుచున్. 227

తే. రమ్ము నీవు మహాపరా♦క్రమము మెఱయ, నహుషుఁ బరిమార్చి జేజు♦ నగ జగత్రి
యేశ్వరతఁ బొంది దే♦వేంద్రుఁడ వయి, ప్రార్థన ల్లెల్లదిక్కు♦లఁ బ్రబలఁ బొంతు. 228

---

* కూయి = రతిగణము.

వ. అనిన దివిజవల్లభుండు నిజవల్లభ కిట్లనియె. 229

చ. *కలికి పరాకనిఁ జుటకుఁ ♦ గాలము గా దనినట్లు రా దనిం
జులుకన తీఱువాఁడు మున♦నూ డని వీడనినం భయంబుచే
మెలఁగినదానఁ బ్రాణముల♦మోఁదికి వచ్చును మేదినీశ్వరుం
డలరు బలాఢ్యుఁ డై యిపుడు ♦ హవ్యముఁ గవ్యము నారగించుచున్. 230

క. కావున వేగిరపడ కా, దీవేం♦దపదంబునంచు ♦ దీపించునరిన్
జేనమెయి నోర్తుఁ దఱిపడు, నానఁటకుఁ ♦ సైఁచు టుచిత ♦ మగుఁ గదె మగువా.

తే. ఇవుడు నేఁ జెప్పినట్లుగా ♦ నీ వెవనిం, నెఱుఁగకుండఁగఁ జేయు మా♦నృపతికడకుఁ
జని మునంబయ్యె బుష్పియాన♦మునన వచ్చి, నన్నుఁ బొందుము నీ కిష్ట♦మున్న యేని.

—●—◆— ♦చీడేవి పతివంపున నహుషుని ఋషివాహనం చెక్కఁ బంపుట. —◆—●—

వ. అని యేకాంతంబునం జెప్పి మట్లు చెప్పిన నంతయుం జేసినట్ల యై మునకుఁ గార్య
సాధనం బగు ననిన నగు నని మగువయుం దెగువమెయిం బలికి భర్త వీడ్కొని
వేడ్క మెయి నహుషుపాలికిం బోయి పొడసూపినం జూచి కామమోహితుం డగు
నతండు నవ్వుచు నవ్వనిత కిట్లనియె. 233

తే. స్వాగతము నీకు నీ కేమి ♦ వలయుఁ జెప్పి, నన్నుఁ బొందుము భార్యవై ♦నిన్నువలచి
యున్న వాఁడను నతుఁ బ్రోవ ♦ నుంటివేని, సిగ్గు విడి మాటలాడుము ♦ చిగురుఁబోఁడి.

వ. అనిన నింద్రాణి వాని కిట్లనియె. 235

క. గడు వేరువడుచుకొంటిమి, కడచనినప్పటికి నీవు ♦ గదె నాహృదయే
శుఁడ వగుదు వింత యేమిటి, కెడ కొంచెపు వినుము హితము♦ యే నాకోర్కిన్. 236

చ. హరిహయుఁ డెక్కునశ్వముల ♦ హస్తులఁ దేరుల నందలమ్ములన్
దొర వగునీవు నెక్కినొన ♦ దొడ్డతనం బది యేది నీకు నా
హరికిని శూలికిం గలుగ♦నట్టిమునీశ్వరవాహనమ్ము నో
కర మలరారు నామనము ♦ కాంచిన నిన్ మునివాహనస్థునిన్. 237

ఆ. ఋషులు మోయుశిబిక ♦ నెక్కి వెలుంగునిన్, బోల రెవరు నెందుఁ ♦ బొందు నిన్ను
నధిక వై భవంబు ♦ నధిక తేజంబును, నధికకీర్తి నాకు ♦ నది ప్రియంబు. 238

చ. †అన నహుషుండు హర్షమున ♦ హల్లకపాణిదెస నిగిడ్చి చూ
పను వనజాక్షీ నీ వనిన♦యట్టి దపూర్వము వాహనమ్ము నా
కను వగు నొప్పు దీనికి స♦నర్హులు నేను మహాతపస్వి నై
తనరెదువాఁడ నాకినుకఁ ♦ దాకిన లోకము గాక నొండెడిన్. 239

---

* మేదినీశ్వరుండు = ఇట నహుషుం డని గ్రహింపునది. † కాఁక = తొందర.

క. నాకుం జాలినవాఁడో, లోకంబున నీవుఁ లేఁదు ♦ లోలాత్మీ నినుం
జేకొన నెంచితి నేనీ, వాకునఁ గైకొందు ముష్ణుల ♦ వానానమందుఁ. 240

చ. అని శచి నించివుచ్చి నహు♦షాపశేదుండు విమూఢుఁడై మహా
మునులను బిల్వఁ బంచి తన♦ముందగుచేటు నెఱుంగలేక వా
రినిఁ దనయందలంబును భ♦రించెనుహారిగఁ జేసి దేవరా
డ్ఘనవగదుర్విదగ్ధుఁ డయి ♦ కానినివాఁ డయి భావరంబునఁ. 241

తే. పోయ లయి వానిపల్లకి ♦ మోసి రవుఁ, చేయునది లేక బ్రహ్మర్షి♦ శేఖరులును
వాఁడు శంకింప కెడఁద న♦వ్యోహనమునఁ, దిరిగెఁ బని లేకయున్న ది♦గ్దేశములును.

వ. ఇంద్రాణియు నమరేంద్రాచార్యునిచెంతకుం జని వినయుంబు దోఁప నిట్లనియెం.

మత్తకోకిలము. ఏమి నేయుదు నాసుఖోహకుఁ ♦ డింతకుం గనరాఁ డయో
కామకుం డగువాఁడు చేసిన♦కాల మల్పము గుండె నో
సామి నే శర ణంటి నాపయి ♦ సాకత మ్మొనగూడ ను
త్రామునీ దేఁ దలపోయవే మనిఁ ♦ దత్పరత్వ మెసంగఁగఁ. 244

తే. అనుచు బెగడకు మమ్మ నె♦మ్మనముఁ గంకుఁ
నహుషుఁ డుండఁడు దిరుఁ డయి ♦ నడచునట్లు
నిష్టిఁ గావింతు నేను ని♦కృష్టగతికిఁ
బోవు మునివాహనమ్మునఁ ♦ బొందుకతన. 245

ఆగ్ని యింద్రుని వెదకించి బృహస్పతికిం దెల్పుట.

వ. నీమనోవల్లభుం దోడితెత్తు నని యాఖండిల్లం జెప్పి యప్పుడ విధివిధంబునం జేసి వేలిమి గావించి వీథిసంచారాత్రు నన్నిధానంబు గల్పించుకొని దేవా! నీవు దేవేంద్రుఁ డెలిసి రమ్మనిన నమ్మతించి యతం డమృతస్త్రీవేషం బనధరించి కాంచుచుండు నంతలో నంతర్ధానంబు నొంది మనోవేగంబునం జని దిక్కులు విదిక్కులును నేలయు నింగియు గిరులు వనంబులును బురంబులుం గ్రామంబులును గలయం బరికించి నిమేషాంతరమాత్రంబున మగిడి వచ్చి వాచస్పతికి దర్శనం బిచ్చి. 246

ఉ. అప్పులదక్కఁ దక్కిన నఁమస్తమునుం గని వచ్చినాఁడ నే
జెప్పఁగ నేమి యెంతను శఁచీపతిజాడఁ గనంగరాదు నా
కప్పులఁ బొచ్చి వచ్చుటకు ♦ నైతి యొకింతయు లేదు గాన ని
ట్లిప్పటి కేగుదెంచితి మ♦ తోయి భోనర్పఁగ నుండుఁ జెప్పుమా. 247

క. నావును నప్పులఁ బొచ్చుట, కీవు సమస్థుండ వగుదు ♦ వేగు మనుఁగు నా
దేవుఁడు పల్కిన మఱియుం, బోనకుఁ డిట్లనుమఁ బలికె ♦ భయ మెఱుకపడఁగ. 284

క. *జలమువలన శుచి వివ్వీల, బలనఁ ఋత్రంబు తాల♦వలనఁ లోహం
బలరి మహోష్ణతేజము, గలవై తమవుట్టుచోట్లఁ ♦గడు నన్నగిలుఁ. 249

వ. అదికావున నే నప్పలం బవేశింప నోప న న్నను గ్రహింపు మనిన దేవతేజ్యుండు జగత్ప్రాజ్యం డగునగ్నిభట్టారకుం బ్రస్తుతించుచు ని ట్లనియె. 250

సీ. నీవ దేవతలకు ♦ నిరతాన్న మొనఁగుదు, వఖలభూతములలో ♦ నగుదు వీవ
ని న్నొక్కనిం గవు ♦ లెన్నుచుందురు తివి,ధముగ నీచే జగం ♦ బమరి యుండు
విప్రులు నిను మ్రొక్కి ♦ వివిధకర్మంబుల, నుత్తమగతి నొందు♦చుందు రెపుడు
హవ్యవహుం డీవ ♦ హవ్యంబు నీవ ని, న్నధ్వరంబులయందు ♦ త్రిఖలబుధులు

తే, జగములం జేయఁ బెంపఁగఁ ♦ జంపఁ గర్త, వీవ భూతముల వహింతు ♦ వెల్లనాఁట
జలము నీయంద యుండు మ♦బ్బులును నీవ,నీకుఁ గా కింతయును లేదు♦లోకమందు. 251

మ. జననస్థానము పెద్దనేయుటలు నై ♦జం బైనధర్మంబు గా
వున నీ వంటి వశంకితుండ నగుచుం ♦ బోనాడి నీసాధ్వసం
బును నీటం జను బ్రాహ్మ్యమంత్రముల నిఁ ♦ బోషించి తేజోభివృ
ద్ధిని గల్గింతు నటంచు నట్లు నలిపెఁ ♦ దేవేజ్యుఁ డప్పావకుఁ. 252

వ. దానంజేసి ప్రజ్వరిల్లి నే నిదె నాప్రభావంబునం దేవేంద్రుం దెలిసి వత్తు నని వైశ్వానరుండు విశ్వంబునం గలనదీనదహ్రదసరస్తటాకవాపీకూపనముద్రాదిజలాశయమ్ములెల్లం గలయఁ గ్రుమ్మరుచు నమ్మహానుభావరంబు లోచనగోచరం బగుమునిందుఁ జొచ్చి దానియం దున్నపద్మవనం బెల్ల వెదకి వెదకి మృణాళగర్భంబునఁ దంతునంతానసంగతి దగిలి సూక్ష్మరూపంబుతోఁ నున్న నంకించిదనుం గని కనునంతలో మగిడి వచ్చి వాచస్పతి కవ్వృత్తాంతం బంతయు నెఱింగించిన నతండు దేవర్షిగంధర్వగణసమేతుఁ డై పురుహూతుండున్నకడ కరిగి యి ట్లనియె. 253

—•••◀ బృహస్పతి దేవతలతో నిందుఁ డున్నచోటి కరుగుట. ▶•••—

చ. ♦శతమఖ యిట్లు నీ విచటఁ ♦ జచ్చినమచ్చున శాంతి నొందఁగా
గత మిది యేమి వచ్చెఁ ద్రిజ♦గం బెఱుఁగఁ బచరించినట్టిసి
కృతులు విశిష్టముల్ సుమి ని♦కృష్టము లంచుఁ దలంచి భీతి నై
మతి చెడి పూజ్యరాజ్యమును ♦ మమ్మును గొమ్మను వీడఁ బాడియే. 254

చ. జగముల నెల్ల నేర్చ నగు♦జంభుఁడు శంబరుఁడుఁ బలుండు లో
నగునమరారులఁ ఖలుల ♦ నందఱి మందఁగఁ జేసి యుండుటల్

---

* శుచి = అగ్ని; † కృతులు = చేయుటలు.

తగు నది లోకరక్షణవిధానమ దాన నఘుంబు నిందయుక్
దగిలె నటంచునెంచు టిది ♦ తప్పు పురందరునకుఁ తవానికిఁ. 255

తే. వృత్రుఁ జంపినదానఁ బ్రాప్తించె బ్రహ్మ
హత్య మును నీకు లోఁ భయం ♦ బగునయేమొ
ఫేనమునఁ జేరి విష్ణువే ♦ వృత్రమృతికి
హేతు వయ్యెను దీని కిం ♦ తేల నయ్య. 256

ఉ. ఈవు జగద్విధాయకుఁడ ♦ వేడ్డఁడి వెల్లనుపర్వకోటికిఁ
గావుఁ లెమ్ము నిన్నుఁ గన ♦ గారనమారఁగ వచ్చినార యీ
దేవత లెల్ల నిరి దయఁ ♦ దేర్పుము కూర్పుము సంతసం బొగిఁ
గావుము ప్రోవు మున్నతినిఁ ♦ గైకొని విశ్వజనేశ్వరుండ వై. 257

వ. అని ప్రబోధించినం బ్రవృద్ధి నొంది వృద్ధశ్రవుండు నిజహూనంబున నేభ్రమీఁతి నురా
చార్యుం జూచి. 258

తే. శ్వాష్ట్రుఁ డగుత్వష్టరూపుఁడు ♦ పడియె లోక,నాశకుం డగువృత్రుఁడు♦నాశ మొందె
నేనికై మీరు వచ్చితి ♦ రేను వచ్చి, చేయఁగలకార్య మెద్దియో ♦ చెప్పుఁడయ్య. 259

వ. అనిన బృహస్పతి సురపతి కిట్లనియె 260

నీ. విను మమరేంద్ర నీ♦విసి మిట్టి దగుట న,మరరాజ్యమునకు ♦నీశ్వరుఁడు లేమి
నమరులు గొందలఁ ♦ బందుచు నహుషుని,పాలికిం జని వేఁడి ♦ పట్టి తెచ్చి
తమతేజముల నెల్లఁ ♦ దమి నిచ్చి వానికిఁ, గట్టి రమరరాజ్య♦పట్ట మవుడు
వాఁడు గర్వాంధుఁడై ♦ వర్తించి దేవర్షినరులఁ గైకొనఁ దన♦వాహకులుగ

ఆ, వాని కోడి నిన్ను ♦ వసుల రుద్రులఁ, వెదకి వెదకి యిటకు ♦ వీర లెల్ల
వచ్చినారు నీవు ♦ వచ్చి నరుం డైన,నహుషు నడఁచి జగము ♦ నడప వలయు. 261

తే. తపతపోవీర్యబలమునం ♦ గనినమాత్రి, నెరిగితేజంబు వారియించు♦నిద్ధశక్తి
గలదు వానికి నేరు నం♦దులకు నోము,చుందు రయ్యు ముపాయ మీ ♦ వంచు శక్ర.

వ. అయ్యవసరంబున యమవరుణకుబేరసోము లట కరుదెంచి పురందరుం గాంచి విను
తించి కాలోచితసంభాషణం బొనరించిన నతండు వారి నతిగౌరవంబున నాదరించి
యి ట్లనియెం. 263

నీ. లోకపాలకులార ♦ వీకఁ దోడ్పడుదురే, నహుషు నే పడఁగించు♦నాకు మీరు
నావుము వా రేము ♦ నవసితి మైన నీ,తో హవిస్సుం గొని ♦ తోషపడుదు
మనుడు నింద్రుఁడు మీర ♦ లసినట్టులే మీకు, నభిమేక మొనరింతు ♦ విభవ మంద
మన మెల్లరము నేఁ డ♦మరవల్లభులఁ గూడి,ఘోరరూపుని వానిఁ ♦ గూల్ప వలయు

తే, ననుచుఁ దనతోడఁ బ్రతుభాగ ♦ మిచ్చి పొందుఁ
గ్రీతుపతిగఁ గుబేరుండు యక్షధరపతిగ
యమునుఁ బితృపతిగాఁ బాశి ♦ యప్పతిగను
నాన వెట్టి హవిర్భాగ ♦ మందఱి కిచ్చి. 264

వ. వరదుం డై వాసి గలిగించి వారితో వానవుండనహుషవధోపాయం బరయుచున్న
సమయంబున నగస్త్యుం డరుదెంచి దేవేంద్రుఁ గాంచి. 265

—◆◆— అగస్త్యుం డింద్రునకు నహుషవధని చెప్పుట. —◆◆—

ఆ. విశ్వరూపుఁ జంపి ♦ వృత్రునిఁ బరమార్చి, లోకబాధ లుపుచు ♦ లోకవినుతు
నిన్నుఁ జూడఁగంటి ♦ నీదాయ నహుషుండు, నష్టుఁ డయ్యెఁ గిరుల ♦ భ్రష్టుఁ డగుచు. 267

వ. అనినం బరమానందకందళితహృదయారవిందుం డై దేవేంద్రుండు. 267

ఉ. *స్వాగతమయ్య నీకు మునిచంద్రమ! కైకొను మర్ఘ్యపాద్యముల్
భాగవతోత్తరుండ వగు బ్రహ్మముసింగ్రుఁడ వీవు నిక్క గన్క
నాగొవ రెల్లఁ దీఱె నిఁక ♦ నల్వురిలోఁ దల యెత్తుకొందు నా
యోగము, మంచి దయ్యె నెటులో నహుషచ్యుతి నాకుఁ జెప్పవే. 268

క. అనుడు నగస్త్యుఁ డిట్లను, విను మమరేంద్ర నహుషుండు ♦ వెడలినవిధముఁ
వినిపింతు దేవపతి నను, తనగర్వమె తనకు భ్రష్ట ♦ తం దగిలించెఁ. 269

చ. †అహరహముఁ బ్రశమంబునకు ♦ నై తనపల్లకి మోయుమానుఁ లా
నహుషునిఁ బల్కి రిట్లాకడి ♦ సంబున గోపులపోక్షణంబునఁ
మహిమము బ్రాహ్మణంబు లగు ♦ మంత్రములు దగు నవ్వి నీ కెదఁ
మహితములుం బ్రమాణములు ♦ నాఁబడునే యన వాఁడు కా వనెఁ. 270

క. నావుడు మును లిట్లని రో, దేవేంద్ర యధర్మమంద ♦ తీరినకతనఁ
నీ వెట్లు ధర్మ మెఱుఁగం, గా వత్తు ప్రమాణ మందుఁ ♦ గలుగుఁ మాకుఁ. 271

ఆ †అనిన మునులతోడ ♦ నతఁడు వివాదము, విడనియట్లు పూని ♦ వెడఁగ యగుచు
నూడ లెఱుంగ కీను ♦ వాడమఁ బై వాదించు, నాశిరంబుఁ దన్ని ♦ నాసిరిల్ల. 272

వ. అట్ల కడకాలం దన్నిన నే నతనిపైఁ గన్నెఱ్ఱచేసి. 273

శా %ఓరీ క్రూరకిరాత పాతకములం ♦ దూర్పోక పో నేలరా
యీరీతిఁ బ్రముఖ లెంచు బ్రాహ్మణములఁ ♦ హీ యంచు నిందించుచుఁ

---

* గొనుట = తాపము; బాధ. † గోపులపోక్షణంబునఁ = వేదమందు గోప్రోక్షణమంత్రము లని యొక భాగమునకుఁ బేరు. ‡ పైవాదించు = పొగ్చువాదించు; % ఓర్పోక = ఉబుసుపోక.

వీరిం దూఱుచు నన్నుఁ దన్నితివి జీ♦వింపంగ నాశింపవో
క్రూరత్వం బిది కాల్చివుచ్చదొకొ నీ♦కు న్వాహకుల్ మానులా. 274

వ. నీవు పరిక్షీణపుణ్యుండ వై తి కావున స్వర్గపదభ్రష్టుండవై మహీతలంబునం బడి పది వేలసంవత్సరంబు లజగరంబవై యుండు మని శపించి శాపభయపీడితుండై దీనుం డైనవాని కనంతరస్వర్గప్రాప్తి నను గ్రహించితి నంత బ్రాహ్మణకంటకుం డగునా దుష్టుండు దేవరాజ్యభ్రష్టుండై దుర్గతిం బొందె నని మతీయును. 275

క. జగదేకకంటకుం డనఁ, దగునహంకారుఁ డెడయె నిఁక♦ దడయక నీ వీ
జగముల నెల్లం బ్రోవుము, పొగడిత కెక్కంగ నమర♦పూజ్యుండ వగుచున్. 276

చ. అనిన మహర్షులున్ సురలు ♦ హర్షసమన్వితచిత్తవృత్తులై.
మునివరు నెంతయుం బొగడి ♦ మ్రొక్కిరి మిక్కిలి భక్తియుక్తి న
య్యనువున నచ్చి రచ్చటికి ♦ సచ్చరలున్ సురలోకసుందరుల్
ఘను లగుదేవయోనులును ♦ గందొవఁదిందుగ నిందుఁ జూడఁగన్. 277

—●—◆ ఇందుఁడు మరల వచ్చి యింద్రపదంబు నొందుట. ◆—●—

ఉ. *అంత బలాంతకుండు సక♦లాసురబృందసనూవృతుండు శు
ద్ధాంతజనాంచితుం డగుచు ♦ ధర్మ్యుఁడు లోనగులోకపాలు ర
త్యంతవిభూతితోడఁ దన♦దండ నడక్ మును లంటి రాఁగ జో
దంతిని నెక్కి మొక్కలము ♦ దొక్కినఁగాఁ జనె రాజధానికిన్. 278

క. వేలుపులత్రేఁపు పొలో,మిలలనాసహితుఁ డగుచు ♦ మేలు పొసంగన్
బాలించె ప్రభుసనంబుల, నేలోపము లేకయుండ ♦ సిద్ధచ్ఛత్రక్. 279

వ. అయ్యవసరంబున నంగిరసుం డరుదెంచి మించిన వేడ్క నధర్వవేదమంత్రంబుల
దే వేంద్రుం బూజించుటయు నతం డతనికి నంతసించి వరంబుగా నపుడు పఠించిన
వేదభాగంబున కధర్వాంగిర స్సని పేరువెట్టి యజ్ఞభాగం బనుగ్రహించి పుచ్చి
వియచ్చరుల నెల్ల నాదరించి మహామునుల నన్ని మన్నించి త్రిభువనస్తోత్ర
పాత్రుండై పూజ్యామరరాజ్యపాలనంబు సేయుచు సుఖంబుండె నని వెండియు. 280

ఉ. ‡వింటివె ధర్మరాజ బల♦భేదియు నిట్టులు దుఃఖభాజి యై
గెంటఁగ లోనికష్టము లు ♦ కించుబలెం గొన నీవు నీదుకాల్
ల్గంటియుఁ దమ్ము లన్ వనులఁ ♦ గష్టికి నై తి మటంచుఁ గుందకుం
డింటర మేగ నొందఁగల ♦ రింద్రునకుం దగి రాజ్యసౌఖ్యముల్. 281

---

* మొక్కలము = ఉత్సాహము. దొక్కినఁగా = కలసి. ‡ ఇంటరము = సంకటము.

తే. శకశిఖాత్రవులట్లు నీశత్రు లైన,కర్ణదుర్యోధనాదులు ♦ తూర్ణముగను
నాసిరిల్లెద రఖిలభూ♦నాధుఁడ వయి, నీవు నీవారితో సుఖ♦శ్రీ వెలయుదు. 282

ఉ. మానవలోకమందు నియ♦మంబున నెవ్వఁడుగాని యియ్యుపా
ఖ్యానము విన్ననూత్ర నభి♦యాతిభయం బతి భూతపావు డై
మానుగ నిందు నందును గ్ర♦మంబున సౌఖ్యము నొందు నాలమం
దైన రివుక్షయం బగు జ♦యంబు యశంబును బొంద నయ్యెడిఁ. 283

వ. అని శల్యుఁ డాశ్వాసించి చెప్పిన నప్పాండవాగ్రజుఁ డభినందించుచు వానిం
బూజించి నీవు కర్ణునకు సారథ్యంబు సేయునాఁడు నామాట మఱువ వల దని
మాటికిం జెప్పి యంపివుచ్చిన నతఁడట్లు చేయుఁ గావున మని వాని నామంత్రించి
నిజపరివారపరివృతుఁ డై హస్తినావురంబునకుం జనియె నంతరంబ. 284

రాజు తెల్లసు సేనలతో నిరుపీడులకుం జేరుట.

మ. క్షితి నందందఁ బ్రసిద్ధిఁ గాంచినభట♦శ్రేష్ఠుల్ రణోత్సాహనం
భృతచిత్తంబున వచ్చి మొత్త మగుచుఁ ♦ బ్రేంఖన్మహాస్థితో
నతనిం జేరఁగఁ గృష్ణుతమ్ముఁ డపు డే♦కాక్షౌహిణీసంఖ్య తో
చతురంగం బగుసేనతోడఁ గడుని♦చ్చం జొచ్చెఁ గాంతేయులన్. 285

సీ. అంతఁ జేదీశ్వరుం ♦ డగుధృష్టకేతుఁ డే,కాక్షౌహిణిం గూడి ♦ యరుగుదెంచె
నంతసేనయు తన♦నంతుగాఁ గొనితెచ్చె, శౌర్య మొప్పఁగ జరా♦సంధసుతుఁడు
నన్నదమ్ములు కేక♦యాధీశు లేవు రే,కాక్షౌహిణీసేన ♦ నంటి వచ్చి
రలఁదుపదుండు వు♦త్తులు దాను నెక్క♦య,క్షౌహిణీబలముతోఁ ♦ గదలి వచ్చెఁ

తే. భార్గవశేయమహీపాల♦పరివృతుఁ డయి, సుస్థిరాజేయ్రసుఁ డతియ♦మహితబలము
గొలువఁ బుత్రుల మంత్రుల♦గూడి వచ్చెఁ, బాంచపుత్రుల కనిఁ దోఁప♦డెడునిచ్చ.

వ. మఱియు సాగరానూపవాసులం గూడి వచ్చినపాశ్చాత్యనిజలంబు మున్నుగా నానా
దేశంబులనుండి వచ్చి చేరినాగణ్యులు నొక్కఁ డక్షౌహిణికి, గలిసియుండి రిట్లు
కూడంబడినపాండవసైన్యం బంతయు నేడక్షౌహిణులై లక్షీంపఁబడి నెయ్యంబు
వీడి కయ్యంబునకుఁ గాలుదువ్వి చుండె నట్ల నటఁ జేకితాతబలసంవృతుండై
భగదత్తుం డొక్కయక్షౌహిణితోడను శూరాగ్రేసరుం డైనభూరిశ్రవసుండును శకు
హృదయశల్యుం డగుశల్యుండును బ్రత్యేకింబ యొక్కొక్కయక్షౌహిణితోడను
భోజకృపకృతాంధకజనసందోహసమావృతుం డగుకృతవర్మ యొక్కయక్షౌహిణితోడను
సింధుసౌవీరవాను లగుజయద్రథపముఖు లొక్కయక్షౌహిణితోడను శకయవనాసికినీ
విరాజితుండై కాంభోజరా జైనసుదక్షిణుం డొక్కయక్షౌహిణితోడను నవంతిదేశా

ధీశులగుమిదానువిందులు ప్రత్యేకంబయొక్కొక్కయక్షౌహిణీసేనలున్ వెట్టిరి. మఱియు దక్షిణాపథవాసులైనవీరసేనలుం గూడి మాహిష్మతీపురేశ్వరుండగునీలుండు ముమ్మొనగానానాదేశబలంబులుండి వచ్చినసేనలు మూడక్షౌహిణులకుం గలిగియుండి రిట్లు సమగ్రసేనం బైనదుర్యోధనబలం బంతయుం బదునొకండక్షౌహిణులై దాక్షిణ్యంబు విసిచి ప్రాణంబు లాశింపక చిచ్చ పెట్టినట్లొరుచిత్తంబున హత్తుకొనియుండె నచ్చట్యవసరంబున. 287

చ. ధరణీధరరాజితో ధరణి ♦ వా సది యాచిందో యనంగ నై
పరిపరిరీతులన్ దెసలు ♦ పట్టనియట్టులు బెట్టు మ్రోయుచున్
భర మయి నేల ప్రక్కదల ♦ వచ్చినసేనకు హస్తినాపుర
గరగిరి గాలుపెట్ట నవ♦కాశము లేదినుమంతయేనియున్. 288

వ. ఇట్లు ప్రోగుపడినమూగ కెల్లం గౌరవేశ్వరుండు గురుజాంగలంబుసందును బంచనదంబుసందును రోహితారణ్యంబుసందును గంగాకూలంబుసందును సహిచ్ఛత్రంబుసందును గాలకూటాంబుసందును వారణావతంబుసందును వాటధానంబుసందును యామునపర్వతంబుసందును విడిదలు గావించి ప్రభూతధనధాన్యసంభృతంబులగునట్లు గావించిన నవి యెల్ల నెల్లడం బెల్లు రేగి విచ్చలవిడి విహారంబుమండె నంత.

పంచమాశ్వాసము.

ద్రుపదపురోహితుండు ధృతరాష్ట్రునొద్దకు వచ్చి వాగ్భాషించుట.

మ.¶ ప్రమనుండై ద్రుపదావనీశుఁడటు సంప్రార్థించి పంపంగఁ బాం
డుమహీనాథసుతేష్టకార్య మని సంతోషించుచున్ గాయబా
రము గావింపఁ బ్రయాణమైనదివిజాధ్యక్షాధిపుల్వాఁడై కురూ
త్తములన్ దంతిపురీపురంబునకు సంశ్రీ వచ్చె నిం పెచ్చుగన్. 290

వ. వచ్చి ధృతరాష్ట్రభీష్మవిదురులం గాంచి సత్కృతుండై పాండవేయులకుశలం బెఱిం గించి వారికుశలం బెఱింగి వేరొలగమ్మున సర్వసేనాపతిత్వమధ్వంబున నెల్లరకుం దేటపెల్లంబుగా నిట్లనియె. 291

ఉ. తెల్లము కాదె ధర్మ మది ♦ ధీరజనోత్తరులార మీకు నే
చెల్లద చెప్పఁ బూను టిది ♦ చెప్పెదనర్థము నొప్పఁ జేతకై
చెల్లెలు నం చనుగ్రహము ♦ నేయుఁడి యీధృతరాష్ట్రపాండు లిం
పుల్లసిలంగఁ బుత్రులయి కొక్కని కెందు నవిశ్రుతంబుగన్. 292

¶ ఆరాధించు = పంతోషపఱుచు;

తే. పైతృకం బగుధన మెల్ల♦వార లిర్వు
రకు నవల వారివుత్త్రీకు♦లకు నమూన
ముగఁ గొనఁ జెల్లు నిట నిట్లు♦పోక ధార్త
రాష్ట్రులక పోయె నేనుందు♦రచ్చ యందు. 293

మ. నికృతిం బాండవపైతృకార్థ మగుదా♦నిం గొంటయే కాక యీ
సుకృతుల్ వారల నెట్టియిక్కములలోఁ♦ జొచ్చిల్లఁగాఁ జేసిరో
యిఁక వా రెట్టివిపత్తులం బడిరొ మీ♦ కెల్లన్ సమగ్రంబుగాఁ
బ్రకటం బయ్యెను గాదె చెప్పఁ బని నం♦ప్రాప్తించునే నా కిటన్. 294

తే. ప్రాణగొడ్డంబులకు నయి♦బ్రతికి వారు, ఖాండవప్రస్థమున నుండి♦ దండితనము
వలన గెలిచినరాజ్యమున్♦ లలి హరించి, వెడలఁగొట్టిరి వనులకు♦ వీరు వారి. 295

క. వాని నొకింతయు నెఱుఁగని, వానివలెం బెద్దరాజు♦ వర్తించు నిటుల్
వీనియుపేక్షయె కారణ, మై నెగులుం దెచ్చె నిందు♦ నందుఁ దలంపన్. 296

చ. పదమున వీరు వారి కప♦మాన మొనర్చినఁ జుప నెంచినన్
నదమున యాజ్ఞసేని కటు♦ నల్పిన నల్పము గానిరాజ్యసం
పదఁ గొనినన్ వనిం బఱుపు♦సాయము వన్నిన నెన్ని చేసినన్
మది నవి వెన్కఁ ద్రోసికొని♦ మానక సామము కోరి రాదొరల్. 297

క. వారియు వీరియు వృత్తము, మీరలు మది నరసి చేయి♦ మిగులక యుండన్
దీఱిచి దుర్యోధనునకు, వారక తగుబుద్ధి చెప్ప♦ వలయుం జుండీ. 298

ఉ. పోరితముం బొనర్చుటకు♦ బుద్ధిఁ దలంపరు పాండవేయు లి
క్కౌరవకోటితోఁ గలసి♦ కాలము వచ్చుగ నెంచుచుందు రీ
భారతలోకనాశనము♦ వారికి నిష్టము కాకపోయినన్
వీరలకారణంబునను♦ విగ్రహ మైనను జంక రింతయున్. 299

వ. అం దేడఅక్షౌహిణు లిందుఁ బదునొకం డక్షౌహిణులు వారు మ మ్మెట్లు పోరి జయింపఁ
గల రని మీకుఁ దలం పగునేనిం జెప్పెద నాకర్ణింపుఁడు. 300

తే. కవలు భీముఁడు సాత్యకి♦ గండుమగలు, గల రొకొక్కరు వేయియ♦క్షౌహిణులకు
దీటుపచ్చినపోటరుల్♦ తెలియదోటు, వారిబాహుపరాక్రమ♦ప్రతిభ మీకు. 301

శా. మీ సైన్యం బిది యేమిలెక్క రణభూ♦మిం గట్టి యగ్గాండివే
ష్వాసంబుం గొని వానుదేవసఖుఁడై♦ వర్తించినన్ సర్వలో
కాసాధ్యం బగు సైన్య మైనను నిమే♦షార్ధంబునన్ నాశ మా
నేసం దేహము లేమి ఫాలనయనుం♦డే యౌఁ డె నా కీడికిన్. 302

క. లోకము లన్నియు నొకయె, త్తాకట్టి యొకెత్తు గాఁగ ♦ నన వచ్చు ననిఁ
మీ కగుమాఁకలు వానికి, వాకొన నాకచీరికైన ♦ వచ్చునొ రావో. 303

వ. మఱియును. 304

చ. సకలచరాచరంబులను ♦ జంపఁగఁ బెంప సృజింపఁ గర్త యై
ప్రకటితసన్మహాత్వమున ♦ భాసిలుదేవుఁడు వానుదేవుఁ డా
సుకృతుల కిష్టుఁడుఁ సఖుఁడు ♦ చుట్టము నేడ్డడ శిక్షకుండు ర
క్షకుఁ డయి పాయకుండు ననఁ ♦ జాలదె తక్కిన వెల్ల నేటికిఁ. 305

తే. మేటినేనబలమ్ము కిఁ♦రీటివిక్రమమ్ము వానుదేవునిబుద్ధిఁ♦ముత్త్ర మేక
మై పొసంగుచునుండ నేఁ ♦ డైన గాని, తెలిసి యుద్ధ మొనర్పంగఁ♦దివురఁ గలఁడె. 306

క. కావున మీ రీఁగల డే,దో వారల కిచ్చి యిచ్చ ♦ నొందఁగ నుండుం
డీవేళ దప్ప నీకుఁడు, భావింపుఁడు ధర్మపథము ♦ ప్రాజ్ఞుల రగుచుఁ. 307

వ. అనిన విని ప్రజ్ఞావృద్ధుం డగుభీష్ముండు వానిం బూజించి యిట్లనియె. 308

ఉ. భాగ్యము గాదె పాండవులు ♦ బన్నము లీఁగి సహాయవంతులై
ఋగ్యజురాత్మకుం డయిన♦కృష్ణునిఁ గూడి దురం బొనర్ప వై
రాగ్యము గల్గి శాంతియ నఁ♦రం బని వీరలపొందుఁ గోరుచుఁ
యోగ్యత యెంతునుం దెలియ ♦ నుత్తమవృత్తి నెసంగు టూరయుఁ. 309

ఆ. బ్రాహ్మణుండ వగుటఁ ♦ బరున మై నీవాకు,వఱలుచున్న నివు ♦ వలికినట్టి
దెల్ల సత్య మనుచు ♦ నిందఱు నెఱిఁగిరి, పాండుపుత్రు లిమ్మఁ ♦ బనుట నిజము. 310

క. పృథ మొందఁగ నర్హులు, స్తుతమతు లై యుంతుపాంతు♦నుతు లివ్వేళఁ
ధృతరాష్ట్రనుతులు వారల, సతిమైత్రిం బొందిపోవఁ♦గ టగు నుచితగతిఁ. 311

చ.‡అరయ మహారథుండు సరుఁ ♦ డాహవమందు శరాసనంబునుఁ
శరములు వూని యున్నతటి ♦ శంబధరుండును నోర్వ నోపఁ డె
వ్వరి నిఁకఁ బేరుకో నగును ♦ వాఁడె సమర్థుఁడు ముజ్జగంబులం
బురహరునిఁ రణంబునను ♦ బొల్లగఁ గొట్టిన జెట్టి గాఁడొకో. 312

వ. అని పలికినం గురువితామహానిపలుకు లాక్షేపించుచు నక్షీణమన్యుసమన్వితుం
డగురాధేయుండు రారాజుపైఁ జూపు నిగిడించియుం బురోహితునిదిక్కు మొగంబై
యిట్లనియె. 313

---

‡ శంబధరుఁడు = ఇంద్రుఁడు;

భీష్ముండు ద్రుపదపురోహితుం గర్వించుగర్ణం దెగడిపలుకుట.

క. ఇల్లాగు లేల వెండియు, నెల్లగతం దెలిసిరట్లనే జూచుటనం
దల్లన సాబలుఁ డొకినెఁ, దెల్లముగా బ్రహ్మదత్తి తెగి దాయ చనెన్. 314

చ. %నమయ మనఁ బ్రాహ్మణుఁడు గరవ ♦ జాలక జాలక మూఁడి పైత్యకా
ర్థమ్ము గొనం నాహరిసి స్రుప♦దక్షితిరాధుని యన్యనాధునిఁ
గనుఁగొని యాతఁడో రుపకుఁ♦చంచలమునం బొనరి చి వచ్చినం
గ్రమ్మన మాకి బీరు రు ప్రభున్న ♦ రం చని రాజ్ఞకు వారి కిచ్చనే. 315

క. నాగా, చాగే చ్చు, కిర్ర్ కాలుఁ మగ చాఁ ♦ నుగునే వరికిం
బోలి నీ లేల యం ఁ, బలుకఁ నమ ♦ నీ ప్రభు విచ్చెన్. 316

గ. ఏ పైన్ ప్రాహ్మణుఁ డేనియుఁ బ్రాణాపేక్షమును వ ♦ ప్రీతిం గొనఁగ బ్రాండవుల్
మాపి గాలిఁ బ్రిన ని ఁ ♦ ప్రాహ్మణుఁ డన్యులు ప్రాహ్మణుల్ బ్రతిలిపఁ బో
యి శ్రీ ఁ ప్రాహ్మణ్యాగ్ర్యాహ్మణ్యుఁ ♦ డై నాఁ డే శ్రీ ప్రాహ్మణ్యము
ప్రతి కై నెల్లరి ♦ ప్రాహ్మణులు దొ ♦ ఱ నెల్లరు వచ్చుచేన్. 317

వ. అనిన గర్ణుం డమకు గాంగేయుఁ డర్జునుఁ కి ప్లనినెను. 318

శా. మాటలు వచ్చు హెచ్చుగను ♦ మాత్సర్యు లెల్లరు నీకుఁ గారు వా
చాట! వలి వ ఁ బెకి కిటు ♦ చాలు నిఁ! నిను నే నెఱుఁగ రా
మేటివగం బ్రాండ నిను ♦ మేఁటను నీవురాజు సూడఁగా
నోటుల మాటుల న్నిగుల ♦ నేసెను గాదటె గోగ్రహా బునన్. 319

క. యుఁచితి నం ఁ బీరిము, లుఁచెన పీ ♦ ర్యోఁ దెప్పి ♦ ట్లొనరింపం
గుఱుకొని యుఁకియున్న మనఁ మ్మదఱి మ ♦ ఱఁ దెగి మన్నుఁ నింగఁగ ♦ దగినద కాదే. 320

వ. అనిన విని ధృతరాష్ట్రుఁ డా కుదరిపడి గాంగేయు నసునయించి రాధేయుం దెగడి
గ్రుచదపురోహితునిచే మొగంబై. 321

శ్లో. శ్రీకాకు బాహ్మణులకు నెల్ల♦లోకములకు, నెగాలనుగాఁ జెప్పె వెన్నదీ♦నుతుఁడు మీము
లెవ్వ మోజించి సంజయు ♦ లేఁబగటున, పార్థపాలికి బుచ్చెదఁ ♦ బదుము నీవు. 322

వ. అని యానిం బహూకరించి యంపిపుచ్చి సంజయు రావించి సభానదు లెల్లరు విన
ని ట్లనియె. 323

ధృతరాష్ట్రుండు పాండవులయొద్దకు సంజయుం బెప్పిపుచ్చుట.

ఉ. భవ్యయశోవిశాలు లగు♦పాండుకుమారులు వచ్చి యయ్యువ
ప్లావ్యమునందు నుండి రఁట ♦ బంధులు దారును నీవు వోయి నీ

---

† ఇల్లాగులు = ఈవిధములు; % జాలకము = కపటము; § లేఁబగటున = ప్రాతఃకాలమునందు.

శ్రావ్యవచోవిలాసము పొసంగఁ బ్రసంగము నొప్పఁ జేసి క్లే
శవ్యయ మై మదు ల్పొదలుచందమునం బొనరించి రమ్మొగిన్. 324

క. మనచేసినపుణ్యఫ, మున, వనవానక్లేశ మీఁగి ♦ వచ్చినవారిన్
గని లేర్పు నీదునేర్పున, ననునయవాక్యప్రకార ♦ మనువుపడంగన్. 325

క. మీపై నిష్పము వారికిఁ, గోపము లేకుండునట్లు ♦ గుప్తాత్ములఁ
రూపించి చెప్ప మెప్పము, నాపట్లన్ మిథ్య లేమి ♦ నమ్మిక పుట్టన్. 326

ఆ. పైతృకంబ కాక ♦ పయి వారిసాన్నిధ్య, మైనశ్రీయు నాదు♦నాత్మభవుల
కవుట వారి లివ్వ ♦ డిలుగ కుండురె నాకు, శాంతి నిలుగఁ జేయు♦చంద మెట్లో. 327

సీ. ధర్మార్థములు వారు ♦ దమిలి కామ్య మొనర్చువారు దోషము వారి♦వలనఁ గాదు
కామసంగతిఁ బడి ♦ గర్వితాపాప్తిలో, గాఁడిమ వారిది ♦ గారు వారు
క్రోధహ్వానంబులు ♦ తూర్పుహానలు శీత, ఘుర్మములో గలుగ వా♦ఘనుల కెవుడు
ధృతియుఁ బ్రజ్ఞయుఁ బూని ♦ స్థితి గల్గి సుఖదుఃఖముల కెడమొకి వా♦రలరుచుండ్రు
తే. మిత్రులకు వారిధ, మెల్ల♦మిపుల లుండఁ, నొనఁగుమురు వారిమై త్రియు♦నెనఁగు నెపుడు
సభిలషింతురు న్యాయార్థ♦మున వారు, వారి కరయంగ నెవ్వాఁడు ♦ వైరి లేఁడు.

చ. ఖలుఁడు సుయోధనుండు మన♦కర్ణుఁడు దుర్మదతిగ్మచిత్తుఁ డై
సలలితమూర్తులన్ విపుల♦శౌర్యసమంచితకీర్తు లై ధరన్
వెలసినపాండుపుత్రులకుఁ ♦ బెంచిరి కోపము దాన నింతి యై
మొలచినవైర మన్ మొలక ♦ భూరితిరోర్విజ మయ్యె నియ్యెడన్. 329

తే. ఇట్లు బెదరించి నాకొమ్ము ♦ కేమొ చేసి, పాండురాజకుమారుల♦భాగ మీకి
తాన కొని సౌఖ్య మందఁ గఁ♦దలఁచు నకట, వారు జీవించియుండఁగా♦నశే మె తనకు.

క. జగ మెల్ల వారిచుట్టమ, యుగుఁ బగ లెవ్వరును లేని♦యది నిక్కువ మీ
వగ నపచార మొనర్చిం, బగఁ గొని నాకొడుకు కర్ణు♦పలుకున నకటా. 331

ఆ. బాల్యచేష్టితంబు♦పగిది నాకొఅగాని, కొడుకుచేత యయ్యె ♦ వెడఁగు వాఁడు
దాన ఫలము నొందఁ ♦ దలఁచుట తప్పది, వ్రేలఁ బొముకొఁ♦ ♦ వెఱికినట్ల. 332

చ. †అనిమొన నయ్యుధిష్ఠిరున ♦ కచ్యుతుఁ డర్జునుఁడున్ వృకోదరుం
డును నహదేవుఁడున్ నకులుఁ♦డున్ విరటుండు శినిప్రవీరుఁడున్
ఘను లగుసృంజయాదులును ♦ గల్గి మహాభయదక్రమంబునన్
గానకొని పోరుచున్నతఱిఁ ♦ గొందఱునే నిట నిల్వనుందురే. 333

† శినిప్రవీరుఁడు = సాత్యకిఁ

స్రగ్ధర. గాండీవజ్యారవం బు♦త్కట మయి దెసలం ♦ గ్రమ్మి పర్వంగ గర్వో
ద్దండుండై భండనోర్వి ♦ దగి రథము మొగ ♦ దైత్యవిద్వేషి యుండ
జండాశుండో యనఁ ♦ శ్రమము లనుకిరణ♦జ్వాలల స్నేల లెల్ల
నిండం గావించుజిష్ణు ♦ నెఱి నెదురొనఁ ♦ లేదు లోకత్రయంబున్. 834

సీ. విజయంబు గాంచె నే♦వీరవరేణ్యుఁ డు, త్తరకురుభూముల ♦ వరుసతోడ
గెలిచె ఖాండవవన♦క్రీతి నేమహారథుఁ, డింద్రాదిసురల న♦హీనశక్తిఁ
బోరి మెప్పించె నే♦భూరివిక్రముఁ డింద్ర, కీలమహాద్రిపై ♦ గిరిశుఁ దాఁకి
గోగ్రహమున నేమ♦హోగ్రతేజుఁడు మన, యెల్లర నొల్లఁబోఁ ♦ దెచ్చి నేసె

తే, నమ్మహోన్నతవిక్రమ♦ఖ్యాతుఁ డైన, శ్వేతవాహనుఁడు మోపెట్టి ♦ చేతివిల్లు
వేగ బాణపరంపరల్ ♦ వేయుచుండ, నెదుర నాలమున న్నిల్వ ♦ నెవ్వఁ డోపు.

క. నాగాయుతబలుఁ డైనను,దాగతిపుత్రుండు చే గ♦దాదండము సం
యోగము నొందఁగ బగతుర, కాగుడెదుఁ ల్పనఁగఁ దోఁచు ♦ నాహవమందున్.836

తే. భీమనామోన్నతం బగు♦భీమసిన్ని, కురుకులమారశార్దూలవిఁ ♦ గుప్పఁగూరఁ
గాల్చివుచ్చెదు నమరోష్ణ♦కాలమైన, దాని కెదు రింతయును లేమి ♦ తథ్య మరయ.

తే. కృపునితోడ జిష్ణునితోడఁ ♦ గృష్ణతోడ, ద్రోణునితో భీష్మతోడను ♦ దొడరి విల్లు
విద్య నేరిచి లోకైక♦వీరుఁ డైన, సాత్యకి రణంబునఁ వారి♦సాయ మంటవె.838

సీ. శ్యేనంబు పక్షులఁ ♦ జేయునట్టులు మా ద్రిబిడ్డ లరులఁ ♦ బోల ♦ బిరుదు గలరు
ఘనుఁడుధృష్టద్యుమ్నుఁ♦డనుకాలయముఁడందుఁ, బొదలువారికిఁ ప్రాణ♦పదమువాఁడు
క స్మిష్టచేసినఁ ♦ గాంతేయవరు నెడ, రించి జీవించువాఁ ♦ డెంచఁ గలఁడె
మత్స్యదేశేశుండు ♦ మాటలఁ బోయెను, వాఁడె పాంచ్యము వారి♦వాఁడికత్తి

తే, ద్రుపదుఁ డెంతకు లేఁడు చే♦దిపతి యనఁడె, యల్లతులం బోదురే కేక♦గూధినాథు
లిందఱుం బాండవులపక్ష♦ముం బోల, మాసగొన కుండి రని వింటి ♦ నయ్య యిపుడు.

ఆ. అనుభద్రకొమరుఁ ♦ డభిమన్యుఁడును ద్రౌప, దేయపంచకంబు ♦ వాయువేగుఁ
డగుహిడింబసుతుఁడు ♦ ననిమొన నిల్చిన, నెదిరి నిలువ వశమె ♦ యేరి కైన.840

వ. మఱియుం బాండ్యశారూఢకృంజయ ప్రముఖనానాదేశాధీశులం గూడి గిరిదుర్గవన
దుర్గాశ్రయులును సాగరానూపవానులును నానావిధాయుధవిభవవిశేషసమంచితు
లును నగుశకయవనబర్బరపులిందపుల్కసాదు లైనమ్లేచ్ఛవీరులు నత్యుత్సాహంబున
యుయుత్సునులై వచ్చి పాండవబలంబులం గలసి గంపమిగిలి యుండి రని వింటి
నని వెండియును. 841

మ. శిశుపాలుఁ వధియించునట్టితఱి నా♦శ్రీకృష్ణసింహంబుఁ గాం
చి శతోర్వీశమృగంబు లెల్లఁ బఱచెఁ♦ జేడ్పాటుమై నట్టివా
నిశితాంగంబున జిష్ణు నెట్టయెదుట♦స్వీకించి మాపైన్యమం
దు శరంబుం గొని పోర నుండిననరుం♦డుం గల్గు నా కొప్పనే. 342

క. లోకప్రసిద్ధశార్యశ్రీకుం డగువానుదేవుఁ♦ జిత్తమునందుం
జేకొనినమాత్ర నాకుఁ, వ్యాకులత ఘటిల్లకుండు♦నా తలపోయఁ. 343

మ. *నరనారాయణు లిద్దఱుఁ♦ మనమునం♦ దక్కింప శక్రాచ్యుతుల్
ధరణీభారము వాపఁ బుట్టి రిటు నా♦దాయాదు లొక్కింతయున్
వరయం జాలనిమందబుద్ధు లయి పో♦ రాశించి లేమంను ని
క్కురువీరాళికిఁ జేటుకాల మిది చే♦కూరెం జుమీ సంజయా. 344

క. ఇరువురు కృష్ణులు నొకరథ,వరమునఁ గూర్చుండి యనికి♦ వత్తు రనంగఁ
బరిపరివిధముల నాపది, పరికింపించెడిని దుఃఖ♦భాజన మగుచుఁ. 345

మ. †హరికిం గొంకను భీమసేనునకు నే♦ నధ్యాత్మ డింకన్మహా
శ్వరునిం దాఁకినపాకశాసనికి నే♦ జంకన్మహావిక్రమ
స్మరణం దాల్చినమాద్రినందనులకున్♦జోదీప్తికిం డొంక దు
ర్భరతేజం డగుపాండవాగ్రజునికో♦పస్ఫార్తికిన్ జంకెదఁ. 346

తే. కుశిచికూర్చుండఁగా లేక ♦ కొమరు క్రోవి, చిక్కకుం గాలు ద్రవ్వుచుఁ♦ జేసె నికృతి
ధర్మతనయునకుం గిన్క ♦ దగులఁ జేసె, నదియె ప్రాణాంతకం బగు ♦ నక్కట కట.

సంజయుం డుపప్లావ్యంబునకు వచ్చుట.

వ. కావున నీ వివు డాలసింపక పాంచాలరాజచమూనివేశసంబునకు రథం బెక్కి పోయి జనార్దనసహితు లగుపాండవులం బాంచాలాదులం గాంచి కుశలం బడిగి యుధిష్ఠిరుం బ్రీతియుక్తవచనంబులం దేర్చుచు ధృతరాష్ట్రుం డెప్పుమను శాంతి గోరియున్నవాఁ డని చెప్పి యప్పుండరీకాక్షునికటాక్షంబు వడయ మాటలాడు మమ్మహాత్ముల డుగ్రహించి నీమాట లెయ్యకొనినం బాండవులు నియ్యకొందురు వాని మాట కెందు నెదురాడువారు లేరు దానంజేసి మనకుం గార్యసిద్ధి యగు మతియుఁ దక్కినుంగలసంజయ కేకయాదులతోఁ గుశలప్రశ్నంబు చేయుచు నెల్లవారికి నా శాంతహృదయం బెఱుంగం జేసి సమయోచితసల్లాపంబుల సర్వలోకహితంబు గావించుఁగాని ర మ్మని పంచిన మంచిది యని సంజయుండు నాతనిచెప్పినచొప్పున

* దాయాదులు = జ్ఞాతులు, తోడుకులు;

† డింక = భయ్ము, అనఁగా నిట భీతినొంద నని భావము;

నుపప్లావ్యంబునకుం జని యందుఁజనుజనహింసఁబుగా హితపురోహితామాత్యభృత్య
సంబంధబాంధవపరివారసమేతుఁ డై పరేశ్వరుఁడగువానుదేవ్యం భుజస్కంధించుకొని
వేగోలగఁ బు ట్టిధర్మరాజుం గాంచి నమస్కరించి ప్రీతిపూర్వకంబుగా ని ట్లనియె.

క. తమ్ములును నీవు నొమ్మకు, నిమేషము సుఖము నిచ్చి ♦ నీక్షించితి నా
నెమ్మది నెమ్మగిపడె భా,గ్యమ్మగి కము మించి గన్నె ♦ యగుఁబో విచారా. 349

చ. అనుఁగులు నీవు గృష్ణుఁడు సహాయుఁడు వై నుభటుంట వి న్నిమో
జనకుఁడు సుతసిద్ధిచుము ♦ సాధ్వికృతంబు బచరించి రాగ న
న్నునిచెను మీపదాబ్జముల ♦ కాగొనిచూడుఁ డెట్టిశత్రు మె ట్టినఁ మిముఁ
గనుఁగొని కేను మూఁడవఁ గ ♦ ణాఁకి యెయుఁ ద్రుంచుఁ గాఁడె నెప్పుడున్. 351

వ. అనిన ధర్మరాజు మనోహరంబు లగు వాక్యంబులు వినోదించి [illegible]

ఉ. నా యయ నీకు స్వామి యెఁగ నుగ నీవసుదేవనందనుం డ
గ్రజుఁ డా నామ లబు గుఁ గాఁ బ్రసన్నుఁ డగు నీకు బాంధవ్యుఁ డ
గ్నిజులు మాయ్య నెయ్యఁ బ్రియ ♦ మిత్రులు నీ వెఱుఁగ నిట్టిపు మ న్నాఁ మిఁ
బుం జనిన ట్లి నీ మ్మగడ ♦ ముఁ బుత్రులు నీ వనుఁ బనులు బగుఁ. 352

క. చిర మమురతి మురుసలి,దొరకుశలము మిటి లోఁ బ్ర ♦ తిష్టి యగు నినుం
బరికించి పెద్దతండ్రిం, బరికించినయట్టిప్రీతి ♦ బరఁగితిఁ జుమ్మా. 353

సీ. కురుపితామహుఁడును ♦ గురుఁడును గురుసూతి,యును గృపుఁడును నుభ ♦ యున్న వారి
బాహ్లీకభూరిశ్ర ♦ వస్సోమదత్తులుఁ, గురువృద్ధు లందఱుఁ ♦ గుశలులు కద
శతసహోదరులతో ♦ నున్నవె భుఁజించు, చారా జెరువు లేక ♦ క్రాలు నొక్కొ
ఘనగన్ధమర్దిద ♦ గ్ధ నొప్పురాధేయుఁ, డాఁకి దాటఁగా ♦ నగుచు నున్నె

తే, ప్రాజ్ఞుఁ డాయుయుత్సుఁడు సుఖి ♦ ప్రాప్తి జనునె
కూఁతు రిల్లుఁడుఁ గోండంద్రు ♦ గులసతులును
దాసదాసీజన ♦ భానురగతి
నెప్పుడుండిరె నంజయా ♦ చెప్పు మిపుడు. 354

తే. భీష్మ్మనుఁడి చెల్లుచున్నదె ♦ పెద్దలై న,వారి గురువుల నెప్పటి ♦ గారవింతె
విప్రవృత్తులు సెల్లునే ♦ వెనుకటివలె, నూమకుల నెల్లవారలు ♦ మలుపరుగద. 355

తే. ప్రెగ్గడలవృత్తి మన్నించి ♦ పెంచఁ దలఁచు,నుగ్రసేనుఁ డివ్వు ♦ లకవజ్ఞ ♦ వొంగకుండఁ
జేయుచుఁ ♦ భేదబుద్ధి స్వ ♦ శంపకుండఁ, జెరలఁ దనువారి నొకరీతి ♦ నరయుచుండ్రె.

మ. *కురుదేశ్రప్రజ లెవ్వరేని మముఁ బెఱుక్కు ల్వల్కి పాపంబులఁ
దొరలింపం దలపోసి యుండురె కృపుఁడున్ ద్రోణుఁడుం ద్రోణజుం
డరుదారఁ మము నాడిపోయురు గదా ♦ హార్దంబు లే కెప్పుడే
స్మరణంబుం బొనరింతురే దొరలు మాచందంబు డెందంబులన్. 357

ఆ. †పరులు దాడి వచ్చి ♦ బాధించుచున్నప్పు, డైన నొత్తొరవు లె ♦ వైన నెల్ల
వలనఁ బుట్టినట్టి ♦ వలనున నైన మాతమ్ములభుజబలము ♦ దలఁతు రట్టి. 358

చ ‡అయువదివాడివాదగల ♦ నై కడు వేడి వెలార్చుచాప మే
డ్తెఱఁ గొని శింజినీధ్వని పఠింబదిగా దివ మెల్ల మ్రోయుచో
నటిసుఱి లేక వజ్రనదృఢాంబకముల్ వడి నేసి శత్రులఁ
గఱకుఱఁ గోయుమూనరు నొఁకానొకనాఁటికినేఁ దలంతురే. 359

క. కడువడిఁ గిక్కఱనఁగమున, నడయాడెడుమదగజంబు ♦ నాఁ గదనమునం
బడి రిపులఁదుఁపు నడచెను, నడముడివడికిం దలంపు ♦ వడువనె యెవ్వుడే. 360

మత్తకోకిలము. దక్కినంబున నక్కళింగుల ♦ దండఁడిం బ్రహరించి పెం
పెక్కుమాసహదేవుఁ బఱ్ఱర ♦ కేగి మూఁగుత్రిగర్తలన్
జెక్కుమాసకులుం బ్రియంబుఁ♦జేసియేని భయంబునన్
మొక్కవోయియునేఁ దలంతురె ♦ ముందువెనక్క లెఱుంగుచున్. 361

శా. ఏనాఁడేని తలంపునేయుదురె వా ♦ రేమేమొ గావింపఁగా
నానందంబున ఘోషయాత్ర కని ద్వై♦తారణ్యముం జేరునా
డా నయ్యంతియు నంతరంగమున నే ♦ డామాటయే నుండిన
ట్లే నూహింప నొకింతయేనియును నీ ♦ వే మందు వోసంజయా. 362

క. ధృతరాష్ట్రసుతుఁడు మాకున్, ప్రీతిసుఖ మొక్కింత యైనఁ ♦ జెందఁగనీఁ డా
పతిచెంత సాధువాదము, వితథఖడ్గమె విహితి మనుము ♦ విదితమ మాకున్. 363

వ. అనిన విని సంజయుండు సవినయంబుగా నిట్లనియె. 364

సంజయుండు ధర్మజునితోఁ బ్రసంగించుట.

తే. అందుఁ గలవారిసేమ మీ ♦ వడిగి తుచిత్తరీతులన్ వారు వా రెల్ల ♦ నీతలంచి
న ట్లనామయులై యుండి ♦ రచట మంచి,వారుఁ జెడ్డవా రుం డ్రేల ♦ వారిఁ దడవ.

చ. పగఱకు నే నొసంగుటయ ♦ పాడి యగున్ ధృతరాష్ట్రనందనుం
డగు నిది వోలు సంచును ధ♦రాసురవృత్తి లొగిన్ హరించికోఁ

* ఆడిపోయురు గదా = తిట్టురు గదా యని యర్థము; హార్దము = స్నేహము;
† ఒత్తొరవు = పీడ. ‡ వాడరులు = ధారలు; అంచులు;

దెగువ పొనర్పఁ డొక్కమిము ♦ ద్వేషమునం దొలఁపం దలంచె నెం
చఁగ నదిగాక తప్పకఁము ♦ నల్పఁడతం డొకయల్పమాత్రముఁ. 366

క. మీకుఁ ద్రోహము సేయఁ, వాఁడొనఁ డెప్పుడును మిమ్ము ♦ వాఁడనుచుండుఁ
మీకన్నతండ్రి కెవ యగు,నాకురుపతి నే మనంగ ♦ నగు నీకనఘా. 367

తే. కొడుకు పలుగాకి యని నేటి♦కడకుఁ దండ్రి
తెలియఁడయ్యె నివు డొకింత ♦ తెలిసి పరిత
పించు చుండె మిత్రద్రోహ ♦ మెంచఁ బాత
కములఁ బెద్దని పెద్దలు ♦ గఱప వినుచు. 368

క. ముదుసలియుఁ జీకు చిత్తము, వదలినవాఁ డగుట నతఁడు ♦ వగచుం గొడు కొ
ప్పిదములకుఁ గాక తప్పిన,యదనున నుడుపంగ లేని♦యట్టిం డగుచుఁ. 369

మ.*ఒకనాఁడా విను మెప్ప డెప్పుడు రిపు♦వ్యూహంబు పైపాటు ల
గ్గకు నెక్కిం గని లొగ్గఁజిల్లి జసు లి♦క్కాలంబునం గ్రీడియో
బకవిద్వేషియొ మాద్రినందనులో య♦భ్యర్ణంబునం దున్న నే
లకునుం గోలకుఁ దెత్తు రంచు మిము నె♦ల్ల న్మత్తు లెల్లప్పుడుఁ. 370

తే. ఎవ్వ డెటు వచ్చునో కన ♦ నేరితనము, కర్మమున సుఖదుఃఖముల్ ♦ గలుగుచుండు
ననుభవింపక తీర దె♦వ్వనికి నైనఁ, జెప్పవలయునె మీక్లేశ ♦ మిప్ప డిచట. 371

క. పురుషునకు నుండఁగాఁ దగు,వరధర్మము లెల్ల నీకు ♦ వఱలెడు విద్వ
ద్వరుఁడవు క్లేశం బయినఁ, నెరనంతయు నగవ వెవుము ♦ నిను మెచ్చ నగుఁ.

తే. ఇట్టి నీవ యొకం డెగ్గు ♦ పుట్టకుండ, మీకు వారికిఁ దక్కినఁ♦లోకమునకు
నెమ్మి గలుగ నమీకారణ♦మ్ము సేయు,మవలఁ ద్రోయక ధర్మ మ♦ర్థాదుల కయి.

మ. నీవును దమ్ములుఁ సుతులు ♦ నీరజనాభుఁడు నిష్టబాంధవుల్
భూవలయాధినాథులును ♦ బోల వినంగ వచింపు మంచు నా
దేవనదీసుతుండు వినఁ ♦ దెల్పెను మీజనకుండు వాక్యముల్
నే విఁపింతు నవ్వి విన ♦ నీవును వీరు ననుగ్రహింపుఁడీ. 374

వ. అనిన ధర్మనందనుండు సంజయుఁడెనం గాంచి. 375

ఆ. ఏమి చెప్ప మనియె♦నో మాకు మాతండ్రి,చెప్పమయ్య యివుడ♦సృంజయులును
వాసుదేవుఁడుఁ ద్రుప♦దుఁడు విరాటుఁడు, వీరె కలరు మేము ♦ వినఁగఁ గలము.

వ. అనుటయు సంజయుండు వాసుదేవ, యుధిష్ఠిర, భీమార్జున, నకుల, సహదేవ, యయు
ధాన, చేకితాన, విరాట, ద్రుపద, ధృష్టద్యుమ్న, ప్రభృతుల నెల్ల సంబోధించి మీ

* లొగ్గడిల్లి = మోఖించి.

కెల్లరు నావచియించువాక్యంబు లవహితులై వినుండని ధర్మరాజుదిక్కు మొగంబై యిట్లనియె. 377

సంజయుండు ధర్మరాజుతో యుద్ధంబు వలదని బోధించుట.

మ. ధృతరాష్ట్రుండిమ శేమంబు గోరుచు నయోక్తిన్నన్ను మన్నించి న
న్నుతచిత్తంబున నెంచుచున్ రథమునం॰ బన్నిల్పి తాఁ బుచ్చె నే
నతిభక్తిం గొని వచ్చితిన్ నృపవరే॰ణ్యా! నీవు నీతజ్ఞులున్
మతి నీర్ష్యం దిగఁద్రావి శాంతిఁ గొన సం॰ప్రార్థింతు నశ్రాంతమున్. 378

చ. ప్రవిమలవంశమం దెనఁగి ॰ పండితులై ఘనులై వదాన్యులై
భువి వివిధార్యధర్మములఁ ॰ బొం దొనగూడఁగ సత్యమార్దవా
ర్జనముల కిక్కలై సకల॰సత్క్రియలం బొనరించి మించు పాం
డవులకుఁ గల్మషంబ యయి॰నన్ మసి సుడ్డునఁ దాకిన ట్లగున్. 379

ఆ. మీరు ప్రతినఁ జేసి ॰ మీదాయ లగుధార్తరాష్ట్రజనుల నెల్ల ॰ రణముఖమునఁ
గడఁగి చంపు టెన్నఁ ॰ గల్మషం బగు చూవె, కలడె చెప్ప నివు ॰ సలిలకాత్మ. 380

చ. జయముఁ బరాజయంబు నొక॰చందమునం గన నైన జ్ఞాతిసం
చయకలహంబు పుట్టినను ॰ సర్వజనక్షయ మౌను గావునన్
దయఁ గలవాఁడ వన్నలును ॰ దమ్ములుఁ దండ్రులుఁ జుట్ట లొజ్జలున్
భయరహితంబుగా బ్రతుకు॰పద్ధతిమై నడపింపు కార్యమున్. 381

ఆ. జ్ఞాతికార్య మిట్లు ॰ ప్రీతిమై గావించి, నీకు నీదుబంధు॰లోకమునకు
నియతవైభవంబు ॰ నెఱికి మీఱునట్లుగా, నరసి ధన్యతముఁడ ॰ వగుము నీవు. 382

తే. ఎప్పుడును మిత్తి లేకుండ ॰ నిందుఁ బొంది, బ్రతుకునట్టిర మ్మయ్య ॰ పార్థివేంద్ర
శత్రు లని యెంచి కౌరవ॰సమితి నొంచి, వైభవము నొందఁ దలపోసి॰వటలువారు.

చ. జగముల నెల్ల గెల్చుటకుఁ ॰ జాలినతమ్ములు గల్గునీకు నీ
జగదధినాథుఁ డైనహరి ॰ సాయము సాత్యకి పట్టుగొమ్మ బం
దుగు లగుచేకితాయుఁ ద్రుప॰దుండు విరాటుఁడుఁ దోడునీడ లి
ట్లగునిను మాక్రొ॰నఁగ నెక్కఁ ॰ డౌనె సురేంద్రుఁడు నైనఁ గాఁ డనన్. 384

చ. నదిసుతుఁడున్ గురుండు గురు॰నందనుఁడుం గృపకర్ణశల్యులున్
మొదలగుపోటుమానిసులు ॰ మొక్కల మొక్కఁగ నొక్కచో నటన్
గుదిగొని కౌరవేశ్వరున॰కున్ బలఁగం బయి యుండి రింద్రుఁడున్
గదనమునందు వారలమొ॰గంబున నిల్వఁగ నుండఁ డారయన్. 385

తే. ఇట్టివీ రొండూరుల్ పగ ♦ వెట్టికొనుచు, దుష్కృలంబునఁ బుట్టిన♦దుష్టులట్లు
పో రొనర్చుట యింతయు♦మేర గాదు,జయమయే నిందు నే నప♦జయమ యందు.

వ. అని సభానదులం గలయం గినుంగొని. 887

చ. శిరమున మోప్పుగే లిడుచుఁ ♦ జేసి నమస్కృతి విన్నవించుచుఁ
శరణము వేఁడుచుంటి నిదె ♦ శార్ఙ్గధరప్రముఖప్రధానులఁ
గరుణ దలిర్ప నానుతులు ♦ గైకొని కౌరవపాండవాళికిఁ
దుర మది గాఁక స్వస్తి యగు♦తోయమునఁ హితముం బొసర్పుఁగఁ. 888

తే. ఇట్లు భీష్మాదులకు హిత ♦ మెల్లభంగి,నరుఁడు నారాయణుఁడు చెప్పి♦గరిమమీఱి
సంధికార్యము నడపింప ♦ స్వాంతమందు, దలఁపకుండిన మీఁదుమి♦క్కిలియ వచ్చు.

వ. అని పలుకుచున్నసంజయుం జూచి ధర్మనందనుం డి ట్లనియె. 890

ధర్మరాజు సంజయునితోఁ బ్రపంచించుట.

ఉ. ఏమిటి కిట్టు లాడె దిపు ♦ డే ననుమాటల నేటులాటయే
నేమ మటంచు నున్నదియె ♦ చిత్తమునం దిటు లెక్కఁ డేల నం
గ్రామము లేనిచక్కి నగు♦కార్యమునేతయు దాన సాఖ్యముఁ
భూమి నెవండు కా దనఁగఁ ♦ బోవును వాఁ డొకవాఁడె సంజయా. 891

తే. తనకుఁ గావలె నని మదిఁ ♦ దలఁచుకొనుచుఁ, జేయకుండిన యోఁ గార్య♦సిద్ధి యైన
బెడిదముల కేగి క్లేశంబు ♦ పడఁగ నెవఁడు, గలఁడు పెనకువ నంతావ♦కారణంబ.892

తే. సుఖముపడునిచ్చనైఁ బాండు♦సుతులు లోక
హితము ధర్మార్థయుత మగు♦కృత్యమునకుఁ
దిగుదురే కాని మతియొక్క♦తెఱఁగు నేయఁ
దివుర రని నీ వెఱుంగవో ♦ ప్రవిమలాత్మ. 893

క. అతిక్లప్రచ్ఛంబున సం పా,దిత మగుసుఖ మంతయుఁ ను♦దిఁ దలంచుకొనఁగ
క్షితి దుఃఖప్రాయమ యై, మతి నెరియం జేయు నట్టి♦మానిసి కైనఁ. 894

చ. అగు నగు నయ్య! యింద్రియవ♦శానుగుఁడై తెగఁగోసి దుఃఖము
న్నుగమును గాంచ నెంచియు జ♦నుండు దవానలమట్టికామముఁ
దగిలి నిరంతరంబు నెద ♦ దానిన చొన్పుచుఁ దత్క్రియాకలా
పగుఁ డయి యెంతయుం గుమచుఁ ♦ బాయనిదుఃఖము లెల్లకాలముఁ. 895

ఆ. నిరతభోగు లయ్యు ♦ నెఱిమీఱి కౌరవుల్, కామవశతఁ జేసి ♦ కలధనములఁ
దనియ కొరులధనము♦లను బ్రింగఁ బొ ల్లన్ని,యేని పనుచు నుండి ♦ రీ వెఱుఁగవె.

క. మాయాది మాకుఁ జాలెడు, నీయును బయ చేసి యనుచు ♦ నే మర్థింపం
బోయెదము గాని పరిధన, మేయింతయు నాసపడుదు ♦మే సూతనుతా. 397

చ. తిని తొడి పూసి కట్టి జగ♦తి న్వెలుఁగొందెమునట్టిపట్టుశ్ర
దనయులమీఁది ప్రేముడిని ♦ దా వెలిగా మముఁ బెట్టి వృద్ధరా
జనయ మెద న్నయంబు విడి♦నట్టిఁడ యీ నివి యెల్లఁ బ్రాజ్ఞు లె
న్నను గమకింప నైనను మ♦నం బెరియించుఁ దలంపు వచ్చినఁ. 398

ఉ. తొల్లిటినుండి యిక్కరణి ♦ దోషమతిఁ విషమస్థుఁ డైనభూ
వల్లభుఁ డెల్లదానిఁ బెర♦వారిపయిం బడవేయఁ జూచెడిఁ
జెల్లునె యిట్లు తమ్ములెలే ♦ జిత్తమునం బరు నెంచకున్నచో
నెల్లరు మెచ్చునట్టి దగు♦నే తుదముట్టునె కార్య మెయ్యెడిఁ. 399

తే. మాధనము లెల్లఁ గొని రాజు ♦ మమ్ము శాంతిఁ
బొందుఁ డనుట నిదాఘము♦నందు శుష్క
వనమునం జిచ్చు పెట్టి జా♦జ్వల్యమాన
మయినతతి నార్ప వెరి వెంచు♦నట్ల సువ్వే. 400

తే. ఎఱుఁగమే ధృతరాష్ట్రు(ష్ట్రు)కుఁ ర్వృత్తి యెల్ల, మనకుఁ గొత్తయె యైశ్వర్య♦మునఁ మెలంగు
నతని కివు డింత చింతింపఁ ♦ గత మ దేమి,వచ్చె నచ్చెరువయ్య యీ♦వర్తనంబు.

సీ.*చెము గవిసితుఁ డౌ♦కొమకు చెప్పినమాట, వట్టి యధర్మ మ♦ప్పతి పొనర్చె
నాప్తుఁడు మేధావి ♦ యగువిదురునిమాట, కొమకువాఁ డైన వినఁ ♦ గోరఁడయ్యె
జూదపుసిరి మేలు ♦ గా దని చెవి దోర,గట్టఁ జెప్పినతత్తఁ ♦ గిట్టి విడిచెఁ
బలుగాకు లైనసౌ♦బలకర్ణముఖ్యుల,మతమునఁ బడి తాను ♦ నురులుకొనియె

ఆ, నెవుసుఁ గార్యభార ♦ మిట్టితీర్పురులపై,నిలిచి యున్నయవుడు ♦ నీవు చెప్పి
నట్లు నంధి యగుట ♦ యెట్లొకో నంజయ, చెప్పుమయ్య తాల్మిఁ♦జేసి నీవ. 402

చ. అనిమొనఁ శత్రుశేష మిను♦మంతయుఁ గల్గకయుండఁ జేయుచుం
దనకొడు కెల్లభూతల ము♦దారత నేలఁగఁ జూతు నంచు నె
మ్మనమున నెంచుఁ గాఁ చగుచు ♦ మాధృతరాష్ట్రుఁడు మీఁదిమాటగాఁ
బొనరుచుకొందు నంధి నని ♦ పొల్లలు వల్కఁడు సూవె సూతజా. 403

తే. చీకుచదు రెంతయో కాని ♦ లోకవృత్త, మీకరణి నున్న నామీఁద ♦ నెల్లఁ బెట్టి
పొందు పొనఁగింపఁ గలఁడు నా♦పుత్రుఁ డైన,ధర్మరా♦జనునిది యెట్టి♦తగవో చెపుమ.

---

* చెవిదోరగట్ట = మిక్కిలిచెప్పుటయందు చెవులు చీమలు గట్ట యని యితరదేశములం దమున్నట్లె యిచట నిట్లు వాడుదురు.

వ. అని యుంతఁ బోక. 405

మత్తకోకిలము. పోటుమూనిసి కర్ణుఁ డొక్కఁడ ♦ పోర నర్జును నోర్చువాఁ
డేటి కోటమి నొంది పార్థుల ♦ కిచ్చికో లని కౌరవుల్
మేటిసంగరముం బొనర్ప గ♦మింత్రు గోగ్రహణాదులం
దేటి పాటున కయ్యె నాతఁ డొ♦కింతయుం దలపోయరో. 406

మ.‡ఎఱుగుం గర్ణుఁ డెఱుంగు రా జెఱుఁగుఁ జా♦పేజ్యుం డెఱుంగు న్నది
గుఱుతై పుట్టినజో డెఱుంగు నకల♦క్ష్మాధీశ్వరవ్రాతముం
గొఱకచ్చై చ్చి యని కొత్తి వచ్చునరు మా♦రోఁ జాలువిల్లాఁడు లే
డుఱఁ డింద్రాదుల నైన వాఁ డలఁతి గాఁ♦డో యంచు గావల్గణీ. 407

క. కఱకరియై నరుఁ డుండిన,వఱకుం గురుపతికి లేమ ♦ వైభవ మని యం
దఱు నెఱుఁగుదు రెఱిఁగియు ని,త్తెఱఁగున నగు టరయ మోహ♦తీక్ష్ణము కాదే. 408

శా. తాళప్రాంశుశరాసనంబున గుణ♦ధ్వానంబు మి న్నంట నా
భీలాజిమ్మగసంతతుల్ దళదిళా♦భివ్యాప్తి గాంచఁ భయో
ద్వేలాయోధనరంగసధ్యమున మా♦శ్వేతాశ్వుఁ డుద్యద్గతిఁ
గేళీలాలనుఁడై కనంబడిన ము♦క్తిం గోరరే కౌరవుల్. 409

అ. కాలకాలుఁ బోలి ♦ కలనఁ గ్రాలెనుభీముఁ, గాంచినంతదాఁకఁ ♦ గౌరవేశుఁ
డేన గెలిచినాఁడ ♦ నింతయు మ్రింగెద, నని తలంచుచుండు ♦ నరయఁ డొండు.410

అ. పెక్కు లేల పలుక ♦ ముక్కునఁ నూపిరి, కలిగి నాపుతమ్ము ♦ లలరు చుండ
మూసిరుల్ హరింప ♦ వాసవుం డోపఁడు, నా నుయోధనుం డ♦నంగ నెంత. 411

క. ఇప్పటికేనియుఁ దొల్లిటి,చొప్పున నై వృద్ధరాజు ♦ సూచుచు నున్నం
జెప్పెదను బాఁడవాగ్నికి, నప్పనమై ధార్తరాష్ట్రు♦ లను గంటరొకో. 412

తే. ఎఱుఁగుదువు గాదె మము వార♦లెట్టి యెట్టి,యిక్కములపాలు సేయుఁగా♦నిష్టపడిరో
వానిఁ దలఁచినం గన్నెట్టి ♦ నౌ న కైన,నిన్ను మన్నించుటకు నఁది ♦ కున్న వాఁడ.

శా. మాపెద్దయ్యకు నయ్యెనేని శమ మీ♦మాత్రంబయే నాత్మలో
మాపైఁ జూపెనువైరము న్విడిచి ప్రే♦మన్ ఖాండవప్రస్థమున్
రూపింపంగలయట్లు మాకొనఁగుతీ♦రుం గూర్చు మీ మొప్పటిన్
దాపంబు న్విడ రాజ్య మేలుము మనం ♦ దా సంజయుం డి ట్లనున్. 414

—●◆●— సంజయుండు ధర్మజునకుఁ బ్రత్యాఖ్యానముచేసి చెప్పుట. —◆●◆—

చ. తెలియు జగత్త్రయంబు భవ♦దీయచరిత్రము ధర్మనిత్య మై
చెలఁగెడు నంచు నెంచఁ జను♦జీవిత మింతన తీరునట్టి ది

---

‡ చాపేజ్యాఁడు = చాపిణుఁడు, గావల్గణి = గవల్గణునిపుత్రుఁడు;

య్యలుపవుసాఖ్య మానపడి ♦ యచ్చపు ర్తిని వచ్చపెట్టుకో
దలఁచుట నుమ్మి నీ వని కె♦దం దలపోయుట పాముసందనా. 415

క. దుర మొనరించిన గా క,క్కు-రుపతి మీపాలు మీకుఁ ♦ గొ మ్మని యీఁ డి
ద్ధర నెత్తుకూటికంటెఁ, దిరిపెపువుఁగూ డైన మేలు ♦ ధీరవిచారా. 416

తే. ఆల మాసించి కొలము చుట్టాల నెల్లఁ, జంపుకొని నేల యేల్మది ♦ నలుపుకంటె
వృష్ణిముఖదేశములయందు ♦ బిక్షర మెత్తుకొనుచు బ్రతుకుట నీయట్టి♦ఘనున కొప్పు. 417

నీ ధర్మవిఘ్నమునకుఁ ♦ దావలం బగుఁగామ, మవనిపై జనుల కా ♦ టది సహజము
మతిమంతుఁ డగువాఁడు ♦ మహిమఁ గామ మడంచి, జగతి నిర్మోహప్ర♦శంసఁ గాంచు
మనుజుల నెల్ల లోఁ ♦ గొనుటయే యర్థతృష్ణకు ముఖ్యధర్మమై ♦ చనుచు నుండు
కామము నానాఁట ♦ ఘన మైనదో శెడుఁ, దలఁప నర్థావరో♦ధమునఁ జేసి

ఆ, కాన నట్టితెరువుఁ ♦ గనఁబోక ధర్మము, గోరువాఁడె ఘనుఁడు ♦ కుతలమందు
ధార్మికుండు దీప్తి ♦ దనరారు సూర్యుని,పగిది ధర్మమూర్తి ♦ వగుము నీవు. 418

నీ. ధర్మహీనము గాఁగ ♦ ధర యెల్లఁ బొందియుఁ, జెడుఁ బాపబుద్ధినిఁ♦జేసి నరుఁడు
నుగముఁ గోరి పరార్థ♦ము గణింపక మెలంగి, విత్తచ్యుతుం డయి ♦ వెగడు గుమచు
బ్రహ్మచర్యాదిధ♦ర్మముఁ దొల్తఁ గొని దాని, విడి పచ్చి పరమందు ♦ బడలుపమును
జేసినకర్మంబు ♦ చెడదు కర్తకు మున్న, పోయి తత్ఫల మటఁ ♦ బొందఁ జేయు

తే, యజనదానాదికర్మము ♦ లన్నియుఁ నిటఁ
జలుపఁ దగి యుండునే కాని ♦ చచ్చి యచటఁ
జల్పఁ దగిన దొకింతయుఁ ♦ గలుగఁబోదు
పాపపుణ్యాఖ్యకర్మ మి♦ప్పాట నుండు. 419

వ. కావున నోదేవా! నీవు వారలౌకికసుఖం బపేక్షించి వేదాధ్యయనంబు చేసియు
బ్రహ్మచర్యంబు నడపియు రాజసూయాద్యధ్వరంబులు సదక్షిణాకంబులుగా
నొనర్చి దేవభూదేవాదిసంతర్పణంబు గావించియు నానావిధదానంబు లాచరించియు
రాచవా రెల్ల నేవింప దేవేంద్రవై భవంబున సామ్రాజ్యసుఖం బనుభవించియు దయా
నత్య శౌచ శమ ద మార్జ వాద్యో హాదిమహాగుణసమన్వితుండవై నన్నుఁ దింపంబడిన
వాఁడ వివు డీక్రోధంబు మీఁది శాంతింగూడి పాపకార్యం బయినబంధుజనవధంబునకుం
బోక వనవాసంబునంజేసి యైన జీనయాత్రంజేసి నళలోకవిఖ్యాతుండ వగు మని
వెండియు. 420

ఉ. శాంతియు నీధనం బనుచు ♦ సర్వజనంబు నెఱుంగు జూదమం
దంతలు పుట్టఁ జేసి సిరి ♦ యంతయునుం గొని యుక్కి-వంబునఁ

అంతులు మీఱి వా రవుమ ♦ ఱాగతనంబున కైన నోర్చి నీ
వంత నరణ్యసీమకుఁ బ్రయాణము చేసితి వేల చెప్పుమా. 421

తే. ఇవుడు నీకు నహాయులై ♦ యిటన యున్న
వా రవుమ తోడుపడ రారె ♦ వాసుదేవ
ముఖ్యులఁ గూడి ధార్తరాష్ట్రాఖ్యపశువి
శసనము జేయ కేటికి ♦ శాంతిఁ గొంటి. 422

తే. వీల పండ్రెండువర్షముల్ ♦ జాలిఁ గుడిచి, వనుల నిడుమల కైతి వో♦జనవరేణ్య
పోరి కాంక్షితపడ నిష్టు ♦ పోలునఁకొ జ, కూడయము లీ వనుకొనినట్టు లగునె.

చ. ఎఱిఁగి యేఱిఁగి ధర్మగతు ♦ లెంతయుఁ బంతము మీఱి ధీరుఁడై
గఱగొఱ లేనివాఁ డయినఁ ♦ గాలవశంబున మోహపాశవుం
గఱకులఁ జిక్కి తక్కినలు ♦ గల్గఁగఁ దల్గ పాపకార్యముల్
మఱకువఁ జేసి వాసి చెడ ♦ మా నఱి వోవు మహీతలంబునన్. 424

క. ఈ వట్లు గాక ధర్మవు, ద్రోహం దప్పక యొకర్డు ♦ దురితక్రియకుం
బోవక యుండెడినాఁడవు, గావ యిపు డధమకార్య♦గతిఁ బడ నగుదే. 425

తే. ఆమయము లేక వచ్చెడు♦నదియును దల
యేరు సోకించునది కటు♦వై రవరవ
లై నదియుఁ బుణ్యహార మగు♦నదియు సాధు
వేయ మగుమన్యువును మ్రింగి♦వేయు మీవు. 426

క. సజ్జనులు కానిమానవు, లిజ్జగమున మ్రింగ నేర ♦ రింతయు దానిన్
సజ్జనుఁడ వీవు నీకున్, బుజ్జనమున నాఁగ మ్రింగ ♦ మొగి సాధ్య మగున్. 427

వ. నీవు దేవవ్రత ద్రోణ కృపాశ్వత్థామ శల్య భూరిశ్రవః కర్ణ వికర్ణ వివింశతి దుర్యోధన దుశ్శాసనాదులం జంపి చతుస్సముద్రముద్రితాఖిలమహీరాజ్యంబునం బూజ్యుండవయ్యుం దుది జరామరణంబులుఁ బ్రియాప్రియంబులు సుఖదుఃఖములు లోనగు ద్వంద్వములు లేక యుండుండి లే దని విద్వదగ్రిగణ్యుండవై యెఱింగి దురంబు దెసం బుద్ధి జొరనీక శాంతిపరుండవై పరార్థంబు చింతించుకొను మని యెంతయుం దటిమి చెప్పటయును. 428

ధర్మజుండు పంజయునితోఁ దమయందుఁ దప్పలేమి నిరూపించిచెప్పుట.

ఉ. సంజయుఁ గాంచి పార్థుఁ డను ♦ సత్యము నీ వనునర్థ మెల్ల నో
సంజయ! ధర్మ ముత్తమమ ♦ జల్పితకిర్మములందు నా కెఱుం

---

* తలయేఱు = తలనొప్పి; పాపు చేయము = సజ్జనుఁడు త్రాగఁదగినది; అనఁగా సజ్జనుఁడు కోప మును మ్రింగు మని యభిప్రాయము.

* గం జను నింతవట్టు సను ♦ గట్టిగఁ దిట్టఁ దలంచితేని నీ
ఎంజక తిట్టు నాసలుపు♦నట్టిద ధర్మవ యంచుఁ జూవ్వచుఁ. 429

ఉ. ధర్మ మధర్మ మట్లుఁ సనఁ♦ధర్మము ధర్మము నట్లు సోఁచెమం
గర్మములం బ్రవర్తిలెము♦కాలములంమ మనీషు లెప్పుడుఁ
నిర్మలబుద్ధి నారయుచు ♦ నేర్పున నంగము నేర్పరించుచుఁ
ధర్మ మధర్మముం దెలిసి ♦ తద్గతులం గొనుచుందు రిద్ధరఁ. 430

సీ. ‡మతీయునుం గలవు ధ♦ర్మము లాపద్గతిఁ గొన్ని,యవి భిన్నలింగము♦లవుచు నుండు
నం దధర్మము ధర్మ♦మై పరిస్థితిం గొను, నవని నాపద్ధర్మ ♦ మనఁగ నొప్పి
యాపద లేనిచో ♦ నట్లగు నది ధర్మ, మవరా మచితధర్మ ♦ మొనరు నవుడు
దూతెద వొకపుంతఁ ♦ బాఱు నాసన్న న,నాపన్న నిది నీకు ♦ న్యాయ మగునె

తే, మే ముచితధర్మములయం♦దు మెలఁగుట యును,వా ర్విరుద్ధకర్మ ములందు♦వ ర్తిలుట యును
నెఱుఁగు దాపదల ♦ దగు♦నేము పాప,వ స్తగులఁ బట్టి చంపుట ♦ పాడి గాదె. 431

ఉ. తాతలుఁ దండ్రులుం జనిన♦వారిఁ జనఁగఁ గలంతుఁ గాని నే
నేతఱి ధర్మసంగతి కొ♦కింతయు దవ్వు చనం దలంప నీ
చేతముఁ జందు నే నివుడు ♦ చేయుప్రసంగము కారణమ్ముగాఁ
నాతల నాస్తికత్వమును ♦ నాటఁగఁ గట్టఁ దలంతె సంజయా. 432

తే. ధర్మువున మాకు రాఁదగు♦ధరణిఁ గోరు,మంటినే గాని ధర్మునకు♦వెంటఁ బోక
ధర్మహీనంబు గా నున్న♦దారి వచ్చు,బ్రహ్మలోకాదు లైన నే ♦ బడయ నెల్ల. 433

క. అని రాజులధర్మం బని, విని యుంటఁజేసి యిట్లు ♦ విగ్రహమునకుఁ
మన మెసరించితిఁ గా దని, యను మే వద్దాని విమతు♦ నచిరకీర్తుగఁ. 434

వ. అయిన మన కిప్పు డివ్వగిది నితిక్రాం బేమిటి కీయర్థంబు నిద్ధారణంబు నేయు
సర్వజ్ఞుం డగునీదేవకీనందనుండ కలం డీతండు ధర్మాధర్మవిచక్షణుండు నతీణపరిభావుం
డఖిలక్ష్మాసురసేవితుండు మతిమంతుండు మహోదయశుండు మహారాజుల కెల్లం
బ్రశాస్త యిమ్మహాత్మునిశాసనంబుసంజేసి యమవృష్ణిభోజాంధకాదిరాజలోకం
బెల్లఁ బ్రశస్తమంబునం బ్రవర్తిలుమన్నయది నాఁటలగుణగరిష్ఠుఁ డగునీయమాత్యే
శ్వరుండు కురుపాండవహితంబుఁ గోరుచా డితనివచనం బెల్లవారికిఁ నుల్లంఘింప రాని
దనిన విని జనాధ్యుండు సంజయునిక్కు మొగంబై యిట్లనియె. 435

శ్రీకృష్ణుండు సంజయునితోఁ బ్రబంధించుట.

ఉ. వీరును వారు నా కొకఁడ ♦ వీరికి వారికిని బ్రియంబు గాఁ
గోరుదు శాంతి యన్న మదిఁ ♦ గోరిక లీరిక లెత్తు నెత్తఱిఁ

---

* అంజక = భయపడక; ‡ భిన్నలింగములు = భిన్నరూపములు;

§ గారవపక్షపాతి నయి ♦ కాదె వచించుచునుండు నిందు నే
తీరున వీరిచిత్తములు ♦ తిక్కటమక్కట కైన నంజమా. 436

తే. ఇవ్వసు ధర్మజావచనంబు ♦ లెన్ని చూడఁ, బొందు పొనగెడుమాటయే ♦ పోలఁ దోవ
దకట వా రంతయును మ్రింగ ♦ నభిలషింతు, రేల పొం దగు నింకఁ బో♦రేల కాదు.

తే. ప్రేటలెల్లంబుగా నీకుఁ ♦ దెలిసెఁ గాదె, స్వకులధర్మానుసారి య♦జాతశత్రు
వదనమునఁజేసి మతియు నా♦వాకుబడిని, గాఁగ నున్నది యంతయుఁ♦గ్రహమెసంగ.

మత్తకోకిలము. ఈవు ధర్మజునం దధర్మ మొ♦కింతయే నగు నంటి వె
ట్లో వచింపుము శాంతుఁడై పడి♦యుండ కాల మొనర్పఁగా
భావముం బొనరించె నయ్యది ♦ పాడి గా దని యేమొ భూ
దేవధర్మము మున్నగాఁ గొని ♦ దిద్దుదే నృపధర్మముల్. 439

తే. మతియు సంసారమున నున్న ♦ మానవులకుఁ, బెక్కుదారులు చెప్పిరి ♦ పెద్ద లెల్లఁ
గర్మమున నగు నుత్తమ♦గతు లనియును, గాక వైరాగ్యమున సిద్ధి ♦ గల దనియును,

శా. వైరాగ్యం బది మీఁదిమీఁదిది యనఁ ♦ వాటంబు గా దెంతయే
నారూఢంబుగఁ దిన్నమీఁదటన భ♦క్త్యాదుల్ దిన న్వెండియుఁ
గోరం డస్లై విరాగితాగతియుఁ జే♦కూరుఁ బ్రసద్ధర్మమా
ర్గారంభంబున దానికన్న ఫల మీ♦యం జాల దిం దేదియుఁ. 441

సీ. దగఁ గొన్నపుణ్యలు♦దకము ద్రాచక దప్పి, కడతేఱునట్లులు ♦ కర్మమునన
ఫలియించు నిహలోక♦ఫలము లన్నియుఁ గర్మ, కలసంబునఁజేసి ♦ కలుగుచుండుఁ
గర్మ మొనర్పంగఁ ♦ గానిమర్మంబులు వై, రాగ్యంబ వర్ణింత్రు ♦ యోగ్య మనుచు
దేవత్వ మందిరి ♦ దివిషదుల్ కర్మప్ర, భావంబు సిద్ధింపఁ♦బట్టి నువ్వె

తే. గాలి వీచును రేబవల్ ♦ హేళి సేయు
విధువు పక్షోదులఁ ♦ మార్చు ♦ వెలుఁగు నగ్ని
నదులు ప్రవహించు మహి యి దం♦తయును మోయు
మబ్బు లుఱుముచుఁ గుతియుఁ గ♦ర్మమునఁ గాదె. 442

చ. అమరుల కెల్ల నీశ్వరత ♦ నందఁ దగం దలపోసి వానవుం
డమలమతిఁ మెలఁగుటకు ♦ నై విహనాడి సుఖప్రియాదులఁ
శమము దమంబు నార్జవము ♦ సత్యము ధర్మము గల్గి బ్రహ్మచ
ర్యము పొనరించి మించె సుర♦రాజ్యరమావిధవాభిరాముఁ డై. 443

---

§ తిక్కటమక్కట=కలఁతఁ; † విధున=తుండుఁడు;

వ. మఱియుఁ గర్మవ్రచారంబునంజేసియే బృహస్పతి సురేజ్యుండై పూజ్యుం డయ్యె వసురుద్రాదిత్యాదులును యమవరుణకుబేరాదులును యక్షరక్షఃప్రముఖదేవయోనులును దేవర్షిగంధర్వాదులును మహాప్రభావంబునం బ్రకాశించుచు నిఖలలోకపూజ్యులై రీమర్త్యుఁబున బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజాతులుత్పన్నంబు లయ్యెనందు బ్రాహ్మణులకు యజనయాజనాధ్యయనాదులును క్షత్రియులకు యజనాధ్యయనదుష్టశిక్షణాదులును వైశ్యులకుఁ గృషివాణిజ్యాదులును శూద్రుల కుత్తమపరిచర్యాదులును విధినోదితంబు లైనయుత్తమధర్మంబు లయ్యె నివి యన్నియు నెఱింగి నీ వాకౌరవులకుఁ గా నిన్నిమాట లాడి ప్రకారణంబు నేనితివి కావున నీ-తగాఁ జెప్పుచుంటిఁ గాని వేఱొండు గా దని వెండియును. 444

తే. వర్ణధర్మాశ్రమాచార◆పాలనంబు, రాజులకు ముఖ్యధర్మమై ◆ కాలుఁ గాన
దుష్టశిక్ష◆ మొనర్చి ◆ శిష్టరక్ష, చేయఁ దగియుండ గా దని ◆ చెప్ప నగునె. 445

తే. అన్నిట నసూయ లక్ష్యమీ ◆ రంతపెద్ద, రవ్వఁ బోవక శాంతులై ◆ తారు భీము
నెట్టకే నెడఁబడఁ జేసి ◆ రట్టులేని, కూమ గుమనన తలఁచిరి ◆ కూశి వారి. 446

మ. తమపా లిచ్చినఁ బుచ్చుకొంను మనియే ◆ తా రున్నవా రీనకో
త్తము లట్లీయక ధార్తరాష్ట్రులు కొఱంత◆తం జూతురే నప్ప డా
లము గా కే మగుఁ గీడుమే ర్లచటఁ ద◆ల్లంబోనివే లైన వం
శము మర్యాదఁ బురన్కరించి పెఁగఁ ◆ జా వైన మేలే కదా. 447

క. ఎది గాక శాంతిఁ బొందుట, పొదలెఱు నని యనినదాన◆ ◆ బొసఁగునె కర్జం
బెద నింత తెలిసి యనఁ దగు, నెదియే నిటు లూర కనుట ◆ యిట నీ కగునే. 448

తరువోజ జగతీశ్వరుండు ప్ర◆జల నముబుద్ధి ◆ సాతుచు ధర్మర◆క్షణము సేయంగ
నగు నప్డు దస్యుబా◆ధాదిక మైన ◆ నది వాపుకొనుటకు ◆ నస్త్రశస్త్రాళిఁ
దగఁ జేసి రసురు ల◆ద్దాన రాజులకు ◆ దస్యునంహారంబు ◆ ధర్మమై యొప్పెఁ
దగ వేది కౌరవుల్ ◆ ధర్మమ్ము చెడఁగఁ ◆ దలఁచిరి పాండవ◆ధనము హరింప. 449

తే. అగపడకయుండి మ్రుచ్చిలి◆నట్టివాఁడు, నగపడి బలాత్కృతిఁ ధన ◆ మపహరించు
నట్టివాఁడును నిందార్హు ◆ లకట ధార్త, రాష్ట్రులెట్టివారో కాన◆రాదె నీకు. 450

వ. గాపల్లనీ ! నీ విప్పుపమీకిం జెప్ప వచ్చినట్లు నగలఁ గా జనమఖండంబున నానచనంబుగ వారికిం గొన్నిధర్మంబులు చెప్పి చూచు మని మఱియును. 451

శ్రీకృష్ణుఁడు ధార్తరాష్ట్రులతప్పు లుగ్గడించి చెప్పుట.

ఆ. మొఱకడమునఁ గొఱంతి ◆ నుఱుకులై వారుగా, నిట్లు చేసి ◆ తెచ్చి ◆ రింతకట్టు
క్రొత్త లట్టి నీకుఁ ◆ గురురాజనడనర్థు, తాను గొడుకు వడిన◆దారివాఁడె. 452

ఆ. లేరె జూద మాము♦ వా రెట్టిచెట్టలో, కాని ద్రుపదరాజ♦కన్య నట్లు
వేవు రున్నసభకు ♦ వెన ముందలం బట్టి, యీడ్చి తెచ్చి రిట్టి ♦ దెచొటఁ గలదె.

చ. కురిరితెఱంగునక్ గరిత ♦ యయ్యిడునయ్యెడ భీష్ముముఖ్య ల
క్ష్మరుజనులెల్ల నంయుఁ గనుఁగొంచు వసించిర కాని యొక్కఁడుఁ
హారహార నాపక్ష్యమిది ♦ యం చన నించుక పూన రిట్టియీ
మరిత మొకప్పుడే నవనిఁ ♦ దోఁచినచందము వింటె సంజయా. 454

ఆ. దుస్ననీయుఁ డపుడు ♦ దుష్టుఁడై చేసిన,చేత కెల్లవారు ♦ చేష్ట దక్కి
రతివయేమ్ము లొలుఁగు ♦ లాలించి మామయు,నోరు మెదపఁడయ్యె ♦ నొగులఁ డయ్యె.

చ. విమరుఁ డొకండు కా దనుచు ♦ విన్ననిమోమునఁ బల్కుచున్న ను
న్మదు లగుసూ క్తరాష్ట్రులు వి♦నం దలపోయక యున్నచుష్టు దో
వ్ తనుఁ దాన కాచికొని ♦ భర్తలమూలముఁ గాచెఁ గానిచో
బ్రదుకుదురయ్య మానసము ♦ వట్టిమెలంగెమనట్టివీ రయో. 456

ఆ. ఇట్టిమేటిధర్మ ♦ మెఱుఁగ వాగల కువ,దేశ మీ వొనర్పఁ ♦ దివుర కీటకుఁ
డగుము ననుమ వచ్చి ♦ తత్తోవపదేశంబు, చేయఁ బూని తెట్లు ♦ చెల్లునోయి. 457

వ. ఆకర్ణింపు మానమయంబునం గర్ణుండను. 458

ఆ. దాసి వైతి వీవు ♦ తన్వి నీపతు లోడి, రేది దిక్కు నీకు ♦ లేదు గాన
మఱియు నొక్కమగని ♦ మరగు మిం తేటికి, ననుచు నాడి సైఁప ♦ నగునె దాని.

క. అది హృదయశూల మగుచుఁ, బదుముచు మర్మముల నెల్ల ♦ శ్వేతాశ్వునిలోఁ
గుమరుకొని యుండె దానికి, బదు లొనరుప కుంటనట్టి ♦ పార్థుఁడు చెపుమా.

వ. అంతన పోక. 461

సీ. నారచీరలు గట్టి ♦ వీ రడవుల కేగు,తఱి దుస్ననేనుఁడు ♦ తఱియ వచ్చి
మండతిలలు మీరు ♦ చచ్చినట్టిరె పొండు, కడువడి నిమమలఁ ♦ గుడువుఁ డనియె
జూదనూడెమనాఁడు ♦ వాదులాడుచు సాబ,లుఁడు నిక్కతింజేసి ♦ యెడరు వేచి
కలఘనంబులతోడ ♦ నలువురుతమ్ముల, నోడితి వీవ నాలి ♦ నొడ్డు మనియె

తే, నింక నెన్నేని గల వెల్ల ♦ నీ వెఱుఁగవె, యిట్టివన్నియుఁ గనఁ గోప♦హేతువు లయి
వీరిమది నాటుకొని యుండెఁ ♦ బోరు గాని, మనికి గా దని దాన నే♦మదిఁ దలంతు.

మ. ఎది యె ట్లైనను గోరి వీరి నట కే♦నే వచ్చి పొచ్చెంబు లే
నిదఁగ బుద్ధులు సెప్పి కౌరవులు సం♦ధిం జేసికో రాఁగఁ జే
యుము నుద్యోగము దాని కియ్యకొనిరే ♦ నుర్వీశ్వరు ల్వారి లా
పదకుం దప్పి నుఱంత్రు దాన నొదవుఁ ♦ భద్రంబు నా కెంతయుఁ. 463

క. నామాటలకు నొడంబడ, కేమేఁ గేరడము లాడి♦రే వా రెల్లన్
భీమార్జునమాద్రీసుత, భూమిం దెగి పడిర యనుచు ♦ బుద్ధిం దెలియుమా. 464

క. అనాఁడు ధార్తరాష్ట్రుఁడు, గానక త మ్మాడిపట్టి♦తినోక్తు లనిన్
బూని విహరించుభీముఁడు, వానిని స్మరియింపఁబట్టి♦వానిం జేయున్. 465

వ. మఱియును. 466

తే. మహిని దుర్యోధనుఁడు మన్యు♦మయమహాద్రి
మమ్ము కర్ణుండు దాని స్కం♦ధమ్ము శకుని
పలవ దుశ్శాసనుఁడు పుష్ప♦ఫలసమృద్ధి
మూలము మనీషి ధృతరాష్ట్రు♦భూవిభుండు. 467

తే. మహిని ధర్మసుతుఁడు ధర్మ♦మయమహాద్రి
మమ్ము విజయుండు స్కంధమ్ము ♦ కొమ్మ భీముఁ
డెన్నఁగవలు పుష్పఫల♦సమృద్ధి మొదలు
వటులు నేనును బ్రహ్మము ♦ బ్రాహ్మణులును. 468

మ. వన మా నాధృతరాష్ట్రసుం దనయులున్ ♦ వ్యాఘ్రంబు లీపాండవుల్
వనహీనంబుగ వ్యాఘ్రముల్ నిలువ వా♦వ్యాఘ్రంబులన్ గాని దై
వనముం ద్రెంపఁబడున్ సుఖప్రవేశ మగుటన్ ♦ వ్యాఘ్రాన్వితస్థానమై
వనమున్ దద్వనరక్షితంబు లగుచున్ ♦ వ్యాఘ్రంబులున్ వర్ధిలున్. 469

తే. తీవ లాధార్తరాష్ట్రులు ♦ దివ్యపాద, పములు పాండుకుమారులు ♦ పాదపములఁ
బ్రాక కెప్పుడు తీఁగలు ♦ ప్రబల వట్లు, వీరి వా రాశయించియే ♦ తీరవలయు. 470

వ. వే యేల మనుము. 471

మ. తనుపా లిచ్చినఁ దండ్రిఁ గొల్చుటకు లే♦దా పూని పై నెత్తి ఎ
చ్చి మహాయుద్ధముసేఁతకుఁ మనమునం ♦ జితించుచున్నారు వీ
రు మనం బైనగతిం బొనర్చుటకు వా♦రుం జూడ నౌ నాటిశౌం
తముఁ గైకో రిట నెల్లరుం దెగువ ను♦న్నా రంచు నెంచం దగున్. 472

అ. కార్యగతులఁ దెలియఁ ♦ గలిగి నాతోఁచిన,యంతవట్టు నీకు ♦ నానతిచ్చి
నాఁడ నీకుఁ దోఁచి♦నవిధంబునం జేసి,కడిఁగ వలయుఁ గార్య♦ఘటన కింక. 473

ధర్మజుండు ప్రయాణోన్ముఖుం డైనవంజయునితో వెండియుఁ బ్రబంధించుట.

వ. అని జనార్దనుండు పలికిన విని సంజయుం డజాతశత్రునిదిక్కు మొగంబై దేవా! నావచ్చినపని యయ్యెఁ బోయివచ్చెద నీకు మే లగుం గాక నామాటలం దనుచితం బున్న యున్నింతువు గాక యని జనార్దనభీమార్జుననకులసహదేవసాత్యకిచేకితానులం

గ్రమంబున నామంత్రణంబు చేసి మీ రందఱు నన్ను సౌమ్యదృష్టిం జూడ ననుగ్ర
హింప వలయు నని ప్రయాణోన్ముఖుండై యున్నవానిం గని యుధిష్ఠిరుం డిట్లనియె.

సీ. *స్వస్తి నీ కగుత మో♦సంజయ. చనిరమ్ము, నీవు క్రొత్తవె మాకు ♦ ని న్నిఱుఁగమె
మాకును వారికి ♦ మధ్యస్థుండవు పరి,శుద్ధాత్ముఁడవు నికుఁ ♦ బొక్కు లేదు
మా కప్రియం బెద్దు ♦ వాఁకొనఁ దలఁపవు, ఖ్యాతియశుండవు ♦ దూత వైతి
పలుకుదు మృదువాక్య♦ముల నెయ్యెడలఁ గాని, కఱుకు లాడవు కోప♦మెఱుఁగ వెప్ప

తే, డెవ్వరి నొవ్వఁ బలుకవు ♦ హీనమతివి, కావు ధర్మార్థముల తెఱఁ ♦ గీ వెఱుఁగుదు
విదురుఁ డొండె నీ వొండె గా♦కొదవఁ డెవఁడు,సట్లు దౌత్యంబు నడపంగ♦నిద్ధచరిత.

మ.†చిరరాత్రంబున కేను ని న్నిపుడు వీ♦ఁక్షింపంగ నై కౌతుక
స్ఫురణం బొందితి.మాధవంజయిన కిం♦పుం గూర్చునెయ్యుండ వో
పురుషాగ్రేసర నీవు పోయి యుచటం ♦ బొల్పొందుభూదేవతా
వరులం గాంచి నమస్కరించి హితముల్ ♦ వాకొమ్ము నామాఱుగన్. 476

తే. భిక్షులును బ్రహ్మచారులు ♦ వృద్ధు లైన
వారి కెల్లను నానమ♦స్కారములను
బలికి ధృతరాష్ట్రనిపురోహి♦తులకు భుక్తి
జులకు మ్రొక్కితి ననిచెప్ప ♦ మెలమి దోఁప. 477

సీ.‡వేదంబులును ధను♦ర్వేదంబు నెఱిఁగి చా,పాద్యుఁ డౌమాగురు♦వర్యు నెఱిఁగి
ధాత్రిపై గంధర్వ♦పుత్రప్రతిముఁ డయి, పొలిచినమాగురు♦పుత్రుఁ దెలిచి
మా కాదిగురు వయి ♦ మహిమ మీఱినకృపు,పాదపద్మములకుఁ ♦ బ్రణితి నేసి
ధృతియు శౌర్యంబును ♦ ధృతియుఁ దపంబును,గలమాపితామహుఁ♦గాంచి మ్రొక్కి

ఆ, మాకుఁ దండ్రి బోని♦లోకైకమాన్యుండు,వృద్ధసేవి యైన♦వృద్ధరాజు
నడుగు లంటి మ్రొక్కి ♦ యందఱికును నాను,చేసి గాఁగ వినతిఁ ♦ జేయు మీవ.

తే. శతుఁడు మూర్ఖుఁడు మంగుఁడు♦జడుఁడు పాప,భీరహితుఁ డాంబికేయుని♦పెద్దకొడుకు
వాని నడిగితి ననిచెప్పి ♦ వానితమ్ముఁ, డైనదుశ్శాసనునితోడ ♦ నాడు మెప్ప.

వ. మతీయుం గురుముఖ్య లగుబాహ్లీకసోమదత్తప్రభృతులకు నామ్రొక్కు చెల్లించి
నాకు భ్రాతృసదృశుం డైనభూరిశ్రవునిసఁ గుశలం బడిగి తక్కునుగలవృత్తమిత్రకళ
త్రభ్రాతృవర్గంబుతోడను మంత్రిసామంతపౌరికజాంఘాలికసేనానాయకగణకప్ర
ముఖవ్యాకృతిప్రధానవర్గంబుతోడను నే నాడిన ట్లాడి యుచితంబుమెయి నుపచరించి

---

* చొక్కు = మోహము లేక పారవశ్యము. కఱుకు = పరుషవచనము:

† చిరరాత్రము = చిరకాలము: ‡ తెలిచి = మ్రొక్కి,పూజించి.

దుర్యోధనుని కాయోధనంబునకుఁ దోడుపడ వచ్చిన ప్రాచ్యప్రతీచ్యోదీచ్యదాక్షిణాత్యులగుపార్వతీయాదులైననానాదేశాధీశుల నెల్ల సంభావించి వారివారిరథిసారథ్యాది పరిజనంబులో నానతనం బొసఁగించుచుం గుశలం బడిగి యనంతరంబ. 480

మ. కురుదేశంబున దేవతుల్యుఁడగుచుం ♦ గొండాట కై ప్రాజ్ఞుఁ డై
దుగముం గట్టఁగరాదు పాండవులకున్ ♦ దుఃఖంబునుం బుట్టరా
దరులా వారని పల్కునత్తముఁడు వై ♦ శ్యాపుత్రుఁడే డాతఁడు నా
కరయం దమ్ముఁడు పానిసేమమున కై ♦ నాశింతు నశ్రాంతమున్. 481

ఆ. జూద మాడునాఁడు ♦ చొ ప్పెఱుంగక యుండఁ, క్షీణనష్టనాఁడు ♦ చిత్రసేనుఁ
డతనికుశల మడిగి ♦ కితవాగ్రగణ్యుని, శకుని నడిగితి ననఁ ♦ జనవి యంత. 482

క. తనతల భారత మంతయుఁ, గొని యమ్ముం జంప నొంపఁ ♦ గోరుచు దుర్యో
ధునిహితుఁ, డగుకర్ణుని, వినుతించుచుఁ గుశల మడిగి ♦ వినిపింపు మటన్. 483

మ. కురురా జెఱ్ఱలు నేయుచున్నపుడు మా ♦ కుం దల్లి యై తండ్రి యై
గురు వై మిత్రుఁడు నై యమాత్యుఁడయి పెఱ్ఱల్ సెప్పి శిక్షించుచున్
బరిగ్రహించినబుద్ధియద్వారుని మా ♦ పాలింటిదై వంబు నై
ధరణిం బుట్టినవాని మావిదురునిన్ ♦ ధ్యానింతు నెల్లప్పుడున్. 484

క. న న్నెఱిఁగి నాకుఁ దల్లు ల, న న్నెఱిఁగొన్నట్టివృద్ధ♦నారుల కెల్లన్
విన్నపము చేసి పిల్లల, గన్నమ్మల కెల్లఁ దెలుపఁ ♦ గడఁగుము మమ్ముల్. 485

వ. మఱియు నటం బ్రజావతు లగుకురుకులాంగనలు గురూపహస్త లగుస్త్రీజనంబుల నెల్ల నడిగి దానదాసీజనంబులు ననాథదుర్బలబధిరపంగ్వంధాదులు నామయగ్రస్తులు లోనగువారిం గాంచి యజాతశత్రుండు శత్రునిర్భ్రాణంబు గావించి వచ్చి మి మ్మెల్లం దొల్లిటియట్లన్న పానాదు లిచ్చి పోషించు మని చెప్పి వీరు వారని విచారింపక మఱియు నెవ్వరెవ్వరితో నె ట్లెట్లు చెప్పవలయునో య ట్లెల్లవారితోడం జెప్పి మాయందు బద్ధానురాగులై యుండునట్లనుసంధానంబు గావించి.

క. పేరోలగంబునందున్, గౌరవులును దాను గూడి ♦ కార్యాసక్తిన్
దీరినతఱి మాయయత్యుం, జేరి యనన్ వలయు నిట్లు ♦ సిద్ధార్థుఁడగన్. 487

—●●◆ ధర్మజుఁడు ధృతరాష్ట్రాదులతోఁ జెప్పి మని చెప్పి వంజయుం వంపి ప్రచ్ఛుట. ◆●●—

ఉ. నీకరుణాకటాక్షమున ♦ నెంజిలి యింతయు లేక సౌఖ్యముం
గైకొని పాండవేయు లటఁ ♦ గ్రాలుచు నుఁడిరి శైశవంబునం

---

† వైశ్యాపుత్రుఁడు = యుయుత్సుఁడు.

దే కురురాజ్యమందు వసి♦యింపఁగఁ జేసియు నిప్ప డిగ్గతి్
లోకముతోడిపాటుగను ♦ లోఁ దలపోయకయుంట పాడిరో. 488

క. శ్రీకోదన్యాయంబున, గారవులుఁ మేముఁ గలసి ♦ కదలక యున్నఁ
బై రులకు నజేయుల మై, ధారణి నొప్పుదుము గాదె ♦ ధర్మజ్ఞనిధీ. 489

వ. అని నామాటగాఁ జెప్పి యప్పు డక్కురుపితామహునిదిక్కు మొగంబై మన్నామ
సంకీర్తనంబు సేయుచు నభివందనం బాచరించి. 490

ఉ. శ తనువంశసంతతి పా♦శాంతి వహిం పఁగ నున్నయప్పు డీ
వెంతయు నుద్ధరించితి వ♦హీనమతిం గొని యిప్ప డిగ్గతి్
భ్రాతికి నై చెడం దలఁ దు♦పౌత్రుల కెల్లను బొం దొసర్చి నీ
సంతతకీర్తి లోకమునఁ ♦ జాటఁగఁ జూడవె వంశవర్ధనా. 491

క. అని సంభాషించుచు స,జ్జననమ్మతుఁ డైనవిదురు♦చక్కిం గని పో
రనిచ్ఛదం బొనగూరఁ, బొనరింపఁ బలుకు మనుచు ♦ బోధింపు మొగిన్. 492

వ. అంతం గౌరవపరివేష్టితుండై యున్నదుర్యోధనుం జూచి. 493

సీ. నీకుమహాబల ♦బే కల ద ట్లైన, ధర్మబలం బందుఁ ♦ దగిలి యుంతు
నీమదిఁ గాల్చుచు ♦ నీ కరి యై కామ,మే యుండె నెంతకు♦నేని చాలి
బలహీనుఁ డగు బల♦వంతుఁడై బలవంతుఁ, డగు బలహీనుఁడై ♦ జగతియందు
నగుఁ బండితుఁడు మూర్ఖుఁ ♦ డతఁడు పండితుఁ డగు, దైవంపుఁజెయిదికిం♦దప్ప గలదె

తే, కాన బలవంతుఁడ నటంచు ♦ గరువ మొందఁబోకు మక్కడఁ గలఁడులో♦కైకవీరుఁ
డైనశ్రీకృష్ణభగవానుఁ ♦ డతనిప్రాపు, వారికిం బెద్దబల మని ♦ పలుకవలయు. 494

వ. మఱియును. 495

సీ. పాంచాలి సభ కీడ్చు ♦ కొంచక లెచ్చిన,యపరాధమును సైఁచి♦నట్టివారు
సహధర్మిణిం బట్టి ♦ సభ్యులు గన నీడ్చి,నట్టియెగ్గు సహించి♦నట్టివారు
సతి నూ నభంగంబు ♦ నలుపఁ బుట్టం బోల్చి, నైనప్పు డుమించి♦నట్టివారు
కులకాంతఁ గని తన♦కురు వెక్కఁ గనునన్న, నెట్టిసఁచెము గోర్చి♦నట్టివారు

తే, మఱియు నెన్నేనిబన్నముల్ ♦ తఱుఁగకుండఁ
దమకుఁ గాఁచించుఁ గడు ♦ ధైర్యమునను
ధార్తరాష్ట్రుల హింసింపఁ ♦ దలఁపనట్టి
వారు పాండవు లోరిమి ♦ వారితోడివు. 496

చ. అడవులఁ గొండలం బడియు ♦ నాకు లలంబులు భోజనంబుగాఁ
గడు వడిఁ గస్తి కై తమరు ♦ కైవడి గల్గినవార యయ్యు నో

వ్వాడఁ గాని పాండురాజసుతుఁ ♦ లిమ్మని యివ్వఁము వారిసాత్తు వా
రక్షగుచు నుండి రాన విడ ♦ నో బరవిత్తమనంచు నీకిక్క. 496

అ. అట్లు కాకయున్న ♦ నగుఁ జేటు నీ కెఱఁగ, బొందు పాపంగి యుండఁ ♦ బోలు ననుచుఁ
దలఁచి నంధ్రి గోరు♦ చాఁపూములకు సాము, పాలాసంఁ మట్లు ♦ చాలకున్న. 479

వ. ఇందర్థిప్రస్థంబును గుశప్రస్థంబును వృకస్థలంబును మాకందియు వారణావతంబు
ననునేనుగ్రామంబులు మాయేలుపుకు నిచ్చి నం యుచ్చనాని ప్రకృష్టిం గొని యుండు
మిగి నర్వజనస్మృతం బట్లు చేసితేని కురుపాండవపరాచాల మూరసమస్తమోధీరు
లెల్ల నెల్లమట్టాలం మూడి పరస్పరకృత్యంబుం దలిచి చర్చుఁ బ్రకృష్టమనక్ష
గాతుఁ లై సుఖాబుండం బాఁగరంపు బుద్ధి నాతుల్చి కురుల బట్లు కాదేని యుద్ధంబు
సిద్ధం బంగు విజయంబు మూఁగ సిద్ధాంతంబు బుద్ధి మూఁగుఁ గోర్కిదుని కోడం జెప్పు మని
చెప్పి యుచితపరిహారంబున నవియుచ్చి నగరం కరుఁ జాఁ ప్రాప్తాని చనియె
నని చెప్పిన నై మిశాగణ్యవాసు లాశ్చర్యవృత్తాం తంబు వెన్న వని సూతు
నకుఁగుటయుఁ గు. 498

ఆశ్వాసాంతము.

ఉ. భూరిధనంబు మా కిడుము ♦ భూతలనాథులు మఁ మొగిఁ దురా
చారము లాచరించుము న♦ న్యజనులం గొని మఁ మనాజమిఁ
దారులదారి బోక నర♦ ధర్మరతుం డయి వాసిఁ గాంచుమా
భూరమణిఁ నిరంతరముఁ ♦ బోనిఁగ వేఁడెద విశ్వవల్లభా. 499

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటాయ్యాగ్నిహోత్ర
సనూరాధితనిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునఁ బ్రథమాశ్వాసము
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—ద్వితీయాశ్వాసము.

విఘ్నానాం వినాయకో మాయావృతహృత్పద్మో డగుచు ♦ నలకొందుజనుం
డేవాఁ డైన మహోత్తరుఁ
డై శైలయుఁగఁ జేయువిష్ణు♦పాధివుఁ దలఁతు. 1

ఉపప్లావ్యంబునుండి సంజయుండు వచ్చి ధృతరాష్ట్రుం దర్శించుట.

వ. అక్కథనుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సంజయుండు పాండవుల
వీక్షించి పవనజననాశ్వంబులం బూన్చినరథం బెక్కి యతిత్వరితగమనంబునం
బ్రొద్దు గ్రుంకునంతకు దంతిపురంబునకుం బోయి పోయినపోకన రాజభవనంబు
దటియం జని దౌవారికునివలన ధృతరాష్ట్రునకుం దనరాక యెఱింగించి తదనుమతం
బున నంతఃపురప్రవేశంబు చేసి వైచిత్ర్యవీర్యుం గాంచి మ్రొక్కువేలు ఫాలంబునం
గీలించి యిట్లనియె. 2

ఉ. సంజయుఁడఁ బృథాసుతుల♦చక్కటికిం జని వచ్చినాఁడ నే
బ్రాంజలినై భవత్పదము ♦ లంటి నమస్కృతి నేయుచుంటి నం
చుం జని మ్రొక్కి ధర్మజుఁడు ♦ సోదరులుఁ గుశలమున్న వారు భ
క్తిం జెలువారి నేమ మతి♦గెఁ జనుఁ ధర్మసుతుండు నమ్మతిఁ. 3

తే. మఱియు నీపుత్రపౌత్రుల ♦ మంత్రివరుల, బంధుమిత్రాదులను వేడ్క♦పరిబల వేఱు
వేఱఁ బేర్కొని యనురాగ♦విధము దోఁప, నేమ మారసె సద్గుణ♦నేవధి యయి. 4

వ. అనిన నభినందించుచు నాంబికేయుండు సంజయున కిట్లనియె. 5

తే. నేమనే ధర్మసూతి కఁ♦నామయంబె, తదనుజన్మముల కెల్ల భూం♦ధవులు సుతులు
సఖులు భృత్యు లమాత్యులు♦సుఖులె చెప్పు, మనుచు సంజయుఁ డిట్లను♦నతని తోడ.

వంజయుండు పాండవులనృత్తాంతం చెఱింగించుట.

ఉ. వారలు సీదుపేర్మిమెయి ♦ వారనికూర్మియు సౌఖ్య మంది యు
న్నార మటంచుఁ జెప్పు మని ♦ నా గటఁ జెప్పిరి రాజతల్లజా
వారలలోన నగ్రిజుఁడు ♦ వన్నె యు వాసియుఁ గన్నవాఁడు వా
చారమణుండు ధర్మ మని ♦ చక్కనివర్మము చుట్టి వానికిన్. 7

చ. చదివినవాఁడు వేదములు ♦ శాస్త్రము లన్నియు నాన్వశంస్యమే
వదలనిధర్మ మూనికి ♦ వంశవిభూషణుఁ డాప్త బాంధవుం
డుదితయశోవిశేషుఁడు శీలము ♦ నొప్పినవాఁడు నొ ప్పుదేవి య
ర్మిదమున వానిబుద్ధి యనుపంగ్రాహ్యము కాను నిట్టు చెప్పితిన్. 8

తే. కనకశాంతాదిభోగముల్ ♦ శాశ్వతధర్మ్యసంపులు మానిప్ర యగువాని ♦ కెట్టియెడల
ధర్మహీనసుఖం బది ♦ తనిలెక్కనే, దుఃఖము ల్గించి దానికిఁ ♦ దొలఁగి యుండు. 9

తే. నీతము పరప్రయుక్తు డై ♦ నెఱి గనంగఁ
గోరుకొనుచుండువురుషుండు ♦ దారసుతులఁ
బొందువడఁ, గూర్చినగుణోక్తు ♦ బొమ్మగోలెఁ
బోలఁ బోఁడని ప్రోడమై ♦ బుద్ధి దలఁచి. 10

ఉ. దైవబలంబు పెద్ద యని ♦ తాను యనుష్యబలంబునం దొకిం
తే వగ నేయకీ వెటు చు♦దిం దలపోసిన నట్ల పోవఁగా
బ్రాణముసేసి పుణ్యమును ♦ బ్రాపుఁ దనీయుఁ బెట్టి యుండె నా
దేవనముండు కూన మహి ♦ తెలఁచినతీరువఁ దెల్పి పాపముల్. 11

చ. కొడు కొ పెద్దకొండ యని ♦ గోరిక సేయుచుఁ దద్వశంబునన్
బడి నిజకర్మ మెంతయును ♦ బాపయుతం బని యెల్లలోకము
ల్కనుపడి నింపనేయు ననఁ ♦ లక్ష్యము సేయక తొల్లి యిప్పుడున్
జడిగొని నహింపఁ దుష్కృతుల♦ దక్కిని భోగతి నేయు దక్కటా. 12

తే. నీచుఁడును దుష్కులజుఁడును ♦ నీతిబాహ్యుఁ
డిగుజనుఁడు చెడుఁ బెప్పుల ♦ నాచరించి
ఘనుఁడు సత్కృత్తిసూన్వయుఁ♦డును మసిష్ఠి
యగుజనుం డొప్పు నెప్పుల ♦ నాచరించి. 13

క. నీమేలుఁ గోరుచిత్తము, లోమంత్రులు పాలసుతుల ♦ నారయ కున్నం
దా మించి వచ్చు నం డ్రి, వానిగుణంబులు వరాంగనాని♦యఁ బ్లై తక్కటా. 14

చ. ళులు లగుమంత్రకర్తలొక కాలమునాటికి మానవట్టుగా
దలమున నీకుఁ బెక్కులను ♦ నంతన చేసి వచించుచుందు ర
మ్మెలతువ నీవునుఁ మెలఁగి ♦ మించఁ బొనర్చుము దానఁ జేసి నీ
కులము సమస్తముం జెఱిమ ♦ గొందువు వింపువుగాత మువ్వలఁ. 15

చ. ఎది యెటు వచ్చు జూత మని ♦ యేఁచి యుజాతివిరోధి వైరముఁ
బడి దగిఁబుఁ గలుగు ♦ వారలు నీపయి నింద మోపునం
తదనుక నిట్లు శాంతుఁ డయి ♦ తాఁ గనుపట్టునునుండు మువ్వలఁ
బ్రదశులకేఁ గాక ధన ♦ పేయుల కిచ్చెదు సూర్ధ్వలోకముఁ. 16

— సంజయుఁడు ధృతరాష్ట్రునకుం దనువ్వలు బోధించుట. —

క. అలుగఁడు ధర్మజుఁ డింతకు, నలిగిన నారని కిసాధ్య ♦ మనునది గలదే
తెలియమె నరుఁ డీసమ వే, ల్పులకెల్లకు జూచి రాఁడె ♦ భువ మగ్గింపఁ. 17

క. మనుజుఁడు వాని జయించెద, ననితలఁచుట వెట్టి కాదె ♦ యకట కటా నీ
తనయులు నీవును సయ్యది, గనఁ జాలమి కాలగతి యను ♦ కా కొకఁ డగునే. 18

వ. తొల్లి బలి యసురాజు కర్మకృతమ్ము లై నగుణంబులును నిత్యము లై పర్వర్తిల్లు
భావాభావములునుం దలఁచి యుందులకుఁ బొనర్చుఁ దెలియఁ జాలక శుభాశుభ
ఫలానుభవంబునకుఁ గాలమే కారణ మని నిర్ణయించెం గావునఁ జక్రురాదీంద్రి
యము లెల్లఁ దృష్ణాక్షయం బై నఁగాని తనియవగుటకేసి జనుంపు దానిం దొలుత
జయించుటకుం బ్రయత్నింప వలయు ననీ మతిక్రమింపు. 19

తరళము. జనునికర్మవశంబునం భువి ♦ సంభవించు ఫలంబు నాఁ
జనదు తల్లియుఁ దండ్రి చేసి ♦ చాపున్నం బ్రభవించి భో
జనమునం దగ వృద్ధిఁ బొంది పో ♦ శంన కెక్కు జనుంపు తాఁ
గొని శుభాశుభకర్మజాలముఁ ♦ గొంచె మేని యెఱుంగవో. 20

చ. చెలువగఁడ వీవు నీకొమరు ♦ చేసినచేతలు లోక మెల్ల నా
ప్పెడునవి కా వన న్వినియు ♦ వీనులఁ గా దని యొక్కనాటికే
నుమువ కుపేక్షచేసి తది ♦ యో యిమహీశ! వని న్మహాగ్ని నా
విడువక కాల్చివుచ్చెడిని ♦ వెంటఁ దగులొక్కని సీపజాలరే. 21

తే. కడుపునం గన్న మోహంబు ♦ కతనఁ గొడుకు, మనుమలకు నీవు తోడ్పాటు ♦ నీయకతన
నిట్లు కర్మవిపాకమై ♦ యింతి పచ్చె, నెంత వచ్చునో యిఁకమీఁద ♦ నెవని కెఱుక.

తే. ఆప్తులం జేరఁ దీయ క ♦ నాప్తు లైన, వారిఁ జేరించి తదాప్తకృత్య ♦ వర్తనమున
నీ వెనంగెడుతతమున ♦ నెల్లప్రజల, నేలుకొనఁ జాల వని చెప్ప ♦ నెంత యొప్పు. 23

వ. అని మఱియుఁ బలుకుచు మనుధాధిప! నాకు ననుజ్ఞ యిమ్ము పె
ద్దనడ రథావధూత మయి ♦ తద్దయు నొచ్చెదు దేహ మెల్ల నే
డని భయనిచి లేపకడ ♦ సర్వజనుల్ విన వచ్చి చెప్పెదన్
దనుతుఁ డైనధర్మజుని♦చంద మ దెల్ల నవిస్తరంబుగన్. 24

క. నావుము ధృతరాష్ట్రుం డిను, ని విప్పటి కింటి కేగి ♦ నిదానణితం
బోవిడిచి రేయి రేపే, రాపలయు నటంచు నాడ్డ ♦ రాఁ జేయుటయున్. 25

వ. నంజయుండును సముచితప్రకారంబున ప్రచితప్రవీర్యాత్మజుఁ వీడ్కొని నిజనివాసం
బుచుటుం జనియెఁ నంత నమ్మహీశ్వరుండును చౌవారి చనిం బిలిచి విదురుం చోడితె
మ్మనిన నతం డట్ల చేయుటయు నవ్విప్రుయం డంతఃపురంబునుం జొచ్చి తాకాంతచిత్తుం డై
యున్నరాజుం గాంచి నమస్కరించి నేను విదురుండ నిన్నానంబునంజేసి వచ్చితి
నని న నతం డితనిని నత్కారంబుం గుఱిచ్చియు త్తిరనయొద్దం బెట్టుకొనియిట్టనియె.

ప్రజాగరణపర్వము.

ఆ. నంజయుం డజాతిశత్రునికడకుండే, వచ్చి యిట్లు ♦ న్ను ♦ వారి కెంత
యేని దూఱనాడ ♦ యేగె రే పవ్వట, బడినమనుజులు లేలుపు♦వాఁడ ననుచు. 27

ఆ. ఎట్టిపనులు పుట్ట ♦ నేమాట చెప్పనో, యెట్లు ధర్మసూతి♦హృదయ మగునొ
తెలియఁబడనిదాన, ♦ గలఁగె నాచిత్తము, కాలుఁబట్టి నయ్యెఁ ♦ గాను మెల్ల. 28

క. మలఁగెదు కనుఁగవ నిద్రకు, నిలు వెల్లఁ జేకి వోడమె ♦ నిలువఁగ నోపఁ
గలరూపు తెలిపి శాంతిం, బొలపింపవె ప్రకృతి నక్ష♦ములు పాలుపొందఁగ. 29

వ. అనుము విదురుండు. 30

తే. బలము గలవాఁడు పై నెత్తి♦వచ్చినపుడు, బలవిహీనుఁడు ధనముఁ గో♦ల్పడినవాఁడు
దొంగిలింపఁగ వేచిన♦దొంగ కాము, కుఁడు ప్రజాగరమున బాధ♦పడుము రెపుడు. 31

క. ఈదోషంబులలో నీ, కేదేని యొకండు దాఁకె♦నేమో కా దే
నో దేవ పరులధనముఁ, గా దనక హరించుతలఁపు ♦ గలిగెనొ చెపుమా. 32

తే. అనుటయుం బీతు గుమచుచు ♦ నాంబికేయుఁ
డనియె మాయస్వవాయమం ♦ దైతి నీవు
ప్రాజ్ఞుఁడవు నియె్ఱఁగనిధర్మంబు లేదు
విమర! నీనోట మేల్మాట ♦ వినఁగఁ దలఁతు. 33

వ. అనిన విదురుం డి ట్లనియె. 34

ఉ. నీమెయినీడఁ గాంచి మది ♦ నివ తలంకెదు గాక ధర్మజుం
డేమెయిఁ గీడుపాటునకు ♦ నెంచఁడు నెంచెదు ధర్మమార్గముఁ

నోమ సతండు ముజ్జగముఁనుం గొని యేలఁగఁ జాలులక్ష్మణ
శ్రీమహితుండు దా నలతిఁ జెయ్యులఁ జేయఁగఁ బోవునట్టిఁడే. 85

ఉ. ఈ వొకతండ్రి యంచు మది ♦ నెంచి గురుత్వముఁ జేసియో యహిం
సా వ్రశ మైనభావము పొ♦సంగుటనో కరుణారసాప్తినో
నీవు వివేకముఁ విడిచి ♦ నిచ్చలు చేసినతవ్వు లన్నియుఁ
బోనఁగ నోర్చి క్లేశమునఁ ♦ బొందెఁ దనోఁ డొకో పాటివాఁడొకో. 86

ఉ. దుస్సహసేనుమీఁద ♦ దుర్యోధనుమీఁద, సుబలసూనుమీఁద ♦ సూతసుతుని
మీఁద రాజ్యభార ♦ మోపటఁ గడి సిరిం, దోఁగ నెంతు మిట్లు ♦ సాగు నెట్లు. 87

♦♦◆♦ విదురుండు వచ్చి ధృతరాష్ట్రునకు నీతిఁ జెప్పుట. ♦◆♦♦

సీ. ఆత్మవిజ్ఞానంబు ♦ నారంభము తితిక్ష, ధర్మనిత్యతయును ♦ దవులువాఁడు
శ్రద్ధదానుండై ♦ వశేన్ద్రియుల్ గైకొని, నింద్రితంబులు విడి ♦ నెగడువాఁడు
స్తంభహర్షక్రోధ♦దర్పమానావమా, నాదుల కవశుఁడై ♦ యలరువాఁడు
నిజమంత్రకృత్యముల్ ♦ ప్రజల కెఱుఁగనీ, యాస్తిక్యబుద్ధిమై ♦ నైనవాఁడు

తే, మతియు శీతోష్ణములకును ♦ మానస్యమాని, శానులకుఁ గాక సంసార♦మందు నుండి
ధర్మనిర్మాణ విహిత ♦ దనరువాఁడు,పండితోత్తముఁ డని యెన్నఁ♦బడు మహీశ. 88

వ. మతియు నిజశ క్తికిం దగునట్లు కార్యం బెంచి చేయువాఁడును శీఘ్రస్మరణంబు గలిగి చిరవిచారంబు సేయువాఁడును బరోపకారార్థం బర్థంబు నొందువాఁడును కానిదాని కాశింపక నష్టంబునకు వగవక యాపదలకు మోహంబు నెందక సంవరించువాఁడును గార్యంబునకుం బూని నమసు దానిం దెగనాడక నశ్యేన్ద్రియుండై యుండువాఁడును గాలం జెవ్వఁదను వృథ సేయక పుణ్యక్రియారతుండై మానావమానంబులకు హర్ష శాపంబులం బొందక గంగాహ్రదం బువలె నిర్మలం బైనచిత్తంబు గలిగి సర్వభూతత త్రజ్ఞుండై యుపాయం బెఱిఁగి మెలంగువాఁడును బ్రహ్మ త్వాక్కును బ్రతిభయావక్ర తర్వంబునుం గలిగి యసంభిన్నార్యమర్యాదుండై ప్రకీర్తి చువాఁడును బండితోత్తముఁ డని వెండియును. 89

సీ. అమితుండు పరార్థ♦హరణాభిలాషుండు, సతతమిథ్యావాది ♦ సాధుదూరుఁ
డర్థకర్మాచర♦ణాసక్తచిత్తుండు, బలవద్విరోధస ♦హాదకుండు
మిత్రవిద్వేది యఁ♦మి తమితుఁడు దుష్ట, కార్యరతుండు న♦నార్యచరితుఁ
డై హింస్రశాకల♦నాంచితసుతి హావ్య, కవ్యవిముఖుఁ డజ్ఞ♦గణసఖుండు

తే, స్వీయధర్మంబు విడి పర♦కీయధర్మ
మాచరించెడువాఁడు మి♦త్రార్థిహార్త

గ్రామ్యధర్మప్రియుండు సం॥గ్రామరతుఁడు
మూఢుఁ లని యెన్నఁబడుచుండ్రు ॥ పుడమియందు. 40

ఉ॥ మతియు రమ్మనక వచ్చువాఁడును బిలువనక పలుకువాఁడును విశ్వసింపరాని వాని విశ్వసించువాఁడును శిక్షింపఁ దగనివారిఁ శిక్షించువాఁడును క్షుద్రులం గొలుచువాఁడును దోషంబునం బ్రవర్తించి నిందఁబు చెఱుచుఁగానివాఁడును ధర్మార్థపరివర్జితుండై తనబలం బెఱుంగక యలభ్యార్థంబు లక్షించువాఁడును విద్యాధనాతిశయంబునఁ బరుల దూషించువాఁడును సంపన్నాన్న మేఁకిం బెట్టక తా నొక్కఁడ నుక్కఁడు దివ్యస్త్రీదులం గట్టి లననుఖంబ చూచుకొనువాఁడును మూఢుండని వెండియును. 41

క॥ ఒక్కఁడు పాపము చేసిన, బెక్కుఁ డశిక్షలము నమృతఁవించెదరిలపై
నొక్కుఁడ కష్టము భోక్తయు, దక్కఁ-నయై యుండు నిట్లు ॥ తత్త్వజ్ఞులకున్. 42

క॥ ఉరుతరవిద్యయు ధనమును, బరమైశ్వర్యంబు నొంది ॥ పడిమిం డయ్యున్
గరుణము నొందనివాఁడే, పురుషుం డుత్తముఁ డనంగఁ ॥ బొగడొందును నిలన్. 43

తే॥ మేటిపిలుకాఁడు విడిచిన ॥ మెఱుఁగుబాణ, మొకనిఁ జంపినఁ జంపు లే ॥కున్న లేదు
బుద్ధిమంతుఁ డొనర్చిన ॥ బుద్ధిబలము, శత్రురాజును వారరా ॥జ్యమును గూల్చు. 44

తే॥ *ఒంట రెంటిని దెలిసి మూఁ ॥డింటి నాలు,గింట సశేషంబఁ జేసి యే ॥నింటి గెలిచి
యాటిటి నెఱింగి యేడిం ॥టి నవలఁ ద్రోచి,మెలఁగువాఁడు సుఖించు భూ ॥తలమునందు. 45

క॥ ‡విషరస మొక్కనిఁ ద్రుంచుఁ, విషశస్త్రము వోలె మత్ర ॥విప్లవ మైనఁ
విషము మయి కూల్చు బ్రజలో, విషయాధీశ్వరునితోడ ॥ విషయం బెల్లన్. 46

క॥ ఒక్కనికిఁ దగదు కార్యము, చక్కటిఁ బోవుటకుఁ బాట ॥సారి యగుటయున్
మెక్కుటయున్ మధురములం, బెక్కురు నిద్రించి యుండ ॥ మేలుగొనుటయున్. 47

క॥ ముప్పిట నావవోలె న,ముప్పటిఁ గొని స్వర్గసౌఖ ॥ముపకుఁ బెట్టఁ
దెప్పించఁగఁబడినసత్యము, కన్నఁ బ్రవేశించుఁ గుణము ॥ నిలఁబడ దచలన్. 48

చ॥ క్షమ పరమోత్తమార్థ మది ॥ శక్తు లశక్తులు భూషణంబుగా
నమరుచుకోఁ దగున్ క్షమ గ॥లట్టిజనుం గని లోకు లెల్లఁ జా
లమిఁ బగిలింతు రైనను ద॥లంపఁగ రా దది తప్ప గాఁగ నా
క్షమ యనుఖడ్గము గొనిన ॥ సర్వము వశ్యము వాని కెంచనున్. 49

---

* 1 బుద్ధి, 2 పాపపుణ్యములు, 3 శత్రుమిత్రిబాంధవులు, 4 సామదానభేదదండములు, 5 క్షాత్రేంద్రియములు, 6 సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయములు, 7 ద్యూతస్త్రీమృగపానములు;
‡ విషయమనఁ = దేశము.

తే. తీక్ష్ణవహ్ని నిస్తృణ మగు♦దేశమందుఁ, బడి యువశేమించుపగిదిఁ గో♦పవిపూర్ణుఁ డగుచు శ్రమ లేనిమనుజుఁ డి♦జ్జగమునందు,దోషభూయిష్ఠుఁడై చనుఁ♦దుష్టి చెడఁగ.

తే. ధర్మమే మహాశ్రీ యై ♦ దనరు శ్రమయె,యు త్తరుం బగుశాంతియై♦యొప్ప విద్య యే పరమతృప్తి యై తగు ♦ నిం సహింప,యే నుత్సాహమై యొప్ప ♦ నల్లినాఁడు.

క.‡పాము విశేషయాములు బలె,నీసహిం యుద్ధంబు సేయ ♦ నెంచనిరాజున్

సేమం, . దేఁ దిరుగని,భూమిసురుకు క్రమింగ నించు ♦ భూమిదె వెనియక. 53

క. ఓరుగ లాకై దెయ్యన్ను, వరిత్రంబు లెరువ వ్రాసి ♦ తొట్టి బుట్టి

బో ర్తి చమ సుండెఁ,బుట్టుషుం పెత్తకుఁ గారఁగ ♦ బొలుచు ధరిత్రిక. 53

ఉ.*లోకబ్జి ♦ లోరకాయిగి రుగు, లాలనబ్జిసవారిఁ ♦ నాలు నరుగ

వీ లిరువు రెన్న ♦ నిశ్శంసింపఁగ నైన,బాలు లనుచు బుధులు ♦ పలికి రెయ్యెడ 54

క. కోరిక గలవిద్దనుఁ డడ్డి,కారను లే కొరులు లలుగఁ ♦ గలసిగుమ్మంచక

వీ రిన్నిరు దేహాంబుల, గారి,చెమటిక్కటి♦కము లగుదు రిలఁ. 55

తే. గెన్తు వయ్యు నిరాగంభు ♦ డై స్తిమితశ్రీ, గలజనుంచును భిక్షువై ♦ కార్యపరతఁ

గడఁగి యుంపుజనుండ ని♦స్పృహమి బోర్కి, గనఁ దలంచరు విపదీ♦కర్మగతుల. 56

క. చెల్లియు శ్రమమియించెఁ బ్రభు,త్వల్లజ్జాదు దర్పిద్ర్య డాయ్యు ♦ దా ధీయుఁ డై

పె ల్లిచ్చుసెట్టిపరుఁడుల, దెల్లముగా సమరు లగుచుఁ ♦ గివురుమరధిపా. 57

క. న్యాయాగతవిత్తంబున కపాయంబులు రెండు గలవు ♦ పాత్రము చూచు

వేయమియు నపాత్రమునకె, వేయుటయు నపాత్రలోకి♦నిశ్చితమగుచుఁ. 58

తే.†దాన మిచ్చయుఁ జేయని♦ధనికుఁ దపసు, చేయకున్న దరిద్రునిఁ ♦ జేర్చఁ డంగఁ

గుతికకుఁ గండశిలఁ గట్టి ♦ నితతవారి,పూరమునఁ బాఱవేయుఁగఁ ♦ బోలుఁ గాఁడె.

తే. తపసియై యోగముక్తుఁ డై ♦ తనరువాఁడు

ప్రార్థనముఖమున నిహతుఁ డై ♦ పడినవాఁడు

సూర్యమండలభేదులై ♦ సొంపు మీఱి

కాదిలోకంబులఁ దోగి ♦ మిసిమిఁ గందు. 60

సీ. ఉత్తమాధమమధ్య♦మోపాయములు మూఁ,డువిధములై కర్మము♦లెల్లయు చుంచుఁ బురుషులు నిజకర్మ♦ములఁ ముత్తెఱఁగు లుత్త,మాధమమధ్యమా♦ఖ్యలఁ దలిర్చి

---

‡ విశేషయములు = ఎలుకలు;

* లోకములో నిశ్చలులు కామించినవారిని గామించినకామినులును పూజించినవారినే పూజించుపురు షులును బలులమ్మకమువలెఁ బాత్ర మైనవా రిగుదు రని శాశ్వర్యము; అవఁగాఁ బదుగురు చేసినపని నే చేయఁజాలదు ననుట; † చెడ్పఁడు = బాధపడు.

దానజలంబును ♦ దనయులు భార్యయు, మనుజునకు నేఁటి♦ధనము సువ్వో
పరదానపరధన♦హరణంబులును సుహృదుల వీడుటయుఁ బెద్ద♦దోషము లగు
తే, నరకమునకు ద్వారంబులై ♦ నాసిరిల్లఁ, జేయ దక్కంబు లని చెప్ప ♦ నై యెనంగుఁ
గా మమును గ్రోధలోభము ♦ ల్లాస మాని,మూఁటిని నిర్జినాడినఁ ♦ బురుషుఁ డొప్పు.
తే. భక్తి గలవాని భజియింప ♦ వచ్చువాని, నేను నీవాఁడ ననువాని ♦ నెగులు వుట్టి
నవ్వు లై ననుఁ జిడనాడ ♦ నొప్ప డెట్టి,వానికే నని చెప్పిరి ♦ పూసి బుధులు. 62
క వరదానమ్మును రాజ్యము, వరపుత్రోత్పత్తి యనఁగ ♦ వఱలెఁ మూఁ మువ్
శర ణన్నశత్రు మోక్షణ, మరయం గావించుదాని ♦ కగును సమముఁ లై 63
చ.*అలసుఁడు దీర్ఘసూత్రుఁడు ♦ నల్పమనీషుఁడు చారణుఁడు గాఁ
బూలిచినవీరితో నెవుఁడు ♦ బోలును సంగ్రామ మేఁకు త్రేఁకిం
గలిమి గలట్టిగే స్తరమున♦గాఁ దగు సృద్ధగుజ్ఞాతి నిస్సూ డొ
చెలి నసవత్య యూఢగినిఁ ♦ బోడి పోనఁగ నాకులీనుఁ డిఁక. 64
చ. ఆడిగినన్నిశేద్యునకు ♦ నాపతి యిచ్చె గుసుంబు తొల్లి యే
ర్పడ విను బుద్ధిమాంద్యు లగు♦వారిప్రభావము నేదవిద్యలా
బడసినవారినద్వినయ♦భావము వేల్పులచిత్తవృత్తియుఁ
నడచెడుఁ బావకర్మలవి♦నాశము నాశుఫలప్రదంబు లై. 65
క. మూనాగ్నిహోత్రవిత్రము, మూనాధ్వర్యుసంబు మూనము మతియుఁ
మూనాధ్వరంబు సువిధిం, గానంబడి యభయ మవిధి ♦ గా భయ మొనఁగుఁ. 66
క. తల్లియుఁ దండ్రియు నగ్నియు, నల్లలితాత్మయును గురువు ♦ జర్చింపంగాఁ
నెల్లెడఁ బంచాగ్ను లనం, జెల్లుదు రర్చింప నగుచు ♦ ఱీతితెలుంగుఁ. 67
సీ. దేవతాతిథిపిత్ర♦దేవమనుష్యభి,క్షుకులఁ బూజించి♦చో నన మగు
తనవెంబడిఁ మిత్రులు నమిత్రులును మధ్యస్థులు లుపజీవ్యులుపజీ♦వ్యులు నెనఁగుదు
రింద్రియంబులలోన ♦నెది పోయినఁ బోవు, జనుప్రజ్ఞ తిత్తిలో♦డలమునట్లు
భయము నిద్రయును దం♦ద్రియుఁ గ్రోధ మాలస్య,మును దీర్ఘసూత్రత♦యనఁగనాఁ
ఆ, దోషములును భూతి♦తో జగంబునయందుఁ, బొదలఁ దలఁచినట్టి♦పురుషనరుఁడు
విమువఁ దగు నటుచు ♦ నుడివిరి పెద్దలై, పేరు పొందినట్టి♦వార లెల్ల. 68
మ అనధీయానుని ఋత్విజుఁ డెలువ లే♦నాచార్యు నెల్లప్పుఁ
మనుపం జాలనిరాజు నవిధేయులఁ♦ భామించుభార్యఁ బడిఁ

* దీర్ఘసూత్రుఁడు = ఎక్కువగా ఆలోచించువాఁడు; చారణుఁడు = బట్టువాఁడు లేక వంచకుఁడు.

వనముం గోరెడునాపితు న్నగరముక్ ♦ గామించుగోపాలునిక్
గని వీడం దగునబ్ధి భిన్న మగునౌకం బోలె లీలాగతిక్. 69

క. ఓమ ధృతి యనసూయయు స,శ్యా మనాలస్యంబు దాన ♦ మనునీయాఱుక్
దమ కెంత లైనఁ గానీ, బ్రామసియుఁ బురుషులకు వీడ ♦ రానివి తలఁపక్. 70

క. గోవులుఁ గృషియుక్ భార్యయు, నేవయు విద్యయును వృషలు♦చెలిమియు వితై
పోవు ననుష్ణమును దా,పై వగ వీఁకీఁపకున్న♦యంతటిలోనక్. 71

మ. *కృతిదారుండు జనిత్రిక్ విగతికా♦మేచ్ఛుండు కాంతక్ నుశీ
ర్తుఁడ శిష్యుఁడు దేశకోత్తము బనుల్ ♦ పద్ధింఁద దద్దేతువుక్
స్థితికిం భేరినరోగి వైద్యవరు ని♦స్తీర్ణాటభాగుఁ డం
చితవాంధుక్ నిరసింత్రు పూర్వకృతియుం ♦ జింతింప కొక్కింతయుక్. 72

తే. ఋణము లేకున్కి పరిదేశ♦మేగకున్కి,రోగములు లేమి సత్సంప♦యోగమును బ్ర
సిద్ధవృత్తియు వెఱి లేని♦స్థిరనివాసి, మనెఁనాఱును సుఖదమ్ము ♦ లగుఁ దలంప.

ఆ. ఈరసంబు రోఁతి ♦ యెవ్వుఁడు నసంతుష్టి, యనిశేశంక కోధ♦మును బరార్థ
జీవనంబు గలుగు♦జీవికి నగు దుఃఖ, మరయ నెవ్వుఁడు విమువ♦నట్టి దగును. 74

తే. సతతి మర్థాగమము నరో♦గితయు వశ్య
సుతుఁడు పి♦యభార్య ధన మిచ్చు♦సతులవిద్య
ప్రియవచన మనునివి గల♦స్పృథివిజనుని
కగునుఖంబును నైశ్వర్య ♦ మలఁతి యగునె. 75

క. జ్ఞానేంద్రియంబు లైదుక్, మానసమును వశము గలుగ ♦ మనలేమువానిక్
గానంగ రా వసర్థము, లైసం బాపంబు లై ♦ నన్యము లైనక్. 76

తే. చోరులు ప్రమత్తులందు వె♦జ్జలును రోగు,లఁదుఁ బ్రసాదలు కాముకు♦లందు యూజ
కులును యుదమానులందు రా♦జులును వివది,సూనులందును బోకొందఁ♦బూనియుండ్రు.

తే. మగువయు జూదము పానము, మృగయయు బెడిదంపు బలుకు ♦ మితి మీఱి ధనం
బు గణింపమియుక్ జెట్టిద, మగుదండము రాజు విమువ ♦ నగువ్యసనంబుల్. 78

శా. †విపరీత్యేమను విప్రకీర్ణ హృతియుక్ ♦ విప్రోక్త మాలంధ నుక్
విప్రేప్సవ్యతిరేకవర్ణము స♦ద్విప్రాపవాదంబునుక్
విప్రవ్రాతనిబర్హణం బెవఁడు గా♦ంచుక్ జగత్పవ్రిస్తుతా
ర్థప్రాప్తిం దగువాఁడయే నతఁ డొకిం♦తక్ జెల్లుఁ దెల్లంబుగక్. 79

---

* జనిత=తల్లి; హేతువు=ప్రయోజనము; స్థితి=నిలుకడ.
† ఆలంధము=దూషణము; నిబర్హణము=వధము; చెల్లు=కడతేరు, చచ్చు.

మ. †ధనలాభంబు ప్రియానుషంగగతు నుమిత్రప్రాప్తి పుత్రోపగూ
హనమున్ జిత్తగతాశసిద్ధియును నిష్టాలాపసంపత్తియున్
జనసంబాధబహుత్వమున్ సుజనసంపర్కప్రపంచంబులో
గన సీయెన్నిది హాస్యగంబు లగు లోకంబును నెవ్వానికిన్. 80

తే. వశిష్ఠయుఁ గులీనతయుఁ బరాకమము దమము
శ్రుతము మితభాషితయుఁ గృతజ్ఞతయు దాన
మనెనెనిమిగుణములు * సుజనులకుఁ బుట్టుఁ
దనరఁగాఁ జేయుచు మహీధరాధీశ్వరుండు. 81

తే. *స్థూణములు మూఁడు ద్వారంబు లాత్మగుహల్ * లోకస్థితియును
గలిగి పరఁగు హరి మయి * నెలకొనుచుండు
నట్టిక్షేత్రజ్ఞునకు నన్ని * యైనమృహము
నెఱిఁగినవారికి బుద్ధుఁడన * నెపుడు మెనఁగు. 82

తే. షట్కోణుఁడు బ్రహ్మత్రయుఁడు నుత్పత్తిరహితుఁడు
భుజిష్యతుండు శ్రీనాథుఁడు లుబ్ధుండు శాంతుఁ
డుండు భీతుండును సర్వగతాత్ముండు కృద్ధుఁ
డనుపదుగురు నిర్వికల్పు * నైనవారు. 83

ఉ. శామముఁ బోదము వర్షిచి * కల్లుపోలంగి ధనంబు పాత్రసం
దేమెయినేని వైచి జగ * మెల్ల నెఱుంగ నొనర్చి సత్క్రియల్
నేను మెనఁగ భూప్రజకు * శిష్టయు నిష్టయు సంఘటించుమా
భూమిధవుండు శాంతుఁ డగు * పొల్చినయో సిరి దాన వచ్చెడిన్. 84

తే. శ్రుతము క్షిప్రప్రసాదిత్వము * శుద్ధసత్త్వ
మును గలిగి యోగ్యులగువారి * మనములందు
విశ్వసించుచు నెప్పుడు * విశ్వమందు
సుప్రసూణుండు నై రాజు * సొంపుఁ గాంచు 85

మ. బలవత్తుఁ డని యోచినప్పుడికిం * బ్రత్యర్థియై పోక్కినం
దలఁపఁ జాలు మహీధవుం డతనిమి * త్తస్థాం బపేక్షించుచుం

---

† జనసంబాధబహుత్వము = బహుజనులుగలనభలో మన్నన.

* స్థూణములు = స్తంభములు; ఇళాపింగళానుష్ణ్ణలు మూడుఁ; ద్వారములు తొమ్మిది - రోమాంచిత నవరంధ్రములు; సంసారాక్షులు జ్ఞానేంద్రియములు; క్షేత్రజ్ఞుఁడు = జీవుఁడు. గృహము = ఇట శరీరమని గ్రహింపఁబడినది.

* జెలిమిం గూర్చుకొనం దలంప వలయుం ♦ జిత్తమ్మునం గాలముం
గలుగఁ దేజను విక్రమించి పగఱం ♦ గాఁ జేయ నా నేర్పునఁ. 86

క. అంగద మైనం దుఃఖము,నం గుందక డింద కెద ఘనం బగుబుద్ధిఁ
బొంగారి య్యప్రమాదము,నం గార్యముచక్కఁ నుండి♦నం గెలుచు నరిఁ. 87

తే. కీడు గలుగు ప్రవాసము ♦ కితవుచెలిమి, పరసతీసంగమంబు దం♦భమును బైశు
నమ్ము చౌర్యము మద్యపా♦నమ్ము విడిచి, జనుఁడు చెన్నొందు నిహపర♦సౌఖ్య మంది.

సీ. సంరంభముఁ బొందఁ ♦ జాలఁడు జనుఁడు త్రివర్గము శేమమునఁ♦బడయు సుఖము
చెలికానితో నెప్పు ♦ కలహింపఁ జెల్లదు, ఘనుఁ డొరుల్ దిట్టినఁ ♦ గనలఁ బోఁడు
కనికరింపఁగ నైన♦జనునిఁ గోపించిన, జననాథునియశంబు ♦ నన్నగిల్లుఁ
గోపింపఁ దగువాని ♦ రూపించి సైరణ,నేయుభూపతి పరి♦శంసింప నెప్పు

తే, పెషమును వేయరాదు గ♦ర్వింపరాదు, తనకుఁ దా మచ్చుకొనరాదు♦ఘనులఁ దెగడ
రాదు నెచ్చియు నెప్పుము ♦ పిల్లదములు, పలుకరా దట్టివాఁ డిహ♦పరము లొందు.

తే. శాంతుఁ డగువాఁ డ్వేషింప ♦ కంతరంగ,మందుఁ జూపక దర్పము ♦ నాప్తునియెడఁ
జెల్లియుండి యకార్యము♦నేయ కెవుడు,జగతి నగువాఁడె యుత్తము♦డగును దలఁప.

క. తన కైనసుఖంబుం క,న్యునిదుఃఖంబునకు హర్ష ♦ మొందక చిత్తం
బున నర్థి కిచ్చి వగచక, చనునాతని నుజనుఁ డనుచు ♦ జగ మగ్గించుఁ. 91

క. సమయము దేశాచారము, క్రమమును జాతియును ధర్మ♦గతియు విడక చి
త్తమునఁ బూర్వోత్తరచరి,త మెఱింగినజనుఁడు పూజ్య♦తముఁ డనిరి బుధుల్. 92

గీ. పైశునమ్ము సధర్మము ♦ భాషకృత్య,మును మదమ్మును మత్సర♦మును గపటము
మోహమును సంఘవిద్వేష♦మును బ్రమత్త,జనవివాదము విడిచిన ♦ జనుఁ డెనంగు.

క. దమముఁ దైర్యతిముఁ శౌ,చమునుఁ మంగళము లోక♦చయవాదమ్మున్
శమముఁ బ్రాయశ్చిత్తము, నమరినవారుఁ డమృతుల్యుఁ ♦ డనిరి మనీషుల్. 94

తే. సఖ్యమును వివాదము కథా♦సంఘటనము,పరిణయము వ్యవహార మీ♦ధరణియందు
నెనఁగు సము లగువారికి ♦ హెచ్చుకుందు, లైనవారి కెనఁగ దని ♦ రార్య లెఱిఁగి.

క. అతిథులకుఁ బంచిపెట్టుము, మితభోజన మాచరించి ♦ మితి మీఱఁ బనిఁ
బ్రతిదినము బొనరించుము, మితముగ నిద్రించువాఁడు ♦ మిసిమిం గాంచుఁ. 96

క. అడిగినశాత్రవునకునే, నిమట కడుఁ లెస్స లోక♦హిత మగుకార్యం
బెడసేయు కనుష్ఠించుట, కడు మే లని బుధులు సెప్పుఁ ♦ గా విన నొప్పున్.

---

* కాఁజేయు = చంప వగు నని భావము.

తే. తనపౌనర్వంగఁ దలఁచిన♦డాని నొరుల, కెఱుఁగకుండెమువిధమున ♦ నెపుడు మంత్ర
గుప్తి నేయుచు నుండినఁ♦గువలయేంద్రుఁడోగునకుఁ గాక భాగునఁ♦దోఁగుచుండు.

తే. సర్వభూతప్రశేము మెంచి ♦ సంతతంబు, శుద్ధభావమును మృదూక్తి ♦ సూన్యతంబు
గలిగి లోక మెఱుఁగ నుండు♦ఘనుఁడు జ్ఞాతి,మధ్యమున రత్నమన నొప్పు♦మనుజనాథ.

క.*తన కగుసంగద కాత్మం, గొనకొని దుఃఖింప కొరుల♦కుం గూర్చుమతిం
జనువాఁడు లోకగురుఁ డన, వినుతింపంబడి వెలుంగు ♦ వేవెలుఁగుబలెఁ. 100

వ. అని పలుపుచుం బాండవేయులం బోర్కొని వెండియును. 101

చ. నసమున శాపదగ్ధుఁ డయి ♦ వమ్మయి పోయినపాండురాజు చే
సినసుకృతాతిరేకమునఁ♦జేసి లభించినవారు పుత్రులై
ఘను లగువారి నీ వరసి ♦ గారవ మూరఁగఁ బెంచి పెద్దవా
రినిగఁ బొనర్చి తాత్మజుల♦రీతి విభేదము సేయ కింతయుఁ. 102

శా. నీ శాజ్ఞావశవర్తు లై సతతముఁ ♦ నిన్నించుచుఁ భక్తియై
నీకూర్మి న్మన నించుపాండుసుతులఁ ♦ నీ వంతరంగంబునఁ
గైకొంచుం చిలిపించి రాజ్య మిదు మ♦క్కర్జంబున న్మే లగుఁ
మీ కెల్లఁ మిము వేల్పు లైన నెదురఁ ♦ లే రింత నిక్కంబుగఁ. 103

వ. అనిన ధృతరాష్ట్రుండు వినురుదెస మొగం బై యి ట్లనియె. 104

ఉ. నన్నును నాదుసోదరుని♦నందనులం గని నీ వెఱుంగు దో
యన్న! కురుప్రజావళి క♦హార్నిశము గుశలంబు గల్గున
ట్లెన్ని వచించి నిద్ర యన ♦ నేమొ యెఱుంగక యిట్లు తాపముం
గొన్ననను గృపారసము ♦ కో మ్మని యిమ్ము శిశమ్ము గల్గఁగఁ. 105

తే. ఇప్ప కెంకించువానికిఁ ♦ దప్పి గలుగు,ననుట నేఁ దప్ప దలఁచుచు♦నడుగుచుంటి
నాకులాత్ముఁడి నై చెప్ప ♦ మయ్యజాతి,శాత్రివునిచి త్తవృత్తి యేఁచంద మగునొ.

అ.†అనిన విదురుఁ డనియె ♦ నరిసేనిని మిత్రునేఁ, దప్ప గాని లేక ♦ యొప్ప గాని
యడుగకుండఁ జెప్ప ♦ టది యొప్పఁ బ్రభుపరా,భవముఁ గోరుట్టి♦పంచజనుఁడు.

క. కావునఁ జెప్పెద నిప్పుడు, నావచనము లెల్ల నయము♦నఁ ధర్మమునఁ
గావింపఁబడును వానిఁ, భావుకముం దలఁతువేని ♦ పాటింపు మెదఁ. 108

సీ. అప్రయత్నమునన ♦ యగు నెంత లెంతలు, పనులు గా వవి యెంత ♦ పడినఁ గాని
పురుషుఁ డప్పనును న♦ప్పనును నంతనయిను, చింతయుఁ బొందంగఁ ♦ జెల్ల దాత్మఁ

---

* వేవెలుఁగు = సూర్యుఁడు. † పంచజనుఁడు = మనుష్యుఁడు.

గర్తృత్వమింతయుఁ ♦ గలుగదు జనున కి, ట్లని తటస్థుండగు ♦ టనుచితఁబు
సానుబంధము లగు♦నుదసీనబంధముల్,గలయఁ గార్యముఁ గూర్చఁ ♦ దలఁపవలయు
తే, శాంతమును సేయఁ దగుఁ గాని♦సంభ్రమంబు,చెల్ల దంచుఁ గర్మశీలకుఁ♦మెల్లఁ దెలిసి
నత్పలయున్నము గావించి ♦ సంతతంబు, ధీరుఁడై పూని యున్న సిఁద్ధించు నెదియు.
క. జనపదముసంమఁ గోశం,బున వృద్ధియు క్షీయ మెఱుంగఁ♦బోకున్నఁ జెడుఁ
జనపతి యెఱుకఁ గలాఁడై, పొనరిచి మహిరాజ్యసుఖము ♦ పొందెను నెవుఁడు.
సీ. అవిసియుంబ హారంచు ♦ నాభ్యునిసిరి యెల్ల, ముడిమి రూపంబును ♦ బోలె నెవుఁడు
లోభాభిభూతుండు ♦ ప్రాభవం బతి కూలు, కాలంబుసం శేవ ♦ గూలినట్లు
గర్వాభిపాతియై ♦ కార్యగతిం జూడ, కయ్యశేష్య భగుచాని ♦ కయినఁ జెడును
గా దగు నని లోఁ దఁగం జూచి కర్జము, దెసవాఁడ యైనచోఁ ♦ బొసఁగు జయము
ఆ, పచ్చికాయఁ గోసి ♦ భక్షింప జవులకుఁ, జెఱుకె కాక విస్తు ♦ చెడిన దగును
బక్వ మైన వెనుక ♦ ఫలమించు రెండిట, గార్యగతులతెఱఁగు ♦ గలుగు నిట్లు.111
ఆ.‡పుప్పు నొప్పకుండఁ ♦ బూఁదేనె లానెను,షట్పదంబురీతి ♦ జనవిభుండు
ప్రజల నెల్లవేళ ♦ బాధించి నొప్పింప,కుండఁ గరధనంబు ♦ నొందవలయు. 112
క. ఆరామంబున మూలా,కారుం డొకఁ డొకఁడు గాఁగఁ ♦ గలపుష్పకులం
గోరిక గోసినతీరున, భూరమణుఁడు కప్ప మందఁ ♦ బోలునరేంద్రా. 113
క. కాలిచి బొగ్గులు గైకొనఁ, జాలం గాయలను బొలుచు♦భూరుహ ము చెడఁ
మూలచ్ఛేదము నేయఁగ, వ్రాలునరుం బోలి రాజు ♦ వర్తించి చెవుఁ. 114
సీ. చేసినఫల మేమి ♦ చేయనుండిన నేమి, యాని చేయ నౌ మాఁ ♦ నౌను గ్రియలు
జూ చంపెరున్నఁ గ♦ర్మములు కొ న్నగు నైన, బురుషకారి మ్మొఁదఁ ♦ బోలుఁ జేయ
దయయుఁ గోపము రిత్త♦యయినభూపతిఁ బ్రజల్,విమతురు మంత్రి♦వెలఁదులట్లు
లఘుమూలమును మహోచ్ఛ♦లం బైనపనిఁ బూన,వలయుఁ జెచ్చెర జాగు♦నలుప రాదు
ఆ, కన్నులార రాజు ♦ గనినంతనే జను,లుపకరింప కున్న ♦ నుందు రిచ్ఛ
గానఁ ద్రికరణములఁ ♦ గలిగించి భూపతి, ప్రజల నరయు టొప్పుఁ♦బ్రాజ్ఞుఁ డగుచు.
ఉ. కాయను లెన్న పూచియును ♦ గాచియుఁ బండదు పండి యెక్కఁగా
నీయదు తిక్తభూజ మటు ♦ లేర్పడుభూపతిఁ జూచి భూజనుల్
పాయఁగ నెంత్రు బోయఁ గని ♦ పాఱుమృగంబులరీతి భీతులై
శ్రీయును వై భవం బతని♦చెంత వసింపఁగ నెంగ వెంచఁగఁ. 116

‡ కరధనము = చున్ను:

క. పిత్రృపైతామహరాజ్య,పతిపత్తిం బరఁగుచున్న ♦రాజైన నయ
మ్యుతి నున్న వాఁడు వాయు,పథాతత మగుమేఘమట్లు ♦ భ్రంశము నొందున్.

ఆ. †ధర్మమూచరించు ♦ధరణిధవుం డైన, వసుసమృద్ధి వసుధ ♦ నాఁటుచుండు
ధర్మహీన మైన ♦ధరణికొట్టినచుట్ట, నేయు చర్మమట్లు ♦ వేఁగిపోవు. 118

సీ. ‡ధర్మార్జితం బగు♦ధనరాశి ధర్మంబు, నేలుచుఁ దెమ్మల్లపల్లు ♦ దెప్పుఁ
జెడఁకు తూలఁ గాఁచుమట్లు ♦ చాలాదిహాస్కాల,యంచు సారఁ బున్న ♦ గ్రుఁ
గొనఁగ వసుధ శిరోంచలీ♦వనుఁగు రీతి, మొట్లు వెలుకఁ మాని గ్రహింప ♦ వెఱపు
సుమ్మి యనఁగ మంత్రి ♦ బంధుసామంతుల నిమ్మఁగఁ బిలిపించుకొనుచు ♦ గాంచి చెప్పు

తే, వేగుచున్నవాఁ డై జెల్ల♦విషయములును, గరతలామలకంబుగాఁ ♦ గాంచి యెవ్వఁడు
ధర్మపరతంత్రుఁ డై న్యాయ♦తెన్నెరుఁ డగుచు, ధరణిఁ బాలించి సుకృతంబు♦దారి వరుఁగు.

చ. నులభము గాఁగఁ బాఁడి యిడఁ ♦ జూడనిగోవును గట్టి కొట్టుము
వలనఁగఁ జేసికొందు రిల ♦ వఁగనికట్టలఁ గాల్చి యంతు ర
ట్టులు బలవంతులుం దమను♦డుల్ విఁకుఁడిసేవాఁ డొందఁగా
నాలియుఁ దొట్ట దుబ్బలుల ♦ కొప్పను వారికి లోఁగి యుండఁగన్. 120

తే. పసికిఁ బజ్జన్యుఁ డను భూమి♦పతికి మంత్రి, పద్మగంధికి నాథుఁ డు ♦ బ్రాహ్మణునకు
వేదములు బంధువులు గాన♦భూదయితుఁడు, తగిఁ మాత్రిని గైకొనం♦దగును జెంత.

సీ. %నస్యమునఁ ధర్మ♦సంరక్షణం బగు, నభ్యాసమున విద్య ♦ యలరుచుండు
వృత్తంబుఁ దగులంబు ♦ వెలయు నభ్యాజన,మునఁ గేసి రూపంబు ♦ పొనరుచుండుఁ
గొలుచు మానంబునఁ ♦ బూలుచు ననుఁగ్రీమ, మున్వాంబులఁ బొసఁగ ♦ నాచరించు
సతతదీప్తిమము గో♦వతతి బ్రోచు నత్కూల, మలరుఁ బోండ్లకు భూమ♦నాధిక మగు

తే, వృత్తహీనునకుఁ గులం బు ♦ చిత్తవృత్తఁ చంతొఁ డగుఁ గృత్యమునను ♦ వాసి గాంచుఁ
బరులవృత్తవిత్తాములఁ ♦ గాసి యాడ్వీ, జాలకుండుఁ జెడు నిట్టి ♦ మనుఁగు నైన. 122

ఆ. చేయ రానిపనులు ♦ చేసియుఁ జేయనై, యున్నపనులు చేయు ♦ గున్నవాఁడు
గాలకాలమందుఁ ♦ గలఁగుఁగు మంత్రిభే,దము నొనర్చువాఁడుఁ ♦ గాఁ దురర్వి. 123

క. కులమును విద్యయు ధనమును, గలిగినకుజనుఁడు మనము ♦ గలవాఁ డగు ని
య్యిలఁ బరికింపఁగ వానిం, గలిగినసుజనుండు దమము ♦ గలవాఁ డయ్యున్. 124

ఆ. పని యొకప్పుడేని ♦ పడి సజ్జనుఁడు పిల్వ, నిక్కు దుర్జనుండు ♦ నేనె మేటి
ననుచుఁ జెప్పకొనుచు ♦ నరయ దుర్జనులు సజ్జనుల కెవుకు సాయ ముండఁగ దగదు.

---

† ఒట్టినమంట = రగిల్చినవిచ్చు, ‡ శిలము = గింజ లేతికొనుట. వేగుచన్ను = చారదృష్టి.
% కొలుచు = ధాన్యరాశి: మానంబున = కొలతచేత;

సీ. *వస్త్రాద్యలంకార ♦వంతుఁడు సభఁ జేరఁ, గలఁ డాలు గలవాఁడు ♦ చెలఁగు నిచ్చ
వాహనాయూథుఁడు♦వడి నెంత తెరు వైన, నడచు నాఢ్యుం డెల్లఁ♦బడయఁ జాలుఁ
బురుషునకుఁ శీల♦ము ప్రధాన మగుధర్మ, మని వేదశాస్త్రము ♦ లనుచునుండు
నది లేమిఁ బ్రాణంబు ♦ నర్థంబు బంధువుల్,నర్థంబు లని మది ♦ నలయు నెఱుఁగ

తే,¶ధనికులకు బలాన్నమ్ము మ♦ధ్యముల కెన్న
గోరసాన్నము నిస్వుల♦కుం దిలాన్న
మబ్బు నల్లైన నిస్వులే ♦ యాఁకలిఁ గొని
రుచి యరుని భుజింతు ధనికులు ♦ రోగు లెవ్వరు. 126

క. శ్రీమంతులకుఁ భోజ,సామర్థ్యం చింతమాతి ♦ నను నిస్వులకుఁ
దా మెద్ది దిన్న నఱుగును, భూమండలమంతు నిట్లు ♦ పొలుచుఁ దఱచుగఁ.

తే. వృత్తి లే దని యధముఁడు ♦ వెఱచు చుండు
మరణమున కెద భయమం♦దు ♦ మధ్యముండు
మానహానికి నుత్తముఁ ♦ డైనవాఁడు
తత్తఱించెడు ని ట్లుండు ♦ ధర్మ మెల్ల. 128

సీ. ఐశ్వర్యమదమున ♦ నగుఁ బెక్కుదోషముల్,కనుఁగానఁ జాలఁ డా♦జనుఁడు జగతిఁ
బడి లేచినం గాని ♦ పా టెఱుంగఁగ లేఁడు, వాఁ డింద్రియంబులు ♦ వడినయట్లు
పడుచుండు నింద్రియ♦ప్రతిబంధ మొనరింపఁ, గడఁగనివారల ♦ కిమ్ముగ లడరుఁ
దనుదాన గెలుచ నో♦పనివాఁడు పగఱ గెల్వఁగ లేనివాఁ డని ♦ తగును బలుకఁ

తే, దనమనమ శత్రు నగుఁ గాన ♦ దాని గెలిచి
నలిఁ యింద్రియనిగ్రహా ♦ మొలమిఁ బొంది
తెలిసి కార్య మొనర్చెడు♦ధీరవరునిఁ
దవులు సంపద లరుదెంచి ♦ తమకుఁ దామ. 129

చ. ఒడలు రథంబు పూఁచుమున ♦ కుల్లము సారథి యింద్రియంబు లే
ర్పడినతురంగమంబు లగు ♦ వానిని జక్కఁగ నిగ్రహించినఁ
బుడమి రథిప్రకారమునఁ ♦ బొందెడు మేల్మి నిగ్రహింప నే
రడ యయినఁ బడల్పడు ని♦రంతరదుఃఖము లంది కుందుచుఁ. 130

క. తెలివి మనోబుద్ధీంద్రియ, ముల నెల్ల గుదించి తత్త్వ♦ముం దను జానే
తెలియఁ దగు నెట్టిఁ డతనికిఁ, గలచుట్టము తెలివి సుఖము ♦ గావిఁకు నెగిఁ.

---

* బలం = బలువులు; ఆఢ్యుఁడు = ధనవంతుఁడు. ¶ బలాన్నము = దొంసాన్నము. నిస్వులు = దరిద్రులు.

తే. కామమును గ్రోధమును బ్రజ్ఞ ♦ గడకుఁ ద్రోచు
గాన వానిని దనులకే ♦ రానవుంకు
తెలిసి ధర్మార్థములు మాని ♦ తెరువు వట్టి
మెలఁగి సుఖుఁడ సర్వదా ♦ నిలిచెనొనుము 182

మత్తకోకిలము *ప్రియ బుల గెల్వఁ జాలక ♦ నొందఁగోర్చి మృషమున్ వరి
త్రీంగ్రుఁగ్ గెలుగఁగఁ బోయి మున్ ♦ సీమ గలంబుగఁ జాలఁ దెల్లఁ
డు దగిపాఁచికొనైన కర్మపుటాయువ్ ♦ బ్రతిబద్ధు నై
సాధ్రమఖము లంది కూడెనుఁ ♦ గాడ గన్నెన వమ్మెగున్. 183

వ. మఱియు నింద్రి మగ్ని యమరాంబు నైఋతి వరుణ వాయు ధనదేశాన నతి బళి మహీ
రాజ్యాంబు చెఱ నిడుఁబలఁ గురుచుఁగు కురు గాన్పున నీవు నీచిత్రంబు పాపాయ
త్తంబు గానీక పరు వనర్థమ్ము లగుమాన్తత్తాత్మము నూతిలోని యుడు మార్జన
శౌచ సంతోష ప్రకా యదా ... తాత్మ్యాన గుస్తదావ తిని
ర్ధానము లుత్తమంబులు ... మ్ము నుత్తమాధమ మధ్యమ ప్రకటవ్రత్తి లాకోశపరివాద
బుద్ధి నుత్తమంబులు ... మధ్యమంబులు ... కాంతాకుక్షి యందుఁ గాఁ
విధాతఁబరు స్త్రీలుఁ ... మ్ము ... యోనిని బలంబు లై
యుండు లాఁతులు నిర్విచారమున్ ... డెట్టివానికిని శాంతి వహించుట మున్నభం బుచి
తంబు నంభోధికి చుట్టు గోళ్యంబు వసాభ్రమణంబు నవేఁటు మృత్యుపణంబునఁ
గీడును బొసంగుచు నుఁ ... ని వెండియు ... 184

క. పరమవ్రుఁ ... డెఱఁ ... ఖిన్నశరు నైన ... స్యరు వెట్టి ♦ ధరఁ బరువమునులఁ
బరు ... ను ... కొనిచ్చి ... ను, ... గడఁ ... స్థిరతఁ ... 185

క. మేలుఁ దూతిఁ ... రప, మనెత్తికి మెత్తుకఁ ... ♦ నిచలసు హృదయసు
స్థానగ మగువాగాయుక్త, మేనతీఁ బుచ్చఁగా రాక ♦ యెరియించు సరుఁ ... 186

ఉ. ... టలసోటులం బడిన ♦ ... సి మానసమందసు కే బలల్
పాటిలుఁగ ... భారము ♦ బమ్మతి ... మ్మయి పోవుఁ గావునఁ
మేటిజనుఁ ... నా బడసు ♦ మేదినిపై నగువాఁడు లాతి కే
పాటియు నెప్పియుం ... ♦ బల్కఁ ... రా దని రెల్లఁగాంచితుఁ. 187

తే. వేడికఁ బ్రాభవమునఁ గూర్చి ♦ వేల్పు లెంచి, యుండుకో వాని కగుబుద్ధి ♦ డింపవలతు
రనుఁ ... ... ♦ జెడ్డపనులు.

* పటము = త్రోవ.

ఉ. నీవును జేటుకాలము గణింపక పాండుకుమారవైరముఁ
భావముసంచుఁగూర్చుకొని ♦ వారికిఁ జెడ్డ దలంతు పుత్రకా
నావగ వెల్లఁ దక్కి సుతు ♦ లాడినయట్ల యనంగఁబోకి యో
భూవర పార్థులం బిలిచి, ♦ ప్రోవుము దానన నీకు మే లగున్. 139

వ. అజాతశత్రుండు నీపై నీపుత్రులకన్న మిన్న యగుభక్తిం గలిగి భజించు
చున్నవాఁ డతండు గుణగరిష్ఠుండు మీతప్పు లెల్ల నెప్ప యని తెలంచువాఁ
డనిన విని ధృతరాష్ట్రుండు విదురునిం గని పర మోత్తము లగునీవచనంబు
లెంతవిన్నను స్వాంతంబు దనివోవ కున్న దింకనుం గొన్ని ధర్మార్థసహితంబు
లగువచనంబు లెటింగింపు మనిన నతం డతనికి వెండియును. 140

తే. సర్వతీర్థాభిగమనంబు ♦ సర్వభూత,సంచయార్జవమును నొక్క♦చంద మైన
నందు నార్జవ మధికత్వ♦మందియుండు,ననుచుఁ బొడకట్టు నెంతయు♦నరసి చూడ.

చ. అనిశము నీవు పాండుసుతు♦లందు డార్జవముం బొనర్పు మం
దున నిహమందుఁ గీర్తి యగుఁ ♦ దోరపుఁగీర్తి ధరాతలంబునన్
బొనరినయంతకాలమును ♦ బూరుషుఁ డేగి సురాలయంబునన్
ఘనతరసౌఖ్య మందు ననఁ♦గా విని యుండవె నీవు భూవరా. 142

వ. ఈయర్థంబు చేటపడ నొక్కయితిహాసంబు గలదు తొల్లి కేశిని యనునొక్క
కన్యామణి వరాభిలాషఁజేసి స్వయంవరస్థితయై యున్నసమయంబునఁ బ్రహ్లాద
పుత్రుండు విరోచనుం డనుదానవేంద్రుండు స్వయంవరార్థంబు వచ్చి వరింపు మని
ప్రార్థించిన వానిం గని కేశిని యి ట్లనియె. 143

క. ఓయి విరోచన బ్రాహ్మణు,లే యొక్కో దితిజు లైన♦యీ రెక్కో నా
కీయర్థ మివుడు తెల్లం, బై యున్న సుధన్వ విడిచి ♦ యర్థింతు నిన్న. 144

వ. అనిన విరోచనుం డామె కి ట్లనియె. 145

క. ప్రాజాపత్యుల మగుమే,మే జగముల నేలుదొరల ♦ మీద్వీజు లైనం
జేజే లైనఁ బోలం,గాఁ జాలరు మా కెఱుంగఁ ♦ గల వీ వెల్లన్. 146

తే. అనుడుఁ గేశిని యి ట్లను ♦ నట్లయేని, నచ్చు నటువాఁత సిటు సుధన్వద్విజుండు
నీవునుం బోయి వత్తువే ♦ నిన్ను వానిఁ, దగఁ బరీక్షించి వరియింతుఁ♦దగినవాని.

వ. అనిన విరోచనుం డట్ల యగుం గావుత మని దాని వీడ్కొని చనియె నంత
నిశాంతంబున సుధన్వుం డాకేశినీవిరోచను లున్నచోటికిం బోవుటయుం గేశిని
వానికిం బ్రత్యుత్థానాభివందనంబు లాచరించి యర్ఘ్యపాద్యాసనంబు లర్పించి
యిరువురం గూరుచుండ నెటింగించినంతం దనతోడం గూరుచుండ నున్నవిరో
చనుం గాంచి యతం డి ట్లనియె. 148

సంజయుండు పాండవులవృత్తాంతం బెఱింగించుట.

తే. స్వర్ణమయమును దాంతము♦సాధురత్న
మయ మగువరాసనంబునఁ ♦ బ్రియ మెసఁగ
నెక్కఁ రుఁడఁ గూరుచుండంగ ♦ నొప్పుఁ గాని
యీవు నాతోడఁ గూర్చుండ ♦ నెట్లు తగుదు. 149

వ. అనినం గనలి విరోచనుం డతని కిట్లనియె. 150

తే ‡నీకు నర్హము పలక గా♦ని బుసి గాని, కూర్చమే గాని నాతోడఁ♦గూరుచుంట
కర్హుండవు గావ యీనుఁ♦ర్లానసమున, కన సుధన్వుఁడు వానికి♦ ననియె మరల.

మ. §ఇంటిలోనికుం దండ్రియు నన్నదమ్ము లొకచోఁ ♦ గూర్చుండ నౌ జాతులం
దెడ లే కిద్దఱు నిద్ద ఱొక్కజతగా ♦ నేకాసనానీను లై
కడిమిం బొందఁగ వచ్చు నాఁడొరు లెఱుఁ♦గఁ జాల వీ వింటిలో
బుసుతం డైతివి నీదుతండ్రి యగునే ♦ బూజింపఁడే నన్నిటన్ 158

ఆ. నా విరోచనుండు ♦ నానీదుచాదరంబు, సీర్ప నివుఁడు మనము ♦ ధీరు నోరి
వేఁడుకొంద మిందు ♦ వేనవేలు ధనంబుఁ,బసియు నశ్వములును ♦ బణము సువ్వె.

ఆ. నా సుధన్వుఁ డనియె ♦ నా సెబా సీవుధీ,రుఁడవు నీదుబాస ♦ కడిమిమెఱయు
పణము చాల దీవు ♦ పలికినట్లులు గాక, ప్రాణపణము చేయఁ ♦ బాడి మనకు 154

వ. అనుచు విరోచనుం డల్లయేని పాణిపణంబు వెట్టుకొని మఱ మేనికడకుం బోవుద
మట్టిధర్మవిదుం డెవ్వండు నేను మర్త్యుల సమర్త్యులం గూడ నొల్ల ననిన నల్ల
నవ్వి సుధన్వుఁ డతని కిట్లనియె. 155

చ. మఱ కొగు లేల దేవగణు♦లూఁకొనిము చెప్పిన దేమి భ్రాంతి నీ
జనకుఁడు చాలఁడో యతని♦చక్కటికిం జని చెప్పవార మా
ఘనుఁ డనృతంబు లాడుటకుఁ ♦ గాఁడు సుశార్థము పేరు మాపుకో
మనముఁ బొనర్చ్చ డి ల్లెఱుఁగు ♦ మగ్గలముగోలె నసుస్థలోకముల్ 156

వ. అని పాణింబులు సన్నిదంబు సఱచి వారిచువురును బ్రహ్లోదునికడకుం జని తమవా
డెఱింగించి తీర్చు మాన నతఁ డాసుధన్వున కర్ఘ్యపాద్యంబు లొసంగి సుఖా
సినుండై యున్నవానిం గాంచి యిట్లనియె. 157

తే. ఒకఁడ పుత్త్రుండు నాకు వీఁ♦డోమహాను,భావ నీవు భూసురుఁడవు♦వచ్చి యిచట
మీవివాదముఁ దీర్పఁగా♦మీఁద నుంచి, తే సమర్థుఁడఁ గాఁ జాల ♦ నింతవట్టు.

---

‡ పట్ల = కిల్బిషచెక్కఁ; బ్రుసి = నాతులఆసవము; కూర్చము = దర్భకట్ట.
§ ఇంటిలోనఁ బుడుతం డైతివి - అనఁ గానిల్లు విడిచి యొక్కఁడికిని బోనిపిల్లవాఁడవు అని యభిప్రాయము.

క. అనుఁడు సుధన్వుం డిను నో,యసహా మావాదు దీర్పు ♦ టది హితి మగు నా
మనము దానికిఁ బెర యుగు,ధన మేదియు హితము గామి♦తలఁపు మెడందక్.

వ. అనినఁ బ్రహ్లోదుఁ డి ట్లనియె. 160

క. తన తెలిసినంత సాక్ష్యము, వినిపింపనివాని కెట్టి♦విప్లవ మగునో
విన నెంతు నాకుఁ జెప్పవె, యను యుశిగిన నాసుధన్వుఁ ♦ డనియె నతనికిన్.

చ. నవతి గలట్టిచేడెయును ♦ జాల భరంబుగ మోచి కావడిన్
నవసినవాఁడు దూ్యతిభవ♦నంబున నోడినవాఁడు కన్ను మో
డువ కెటు కుందు దుండెది ర♦టుల్ లగి వాడనివాఁడు పాపసం
భవ మగుదుఃఖముల్ గుడుచు ♦ వాని కగుం బగలై జగం బాగిన్. 162

వ. మతీయుం బశువిషయూన్నతం బెవ్వరను గోవిషయూన్నతంబు పదుగురను నశ్వవిష
యూన్నతంబు నూర్వురను మనుష్యవిషయూన్నతంబు వేవురను హిరణ్యవిషయూ
న్నతంబు పలువురను భూమివిషయూన్నతంబు సర్వంబునుం జంపు నని విని ప్రహ్లో
దుండు విరోచనుం జూచి యి ట్లనియె. 163

తే. అరయ నాకన్న నంగిరుం ♦ డధికుఁ డితఁడు, నీకు నధికుఁ డీతనితల్లి ♦ నీదుతల్లి
కన్న నధికురా లోడితి ♦ వన్న నీ వితఁడు ప్రభువు గాన సేవింపఁ ♦ దలఁపు మెడఁద.

వ. అని సుధన్వుం జూచి బ్రాహ్మణోత్తమా! పుత్రదానంబు సేయు మని ప్రార్థించిన
నతండు నీ వనృతంబుపొంతం బోక సత్యంబ పలికితివి కావున నీపుత్రునిం గాచితిం
గైకొను మితండు కేశినియెడుట నాకుఁ బాదప్రక్షాళనం బాచరించునది యని
ప్రాణదానంబు చేసి చనియె నని చెప్పి విపురుండు భృతాత్మ్యుం జూచి. 165

ఉ. నీ వనృతంబు లాడకుము ♦ నీసుతపక్షమ పూని పాపపుం
ద్రోవలఁ బోకు మాత్మజులు ♦ ద్రోహులు వారల నుజ్జగించి నీ
భావము మంచిమార్గమునఁ ♦ బట్టి ప్రశంసకు నెక్కఁ జేయు మో
భూవర! నీకు శ్రేయ మగుఁ ♦ బోలఁగఁ జెప్పితి నాలకింపుమా. 166

క. మాయావి యైనమానిం, బాయును ధనంబు లెల్లఁ ♦ బ్రజ్ఞాహీనుం
డై యట్టివాఁడు కులమున్, శ్రీయున్ సంపదయుఁ బోవఁ ♦ జెన్నటి పోపుల్.

తే. మద్యపానంబుసేఁత దం♦పతులకు నెడఁ, బాటానర్చుట స్త్రీలతో ♦ వాదులాట
సంఘపిద్వేషమును నిజ♦జ్ఞాతిభేద, ముర్వీపతితోడికలహం బు ♦ నెప్ప దెవుడుం.

తే. ఓడఁబోహారి జూదము ♦ లాడువాఁడు
వైద్యుఁడును జోరుఁడును బాట ♦ పాడువాఁడు

మిత్రుఁడును శౌత్రియుఁడు నీ♦ధాతిఁ బాత్యఁ
మున నుపకరింపఁ దగ రేవ్యం♦రును మహీశ. 169

సీ. ఇల్లు గాల్చువాఁడు ♦ కల్లు ద్రావినవాఁడు, కొండెములఁ జెప్పంగ ♦ నుండువాఁడు
గాదుండు వరదార♦మిచ్చుఁ బొనర్చిన, వాఁడు సోమము నమ్మి ♦ బదుకువాఁడు
మంమనియున్నము. ♦ గుడిచి వాఁడు, నీచాత్ముఁడును వేద♦నిందకుండు
నాస్తికుండును భ్రూణ♦హత్యఁ జేసినవాఁడు, గురుతల్పగుం డతి♦క్రూరబుద్ధి

ఆ, శిరఃప్రకంపి ♦ నరయసివాఁ డాత్మ,ఘాతకుఁడు వ్రాత్యుఁ ♦ డాతతాయి
పీర లెల్లవారి ♦ లారయఁగ బ్రహ్మ,ఘాతుకులకు సములు ♦ భూతలమున. 170

తే. పుటమునం గాంచనము వృత్త♦మునను ధైర్య
మనుఁడు వ్యసనాపహారమున సాధు♦వృత్తి ధ్వనము పొ
సఁగినపుడు శూరుఁ డర్థి♦ప్రియముల ధీరుఁ
డాపదల మిత్రుఁడు నెఱుంగ ♦ నగుదు రరయ. 171

తే. ఆశ ధైర్యము మృత్యువు ♦ ప్రాణముల న
సూయి ధర్మముఁ ♦ ఖలసేవ ♦ శుద్ధశీల
ము దర రూపంబునుం గోప♦ము సిరి రామ
మురుసిగ్గును మదము నం♦ర్వమును జెఱచు. 172

తే. సిరి సుకర్మాచరణమునఁ♦జేసి పొడమి
పుడమిఁ బ్రాగల్భ్యమున వృద్ధిఁ ♦ బొంది ధాత్య
మునను మూలదార్ఢ్యము గల్గి ♦ తనరి నయ
మమున సుస్థిరత్వముఁ గొను ♦ మనుజనాథ. 173

వ. అజ్ఞాధ్యయన దాన తపో దమ సత్యార్జ వాన్యశేన్యంబు లనునెనిమిదియు స్వర్గని
ర్దశసంబు లీ దాదిఁ దొడఁగి నాలుగుం జేసినవారి సవ్వలినాలుగు ననుసరించు
నం ధృష్టం బైన ననుసరించి సేరిన సుతేజమును సవ్య రూప శ్రుతి విద్యా కుల శీల
బల ధన శౌర్య చిత్రభాషణంబు లనుపదియుఁడును స్వర్గమూలంబు లని యెఱుంగునది.

ఉ. ఈ యది కొల్వుకూట మెటఁ ♦ గల్గురొ పెద్దలు వేరు ధర్మసం
వాదము సేయకుండుదురొ ♦ వారలు పెద్దలు గారు సత్యముం
గా దను నెద్ది ధర్మ మిది ♦ కాదు నివంబున శాలవాల మై
యేది పొసంగ నుండు నది ♦ యింతయు సత్యము గాదు భూవరా. 175

ఉ. పాపము చేయువాఁ డెపుడు ♦ పాపమునం దనురక్తుఁ డై సదా
పాపమునాచరించెడిని ♦ బ్రజ్ఞ నశించుటఁ జేసి పుణ్యపు

§ నోపరి యైనవాఁ డెవుఁడు ♦ పుణ్యమునం బడి పృథ్వి హెచ్చఁ దా
నోపికఁ బుణ్యముఁ గలుపుఁ♦చుండు నిరంతరముఁ ఫలార్థి యై. 176

తే. †ఇకుగడ గలాఁడు కడు వాఁడి♦నుడులు నుడివి
పగటి యగు లోకమున నది ♦ తెగులనీఁదనుఁ
డెల్లవారికి నిష్టుఁడై ♦ యెపుడు మంచి
పనులు పొనరించి సౌఖ్యంబు ♦ పడుచునుండు. 177

సీ. ప్రాజ్ఞసేవఁ జేసి ♦ ప్రజ్ఞాధికుం డయి, పగఁ గెడునట్టిఁడే ♦ పండితుండు
పండితుఁ డగువాఁడు ♦ ప్రజ్ఞ ధర్మార్థముల్, రెండునుం గొని సుఖ♦ముండఁ గలఁడు
నా సుఖంబఁగ నెంచి ♦ రేపు దానిప్రయత్నె, మొనరింపఁ దగు నరుఁ ♦ డొనరునట్లు
వర్షకాలము సుఖ♦పడఁ దక్కు-నెనిమిది, నెలలు ప్రయత్నింప ♦ వలయుఁ గాదె

తే, వార్ధకమున సుఖంపఁ బూ♦ర్వవయసునఁ, దగిఁగి జతనింప వలయు నీ♦జగతియందు
బ్రదికినన్నాళ్లు యత్నింప♦ వలయును బర, లోకమునయందు సుఖపడ♦లోఁ దలంచి. 178

తే. ఆతిగనపదంపడిని దిన్న ♦యన్నమును ని
యస్సు చెల్లిన వెనుక భా♦ర్యను రణమున
విజయమును బొంది వచ్చిన♦ వెనుక శూరుఁ
బార మందినంతఁ దపస్వి ♦ వలయుఁ బొగడ. 179

చ. అనయ మధర్మలబ్ధ మగు♦నట్టిధనంబునఁ జేసి తొల్లి చే
సినతనతప్పుఁ గప్పుకొనఁ ♦ జిత్తము చేసిన నట్లు కప్పుకో
ననువుపడంగఁ బోక యతి ♦ యందునఁ బొందఁగ వచ్చు బెక్కు-లై
కనఁబడుతెప్ప లట్లగుటఁ ♦ గా దొనరింప సధర్మకార్యముల్ 180

తే. గురువు శిక్షించు నెఱుకమై♦ బరఁగువారి
రాజు శాసించు దుష్టులై ♦ గ్రాలువారి
యముఁడు దండించు ఘోరపా ♦ పమును జేసి
దానిఁ బ్రచ్ఛన్నగతిఁ గూర్చు♦ వారు వారి. 181

క. †నదులయు ఋషులయుఁ బ్రభవము, సదనములమతు లైనవారి♦నత్కులముగతిఁ
గుదతీకృతదుశ్చరితము, పద మెట్టిద యనుచుఁ శంక ♦ వలవదు సేయఁ. 182

తే. విప్రపూజాభిరతుఁడు సు♦విశ్రుతుండు, దాత జ్ఞాతుల ఋజుదృష్టి♦దనువువాఁడు
సాధుశీలుఁడు నైనభూ♦జాని సుచిర, కాల మేలుచు నుండు నీ♦క్ష్మాతలమున.

---

§ నోపరి = నోపువాఁడు. ‡ ఇకుగడ = అనూయ. † నదము = చిన్నము;

. శూరుఁడు కృతవిద్యుఁడును, ధారుణి సేవింప నేర్చి ♦ తనరెడు వాఁడుఁ
భూరిశ్రీసముపార్జకుఁ, డై రమణింపఁగ నుందు ♦ రధికయశోమునఁ. 184

తే. బుద్ధికౌశలమున నీతిఁ ♦ బూనఁగఁ జేయు
కార్యము లనుత్తమంబులు ♦ ఖడ్గమునను
మసలఁ జేసెడుకర్జముల్ ♦ మధ్యనుములు
శ్రేసు సలుపఁ గూడుపను లధ♦మములు తలఁప. 185

మ. విను మీయెల్లధరాతలంబు భుజులై ♦ వేష్టించి సన్నటి యుం
డినదుర్యోధనకర్ణసౌబలులపై ♦ నెక్కుంబునం బెట్టి మే
ల్గన నూహించెద వొప్పనే గుణయుతుల్ ♦ పాండుక్షితీశాత్మజుల్
నినుఁ దండ్రిం బలెఁ జూతు రాత్మజులపో♦ల్కిం జూడు మవ్వారినిఁ. 186

వ. ఇందుల కుదాహరణంబుగా సాధ్యశ్రేయసంవాదం బైనయొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము తొల్లి సాధ్యు లొక్కనాఁడు శంసితవ్రతుండై హంసరూపంబునం బరిచుమనాశ్రేయమహాముని గని మహాత్మా మేము సాధ్యులము నీ వెవ్వరో యెఱుంగం జాలము గాని నీకేజోమహిమంబునంజేసి నీవొక్కశాస్త్రవేత్తవగుబుద్ధి మంతుండవని మా కూహా వొడముచున్నయది గావున ధర్మార్థసంయుతంబు లగు నుదారవచనంబులు కొన్ని మా కెఱిఁగింపు మనిన నతండు వారి కిట్లనియె. 187

తే. సత్యధర్మానువృత్తియు ♦ శమము దమము, నెవ్వనునుంగొని హృద్గ్రంథినవనయించి
ప్రియము నప్రియమునఁ ద్యజించి♦ పేర్మి సర్వ్వాత్మనమ మని భావింప♦నగు జనుండు.

సీ. †ఓరులు తిట్టిన దిట్ట ♦ కోరిమిఁ బూనంగ, వలయు మన్యువును లో♦పల నడంచి
యట్టిశాంతుఁనిమన్య ♦ వాక్రోష్ట నిం గూల్చి, తక్కునక్కృతము వీనిఁ ♦ దగులఁ జేయు
మదులు నెవ్వఁగ నాడు♦మనుజుండు ధనియైన, నిర్ధనుండై దుఃఖ♦నిత్యుఁ డగును
ది ట్టమ్ముల ట్టయి ♦ త్రెంచు నారునిమర్మ్ములు నాటుకొని చిత్త♦మునను గాన

తే. నేరినిం దూఱరా దెట్టి♦యెడల నైన, బరుల నసమానదృష్టిమై ♦ నరయ వాడు
నీచులం గొల్వరాదు తా ♦ నీచవృత్తి, మెలఁగ రాదు మది పరా ♦ దల జనుండు.

ఉ. శిష్టులసంగతిన్ జగతి ♦ శిష్టగుణంబులు దుష్టసంగతిన్
దుష్టగుణంబు లంటుకొను ♦ నూతసవస్త్రములందు రంగుల
ట్లిష్టపదార్థముల్ గలుగు♦నేని జనుండు గణింప కెప్పుడున్
దుష్టులసంగతిం బడక ♦ దుఃఖము లీఁగెడు శిష్టసంగతిన్. 190

% ఆసుత్తమములు=శ్రేష్ఠములు. † ఆక్రోష్ట=క్రోధము గలవాఁడు, లేక దూఱువాఁడు.

క. అతివాదం బొనరింపక, మితి మీఱక యొరులు సేయు♦మేలుం గీడుం
మతి నెంచ కరికి సవకృతి, హిత మన కుప్పట్టివాని ♦ నెంతురు విబుధుల్. 191

సీ. కల్లలు వల్కుట♦గన్నఁ బల్కఁ గయుంట, చాడి పల్కఁగఁ బల్కఁ ♦ దలయు నిజము
నిజము నుదాహరిం♦పఁ జనుఁ బ్రియంగఁ బేని, ప్రియ మనం గను ధర్మ♦నిహితమేని
హృది నెట్టియెట్టికో♦రిక గల్గి యుండునో, పూరుషుం డట్టివ ♦ పొందుచుండు
నేఁచే విమతులు ♦ నెద నిసృత్తి గొనుఁ గాంక్ష నుఁ ముక్కు ♦ డగుచు నుండు

తే. ముక్కు డగువాఁడు దుఃఖంబు♦పొం దఁ బోమ
పగఱ నోడింప దలఁపఁ డే♦పగయు గొనఁడు
న్నతికి నుబ్బఁడు నిందకు ♦ స్రుక్కఁ డెపుడు
స్వానము డయి పర్యంచి ♦ సౌఖ్య మందు. 192

వ. మఱియు నెవ్వనిచేతు గోరఁ బడ్డ ప్రసంగంబును నుఁబడు కొలయు నగి కోరుమ
నస్యాదిదై నాఁగు నై యాఁ గుత్తమ డఁ సాస్వానమ్మ లాక్ష కోరుల కిమ్ము
నఁ గొనుచుఁ బరిచ్ఛదంబు లాదరయువాఁ డుపాస్యము గు లోకావవాదంబు లకుం
గొంకక కృతఘ్నుఁ డై యుపకారి ప్రతీకారము సేయుఁ గుదాన్మ్ డై గుప్పిం
బునం బ్రనష్టించునాఁ డధముఁ డని యెఱింగి వాని వర్జం బోక యెప్పు డుత్తములను
సేవింప వలయుఁ బ్రాప్తకాలంబుఁ నెప్పుడేని మధ్యములు సేవించిన నధముల నెప్పు
డుఁ సేవింపరా దధమసేవ చేటు గను గాని మేలుగను గా దధముఁ డెవ్విధం
బున నైన ధనంబు వడయుం గలఁ గాని మహాకులవృత్తవ్రశంసాదులం బడయ
నేరఁ డని మాంధరూపు డైనఁగాఁ జేఁ బడి సాహస్రులకుఁ బెప్పె నఁట ధృతరా
ష్ట్రుఁ డిఁ గను విని యాది ... డొల్లమొల్లనాఁగను గూఁతురు బలం బ్రశం
సింతు రవి యెట్టిని చెప్పు మాదిత్య గత మతనికిఁ బల్లనియె 193

తే. తపము బ్రహ్మచర్యంబును ♦ దమము యజ్ఞ
కర్మమును న్యాయవిత్తముఁ ♦ గ్రమవివాహ
మన్నదానము నహింస♦మీ యీనగుణ
ములఁ జెలంగునట్టిది సుహృ♦త్కుల మనఁ బరఁగు. 194

క. అన్యాయం బాడక వృత్తఁబును విమలవర్తనం ధర్మకర్మ♦మును నమఱుచుఁ గీ
ర్తిని గాంత్రు మహాకులమున, జనియించినయట్టివారు ♦ జగతి నరేంద్రా. 195

చ. నవముల నాచరింపమి యనం బ్రస్రవివాతము ధర్మకర్మవి
ప్లవమును వేసనిందయును ♦ బ్రహ్మధనాహరణంబు దేవతో

త్సవధననాశేష్టకు ♦ దంభము భూసురదూషణంబు లో
నవురవి మమ్ము-లోదృవులం♦కుం దగుచుర్గుణములో దలంపఁగఁ. 196

క. ధనమును ధాన్యమ్మును గో,ధనమును దాసీజనమ్ము ♦దనరుచు నున్నఁ
ఘనతరదృష్టము లే ... , గ ... ి గుష్ఠ్యు ... ♦ గాంచు ధరణిఁ 197

తే. ధనము లేకున్న వృత్తియు ♦ దనరెనేని
కులము లవి పోల్చు నుత్తమ♦గులకు లరఁగ
ధనము గోప్రభు వచ్చును ♦ ధరణి గులకు
వోయిఁగ వెండి నమ్మట ♦ పోనఁగ దెవుము. 198

చ.* మ ... ... ♦ ... ...
గొనియెడుమయుత్రి మోనము ♦ ... ...
డును బిశునుండు విప్రులఁ గ♦ముం గడు మూఁకెమువాఁడు నేకిఁ
దన నిడ కొక్కఁడే పొందఁగ ♦ దీనవాఁడగు లేకపోవుతఁ 199

క. ధనలక నిప్రుల ... ♦ ... ...
ధనధాన్యాదులలో నిం,కి నెఱిం గైకొనుచుండెఁడిఁ ధరలోనఁ. 200

తే. అలఁతియైన యుడి ... ♦ ... ...
లెంత లైనను బనులు ♦హించి నేయఁ, జాలి యుండును నమ్మఁగ♦జాలఁ లధిప. 201

ఉ. కోపము వచ్చునం చెడఁదఁ ♦ గొంచెముగాని భయంబుఁ గాంచఁ కీ
వీపరి నేయకుండు మగి ♦ యెప్పుడుఁ బిచ్చమును సుధీరుఁడే
భూపతిమిత్రుఁ డాఁ తుని♦భూషణపల్కులలెల్ల డిపల్కులన్
ట్లోపిక విశ్వసింపఁ దగు ♦ మిల్లయుఁగా శుధ మెంచుమాంకిఁ . 202

క. ావకారి మపేక్షింపక, విపరీతము లేసమైత్రి ♦ వెంచుచు నెపుడుఁ
గృప సరయుచుండువాఁడె ని,రుపమానాప్తుఁడను జుట్ట ♦ మూహింపంగఁ. 203

మ. చలచిత్తుం డగువాఁడు పెద్దలసము♦ర్చా జేయఁగాఁ బూనఁ డి
య్యిలలో వానికి మిత్రసంగ్రహ మదో♦క్కిం జేని లేకుండ నం
చలు ఘమ్మం బగునీటియొక్కఁడు బలెఁ ♦ సంస్థములో వాసి పో
వు లలిఁ గూనను బోనివానికడ నే♦వుం జూప కొక్కిం తలోఁ. 204

ఆ. ఇంతలోనఁ గోప ♦ మింతలోన ననుగ్ర,హంబు గలుగ నభ్ర♦మట్లు కంప
సంబు గలుగుచునా♦నబున నుండురు, ఖలులు వారిఁ దడవఁ ♦ గలుగు నధము.

---

* పీతుండు = కోఁడెములు చెప్పువాఁడు, దుర్జనుఁడు.

క. పసకుఁగారము చేసిన, జనుఁగవ సంసార మాయ్మ ♦ జలువంగఁ దలం
చినపాపాత్ముఁడ నేనయ, గుఁగాలి కుక్కలును మెక్కఁ♦గా రోతపడున్. 203

శా. సంతాపంబుఁ బాసియుం జెడును విజ్ఞానంబునుఁ గాయ మే
నెంతేఁ దల్లడమందఁ బోగ మొదవున్ ♦ హీనకిన్ సూరభూమిన్
క్లాంతిం గొనుచుండు వానిఁ బగ లెల్లన్ గాచి హర్షింపఁ బో
సంతాపింపుచు రిత్తపోకు సుచిత♦జ్ఞత్వంబునం బాఱదుమా. 207

తరు. చంచలంబు నవనీ బుత♦క్షయమును వృద్ధి♦సౌఖ్య♦సుఖములు యౌ♦వనమును దాన
మును ఖేదమును మోహ♦ములు లాభలాభ♦ములు ప్రియాప్రియములు♦మొ లైన వెల్ల
జలబుద్బు ♦ లవ♦సమంబు జర్యాయ♦సంధ్యంబుల యరు ♦ జగతిపై నావు
ఘనుఁ డంగలార్చి నిర్వి♦కారుఁడై ముదము ♦ గాని శోకము గాని ♦ గలుగకయుండు. 208

ఆ ‡అతిచలాంచలంబు ♦ లగుమది ద్రియములు, నడమ మున్న యట్లు ♦ నరుఁడు దాను
నడమచుండెనేని ♦ నకటకుఁ దమ్ముద్ధియు, నోటికుండలోని♦నీటిఁ బోలి. 209

చ. కనుఁగొన రానియాపమునఁ ♦ గ్రాలుచు నుండెడునట్టి బ్రహ్మముఁ
ఘనులు సమిద్ధసత్త్వులు వి♦కారవిదూరులు పండితోత్తముల్
గనుఁగొనఁ జాలి కష్టములఁ ♦ గన్గొనఁ జాల కొకడ్డు తాను నే
నని యుండుం దతీ♦గసుఖ♦హాత్మలు కావున వారు ముక్తులే. 490

ఆ. సర్వభూతకోటి ♦ సాక్షాత్కరింపెడు, నట్టి యాత్మ నెఱుఁగు ♦ నట్టివాఁడు
బ్రహ్మ మొందు నెందుఁ♦బరఁగుమునులకు నట, మనంతయుఁ బొందుఁ ♦ స్వాంతమందు.

తే. స్నానపానాదులయందుఁ ♦ జలములఁగలుగు,జనులకుఁ బ్రహ్మవిద్యా ♦ ప్రబోధమునకు
యట్లుబ్రహ్మజ్ఞునకుఁ బ్ర♦వాదికము ర,నంతయుఁ బ్రమోదనము లేని♦దగునుజూవె.

వ. అని యిట్లనేకప్రకారంబుల ననత్యుజాతుండు జీవేశ్వరతత్త్వం బుపన్యసించి తద్దృ
ఢీకరణార్థంబు స్వానుభవప్రకారంబుం బ్రదర్శింపనారంభించె మఱియు నిట్లనియె. 498

తే. ఏను తల్లియుఁ దండ్రియు ♦ నేను తాత, నేను పుత్రుఁడఁ దలపోయ ♦ నేను సర్వ
మునకు నాత్మను మీ రెల్లరును మదీయ, లైన నా కీరు గారు నేఁ ♦ గాను మీకు.

మత్తకోకిలము. నామజన్మము నానివాసము ♦ నాప్తిష్ఠయు నాత్మయే
కాదు నా కితరంబు మూఁపులు ♦ గాని రేపులు గాని న
మ్మోహమున్ గొని తోట్రిపాటును ♦ బొంద కుండుదు నాత్మయై
నాదురూప మెటింగి పండిత ♦ నాథుఁడైనరుఁ డొప్పెడున్. 495

ఆ. అణువు కన్న నణువు ♦ నై సుమనస్కుఁ డై, నర్వభూతకోటి ♦ జనకుఁ డగుచు
నమరునర్వభూత ♦ నమితహృత్పుండరీకముల నుండునాత్మఁ ♦ గనుము నీవు. 496

శ. అని బ్రహ్మోపనిషత్సాక్షాత్కారంబు గావించుచు నుపన్యసించి ధృతరాష్ట్రునకుం గల సంశయంబు లెల్లం దీర్చుచుండె నంత నిశాంతం బగుటయు ననత్సుజాతుండు ధృతరాష్ట్రవిదురుల నామంత్రణంబు చేసి యంతర్ధానంబు నొందె విదురుండును నిజ నికేతనంబునకుం జనియె నని చెప్పిన విని నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు చెప్ప మని సూతు నడుగుటయును. 497

ఆశ్వాసాంతము.

ఉ. నే నన నెవ్వరో యెఱుఁగ ♦ నేరక కోరిక లెన్ని యేనియుఁ
మూనసమందుఁ బెట్టుకొని ♦ మానతి మాటికిఁ బచ్చి పుట్ట నై
కానఁగ నైననంతసుఖం బనుదుఃఖము నొందుచుంటి న
జ్ఞానము వాపి యిం కయిన ♦ శాశ్వతసౌఖ్య మొనంగవే ప్రభూ. 498

శ. నే నొక్కఁడ నీ వొక్కం, డైనవు డెవి యెట్టు లైన ♦ నగుఁ గాని యిఁకన్
నేనే నీవును నీవే, యే నయినవు డైన బ్రోవ ♦ వేటికి దేవా! 499

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నివుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునఁ ద్వితీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—తృతీయాశ్వాసము.



విజ్ఞానమయాత్మస
మావిష్టుం డగుచు నమృతుఁ ♦ డవ్యయుఁ డగునా
దేవుండు నన్నుఁ దనలో
నేవేళం గూర్చుకొనఁగ ♦ నే నర్హింతున్. 1

యాసబంధిచర్యము.

వ. అక్రూరుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సనత్సుజాతుండు సనినంత నిశాంతం బగుటయు నాంబికేయుండు కాల్యకరణీయంబులు సాకల్యంబుగం దీర్చి మంత్రిసామంతహితపురోహితపరివారపరివృతుండై భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ శల్య కృతవర్మ జయద్రథ కర్ణ శకుని సోమదత్త బాహ్లిక విదుర యుయుత్సు పరిభృతులైన బంధుబృందంబును దుర్యోధనదుశ్శాసనాదికుమారసంమోహంబునుం గొలువఁ గొలువు దీరె నప్పుడు. 2

చ. సురుచిరరత్నజాలపరిశోభితరుక్మమయాసనంబులఁ
దొరలు సభాస్థలంబునను ♦ దొరవుపై భవ మొప్ప భూషణాం
బరరుచి యెల్లెడం గలయఁ ♦ బర్వఁగ భార్గవచంద్రులో యనం
బరఁగుచు నుండి రెంతయును ♦ భావబలార్జితకీర్తిమార్తులై. 3

వ. ఆసమయంబున సంజయుండు వచ్చి ప్రతిహారులవలనం దనరాక రాజున కెఱింగించి పుచ్చి సభాప్రవేశంబు గావించి సముచితాసనంబునం గూరుచుండి నే నుపప్లావ్య పురంబునకుం బోయి పాండవులతోడం బ్రసంగించి వచ్చితి వారు కౌరవుల నెల్ల వేర్వేఱ నడిగి పెద్దలకు నమస్కారంబులుం బిన్నల కాశీర్వాదాభినందనంబులునుం గావించి రని చెప్పుచుండ ధృతరాష్ట్రుం డతనిదిక్కు మొగంబై యిట్లనియె. 4

తే. అర్జునుఁడు రాజమండలి♦యరయుచుండ,నిన్నుఁ గని యెట్లు పల్కెఁనో♦మున్న నాకు
నెఱుఁగఁ జెప్ప మాతనిచి త్త♦వృ త్తి యెట్టి,చందమున నున్నదో విందు♦రింద ఱీచట.

వ. అనిన సంజయుం డీధృతరాష్ట్రమహీశ్వరుం డడిగినదానికిం జెప్పెద నప్పార్థునివల్కు
లీదుర్యోధనుం దొట్టిదొర లెల్లరుం డెల్లంబుగ నాకర్ణింతురు గాక యని యిట్లనియె.

తరువోజ. వినుఁడు పార్థివులారా♦విజయుండు నన్ను♦వేడ్కఁ జేసి బలిచి యా♦వృష్ణివీరుండు
వినుచుండ ధర్మజు ♦ వెన్నుడి నుండి ♦ విహితక్రమంబున ♦ విడువక నీవు
చని కురుసభలోన ♦ జనులును దుష్ట♦సంభాషణము నేయుఁ ♦ జాలినమాత
తనయుండు వినుచుండ ♦ ధార్తరాష్ట్రునకుఁ♦దగఁ జెప్ప మని చెప్పెఁ♦దవిలి నాతోడ.

తే. దేవతలు దేవరాజో క్తిఁ ♦ దీరినట్లు, తేరి నృపుంజయపాండవుల్ ♦ తివిరి వినఁగఁ
గన్నఁగవఁ గెంపు దోప నా♦ఖండలాత్మ,భవుఁడు నాతోడఁ బలికిన♦పలుకు లిట్లు.

—♦●◆ సంజయుండు ధృతరాష్ట్రున కర్జునుఁడు చెప్పినమాటలు చెప్పుట ◆●♦—

తే. కాలపరిపాకమునఁజేసి ♦ కానలేక, ధర్మసుతునకు రాష్ట్ర మా♦ధార్తరాష్ట్రుఁ
డిడక ననుఁ బోరికిం బిల్వఁ ♦ దొడఁగె నకట!, కర్మఫల మిట్లు వారికిఁ♦గాన నయ్యె.

వ. వాసుదేవాభిరక్షితు లగుభీమార్జుననకులసహదేవులయు శై నేయు ధృష్టద్యుమ్ను
శిఖండి ప్రముఖశూరవర్యులయు భాసటం జేసి భాసిల్లునీయుధిష్ఠిరుం బోర మార్కొన
నేరికిం దరంబు గామి నిక్కంబు వా రజాతశత్రునెడం జేసినమిథ్యాపచారం బది
ఘోరాగ్నిరూపంబై నింగియు నేలయుం గాల్పకుండ దని వెండియును. 10

శా. మాకార్యంబు ఫలించె నంచుఁ దలఁతుఁ ♦ మాపై విరోధంబునఁ
గైకో నిష్టము నేయునేని రణ మా♦కారవ్యనాథుండు మా
కాకానం బొనరించుదుఃఖమున కీ ♦ డైనట్టిదుఃఖంబునం
బోకుండఁ మతి చాక యుండ నగునే ♦ పో రైన మీవారికిఁ. 11

చ. దమము శమంబునుం దపము ♦ దానము ధర్మము జ్ఞాన మానృశం
స్యము విడనాడ కెల్లపుడు ♦ సత్యపథంబున నిల్చి యుండె ఖ
న్నులకు నోర్చి ధర్మజుఁ డ♦నారత మాతని కల్క వుట్టనే
ర్చగ మతి కాల్చిపుచ్చు నది ♦ కౌరవవంశము నెల్ల నగ్నియై. 12

మ. విచలచ్చండభుజద్వయంబున గదం ♦ బేరెమ్ములం బూఁ ద్రి
ప్పుచుఁ గాలాంతకుఁడో యనంగఁ గడుఁ బెం♦పుం బూని మాభీముఁ డా
ర్చుచు నాగాశ్వరథాళులం జదుపుచుం ♦ గ్రూరాహవక్రీడకుం
బ్రచురప్రక్రియఁ జొచ్చి యున్న పుడునే ♦ రారాజు గాఁడో వగన్. 13

సీ. కోడెత్రాచులు నాఁగఁ♦గ్రుద్ధులై నకులుండు,సహదేవుఁడును మాకఁ♦జదుపునపుడు
గోల్పులలో యనం ♦ బొల్పు మీఱుచు ద్రావ,దేయ లరుల మ్రింగి♦వేయునపుడు

మిత్తి కెత్తయి మహోద్ధతిమై నభిమన్యుఁ, డంపవానల సేన ♦ నార్చునపుడు
మృగరాజవిక్రము ♦ లగుద్రువదవిరాట్పుత్రులెల్ల దండులతోడ ♦ నేచినపుడు
తే, నుత్తరుఁ డుదాత్తగతి నని ♦ కెత్తినపుడు,ఖరుఁ డయి శిఖండి భీష్మతోఁ♦గదిసినపుడు
నాజిముఖము ధృష్టద్యుమ్నుఁ♦డాఁగినపుడు, పరితపింపక పోఁడు మీఁ♦కురువిభుండు.

మ. విలసచ్ఛౌర్యము విస్తరిల్ల నమరో♦ర్వీ సాగరానూపవా
నుల నో నేసినవాఁటిజేఁత మెసఁగఁ ♦ జూపట్టి సైన్యంబునం
గలగుం డిట్టలమై పడఁ నకులుఁ డు♦గ్రంపశ్యుఁడై వచ్చినఁ
గలఁగం బాఱక కౌరవేశ్వరునకుం ♦ గా లూఁదఁగా శక్యమే. 15

ఉ. సీలుని నేయుచో ననలు♦నిఁ స్వవశంబున నిల్పి పాల్పునం
దేలుచుఁ బేరుగొన్నసహా♦దేవుఁడు దేవనమూనవైభవుం
డాలమునం దలాతగతి ♦ నట్టిటు మెట్టుచు దిట్టయై భుజా
స్ఫాలన మాచరించుతఱి ♦ బన్మరిలుం జుమి మీన్యవుం డెదఁ. 16

మత్తకోకిలము. కోపఘూర్ణితరక్తనేత్రులుఁ ♦ గ్రూరశత్రులనద్భుజా
టోపదీపితతేజులుఁ సుక♦రోరకర్మలు శూరులుఁ
ద్రౌపదేయులు నేవురుఁ రణ♦ధారణీస్థలిఁ గుమ్మరం
దోఁపకుండునె ధార్తరాష్ట్రుని♦చొడ్డబుద్ధికి దోషముల్. 17

మ. అనిఁ గృష్ణప్రతిచూనుఁడై పరసమూ♦హోర్కాత్మజుండై శరా
సనహస్తుం డయి ప్రస్తుతిం గనినమా♦సాభద్రుఁ డుద్రేకముం
గొని సైన్యావళిమధ్యవర్తి యగుచుఁ ♦ ఘోరక్రియా నిర్మితియో
యన నై రౌద్రము నూనువఱ్ఱు కురురా♦జే నంచు మన్మించెడుఁ. 18

ఉ. ఉత్తరముఖ్యయోధులు మ♦హోత్తరకీర్తులు మత్స్యసైనికుల్
హత్తికొనఁ మహాబలన♦మంచితుఁ డైనవిరాటభూవిభుం
డెత్తినపౌరుషంబున మ♦హీధరకోటులఁ గుప్పగూల్చుచో
నత్తఱి మీన్యపాలుఁడు ధ♦ర్యంబున డం బటి తత్తఱించెడిఁ. 19

చ. అనుజతనూజబంధునది♦వాప్తభటావలి వెంట నంటి రా
ననిమొన వానవుం డెదురు♦నట్టిఁడ యైనఁ జలింపనట్టిపెం
పునఁ జనుయజ్ఞసేనుఁడు ప్ర♦భూతచమూసముపేతుఁడై రయం
బున రణరంగమం డయిన ♦ బుద్ధి నెఱింగెడు వాఁడు మమ్ములన్. 20

చ. పగ మొదలంటఁ దీరువఁ దపంబు బొనరించి మహేశునాసతిన్
జగతి జనించి మించి నవిశాలపరాక్రమనిర్జితారి యై
పొగడితి కెక్కి భీష్మునకుఁ బోనిమహారథుఁ డాళిఖండి మా
మొగఁ గనిపింప మీ ప్రభువు మోహవశమ్మున బమ్మరించెడిన్. 21

శా. ద్రోణాచార్యులతోడ నస్త్రమున నేర్పుం గాంచి విద్వాంసుఁ డై
ద్రోణీనాథుల కెల్ల మేటి యన నై శోభించి యుద్ధావనిన్
స్థాణుం బోనిపరాక్రమంబు గలధృష్టద్యుమ్నుఁ జేకొనన్
బ్రాణాపాయము గల్గి మీదొర మముల్ బ్రార్థించెడుం సంధికై. 22

సీ. తాలమాత్రాయుధోత్తాలపరాక్రముం, డాభీలదీర్ఘబాహాబలుండు
సింహానంహాననుండు రంహాప్రచారుండు, సమరాద్వితీయుండు శౌర్యమూర్తి
సకలధనుర్ధరస్తవనీయచరితుండు, వీతభయుండు లోకభీకరుండు
వృష్ణివంశజుండు శ్రీకృష్ణానుజుండు శిని,మునిమనుమండు సర్వజనవిదితుండు

తే, నాకు శిష్యుండు సాత్యకి వీఁక నుర్వి, ధరములం గూల్చుచాడ్పున ధరణిధవులఁ
గుప్పగూలిచి శరవర్షమొప్పఁ జేయు,నవుడు మీరాజు మాబలంబరయఁ గలఁడు.

క. నాలుగుశ్వేతాశ్వంబులు, గాలఁగ రుక్మమున నొప్పుకంసారిరథం
బాలమున నెక్కి వచ్చెడు,ధీలలితుని వానిఁ జూచి తెరలరె జోదుల్. 24

సీ. కపికేతనంబునఁ గాలుభూతంబుల,యలి వెల్లబహ్మాండ మెలమిఁ గ్రమ్మ
గాండీవగుణభవాఖండారవమ్మున, దిక్కు లీరై దును బిక్కటిల్ల
జవనాధికాతీలపవనాశ్వఖురఘట్ట,నారవ మొండొండ నలుము కొనఁగఁ
జక్రినేమిచ్యుతావక్రనిస్వనమున, భూమండలం బెల్ల బూరటిల్ల

తే, నాగల నర్వేశ్వరుఁడు సాది యగుచు నిలువఁ
బొదుల నహయాంబకములు పిదులుచుండ
నెత్తురేరులు పరివహింప హత్తి వచ్చు
ననుఁ గని కాని మీరాజు తిన్నఁ బడునె. 25

మత్తకోకిలము. దేవదత్తము పాంచజన్యము దిక్తటంబుల మ్రోయ నీ
దేవదేవునిసారథిత్వము దేవతల్ వినుతింప గాం
డీవముక్తశరాహతిం దెగి నేలఁ గూలఁగ సైన్యముల్
దేవురించుచు మీనృపాలుఁడు దిక్కు లేక చెడుం జుమీ. 26

వ. అని మఱియును. 27

తరు. వినుము సంజయ నాకుఁవినిపించె నొక్క-ంవిప్రుండు చనుదెంచిఁవిజయ! నీ వెంత
యును దుష్కరం బైనఁయొక్క-కార్యంబు ♦ నొనరింపఁ గల వది ♦ యుద్ధంబు చాన
వినిహతు లగుదురు ♦ వేనవేల్ నీదుఁవిమతులు నీ కందు ♦ విజయంబు గలదు
నినుఁ గాచు నీతోడుఁనీడయై దేవఁనేతయో సర్వనిఁర్జేతయో యనుచు. 28

ఉ. ఏనును దేవలోకమున ♦ కేగినయప్పుడు వజ్రహస్తునిఁ
మానుగఁ జూచి పల్కి-తిని ♦ మాకు సమీక మొకండు భీకరం
బై నపువంగ నుండె నిల ♦ నందు సహాయునిగా ముకుందు సం
ధానము సేయఁ జూడు మని ♦ తద్వచనుం గొనియుంటి వింటివే. 29

తే. నేను గోరినయట్లు గా ♦ నీరజాక్షుఁ, డీసమీకమునందు నా ♦ కేడ్డడ యయి
యుండి వర మిచ్చె నపై దైవ♦యోగమునను, నావనోరథసిద్ధి యై♦నదియ తలఁప.

ఉ. చేతుల సంది మీఁద మతి ♦ చేసినయట్లును బంది సూర్యుల-
బ్రీతిని బట్ట నెంచినటు ♦ శ్వేతగిరిం దెమలింపఁ జూచిన
ట్లాతతవహ్ని నార్పుటకు ♦ నాయిత మైనటు నూవె కృష్ణునిఁ
భూతలమం దెవం డయినఁ ♦ శూరి జయింపఁ దలంచు టూరయఁ. 31

అర్జునుఁడు శ్రీకృష్ణపరిభావము.

వ. అమ్మహామహానిమహాపరిభావంబు సెప్పెద నాకర్ణింపుము. 32

సీ. ఎవ్వాఁడు భోజుల ♦ నెల్ల నుక్క-డఁగించి, వేర్మి రుక్మిణిఁ దెచ్చి ♦ పెండ్లియాడె
నెవ్వాఁడు గాంధార♦పృథ్వీనాథుల గెల్చి, దయ సుదర్శనునిబం♦ధంబు వాపె
నెవ్వాఁడు సర్వభూ♦మీశ్వరసేవ్యుఁడై, కంసునిఁ బరిమార్చి ♦ కాచెఁ గులము
నెవ్వాఁ డజయ్యుఁ డా♦నీకలవ్యుని రూపు,మాపి లోకంబుల ♦ నోపి కాచె

తే, నెవఁడు సాల్వనిసౌభము ♦ నింత లింత,లు చిద్రపలు గాఁగ నేసె నా♦లోకనమున
నెవఁడు ప్రాగ్జ్యోతిషముఁ గూల్చి ♦ యేలె భువన,మిట్టికృష్ణుని గెలువంగ ♦ నెవనితరము.

క. మురనరకజంభముఖ్యుల, సురమున నిర్జించి మించి ♦ దోర్దర్పమునఁ
గురుతరనువాత్వగరిమఁ, బరఁగెడు శ్రీకృష్ణు నెదురఁ ♦ బరులకు వశమే. 34

ఉ. *భౌమని సంహరించి మును ♦ వాఁడు హరించినకుండలంబులం
బ్రేముడి వేల్పుమాత కీడ ♦ వేల్పులు మెచ్చి వరంబు లిచ్చి రీ
స్వామికి మేన నత్రుమును ♦ శత్రుము నాఁటకయుండ నీటిలో
వ్యోమములోఁ జరించునటు ♦ యుద్ధములోఁ గ్లమ మంద కుండఁగఁ. 35

* భౌముఁడు = నరకుఁడు.

తే. ఇట్టిమహనీయమూర్తి నా♦యెదుట నుండ, వట్టియభిమానమునఁజేసి ♦ మిట్టిపదుచు
ధార్తరాష్ట్రుఁడు మార్కొనఁ♦దలఁచు మమ్ముఁ, జే యెఱుంగఁడ యివు డేమి♦చెప్ప దానిఁ.

సీ. సంజయా! వినుము మా♦నమయుంబు మునుమున్న, ద్రోణభీష్మాదియో♦ధులకు మ్రొక్కి
వనవాస మజ్ఞాత♦వాసంబు గావించి, వచ్చితి మని చెప్పి ♦ వారితోడ
రాజ్య మి మ్మందు మా♦రాజరా జీకున్నఁ, జెడుఁ బోర నుందుము ♦ చెప్పుచుంటి
వానికై మార్కొన ♦ వచ్చినవారల, నెల్లఁ గొంచక మడి♦యింతు మాజి

తే, నిందు మాతప్ప సుంత లే ♦ దీ వెఱుంగు, దింద్రిముఖ్యులు తోడ్పడి♦రేని వారి
నేమ గెలుతుము మము వార♦లే గెలిచిన, ధర్మమునకన్న హెచ్చున♦ధర్మమ యగు. 37

మ. ధృతరాష్ట్రోత్మజుఁ డిప్పుడేని తనత ♦ ప్పెల్లఁ బడిం గాంచి మా
క్షితి మా కిచ్చినఁ గాక వీఁకమెయి నే♦శేషంబు లేకుండఁ ద
ద్విత తాసీకినితో సహోదరులతో ♦ భృత్యాళితో వానినిఁ
బితృలోకాతిథి గా వెసం బనిచెదఁ ♦ విఖ్యాతశౌర్యంబునన్. 38

శా. జ్యోతిశ్శాస్త్రవిదుల్ మదీయజయముఁ ♦ శోధించి బోధించి రా
పూతోక్తుల్ వితగావు కౌరవులకుం ♦ బోఁ గాల మేతెంచె నో
సూతా! చెప్పుము వారితోడ నిపుడే ♦ చొత్తిల్లి భోగంబులం
బ్రీతిం బొందుఁడు వేఱిరింవుఁ డనుచుఁ ♦ రేపాడిమాపాడియున్. 39

చ. శకునము లెల్ల మావిజయ♦సంగతికిం దగియుండె ధర్మజుం
డకుటిలచిత్తుఁ డాహవము♦నందు మతిం బొనరించెఁ గానఁ ద
క్కక నఫలం బగుఁ దలఁపు ♦ కార్య మెఱింగి జనార్దనుండు నా
కొకతఱి విన్నఁ గారవుల ♦ కో గరుదెంచు నటంచు వింటివే. 40

తే. బుద్ధిమై భావిరూపంబుఁ ♦ బోల్చి చూడ, నాకునుం దోఁచుచుండె సీ♦లోకమందు
ధార్తరాష్ట్రులు ధర వాసి ♦ తరలుదు రని, తప్పనే సూత! మాతలం ♦ పెప్పుడేని. 41

వ. మఱియు నాకర్ణింపుము. 42

సీ. గాండివంబు తనంత ♦ నిండి సజ్యం బగు, నక్షయంబగు ♦ మొనసి నారి
తూణముఖమునుండి ♦ బాణముల్ వెలి వచ్చు, నూఁది బాసి ఖడ్గంబు ♦ వఱలు నివలఁ
బడగపై నివవచ్చుఁ ♦ బల్ల ని దెవ్వని, దివినుండి రాఁగనుల్ ♦ దిగుచు నుండు
రేల్గూయ గోమాయు♦గృధ్రికాకాదులు, స్వర్ణపత్రములు నా♦వలనఁ బడును

తే, నింత నూచిన రణ మగు ♦ నే నొకండ, బ్రాహ్మ్యపాశుపతాద్యస్త్ర♦పంక్తి వఱపి
కురుచమూనమూహములను ♦ గుప్పగూల్చి, మిత్తి కర్పింతు నొకఁ డై న♦మిగులకుండ.

వ. అ ట్లయిన మే మాశాంతనవద్రోణకృపాశ్వత్థామవిదురులు చెప్పిన ట్లిప్పటికిం జేయ
నున్న వారము కౌరవు లెల్లరు నాయుష్మంతులై యుండు లెఱుంగునం బ్రవర్తింపు
మని నే జెప్పినట్లు విరాజానకుం జెప్ప మనియే నని సంజయుండు చెప్పిన విని
రాజలోకంబు వినుచుండ భీష్ముండు దుర్యోధను నుపలక్షించి యి ట్లనియె. 44

భీష్ముండు కృష్ణార్జునుల ప్రభావంబు చెప్పుట.

సీ. ము న్నొకనాఁ డింద్రి ♦ ముఖదేవతలు బ్రహ్మ, సదసంబునకు వేడ్కఁ ♦ జనినయప్పు
డర్వాతిశాయితే ♦ జంబున వెలుఁగొందు, నిద్ద ఱొంటి వాసి ♦ యేగుచుండ
వీ రెవ్వరయ్య మి ♦ మ్మారయ కేగెద, రనుచు గీష్పతి నల్వ ♦ నడుగ నతఁడు
వెలుఁగులదొరలట్లు ♦ వెలుఁగువీరలు నర, నారాయణాఖ్యుల ♦ న్వఱలుమునులు

తే. లేజ మొకఁ డైన నిటు రెండు ♦ తెఱఁగు లగుచు, శిష్టరక్షణమును దుష్ట ♦ శిక్షణంబు
నలిపి జగములఁ గరుణింపఁ ♦ దలఁచియిట్లు, వెలయుచుందురు ఘను లని ♦ తెలిపె జూవె.

వ. అంతఁ గొంతకాలంబున కసురభయం బమరావతికిం బొసఁగిన నమరేశ్వరుం డమర
గణపరివృతుండై చని తోడ్పడం బ్రార్థించినం బరమకారుణికాగ్రగణ్యు లగునారా
నారాయణులు వారితో నరిగి దైత్యదానవసంహారంబు గావించి దేవతలకు జయం
బాపాదించి వచ్చిరి వారె యిట్లుకృష్ణార్జునులై దుష్టసంహారంబు గావింప నావిర్భ
వించి రని తొల్లి నారదుండు వృష్ణిచక్రంబున కెఱిఁగించె నందు నారాయణుం
డపారప్రభావసంపన్నుండు నరుండు నంతటివాఁడ యీ నతండు హిరణ్యపురవాసు
లగుపౌలోమకాలకేయనివాతకవచాదులం గూల్చుటయు నింద్రాదులం గెల్చి భూ
మండలం బగ్గి కర్పించుటయు లోనగువానియమానుషచరిత్రంబులు జగత్త్రయ
పవిత్రంబు లాకర్ణింపుము. 46

క. ఆనరనారాయణు లు, గ్రానలయుగ్మంబువగిది ♦ నలరొందుచు నొం
డైనరథ మెక్కి రణమున, కైనఁ బోరొనఁగ వేల్పు ♦ లైనం గలరే. 47

తే. ఇపుడు పెడచెవిఁ బెట్టిద ♦ వేను జెప్పునట్టి దెల్లను నీవారి ♦ నందఱఁ గొని
వా రనిం జించి చెండాడఁ ♦ దీరినపుమ్మఁ, తలఁతువట్లై షశ్చాత్తాప ♦ తప్తుఁడ వయి. 48

చ. పెడతలఁ బట్టి నీదుమతి ♦ పెద్దలమాట దలంప నెంచవో
పెడఁగ! మహాహవం బనెసు ♦ వెచ్చనిపి డ్డది వచ్చి నెత్తిపైఁ
బడి భవదీయు లెల్లరును ♦ భస్మముగాఁ గని బమ్మరింతు వ
వ్వసు పొనరింప నొండొకఁడు ♦ పుట్టదు గావున నిట్టు చెప్పితిఁ. 49

తే. శకుని సూతసుతుండు దు ♦ శ్శాసనుండు, చెప్పినట్లీవు చేయుదు ♦ చేయ వొకఁడు
వారు మువ్వురు పాపపు ♦ కారు లకట, చేటుకాలము రాఁ బోలుఁ ♦ జెప్ప నేల. 50

వ. అని పలుకుచున్నగాంగేయుం గని రాధేయుం డిట్లనియె. 51

తే. ఏమి చేసితి మేము నీ ♦ వింత లేసిమాట లాడితి తగునయ్య ♦ మావలఁకున
నేమి తప్పయ్యెఁ జెప్పితే ♦ యేము హితపథ్యధర్మమున నుంటి మనునొక్క♦తప్ప గాక.

తే. భార్తరాష్ట్రులు నాతప్ప ♦ తలఁపఁ గలరె, పాండుపుత్రుల నందఱి ♦ భండనమున
నోడ్డి చంపఁగఁ దలపోయు♦చుంటి నృపతి,హిత మెనర్చుఁ నాకును♦మ్మతము వింటె.

క. మునుమున్న పోర నెత్తిరి, ఘనులము మే మనుచు వారి♦కడఁ బొందు పొసం
గు నాకో మన కని దుర్యో,ధనునకు మే లగుచెఱఁగుఁ ♦ దలఁచుచు నుండున్.54

వ. అనినం గటకటం బడి గాంగేయుం డాంబికేయుదిక్కు మొగంబై. 55

భీష్ముఁడు కర్ణునిదుర్మార్గంబు చెప్పుట.

ఉ. నే నొకపోటుమానిసి న♦నిక్ గెలిపించెదఁ బాండుపుత్రులం
బూని జయింతు నంచుఁ గదుఁ ♦ బొల్లలు వల్కెదు వీఁదు వారిలో
నై ననిసంగుగోటియెన ♦ కై ననుఁ జాలఁడు సిగ్గు లే దయో
పీనిని నమ్మి నీకొడుకు ♦ వీఱిడి యై కలహించె వారితోన్. 56

తే. దేవపుత్రు లరిందముల్ ♦ దివ్యతేజు, లైనపాండుకుమారుల♦లోన నొక్కఁ
డొకఁడు చేసినచేత లీ♦యున్ననీదు,జోదులే కాదు చేయ నిం♦ద్రాదు లుండ్రి.57

సీ. గోగ్రహంబునయందు ♦ నాగ్రహంబునమూఁక, జిందఱి వందఱి ♦ చేసినపుడు
మనలఁ జీరికి నైన ♦ గొనక పనుల నెల్ల, నించుకలోనఁ బెట్టించినపుడు
తనతమ్మునిం బట్టి ♦ కనుచుండ దండధ,రునిపోలి కతిథిగా ♦ ననుచు నపుడు
తలమానికములు నా ♦ దనరుమేటులతల,చుట్లు నెల్లం గొని ♦ సురుగునపుడు

తే, నేమి చేసె నీరజ్జులా ♦ డింద్రతనయు, నెఱుఁగఁడో లేఁడొ తా నందు ♦ నిందు నందుఁ
దిరుగుచుండెను సిద్ధమై ♦ దెలివి దప్పి,యుండెనో లేక యే మయ్యె♦నో కదయ్య.

చ.*వల దన ఘోషయాత్ర కను♦వంకను వారికి వంక పెట్టి రా
దులువలతోడ నీకొడుకు ♦ తుందుమునై చని తాను దేవయో
నులవలఁ జిక్కి పోక్కుమఁ గ♦నం గొని పాండుకుమారు లెల్ల వా
రలచెఱ వాపి రవ్వు మన♦రాధకుమారుఁడు లేకపోయెనో. 59

ఆ. కర్ణ మెఱుఁగఁ డెప్పుడు ♦ కయ్యంబునకుఁ గాలు, ద్రవ్వుచుండు వీఁడు ♦ ధార్తరాష్ట్రు
కెలన లేనిపోని♦వలుకులఁ బలుకుచు, మోసపుచ్చెఁ దానుఁ ♦ బోటరి నని. 60

వ. అని పలుకుచున్నంత భారద్వాజుండును. 61

---

* వంక=మిష, వంకర.

ము. భరతశ్రేష్ఠుఁడు భీష్ముఁడీతఁడు దగఁ ♦ భాషించె భూషించి త
ద్వైరమార్గంబునఁ బొండు పాండవులతో ♦ వైరంబు మీ కొప్ప దా
నరుఁ డీనంజయుతోడఁ జెప్పినటు లం♦తం జేయు నొక్కింతయే
నరవాయిం గొనఁ డగ్గిలోలె గురువం♦శారణ్యముం గాల్చెడున్. 62

క. వానికి నెన వచ్చెడువిలు, కానిఁ ముజ్జగములందుఁ ♦ గానరుఁ దెల్లం
బానీలకంఠుఁ డొడ్డెఁ, నూనవులం దడవ నేల ♦ మానవనాథా. 63

వ. అట్లు బోధించుభీష్మద్రోణులవాక్యంబు లాదరించి వారితోడం దగునట్లు లాడ
శాంబికేయుండు సంజయుదిక్కు మొగంబై యుధిష్ఠిరుండు మనకు జవులనేనాన
మావేశం బగుట విని సీతో నేమి యని యేమి చేయుచుండె భాతృవుత్రాదులలో
నెవ్వా రాతనియాజ్ఞ ననువర్తించుచుందు రిందు మనవారు నిక్కృతించేసి చేసినదాని
కీసువమువాని కెవ్వారు శాంతి బోధించుచుందు రెఱుంగం జెప్ప మనిమె దాని కప్ప
డప్పిరోలగంబునం గలరాజు లెల్లరుం దమతమప్రాణంబులపై నిరాశం జెంది యుండి
రంత సంజయుం డాంబికేయుం గని యి ట్లనియె. 64

సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ బాండవపక్షవీరులం జెప్పుట.

ము. అయముం గోరెడుతమ్ములం దడవ నేలా మత్స్యపాంచాల కే
కయభూనాథులు గోలె గాల్లవఱుగ ♦ గన్పట్టువా రెల్లరుఁ
జయవిద్వర్యుఁడు ధర్మనందనుని యా♦నం బూనఁగా వేచి వా
నియుదీర్ణాననమంద చూడ్కి నిడి నిఁ♦ద్రిద్రాస్తి నుం డెప్పుడున్. 65

క. ఉదయించునినుని నభమున, గిదిఁ జాంచాలాదు లెల్లఁ ♦ గీర్తితదీప్తిం
బొదలుచు నని కెత్తెదున, మ్మొదిలా త్మునిఁ గాంచుమంత్ర ♦ ముగ మెదఁ బొదలన్.

వ. అనిన నాంబికేయుండు వెండియుం బాండవులు వేసిసాహాయ్యంబుఁ గొని మనపై
నెత్తినచ్చువారు ధృష్టద్యుమ్నుం గొనినత్తుఁ జెప్ప మనిన సంజయుండు పెద్దయుం
బ్రొద్దు నిట్టూర్పు నిగిడించి మాటిమాటి కి ట్లేటి కడుగుచుండె నని చింతించుచుం
జేష్టలు డక్కియున్నం గని విదురుండు ధృతరాష్ట్రుం బిలిచి సంజయుండు మాటాడ
జాలక మూర్ఛితుండై పడియుండె ననుచుండ ధృతరాష్ట్రుండు.

ము. కటకట సంజయుండు దృఢ♦గాత్రమనస్కుఁడు గామిఁ బాండవో
త్కటనయరప్రయుక్తు మటఁ ♦ గాంచినజాఁ డయి వచ్చెఁ గావునఁ
దిట చెడి నేఁడు నే నడుగు♦దీనికి నుత్తర మీయ నోపమిఁ
దటుకున నేల ప్రాలె నని ♦ నాదుతలం పపుచుండె నంతలోఁ. 68

వ. సంజయుండు లబ్ధచేతస్కుండై సేదదేఱి ధృతరాష్ట్రుం జేరి వారు వేరిం గొని మున్నై
నని కౌత్తివత్తుకో కెలియనట్లు చెప్ప మంటివి గావునం జెప్పెద నాకర్ణింపు మని
యి ట్లనియె. 69

తే. హేతువాదంబునం గాని ♦ భీతివలనఁ, గాని లోభమునంజేసి♦కాని రోష
వశమునంగాని సత్యము ♦ వదలఁ డెపుడు, ధర్మభృద్వరిష్ఠుం డగు♦ధర్మసుతుఁడు. 70

క. ఆతనినీతి త్రిభువన,ఖ్యాతం బద్దానిఁ దోడు♦గాఁ గొని పాండు
హ్మాతలనాథునినందను, లీతఱి మీతోడఁ బోర ♦ నేతెంతు రొగిన్. 71

వ. మఱియును. 72

సీ. *రఱ్ఱించె నెవ్వాఁడు ♦ లాక్షాగృహంబున, నన్నదమ్ములఁ దల్లి ♦ నగ్నినుండి
భక్షించె నెవ్వాఁడు ♦ పట్టి బకాసుర,బకహిడింబాదుల ♦ బాహుశక్తి
శిక్షించె నెవ్వాఁడు ♦ సింధురాజుం గిట్టి, కాంతఁ జెఱంగొన్న♦కారణమున
వీక్షించె నెవ్వాఁడు ♦ యక్షరక్షోబల,మల్లసాగంధికా♦హరణమందు

తే, నట్టినాగాయుత్రాణు ♦ నఖలరాజ, లోకనన్నుతవిక్రము ♦ లోకపాల
తుల్యతేజస్కునిం భీము ♦ దోడు గొంచుఁ, బాండునందను లని కౌత్తి♦వత్తు రిందు. 73

చ. కొలఁది యెఱుంగఁ జెప్పటకుఁ ♦ గొంత పొసంగెడు వారి వీరినిఁ
గెలిచె నవంగ దిక్పతుల ♦ గెల్చుటె కాక వినాకపాణి యై
విలయము ల న్వెలుంగునల♦వేలిమికంటిదోరం దురంబునఁ
గెలిచెఁ గొలంది లే దనఁగఁ ♦ గేవలుఁడే నరుఁ డందుఁ గల్గఁడే. 74

ఆ. వానితోడు పాండు♦సూనుల కనిఁ గల్గ, వారు కోలువులుల♦వలెను వచ్చి
మ్రింగికొనరె నీవు♦మిత్రుల ఋత్రుల, నెల్లవారిఁ బట్టి ♦ యింతలోన. 75

చ. §పడమట మ్లేచ్ఛులం గెలిచి ♦ బాహుబలంబునఁ జత్రియోధ. నా
నోదువఁగ నై కిముఁ వడిఁ గ♦నుంగొన నౌనకులుం గళింగులం
బొడిచియు వంగముఖ్యులను ♦ భోర జయించియుఁ బేరు గొన్నది
ట్టఁడు సహదేవుఁ డాతనిఁ గ♦డం గొని వత్తురు వారు పోరఁగన్. 76

తే. ఱిక్కుతునుకలు ద్రావదే♦యులును హరికి, దీటు వచ్చునౌభద్రుఁడు ♦ దేవదేవు
ననుజుఁ డర్జుననముఁడు సా♦త్యకియు వీరు, బాసటగ నౌత్తివత్తురు ♦ పాండునుతులు 77

తే. భీష్మునిం జంపఁ బుట్టిన♦బిరుదుమగఁడు, ద్రుపదసుతుఁ డగ్నిముఖమున ♦ ద్రోణునకయి
నట్టిదిట్ట ధృష్టద్యుమ్నుఁ ♦ డనెడువాఁడు, తోడుగా నౌత్తివత్తురు ♦ తొడరి వారు. 78

---

* రఱ్ఱించె=సంహరించె. అనిలతనూర్థము; § పడ=పశ్చిమము, పాశ్చాత్యము;

సీ. ద్రోణునిసహపాఠి ♦ ద్రుపదుం డవకీప,రాక్రముఁ డగుమత్స్య♦రాజవరుఁడు
ఘనశస్త్రవిదులు కే♦కయు లేవురు ధృష్ట,కేతుండు యయుధానుఁ ♦ డాతతమతి
కాశీశ్వరుండును ♦ గాంభోజుఁడును శైబ్య,పాలియు శరభుఁ డా♦శీలమూర్తి
మగధదేశాధీశుఁ ♦ డగునహదేవుండు, తీవ్రకోపుఁడు జయ♦త్సేనవిభుఁడు

తే, చేకితానుండు శైబ్యుండు ♦ లోకవిదితుఁ, డైనపైడింబుఁడుం దొట్టి♦యఖలదేశ
వల్లభులు పాండుసుతులకుఁ ♦ బక్ష మగుచుఁ,జిచ్ఛుఱు నైనఁ దలఁకని♦మచ్చువారు.

క. దేవతలకు దేవేంద్రుఁడు, దావల మగునట్లు పాండు♦తనయుల కెల్లన్
దానలమై ప్రోవఁగ వసు,దేవాత్మజుఁ డుండె వారి♦దెసఁ దెలియవొకో. 80

శ. అనిన విని చింతాశోకవేపమానమానసుండై నూతపుత్రున కంబికాపుత్రుం
డి ట్లనియె. 81

ధృతరాష్ట్రుఁడు భీమసేనపరాక్రమంబు దలంచి దుఃఖించుట.

ఉ. అక్కట సీవు చెప్పినమ♦హారథు లందఱు నొక్కయెత్తునన్
మిక్కిలి నవ్వముం గలిగి ♦ మిత్తికి లోఁగనిభీముఁ డొక్కయె
త్తిక్కడ నున్న నాదుమన ♦ మెప్పుడు నాతనివిక్రాంతఁ బాఱుచున్
దిక్కటమక్కటం బడెను ♦ దేవరులాడెముఁ దల్లడిల్లెనన్ 82

తే. కోలుపులిఁ గాంచినమృగ ♦ ముఁవోలెఁ గ్రోధశీలుఁ డగుభీమసేనుని♦లీల లరయ
నరయ నాగుండె లవియు శే♦లైన నిశ్చకుసుకు ఘట్టదు నిట్టూర్పు♦కొనలు సాగు.

చ. హరిహయతుల్యవిక్రముఁ డ♦నంతపరాక్రముఁ డైనయావృకో
దరు నెదిరించి పోరఁ గల♦దర్పము గల్గినవాని నొక్క నిం
గురుబలమందుఁ గన్గొనుట♦కున్ మన మెవ్వరు నోచియుండ మ
క్కరువలిపట్టిమో మునను ♦ గార్య మవార్యమ యైన కనంబడున్. 84

తే. వానికోపంబునకు సహా♦వైరమునకు, శాంతి యొనకూటికిని లేదు ♦ సర్పసదృశుఁ
డార్చినన్ గుండె లవియు సిం♦హం బనంగ, నతఁడు శాత్రవలోకభ♦యంకరుండు.

ఉ. కాంచనభూషణాంచితము ♦ కాలభుజంగమనన్నిభంబు నై
కాంచఁగ నైనయిన్నగుదెఁ ♦ గైకొని దండధరుండు నాఁగ నా
సంచితశౌర్యుఁ డాఘనభు♦జాబలవర్ధితధైర్యుఁ డించుకేఁ
గొంచక కౌరవాన్వయము ♦ గూల్పకపోఁ డని నేఁ దలంచెదన్. 86

తే. అమ్మహాబలనందనుం ♦ డాజి బ్రహ్మదండమును బోనిఘనగదా♦దండ మూని
మృగసమూహమునడుమ మృ♦గేంద్రుఁ బోలి, సంచరించెడుఁ గౌరవ♦సైన్యమందు.

ఉ. పరిమితిలేనితిండిఁ దిని ♦ బాహుబలంబున నుండి శైశవాం
తరమునయంద నామదికిఁ ♦ దాపముఁ గోపము గా మెలంగుచుఁ
గురుకులమున్ గలంచుచును ♦ గుంబరమట్టులు పిండివెట్టుచుఁ
నిరితము భేద హేతు వయి ♦ నిల్చెను నేటికి దుఃఖ హేతువై. 88

క. వానిబలంబు చలంబుఁ, మానసమునఁ దలఁప నిపుడె ♦ మామాఁకలతోఁ
దా నై హరులఁ గరులఁ, మానవులఁ మ్రింగుఁటట్లు ♦ మటి మటి తోఁచుఁ. 89

తే. అత్రమున ద్రోణవిజయుల ♦ నతిబవమున
ననిలుఁ గ్రోధమున మహేశ్వ♦రుని దొరియువ్వ
కోదరునిఁ బోరఁ మార్కొ–నుఁజోదు గలఁడె
వెడకి చూచిన జగమందు ♦ వెనుక ముందు. 90

మత్తకోకిలము. యక్షరాక్షసగుహ్యకాదులు ♦ నావకోదరుకోల్లల
బక్షముల్ దెగుపక్షులట్లు వి♦భావముం జెడి రన్నచో
నీక్షితిం గలవారిఁ జెప్పఁగ ♦ నేల నిప్పటిదాఁక నా
పక్షమం దగువారిఁ జంపమి ♦ భాగ్య మంచుఁ దలంచెదఁ. 91

ఉ. ఓటమి నా నెఱుంగ డతఁ ♦ డొక్కఁ–పరిఁ గనులెత్తి చూచెనా
మేటులు దేవదానవులు ♦ మే లటి పోవుట తప్ప దన్నఁ డా
టోటులు వన్నుదుర్జను లెఁటుల్ గడతేఱుక పోదు రట్టి నా
మాటలు మందభాగ్యు లగు♦మామకు లయ్యయొ విశ్వసింతురే. 92

తే. మీఁదు లరియక నాసుతుల్ ♦ మేర మీఱి, చిన్ననాఁటన వానిఁ ♦ జేసిరి యప
చార మాతఁడు వెనుఁబాసు♦చందమునను, వీరిపైఁ బడి చంపక ♦ వెడలు నెట్లు. 93

చ. అడుగక చెప్ప బాల్యమున♦యుం దొకనాఁడు పరాశరాత్మజుం
డడరెడువానిఁ గాంచి యితఁ ♦ డర్జునుకన్నను మేనిలావునన్
లొడిలేఁడు వెచ్చు వేగమున ♦ లో చ్చగు వీనికి వాజి వారణం
బొడలీబలంబునఁ వెనుక ♦ నుండు నటం చని నాకు వేడుకఁ. 94

తే. నూఱుపిడుగుల కెత్తయి ♦ నూఱు లే ల్కయినశితఘ్నులకుం బోలి ♦ ఘనతర మగు
వానిగద కెట్లు సైఁతురో ♦ నే నెఱుంగ, వైరమును వెట్టుకొన్నమా♦వార లకట. 95

క. పారము లేక మహాగం,భీరం బై నౌప్రచార♦విరహితమై వి
స్తారిం బగు భీమాహ్వయ, పారావారముఁ దరింపఁ ♦ బరులకు వశమే. 96

తే. పండితంమన్య లగునాదు♦బాలు రకట, యెంత మొఱవెట్టుకొన్న నొ♦క్కింత యైన
వినరు నే నేమి సేయుదు♦విషమతలగ,త మ్మయినఱాన్నుబలె నొందఁ♦దలఁచిరి సిరి.

సీ. నరరూపమృత్యువు♦నకు వీరు పోలి యయి, పోవుటకుఁ విధి ♦ పొనఁగఁ బోలు
వీఁక నిప్పులు రాల ♦ నాకుచు సెలవులు, ప్రళయాంతకుండట్లు ♦ పడును వాఁడు
ఘనగదం ద్రిప్పుచుఁ ♦ గవిసి సింగము లేళ్లభంగి మూఁకల నెల్లఁ ♦ బాఱఁ దోలు
రథమా స్థిపత్తితుఁరగవంక్తు లాతని,వడిఁ దెల్లిన వ్వని ♦ వహ్నిఁ బోలు

తే, మిడుతలం బోలి మావాని♦దడము లెల్ల, నీ ఱగుం గాని తప్పింప ♦ నేరఁ డాశఁడు
రౌద్రమున రుద్రుఁడో యన♦మాదిఁ మీఱి, వీరనృత్యము సేయు నా♦వీరుఁ డవుడుం.

క. గంగావేగము తీరము,నం గలవృక్షముల నెల్ల ♦ నదిలోఁ బడి పో
వం గావించెడుభంగిన్, బొంగి యతం డెల్లవారిఁ ♦ బొడ వడఁగించుచున్. 99

ఉ. వానిపరాక్రమంబు లిటు♦వంటివె వింటివె నాఁగ నేటికిన్
బూని సమస్తలోక మొక♦పోఁగునఁ గట్టి పరాక్రమంబునన్
గానఁగ నైనమాగధుని ♦ గండరగండఁ డతండు బెం డనం
గా నాశయింతలో విజిచెఁ ♦ గైకొన శత్రుము రిత్తచేతులన్. 100

ఆ. ఇంతకన్న నొక్కఁ ♦ డేమిటి కన వాఁడు, వాఁడిమగఁడు తనదు♦వేడిమిమెయిని
వజ్రపాణి దైత్య♦వర్గంబునుం బలెఁ, గౌరవాళి నెల్లఁ ♦ గాల్చివుచ్చు. 101

క. ఆరభ్రుం డగదుం డధనుర్ధరుఁ డై తామ్రాక్షుఁ డగుచుఁ ♦ దనచేతులతో
నరణంబున కగునవుడుం, దిరుగఁగ లేఁ డతనియెదుటఁ ♦ దెగి యెవ్వాఁడున్. 102

క. ఆభీమసేనుభుజబల, మీభీష్ముఁడు ద్రోణకృపులు ♦ నెఱిఁగుదు రైనన్
మాభక్తిఁ జేసి మాకుం,గా భండనమందుఁ బడఁగఁ ♦ గల రకట కటా. 103

ఆ. ఎఱిఁగి యెఱిఁగి యిట్టు♦లే వీరి వారింప, నోప నైతి దైవ ♦ మీవగిదిన
కలదు దానిచెయిది♦కదుపఁగరా దొండు,గతిగ నేమి చేయఁ ♦ గలుగు నింక. 104

చ. విడురుఁడు కాదు కూడ దని ♦ వేసఱుఁ శీములు గట్ట నాచెపుల్
మొదలన చెప్పెఁ జెప్పినది ♦ మోహవశంబున విశ్వసింపఁగా
మదిఁ బొనరింప నైతి పగ ♦ మాన్పు వివేకము నక్కటా మునిన్
వదలవు కష్టసౌఖ్యము ల♦నఁ గ మముబోటులఁ జెప్ప నేటికిన్. 105

ప. మందమతి, యైనయాదుర్యోధనుని కారణంబునఁజేసి కౌరవకులంబున కిట్టిచేటు
వాటిల్లెఁ బుత్రమిత్రాదు లెల్లఁ ప్రాణంబులు గోల్పోవువా రైన వారిదారలరోదనా
రావంబు విన నిట్లు మొండెకట్టె నై యుండుదుం గాఁబోలు నక్కటా నాకుఁ జావు
రాదయ్యె నే నెం దేగుదు నెందుఁ జొత్తు నేమి సేయుదు నెద్ది దిక్కని పొక్కుచు
నక్కీటి తలంపునకు రా మతీయమును. 106

ధృతరాష్ట్రుఁడు సత్యసాచిం దలంచి దుఃఖించుట.

కా. హా హా! సంజయ! సర్వభక్షకునితో ♦ డై గాండ్రు తోఁకెంచున
ట్లాహార్యశ్వసుతుండు మారుతిఁ దోఁడై సంయుగంబందు సం
దేహం బింతయు లేక తా ననినరీఁతిం జేయు నిక్కంబుగా
బాహాళి జగత్త్రయప్రణుతమై ♦ భాసిల్లఁగాఁ జేయుచున్. 107

క. మూఁడుజగంబుల నాఁతని, తోడం బ్రతి వచ్చువాఁడు ♦ తోఁపఁడు నా కే
వాఁడును గాండీవము గల, వాఁడును బాశుపతము గల ♦ వాఁడును వాఁడే. 108

తే. ద్రోణకర్ణులు వానితో ♦ బాణమందుఁ
బురుడు వత్తురు గాని స్థ♦విరుఁడు గురుఁడు
దోణుఁడు పృషాది ఘృణియుఁ గ♦ర్ణుండు గాన
గెలువఁ బాల రటంచు నే ♦ దలఁతు సూత. 109

ఉ. ఎందరు విల్లు వట్టుకొన ♦ రెందఱు పోర జయాజయంబులం
బొందరు కొందఱేనియును ♦ బొందిరఁటే విజయాహ్వయుండు సం
క్రందననందనుం డనిఁ బ♦రాజయ మందమిఁ గాదె లోకమం
దుం దనరారు నట్టిబిరు♦దుం గలఁడై జగదేకవీరుఁడై. 110

ఉ. ముప్పదిమూఁడుకోటు లయి ♦ మూఁగి కయింగ బసువేల్పుమూకలన్
దప్పిగొనంగఁ జేసి యొక♦తాఁకున ఖాండవమందు వహ్నికిన్
ముప్పదిమూఁడువర్షములు ♦ భోజనముం బొనఁగించె గైవడిన్
ముప్పిరి యయ్యె నానరుని♦ముందఱి లోకము లెల్ల నోవునే. 111

మ. శరధుల్ వట్టని వంట పాశుపత మ♦స్త్రం బంట గాండీవ ము
ద్ధురచాపం బట కేతనంబు కపినా♦థుం డంట తే ర్దివ్య
శ్వరదత్తం బట దానిపైన రథియున్ ♦ సవ్యేష్ఠయున్ శ్రేష్ఠు లా
నరనారాయణు లంట వారి నెమరన్ ♦ ఫాలాక్షుఁడున్ దక్షుఁడే. 112

తే. అశనిపాతంబు శిరమునం ♦ దయ్యెనేని, బ్రతుకు నొక్కొకతఱి నెట్లో ♦ క్షితిజనుండుం
పార్థబాణప్రహారము ♦ వర్షించెనేని, బ్రదుకు లెక్కడిమాట నిర్జరులకైన. 113

చ. తలఁచినఁ దోఁచు నామదికిఁ ♦ దామరసాక్షునితో రథస్థుఁ డై
యలుకమొగంబుతో విజయుఁ ♦ డాలమునం దిగి చిచ్చుటంపటన్
బిలుకురఁ జేయుచున్నటులు ♦ పిమ్మట నొంది చమూసమూహముల్
పలపల నైనయట్లు విడి ♦ పాఱినయట్లును ద్రెళ్లినట్లునున్. 114

క. నరుచే నిట్లు పరాజయ, మరవాయి యొకింత లేక ♦ యగుటకుఁ గల దీ
శ్వరసంకల్పం బీక నే, విరతికిఁ గా కెట్టిమాట ♦ వినఁ నుందు నాఁగో. 115

వ. అని మఱియును. 116

లే. పాండవులఁ బోలి పాంచాల♦వత్సమత్స్య,మగధ కేక యాముఖ్య దేశ♦మనుజపతులు
శినివరుండు ధృష్టద్యుమ్నుఁ♦డును మొదలగు,జోదులును జంపఁ జావంగఁ♦జాతురకద.

క. పదునాలుగుభువనంబులఁ, బొదలింపఁగఁ జాలునట్టి♦ పురుషోత్తముఁ డా
కదనమున వారి గెలిపిం,పఁ దలంచినవాఁడు జయము ♦ వారిద కాదే. 118

ఉ. పాండుకుమార శేఖరుని♦ బాహుబలంబునకున్న ♦ గోధమే
మెం డది నామదిం బడిన ♦ మేను వడంకెడు వానితమ్ముల
ట్లుండిన నింతబీ తగుట ♦ యుండదు మెం డయి సాధుకోప మా
ఖండలునంతవానికిని ♦ గష్టము దెచ్చెడు నంచు నేఁచెదఁ. 119

వ. అయ్యజాతశత్రుండు దృఢచిత్తుండు జితేంద్రియుండు బహుశ్రుతుండు ధర్మాత్ముండు సత్యపరాక్రముండు శాంతుండు దాంతుండు నట్టిమహామహానుచిత్తం బేను మిథ్యోపచారంబులంజేసి కలంచితి భ్రాతృపుత్రమిత్రాదిసహాయసంపత్తి గలయాతం డెల్లవారిం గనపట్ల భయభక్తివినయవిశ్వాసంబులం బవర్తిల్లం జేసికొనం జాలి మనవారి నెల్ల నొల్లఁ బోఁ జేయకుండువాఁడు గాఁడు వానితోడివైరంబు కులక్షయకారణం బని తలంతు నెల్లభంగుల మనవా రెల్లరమతం బిట్టిద యగునేని సంధికిం బ్రయత్నింతు నక్కుంతీసుతుండు పరిమశాంతుండు గావున నామాట నిరాకరింపక కార్యంబు దెనవాఁడ యగు ననిన సంజయుం డిట్లనియె. 120

సంజయుఁడు ధృతరాష్ట్రునిం దెగడి పలుకుట.

క. నీచెప్పినట్ల యగు నది, చూచెద వాసవ్యసాచి ♦ చూడఁడువెను ము
న్నే చి నిజగాండివంబున, రాచకొలం బెల్ల మావు ♦ రణరంగమునన్. 121

ఆ. సవ్యసాచిశౌర్య♦సారం బెఱింగియుఁ, జెనుఁగఁ గొడుకుమాట♦బడిని జెడక
కాల మెఱిఁగి వారి ♦ లాలింపు మెప్పటి, నిక్కి వారిపట్ల ♦ నీకుఁ దగదు. 122

ఉ. తండ్రియు మిత్రుఁడుం దగ హి♦తం బొనరించెడు నండ్రు వారికిం
దండ్రిని బోనితండ్రి వయి ♦ తప్పొనరించితి వీవు నాఁడు నీ
వాండ్రిది గెల్చినార మిది ♦ వచ్చెను మా కనినంత సవ్వడిన్
దీండ్రము గాఁగ బాలకుల♦తీరునఁ జైదము చేసి తక్కటా. 123

శా. పరుషము లెల్ల నీనుతుఁడు ♦ పల్కుచు నుల్లస మాడి పాండుభూ
వరవరపుత్రులం దెగడి ♦ పంపెమున ప్పిది కూడ దంచు నా

ఖరమతి మందలింప విది ♦ గాక ధరావలయంబు సర్వముం
దొరకిన దంచు సంతసము♦తోఁ గను గానవ యేమి చెప్పుదున్. 124

క. ఆసంతోసముతో నవు, డీసుతోసంబు గాన ♦ వే మందు నిసు
దోసము కొడుకులపై నిడి, గాసిల్లుచు నుంటి వివుడు ♦ కారవనాథా. 125

క. కురుజాంగలములు పిత్యీము, లరయఁగఁ బాండవులు వికీ♦మాతిశయమునన్
ధర గెలిచి తెచ్చి యిచ్చిరి, హరించి నీ వదియు నాద ♦ యందువు కాదే. 126

వనమయూరము. గర్వమున మీరు తమ♦గౌరవముతో నీ
యుర్వీ బెడఁబాపినమ♦హోర్మిఁ గలరై గం
ధర్వులకుఁ జిక్కి♦నొను♦త్వత్సుతుల కెల్లన్
బర్వ మెనఁగించి రల♦పాండవులు వేర్మిన్. 127

వ. మఱియు నాకర్ణింపుము ధరణిం గలధనుర్ధరులలో ధనంజయుండును ధనుర్వేదంబు
లలో గాండినంబును భూతచక్రంబునం జక్రియుఁ జక్రంబులలో సుదర్శనంబును
దర్శనీయంబు లగుకేతనంబులలోఁ గపికేతనంబును బ్రఖ్యాతిం గాంచు ని ట్లన్నియు
నెన్ని నొక్క చోటం గూడి క్రీడించిన నీవా రెల్ల నీ ఱగుట నిక్కం బి ట్లెఱింగి కాఁక
మత్స్యపాంచాలసాల్వేయకేకయశూరసేనాదు లయినశూరు లెల్ల నీవారిం జేరి పోర
నుండి రిట్టినీ వెల్లకులక్షయంబునకు శంకించుచు నిశ్శంకుండవై దుష్టుం డైనదుర్యో
ధనుం బట్టి నిగ్రహించి కులంబు రక్షించుకొను మిట్లు జూదంబునాఁడ నేను నీవిదు
రుంబునుం జెప్పితి మప్ప డీ వుపేక్షించుటంజేసి కదా యిప్ప డింత మ ప్పయ్యె
నిప్పటి కైన నొప్పరికింపక మాచెప్పినచొప్పనం జేసి వాసిం గాంచు మని పౌరి
బొరిం బలుకుచున్ననంజయు నిరాకరించి దుర్యోధనుండు తండ్రి కిట్లనియె. 128

దుర్యోధనుఁడు తండ్రితో స్వపక్షబలముల సామర్థ్యంబుఁ జెప్పుట.

శా. భయపడకయ్య లోన నిటు ♦ బానిసవుంబని కై భజించుచుం
జయుఁడును గింజయుం డనిన♦సాకులకు స్మము గెల్వ నెట్టివా
రయినను జాల రీజగము♦నందు సమస్తుల మేము శత్రుసం
చయముల ను క్కడంచుటకుఁ ♦ జాలినవాఁడు గా నెఱుంగుచున్. 129

మత్తకోకిలము. ఆ కలంబును నెక్కి యు క్కటి♦నట్టిచెట్టలఁ బార్థులన్
వీఁకఁ గైకొని కొన్ని మూఁకలు ♦ వెంటఁ నంటఁగఁ గూటువై
నాకుఁ జాలినవాఁడు లేఁ డని ♦ నాలిము చ్చగునచ్యుతుం
డాక లే కరుదెంచినన్ వెఱ ♦ పంద నేటికి నీకిటన్. 130

మ. *నడిసన్నం బుడ నెంచి పాండవులు ధృష్టద్యుమ్నుఁడుం ధృష్టకే
తుఁడు లోనై తగుయోధులం గొని మొనం ♦ దూబూచులాడంగ నా
నిడికొంచున్ నలనయ్య రాజ్య మిడు లేఁ♦డే యుద్ధ మన్నన్ భయం
బడి పార్థించుచు వారిపాదములపై ♦ వ్రాలంగఁ బో మెప్పుఁగా. 131

క. ఏనును భీష్మాదులఁ గొని, దానికిఁ దగ నెదిరి నడుపఁ ♦ దలఁచితిఁ గా కో
మానవనాయక తృతీయ,మానము విడువంగ సోప ♦ మానసమందున్. 132

చ. విడుగునిఁ గాక యిందుఁ గల♦వీరుల నెందఱ మ్రందఁ జేసి మా
పదమున ధర్మరాజునకుఁ ♦ బట్టము గట్ట యదూద్వహుండు తా
నెదఁ దలపోసె నంట నిట ♦ నెందఱు రాజులు పొందియుండిరో
కదనము వారి కెట్టిదియొ ♦ కానఁ బ్రకీర్తియుఁ గానఁ బోలెఁగా. 133

ఆ. యుద్ధమందుఁ జత్తు♦మొండెఁ జంపుదుమొండె, యనుచు నున్నవార ♦ లస్మదీయ
లిట్టిమ మ్మలంతు♦లే గెల్వఁ జాలిరఁ, బ్రాప్తకాల మనఁగ♦నగ్ను దాఁ. 134

చ. కడిమి గలారు నీసుతులు ♦ కాని యలంతులు గారు వా రరిం
బొడుచుట పెద్ద గా దిటులు ♦ మోహవశంబునఁ బొంది కుందుని
న్నుడువుట పెద్ద యన్యో విధి♦లో కద నీ విల వీర లెన్నియో
తడవలు సంప్రహారముల ♦ దాయల నేర్చుట లెల్ల నేర్చుటల్. 135

క. ద్రోణుఁడు భీష్ముఁడు కృపుఁడును, ద్రౌణియుఁ దా రొక్కనాఁడు ♦ దయ దయివార్ధ్ర
బ్రాణము లిత్తుము నీ కని, స్థాణుఁడునుం జాలఁ డవిరి ♦ సారెకు నాతోఁ. 136

తే. భాస చేసిరి వా గని ♦ భానట యయి, నాఁగ విజయుంబు గలిగింప ♦ లోకవిదిత
లై నవా రన్యథా కారు ♦ మానసమున, శంక విడువుము వారల♦శక్తి వినుము. 137

ఉ. ఏకరథుండు భీష్ముఁ డొక♦యింతటిలో జగ మెల్ల గెల్చి ము
న్నేకడ నున్న తోఁప్లు తన♦యింటికడిఁ శరణార్థులై పడం
గైకొని కాచె భార్గవుని ♦ గం డడఁగించినబల్లిదుం డనిఁ
మా కయి యుండె నిట్టిమము ♦ నూహ్యోన నేఁ♦డరె మార్తు రిద్ధర. 138

తే. చాపగురువు లయోనిజుల్ ♦ శౌర్యనిధులు, నకలశస్త్రాస్త్రవేదులు ♦ శాస్త్రమతులు
కృపుఁడు ద్రోణుండు మాకుఁ దో♦డిపుట మున్మో, శైనకనింద్రాదులకు నై నఁ♦జేయఁగలఁడె.

క. హారవరనంజనిభుఁడు గురు,తరబాహాబలవినిర్జి♦తవిపక్షమహీ
శ్వరుఁ డశ్వత్థామ రణాం,తరమున చూవంక నుండఁ ♦ దక్కున గలఁడే. 140

* నలనయ్య = శ్రీకృష్ణుఁడు.

ఉ. పుట్టుకతోడ బొందళముఁ ♦ బొందఁగ నుండియుఁ గుండలమ్ములఁ
గట్టియు దానకర్ణుఁ డనఁ♦గాఁ దగి రాముని తోడ నస్త్రముం
బట్టి యమోఘుఁడై తనరు♦వానివలోఁ క్రిఁ గహింపఁ బాత్రమై
నట్టిమహానుభావుఁ డని ♦ కైనఁ గొఱంత యొకింత యుండునే. 141

వ. మఱియు భూరిశవస్సమదత్తబాహ్లికశకశల్యప్రభృతియోధవరులును నానాదేశా
గతరాజన్యులు నొక్కొక్కఁడ పాండవుల నెల్ల నుక్కడఁగింపఁ జాలుదురు వీ రెల్ల
నాపక్షంబునం దుండి నాతోఁ బాటు సుఖదుఃఖంబుల కై యుద్ధంబు సేయుటయ
కాదు సమిద్ధాగ్నిం బ్రవేశంబునేయును నముద్రంబునం బడిపోవను సంసిద్ధులై
యున్నవారు సారవంతం బైనమాబలం బేకాదశాక్షౌహిణులు నిస్సారం బగువారి
బలం బేడక్షౌహిణులు నిపుడు పూజ్యసామ్రాజ్యం బంతయు నావళంబున నున్నయది
రాజ్యహీను లగుటంజేసి జెక్కలు విరిగినపక్కులపలె బొక్కుచున్న వారు వారిం
జయించుట మాకు దుర్భరంబు గాదు మానేనం గృపహించి క న్నెత్తి చూడ
బ్రహ్మాద్రాదులకుం గానిపని నీచిత్తంబునం భయంబు దక్కు మున్మత్తునిచందంబున
లేనిదాని నెత్తికొని తత్తఱించుచున్నఁ గని వీ రెల్లరు నవ్వుచున్న వారు వారి కేపా
టిపోటరికం బున్న నన్నుఁ బోరం జూతురా కాని బూతికై తమ కేవుర కేనూ
ల్లిచ్చినం జాలుఁ బుచ్చుకొందు మందురే! బేలవై నీ వేల యిట్లు జాలిం బడి
మమ్ము వారిపాలం బడవేయఁ జూచెదవు మేము మాహాత్మ్యంబునంజేసి వారిఁ జంప
నొండెఁ జావనొండె నుండితిమి గాని బెండుపడి వారిపాదంబు లొత్తను బరిచర్య
సేయనుం దలంచియుండ మిది మానిశ్చయం బని మఱియును. 142

ఆ. బూతువోలె వాయుపుత్రునిఁ బొగడిన,వీనిమాటఁ బట్టి ♦ విడి విధంబు
వాఁడు గదకు నేర్చు ♦ వాని కెవ్వరు సోప, రనుచు రిత్త వగ తుఁవయ్యె నీవు. 143

మ. గద నా కెట్టిమహాప్రభావ మగునో ♦ గర్ణో వొకింతేని నీ
వెద శంకించెదు వానిచేయి పయిపై ♦ హెచ్చిల్లు నం దంచు న
య్యది దా నెంతటిదవ్వుమాట తలపోయ న్నాకు లోకంబునం
గదకుం బోలినవానిఁ బల్మి విన మె♦క్కాలంబునఁ భూవరా. 144

మ. బలభద్రుండు గదాప్రవీణుఁ డనుచుం ♦ బ్రఖ్యాతిఁ గాంచె న్మహీ
తలమం దాతనిఁ గొల్చి పొల్చితిని దఁ♦త్పాండిత్యముం గాంచి నా
కలభీముం డొకయింతకైనఁ గొనఁగా ♦ నర్హుండె నే వానికిం
దలఁకం బోవుదు నట్టె యిట్టిఁ డన నై ♦ తళ్కొ త్తి చిత్తంబునన్. 145

మ. చిరకాలప్రియమాద్యకోదరునితోఁ జెప్పెట్ట దీరం గదా
స్మరదాస్కందన మాచరించుట యదిం బొల్పొందుసంకల్పమి
వ్వీరునకు నేటికి సిద్ధిఁ బొందె ననుచుఁ భావించి నంతోషసా
గరమందుం బడి కేలి యాడెదను నిశ్శంఁ బిట్లు వాక్రుచ్చితిఁ. 146

మహాస్రగ్ధర. శతకోటిం బూని వైర్య శతవిధశకల స్నాయుదర్భేంద్రియ ట్లీ
క్షితిపైఁ గూలుఁ గదీయాం చితఘనగదకుఁ జిక్కి భీముండు వానిఁ
హితు లెల్లం గాంచి దుఃఖాహితమతు లయి నా యేపు గూపించి ననున్నుఁ
స్తుతియిం శాఘ్లానుండుఁ నుడివడి వసుఁడాఁ జూవె నీవారి కాజిఁ. 147

తే. భీమసేనుఁడు నాచేత బిట్టు గూల, భీష్మకర్ణాదు లర్జును బిట్టు గూల్తు
రవుర కూల్తురు దోణాను లవలివారి, మాకు విజయుంబు నరతలా పులక మరయ.

మ. విజయుం బెద్దగ నెంచుచుంటివి జగద్విఖ్యాతకీర్తుల్ మహా
భుజ లింద్రాశనికల్పు లంచితకళాపూర్ణుల్ సదీజుండు కుం
భజుఁడుం గర్ణుఁడుఁ దొట్టియోధవరు లభ్యామర్దమం దానరుఁ
నిజశస్త్రాస్త్రమహాగ్ని కింధనముగా నిర్మించు రెంతే వడిఁ. 149

శ. ఎంతకుఁ జాలరు కర్ణుం, డంతటివా డస్మదీయుఁ డై యుండ జయం
బెంతటిపాటి రణంబున, కింతయుఁ జింతింప కుండు మెంతయు దృఢతఁ. 150

వ. అని దుర్యోధనుండు తండ్రికిం దనవారిసామర్థ్యంబు నిరూపించి మఱియు వారి
వర్తనం బెల్లఁ దెలియం దలంచి సంజయుం గాంచి సంజయా యీ పోడిమోహినులం
గ్రహించి మాతో యుద్ధంబు సేయ నెంచినయుధిష్ఠిరుం డివు డెట్లుండెం జెప్ప
చూత మనిన సతం డతని కిట్లనియె 151

సంజయుండు దుర్యోధనునితోఁ గాండవులబలియత్నంబు చెప్పుట.

తే. తమ్ములు సల్వురుఁ హరియుఁ ♦ దాను యుధిష్ఠిరుఁ డెంతయోనియుఁ
సహ్మతితోడ సైన్యములు ♦ సంతతముం దనచుట్టు వాఁ మో
దమ్మునఁ బెండ్లి కేగెడువిధ మ్మలరారఁగఁ బోరి కేగుదే
నమ్మోయిఁ జూడనయ్యె నట ♦ నన్నియు నాయితపెట్టినట్టిదై. 152

చ. తెలువఁగ నెంచి నఁ బిలిచి ♦ ప్రేరిపయిం బొలుపొంది నల్లడఁ
మొలఁగుచు మొర్మునం దనరు ♦ మేఘు మనం దగి సవ్యసాచి నా
వలన వసన్ముఖుం డగుచు ♦ వర్తిలి సంజయ సంగరంబునఁ
గెలు పది మాది నూవె యనె ♦ నేనును నట్ల తలంచితిం జుమీ. 153

తే. అనుడు దుర్యోధనుఁడు కోప ♦ మడఁచికొనుచు
సంజయునిఁ జూచి నీ వెట్టి♦సమయమందుఁ
బొగడుచుండుదువు వారినే ♦ బూతుపగిది
నిన్ను నే మనవచ్చు నో♦యన్న నేఁడు. 154

క. ఐనం గాని మ్మాతని,వూనినరథరథ్యకేతు♦ముఖ్యము లెల్లన్
మానొందుచుండు సెప్పము, సానందము గాఁగ విందు ♦ రండటు ననుడున్. 155

వ. సంజయుం డి ట్లనియె 156

ఉ. చెప్పెద నాలకింపు మిటు ♦ చిత్తము మెత్తనఁ దప్పనీక నీ
వెప్పవు గాని వానిరథ ♦ ముత్తము మా నది విశ్వకర్మ పెం
పుప్పతిలఁ రచించెఁ బురు♦హూతుఁడు తోడ్పడ దానిమీఁద నే
నెప్పఁగ లేను భూమిఁ గల♦చిత్రిము లన్నియు నున్న వారయన్. 157

క. మాయాబలమున భూమసుఁ, డాయరదమునందుఁ డెక్కి ♦ మతిమాత్రంబై
స్థాయత్తేజంబునఁ జ్రక్రాయితమై తనరఁ జేసెఁ ♦ దద్దయుఁ బ్రీతిన్. 158

తే. అమ్మహాహ్నాన్నతకేతనం ♦ బగములందుఁ,దవిలి తప్పించుకొని వచ్చుఁదత్ప్రకాశ
మెందునుం దిర్యగూర్ధ్వము♦లందు నొక్క, యోజనముదాఁకఁబర్వు♦వ్యాజమహిమ.

సీ. హనుమ భీమున కిచ్చి♦నట్టివరంబున,నాపైజయంతిపై ♦ నమరియుండు
నిదమిత్థ మనరాక ♦ యడి శక్రిథనువట్లు, వివిధవర్ణంబుల ♦ వెలుఁగుచుండు
సెల్లకాంతుల నాఁగి ♦ యేగు ధూమముఁబోలె, నటఁ దేజ మ్రతి♦హతము నూవె
యధికరూపంబున ♦ నగపడు నట్లైనఁ, భారవంతము గాక ♦ పరఁగు నద్ది

తే. చిత్రిరథుఁడు ము స్నిచ్చిన♦శ్వేతహయము, లారథంబునఁ బూన్తు ర♦య్యమి నిరర్గ
ళప్రచారము గావించు ♦ లలి దివమున, నంతరిక్షమునఁ ♦ భూమి♦యందు నెందు.

ప. మఱియుం జిత్రరథవత్తశ్వేతహయశతంబున నెద్దియేని హతం బయిన నది వరప్ర
భావంబున సంఖ్యాపూరణం బగుచుండు వీనిం బోలినవీర్యంబు గలిగి దంతవర్ణ
పర్ణితంబు లగునుత్తమాశ్వంబుల భరతవంశోత్తరుఁ డగుధర్మజుండును ఫాల్గునుం
డిచ్చినకల్మాషాంగతి త్తిరిచిత్రోపృష్ఠంబులు వాయువేగంబులును ఋష్యప్రఖ్యంబులు
నగునాజానేయాశ్వంబులు భీమసేనుండును మహేంద్రదత్తంబులును దత్తుల్యంబు
లగుమహాహయంబుల నకులసహదేవులును బలవంతంబులు వేగవంతంబులు నై
పితృరథ్యతుల్యంబు లగుదేవదత్తోత్తమార్వంబుల ద్రౌపదేయసౌభద్రులును దమ
తమరథంబులం బూన్చుకొందు రనిన ధృతరాష్ట్రుండు సంజయా! మనవారితోడం
బోర వచ్చినవారి నందు నేరి నేరిం జూచితి వారివారికొలందు లెట్టివి చెప్ప
మనుటయును. 161

పంజయుఁడు ధృతరాష్ట్రునితోఁ బాండవవీరులతొలుదొలుత నెఱిఁగించుట.

ఆ. సూతుఁ డాంబికేయుఁ ♦ జూచి పాండవులను, జేర వచ్చినట్టి♦వీరవరుల
వేఱు వేఱ నీకు ♦ వివరించి చెప్పెద, నాలకింపు మనుచు ♦ ననియె నిట్లు. 162

ఆ. వృష్ణివల్లభుండు ♦ కృష్ణుండు సర్వలో,కాధినాథుఁ డైన♦వారి యతండు
పాండురాజసుతుల♦పక్షమై రథికుఁ, డైకడంగుచుంట♦నీకఁ దెలియఁ. 163

వ. మతీయు మహారథుం డగుసాత్యకి యొక్కయక్షౌహిణితోడను సత్యజిత్పముఖులగుపదుగురుపుత్రులం గూడి పాంచాలుం డొక్కయక్షౌహిణితోడను, శంఖోత్తరాదితనుజులును సూర్యదత్తమందిరాశ్వపుత్రోగమాద్యనుజులుం గూడిరా విరాటుం డొక్కయక్షౌహిణితోడను, మంత్రిసామంతాదులం గూడి మగధనాథుం డైన సహదేవుండును జేదినాథుం డైనధృష్టకేతుండు నొకొక్కయక్షౌహిణితోడను సోదరులగుకేకయు లేవురు నొక్కయక్షౌహిణితోడను బాండ్యచేకితానముఖ్యులగుభూపతు లెల్లరుం గూడి యొక్కయక్షౌహిణితోడను వచ్చి వారికిం దోడువడి నీవారిం బోర నున్నవా రవధరింపుము. 164

తే. దైవమానుషగాంధర్వ♦దైత్యదాన, వాదినానావిధప్రాహ♦యంత్రణమున
దక్షుఁ డైనధృష్టద్యుమ్నుఁ♦డక్షౌణమును, విడక సేనాముఖంబున♦వెలయు నట్టి వె.

నీ. గురుఁడు ధృష్టద్యుమ్న ♦వరసైన్యపతివంతు, గంగాసుతుండు శి♦ఖండివంతు
శల్యభూనాథుఁ డ♦జాతశత్రునివంతు, కురుకుమారులు పృ♦థుదరునివంతు
రాధేయసైంధవ♦ప్రభృతు లర్జునునంతు, మనుమ లెల్లరు నభి♦మన్యువంతు
కైకేయసాల్వు లా♦కేకయేశులవంతు, హార్దిక్యుఁ డచ్యుతు♦ననుజువంతు

తే. శకుని సహదేవువంతు బా♦హ్లీకుఁడు చేకి
తానువం తులూకుఁడు మాద్రి♦తనయువంతు
మతీయు నేఁ డేని కెదు రయి ♦ మలయు వాఁడు
వానివం తని నిశ్చయ ♦ మైన దచట. 166

మ. మతీయు నేరికి నేయ శక్యంబు గాసియశ్వత్థామను చిరంతనుమఖ్యులగునంశావతారుల నర్జునుండును బ్రాచ్యోదీచ్యదాక్షిణాత్యుల నెల్ల భీమసేనుండును బోరునట్లును భీష్మునితోడఁ బోరుశిఖండికి నిజబలంబులతోడ విరాటుమును ద్రోణునితోడఁ బోరుధృష్టద్యుమ్నునకు బాంచాలబలంబులతోఁ ద్రౌపదేయులును దోడుపడునట్లును నిర్ణయించుకొని వారు నీవారితోడఁ బోరనున్నవా రిఁక నీకును నీకొడుకునకునుం దోఁచినట్లు చేసికొనఁ దగు ననిన నంబికానందనుండును. 167

సీ. సంజయా! వారలసంగరోత్సాహము, వినినంత నెంతయు ♦ వెఱపు గలిగె
భీమునితోడ సంగ్రామంబు పొనఁగిన, దుర్యోధనాదులు ♦ త్రుంగినట్లె
కాలవశమున భూ♦పాలు లెల్లరు గాండి,వాగ్నికి శలభంబు ♦ లగుదురు కదె
వారిచేఁ బాఱెడు♦వారిని మనవారి, వారించి మరలింప ♦ వేరు గలరు
తే. వార లెల్లరు శూరు ల♦వార్యశౌర్య,ధుర్య లతిరథవర్యులు ♦ ధైర్యనిధులు
సూర్యపావక తేజులు ♦ శుద్ధయశులు, యుద్ధదుర్ధర్ష లూర్జితు ♦ లిద్ధమతులు. 168

మ. నీయమరాణ్ణందనుఁ డెల్లవారి కొడయం ♦ డై యిద్ధబుద్ధి రణ
క్రమ మెల్ల నడపించువాఁ డఖి జగ♦త్ప్రఖ్యాతశౌర్యోజ్జ్వల
భ్రీమణుల్ భీమధనంజయుల్ భటు లటే ♦ తై?లోక్యనాథుం డజ
స్రము రక్షించుచు నుండువాఁడయిఁ ద♦జ్జన్యంబు సామాన్యమే. 169

వ. మఱియు నకుల సహదేవ ధృష్టద్యుమ్న సాత్యకి విరాటోత్తమౌజ యుధా
మన్యు శిఖండి చ్ఛత్రదేవోత్తర కాశిరాజ చేదిరాజ బభ్రు ప్రభద్రక ప్రముఖవీరలో
కం బెల్ల వారికిం బోరునం బాసట యైన వారి నాఖండలుండుం గన్నెత్తి
చూడఁ జాలం డాలంబు పోల దని నే నెంత మొత్తుకొనినను నీబాలిశుండు వినఁ
డెట్లు చత్తు నని నెత్తిఁ గొట్టుకొనుచున్నతండ్రిం గని కొడు కిట్లనియె. 170

సంజయునిమాటలకు జడియుతండ్రిని దుర్యోధనుఁ డుపశమింపఁ జేయుట.

ఉ. వారును మేము నొక్కఁ డగు♦వంశమునం దుదయించినార మీ
ధారణి నొక్కఁ డేశికుని♦దగ్గఱ విద్యల నేర్చినార మా
చారవిహారకర్మ మొక♦చక్కన యుండును మాకు వారికిఁ
గారణ మేమి వారలక ♦ కల్లు జయం బని నిశ్చయింపఁగన్. 171

ఉ. వాదిని వారిఁ బూసికొని ♦ సచ్చినవారిని నీవు వీరునుఁ
వారక నన్నుతించెదరు ♦ వాసి నెనంగుచు నున్నమమ్ము మా
వారిని మాట కైన నొక♦వారమునుం దలపోయ నెంచ రే
కారణ మన్న నౌ నసరు ♦ కా దన రేమన నేతు మిమ్మిఁకన్. 172

మత్తకోకిలము. ద్రోణభీష్ములు కర్ణశల్యులు ♦ ధూర్జటిప్రియుఁ డైనమా
ద్రోణపుత్రుఁడు సోమదత్తుఁడు ♦ దోర్బలత్పురుమిత్రుఁడున్
క్షోణినాథులు నాకుఁ గా ననిఁ ♦ గొంచెమేనియుఁ గొంక రా
స్థాణుఁ డైనను వారి మాఱొక్కఁడ ♦ జాలఁ డన్నను బోలెడున్. 173

క. నన్నుం గైకొని విజయము, సన్నుచు నున్నట్టియోధు ♦ లెందఱొ గలు రా
సన్నుతమూర్తుల ననిమిన, గన్నెత్తి కనంగ నైన ♦ గలరే వారల్. 174

* జవ్యంబు = యుద్ధము.

మ. కొలఁదుల్ సెప్పకొనంగ నేమిటికి నాఁకుం జాలువాఁ డొక్కఁడుం
గలఁడే మూఁడుజగంబులం దలుక రాఁగాఁ గాలదండంబుతోఁ
దులఁదూఁగం గలపెన్గదా భుజములం దుం బూని నే నొక్కఁడన్
గలఁగింపం గలఁ బొందురాజసుతవర్గంబు న్నఖాగంబునన్. 175

వ. అని వీరంబులు వలుకుచున్నంతఁ గారవేశ్వరుండు గావల్లణిం గాంచి యి ట్లనియెం.

మ. ప్రలపించుచు వినుచుంటి కాదె వెడఁగై ♦ పాల్మాలి నావుత్కృ డి
ట్లలుకం గన్నెఱ సేయు ధర్మసుతు నభ్యామర్దమం దేరికిం
గెలువఁ రా దని ద్రోణభీష్మ్ములన నీఁకించిజ్జఁ డే గెల్తు నే
గెలుతుం బొ మ్మను నేటిమాట లొకమా♦డిక్ నీటిమూటల్ సుమీ. 177

వ. అది యట్లుండె మాచుచుండునగ్నిపై నాజ్ఞాబు వ్రాయున ట్లందు నెవ్వారు
వారిఁ బ్రేరేచి పోరునకుం బురికొల్పుచుందురో వినుం గాని చెప్ప మనిన
సంజయుండు. 178

సంజయుఁడు ధృతరాష్ట్రునితో ధృష్టద్యుమ్ననిపనంబులు చెప్పుట.

చ. †ఒకఁ డని చెప్ప నేమిటి క♦యో ధృతరాష్ట్రకుఁడ యెల్లవారు నం
దకలుషకీర్తి పార్షతుఁ డ♦హంకృతి మీఱఁ బృథాతినూజుచెం
తకుఁ జని నేను వేలవలె ♦ దద్బలసాగర మూఁగి ధార్తరా
ష్ట్రకులఁ దిమింగిలం బలఁతి♦జంతువులం బలె మ్రింగివై చెదఁ. 179

తే. యుద్ధ మొనరింప నెంచు మో♦యిద్ధచరిత, సాధ్వసం బింతయేనియు ♦ సంభవింప
దనుచు నండీపనము సే సు ♦ ననుదినంబు, ద్రుపదపుత్రుఁడు పాండుపు♦త్రులను జేరి.

సీ. అని పల్కు-భావతో ♦ ననియె ధర్మసుతుండు, నీ వెంత కైనను ♦ నిలుతు చాలి
నీవీర్య మెఱుఁగుదు ♦ నేను క్షాత్రంబున, నుండి శత్రుల నెల్ల ♦ నుక్కఁడంతు
భార మంతయు నీవ ♦ ఘోరసంగ్రామంబు, గలుగ నున్నది నీవు ♦ ఘనభుజుఁడవు
నీయట్టిపోటుమా♦నిసి మాకుఁ గలిగినఁ, బృథ్వి జయం బెంత♦పెద్ద చెపుమ

తే. యుద్ధమునఁ గాలుద్రవ్వెడు ♦ యోధు లెవరొ
నెటిగొనినవార లెవ్వరో ♦ వెఱచి పఱచు
వార లెవ్వరొ శరణన్న♦వార లెవరొ
తెలిసి నీవు క్రమంబున ♦ మెలఁగు మయ్యొ. 181

† పార్షతుఁడు = ధృష్టద్యుమ్నుఁడు.

వ. అని పలికి నంత ధృష్టద్యుమ్నుండు నన్నుం గని సంజయా! నీవు భీష్మింబుగం
జని భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ ధృతరాష్ట్ర దుర్యోధన భూరిశ్రవ శ్శల్య దుశ్శాసన
కర్ణ వికర్ణ జయద్రథ సౌబలాదులు వినుచున్న సమయంబున. 182

చ. చెలిమిని గోరి ధర్మసుతుఁ జెంగటికిం జనుదెంచి వేఁడుచుఁ
బెలయఁగ వారిరాజ్య మిడి ♦ వేయువిధంబుల విన్నవించి మీ
రిలఁ గృతకృత్యులై మనుఁడు ♦ పృథ్వీసురేశ్వరులార! కానిచో
గలుగును మీ కకాలమృతి ♦ కల్గినమాట వచించితిం జుఁడీ. 183

క. నరుఁ డెంతలేఁడు వానికి, సురలీ డనరాదు శత్రు♦శోభితహస్తుం
డరవాయిఁ గొనఁడు మిమ్మెల్లర మార్కొని నెంతుఁ ద్రుంచు♦లఘుమార్గముగ. 184

వ. అని చెప్ప మనియె నని చెప్పిన విని ధృతరాష్ట్రుండు గావల్గణీ! గాండీవివర్మిక
మంబు నే నెఱుంగుదు నతండు పిన్నటినాఁటనుండియు బ్రహ్మచర్య్యవ్రతపరాయ
ణుఁడై క్షత్రబీజంబునం బేజరిల్లుచున్న వాఁడు నాకొడు కెత్త చెప్పినను శాంతి
వహింప కంతరంగంబున సంగరంబ కోరుచున్న వాఁ డేమి నేయుదు నని దుర్యో
ధనుదిక్కు మొగంబై యిట్లనియె. 185

తే. అన్న నామాట విని మఱ్ఱి ♦ మనికిఁ గాక, లోక మెంచదు దాసని ♦ శీకర మని
నీకు నీవారి కరపాలి ♦ నేల చాలు, నొనఁగునూ పాండవులకు యు♦ద్ధోచితముగ.

చ. ఎఱుఁగవు మోహపాశమున ♦ నెంతయు బద్ధుఁడ వౌట యుద్ధమున్
నెఱవుదు నందు వందున న♦నేకము లైనవిపత్పరంపరల్
వఱలును దానిఁ గారవకు♦లంబున నెవ్వరు నియ్యకోలుగా
దొఱయగు పాండుపుత్రకుల♦తోడిసమాగమ మొప్ప నెప్పుడున్. 187

మ. అని కే సొల్లను బాహ్లికుండు లెఁకఁడున్ ♦ హార్దిక్యుఁడున్ దూఱెడున్
మనగాంగేయుఁడు నియ్యకోఁడు గురుఁడున్ ♦ మన్నింప డీసంజయుం
డును గేరున్ గురుపుత్రుఁ డొప్పఁడు కృపుం♦డున్ మే లనం బాఁతలుం
డును జా ల్చా లనఁ బెద్దలెల్లరును నిఁ♦న్నున్ నన్నుఁ గా దం ద్రయో. 188

క. ఇందఱు కా దనుదానికి, నొందంబున నియ్యకొన్న ♦ డెప్పర మా నో
నందన నీకొఱగామికిఁ, దుందుఁడుకులు కర్ణశకుని♦దుశ్శాసనులే. 189

వ. అనిన దుర్యోధనుండు తండ్రిం గని గర్వించుచు 190

దుర్యోధనుఁడు తండ్రిం గర్వించి పలుకుట.

మ. *గురుపై భీష్మునిపై గురూద్భవునిపై ♦ గుర్వాద్యుపై కృత్తపై
బురుమిత్రాఖ్యునిపై కలాధిపునిపై ♦ భూరిశ్రవోబాహ్లికే

---

* గుర్వాద్యుఁడు = మొదటిగురువు, కృత్తుఁడు;

శ్వరకాంభోజజయాదిభూపతులపైఁ ♦ బైకొనినీవారిపై
భరముం బెట్టి దురంబు సేయుఁగఁ దలంపఁ లేదు నే నిమ్మొయిఁ. 191

నీ. వినుమయ్య తండ్రి నే♦నును గర్ణుఁడును దున్న,నేనుండు నివుసు దీఁక్షీతుల మరయ
రణయజ్ఞమును బూన♦ర్వఁగఁ బూనినారము, యమరాట్టునకును న♦మర్పణముగ
నందు యుధిష్ఠిరుఁ ♦ డనుపశువును బట్టి, వేలుతు మరదంబు ♦ వేది యగును
గత్తి స్రువంబును ♦ గడ సుక్కు కవచంబు, వరసదన్యంబును ♦ శరము దర్భ

లే, యానముఖము చాతుర్హోత్రి ♦ మధికయశేము
విమలతరహవిస్సును నయి ♦ వెలయ మీరు
నెల్ల నువదర్శకులు గాఁగ ♦ నేము రాజ్య
సౌఖ్య మందఁ గలము స్వర్గ♦సౌఖ్యమట్లు. 192

ఆ. పాండవులను మేమొ ♦ పాండవులే మమ్మొ, భండనమున గెలువ ♦ నుండినార
మంతె కాక వాఁడి ♦ యగుసూదిమొనమోపు,నంత యైన వారి ♦ కవని నీను. 193

వ. అనిన ధృతరాష్ట్రుండు కొలువు వెల్లం గలయ మొగంబు త్రిప్పుచు. 194

శా. ఈదుర్యోధనునిం ద్యజించితిని నే ♦ నీమందునిం బొందుమీ
రీదేహంబులతోడ నుండ రని లో ♦ నెంతేని చింతించెదఁ
మీఁదుం గింపును జూడఁ డావిజయుఁ డూ♦ర్మిఁ లేర్లు వ్యాఘ్యుంబు నా
మీదఁగుం గలఁగించి కొంచు ఘనులఁ ♦ గే లెంచ కీఁక్షించుచుఁ. 195

చ. నరుఁకుఁ దోడు నూపుచు ర♦ణాజునఁ గృష్ణసహోదరుం డిలఁ
విరళము లేనిమార్గమున ♦ విత్తులఁ జల్లెడుకాఁపు యోలె మేల్
శరములఁ జల్లి కౌరవబ♦లంబుఁ జలంబున నిగ్రహించెడిఁ
నిరత మనార్యధర్మమున ♦ నిల్చెడుభార్యను భర్తయుం బలెఁ. 196

చ. అనిమొన శత్రుసైన్యములయం దయి భీముఁడు భీమవిక్రముం
డనితరసాధ్య మైనగద ♦ హస్తయుగంబునఁ దాల్చి పెల్చునఁ
గొనకొని మొత్తినఁ ధరణిఁ ♦ గూలెమునేన్గులు భిన్నకుంభముల్
దునిఁగిన దంతముల్ గలిగి ♦ తోఁచెడు నెత్తురుఁగొండలో యనఁ. 197

వ. అంత దుర్యోధను నంబోధించుచు. 198

చ. వినవివు డేమి సేయుదును ♦ భీముఁడు భీమపరాక్రముండు ని
న్నునిమొనఁ దాఁకి నీదగుమ♦హాబల మంతయుఁ జిందు వంసు గా
నొనరుచుచున్నయప్పుడు మ♦హోగ్రదవానల మంచు నాతనిఁ
గనుఁగొని భీతిఁ గొన్నపుడు ♦ గాని స్మరింతువ యేమొ నానుడుల్. 199

క. భీమగదాహతంబున, భూమిం బడునపుడు భయము ♦ పుట్టినయపుడుఁ
నామాటఁ దెలిసి నంధికిఁ, గా మతి గావింతు వీపు ♦ కావింప వయోఁ. 200

వ. అని కొడుకుం గీడసి పలికి కా నున్నది కా కుండదు కా ని మ్మని గాంధారీవల్లభుండు గావల్గణిం గని యి ట్లనియెఁ. 201

తే. ఈ వుపప్లావ్యపురమున ♦ కేగినపుడు, ఫాల్గునుం డన్నమాటలు ♦ పట్టి వింటి
నవుసు శ్రీకృష్ణుఁ డే మనె♦నవియు వినఁగఁ,దలఁతు నేసమయము వానిఁ♦గలసికొంటి.

సంజయుఁడు ధృతరాష్ట్రునితో శ్రీకృష్ణునివలనంబులు చెప్పుట.

వ. అని యడిగిన నంజయుం డి ట్లనియె నయ్యా! నే నందు ముందు మాధవుమందిరంబు నకుం జని నారాక యెఱిఁగించి వుచ్చి యభిమన్యుప్రభృతికుమారుల కైనం జేర రానిశుద్ధాంతంబుఁ జేర నరిగి యట సత్యాద్రౌపదు లిరువురునుం బరిసరంబునఁ బరిచరించుచుండ దివ్యాంబరాభరణభూషితులును బందనరూషితులు నగునరనారాయణులు నానావిధచిరత్నరత్నచిత్రింబును గనకమయంబు నగునేకోన్నతవిశాలాసనంబున నాసీనులై సరసనల్లాపంబులం దేలుచున్నఁ గని మోడ్పుఁగేలు ఫాలంబునం గీలించి వినమ్రుండనై యుంటి నప్పుడు నరుండు నారాయణునిపాదంబులు తనతొడలపై నిడికొని యున్న వాఁడు గావున నూర్ధ్వకేశావిలసితంబులును శుభలక్షణలక్షితంబులు నగునిజచరణంబులకు శరణం బగుస్వర్ణపీఠంబు నాకై పాదంబులం దోసివుచ్చిన దాని సత్యాద్రౌపదులు దెచ్చి యిచ్చినఁ గరతలంబున స్పృశించుచు భూతలంబునం గూరుచుండి నీలవర్ణులుం దరుణవయస్కులు నగుననిమ్మహామహులం జూచునప్పుడు నాకు హర్షంబును భయోత్కర్షంబుమం బుట్టిన నే నంతరంగంబున.

కం. మందాత్ముండు సుయోధనుండు గొని భీష్మద్రోణకర్ణాదులఁ
సందేహింపక విష్ణుభిష్ణసము లై ♦ సారందుసీకృష్ణులఁ
ద్రుందింపం గల నంచు నెంచుచు ననిఁ ♦ మారోఁగ నుంకించెడుఁ
డెందంబందుఁ బతంగ మగ్నిశిఖ లై ♦ డింకంగఁ బడ్డట్లుగఁ. 204

తే. ఇమ్మహామహు లిర్వురు ♦ నెమ్మి మీఱి, ధర్మజానిమాననముఁ బట్టి ♦ తన్నిదేశ
మాచరింపఁగ నుండి రం♦చనఁగ నతఁడు, సిద్ధసంకల్పుఁ డగు ననఁ ♦ జెల్లుఁ గాదె.

వ. అని తలంచుచుంటి నంత వా రన్నపానంబుల న న్నాదరించినఁ గృతాంజలినై నేను నాపోయినకార్యంబు విన్నవించి కౌరవుల కేనందేశంబు చెప్పివుచ్చెద రని యడిగిన విని ధనంజయుండు ధనుర్గుణకీర్ణాంకం బగునిజపాణితలంబునం జక్రపాణిపాదతలం బంటి నన్నచేసినం జన్నగళయనుండు లేచి కూరుచుండి నన్నుఁ జూచి

సీవు పోయి కౌరవుల కెల్ల నానమస్కారాశీర్వచనాలింగనంబు లెఱింగించి విదవ
భీష్మద్రోణాదులు వినుచుండ ధృతరాష్ట్రునితో నిట్లను మని కొన్నిపలుకులు
పలికె నవి. 206

శా. లోకమునకు నాహ్లాదము, సీకురుజాతికిని ఖేద ♦ మొనఁగించుచు శి
ష్టాకారములు మృదుపూర్వము, లై కనఁబడి దారుణంబు ♦ లట్లగు నవలఁ. 207

వ. చెప్పెద నాకర్ణింపుము. 208

ఉ. జన్ముము లాచరించి ద్విజ♦జాతికి దక్షిణ లిచ్చి వేనవే
లున్నకొలందిఁ బ్రాత మగు♦నుర్విజనాళికిఁ బెట్టి చుట్టలఁ
మన్నన చేసి యాశ్రితుల ♦ మన్ని మనోరథసిద్ధి గా సుభా
భ్యున్నతి దారపుత్రులను ♦ బొంది భజింపుఁడు మీరు కౌరవుల్. 209

శా. ఎడ నేయ వలవ దింతటి,తడవునఁ గము భయము మీకుఁ ♦ దారసిలఁగ నై
నడినెత్తి బడఁగ నుండెను, వడి వడి మూరాజు జయము ♦ వడయుఁ దలంచెఁ.

మ. అపు డాదోర్విదికొప్ప వట్టి నభలో ♦ నాదుష్టుఁ డీడ్వంగ నే
డుపుతోడం బసునాఁడు గోడి చెడి తోఁడ్తో దూరమం దున్నన
న్నుపసర్పించుచు దేవదేవ దయ న ♦ న్నోపుంగదే యంచు మొ
ట్టి పచారించె ఋణంబు వోలె నది తీ♦ఱ్ఱా రాని దయ్యెం జుమీ. 211

మత్తకోకిలము. ఇట్టినే ఋణ మీఁగ సారథి♦కృత్యమున్ బొనరించుచుఁ
బట్టు నై తనపజ్ఞ నుండ న♦పార తేజముతోడఁ జూ
పట్టి గాండివ మూని పార్థుఁడు ♦ భండనం బొనరించుచోఁ
జట్టువల్ తెగఁగొట్టుబెట్టియుఁ ♦ జాలఁ డాతని మార్కొనఁ. 212

సీ. ఇమ్మహిం బ్రాహ్మణు♦గ్మమ్మున నెత్తెడు,వాఁడు జగము నేర్చు♦వాసివాఁడు
తిగిదివంబుఁగం దుండి ♦ దేవశ్రేష్ఠ బడఁద్రొబ్బ, నోపువాఁ డుండిన ♦ నుండుఁ గాక
మాకవ్వడిం బోర ♦ మార్కొనఁ గలవాఁడు, దేవదానవులలోఁ ♦ దెలియుఁ బడఁడు
గోగ్రహంబుననాఁ డొ♦కొండ చేసినచేత, యిది నిదర్శనము మీ ♦ కగునుఁ గాదె

తే, బలము వీర్యము తేజము ♦ చలము శీఘ్రు
తయును హస్తలాఘవశౌర్య♦ధైర్యములును
బార్థునకుఁ గాక వేనికిఁ ♦ బడయ రావు
వీనితోఁ బగ వజ్రికి ♦ నైనఁ దగదు. 213

వ. అని హృషీకేశుండు గుడాకేశునుల్లంబు పల్లవింపం బలికె నంత నగ్గుడాకేశుండునుం బలికె నవియెల్లం జెప్పియుంటి నని చెప్పినం బ్రజ్ఞాచక్షుండు వారికిం దమవారికిం గలబలాబలంబు లారయ నెంచియు నంతలోనఁ దనలో వారిబలంబు దైవబలం బనియు వీరిబలంబు మానుషబలం బనియు నిశ్చయించి కొడుకుం గాంచి యిట్లనియె.

ధృతరాష్ట్రుఁడు తనకొడుకుం బతిమాటలు.

తే. తండ్రి నామాట వినుకొయ్య♦తనము మాని, నాకు నీచింతయే రోగ♦మై కనఁబడు
సర్వభూతంబులుం గన్న♦జనులపట్లఁ, బ్రేముడించుట సహజమై ♦ వెలయుఁ గాదె.

క. యమవాయ్వింద్రాశ్వులు వా,రథులు పార్థులకుఁ దండ్రు♦లట్టిరి తలఁపన్
సమయములఁ బొల్చి వారల, కమసినఁడెవ్వరము లుడుఁప ♦ నగుదురు వింటే. 216

క. ఉపకర్తల కెన్నం బ్ర,త్యుపకారముఁ జేయ నెంతు ♦ రుత్తము లవనిన్
గృపసేయు ఖాండవాశేనుఁ, డెవు డవ్వారలకు వరము ♦ లిచ్చుచు నిచ్చన్. 217

క. ఈపగిది దివ్యశక్తుల, దీపించెడుపాండుసుతులు ♦ దివిజులతో రా
నోపుదురే భీష్మాదులు, నీపెనఁకువలందు ♦ వారి కేటికి మాటల్. 218

క. ఆడియాన పడకు మర్జును,కడ నెదురుగ నిల్వఁబోరఁ ♦ గలమానిసి యొ
క్కఁడు మనలో నుండఁ డో,కొడుకా నామాట వినుము ♦ కొలఁదు లెఱుఁగుచుఁ.

సీ. ఱాతుల కెత్తరా ♦ దాతనిచాపంబు, పొదు లక్షయంబు లై ♦ పొదలుచుండుఁ
బడగపై వానర♦ప్రవరుండు దీపించు, నవ్రతిహతగతం ♦ బరద మెందు
నేమినిర్ఘోషంబు ♦ నిభృతగర్జానిభం, బళినిపాతసదృశ్ ♦ మతనినంకు
బ్రహ్మశీర్షంబులు ♦ పాశుపతంబులు, బాణముల్ సారథి ♦ వాసుదేవుఁ

తే. డతఁడు కార్తవీర్యునియట్టు ♦ లంతలోన, రెండుచేతుల నేనూఱు♦కాండములను
విసరఁ గలఁ డొక్కఁ డరి శ్రేతు♦విసరములకు, నతనిఁ గన్నెత్తి చూచుట♦కైన గాదు.

వ. మధ్యస్థులై నభీష్మద్రోణకృపాశ్వత్థామసుద్రరాజాదు లర్జునుం గెలుచుట యసాధ్యం బనుచున్న వారింతయు నెఱింగి నేను గౌరవజాతికిం గానికాలం బయ్యెనో యని నితాంతంబుఁ జింతించుచు నహోరాత్రంబు లాహారనిద్రలు లేక డెందంబునం గుందుచున్న వాఁడం గావునఁ గులరక్షణోపాయంబు చింతించుచుం గాంతేయులతో శాంతి గావించుకొని సుఖు బుండు మనిన నత్యంతక్రోధపూర్ణమానమానసుండై దుర్యోధనుండు తండ్రి కిట్లనియె. 221

దుర్యోధనుండు తండ్రితోఁ దనబలపరాక్రమంబులు చెప్పుట.

శా. దేవ ల్లజ్జసపక్షపాతు లగుచున్ ♦ దీపింపఁగాఁ జేసి మ
మ్మీశ్వేశం బగవట్టి యుండు రనరా ♦ డెల్లవ్వు విద్వేషరా

గావేళంబులు లేమి దేవతలు నా ♦ నై రంచు వ్యాసాదు లె
న్నోవారంబులు సెప్పి రందున భయం ♦ బొందంగ నీ కొప్పనే. 222

క. ఆవేల్పులె రక్షకులై, కావఁగఁ నున్నట్టిరేని ♦ కానలయం ద
ట్లావార లిడుమ గుడువం,గా వలయునె దీని కింత ♦ గావలయు నఁటే. 223

వ. నీ వంతరంగంబునం జింత దక్కి యుండు మొక్కవేళ మోహావేశంబునంజేసి పాండ
వులకుం దోడ్పడ వచ్చిరేని వారికి దేవత్వంబు సిద్ధింపదు దేవత్వంబు సిద్ధింపనిదేవ
తలరక్షణంబు నిరర్థకం బాకర్ణింపుము నాకు దేవతలకుం గలతేజంబు గలదు నే నభి
మంత్రించి వుచ్చితినేని లోకంబు లేర్చుకార్చిచ్చు చల్లార్చుటకును బెల్లగిల్లుభూతలం
బెల్ల నిలువరించుటకును బ్రేలి చీలిక లగుపర్వతం బెప్పటి యొప్పించుటకును బ్రపం
చవినాశహేతుభూతంబు లైనపాషాణవర్షంబును జండూవాతంబును వారించుటకును
జలంబులు ఘనీభవింపఁ జేసి దానిపై రథవాస్తిపత్తిరగాదుల నడిపించుటకును
నాకు సామర్థ్యంబు గల్గుదు నేను సేనాసమేతుండనై పోయినచోట నాకుఁ గావల
యునన్ని వావురంబు లుచ్చన్నంబు లగుచుండు మంత్రరక్షణంబునంజేసి నాపాలించు
దేశంబునం గలభూతంబులకు దుష్టసత్వబాధ దోలంగుఁ బర్జన్యుండు కాల
వర్షముం గురియుఁ బ్రజలీతిబాధం బాసి ధర్మనిష్ఠులై సుఖంతురు సేవదానవుల
కేన ప్రవర్తకుండ దేవాసురయక్షరాక్షసగరుడగంధర్వకిన్నరకింపురుషాదులు నింద్రా
గ్నియమవరుణవాయుపరిముఖు లేకమయ్యెదను నాకుఁ బగఱ యగువారినిం గావఁ
జాలరు నే నెట్లు తలంతు నట్ల కాకుండునది కల్లమాట నాది సత్యవాక్యంబ యసామా
న్యంబగునామహత్వంబునకు లోకమే సాక్షియై యుండు నాయంత నే నింత చెప్పకో
నుట యొప్ప దైనను నీచింత వాపుట కిట్లు సామర్థ్యకథనంబు గావించితి నింక
నైన నే నింతవాఁడ నని నీ వెఱింగి డెందంబునఁ గొందలం బందకుము పాండవపక్ష
పాతు లైనపాంచాలమత్స్యకేకయాదులతోడ వానుదేవసాత్యకిపరిభృతుల నే
నొక్కఁడఁ గెలుతు వారిసైన్యంబు లెల్ల దైన్యంబు నొంది సాగరంబున ప్రవంతుల
చందంబున నాలోనం బడి యడంగు నిది యంతయు నీ వింతలోన విని సంత
సింతువు విద్యావీర్యతేజఃప్రజ్ఞాయోగంబున నా కీలోకంబున నెవ్వండు నోపఁ జాలండు
గాంగేయకుంభసంభవశారద్వతశల్యశలాదు లెఱింగినశస్త్రవిద్య లెల్ల నేను నెఱుం
గుదు నని పలుకుచున్న సమయంబున నాంబికేయుండు సంజయుం జూచి యిట్లు
త్తువు లగుపాండవేయులప్రయత్నం బంతయు నవిస్తరంబుగం జెప్ప మనునంత
రాధేయుండు లేచి గాంధారేయునకుం బ్రియంబుగా నెల్లరు విన నిట్లనియె. 224

మ. భృగురాముండిడె మున్ను బ్రహ్మమయమై ♦ పెల్లొందునస్త్రంబు వో
వగ దానిన్ విడవన్ శపించె ననియో♦వ్వారుం బ్రలాపింతు ర
ట్లగునే కిన్కకు లోక మేర్పఁగలవాఁ ♦ డమ్మాని నాప్రార్థనన్
దగి నాశాస్త్రణంబు నిల్పె మరలన్ ♦ దాత్పర్య మొప్పారఁగన్. 225

మ.* కల దస్త్రం బది నాకుఁ దేజము నెనం♦గం జాలి నే నమ్మహా
త్ముల కారుణ్యకటాక్షవీక్షణమునం ♦ దోరంబు భారంబు నా
తలపైఁ గైకొని భీష్మముఖ్యు లినునెం♦ద్దం గూరుచుండన్ మహా
బలమొప్పం జని పార్థులం జిదిమెదన్ ♦ బాంచాలమూర్ఖ్యాదులన్. 226

వ. అని పలికెడువాని నదల్చి భీష్ముం డి ట్లనియె. 227

—●●◆ భీష్ముండు దంభములు పలుకఁగర్జునుని దూలనాడుట. ◆●●—

క. నోటికి వచ్చినయ ట్లిటు, లేటికిఁ బ్రేలెదవు నిన్ను ♦ నెఱుఁగరె లోకుల్
పోటరివి కాలగతిఁ నీ, పా టందఁగ నుంటి వకట ♦ పరికింపంగన్. 228

ఉ. పాండవులం జయింతు ననిఁ ♦ పల్కెఁ దెఱుంగ వొకింతయేనియున్
భండనమందు నీ వయినఁ ♦ బంధువు నాఁ దలపోసి నిన్ను నీ
కుండిన సైన్యముఁ జెదరి ♦ యొండొకమేరకుఁ బాఱ నీ కొగిన్
బిండిగఁ జేసి పుచ్చెదరు ♦ వీరులు వారలు కాఱు లేటికిన్. 229

తరళము. తలఁప వైతివి నీవు ఖాండవ♦దాహ మాదిగ నొడ్లకుం
దలము గానిపనుల్ పొనర్చెను ♦ దర్ప మేర్పడఁ బార్థుఁ డీ
కొలఁది మీఱినకూఁత లొప్పనె ♦ కూళ నీ కిటు కూడ దీ
చలము వూనితివేని నేనలఁ ♦ జంపుకొందువు చత్తువున్. 230

ఉ. త్రిదశవిభుండు నా కిడియెఁ ♦ దీవ్రతరం బగుశక్తి దానిచేఁ
ద్రిదశుల నైన వేల్మిఁ దిని ♦ ద్రెంచెద నంచుఁ దలంతువేని చె
ప్పెద వినుమద్ది మాధవుఁడు ♦ పేమిమి నేసినచుట్టువాలునన్
ఖచరుపలై విశీర్ణ మయి ♦ చింది రజం బయి భస్మమై చెడున్. 231

తే. కలదు నస్త్రముఖం బగు♦ఘనశరంబు, పుష్పమాల్యాదులం దానిఁ ♦ బూజ సేయు
చుంటి వది పార్థబాణాగ్ని ♦ యంటికొనిన, నీ ఱగుచు నాశనం బగు ♦ నిన్నుఁ గూఁడి. 232

వ. మఱియు దుష్టశిక్షకుండు శిష్టరక్షకుండు నగువుండరీకాక్షుండు పాండవులపక్షంబై
రక్షించుచుండుఁ గావున· నట నీయాట లేమియుం బాటికి రావు పో మ్మని ధృతరా
ష్ట్రుఁడెనఁ గాంచి యి ట్లనియె. 233

---

* ఇనుఁడు = రాజు, ధృతరాష్ట్రుఁడు.

తే. వింటె ధృతరాష్ట్ర రాధేయు♦విధము దిట్టులుండె నదియాన విదుమువో♦రొప్ప దెవుడు
పొందు జ్ఞాతులకు స్మేలు ♦ పొనఁగఁ జేయు, నాశ చేటున కగు విను ♦ మవధరించి.
వ. అంత భాష్మికుం డి ట్లనియె. 235
చ. అమరనదీసుతుండు గురుఁ ♦ డావిదురుండును సంజయుండునుఁ
గ్రమ మిది యుంచుఁ జెప్పినను ♦ గైకొన నేరవు కారవేంద్ర కఁ
బ్రియమసిసాటసారి యన♦పాయపథం బిది యన్న దానియం
దమరనియట్లు నీచరిత ♦ మంతయు వింతగ నయ్యె నయ్యయో. 236
వ. అనిన విని వైచిత్రవీర్యుండు దుర్యోధనుం జీరి. 237
మ. గురుడుం భీష్ముఁడు భాష్మికుండుఁ గృపుఁడుఁ ♦ గుర్వన్వయాన్వయస్థితిఁ
బరిరక్షింపఁగఁ గోరి నీకుఁ దగఁ జె♦ప్ప న్వచ్చి రమ్మాటలం
బరికింపం దగు వీరు నల్వురును నీ♦పట్లం గుమారప్రియం
బరయం జేసిరి నేను వేఁడితిని మే ♦ లందంగ నూహింపుమా. 238
ఆ. పోరు వలదు ధర్మ♦వుత్తుని రావించి, రాజ్యభాగ మిచ్చి ♦ పూజ్యుఁడ వయి
సతులు సుతులు హితులు♦శేతనసహోదరులును,గలసి మెలసి మెలఁగ♦నెలమి గొనుము.
ఆ. కర్ణుఁ డొకఁడు నీకుఁ ♦ గలఁ డని గర్వింతు, కాని వాఁడు చేఁత♦గానివాఁడు
నాఁడు విరటువీట ♦ నరుఁ డొక్కఁ♦డుఁడ నిన్నుఁ,గసరి కొట్ట లేఁడె ♦ కర్ణుఁ డచట.
వ. అని యెల్లరు విన నాడి రాధేయుదిక్కు మొగంబై. 241
తే. ఓయి రాధేయ విందువ♦టోయి నాటి
నరుఁడు గాఁ డని యెఱుఁగు మా♦మురహరుండు
నెగల నిలువఁగ భీముఁడు ♦ దగిలి నడుప
వచ్చు గార్చిచ్చు నా వాని ♦ వశమె చెనక. 242
ఉ. నే నని యొమ్ముఁ గొట్టుకొని ♦ నీవు నిసుంగుతెఱం గెనంగఁగాఁ
గానని వాఁడవై కలనఁ ♦ గవ్వడిక్రొవ్వడఁగించి నాంచెదఁ
నానుడి నమ్ము మం చనెదు ♦ నాతనయుం డిది నమ్మి పోరికిం
బూనెను నీదుమూలమునఁ ♦ బోకడ గల్గెడుఁ గారవాళికిఁ. 243
వ. అనినం గానీనుండు గినిసి మొగంబు బిగించి పలుకుచు గాంగేయు నుద్దేశించి
యెల్లరు విన ని ట్లనియె. 244

—♦—♦— కర్ణుండు భీష్మునిపైఁ గలహించి యస్త్రసన్యాసంబు చేయుట. —♦—♦—

ఆ. వానుదేవుఁ డట్టి♦వాఁడయే నవుఁ గాక, న న్నెఱుంగ లేక ♦ నదిసుతుండు
నొవ్వ నాడె నిట్లు ♦ నోటికి వచ్చిన, పిల్లలవారినుడికి ♦ నేల పుట్ట.

క. ననుఁ దూలనాడినందులకు నదీనూనుండు ఫలముఁ ♦ గుడిచెదుఁ గా కే
ననిలోన నితం డగుదనఁ,కను నేఁ గా కస్త్ర మందుఁ ♦ గ్రక్కొన కుందున్. 246

ఆ. ఇతఁడు వడిన వెనుక ♦ నే ననియెన నయి, కత్తి వట్టినపుడు ♦ గాదె నన్ను
నాపరాక్రమంబు ♦ నాలాపు బీరంబు, నెల్లరాజులోక ♦ మెఱుఁగుఁ గాక. 247

వ. అన పలికి యులుక గదిరినవదనంబు దోఁప నతం డాసభాభవనంబునం దుండనోపక
కోపించుచు లేచి యస్త్రంబు విడిచి నిజభవనంబునకుం బోయె నంత శాంతను
వుండు నవ్వుచు దుర్యోధనుం జూచి యి ట్లనియె. 248

ఉ.*బొంక నెఱుంగఁ డెన్నఁడును ♦ ముఁ దనచేసినబాస వాసి వో
నంకిలి నొంద డిందఱకు ♦ నైనఘనుం డిటు వోయె నక్కటా
యిం,కిట నస్మదాదులకు ♦ నేర్పడ యెవ్వఁడు కవ్వడిన్ వడిన్
గొంకక కాఁకువాఁ డెవఁడు ♦ కోఁతలు గోసెదువాఁ డెవం డూరిలోన్. 249

క. వ్యూహములు పన్ని శత్రు,వ్యూహమ్ములఁ బగుల నేయ ♦ నుండెను భీముం
డాహవమున బదుకుట నం,దేహం బని యిట్లు వన్నెఁ ♦ దెలియఁగ నిహిహీ. 250

ఆ. పరశురామమూర్తి ♦ గురునిఁగాఁ గొని మోన,వుచ్చి యస్త్రములను ♦ బొందినపుడె
వీనిమహిమ యడఁగె ♦ వీత యయ్యె విలువిద్య, వీనిలెక్క- యేమి ♦ వినుము వత్స. 251

క.‡వీ సీబాహ్లికముఖ్యులు, భూనాథులు చూచుచుండ ♦ భూరిబలమునన్
బూని జయించెద రిపులన్, నో నేయుచు వేలకొలఁది ♦ నుగ్గులు వాఱన్. 252

వ. అని పలుకుచున్నగాంగేయున కల్పబుద్ధి యగుగాంధారేయుండు. 253

శా. వారు న్మేమఁ బరాక్రమంబున వయఃపర్యాప్తశస్త్రాస్త్రంబులన్
సారూప్యంబును బొంది మర్త్యజని కై ♦ సంతుష్టి నుండంగ నీ
వీరీతిన్ మనుఁ బెట్టి వారి గెలువన్ ♦ యేవేళ వర్ణింతు వో
కారా యేమి యెఱింగి యిట్లు పలుకన్ ♦ హార్షించితో చెప్పవా. 254

వ. అని మఱియును. 255

శా. నిన్నుం ద్రోణుని బాహ్లికుం గృపు నెద ♦ న్నే నమ్మి యుద్ధ మ్మొన
ర్ప న్నర్హించుట లేదు చెప్పెద వినం ♦ బాటింపు మీకర్ణునిన్
నన్నుం దమ్మునిఁ దున్నసేనుఁ దలఁపన్ ♦ వచ్చుం గదే నీకు మే
మెన్నఁ వారల నొంప నంటి మని యూ♦హింపం దగు న్నీ కిదన్. 256

---

* కోఁతలుకోయు=డంబములు పలుకు అనుట కిట్లు గోదావరీమండలమున వాడుదురు.

‡ నుగ్గు=చూర్ణము, ఖండము.

తే. కాంచుచుండుము నీ వనిఁ ♦ గలుగఁ నందు
వాసుదేవునితోఁ బంచ♦పాండవులు మృ
గము లుఱులఁ బడినట్లు మా♦కరములఁ బడి
క్రొత్తఁదురు కారు నేనలు ♦ క్రొత్తనంత. 257

వ. మే మిట్లు పాండవుల భండనంబునం గెలిచి బహువిధాధ్వరంబులు భూరిదక్షి
ణంబులు గా నొనర్చి దేవభూదేవతర్పణంబు గావించి సుఖంచుచుందు మీవ చూచు
చుందు వనిన విదురుండు వారించి గాంధారీవిభుం గాంచి యి ట్లనియె. 258

విదురుండు ధృతరాష్ట్రునకుఁ గొన్ని నీతులు బోధించుట.

తే. సర్వనిశ్చయము లెఱింగి ♦నవమలమతు, లైనపెద్దలు తా రిట్టి♦యవసరమున
శ్రేయ మిచ్చెదు రౌఁగిట్లు ♦ చెప్పి రేను, దానిఁ జెప్పెద వినుమ♦ధానముగను.

సీ. దమము సనాతన♦ధర్మము ద్విజునకు, నది తపోదానక్ష♦మాదుల నగు
దమము తేజముఁ బవి♦త్రతయును గలిగించు, దమికి నుత్తమగతుల్ ♦ దవిలి యుండుఁ
గ్రీవ్యాదగణములఁ ♦ గాంచినట్లులు దాంతుఁ, గని సర్వభూతముల్ ♦ గడగడ మను
దమి గానివానిని ♦ దండింప క్షత్రియ,జాతి జన్మించె నీ♦భూతలమున

తే, క్షమయు ధృతియు నహింసయు ♦ సమత సత్య
మార్జనంబు నింద్రియనిగ్ర♦హంబు మార్ద
వం బనంరంభ ము నచాప♦లంబు హ్రీయు
దమము నిల్చుటకును సాధ♦నములు తలఁప. 260

వ. కామక్రోధలోభదర్పమన్యునిద్రావికత్థనమూనేర్ష్యాశోకాదులు దాంతు లగువారిం
దవులఁబోవు వారి కకాటిల్య మశౌర్యము పరిశుద్ధము ననుమూఁడుముఖ్యలక్ష
ణంబులు. 261

క. అతిస్నిగ్ధ మాని కామము,గతిఁ బడక సముద్రమట్లు ♦ గంభీరుండై
సతతసువృత్తసుశీలము, లతికొనఁ వాఁడు దాంతుఁ ♦ డనఁబడు నధిపా. 262

వ. ఆతండు భూతంబులవలనఁ దనకును దనవలన భూతంబులకును భయంబు లేనిచం
దంబునం బ్రవర్తిల్లుచు సర్వభూతహితుండును బరిణతప్రజ్ఞావిభవుండును నిత్యత్ర
వ్తుండు నై పెద్ద లాచరించినమార్గంబు వట్టి మెలంగుచు జితేంద్రియుండును విజ్ఞాన
ఖనియు నై ప్రసన్నాత్ముండు నై యాత్మానాత్మవిచారంబునం గాలంబు గడప
నీదుచు నిందు నందు సుఖంచుచుం దుదకు నిర్వాణంబు నొందు రాజేంద్రా
నీనంతానం చింతయు శాంతి లేక జ్ఞాతులతోడఁ బోరితంబు పెట్టుకొనియె జ్ఞాతివైరం
బెవ్వడుం జేయ నొప్ప దీయర్థంబు తేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము.

తే. ము న్నొకభోయ పక్షులకుఁ ♦ బోలు యొకానొకాననంబునం
బన్ని వలం దొలంగి యొక ♦ పట్టున నుండఁగ రెండుపక్షు లా
పన్నవదానిలోనఁ బడి ♦ పాశముతోఁ బయి కేగి పాఱుచుఁ
గన్నులఁ గాంచి పెంటఁబడి ♦ కాల్కొలఁదిం జనె వాఁడు క్రిందుగన్. 264

వ. ఇట్లు చనం జన నొక్కచో నొక్కయాశ్రమంబునఁ గృతాహ్నికుం డగునొక్క మహర్షి వానిం జూచి యి ట్లనియె. 265

ఆ. ఏకనమునఁ బొఱుఁగనవి పత్త్రులు నీవు, నేల నడచువాఁడ ♦ వేల యిట్లు
బేల వగుదువయ్య ♦ జాలియు నాశ్చర్య, మొదవుచుండె నాదు♦హృదయమందు.

వ. అనిన నాశాకునికుం డివి నాపన్నివలం గొనిపోవుచున్న పెట నైనం దానిఁ బాఱి వైచి పోకుండునో యని వెంబడించితి ననిన కడచి పోవం బోవ నవియుం గొంత వడికిఁ దమలోఁ దాము కలహించి వలతోడం గ్రిందఁ బడి పోరుచున్నం దటియ వచ్చి వాఁ డారెంటినిం బట్టి గిట్టించి వలం బెట్టుకొని పోయె నిట్లు దాయాదు లొక ళ్లొకళ్లు పోరు పెట్టుకొనినఁ బరులకుం బట్టుపడుదురు గావున జ్ఞాతివైరం బెప్పు డును జొప్పడనేర దడియాన యెప్పటికిఁ ముప్పు దెచ్చు నాకర్ణింపుము. 267

చ. నరవర యొక్కకొండ కొక♦నాఁ డొకకార్యముమీఁద నేగి నే
బరిసరమందు నున్నతఱిఁ ♦ బజ్జ నొకానొక పెందటంబునం
బరఁగెడుజున్నుఁ జూచి వెను ♦ వచ్చెదు బోయలు దాని నానినఁ
జరయును రోగముం దృషయుఁ ♦ జావును లే దని వించుఁ గించుఁ లై. 268

వ. సిద్ధర్షిగణసేవితం బైనయగ్గంధమాదనంబునందలి విమలసరోవరంబునఁ గుంభసమ్మి తంబై సర్వగణసేవితంబై కుబేరదయితం బయి మర్త్యుల కమర్త్యత్వంబు నంధుల కనంధత్వంబు నొనంగెడునట్టి. 269

తే. జంటికై మీఁది కెగిరి య♦వ్వెంటన చఱి
నుఱుకఁ బడి చచ్చి రక్కొ నీ♦మొఱుఁగుఁగొడుకు
తలయుఁ దోఁకయుఁ దెలియని♦తులువలవలఁ
జిక్కి పార్థుల ద్వేషించెఁ ♦ జే పెఱుఁగక. 270

వ. కావున నీవు నీవారికిం గీడు రాకుండఁ బాండవులం దెచ్చి నీలోనం బెట్టుకొనుటయె కర్జం బని మఱియును. 271

ఆ. సవ్యసాచి యనఁగ ♦ సామాన్యుఁడే నీదు,పుత్త్రుఁ డతనితోడఁ ♦ బోరు పెట్టు
కొనియె జీవితాశ ♦ కొండ యొక్కఁడు గార,వ్వులకుఁ గాన సంధి ♦ కెలమిఁ గొనుము.

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు దుర్యోధనునకు నెండియును. 278

ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునకు హితముఁ జెప్పుట.

సీ. ఉత్పథంబునఁ బోవ ♦ నూహింపకుము నాదు,నుడికారమునుఁ బట్టి ♦ నడచుకొనుము
కుంతీసుతులతేజ ♦ మంతయును హరింప, నెంతువు నీచేత ♦ నింత గాదు
ధర్మజుఁడు పరమ♦ధర్మాత్ముఁ డాతని, గెలుచుట యమరాట్టు ♦ గెలుచునట్టు
భీమపరాక్రములే ♦ భీమార్జునులు వారి,తోఁ బోరు మృత్యువు♦తోడిపోరు

తే, సకులుఁడు సహదేవుఁడును సా♦త్యకియుఁ బార్ష
తుఁడును దక్కఁ–నుం గలుగుయోధులును వజ్ర
సదృశసారులు వారితో ♦ సమరమందు
నెదురఁ జాలినవాఁ డిందుఁ ♦ బొదలఁ డకట. 274

క. త్రైలోక్యాధారుం డై,పోలింపఁగ నైనవాసిఁ ♦ బురుషోత్తమునిం
జాలి యెదుర్కొ–నుయోధుం, డేలోకమునందు నైన ♦ నెనఁగునొ చెపుమా. 275

తే. అతనికిం చారపుత్రకు ♦ లాత్మభాంధవులను జ్ఞాతులు జగతియుఁ ♦ దలఁప నొక్క–
యెత్తు నరుఁ డొక్క–రుం డొక్క–♦యెత్తు గాన,వాని కేడ్డడ నై యుండు♦వాఁడతఁడు.

వ. వానుదేవాభిరక్షితు లగుపాండవేయుల జయించుట భూమండలంబునం దెవ్వరికిని దరంబు గామి నిక్క–ంబ నీ వీలోఁ బ్రమాలినబుద్ధిం బరిత్యజించి కార్యాలోచనపరుం డవై నీమేలుఁ గోరుగాంగేయ కుంభసంభవ బాహ్లీక కృప విదుర వికర్ణ సంజయా దులమాట పాటించి పాండవులతో సంధిఁ గావించుకొని కులంబు రక్షించుకొను మని బోధించి ధృతరాష్ట్రుండు వెండియు సంజయుఁడైన మొగంబు వెట్టి నూతనం దనా వానుదేవుండు చెప్పినవెనుక సవ్యసాచి మతీయుం జెప్పె నంటి వమ్మాటలు విన వలతుం జెప్ప వినిన నతం డతని కిట్లనియె. 277

తే. వినుము ధృతరాష్ట్ర కృష్ణుని ♦ వెనుక నరుఁడు, నన్నుఁ గని నిండుకొలువున ♦ నున్నయట్టి
రాజు లెల్లరు విన ధార్త♦రాష్ట్రతోడఁ, గట్టకడపటిమాట గా ♦ నిట్టు లనుము. 278

శా. మారాజేందునిఁ బిల్చి గారవమునన్ ♦ మారాజ్య మీతున్న నే
గ్రూరాజి రథనూరుతోద్ధతమహా♦టోపానలజ్వాలల
ఘోరేష్వానవరక్షవంబునను లో♦కు ల్మెచ్చ శార్దూలియం
బై రాజిల్లఁగ వేల్చివుత్తు ధృతరా♦ష్ట్రా తోర్మదభ్రాతృకున్. 279

క. ఇది తప్ప దనుచుఁ జెప్పము, నదమునవా రెల్ల వినఁగ ♦ సంజయ యనుచున్
బొదలించి పుచ్చె నే నా,నదయాత్ముల కెఱిఁగి యంతఁ ♦ జనుదెంతు నిటన్. 280

వ. అని చెప్పిన దుర్యోధనుం డామాట లాదరింపక పెడచెవిం బెట్టి నం దున్న వా రందఱు నేమియుం బలుక కూరకుండి కొండొకవడికి లేచి నిజనివానంబులకుం

బోయి రంతఁ బుత్రవశానుగుం డగుధృతరాష్ట్రుండు నిజపుత్రవిజయుం బపేక్షించుచు నుభయబలతారతమ్యం బరయం గోరి జనరహితం బైనభాంతరంబున సంజయుం జీరి యి ట్లనియె. 281

తే. మనబలంబును భీష్మనం♦దనులబలము, నీవెఱుంగుదు వెది సార♦మెది యసార
మెవరు గెలుతురు పో రైన♦నెవ్వ రోడు,దురు వచింపుము నీమది♦నరసి యరసి. 282

వ. అనిన సంజయుం డి ట్లనియె. 283

సంజయుండు ధృతరాష్ట్రునితో నుభయబలతారతమ్యంబు నిరూపించుట.

ఉ. నీకు ననూయ మెం డగుట♦ నే నిపు డే మన నేమి తోఁచి నీ
వాతుల వెచ్చనైనగతి♦ వచ్చునొ నొచ్చునె చిత్త మందునఁ
బాతకు నెంచ నిట్టితజీ♦వాతకు నెంచెదఁ బెద్ద లున్నచోఁ
గాఁక వహింప కీనుడికిఁ♦ గర్జ మెఱుంగుట నిట్లు చెప్పెదఁ. 284

తే. నీజనకుఁ డైనవ్యాసుని♦ నీనెలంత,యైనగాంధారి రావింపు♦ మయ్యె వారు
నిపుణులును నిశ్చయజ్ఞులు♦ నీతివిదులు, వారలసమక్షమునఁ జెప్ప♦ వలతు దాని. 285

వ. అప్పుడు నీవు నాపై ననూయపడినను నిశ్చయజ్ఞు లగువారు వారింపఁ గలవార లనిన నతం డొఁగాత మని విదురుం బుచ్చి గాంధారీపారాశర్యుల రావించి ధృతరాష్ట్రుండు తనసమక్షంబున నైనవానిం బరమభక్తి నారాధించె నంత సమ్యానివర్యుండు వానిచిత్తవృత్తు లెఱింగినవాఁ డగుటంజేసి సంజయుం బ్రసన్నదృష్టి నవలోకించి యి ట్లనియె. 286

శా. *యాథాతథ్యముగా నెఱుంగుదువు నీ♦ వావాసుదేవార్జున
పోథప్రాభవవైభవోన్నతభుజా♦భూరిప్రభావోచ్చల
ద్ధాథాధిక్యము నచ్చఁ జెప్ప మిదమి♦త్థం బంచు నిద్ధారణీ
నాథుం డెంచి వినిశ్చయాత్ముఁ డగుచుఁ♦ వర్తించు నద్వర్తనిఁ. 287

వ. అనినం బ్రసాదం బని సంజయుం డాంబికేయునిదిక్కు మొగంబై. 288

మ. గరిమఁ దుష్టుల రాచి శిష్టులను వేఁడ్కఁ గాచి రక్షించుచుఁ
ధరణీమండలమందు ధర్మమును నం♦స్థాపింపఁగాఁ బూని యు
న్నరనారాయణు లర్జునాచ్యుతు లనఁ♦ జన్మించి రవ్వారితో
సరిపోవం దగువాఁడు లేఁ డఖిలభూ♦చక్రంబునఁ భూవరా. 289

అ. వాసుదేవుఁడును♦వాలు మాయాబలం,బునను సూక్ష్మరూప♦మునఁ జెలంగి
పోరునంచుఁ బాండు♦పుత్రులశస్త్రాస్త్ర,ములను బొందియుండుఁ♦ దెలియకుండు.

* వర్తని=వర్తన.

క. అనిఁ బార్థుల గెలిపించెద, ననియుండినవాఁడు కృష్ణుఁ ♦ డంతటఁ బానై
వినువారి గెలువ నెనటం, గను గలిగినవాని కైనఁ ♦ గాదు తలంపన్. 291

తరళము. కురుమహీశ్వర! సారెసారెకుఁ ♦ గోరుచుందు కొలందు లం
తర మెఱుంగఁ దలంతు వెంతయు ♦ దానిఁ జెప్పెద వి న్మొగిన్
నరకళేంబరచైద్యముఖ్యుల ♦ నామమాత్రమె శేషమై
ధరణి నిల్వఁగఁ జేసె నాతఁడు ♦ తన్మహాత్వ మలంతియే. 292

శ్రీకృష్ణావభాషాభిధానము.

వ. అమ్మహానుభావునిమాహాత్మ్యం బెట్టి దంటివేని, 293

క. అతఁడు తలంచినమాత్రిక, ఖీతియును నాకసము దెసలు ♦ నీ ళ్లగ్గియు నం
తత మాత్మవశంబున నిల్చు లెఱుంగునఁ జేయుఁ గలఁడు ♦ చోద్య మెనంగన్. 294

క. ఒక్కయెడ సర్వలోకము, లొక్కయెడన్ వాసుదేవుఁ ♦ డుండినయైనన్
దక్కువ యగు లోకంబులు, మిక్కిలి యగు నతఁడు సార♦మేదురుఁ డగుచున్. 295

క. *ముజ్జగము లొక్కఁ డైనను, సజ్జనసేవితుని గెలువఁ ♦ జాలవు హరిఁ దా
నుజ్జగొని కినియ నయ్యువి, మజ్జాశీ భన్మ మగుచు ♦ మాఱు నరేంద్రా. 296

తే. సత్యధర్మార్జవంబు లే♦చక్రి నుండు, నుండు నాచక్రి వానుదే♦వుండు విడక
వానుదేవుఁ డుండినచక్రి ♦ వఱలుచుండు, జయ మని వచింతు రార్యులు♦జనవరేణ్య. 297

క. శిష్టులఁ బాండవులఁ గొని, దుష్టుల నీసుతుల నెల్లఁ ♦ ద్రుంగింపఁగ లో
నిష్టపడి వారిచే సమ, రేష్టిం గావింప నుండె ♦ నిట్లు మహేశా. 298

తే. ఆత్మయోగమునఁజేసి ♦ యమ్మహాత్ముఁడు, లోలఁ ద్రిప్పుచు నుండు నీ♦కాలచక్ర
లోకచక్రంబుల నతండె ♦ లోఁ దలంప, నఖిలమున కీశ్వరుఁడు నిక్క♦ మరయ మధిప. 299

క. నశ్వేశ్వరుఁ డయ్యుఁ మఱి, సర్వాత్మకుఁ డయ్యు నతఁడు ♦ నతతము లీలన్
నిర్వచనము సేయంబడు, నుర్విం గర్మము లొనర్చు♦చుండెడువాఁడై. 300

వ. వానిచే నెల్లజగంబు వంచింపంబడు వానిమాయ నెవ్వరికి నెఱుఁగఁ దరంబు గా
దనిన ధృతరాష్ట్రుండు సంజయా! సర్వలోకమహేశ్వరుం డగునమ్మాధవు నీ వె
ట్లెఱింగితి వే నె ట్లెఱుంగఁ జాల నైతిం జెప్పు మనిన నతండు వెండియు. 301

తే. నిద్యయు నవిద్య యును నెండు♦వెలయుచుండు, విద్య గలవాఁ డెఱుంగును♦విద్య లేని
వాఁ డెఱుంగఁడు నే విద్య♦వలన వాని, నెఱుఁగఁ గలిగితి నెఱుఁగలే ♦ వీ వవిద్య. 302

తే. అనుడు ధృతరాష్ట్రుఁ డిట్లను ♦ నయ్య భక్తియోగమునఁజేసియే కద ♦ యోగివర్యు
వాని నెఱిఁగితి నీ వట్టి♦దాని నాకు, నెఱుఁగఁ జెప్పుము నా నతం ♦ డిట్టు లనియె. 303

---

* ఉజ్జగొని=ఊపిందిః

తే. మాయఁ దవులక నే నధర్మములపొంతఁ, బోక భక్తియోగంబును ♦ బొంది శుద్ధ
భావమునఁజేసి శాస్త్రంబు♦వలన విద్య♦వలనఁ దెలియంగఁ గలిగితి ♦ వానుదేవు.304

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు కొడుకుం జేరఁ జేరి తండ్రి! మన కీనంజయుండు వర
మాప్తుం డితండు జెప్పినచొప్పున నప్పుండరీకాక్షు నాశ్రయించి నిరామయుండవగు
మనిన నతండు తండ్రి కిట్లనియె. 305

శ్రీకృష్ణుఁ! శాశ్వతుఁడని ధృతరాష్ట్రుఁడు కొడుకునకు బోధించుట.

మ. భగవంతుం డగుదేవకీతనయుఁ డీ♦భక్తుండు వాక్రుచ్చిన
ట్లగుఁ గా కాశ్వతుఁడీయుఁ డైన నగుఁగా ♦ కాతండు భీభత్సునిం
దగఁ బ్రేమించెనువాఁడు మావలనఁ గ్రోధంబుం బ్రదర్శించువాఁ
డగుటఁ ధారణి తల్లక్రిం దయిన నే ♦ నై యాశ్వతుఁడం జూడుమా. 306

గీ. అనుచుఁ దెంపరి యై యిట్లు ♦ లనిన నుదరి,పడి విచిత్రవీర్యసుతుండు ♦ పత్నిఁ బిలిచి
దేవి! నీవైన నభూర్ఖునిఁ ♦ జేర్చు మనుడు, నామె యిట్లని బోధించె ♦ నాత్మజునకు.

ఉ. కాదుర తండ్రి! యిట్టిగొఱ♦గాములకుం గడకట్టి యుండుటల్
నీదుగురూ త్తముల్ తెలుపు♦నీతులు నీచెవి సోఁకనిమ్ము నీ
వాదటపోవు మొండ్లసిరి ♦ కాన యొనర్పకుఁ బెల్లచుట్టలుఁ
బోఁ దుద మమ్ము బాసి లెగి♦పోకుము భీమమహాగదాహతిఁ. 308

తే. కిన్నకడు పౌటఁ జెప్పితి ♦ నన్ను నీకు, నన్ను నీతండ్రి శోకము♦నం బడల్ప
డంగఁ జేయుట పాడిగా ♦ దంగదలకుఁ, గాక నామాట విని శాంతిఁ ♦ గైకొను మెద.

వ. అనంతరంబ కృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రున కిట్లనియె. 310

ఉ. నంజయు నందుఁ బుచ్చి తది ♦ చక్కనిమార్గ మితం డెఱుంగుఁ గృ
ష్ణుం జని నిన్నుఁ జెప్పటను ♦ జూవె యతండు నినుం దయామతిఁ
రంజిలి నీకుఁ గూర్చఁగ ని♦రంతరముం దలపోయుచుండుఁ గా
నం జగ మెన్న వానిచర♦ణంబులకుఁ శరణంబు వేఁడుమా. 311

వ. అని మతియుం గామమోహితు లగువారు స్వధనంబునం బ్రతుష్టి నొందక క్రోధ
లోభాదిమహాఘోరపాశసంబద్ధులై యంధులచందంబున దెలియం జాలక జననమర
ణాదిరూపంబై ఘోరం బైనసంసృతిప్రవాహంబునం బడి పారంబుఁ గానక క్లేశం
బులం బొందుచుండు రీ పట్లు గాక పరాత్పరుం డగునవ్వాసుదేవు నాశ్రయించి
విగతక్లేశుండవై ముక్తుండవై యుండు మని సాత్యవతేయుం డుపదేశించిన నాంబికే
యుండు ప్రసాదం బని నూతనూతిదిక్కు మొగంబై నాకు వానుదేవుం బొంది
సుఖం బుదుమార్గంబు నెఱింగింపు మనిన నతం డిట్లనియె. 312

నీ. అపరిశుద్ధాత్ముండు ♦ సుపరిశుద్ధుండైన,పరమాత్మ నెఱుఁగలేఁ ♦ డరయ నెవ్వఁడు
నింద్రియనిగ్రహా♦మే చిత్తశుద్ధికిఁ, గాని యుపాయంబు ♦ గలుగ దొక్కఁడు
నరయఁ గామత్యాగ ♦ మప్రమాద మహింస,యును జ్ఞానమునకు సా♦ధనము లగును
జ్ఞానంబునంజేసి ♦ జనుఁడు జితేంద్రియుం, డై వడయును వాసు♦దేవుకరుణ
తే,*నక్షములు గెల్చినట్టివా ♦ రతనిఁ బొంది, రక్షముల గెల్వనట్టివా ♦ రతనిఁ బొంద
లేక దుర్గతులం బొంది ♦ రోకురుక్షీ,తీశ విజితేంద్రియుఁడ వయి ♦ యీవు మనుము.

క.§నావ్రుఁడు ధృతరాష్ట్రుం డా,గావల్గణిఁ జూచి నాకుఁ ♦ గలరూపముతో
నావాసుదేవునామము, లేవిధమున నైనయదియు ♦ నెఱిఁగింపు మిటన్ 314

సంజయుఁడు భగవన్నామ నిర్వచనము చేయుట.

వ.! అనిన సంజయుండు వెండియు నతండు సర్వభూతంబుల వసించుటంజేసి వాసుదేవుం డనియు సర్వవ్యాపకుం డగుటంజేసి విష్ణుం డనియు మహాధ్యానయోగలభ్యుం డగుటంజేసి మాధవుం డనియు సర్వతత్త్వమయుండై మధునంహారంబు గావించు టంజేసి మధుసూదనుం డనియు భూవాచకం బైనకృషిశబ్దంబునకును నిర్వృతివా చకం బైననకారంబునకును సంయోగకారణంబునంజేసి కృష్ణుం డనియుఁ బుండరీ కంబు పరంధామం బందఱయుం డగుటంజేసి పుండరీకాక్షుం డనియు దుర్జనులఁ బీడించుటంజేసి జనార్దనుం డనియు సత్వగుణసంస్థితుం డగుటంజేసి సాత్వతుం డనియు నార్షభం బన శ్రైష్ఠ్యము దానంజేసి ఋషభుఁ డనియు జనింపమిం జేసి యజుం డనియు దమప్రకాశంబుఁజేసి దామోదరుం డనియు హర్షనుఖైశ్వర్యంబు లంజేసి ఋషీకేశుం డనియు భావువుల రోదసీకుహరంబు భరించుటఁ జేసి మహాభావుం డనియు నొకప్పఁడేని క్రిందికి ఋయంబు లేనివాఁ డగుటంజేసి యధో క్షజుం డనియు నారము లయనంబుగ నుండుటంజేసి నారాయణుం డనియు జగం బుల నిండి వానికి శరణం బగుటంజేసి పురుషోత్తముం డనియు సర్వమయుం డగు టంజేసి సర్వుం డనియు సత్యంబునం దానును దనయందు సత్యంబు నుండుటంజేసి సత్యుం డనియు జయశీలుం డగుటంజేసి విష్ణుం డనియు నంతంబు లేనివాఁ డగుటంజేసి యనంతుం డనియు గోవేదనంబునంజేసి గోవిందుం డనియుఁ బ్రసిద్ధిం గాంచె నట్టి మహానుభావుం డైనవాసుదేవుండు వాకిని వీకిని నంధిం గావింప నిట వచ్చువాఁడ.

యిట వాని సేవించి నీవు కృతార్థుండవగు మనిన ధృతరాష్ట్రుం డత్యంతభక్తితా త్పర్యంబున నిట్లనియె. 315

---

* అక్షము = ఇంద్రియము. § గావల్గణి = సంజయుఁడు; ! ఈవ్యుత్పత్తులు వెక్కువిధములుగా గ్రంథములందు నిర్వచింపఁబడి యున్నవి.

చ. ఘనుఁ డగువానుదేవుఁ గనఁ ♦ గాంచినవా రెవు డెంతపుణ్యముం
బూనరిచినట్టిజన్మమును ♦ బొందినవారలొ వాఁడు నిర్జరే
ద్రునకును వందనీయు లని ♦ తోఁచెడి నోవురుపాగ్రగణ్య నీ
జననము పావనంబు నిను ♦ నన్నుతి సేయఁగఁ జాల రెవ్వరున్. 316

క. ‡భారత్యభిజనళమనుం, గోరి యతం డరుగుదెంచి ♦ కోరిక మీఱఁ
దీరిచి చెప్పినమాటలు, వీరును నే దవినరీతి ♦ వినియెద మిచ్చన్. 317

వ. అని నిధ్యాననిశ్చలచిత్తుండై చేదోయిం దోయిలించుకొని. 318

చ. హరిహరాదివందనీయ చరణాంబుజ నంబుజ నంభవాదిని
ర్జరవరవర్ణినీ తార్ణవి♦శాలగుణాంచితు నంచితప్రభా
పరునిఁ బరాత్పరుం బరమ♦పావననాము హరిం బురాణునిం
బురుషు సహస్రశీర్షు బరి♦పూర్ణు బశేశ్వరు నాశ్రయించెదన్. 319

వ. అని ప్రార్థించుచుండఁ బరాశరాత్మజుం డావిచిత్రవీర్యాత్మజు నామంత్రణంబుఁ జేసి
యంతర్ధానంబు నొందె నంత ధృతరాష్ట్రుండు సంజయసుయోధనుల నంపివిచ్చి
గాంధారీసహితుండై తా నభ్యంతరగృహంబునకుం జనియె నని చెప్పిన విని జనమే
జయుండు సంతుష్టాంతరంగుండై యనంతరకథాక్రమం బానతి మ్మని వైశంపా
యను నడిగినవిధంబున. 320

ఆశ్వాసాంతము.

పృథ్వి. చీమ మొదలుగ బ్రహ్మవఱ కగు♦జీవజాలము తాన యై
భూమి భువనము నాది యయి తగు♦భూతకోటికి మేటి యై
కామితములనుఁ దీర్చ హరిహర♦కంజజాద్యవతారముల్
వేమఁ గయికొని పొల్చు వరమునిఁ ♦ బేరుకొందు మనంబునన్. 321

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమఖార్కవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునం దృతీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

‡ అభిజనము = వంశము.

శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—చతుర్థాశ్వాసము.



దేవదేవుదయకుం
బాదగురుపురుషుండు సకల♦బాధల నీఁగం
గాఁ దగి వివిధైశ్వర్య
ప్రాదుర్భావమున నొప్పుఁ ♦ బండితుఁ డగుచున్. 1

భగవద్యానపర్వము.

వ. అక్ర–థకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సంజయుండు రాయబారంబు
నడపి చనినయనంతరంబ కౌంతేయాగ్రజుండు గదాగజం గాంచి వినుతించి
యిట్లనియె. 2

ధర్మరాజు శ్రీకృష్ణునితోఁ గార్యాలోచనము సేయుట.

శా. ఆపన్నగ్రహుల నుద్ధరించుటకు లేఁ ♦ డన్యుండు నీకన్న మే
మాపన్నగ్రహుల ముద్ధరింపు మిదె సం♦ప్రాప్తించె గాలంబు నీ
ప్రాపుం గైకొని ధార్తరాష్ట్రులనఁ ♦ బా లందఁగా నెంతు మీ
వీపట్లం గొని కార్యభారమును మా ♦ కిం బొప్పఁగాఁ జేయవే. 3

క. యాదవులు వ్రాలెఁ బాండవు, లోదేవాధీశ నీకు ♦ నోమఁగ నగువా
రేఁ దెలుప నేమి యుండెను, నీదే భారంబు గాదె ♦ నిఖలంబునకున్. 4

వ. అనిన భక్తవత్సలుం డయినభగవంతుం డతని కిట్లనియె. 5

క. ఏ నిదె సంసిద్ధుఁడనై, నీనొడివినపనుల నెల్ల ♦ నెఱవేర్పంగాఁ
బూనుకొని యున్నవాఁడన, కానక వచియింపు మెల్లఁ ♦ గలరూపుమెయిన్. 6

వ. అనిన నజాతశత్రుండు రుక్మిణీకళత్రునిదెసఁ గని యిట్లనియె. 7

తే. అంబికేయునిమతము తఁ♦దాత్మభవుల, భావమును సంజయునిమాట♦బడిన నీకుఁ
దేటపడియెఁ గదా వాసు♦దేవ మునకు, నేమి సేయంగఁ దగు నింక ♦ నీవ చెపుమ. 8

క. దూతుఁడు గాకుండినచో, నాతఁడి సంజయుఁడు నన్ను ♦ నన్నందులకుఁ
బ్రేతలమార్గమునందుం, దాతలఁ దండ్రులను జూడఁ ♦ దా దరలఁడొకో. 9

వ. మఱియును. 10

ఉత్సాహము. మాకు రాజ్య మీక శాంతి ♦ మంచి దంచుఁ గించుఁ లై
వాకొనంగఁ బుచ్చి రకట ♦ వారు మేర యింతియుఁ
లేక వృద్ధరాజు ధర్మ♦లేశముఁ మనంబునఁ
జేకొనంగఁ శోఁడు కొడుకు♦చెప్పినట్టివాఁడ యై. 11

మ. ధృతరాష్ట్రుం డెటువంటిదుష్టమతియో ♦ యేఁ జెప్పఁగాఁ జాలఁ గా
ని తదాజ్ఞం గొని మేము కాఱడవిఁ బం♦డ్రెండేండ్లు గూఢవ్రచా
రత నొక్కొఁడును గష్టపాటులకు నై ♦ ప్రార్థించుచుఁ వచ్చి మా
ప్రీతి మా కిమ్మన సీక మిథ్యలఁ బొసం♦గించుం గడుఁ లుబ్ధుఁ డై. 12

క. తనధర్మము పాటింపక, తనయునిపైఁ బెట్టి యెల్లఁ ♦ దద్వ్యసఁ డగుచుఁ
బొనరించు మాకు నప్రియ, మనయము ధృతరాష్ట్రుఁ డేమి ♦ యందును వానిఁ.

తే. కన్నతల్లిని జుట్టాల ♦ నున్నమిత్రకోటిఁ బోషింపఁగా లేక ♦ కూటిపేద
కరణి నిట్లుంటి నే నింత♦కన్న దుఃఖ,తర మయిన దొండు గలుగునే ♦ పరమపురుష.

శా. ఈదుఃఖంబునఁ గాక బంధుమరణం ♦ బే నోర్వఁగా లేక మా
తా దూ ల్చిచ్చినఁ జాలుఁ బుచ్చుకొని మే ♦ మత్యంతహర్షంబునఁ
బోఁ దాత్పర్యము చేసినార మని మీ♦బోంట్లన్నఁగా నంటి నే
నాదుష్టాత్మకుఁ డంతమాత్రయును ♦ జే♦యం జూడఁ డే మందునో. 15

తే. కులజుఁ డగువృద్ధు పరివిత్త♦ములకు లోభ, మొనరిచినయేని తల్లోభ♦మనను బ్రజ్ఞ
చెడును దాఁ హ్రీ యడఁగు హ్రీ♦యడఁగఁ గానేని,ధర్మము నశించు ధ్రువము ♦ధనము వోవు.

ధర్మరాజు దారిద్ర్యదుఃఖ మభివర్ణించుట.

క. ధనహీనుఁ డైనపురుషుఁడు, మని వెతలం గుడుచుచంచె మరణించుచె మే
లసఁ దగు వానిం బీనుఁగుఁ, గనినట్టులు గని జనంబు ♦ కడు రోయు నెడఁ. 17

తే. ధరణి నిప్పచ్చరముకన్న ♦ గురుతర మగు,దుఃఖ మొక్కఁడు గలుగదు ♦ దుష్ట మైన
దాన జీవించెడునవస్థ ♦ మానవునకుఁ, జావునకు మించి వేధించు ♦ నంతతంబు. 18

చ. ధని యగునేని యొడ్డ కిడి ♦ తాఁ దిని సర్వసుఖంబు లొందఁగాఁ
జను ధనహీనుఁ డై బదికి ♦ చచ్చినవాఁ డగువాఁడు గొడ్డుచె

* ట్టనఁబడి పక్షికేని కొఱి ♦ కైనగతిం బడ కొక్కపూఁటకుం
దినుటకు లేక లేకి యయి ♦ దేవురుగొట్టయి వాఁజదేఱెడిఁ. 19

క. ధనమంద ధర్మ మర్థం,బును గామము మఱియు సర్వ♦మును నిల్చు జగం
బున దాని మించుబల మే,జనునకు నెద్దియును లేమి ♦ సత్యం బరయఁ. 20

సీ.‡ లేవడిం గొదఱు ♦ దేవురించుచు నిల, దేళాదేళంబులు ♦ దిరుగుచుండ్రు
దారిద్ర్యమునఁ జేసి ♦ తబ్బిబ్బు నొందుచుఁ, గొందఱు వనులందుఁ ♦ గుందుచుండ్రు
నివ్వచ్చెరంబున ♦ నెంజిలిం బడి కొంద, ఱిమ్మహిఁ వెట్టులై ♦ బమ్మరింతు
రేదశీకంబున ♦ నేదియుం గానక, కొందఱు పగవారిఁ ♦ గొల్వ నుండ్రు

తే, నిస్వులగువారు తా రిట్లు ♦ నెగులు గుములు
నట్టివా రయి బ్రదికి సం♦పూర్ణమాన
ములకుఁ బాత్రము లగుకంటెఁ ♦ దలఁపఁ జావ
పెక్కుమఱుఁగులు శ్రేయమై ♦ పేర్మిఁ గాంచు. 21

తే.† ఎద్దడి మరణమునకంటెఁ ♦ బెద్దది యది,ప్రాణములఁ దీయకయ చంపు ♦ భార మగుచు
సర్వసాధారణం బయి ♦ శాశ్వతి మగు,మరణ మెట్లైన నగు నది ♦ భరము గాదు. 22

ఉ.¶ నిస్వనిదుఃఖ మింత యున ♦ నేర జనార్దన తొంటినుండియుఁ
నిస్వుఁడ నైన నొక్కఁ కరఁణిఁ నమురించుట లైన నాను ముఁ
భాస్వదఖండవై భవము♦నఁ జని నెక్క దరిద్రుఁ డైనచో
నస్వులతోడివాఁ డయిన ♦ నంత మొందినవాఁడె చూడఁగఁ. 23

అ. కాను లేనివాఁడు ♦ గర్వియుఁ జేయుఁడు, వాని కొండుగతులు ♦ వడయరామిఁ
దన్నుఁ దిట్టుకొనును ♦ దనవారిఁ దిట్టును, వేలుపులను దిట్టుఁ ♦ బాలుమాలి. 24

ఉ.§ కాపురుషుండు వాని కొక♦కాచము గల్గమిఁ జేయుఁ గోవముఁ
బాపము వానినిం దెలియఁ ♦ బల్కఁగఁ జాలవు సర్వశాస్త్రములో
కోపి యతండు మోహమున♦కుం దగఁ జేయును గ్రూరకర్మ మా
పాపికి నారకవ్యధలు ♦ పట్టఁగవచ్చు ననంతరంబునఁ. 25

అ. అట్లు గాక కొంత ♦ యగునే బ్రబోధము, దానఁ బ్రాజ్ఞ యగును ♦ దాన శాస్త్ర
మరయు దాన ధర్మ ♦ మాచరించును దాన, స్త్రీ దలిర్చు దాన ♦ నేగు దొనఁగు.

---

* కొఱి = అక్కఱ; లేకి = అప్రయోజకుఁడు, దేవురుగొట్టు = దీనుఁడు, వాఁజదేఱు = శోకయగు.

‡ లేవడి, నిచ్చెర్చరము = దారిద్ర్యము, నెంజిలి = దుఃఖము; నిస్వుఁడు = దరిద్రుఁడు.

† ఎద్దడి = దారిద్ర్యము. ¶ అస్వులు = ప్రాణములు. § పాపము = ఇది యిట సంకీర్ణార్థకము.

క. శ్రీమంతునకుఁ శ్రీ యగు, శ్రీమంతుఁడు పురుషుఁ డనఁగఁ ♦ జెన్నలరారుఁ
భూమి నతండు పరిశ్రాంతుఁడై మహిమఁ ధర్మకార్యము♦ నందై యుండుఁ. 27

ఆ. సిగ్గు లేనివారు స్త్రీపురుషులలోనఁ, బేరు వడయ రెవుడు ♦ వారి కరయ
హీనజాతి కట్టు♦లే లేదు ధర్మాధికార మనిరి తొంటి♦వార లెల్ల. 28

క. దేవతలకు హవ్యము పిత్ర, దేవతలకుఁ గవ్య మొసఁగఁ ♦ దివురుచు ధరణిఁ
దా పెలయుఁ శ్రీమంతుఁడు, భావింపఁగ సుగతి కరుగు♦వాఁడై వింటే. 29

ధర్మరాజు యుద్ధము శ్రేయస్కరము గా దని చింతించుట.

చ. పుడమియు రాజ్యముఁ విడిచి ♦ పొల్లలు వోవఁగ వైభవంబు మే
మడవులఁ జైద్దకాలము మ♦హాక్లేముముం బడి యుండు నెల్ల నీ
వెడఁద నెఱింగియుందు వది ♦ యేటికి మాటికి నీకుఁ జెప్ప ని
ప్పుడు సిరిఁ గోరుచుఁ బలుపఁ ♦ బోఁ దగు నెయ్యది యంచు నెంచెదఁ. 30

క. మారాజ్యము మా కిమ్మని, కోరుట న్యాయంబు కా దొ♦కో తత్క్రియలఁ
దీరి మెలంగెదుమాకుఁ, బోరున వధ మైన మేల ♦ పో తలపోయఁ. 31

ఆ. పోరి శత్రుకూమ ♦ పొంద నెంచక మేము, వారుఁ బొంది పోనఁగి ♦ వసుధ మనుట
మొదటిపట్ల మట్లు ♦ పోనఁగ కుండిన నెట్టి, దైనఁ గాని పోరి ♦ యగున నూవె.
తోటకము. అని మిక్కిలి రౌద్రము ♦ యైనను దా
నిన పూనఁగ నౌ ధర♦ణిం గొన ని
చ్చ నెనర్చినవారి కె♦నంగ దొకం
డని నే వగతుఁ మన♦మం దెవుడుఁ. 33

శా. ఏసంబంధము లేనిశాత్రవులనే ♦ హింసింపఁగా రాదు నా
నే నంజేహము నొందకుండు టెటులో ♦ యీయర్థమం దెల్లరుఁ
మానంబంధులు మానహాయులు గురుల్ ♦ మాజ్ఞాతు లం దున్నవా
రీసంగ్రామము శోభనం బనఁగ నౌ♦నే మాకును న్వారికిఁ. 34

క. క్రూరము క్షత్రియధర్మం, బారయ క్షత్రియుల మగుట ♦ నని నేయుటకే
తీరితిమి లాఁతిధర్మము, వేరికినిం బూనరామి ♦ విహితం బకటా. 35

తే. బిచ్చ మెత్తుట బ్రాహ్మణు♦వృత్తి నర్హంబు వైశ్యునివృత్తి ని♦మ్మ పటసేవ
శూద్రునకు వృత్తి యైనట్లు♦చూడ శత్రువధము క్షత్రియవృత్తి యై♦వఱలె నకట.
ఉ. చేవ లలంతిచేపలను ♦ జెక్కొని మ్రింగెడురీతి భూపతుల్
భూపతులఁ వధించి ధరఁ ♦ బొంపెసలారుట ధర్మ మయ్యె న

యోధ పరికింపఁ బ్రాణముల ♦ నొడ్డి జయాపజయంబు లొందఁగా
నోపెదువృత్తి గర్వ్యమన ♦ నొప్పియుఁ దప్పని దయ్యె నయ్యయో. 37

క. తనచిత్తము వచ్చినగతి, జనుఁ డిల జీవించుటకును ♦ జచ్చుటకును జా
లనివాఁ డగునట్లు సుఖం,బును దుఃఖము దైవఘటనఁ ♦ బొందఁగవచ్చున్. 38

మానిని. ఒక్కఁడు పెక్కుర నుక్కడఁగించెను ♦ నుక్కడఁగించెఁ గొక్కరునిం
బెక్కు రలంతిజనుండును బల్లిదు ♦ బిట్టగలించును బల్లిదుఁడున్
జక్కడఁచున్ రణమందు నలంతిని ♦ నంతసముఁ మతి సాధ్వసముఁ
బెక్కువ తక్కువ లయ్యెడు నెయ్యెడఁ ♦ బ్రీతి నెసఁగవు సంగరముల్. 39

చ. జయము పరాజయంబు ననిఁ ♦ జచ్చినవారికిఁ దుల్యములే పరా
జయమును బొందియుండు టది ♦ చావున కెచ్చనవచ్చునే బోరునఁ
జయ మయినఁ స్వకీయజన♦సంఘవినాశనముం బొసంగుటఁ
జయము పరాజయంబువలెఁ ♦ నంతసముం గలిగింప దింతియుఁ. 40

వ. మఱియును. 41

సీ. దైవంబుచెయ్వున ♦ ధైర్యశాలియు నోడు, గెలుచు హీనుం డైనఁ ♦ గలనువడినఁ
బగఱ నోర్చియును న్న♦పాలుండు లోన ని,ర్వేదంబు నొందుచు ♦ విడిచెనేని
యొక్కరుఁడే వాఁడు ♦ నుక్కు మిగిలి వెన్క, బలవంతుఁడై తన♦వారిఁ దలఁచి
పగఁ దీర్చుకొన వేచి ♦ వచ్చి నిజాన్వయ,శత్రునంహతులను ♦ జక్కుపఱుచు
ఆ, జాతవైరుఁ డైన♦జనుఁ డెల్లకాలంబు, కంటినిండ నిదు ♦ కమువునిండఁ
దిండి లేక లోన ♦ దేవురించుచు నుండు, నిమువఁ డున్నయింట ♦ నిలిచినట్లు. 42

తే. వైర ముడిగించుకొన నెంచు♦వాఁడు శాంతి,నొందు టుత్తమ మట్లుగా♦కున్న శత్రు
మూలవిచ్ఛేద మొనరించు♦టో లలిఁ దన,యనుఁడు వాయుటోగాక వేఱొండు లేదు.

—◆◆◆ ధర్మరాజు కృష్ణునితోఁ దనయభిప్రాయం బెఱిఁగించుట. ◆◆◆—

శా. నాదాయాదుల నెల్లఁ గూల్చ మనముం ♦ గావింతునే వంశవి
చ్ఛేదంబై యెడ రావహిల్లెను సమీ♦చీనంబు గా దద్ది నా
కోదామోదర యెట్లు చూచినను నా♦యుల్లంబునఁ శాంతి గొం
చే దైవారెను నంచుఁ దోఁచు నది యెం♦తే నయ్యెడుం గీర్తికిఁ. 44

ఉ. పోరిత మెల్లభంగులను ♦ బోలదు గావున సంధిసేతకై
కోరుచు వారికిఁ మనము ♦ గూర్చము దానికి నియ్యకొలుగా
వారలు రారయే నవుడు ♦ వారని దయ్యెడుఁ బోరు పోరు గా
కూరకయుంట మే లయిన ♦ నొప్పదు లోకము నన్నుఁ దప్పనుఁ. 45

వ. ఆది యట్టిద కావున. 46

మానిని. కోపముఁ గక్కుచుఁ♦గోఁతలు పైఁ బడఁ♦గ్రోయుచు నాల్కలు గూయుచు లో
నోపని తాపము ♦ నాయ్యనఁ జూపుచు ♦ నుద్ధతి పెంపున ♦ నెండొరువుల్
పాపపుఁదిండికిఁ ♦ బాల్పడి పోరఁగఁ ♦ బాతెడుకుక్కల♦భంగి నిలఁ
గాపురుషుల్ పగఁ ♦ గైకొని పోరఁగఁ ♦ గాలుదు రెంతియుఁ ♦ గార్యమునఁ. 47

ఉ. మాకును బట్ట నున్నగతి ♦ మాధవ యిట్టిద కాఁ దలంచుచుఁ
శోకము నొందుచుందు నెదఁ ♦ జూడఁ బితృవ్రితిమానుఁ డౌట మా
కాకురురాజు మాన్యుఁ డగు ♦ నైన నతండు కుమారవర్యుఁడై
చేకొనఁడయ్యె శాంతిఁ దన♦చిత్తమునం దిఁక నేమి చెప్పఁగఁ. 48

తే. ఏము ధర్మార్థముల కిఁక♦యేని హాని, లేకయుండుట యొట్టులో ♦ యేకరణి మె
లఁగిన నీయర్థకృచ్ఛ్రంబు♦దెగ సుఖంబు, గందుమో చెప్ప నీకన్నఁ♦గలఁడె మాకు. 49

మత్తకోకిలము. ఈ వెఱుంగుదు వెల్లయర్థము ♦ లిట్టిచో నినుఁ గాక నే
నీవనుంధరలోన నెవ్వని♦నేని వేఁడఁగఁ బోదునే
నీవు నిశ్చయతత్త్వవేత్తవు ♦ నీతివిత్పవరుండవుర్వ
జేవకీసుత నీకుఁ బోలిన♦తీరునఁ నడపింపుమా. 50

వ. అనిన శ్రీకృష్ణుఁడు ధర్మరాజున కిట్లనియె. 51

మ. విను మోధర్మజ మీకు వారికిని గా♦వింపంగ సంధిఁ బసం
బునయఁదుం దలపోయువాఁడ నగుటఁ ♦ బో నెంచితిం గారవేం
ద్రునకుం బోల వచింప వా స్తివురికిఁ ♦ దుర్యోధనాధుల్ మదీ
యనయోక్తుల్ విన నెంతుగో యనుచు నా♦స్వాంతంబునఁ దెంచెదఁ. 52

తే. విందురే వారు నామాట ♦ లిందు నందుఁ, గలుగువా రెల్ల మి త్తిఁకిఁ ♦ గాకయుందు
రెలమిఁ గాంచెదు నీజగం ♦ బెల్ల నేను,బుణ్యమునఁ బోవువాఁడ నై ♦పొదలు చుందు.

ఉ. నావుడు ధర్మజుండు యదు♦నందనుఁ గన్గొని యిట్లు పల్కెఁ♦ నో
దేవ భవత్ప్రియాణ మది ♦ యెల్లముగాఁ దగ దందు నెంచెదఁ
గావరుఁ డానుయోధనుఁడు ♦ కానఁడు ని న్నెద నీదుబుద్ధులఁ
బోవఁడు వాని కిష్ట బల♦ముం జలముం గల దెచ్చి యిచ్చటఁ. 54

ఆ. వారిసుమ నీవు ♦ గూరుచుండి ప్రసంగ,ముకకు దిగుట తగని♦పనియ యనుచుఁ
దలఁతు నీకు నిగ్గు ♦ గలిగిన నురరాజ్య,సాఖ్య మైన నొల్ల ♦ సారసాక్ష. 55

వ. అనిన నవ్వాసుదేవుండు వెండియు. 56

శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు ధార్తరాష్ట్రులసుర్మయుం జెఱింగించుట.

ఉ. తూఁటరి యై నయోధనుఁడు ♦ త్రుళ్లుచు నుండెడువాఁడు గాని నా
మాట వినం డెఱుంగుదును ♦ మాదృశు లిట్లని యూరకుండ రా
జేటికి సంధి సేయుటకు ♦ నెంచఁడు మాధవుఁ డంచు నన్ను నో
నాట కుపక్రమించు జగ ♦ మందున నీకును నింద యయ్యెడున్. 57

క. వినఁ గాదు నాప్రయాణము, హిత మని నామాట నిలుతుఁ♦ రే వా రఖిల
క్షితికిని శ్రేయోదాయక,గతి గలుగుఁ గాక నీకు నింద ♦ గా దొం డైనన్. 58

క. మనలోపము లేకుండం, బొనరింతుఁ సంధికార్య♦ముం గురుసభలోఁ
మన నెంతురేని వారలు, విన నెంటురు నాప్రసంగి♦విధ మది యెల్లన్. 59

మ. అటు గా కె గ్గిసుమంత నా కొనరుపఁ ♦ స్వాంతంబునం దెంతురే
గుటిలుల్ వారలు వారి నెల్లరఁ గసుం♦గో జూడ రాకుండ నిం
తటిలోనన్ మృగరాజ మల్పమృగయూ♦థంబుఁ బలెం జేయనే
పటుతేజంబున శంక దక్కఁ మెడఁదఁ ♦ భద్రం బగుం బోయెదన్. 60

వ. అనిన యుధిష్ఠిరుండు మఱియును. 61

తే. అట్ల యగుఁ గాక నీపోలి♦నట్ల నేయు, మరుగు మిభవురికిఁ గ్షస్తి ♦ యగుత నీకుఁ
గాంచెదము గాక మేము మే♦ల్లలుగ నింత,లో మరలి వచ్చుని న్నిందు♦నోమహత్మ. 62

న.*కరిపురి కేగి కౌరవుల ♦ గారవమారఁగఁ గాంచి వారికిఁ
గరము హితంబుగాఁ బలికి ♦ కట్టుపకానుతనమ్ము నెమ్మదిఁ
బరఁగ శమంబ యూవిధము ♦ పన్నితివేనియు నీదుచట్టముఁ
గురుతరవైభవార్థములఁ♦తుం గుదురై బ్రీదికించు నెల్లరన్. 63

శా. మాకుం గూర్చుహితుండవుం బ్రియుఁడవుఁ ♦ మాకట్టిప్రాణంబవుఁ
నీకు న్మాగొన రెల్లఁ జెప్పఁ బని యు♦న్నే మమ్ము మాదాయలఁ
మాకార్యంబు నెఱింగి యుంచుపు మహో♦త్మా పోలిన ట్లీ వటఁ
వాఁ నొప్పను ధర్మయుక్త మని యే♦వారుఁ బ్రశంసింపఁగన్. 64

ఆ. నీవు పల్కినట్లు ♦ నేర్చి యొక్కఁడు పల్కఁ,లేనిమాట నిజము ♦ గాన సాంత్వ
పూర్వముగనొ మాఱు♦వుంతనో పోవుము, మానుతోధనునిన♦మఱి మందు. 65

వ. అనిన విని జనార్దనుండు. 66

శ్రీకృష్ణుఁడు యుద్ధము కర్తవ్య మని చెప్పుట.

తే. వింటి సంజయుమాటలు ♦ వింటి నీదు
మాటలును రెంట నామది ♦ సూటి పడియె

---

* కట్టుపకాను = అతిశయము.

వారిదియు మీయుదియు నభిప్రాయము మెల్ల
నరయు వైరాళియులు వార ♦ లనుట నిజము. 67

ఉ. నీమది ధర్మనిష్ఠితము ♦ నిశ్చలశాంతి వహించి యుండు నీ
వేమెయుఁ బోరు లే కయిన ♦ దింతయె చాలు నటంచు నెంచె దో
హో మహి నిట్లు రాజులకు ♦ నొప్పదు చెప్పెద రాశ్రమస్థులై
గోమటి యుంపుతాపసుల♦కుం దగు భైక్ష్య మటంచు వింటివే. 68

తే. క్షత్రియుం డగువాఁ డని ♦ జయమొ వధమొ
పొంద నగు నిట్లు పరమేష్ఠి ♦ పొనఁగఁ జేసె
నిది సనాతనధర్మ మై ♦ పొదలుఁ గాని
భైక్ష్య మెప్పటికిం గాదు ♦ మాన్యచరిత. 69

చ. వగచి నిశ్చయవృత్తికిని ♦ బాల్పడ కీవు పరాక్రమించి నీ
పగఱ జయింప నెంచు మెద ♦ వారు నదీసుతకుంభజాదుల
దగఁ గొని వారిపాళిఁ బడిన ♦ దామ బలాఢ్యుల మంచు నెంచుచుఁ
మగఁటిమి నూపి నిఁ గెలువ ♦ మార్కొన నుందురు డింద రెందునుఁ. 70

ఆ. ఎంతదాఁక నీవు ♦ స్వాంతంబునఁ మార్ద్దవంబు గలిగి యుందొ ♦ వారు నంత
దాఁక రాజ్య మీక ♦ వీఁకఁ జూపుచు నుందు,రనుట నిక్క_వంబు ♦ మనుజనాథ. 71

ఆ. దయయు మార్దవంబు ♦ భైన్యంబు ధర్మంబు, వారిపట్లఁ జూప ♦ వమ్మ యగును
గార్యసాధనంబు ♦ గా దిసుమంతయు, నమ్మి మింతవట్టు ♦ నెమ్మనమున. 72

క. పరుసుందనముం బూనక, పరులయెడఁ మెత్తఁబాటు ♦ పాటించినచో
ధర నీకతమునఁ బాండవు, లరయఁగఁ గాపీనవంతు ♦ లగు టచ్చెరువే. 73

మ. కురుముఖ్యుల్ గనుచుండ నాఁడు సభలోఁ ♦ గ్రూరాత్ములై వారు ధ
ర్మరతిం దాంతుఁడ వైనని న్ననుచిత♦పారంభమం దుంచి చె
చ్చెర వంచించిరి దానికిఁ మనమునఁ ♦ సిగ్గొంద రవ్వారిపై
ధర యెల్లం గినియంగ నైనఁ గరుణం ♦ దాఁకింతు వీ వేటికో. 74

వ. మఱియు నానాఁడు దుష్టాత్ముఁ డైనదుర్యోధనుండు మీధనం బపహరించియు
మిమ్ముఁ బరాభవించియు నుల్లసంబొడి దుశ్శాసనుండును భీష్మద్రోణాదులు నూచు
చుండ ద్రౌపదిం బట్టి లిగిచి పశువా యని పలుకుచుం బరిభర్త్సించె నట్టియెడ
నీ తమ్ములు క్రుద్ధులయ్యు ధర్మపాశబద్ధులై యున్నవార కాని తెగువకుం జొచ్చిన
వారు కారప్ప డం దున్నవా రెల్ల నశ్రుకంఠులై వారిం దూఱిరి మానసంబు గల

వాని కట్టిదూఱు మరణంబుకొన్నఁ బెద్ద యగు నద్దానంజేసి క్రూరకర్ము లగుకౌర
వాధము లింతకుమున్న సాఁబాలు సచ్చియున్నవా రట్టివారిం బట్టి చంపుట మీ
కివు డీషత్కార్యంబు గాని మహత్కార్యంబు గాదు కావున నిర్విచారంబుగా
దుర్యోధనాదులం బట్టి గిట్టించుట కర్తవ్యం బని నిర్ణయింపుము సీకు సీతండ్రియుం
దును దాతయుందునుం గలభక్తివిశ్వాసంబులంజేసి పరితపించుచుందు వందునం
గదా పొందు గా దని యెత్తిగియు నే నందుఁ బోయి సర్వరాజసమక్షంబున మీగు
ణకీర్తనంబు చేసి కార్యంబు ప్రసంగించెద దానంజేసి యెల్లవారును ధర్మరా జింత
పడియు నివ్వటికిని శమంబ కోరుచున్నవా డనియు ధర్మాత్ముం డనియు నిన్నుఁ
బ్రశంసించి వారిం గర్షింతు రపుడు మనదోషం బీక్షింపరు లేదయ్యెడు నని.

క. కయ్యము కాకుండఁ దెఱుం, గెయ్యనువున నైనఁ జేయ ♦ నెంచెద నటు గా
కయ్యది యయ్యెనుదియే, నయ్యెడ యుద్ధప్రవృత్తి ♦ నారసి వత్తున్.

తే. యుగ్గమే నర్వవిధముల ♦ సిద్ధ మనుచుఁ, జెలువు సర్వనిమిత్తముల్ ♦ గలదు నీకు
విజయ మందు మహారాజ ♦ వేడ్కఁ జేసి, సమరనన్నాహ మొనరింపు ♦ మమరునట్లు.

ఉ. అనుయోధనుండు జూపంబునాఁటనుండియు మీరాజ్యంబు చవిగొన్నవాఁడు గావున
వాఁడు నానిమేనిలోనం బ్రాణంబు లున్నంతకు మీరు మీరాజ్యం బీయఁ డనుట
నిస్సందేహం బని పలుకుచున్నంత భీమసేనుం డిట్లనియె. 78

భీముఁడు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయము చెప్పుట.

శ. మధుసూదన నీ వట నే, విధమున భాషింప సంధి ♦ వెలయఁగ నౌ న
విధమున భాషింపుము మనుఁ, బ్రభవం బగు నరుచు నాడిని ♦ భయపెట్టకునూ.

శా. *శ్రీయోద్వేషియుఁ బాపకర్ముఁ డసుఁ♦వైప్రాగ్రహారుండు గ
ర్వాయత్తాత్ముఁడు దస్యుతుల్యుఁడు ఖలుం ♦ డైశ్వర్యమత్తుండు మూ
ర్ఖాయుద్ధప్రియుఁ డిద్ధధర్మవిముఖుం ♦ డాధార్తరాష్ట్రుండు నీ
న్యాయోక్తుల్ విన నిచ్చగింపఁ డసుల♦న్వ్యంతుండు గాకుండుటకా. 80

క. వాఁడు తృణచ్ఛన్నోర్వర, మోహంబు చేనికిని వాని♦యుపకంతమునం
బాడఁ దగు సామవాక్యం, బాడం దగ దుగ్రవాక్య ♦ మని యెన్నటికిఁ. 81

ఉ. అనుమానింపఁగ మిత్రకార్య మయినఁ ♦ హాసించుచుం ద్రుంచు వం
చనయే వానికి భూషణం బనృతమే ♦ శాల్యన్న మెన్నంగ దు
ర్జనుఁ డాతం డెవ రెన్ని చెప్పిన వినం ♦ జాలండు లోభంబునం
జనుఁ దచ్ఛీలవరాక్రమాదులు భవ♦త్సాన్నిధ్యం బెఱుంగుం గదే. 82

* ఆమ్నిప్రాగ్రహారుఁడు = కోపము గలవారిమీఁదఁ దపముచువాఁడు.

ఉ. నిమ్మకు నీరు వోసినటు ♦ నెమ్మిఁ దలిర్చెనుకౌరవాన్వయం
బమ్మకచెల్ల నీచుఁ డగు♦నట్టిసుయోధనుకారణంబునన్
ముమ్మర మైనగీర్నిమ్మమున ♦ ముట్టిఁతాపమున న్వనంబు నా
నిమ్మహి నాశమందు నని ♦ నే దిగులొందుచు నుంటి మాధవా. 83

మత్తకోకిలము. పాలు నీరును బోలె మేమును ♦ వారి నొక్కటి యై మహిం
బోల నుండిన నెంత యొప్పెనుఁ ♦ బో మురాంతక యిట్టిచో
బాలసుండు సుయోధనుం డొక♦పాటివాఁ డయి పుట్టి తా
బాలలోపల వేయును ప్పను♦భంగి నొప్పెను జెప్పఁగన్. 84

వ. జగత్ప్రఖ్యాతంబు లైనయుత్పాదశోరాజవంశంబులందు హైహాయులలో నుదావస్తుం
డును నీపులలో జనమేజయుండును దాశాజంఘులలో బహుళుండును గ్రములలో
నుద్ధతవనుండును సువీరులలో నజబిందుండును సురాష్ట్రులలో రుషద్రథుండును
బలీహులలో నర్కజుండును జీనులలో ధౌతమూలుండును విదేహులలో హర్య
శ్వుఁడును మహాశనులలో వరయోడుండును సుందరసంఘులలో బాహుండును దీప్త
కులలోఁ బురూరవుండును జేదిమత్స్యులలో సహజుండును ప్రవీరులలో వృషధ్వ
జుండును జంద్రవత్సులలో ధారణుండును ముకుటులలో విగాహనుండును నందివేగు
లలో సముండును గులపాంసను లై పుట్టినట్లు మాకులంబునం గులాంగారుండై పాప
పరుండు దుర్యోధనుండు కాలవశంబునం బుట్టె నట్టిపురుషాధమునితో వైరంబు
వెట్టుకొని కులంబునకుఁ గీడు మూడింపఁ దలంపు పుట్టమించేసి చెట్ట యయినను వాని
ననుసరించి నేవించి మేము జీవించుచుంటయుం బోలునో యని తలంతుం గావున.

క. పరుసములు దొడరనీయక, విరసం బొకయింత లేని♦విధమున శాంతిం
బరికించి మాటలాడుము, కురుసుఖ్యులు వినఁగఁ గొలువు♦కూటమునందున్. 86

కే. అలసుయోధనుతో నాదు♦పలుకు గాఁగ
ననుము మన మన్నదమ్ముల ♦ మయ్యు నిట్లు
వైరమున నుండఁ దగదు సో♦భాత్రమంది
యుండఁ దగు నంచు నుడి వాఁడి ♦ నొండకుండ. 87

శా. శాంతిం గోరు నజాతశత్రువుఁడు న♦శ్శాంతిం బ్రశాంతంబునన్
జింతింతు స్మరణమందు నే నటులు మా♦శ్వేతాశ్వుఁడుం జివ్వకున్
సంతోషింపఁడు మాదినందనులు నీ♦చక్కిం జనం జూతు రీ
వెం కే నేర్పున సంధి చేసికొని రా ♦ నిష్టంబు నా కియ్యెడన్. 88

వ్యాఅనిన మందహాససుందరవదనారవిందుండై గోవిందుండు కృపాపరిపూర్ణుండగు వృకోదరుం దత్సమీప మరిగి పృషదశ్వుండు వైశ్వానరుం బోలె వాని నుద్దీపింపఁ జేయువాఁడై యిట్లనియె. 89

శ్రీకృష్ణుఁడు భీముని సంగ్రామంబునకుం బురికొల్పుట.

ఉ. అద్దిర భీమసేన పరమాద్భుతముల్ వినవయ్యె మాకు నీ
సుద్దు లభూతపూర్వములు ♦ చు మ్మనల మ్మది చల్ల నైనటుల్
పెద్దశిలోచ్చయంబు చెడి ♦ పెం డయినట్టులు పోలఁ దోఁచె నీ
పద్దది యెందుఁ డాగికొనె ♦ బ్రహ్మవిదుల్ నిను మెత్తు రిత్తఱిన్. 90

వ. అని మఱియును. 91

ఆశ్వగతి. మును న్నెవుఁగ ధృతరాష్ట్రునిపుత్రులు క్రూరులు మా
కెన్నియొ చేసిరి వారల ♦ నే ననిఁ ద్రుంచెదనం
చు న్నుసు లెల్లజనుల్ వినఁ ♦ జు ట్టనిపించెఁగాన
ట్లెన్నుదు వెవ్వఁడు నాల మి ♦ దెక్కఁడిచక్కియొకో. 92

తే. క్రోధతామ్రాక్షుఁడై నీవు ♦ ఘోరవహ్నియో యనఁగ నుండి నిట్టూర్చుచుందు వప
శాంతచిత్తుఁడ వై పగఁ ♦ సంతతంబుఁ, జింతనేయుదు విదిగింప ♦ వింతయేని. 93

ఉ. అప్పటిని న్నెఱిఁగినమహాజను లందఱు సంధియంబునఁ
జెప్పుకొనంగ సాగుదురు ♦ చేతులు మూఁతులఁ జేర్చి చేర్చి యీ
చొప్పునఁ గాఁడు భీముఁ డిది ♦ చోద్య మతం డితఁ డౌనొ కాఁడొ త్రా
ణిప్పము శాంతుఁ డయ్యె నిటు ♦ లేపఁడె వెట్టి యటంచు నవ్వుచున్. 94

సీ. మ్రాకుల నగలించి ♦ వీఁకఁ జూపెడు మదగజస్ఫూర్తి మెట్టుదు ♦ కౌర్య మెసఁగ
లేలుం బగర్లు మోఁ ♦ కాళ్లులపైఁ దల, నిడికొని చిఱిదొంతు ♦ వెట్టు లనుచు
నబ్బురపాటుతో ♦ డబ్బాటు నగి వల,వింతుపు మ్రాఁకన్ను ♦ వెట్టినపుడు
క్రోధ ముద్ధతముగా ♦ భ్రూకుటుల్ పగ నాఁగు,గఱచి హుంకారంబు ♦ వఱపఁ జూతు

తే, నూర్యుగతి దప్పినం దప్పఁ♦జూడ నేను, నిజము చెప్పెద రాజా ♦ నిజగదాభి
ఘాతమునఁ గూల్తు నంటి నీ♦భ్రాతలు విన, నట్టి దంతయు మఱచి యి♦ట్లయితి వపుర.

క. అని యన్నఁ బంకువో యని, మనమునహర్షింపఁ గోరు♦మానవులకు న
య్యని మొనసినవుడు కనుకని, జనియించుట నై జ మిట్లు ♦ సమకూరె నీకున్. 96

సీ. కలలోన విపరీత♦ములు నిమిత్తమ్ములు, కాంచి జే కవ మిట్లు ♦ లెంచుచుంటి
కళ్మలం బగుమన♦కమలంబునఁ నీకు, వికృతభావం బిట్లు ♦ వెలసె నేమొ

---

§ వృషదశ్వుఁడు = వాయువు.

పౌరుషం బణఁపేడి ♦ వగిది నొం డెఱుఁగక, వెఱచఱిచినమాట ♦ వినుచు నుంటి
పవనాహతిం జేసి ♦ పవిలినబూరువు,వం డయ్యె నీపి)తా♦పం బ దెల్ల
ఆ, నిన్ను నమ్మి కాదె ♦ నీభ్రాత లెల్లరు, ధార్తరాష్ట్రి)తోడఁ ♦ దవిలి రనికి
వారియాన లెల్ల ♦ వ మ్మయ్యెఁ దత్ప్రళ,యనకు నెల్ల హేతు♦భూతుఁ డీవ. 97
మ.†బకవిధ్వంసక నీమనంబున భయ♦భ్రాంతుల్ ప్రవర్తించుటల్
త్రికకృద్రా)వము సంచలించునటు లై ♦ దీనత్వముం గూర్చె లె
మ్మిఁక నిట్లుండుట కాదు వంశగరిమా ♦ వీఱిఁంచి ధైర్యంబునఁ
సకలక్షతి)యలోక మెన్ను విధమున్ ♦ జాగింపఁగా నెంచుమా. 98
వ. అని జనార్దనుం డుత్తేజంబు గావించి పలికినఁ విని వ్యకోదరుం డత్యంతమన్యునను
న్వితాంతరంగుం డై తురంగంబు తెఱుంగునం బరవళ్లు ద్రొక్కుచు నక్కోశవుదిక్కు
మొగంబై. 99

—●●◆ శ్రీకృష్ణుఁ డుద్రేకించి పలికినభీముని సంభావించుట. ◆●●—

క. నే నొకతెఱుఁగున నన్నఁ, దానికి నీ వొక్కతెఱుఁగు ♦ దగిలించి ననుఁ
హీనబలుఁ గా గణించుచు, నోనాడితి విట్లు సెల్లు♦నో చెప్పఁ గదే. 100
శా. ఎన్నోనాళ్లులనుండి న న్నెఱిఁగి నా♦యిద్ధపి)తావంబు నీ
వెన్నం జాలవు బేల వం చనఁగ వా ♦ యెత్తంగ శంకింప వే
నొన్నత్యంబునఁ జేసినట్టివనులఁ ♦ స్వాంతంబునం దెంచవో
చన్నే నీ కిటు వాసుదేవ పలుకుల్ ♦ సంధింప సంధక్రియఁ. 101
ఆ. తనకుఁ దాన పొగడు♦కొను టార్యధర్మమై, యొప్ప దట్టు లైన ♦ యిప్ప డీవు
నన్ను నన్న దాన ♦ నాపరాక్రమ మిట్టి, దనుచుఁ జెప్పకుంటి ♦ నరయు మయ్యా.
సీ. నేలయు నింగియుఁ ♦ దాళఁబులట్టు లే, నింపుగాఁ బట్టి వా♦యింప నేర్తు
మద్బాహుపంజర♦మధ్యంబునం బడి, పిండి గాకుండువీ♦రుండు లేఁడు
నాభారిఁ బడినవాఁ ♦ డేబడినేనియుఁ, దప్పించుకొని పో)వు♦దారిఁ గనఁడు
నాయుల్క కెర యై♦దాయ నిద్రాదులే♦, విడిపింపఁ జాలరు ♦ విక్రమమున
తే, మాఱుఁ పరీక్షిటుంచినవారి♦మస్తకములఁ,గాలు మోయఁగఁ బెట్టి నే ♦ లీల నమర
కేళిఁ దేలెద నెండఱు ♦ కే లయాంత,కుండ నైతినొ తెలియలే ♦ కుండితయ్య. 103
సుముఖ. ఉదయాచలమందు వెలుంగుచు♦నూరునియంత యనఁ
గదనం బగుడెంచినకాలము ♦ కన్నులపండువు గా

---

† త్రికకృత్తు=ఇది యొక పెద్దకొండ.

ముదితాత్ముఁడ నై భుజవిక్రమంబుఁ జను లెన్నఁగరా
గ్గిదితారిచయుం డగున న్నెఱుఁగం గలవీ పిఱికముఁ. 104

మ. రథులుం సారథులుం బదాతులును వా॰ర్వంబుల్ గజంబుల్ మహా
రథముల్ కేతనముల్ రథాంగములు శ॰స్త్రంబుల్ వడిఁ నాగదఁ
ప్రథనక్షోణిఁ బడల్పడం బిద్రువలై ॰ పర్యంతమం దీవు నీ
పృథివీశుల్ గనుఁగొండ్రు గాక బళిరే ॰ భీమా యటం చెంచుచుఁ. 105

చ. వెఱతునె ధార్తరాష్ట్రులకు ॰ వీఱిడినే యటు లేటి కంటినో
యెఱుఁగవె జ్ఞాతివైరమున ॰ కెంచనియగ్గిజుచిత్తవృత్తికిఁ
వెఱచియ కాదె నాకొలఁది ॰ నీ విసుమంతయుఁ జింతనేయ కి
త్తెఱఁగునఁ జెందనాడఁ దగు॰దే యిది నీమది కొప్పియుండునే. 106

వ. అనినం దరహసిత వదనారవిందుం డై గోవిందుం డాపాండునందనుం దిలకించి యిట్లనియె. 107

ఉ. *భావ మెఱుంగఁ గోరి యిటు ॰ పల్కితి నేఁ బ్రణయంబుఁ జెంపునఁ
దేవనదృశ్యుఁ డీవు నినుఁ ॰ దిట్టఁగఁ గాని మదీయపాండితిఁ
బ్రోవఁగఁ గాని క్రోధ మెదఁ ॰ బొంపిరివోవుటఁ గాని కాదు వో
పావని నీకులోన్నతికిఁ ॰ బాపటవోక యుంటి వున్నితిఁ. 108

మత్తకోకిలము. నీదుబీరము నీదుతేజము ॰ నీబలంబును జేవయుఁ
నీదుచేతలు నే నెఱుంగనె ॰ నీవుచెప్పిన దంతయుఁ
నాదుచిత్తము వేమరుంగులు ॰ నాఁడు నేఁడును వెచ్చగా
నే దలంచి ముదంబు నొందెదు ॰ నేల పెక్కులు చెప్పఁగఁ. 109

వ. అని చెప్పి మఱియును. 110

తే. పురుషయత్నంబు లేకుండఁ ॰ బూనరె దెవుడుఁ
గార్య మది దైవ మనుకూల॰గతిఁ దలిర్ప
వున్నఁ జెడు దానఁ గుందరా ॰ దెన్నఁడుఁ దన
పూన్కి విమువుట చెల్లదు ॰ పూరుషునకు. 111

వ. అని యూఱడం బలికి మఱియును. 112

ఉ. పొ త్తొడఁగూర్చునిచ్చమెయిఁ ॰ బోయెద నెల్లి ప్రయాణమై గజేం
ద్రోత్తమరాజధాని కటఁ ॰ దోఁచినరీతి శమంబ కోరుచుఁ

---

* పాపటవోవు = కారి విడిచి తొలఁగుఁ;

మెత్తనిమాట లాడెదను ♦ మీపెదతండ్రియు వానిపుత్రులున్
మెత్తురయేని మేల యగు ♦ మీకును వారికి నెల్లవారికిన్. 113

మ. అట నామాటబడిన్ మెలంగుటకు వా ♦ ర్థింపరే దారుణో
ద్ధటసంగ్రామము కాక తప్పనిద యై ♦ దాపించుఁ దద్భీకర మి
చ్చోట నీమీఁదను గట్టిమీఁదఁ బడనై ♦ చూపట్టు మీయిద్దఱున్
బటుశౌర్యంబున దాని మోయువలయున్ ♦ బాహాబలం బేర్పడన్. 114

క. అనిఁ దేరు గడవుపని తన, కొనరుపు మని నరుఁడు గోర ♦ నొడఁబడిరిగా
వున నా కది కర్తవ్యం, బని నీప్రో పాసపడఁగ ♦ నగు నెల్లరకున్. 115

ఆ. మేటివిలుకాఁడ వైనసి♦పాటి దెల్సి, శౌర్యసంధుక్షణము చేయు♦స్వాంతమునను
గ్లీబవచనంబు లి ట్లాడి ♦ కేరడించి,తిని మనంబునఁ గినియకు ♦ దీని కనఘ. 116

వ. అని యనునయించుచున్నంత సర్జునుండు నమ్మురాంతకుదిక్కు మొగంబై
యి ట్లనియె. 117

ఆర్జునుండు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయ మెఱిఁగించుట.

ఆ. ధర్మజుండు సెప్పఁ ♦ దగినఁతవట్టును, జెప్పె మఱియు నాకుఁ ♦ జెప్పఁ దగిన
సుంత యైన లేదు ♦ చూడ నీవాకుల, సంధి గలుగనట్టి♦జాడ తెలియు. 118

మ. శమనం బెంచదు నీమనంబు ధృతరాష్ట్రశ్లాఘ్యాతలాధీశులో
భము దైన్యంబును గారణం బని తలం♦పక పచ్చ నై న నో
శమితారీ పురుషప్రయత్న మెపుడుం ♦ బల్పంగ నో గాదె కా
ర్యము దైవంబున వైచి మిన్నక జనుం ♦ డా టాప్తనే చెప్పనే. 119

క. లాతులకుఁ గాక దైవము, నీతలఁపునఁ గానిమాట ♦ నిక్కము నీవే
భూతలమున దైవంబవు, నీతలఁచిన దొండు గాదు ♦ నీరజనాభా. 120

శా. మాకున్ వారికిఁ గూర్చునెయ్యుఁడన్న నీ♦మాటల్ సహామంత్రముల్
నీకుం జెప్పఁగ నెంతవాఁడ శమమే ♦ నీచిత్త మగ్గించునే
గాకుండం గలదే నిగామయశు ♦ శోభం దసాధ్యార్థ మొం
దై కన్పట్టునె నీవియాణమున మే ♦ లర్థింతు మే మిత్తఱిన్. 121

ఆ. నీతలంచినట్టి♦రీతి నా కార్యము, మాతలఁచినట్టి♦రీతిఁ గాదు
వనజనాభ నీదు♦మనమునం దోఁచిన, ట్లెనఁగఁ జేయు మదియె ♦ హితము మాకు.

చ. ఘనుఁ డగుధర్మనందనునిఁ ♦ గన్గొనఁ జాలక మాయజూదమున్
బూనరిచి కూటివేద యయి ♦ పోవఁగ వీనిసిరుల్ హరించియున్

వనియక ఘోరకాననము♦నం గడుఁ గాఙీయపాటు వాటిలం
బనిచినధార్తరాష్ట్రులు శ♦మంబున కర్ష్మ లనఁగఁ బోలునే. 123

చ. అలసభలోన నెల్లరును ♦ నారయుచుండఁగఁ బాండవాంగనన్
దులువ పరాభవించె నని ♦ తోఁపఁగ వచ్చినయవ్వు వారలం
బిలుకురఁ జేయుబుద్ధి ప్రభ♦వింపకపోవదు మాకు నెమ్మదిన్
గలపగ యెల్ల నూమరము♦నం బొదలించినబీజ మై చెడెన్. 124

తే. వేది యె ట్లైన మాహితగ ♦ బెంచి నీవ్ర, కొగవుల్గోడినంధికై ♦ కదలు చుంటి
పోలినట్టులు సేయు మా♦పుంఁబార, మై మెలంగుదు మే మెల్ల ♦ నంబుజాక్ష. 125

వ. అనిన నగ్గుడాకేశునకు హృషీకేశుఁ డి ట్లనియె. 126

శ్రీకృష్ణుం డర్జునున కుత్తరంబు చెప్పుట

క. అగు నీచెప్పినయట్లులు, తగ నే నంధం బొనర్ప ♦ దలఁచెదఁ కార్యం
బగుఁ గా దని యిప్పుడు చె,ప్పఁగ నేర్ప నేర్చినట్లు ♦ పచరింతు నటన్. 127

తే. వేవిలి దున్ని బీజములు ♦ వేయ ఫలించును వాన గల్గినన్
బోవును వానలేమి నటు ♦ పూరుషకార్యములుం దలంప నా
దైవముమీఁద భార మిడి ♦ తాను బొనర్చుట పాడి యెప్పుమున్
దైవముచేత మే లయిన ♦ దాని కగుం బురుషప్రయత్నముల్. 128

తే. నంధి యొనర్తు నిక్క మది ♦ శక్యము నా కని చెప్పఁబోవ గ
ర్వాంధుఁడు ధార్తరాష్ట్రుఁ డిను♦మంతయు ధర్మముఁ గైకొనంచు త
ద్బంధులు సోబలాదులు ♦ ధర్మము పొంచుచునుండ్రు గాన నా
సంధివచోనిగుంభములు ♦ జానుగులం దిడరాదు వాఁ డటన్. 129

చ.†వధమునఁ దక్కఁ బాపి యగు♦వాఁ డొకయింతన సాయబంధుఁడై
క్రుద్ధ విడి ధర్మరాజునకుఁ ♦ గొమ్మని రాజ్య మిడం దలంపఁ డ
విద్ధ మగుఁ దీరకున్నఁ బృథి♦వీపతి వీడఁడు వాని నిట్టిచో
విధికృత మయ్యె నాచనుట ♦ విజ్ఞులు మెచ్చెదుదాని కీర్పడున్. 130

ఆ. వెరవు వన్ని నేను ♦ వివరించునర్థముల్, వినిన లెస్సమాట ♦ వినకయున్న
నాకుఁ గాక సర్వ♦లోకంబునకు వాఁడు, వధ్యుఁ డనుచుఁ జెప్ప♦వలయు నటవె. 131

క. మీ కానీచు సుయోధనుఁ, డీకాలమునందుఁ జేయు♦నెగ్గు ల వెల్లన్
గైకొనక మఱుతు మన్నన్, వీఁకమెయి న్మఱిపురాని♦వే యగుఁ గాదే. 132

† పృథివీపతి = ఇట ధర్మరాజుం గ్రహించునది.

ఉ. నాకును మీకు భేదము నొ♦నర్వగ నాతఁడు వన్నె నెన్నియో
జోకలు వాని కే నెటులు ♦ చూచుచునుంటినొ నీకుఁ జెల్ల మో
లోకనుతప్రభావ నను ♦ లోఁ దలపోయుము నేను లాతినో
నీ కిటు సంశయించుగతి ♦ నిల్చుట కేమికతంబు సెప్పుమా. 183

అ. ఆదురాత్ము నెటిఁగి ♦ మీఁద మీయన్న త,లం చెటింగి తత్ప్రియంపుగతికిఁ
బూని యేగ నుంటి ♦ నానేర్చినంతకుఁ, గొఱఁత వడకయుండఁ ♦ గూర్చి పత్తు. 184

ఉ. గోపులఁ బట్టునాఁ డనికిఁ ♦ గూడినని న్గని ధార్తరాష్ట్రితో
నీవలనఁ భయంబును గ♦ణించి నదీనుఁతుఁ డొప్పఁ జెప్పినఁ
గావలుఁ డాతఁ డానుపులు ♦ గా దని తోసినవాఁడ కాఁడె నేఁ
డేవగ నంధి సేయఁగల ♦ నే నని చెప్పఁగ నేతు నర్జునా. 185

క. ఐనం ధర్మజుశాసన, మే నాదలఁ దాల్చి పోయి ♦ యిభపురి కచటఁ
నానేర్పు చూపి వచ్చెదఁ, గా నున్నది యొట్టు లైనఁ గా కుండు నొగో. 186

ఉ. అంత నకులుండు నారమాకాంతున కిట్లనియె. 187

సకలజనహితోపసాక్యకులు తమతమయభిప్రాయంబు లెఱింగించుట.

మ. వెలయం జేసిరి నీకు ధర్మసుతుఁడుఁ ♦ భీముండు భీభత్సుఁడుఁ
గలరూ చెల్లను వారివారిమదికిఁ ♦ గస్పట్టుచందంబునఁ
వల ద ట్లీవ్ర మొనర్ప నీమదికి భ♦వ్యం బగుచు నూహించిన
ట్లైలమిం గర్జము చక్క♦బెట్టుకొని రా నెంతుఁ రమావల్లభా. 188

చ. మనుజులచిత్తవృత్తు లొక♦మచ్చున నుండవు మాఱుచుండు నె
వ్వ్డును మన మొక్క చక్కిఁ దల♦పోయఁగ నాను నొక్క చక్కిఁ గా
మును వనవాసముఁ బలువు♦పొంచె వసించెఁగనట్టినాఁడు మా
మనములరీతి నే డయిన♦మూఁదగురీతియు సాధ్య మిచ్చెడిఁ. 189

తే.¶సీప్రసాదమునలన నో♦సీరజాక్ష, నకులుఁడో మాకు సైన్యము♦క్షౌహిణు లొక
నవ్వసంఖ్యకు నై మేను ♦ చాలియుండ, ద్రుపదముఖ్యు లీవును గల్గ♦దొడరు నేఁడు. 190

ఉ. నందియ మేల యిట్టిమన♦సైన్యసమూహము గాంచినంతనే
కుందఁగ నెట్టిశాత్రవున♦కుం దగి యుండును గాన నాసభఁ
బొందుగ నాడి మున్నవల ♦ ముట్టఁగ నాడఁగఁ జాడు మయ్య నీ
కెందు నెవండు సాటి యట ♦ కేగితి వీ వన మాకు సిద్ధియే. 191

¶ తొడరు = ఎదిరించు;

అ. హిత ముపన్యసింతు ♦ వీవు భీష్మాదులుఁ, విదురుఁ డాలకించి ♦ విప్రకార
కారి ధార్తరాష్ట్రుఁ ♦ గాదని వారింత్రు, కార్య మేల మనకుఁ ♦ గాకపోవు. 142

వ. అని పలుకుచున్న సమయంబున సహదేవుండు వాసుదేవుదిక్కుఁ జెంగంబై యిట్లనియె. 143

ఉ. *ధర్మవశంపుమాట లఁట ♦ తక్కరు వల్కిరి రాజుఁ దమ్ములుఁ
ధర్మము గిర్మ మే నెఱుఁగఁ ♦ దబ్బిబులాడఁ దలంప నంధ కే
నూర్మి యొసంగ నంగర మనుత్తమకార్య మటంచుఁ జెప్పుదుఁ
దుర్మతి వీఁడు నాఁగ నడి ♦ తోఁచిన సైఁచెద దాని కచ్యుతా. 144

ఉ. పొత్తున కాసుయోధనుఁడు ♦ పొంపిరివోయిన నన్న లెల్ల నే
యొత్తిడి లేక యుంద మని ♦ యుద్ధము మాని ప్రశాంతి నొందినఁ
మెత్తనఁ గాఁదు వీఁ డనికి ♦ మేకొని పోయి సపత్నసంఘముఁ
దుత్తుమురై పడఁ సలిపి ♦ తోరపుఁగీర్తిని గాంచ నెంచెడిఁ. 145

క పాంచాలి నట్లు చేసిన, కించులఁ దెగటార్చుకున్నఁ ♦ గించిచ్ఛాంతిం
గాంచదు క్రోధజ్వలనస,మంచిత మగునాదుచిత్త ♦ మంబుజనాభా. 146

వ. కావున నేవిధంబున నైన యుద్ధమే సిద్ధం బగునట్లు కార్యానుసంధానంబు గావించుకొని రమ్మనిన నాఁ గాత మనుచు నాతనిం బొగడుచు సాత్యకి యిట్లనియె.

మ. సహదేవుండు కులోచితక్రమమునఁ ♦ సత్యంబు సంధించి సు
స్పృహణీయంబుగఁ బల్కెఁ బల్కు లమృత♦శీదంబు లై నామదిఁ
బహవా నాఁ దగెఁ జెప్ప నేమిటికి నీ♦స్వాంతం బెఱుంగుఁ దురా
గ్రహభూయిష్ఠుఁడు ధార్తరాష్ట్రుఁడు మహా♦కష్టుండు దుష్టుం డిలఁ. 147

తే వాఁడు పాండుకుమారుల ♦ కీడఁబోక, చేసినమహాపకారముల్ ♦ చిత్తమందుఁ
దలఁపు వచ్చిన నేరికిఁ ♦ గలుగ దలుక, వానిఁ జంపక నాదుకో♦పమునుడిగదు. 149

అ. మాఁదిపిన్నకొడుకు♦మాట మణులమూఁట, నాక కాద యోధ♦లోకమునకు
నెల్ల హితము మతము ♦ నిట్టిదియే కాన, వానితోడిపొత్తు ♦ వలదు వలదు. 150

వ. నేనును సహదేవుండు చెప్పినచొప్పునం జెప్పునుంటి నని పలుకుచున్నంత నెల్ల యోధులును మేలు మే లని యేకకంఠ్యంబుగాఁ బలుకుచు హర్షోత్కర్షంబున సింహనాదంబులు గావించి రనంతరంబ కాంతాశిరోరత్నం బగుపాంచాలరాజాత్మజ సహదేవసాత్యకులనత్యవచనంబు లగ్గించుచు మున్నై నకన్నీరు కరతలంబున నొత్తుకొనుచు గద్గదికంబు వెడమ గదాగ్రజుం గాంచి యిట్లనియె. 151

---

* అనుత్తమము = శ్రేష్ఠము.

ద్రౌపది శ్రీకృష్ణునితోఁ దనపరిభవాదికం బెఱింగించుట.

ఉ. నీచు సుయోధనుండు తన♦నెయ్యురుఁ దానును బొండవేయుల
జూచి నహింపలేక మధు♦సూదన చేసినచేత లన్నియుఁ
లోచనగోచరంబు లయి ♦ లోక మెఱుంగఁగ నీ వెఱుంగవో
రాచఱికంబుతేవ గల♦రాజుల కయ్యవి సైఁచునట్టివే. 152

మత్తకోకిలము. †పొం దొనర్చుకొనంగనో యనఁ ♦ బుచ్చె సంజయు నంజికం
బొంద కక్కురురాజు పల్కుల♦పోల్కి నీవును వింటి వే
మందు దానికి రోయ కీనృపుఁ ♦ డైదుగ్రామము లిమ్ము మే
మందు నందుము శాంతి నొంది య♦టంచు వేఁడుకొనెం గటా. 153

మత్తకోకిలము. అంతమాత్రొ మొసంగ నిష్టము ♦ నందియుండఁ డతండు ర
వ్వంతయే నిడకుండునట్టుల ♦ యైన సంధిఁ బొనర్చుకో
నంతరంగమునం దలంచెదు♦నట్టిఁ డౌ నని యెంచి నీ
వింతయే వెఱి కాదు మోడక ♦ యేగినవ్వఁడు తత్సభన్. 154

తే. సామదానాదులన్ వాఁడు ♦ చక్కఁబడఁడు
రణముఖంబునఁగాని కా♦ర్యంబు గాదు
మనబలంగము లెల్ల స♦మర్థము లని
తలఁపు మరిపట్ల దయఁ జూప ♦ వలదు కృష్ణ. 155

సీ. సామదానాదులం ♦ జక్కఁబడనిదాయ,పట్ల దండ మొనర్పఁ ♦ బతికిఁ జెల్లుఁ
గావున దండార్హుఁ ♦ డౌవాని దండింపఁ, దగు దాన యగ్ని మగు ♦ ధరణిపతికి
నపచారములు సైఁప ♦ నగువాఁడు విప్రుండు,గాని రాజన్యుఁడు ♦ గాఁడు తలఁప
ని లోభపరుఁ డైన♦జనుని హింసించుట, శ్రుత్యధర్మము కాని ♦ కా దఘుండు
తే, ధర నదండ్యుల దండించి♦దురిత మందు,నట్లు దండ్యుల దండింప ♦ కఘము నొందు
రాజు రారాజు వాఁ డెట్టి♦రాజు తెలిసి, పాప మంటనిగతి నీవు ♦ పరఁగు మనఘ.

వ. అని కంట నీరు గ్రుక్కుకొనుచు మఱియును. 157

తే, దేవ నయుఁ బోలుదీనురా ♦ లీవసుంధ,రాతలమునందు లేమి వి♦ఖ్యాత మేను
బడినపా ట్లీ వెఱింగిన♦వాఁడ వైన, విన్న వించెద వెండియు ♦ వినుము కరుణ. 158

చ. అనఘుఁడు యజ్ఞసేనునిమ♦ఖాయతనంబునఁ బుట్టి ప్రాజ్ఞులై
పొనరెడుపాండుపుత్రులకుఁ ♦ బొల్తుక నై జగదేకవల్లభుం

† అంకిక = భయము.

డనఁబడునీకు నిష్టనఖ ♦ నై సహజన్ములమేలుఁ గాంచి మిం
చినతనుజన్ములం బడసి ♦ చెన్నలరారెడునే నలంతినే. 159

చ. చెలియలికన్న మిన్న యని ♦ చెప్పఁగ నొప్పెడుచొప్పునఁ ననుం
జెలిమిని బ్రోతు విట్టివిభు♦సింహుఁడ వీవు సజీవుఁడై పృథం
జెలఁగుచునుండఁ బాండవులు ♦ చెంగట నుండఁగ మేటిచుట్టలఁ
గలిగిననన్ను ముట్టుకొనఁ ♦ గల్గెనొకానొకనీచుఁ డక్కటా. 160

చ. కురుసభ దున్ననేనుఁ డను క్రూరకిరాతుఁడు పట్టి ముందలఁ
బరబర నీడ్చి దాసి యని ♦ పల్కుచు నన్నుఁ బరాభవించె నో
మురహర మానభంగమును ♦ బొందక యుండ ననుగ్రహించి న
న్నురసితి వీవు కావు మను♦నంతి నదంతియు నీ వెఱుంగవే. 161

తే. ఈవు పృథ్యున్నిం బోలె♦నెలమిఁ జూచు,నట్లిప్రతివింధ్యముఖ్యు లీ♦యవని దాన
పుత్రు లనియెడునడి సన్నఁ ♦ బొందకుండ,నయ్యె సది నీకటాక్షమె ♦ యంబుజాక్ష. 162

ఉ. ‡షండతిలోపముల్ పతులు ♦ శౌర్యము ధైర్యము వెచ్చపెట్టి వీ
రొం డొనరింప లేక పర♦మోత్సుకతన్ ధృతరాష్ట్రుఁ గొల్వఁగా
నుండఁగ నేను గోటతిక♦మో మతి దాస్యమొ నేయుదాన నై
యుండెదనో వచింపఁ గదె ♦ యోమురమర్దన యోజనార్దనా. 163

ఉ. ఇంతలు చేసినప్పు డిటు ♦ లీదొరబిడ్డలు మిన్నకుండి రే
నెంతని మెత్తుఁగొందు నిపు ♦ డీనరుబీరము భీమవిక్రమం
బంతయుఁ గాల్పనే తెలుపు ♦ మచ్యుత వీరొకపాటియైనచో
నంతటఁ గొల్వ కుండఁ గల♦డా ధృతరాష్ట్రసుతుండు మాధవా. 164

వ. వీరియుపేక్షంజేసి కాదె వాఁ డింతకాలంబు కాలధర్మంబు నొందకుండెం గాని మ్మీ
నీకు నాపై ననుగ్రహాంబ కలదేని క్రూరాత్మ్మలగువారిపైఁ దీఱుకోపం బావుకొని
యుండు నని కుందుచు సమ్మందగమన నుందరాయితంబును సర్వా ధాధివాసి
తంబును సర్వలక్షణసంపన్నంబును మృదునంహారంబును వృజినాగ్రంబును సుదర్శ
నంబును సునీతంబును మహాభుజంగోపమంబును నగుకేశపాశంబు విప్పి వాసుఁ
రంబునం బెట్టుకొని పుండరీకాక్షుసమక్షంబున కరిగి యశ్రపూర్ణాక్షియై
యిట్లనియె. 165

క. ఇది దుశ్శాసనురమునఁ, బదనునఁ దెగినట్టికేశ♦పాశము సూవే
సదమున సంధిపసంగము, పొదలెడుతెఱఁ దీని మఱవఁ♦బోకుము కృష్ణా. 166

‡ షండతిలోపములు = శబ్దసంకరప్రాయము లని యభిప్రాయము.

వ. అని యంతం బోవ కలుకంజేసి. 167

సీ. పిఱికిపందలు నోలె ♦ భీమార్జునులు సంధి, మే లని యని సేయఁ ♦ జాలరేని
నాయన్నదమ్ములు ♦ నాతండ్రియును నాకొ,సుఁ ట్లు మార్తురఁ బరి♦మార్వ నేర్తు
రాలంబు వాడికి ♦ లీలమైఁ జూపట్టుఁ, దత్ప్రయత్న మ నీవు ♦ దలఁగ వలదు
దుస్సనేనునిచేయి ♦ త్రెసి నేలం బడి, దూళి బ్రుంగెడుసట్టి♦పేళ్ఁ జూచి

తే. కాని నాడెంద మూఱదు ♦ కలఁత దీఱు, దెట్టులో లోనఁ జిచ్చున ♦ కేత్తువచ్చు
నట్టిమన్యువు నిడికొని ♦ వెట్టఁ గాఁగ,బ్రిదికియుంటి నీపదుమూఁడు♦వత్సరములు.

ఆ. బదుకఁ జాల నింక ♦ భక్తవత్సల నేఁడు, భీమసేనుఁ డాడు♦పిఱికిమాట
శల్య మగుచు నాదు♦స్వాంతముఁ దూలించు, నేమి చెప్పుదాన ♦ నింక నీకు. 169

వ. అని బాష్పపూరంబు తోరంబై పయ్యెదం బడి జాలువాఱ నెలుంగు రాలుపడ
నేడ్చుచున్నపాంచాలరాజపుత్రిం గని దేవకీపుత్రుఁడు సాంత్వనపూర్వంబుగా
ని ట్లనియె. 170

శ్రీకృష్ణుండు ద్రౌపది నూఱడింపుట.

ఉ. అన్నలుఁ దమ్ములుఁ సుతులు ♦ నాప్తులు భర్తలు నిష్టబంధు లా
పన్నత నొంది జన్యభువిఁ ♦ బల్మఱుఁ ద్రెళ్లఁగఁ జూచి యేడ్చుచుఁ
జెన్నొఱి యున్నకౌరవుల♦చెల్వల నెల్ల నాకింతలోన నీ
కన్నులఁ జూడఁ గాంచెదవు ♦ కంజవిలోచన సంతసించుచుఁ. 171

తే. నీదుకిన్కకు నిక్క లా♦సీచు లెల్ల, దై వనిర్మితిఁ దెగిర కా ♦ తలఁపు మీయు
ధిష్ఠిరాజ్ఞ భీమార్జునా♦ధిష్ఠితుఁడనయి, దాని నెఱవేఱఁ జేసెదం ♦ బూని వినుము. 172

ఉ. నానొడివెంబడిఁ నడువ ♦ నాలిసుయోధనుఁ డొప్పకున్నచో
దాను దదీయులుఁ బఱుట ♦ తప్పను తత్తనువుల్ నృగాలముల్
శ్వానములుఁ మెసంగికొను ♦ సత్యము చెప్పితిఁ దప్ప దదిరా
ట్స్థానము తెప్పిపోయినను ♦ ధారణి ప్రేలిన నింగి గూలినఁ. 173

తే. నమ్మి నామాట కంట నీ ♦ ర్ణిమ్మనీకు, మమ్మ నీపతు లింతలో ♦ నఖలశాత్రి
వులను దునుమాడి వై భవం♦కలితు లగుచు,నొప్పుచుండంగఁ గని హర్ష ♦మొందు దీవు.

వ. అని యూఱడించుచున్ననమయంబున జిష్ణుఁడు కృష్ణుం దిలకించి యి ట్లనియె. 175

తే. ధార్తరాష్ట్రులకును మాకుఁ ♦ గూర్తు వెన్న, నిష్టుఁడవు నిష్టబంధుఁడ ♦ వీవు మాకు
బొంకమమట్లు కార్యంబు ♦ పొసఁగఁ జేసి, పలుకఁ దగు నందు ధర్మార్థ♦కలితముగను.

క.%వలఁతివి నీపలికినపలుకులు వినిన ననామయం బ♦గుఁ విన కామా
ర్థులు మఱియొకతెఱఁగున వ, రిలి రేనిం బొందఁ గలరు ♦ దిష్టాంతంబుఁ. 177

% దిష్టాంతము = మరణము.

• నావుడు మధుసూదనుఁ డనుఁ, నేవిధమున నైన సంధి ♦ హితవచనములం
గావింపఁ జూతు ధర్మం, బేవలనఁ దొణకకుండ ♦ నిద్ధార్థముగఁ. 178

•*రేపాడి వచ్చు రేవతి, నాపట్టం గార్యసాధ♦నమునకు బలమై
రేపకడఁ బయసమయ్యెద, నేపారఁ శుభద మగుచు ♦ నీకార్తికమున్. 179

— ••◆◆ శ్రీకృష్ణుండు హస్తినాపురికిం బ్రయాణ మగుట. ◆◆•• —

†అని నిశ్చయించి పలికిన నెల్లరును వల్లె యని వీడ్కొని లిమ్మకోట్లకుం జని రంత రమాకాంతుండు శాంతస్వాంతుండై నిజనిశాంతంబున నాఁడు గడపి మఱునాఁ డరుణోదయంబున లేచి కల్యకృత్యంబులం దీర్చి సుస్నాతుండయి ధౌతవస్త్రాలం కృతుండు నై సూర్యోపాసనాగ్ని హోత్రారాధనంబులు నిర్వర్తించి వ్యమభృన్మఁగ హణంబు సేయుచు బ్రాహ్మణాభినందనాగ్నివ్రదక్షిణాము లాచరించి చారిమంగళాశీ ర్వాదనాదంబులు భేరీభాంకరణాదిమంగళతూర్యనినాదంబులు నాలించుచు మైత్ర ముహూర్తంబునం దాను గట్టాయితంబై సాత్యకిం బిలిచి హస్తిపురప్రయాణం బెఱిం గించి దుర్యోధనాదులు దుష్టాత్ములు గావున మనరథంబు శంఖచక్రగదాద్యాయు ధంబుల నన్నద్ధంబు గావించి కొంతసైన్యంబును వెంట నంటిరా నానతిచ్చి నీవును దోడుగ మ్మనిన నతం డొఁగాత మని దారుకుం బిలువనంచి చామోదరాజ్ఞ నెఱిం గించిన నతండు చెప్పినపొప్పనం జేసె నప్ప డప్పండరీకాక్షుండు చంద్రిసూర్యప్రతీ కాశావకచకిసమంచితంబును నానావిధచిరత్నరత్ననలంకృతంబును దరుణాది త్యసంకాశంబును మణిహేమవిచిత్రాంగంబును గరుడధ్వజవిరాజితంబును శైబ్య సుగ్రీవాద్యుత్తమాశ్వసమూహ్యంబును విమానప్రతిమానంబును గామగంబును మేఘదుందుభిసమఘోషభూషితంబును వివిధాయుధభరితంబును సర్వసంపత్సమే తంబు నగుదివ్యరథం బధిరోహించి తమ్మునిం దనపజ్జ గూరుచుండం బెట్టుకొని చుట్టును జతురంగబలంబు లంటినడువ నేమినిస్వనంబుఁ బృథివ్యంతరిక్షంబులు ప్రతిధ్వనింప నాంగికంబు లై నశుభశకునంబులం గైకొనుచుం గదలె నప్పు డప్ప రంబునఁ బ్రశాంతవాయు వుప్పతిల్లె మృగంబులుం బక్షులును ప్రదక్షిణానులో మంబుగం దిరుగుచు ననునరించె బొవకుండు వీతధూమసమూహుండై దక్షిణాభి

---

† అమలుఁ వాఁడు రేవతీనక్షత్రము, కృష్ణునిజన్మనక్షత్రము రోహిణి గావున పాఠవశార యయ్యెనని తాత్పర్యము.

‡ స్నిగ్ధవృష్టప్రహణము చేయుట ప్రయాణాదిని శుభ మని శాస్త్రము. వృష్టమునకుఁ బుచ్ఛ మని పా ఠాంతరము. మైత్రము=దినమునియొక్కమూఁడవభాగము. దినము 15 భాగములు(ము హూర్తములు) అనఁగా సూదయమున వాల్గుగడియలకుఁ బయిన వచ్చునది.

ముఖుం డయ్యె నిట్లు ప్రయాణాభిముఖుండై చనువాని ధర్మజభీమార్జునకులనవ
దేవచేకితానవిరాట్ద్రుపదధృష్టకేతుధృష్టద్యుమ్న కేకయకాశిరాజప్రముఖరాజలోక
మ్మెల్ల రథమ్ము లెక్కి వెన్నుడించి రిట్లు కొంతదవ్వు చనినంత గుంతీతనయాగ్రజుండు
రథము రథముం గదియ నిచ్చి సర్వలక్షణలక్షీతుండును సర్వజ్ఞుండును సర్వేశ్వరుండు
నగువాసుదేవుం గౌగిలించుకొని యి ట్లనియె. 180

ధర్మరాజాదులు శ్రీకృష్ణు వంపివచ్చుట.

చ. కరివురి కేగి మున్న మముఁ గన్నదిగోలె సుదుఃఖమాల యై
నిరతి మొ బన్నముల్ గుడువఁనే యగుమాజనయిత్రిచెంతకుఁ
గురుతరభ క్తి నేగి కొడుఁకుల్ బలె నీవును గాన నామెకుం
జరణనమస్కృతిం జలిపి ♦ స్వాంతము దేర్పుము మమ్ముఁ జెప్పుచుఁ. 181

క. మామాఱుగ మతియొకమ్రొ, క్కామాతకు నాచరించి ♦ యన్మత్కులం
బామెయి వచించి యూఱట,గా మాటలు మతియు గుతియుఁ ♦ గావింపు మొగిఁ.

సీ. మముఁ గన్నదాదిగా ♦ మాతల్లి కుంతీమ,హాదేవినియనుపఁ ♦ తాత్మ యగుచు
దేవతాతిథిపూజ ♦ లేవేళఁ జేయుచు, నుపవసించుమఁ డపో ♦యు క్తి నుండి
ప్రేముడి రెట్టింపఁ ♦ బెంచుటయే కాక, ధార్తరాష్ట్రభయంబు ♦ దవులకుండఁ
గాచి రక్షించిన ♦కరుణావయోనిధి, పడరానిపా ట్లెల్లఁ ♦ బడియె నకట

తే, పెండ్లి యయినదిమొదలుగాఁ ♦ బెక్కు- లిడుమ, లత్తవారింటఁ గుమచుచు ♦ నన్మదర్థ
మాజనని మృత్యుసంబాధ ♦ మైనఘోరి,వార్ధికిం దేవ యై మమ్ము ♦ వఱలఁ జేసి.

ఉ. అక్కట మాకతంబున మ♦హాపద లొందుచుఁ గుందుచుం గడుఁ
జిక్కి వివర్ణ యై మిగులఁ ♦ జీర్ణదశం బడి యున్నతల్లి యే
దిక్కును లేనిదానివలె ♦ నీనత నుండఁగ నయ్యె నామెకుఁ
బొక్కు- దొలంగ సౌఖ్యమును ♦ బొందెదుకాలము లేదొకో యికఁ. 184

అ. కొమ్ము కటంచుఁ జెప్పఁ ♦ గూడనినే నామె, యిమ్ము కైతి నకట ♦ యెన్నఁడేని
యింత సుఖపడంగ ♦ నీక్షింపఁ గందునో, కన్నతల్లిదిక్క ♦ మున్న దెట్లొ. 185

చ. కొడుకులమీఁదిప్రేమ దిగఁ♦గోసి కొనం దలపోయలేక మే
మడవుల కేగునట్టితఱి ♦ నాయము కన్నుల నీరు కాల్వలై
వెడలఁగ వెంట నంటికొన ♦ వీడఁగఁ జాలనితల్లి వీడి మే
మెడ యయి పోతి మెం దయినఁ ♦ నింతటినిర్ఘృణచిత్తు లుందురే. 186

మ. అకటా మాయెడఁబాటునం గలుగుదుఃఖావేశ మ్మకంధిలో
నొకయింతేనిఁ తెఱుఁ గెఱుఁగనిది యై ♦ యెాటిల్లి మాతల్లి యిం

§ తకు నెండై చనునో యటంచుఁ దలఁతుఁ ♦ దా నట్లు గాకున్న నో
నిఁక నీపుత్రులకష్ట మిఁగు నని నా ♦ కీ వేడెదం గేశవా. 187

వ. అని యమితియు నంచుం గలధృతరాష్ట్రభీష్మద్రోణకృపాశ్వత్థామబాహ్లికసోమదత్తాముల
కెల్ల నానమస్కారంబు లెఱిఁగించినపిమ్మట. 188

క. మాకుం గూర్చెదుచుట్టం, బై కొరవమంతిరి యగుచు ♦ నధికప్రజ్ఞం
గైకొనినవిదురుఁ గనుఁగొని, నాకై మోక్షులను దెలుపు ♦ నలినదళాక్షా. 189

వ. అని చెప్పి యప్పు డప్పాండవాగ్రజుం డఖలరాజసమక్షంబున నధోక్షజునాజ్ఞ నడసి
ప్రదక్షిణపూర్వంబుగాఁ బ్రతినివృత్తుం డయ్యె నయ్యెడ సర్జునుం డచ్యుతుం జేర
సరిగి యిట్లనియె. 190

ఉ. పోల నెఱుంగు దీ విపుము ♦ పుట్టిన గంతయు రాజ్యమంసు నాఁ
బా లొనఁగం బలంచిన స♦భాంధవు లాధృతరాష్ట్రనందనుల్
మేల నుఖంతు రందఱు న♦మేయపరాక్రమ యట్లు కాఁచో
గోలుమనంగి నేలకును ♦ గోలకుఁ దెచ్చెద వారి నెల్లరక్. 191

వ. అంత. 192

ఉ. నూధవుతో ధనంజయుఁడు ♦ మాటునఁ గా కనుమాట వించు నం
శోధన చేసి మెచ్చుచు స♦భూతపరాక్రముఁ డైన భీముఁ డు
ద్బోధకుఁడై దిశానలయ♦ముల్ ప్రతిమోయ నృసింహుఁడో యనఁ
గ్రోధము వెగ్గలం బగుటఁ ♦ గో యని యార్చె జనంబు లూర్చఁగన్. 193

క. ఎల్లధనుర్ధరు లాధ్వని, కుల్లంబుల నొల్లఁబోయి ♦ రున్మతహయముల్
జల్లన మూత్రము విడిచెన్, హల్లీసకమట్టు లమ్మ ♦ నఖిలప్రజకున్. 194

వ. అట్లు మహోభయంకరధ్వానంబు గావించి ప్రభంజనాత్మజుండు వనుదేనాత్మజు
నాలింగనంబు చేసి యనుజ్ఞ వడసి శ్వేతవాహననహితుండై మరలి చనిన నఖలరా
జలోకంబును గోకారాధ్యుం డగుశ్రీకృష్ణు నారాధించి కృష్ణాజినయె నంతఁ గంపాం
తకుం డింతలో నెంతయో దవ్వు చని యిట ముందఱ మార్గంబునం దుభయపా
ర్శ్వంబులం గ్రందుకొని యున్న కొందఱు మహామునులం గాంచి సంభ్రమించి రథా
వరోహణం బొనరించి నమస్కరించి పూజించి వారి కిట్లనియె 195

—◆—◆ శ్రీకృష్ణుఁడు మార్గమున మునులం గని నిమిత్తంబు లరయుచుం బోవుట. ◆—◆—

చ. ఘనమతులార లోకములఁ ♦ గల్గునొకో కుశలంబు ధర్మముల్
దనరునొ విప్రశాసనము ♦ దాఁటరుగా జను లెల్ల మీర లే

§ ఒండైతన=చచ్చు నని భావము.

పని కెబు వోవువా రగుచు ♦ వచ్చితి రిచ్చటి కే నొనర్ప నుం
డియది గల్గునే దెలుపుఁ♦డీ పొనరింపఁగఁ జూతు నప్పనిఁ. 196

వ. అని పలికిన నింద్రసఖుం డగుజామదగ్న్యుం డనుమునీంద్రుండు గోవిందుం గాఁగి లించుకొని వీ రెల్లరుం దేవర్షులు బ్రహ్మర్షులు రాజర్షులు నని చెప్పి యి ట్లనియె.

ఉ వీరలు దేవదానవుల♦విగ్రహముల్ గనినట్టివార లీ
ధారణి నెల్లపార్థివులు ♦ దా రొకచో నయియుండఁ జూడఁగాఁ
గోరియుఁ గాంవేంద్రసభ♦కుం జని సేవచరించువాక్యముల్
వారలు వార లిచ్చుప్రతి♦వాక్యములుఁ విన నిచ్చగించుచుఁ. 198

క. వచ్చిరి సే వచ్చటికిం, జెచ్చెరఁ జను మేము వచ్చి ♦ చేరెద మనుచుఁ
ముచ్చటలాడుచు నెల్లరు, నచ్చెరుపడునట్లు వోయి ♦ రంతర్హితులై. 199

వ.¶అంతఁ గృష్ణుండు వెండియు రథం బధిష్ఠించి నడునసాఁగె నప్ప డమ్మహాత్మునకు నన్ని హితంబు లై నదేశంబులం దక్కఁ దక్కినదేశంబుల జనక్షయంబు సూచించుచునంతరి ఱుంబున నభ్రంబు లేక యశేషనిర్ఘోషంబును విద్యుద్దీప్తియుం గలుగ వర్షం బుప్పతిల్లెఁ బ్రాఁజుల్లుఖంబు లై ననదు లెల్లఁ బిచ్చిమనుఖంబులై పాఱె నెల్లయెడలుం ధూళిధూ సరితంబు లగుటంజేసి చీఁకట్లయ్యె నాకసంబున నశరీరారవంబు ఘోరంబయ్యె దక్షి ణపశ్చిమోదగ్భూతరుధ్వాంతమారుతంబు రేఁగి హస్తినాపురపాంతకాంతారంబులం గలమహావృక్షంబుల నంతరిక్షంబునకుం గొనిపోయె నాయెడ వానిచనుమార్గంబున సుఖశీతవాతంబు ప్రదక్షిణంబై ప్రవహించెఁ బుష్పవర్షంబు గురిసె నట్లు శుభా శుభశకునంబు లవలోకించుచు నందందుఁ గలశాలిక్షేత్రంబుల నీక్షించుచు గోష్ఠం బులం దిలకించుచు బ్రాహ్మణోత్తములయుఁ బురంధ్రీరత్నంబులయు పూజ లంగీక రించుచు ననేకరాష్ట్రినగర్గ్రామారణ్యాదులం దాఁటి త్వరత్వరప్రయాణంబున సాయంసమయంబునకు వృకప్రస్థంబుం జేర నరిగి రథంబు నిలువ నియమించి తా నట రథావతరణంబు చేసి పరిజనులం బిలిచి మన మీరే యిందు విశ్రమింత మని నియమించి నికటంబున నున్ననదీతీరంబున నుపాసనావరుండై యుండె నటఁ బరివారంబును దచ్ఛాసనంబున నవసథములం గల్పించి నిమేషాంతరంబున రసవత్స్వ పాసంబు లాయత్తపఱిచి రవ్వుమ దారుకుండును రథమోచనంబు చేసి రథ్యంబుల పరిచర్య గావించె నానమయంబున నాగ్రామంబునం గలప్రధానపురుషులును నిష్ఠాగరిష్ఠ లగుభూదేవోత్తములు నాదేవోత్తమునిరాక విని వచ్చి యథోచిత

¶ అవసథములు = ఇండ్లు లేక గుడారములు;

పూజ లాచరించి నేవర మాగృహంబులకు వచ్చి యాతిథ్యంబు గ్రహించి మమ్మును గ్రహింపవలయు ననిప్రార్థించిన నతండు వారి నెల్ల నుచితసత్కారంబుల నాదరించి మీయాతిథ్యం బెల్ల మాకు వచ్చెం గాని మీప్రార్థనంజేసి మీమీభవనంబు లరయ వత్తు వారితోడం బోయి పోయినంతన వారలం దోడ్కొని మరలి వచ్చి నిజావసథంబున నెల్లవారి నిష్టమృష్టాన్నంబుల సంతృప్తులం జేసి వారితోడం గూడి తానునుం దనపరివారంబునుం భుజించి యథానుఖంబుగా నట నాయేగడపె నంత నక్కడ ధృతరాష్ట్రుండు వేగులవలన నావృత్తాంతంబు విని భీష్మద్రోణవిదురసంజయాదులను సామాత్యుం డగుసుయోధనునిం బిలువనంచి గాంధారీనహితుండై కొలువుదీరి దుర్యోధనుం గాంచి యిట్లనియె. 200

ధృతరాష్ట్రుఁడు కృష్ణనిరాక విని దుర్యోధనాదులతోఁ బ్రసంగించుట.

సీ. విస్మయం బిది నీవు ♦ వింటివే కృష్ణుండు, పాండవార్థం బిట ♦ వచ్చునంట
భూతేశ్వరుఁడు లోక♦పూజితుం డతనియం, దే వీర్యమును బ్రజ్ఞ ♦ ధృతియు నిలుచు
వానిఁ బూజించిన♦వానికి మే లగుఁ, బూజింపకుండినఁ ♦ బొనఁగుఁ గీడు
మనకు మాన్యుఁడు పూజ్యుఁ♦డును గాన మధుపర్కి,నుపచారములగొల్వ♦నొప్పనీకు

తే, దాన వానికి నిష్టుల ♦ మై నెఱి గొనఁ, జాలుదుము దారులం జల్వ♦చప్పరములు
పందిళులు తోరణములు ము♦న్ముం దొనర్ప,ఁబనిచి తత్ప్రీతి నడపెదము♦పనుల కగుము.

వ. అని భీష్మాదులవంకం దిరిగి మీ రేమి చెప్పెద రని వారు నీరలంచినఁ ది కముంగము లెన్న యట్లు చేయింపు మనుచు సుయోధనుండు వారియనుమతంబు వడసి. 202

సీ. దివ్యభూషణములు ♦ దివ్యాంబరంబులు, గలుగఁ జప్పరములు ♦ వెలయఁ జేయ
మృగనాభిపంకంబు ♦ భుగభుగల్ దగులంగ, నేలల గోముఖ♦శ్రీ లొనర్ప
గర్పూరరజమునఁ ♦ గలయఁ గూర్చినపండు,ముత్తియంబులతోడ ♦ మ్రుగ్గు వెట్ట
వివణిగూర్ణమునందు ♦ వివిధభాగంబుల, రత్నతోరణములు ♦ రమణఁ గట్ట

తే, జిత్రచిత్రా ననంబులు ♦ శ్రేష్ఠనన్న,నముదయంబులు:భోజనా♦చ్ఛాదనాది
కము లొనగ్నింగ నెల్లెడ♦సుముఖు లైన,వారి నియమించె గుతుక మ♦వ్వారి గాఁగ.

వ. ఇట్లతిమానుషంబుగా వృకస్థలం బాదిగా నగునెల్లదేశంబులం గావింప నియోగించి తండ్రి కెఱిఁగించుటయు నతండు విదురుం బిలిచి యిట్లనియె. 204

తే. ఘనుఁ డుపప్లావ్యమునకుండి ♦ కదలి వచ్చి,నవృకప్రస్థమున నేటి♦మాపు గడపి
రేపు విచ్చేయునఁట యిట♦కోపి మనము,వానిఁ బూజించి సేవింప♦వలయుఁ జూవె.

సీ. యదుకులంబున కెల్ల ♦ నధినాథుఁ డాతఁడు, సత్యసంపన్నుఁడు ♦ సత్యకీర్తి
వృష్ణిరాష్ట్రమునకు ♦ విభుఁడు లోకత్రయ,ప్రపితామహుఁడు భగ♦వంతుఁ డరయ

వాచస్పతిమతంబు ♦ వట్టి వేల్పులుమోలెఁ, గృష్ణునిమతమున ♦ వృష్ణు లగుదు
రమ్మహాత్మునిచిత్త ♦ మలరంగఁ బూజించి, పొదలుబుద్ధిఁ దలఁతు ♦ నదమలాత్మ
తే, యేకవర్ణంబులై నాలు♦గేసి యైన, బాహ్లికాశ్వములం బూన్చు♦భవ్యరథము
లిత్తుఁ బదియాఱు మతియును♦మత్తగజము, లెనిమిదొంటికినెనమండ్రు♦జనులుగలుగ.

వ. మతియు దానిదానద్విశేతంబును భార్యతియోపాయసీకృతమృదులకంబలాస్తాదశేస
హాస్యింబును జీనదేశోద్భవజవనాశ్వసహస్రంబులు నేకైకదినచతుర్దశయోజనాధ్వ
ప్రయాణసమర్థాశ్వతరీప్రయుక్తదివ్యయానంబును దివారాత్రైకప్రకారప్రభాభాస
మానానూనదవ్యరత్నంబును నింతియ కాక యేవి యెన్ని కావలయి నవి యన్నియు
నెసంగుటయి కాక వానికిని వానిపరివారంబునకుం జాలినదాసికన్న నెట్టగుణాధికం
బగుభోజనపదార్థంబు నెసంగెద నని మతియును. 207

సీ. వినుమయ్య నాపుత్రు♦లును బౌత్రులును మంత్రి,సామంతసహితులై ♦ నంతనమునఁ
గైసేసి రక్షికులై ♦ వాసుదేవున కెదు,రోక్కలు గావింపంగఁ ♦ గోరవలయు
వారాంగనాజన♦వార మెదురొక్కని, నృత్యగీతాదుల ♦ నెఱపవలయుఁ
బ్రోలునం గలస్త్రీలుఁ ♦ బురుషులు వృద్ధులు, బాలురు నెదురువోఁ ♦ జాల వలయు
తే, ధ్వజపతాక లెత్తింపంగ ♦ వలయు నెందు, రాజమార్గములం దెల్లు ♦ రజము రేగ
కుండఁ బన్నీటఁ దడిపింప♦చుండ వలయు, నగరునంపగు లందందు♦నదుకవలయు.

ఆ. దుస్సహేనఁ నిల్లు ♦ దురోధనునియింటి,కన్న మిన్న యైన♦గతి నలంక
రించి రత్నభూష♦ణాంచితంబుగఁ జేయ,వలయు వానుదేవుఁ ♦ డెలమిఁ జేయ. 209

విదురుండు ధృతరాష్ట్రనిమంత్రణమును ఖండించిపలుకుట.

ఉ. నావుము ధర్మదేవతి యా♦నం దగునాతఁడు వాని కిట్లనుఁ
దేవ ధరాదిలోకములఁ ♦ జేజముఁ గాంచితి సూర్యసుంబలెఁ
నీవు సమస్తశాస్త్రములఁ ♦ నేర్చితి ధర్మము సుప్రతిష్ఠితం
బై వెలుఁగొందు నీసముఖ♦మం దయిు! వృద్ధుఁడ వైతి వెన్నఁగఁ. 210

క. గుణవంతుఁడ వీ వగుటఁ, గుణకృణ మాచరించు♦కొను టిది ధర్మ
ప్రణిహిత మన నొప్పెదు నిం,దణుమాత్రము నైన శంక ♦ కగు ననఁ గలమే.211

చ. ఆవి యివి యిత్తు నం టతిథి ♦ యై చనుదెంచినకంసవైరి కీ
వవు సవు నాతఁ డీయెనఁగు♦నంతక కాదు ధరిత్రి కంతకుఁ
దవు నిడ సహ్యుఁ డైన నిని ♦ ధర్మము పెంపునఁ గాని తత్ప్రియం
బవు నని కాని నీఁ దలఁచి ♦ నట్టిఁడ వీ వనుచుం దలంతుమే. 212

ఉ. నీదుతలం పెఱుంగుదును ♦ నే శపథం బొనరించి చెప్పెదఁ
గా దనఁ జాల వీవు నొక♦కాలమునాఁటికి మాయ వన్ని యే
దేదియొ లంచ మిచ్చి హరి ♦ నిష్ఠు రశంసదుఁ గాఁగఁ జేయ నం
మోదము నొందుచుం గపట♦ముం బరిహింతువు వింతగా నయో. 213

ఉ. మంచితలంపె నీ కయిన♦మాటయె నిక్కము లైనఁ బాండవుల్
కొంచెములోనఁ గొంచెముగఁ ♦ గోరిరి ని న్నయిదూళ్లు చాలు మా
కం చివు డంతమాత్రి నిడ ♦ నైన మనం బొనరింప వెట్లు లో
నెంచెదొ సంధి సేయుటకు ♦ నీవు దలంచినవాఁడవే నృపా. 214

సీ. ధన మిచ్చి వానుఁ గే♦వుని లోఁగొనుచుఁ బొఁడు,తనయులతో భేద♦మును బొనర్చు
జూతు నీతలపోత ♦ లీతఱి నెఱవేఱు, వాతఁడు నీమాయ ♦ లరయ కుండఁ
డగ్గనంచయమున ♦ కాసించు ననుకొంట, బేలతనము గాని ♦ మేలు గాదు
జిష్ణుండు కృష్ణుండు ♦ చెలికాం డ్రనుటె కాదు, వా రేకతను లన♦వలయుఁ జూవె

ఆ, ప్రాణతుల్యుఁ డైన♦పార్థునిఁ బెడఁబాయు,వాఁడె మాధవుండు ♦ వానిభ క్తి
వీనిఘనమహత్వ ♦ మేనెఱుంగనె రాజ,చందొ నీ కి జోటి♦చక్కి చెప్పును. 215

వ. అని మఱియును. 216

మ. జలకుంభంబుల కర్ఘ్యపాద్యములకుఁ ♦ సద్భక్తికిం గారవో
క్తులకుం గాక రమాధవుం డితరవ♦స్తువ్రాతనంప్రాప్తికిం
జెలఁగం బోఁ డతఁ డర్చనీయుఁ డమర♦శ్రేష్ఠాదిదేవాళికిం
దెలియం జాలవు తన్మహత్వ మిసుమం♦తే నెంతబే లైతినో. 217

ఆ. అతిథి యైన శౌరి ♦ కాతిథ్య మొనఁగి నీ, వాతఁ డేది కోరి ♦ యరుగు దెంచె
నిటకు దానిఁ జేయ ♦ నెఱిఁగి నెన నంత,సించు దాన మేలు ♦ చేకుఱి నగు. 218

క. శమ మెంచు మీకు వారికి, నముఁ డగుట నతంపు సొందు ♦ నసుకూరం దా
త్యము నడుప వచ్చు దత్రక్ష, మమరింపఁగ నొప్ప నీకు ♦ నమలవిచారా. 219

మత్తకోకిలము. నీవు తండ్రివి వారు బిడ్డలు ♦ నీయెడం బితృభక్తిమై
బోవ నుండిరి వారు నీవును ♦ బుత్రులం బలె వారలఁ
బ్రోవఁ జూచుము లో ఋజుత్వముఁ ♦ బ్రోది నేసినవాఁడ వై
దేవ నీవును నిర్మలాత్మునకు ♦ దేజరిల్లెద రందునన్. 220

వ. అని చెప్పచున్నంత మహోద్ధతుండు తండ్రిం గాంచి యి ట్లనియె. 221

దుర్యోధనుండు తనయభిప్రాయం బెఱింగించుట.

చ. విదురునిమాట నిక్క మని ♦ వేగతులన్ వివరించి చెప్ప నా
నదయుఁడు పాండవేయులదె♦నన్ మధుసూదనుఁ డాతఁ డొండు నా
యెద యగువార లొండు నని ♦ యెంచుచు వారికి భేదతంత్రముల్
పొదలువఁ జూచుటల్ వెగడు♦పోకడ లా నవి సాగ నేర్చునే. 222

సీ. సర్వవిధంబుల ♦ సత్కార మొసరింప, నర్హుఁ డాతఁడు నిశ్చ♦యంబ కాని
దేశకాలంబులం ♦ దెలిసి యేరికిఁ గాని, యిచ్చికో లొప్పెము ♦ నెద్ది యైన
నీఁ దగినంగాని ♦ యీరాదు శౌరి కీ,నఁదర్భమున నిచ్చి♦నందువలన
రణభయంబున ధార్త♦రాష్ట్రులు లంచ మిచ్చిరి హరి కని జనుల్ ♦ చెప్పకొనరె

ఆ. నవ్వుఁబాటు దాన♦నివ్వటిల్లదె మాకు, బెదరి రనుచు నాతఁ ♦ డెదఁ దలంప
కుండునోటు ఋతి♦యున కవమానంబు, దానికన్నఁ గలదె ♦ మాన వేంద్ర. 223

ఉ. కావున వానుదేవున కొ♦కానొకగవ్వయు నే నొనంగ నీ
భావమునందు నిల్పకుము ♦ పార్థివతల్లజ దాన మాపగల్
వో వని సిద్ధ మయ్యె నది ♦ పొంతన యున్నది సర్వకార్యముల్
కావుట కద్ది కారణము ♦ గాఁగల దన్న నదీనుతుండునున్. 224

వ. వైచిత్రవీర్యుదిక్కు మొగంబై యి ట్లనియె. 225

ఆ. ఈవు సత్కరించి♦తే వానుదేవుండు, సంతసించువాఁడు ♦ సత్కరింప
కున్నఁ గినియువాఁడు♦నో తనబోధించు,దాని వినినఁ జాలు ♦ వాని కనఘు. 226

తరళము. హితము సత్యము ధర్మముం గొనిఁ♦యే వచించెదు నాతఁ డా
పతిమదగ్రసరుండు చెప్పిన♦మాట పాటిగఁ జేయవే
నతని కీ వవమాన మిచ్చిన♦యట్టిఁ డౌదువు గాని తా
మతిఁ దలంచినయట్లు కార్యము ♦ మాన దౌను ధ్రువంబుగన్. 227

క. నీవును నీవు ర్కులుం, దేవాధీశుండు తెలుపు♦ తెరువున్నఁ జని మీ
మీ వైరాగ్నిం గృష్ణ,ప్రావృడ్ఘనవారి నార్పు ♦ భావింపు మిఁకన్. 228

వ. అని పలుకువాని కడ్డఁ బుసాచ్చి దుర్యోధనుండు వెండియును. 229

ఉ. ముక్కున నావి యుండ నొక♦మూరెఁడుమేరయు వారి కీను మే
మొక్కఁడ వారితోఁ గలసి ♦ యేలుట యొక్కఁడ వారి సెట్టులే
నుక్కఁడఁపం దలంపు గొని♦యుంటిఁ బితామహా నేఁడు నాకు నిం
కొక్కయుపాయ ముల్లమున ♦ నుల్లసిలం బొడకట్టె విందువే. 230

తే. పార్థునకు నేడుగడ యగు♦వాసుదేవుఁ, డెల్లి దనుఁదెంచినప్ప డెఱ్ఱనివానిఁ
బట్టి బంధింతు నద్దానఁ♦బాండవులును,యాదవులు నావిధేయులై♦యడఁగఁగలరు.

వ. దీని కుపాయంబు రానితెఱంగున నుపాయంబు జనార్దనుఁ డెఱుంగకుండఁ బన్నవ
లయుం దన్మార్గంబు నీవు నా కెఱిఁగింపు మనిన విని ధృతరాష్ట్రుం డుదరిపడి
దుర్యోధనుం బిలిచి యి ట్లనియె. 232

క. ఓరీ కాఱులు ప్రేలెద, వేరా బాంధవుఁడు ప్రియుఁడు♦ కృష్ణుఁడు మనకుఁ
గూరత్వ మేమి చేసెను, మీరయె యీబుద్ధి నీకు♦ మీఁ దెఱుఁగవయో. 233

క. కౌరవులకుఁ బాండవులకుఁ, గోరి హితంబిటకు వచ్చు♦గోవిందుఁడు దా
నేరికి నేమి యొనర్చెను, నీరీతులు సర్వలోక♦నింద్యము లకటా. 234

వ. అని గర్హించి వలుకుచుండ గాంగేయుఁ డాంబికేయుం దిలకించి యి ట్లనియె. 235

తరు.*ధృతరాష్ట్ర నీనుతుం♦ డెంతయుఁ బాపుఁ♦డెవ రెట్లు చెప్పిన♦ నెఱుఁగ నేరఁడు
మతిలోఁ దనమతంబె♦ మత మని యెంచి♦ మతకరి యై మింటి♦మధ్యంబు నంటి
హితులమాటలు విన♦ కీవును గొడుకు♦నే పట్టి యుండెద♦ విపుడు శ్రీకృష్ణు
నితఁడు గట్టఁ దలంచె♦ నింతలోఁ గాల♦ మెల్ల వీరికిఁ దీరు♦ నేమో కదయ్య. 236

వ. †పరిత్యక్తధర్ముండును బాపాత్ముండు నగునిట్టివీనిపాపవాక్యంబు లింక నే నీకొల్వు
కూటంబున నుండి వినఁజోప ననికోపంబున నయ్యాపగాసుతుండు మోము బిగియం
బెట్టుకొని వెట్ట నూర్చుచుం దిగ్గన లేచిపోయె నంతం దక్కటివారు నక్కరణిం బలు
కుచుం దమతమపొందుపట్లకుం జని రంత నక్కడ. 237

—•••◆ శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రనిమంత్రణంబున కరుగుట. ◆•••—

సీ. మఱునాఁడు వేకువ♦ మధుసూదనుఁడు మేలు,కాంచి సర్వాహ్నిక♦క్రియముఁ దీర్చి
పయనమై త న్నను♦పం జనుదెంచువృ,ద్ధక్షత్రవాసులం♦ గరుణ నిలిపి
కదలిపోయెడుతన♦ కెదురువడినద్రోణ,భీష్మకృపాదులఁ♦ బ్రీతి మ్రొక్కి
దుర్యోధనుఁడు గాక♦ తోఁబుట్టినధార్తరాష్ట్రులం♦ గౌరుల♦ రమణఁ గలసి

తే, స్వాగతాద్యుపచారముల్♦ చనినవెనుక, నందఱుం గూడి రథవాహ♦నాను లంటి
నడువఁ దనకయి కయినేయఁ♦బడినరాచ,నగరిఁ జొచ్చె సకలజనా♦నందముగను. 238

తే, వృష్ణివరురాక విని స్త్రీలు♦వృద్ధులు శిశువులు సంభ్రమాకులత్రజ లెల్ల♦నెలమిఁ గాంచి
వేడ్క మొయిఁ దమతమయింట్లు♦ విడిచి నడిచి, వచ్చి నిలిచిరి పురవీధి♦పెచ్చుపెఱిగి.

---

* మింటిమధ్యంబు నంటి = అవఁగా గర్వించి నిష్ఠనీలిగి యని యభిప్రాయము.

† మోము బిగియంబెట్టుకొని = అవఁగాఁ గోపించి యని భావము.

క. రాజపథంబున వచ్చెదు, రాజీవాక్షునిఁ గనఁ వఁరస్త్రీ లెల్లఁ
భ్రాజితసౌధతలముల వి, రాజిల్లిరి చదల వేల్పు♦రమణులుఁ బోలెఁ. 240

చ.†ఇనుఁ డయి వెల్గుకృష్ణుని సంమోహణతుం బొనరించు వేడుకఁ
దనరినవీటిచేడియలు ♦ చారుసుధామయసౌధవీథులఁ
ఘనతరజాలకంబులను ♦ గ్రమముఖంబులు నేర్చి యున్నెడం
గనఁ దగె స్వర్ధునిం గనక♦కంజము లెల్లెడ నుల్లసిల్లు నాఁ. 241

చ. అతివ యొకర్తు దిద్దుకొన ♦ నాయిత మయ్యెడునంతలో రమా
పతి చనుదెంచె నంచు విని ♦ వైభవ మారయుతత్తఱంబు *లో
నతికినఁ దాఱుమాఱుపడ ♦ నాభరణంబుల మేనఁ దాల్చి యు
న్నతనిజసౌధ మెక్కెఁ గని ♦ నాతులు చేతులు దట్ట బెట్టుగఁ. 242

చ. వడిగ గవాక్షముం జనెడు♦వారిజలోచన క్రొవ్వి వీడి మే
నడరఁగఁ గప్పిన న్నిడువ ♦ నైనఁ దలంపక పోవఁ బెన్నెఱుల్
జడదము మేనితళ్కు చప♦ల ల్వీడి రాలెడుపూలు చిన్కు లం
చుమగునఁ జూచువారలకు ♦ నానమయంబునఁ దోఁచె నెంతయున్. 243

చ.*చనియెడుఁ గృష్ణుఁ డంచు విని ♦ చాన యొకర్తు పిఱుందుదోయియుం
జనుఁగవ గొప్పనుఁ నగలు ♦ చాల భరం బగుటఁ జడత్వ మొం
దిననడ సౌధ మెక్కుటకు ♦ నేరనిదో మది యూఁత చేసి *లో
డ్కొని చని చూపి తాను వడి ♦ డ్డాల్లి పడిం బయినుండి శౌరిపై. 244

వ. ఆనమయంబునఁ గొందఱు పురంధ్రీరత్నంబులు దమలోఁ దారు పరినంగించుచు
వానుదేవుం గాంచి యి ట్లనిరి. 245

పురవీథిం గలపురంధ్రులు శ్రీకృష్ణుం గని కరిశంసించుట.

సీ. ఇతఁడఁటే జగ మెల్ల ♦ నెనఁగింప దేవకి, కడుపుచల్లగఁ గన్న ♦ కొమకుఁగుట్టి
యితఁడఁటే నందునిఁ♦సతికిఁ బొ త్తిళ్లలో, బుడుతఁ డై వెలసిన♦ముద్దులయ్య
యితఁడఁటే వేపిల్లె ♦ నెల్లఁ బాల్మ్రింగడల్, వెన్నలు దొంగిలి ♦ తిన్నకొంటె
యితఁడఁటే చన్నుఁబా ♦ లిచ్చి చంపఁగ వచ్చుపూతనఁ జంపిన♦బూమెలాఁడు

తే, యితఁడఁటే వ్రేలఁ బెనుఁగొండ ♦ నెత్తినఘనుఁడితఁడఁటే మద్దులం గూల♦నేసినబలి
యితఁడఁటే వ్రేతలం గూర్మి ♦ నేలినవిభుఁడితఁడఁటే లోక మేలులఁ♦శ్రీశ్వరుండు.

---

† ఇనుఁడు = కర్తృవ్యసూర్యుఁడు. కజము = మందిరము.

* ఇందు మది యూఁతచేసిన దనఁగా నాభరణాదిభారముల స్త్రీ సౌధ మెక్కఁ జేతున్నను గృష్ణదర్శ నాపేక్ష యొక్కిం చెనని యభిప్రాయము.

సీ. ఇతఁడ కదా జగం ♦ బేర్చున ట్లేతెంచు, కార్చిచ్చు జల్లార్చి ♦ కాచె బ్రజల
నితఁడ కదా జగ♦ద్ధితము గావించెను, గాళీయఫణిఫణా♦గ్రిముల మెట్టి
యితఁడ కదా మహో♦న్నతు లయి గర్వించు, కంసాదిదనుజులం ♦ గెడడంచె
నితఁడ కదా జగ♦త్త్రితయ మగ్గింపంగ, యదుపృష్ణిభోజాంధ♦కాది నేలె

తే, నితఁడు కద రుక్మిణీశుఁ డై ♦ యెనక మెనఁగు, నితఁడు కద పారిజాతము♦నిలకుఁ దెచ్చె
నితఁడు కద సత్యభామకు♦హిలముఁ గూర్చె, నితఁడు కద సర్వలోక♦ము లేలునతఁడు.

క. ఘన మని చెప్పఁగ నగు నీ, తని పెనుననుసోగనెఱులు ♦ దబ్బర యనిన
జనులమనము లనునెమ్మ లు, కనినంతన రుతుక మంది ♦ క్రాలుట లేలా. 248

తే, కన్నుఁగవయును మిఁగాళ్లు ♦ కొన్నొమలగు, నవయవంబులఁ జూచి ♦ యంతి నితఁడు
మత్స్యకూర్మనృసింహాది♦మాన్యరూప, ములఁ జెలంగెమున్ని తోఁచు♦ముగుదలార.

క. ఈతఁడు హితుఁ డై బాంధవు, ఁ డై తివిరి మెలంగు మండ ♦ నవనిం బాండు
క్ష్మాతలపతిసుతులకు వి, ఖ్యాతయశస్కులకుఁ గాని ♦ కార్యము గలదే. 250

వ. అని యిట్లు బహుప్రకారంబులఁ బ్రస్తుతించుచుఁ బురంధ్రీరత్నంబులు దనపైఁ జల్లులా
జాక్షతపుష్పాదిశోభనద్రవ్యంబుల కానందించుచు నుందగమనం బవధరించి యుందర
ధరుం డల్లనల్ల రాజమందిరద్వారంబు సొచ్చి యచ్చట రథాసతరణంబు గావించి
క్రమంబున మూఁడుకక్ష్యాంతరంబు లతిక్రమించి నానావిధప్రాసాదోపశోభితంబును
బాండురప్రభాభాసమానంబును నవరత్ననిర్మితంబు నగుధృతరాష్ట్రనిమందిరంబు
సకుం దఱియ నరుగుటయు నలం డంతకుమున్న తన్నుం జేరవచ్చిన భీష్మద్రోణకృపసో
మదత్తబాహ్లికాదులతో బలరామానుజుం డెదు రేగి తోడితెచ్చి యాసనవిన్యాసనా
దులొనంగినం గొని ప్రీతుం డై పీతాంబరుం డెల్లవారిం బ్రణామపురస్సరకుశలప్రశ్నం
బులం బ్రసన్నులఁ జేసి మఁ గొనంగినమగధాశీర్వాదములతుం బ్రమోదించి ధృత
రాష్ట్రశాసనంబునఁ దన కని తెచ్చియుంచిన కాంచనోన్నతాసనంబున నాసీనుం
డయ్యె నయ్యెడ నెల్లదొరలుం దమతమస్థానంబు లలంకరించి రంతఁ బురోహితులు
రాజానుమతంబున నర్ఘ్యపాద్యాద్యుచితోపచారాభిపూజితులుం గావించి రనంతరంబ.

ఉ. పూజితుఁ డై రమాధవుఁ డపూర్వవిలాసవికాసహాసవి 251
భ్రాజితపూజితాన్యుఁ డయి ♦ రాకుమారుల నెల్ల మేలముల్
రాజిల గారవించి తన♦రాకకు రాకకు లోకమట్టు లెం
తే జనురాజలోకమును ♦ దే జెనఁగం బచరించి పల్కుచున్.

—●—●— శ్రీకృష్ణుండు విదురునిగృహంబున కరిగి కుంతిం దర్శించుట. —●—●—

క. సమయోచిత సంభాషణ, మమరఁ గురురాజువీతి ♦ కై తదనుజ్ఞన్
సమయమునుఁ గాంచి వీడ్కొని, విమలమతిం జనియె విదురు♦విడిదకు నంతన్. 253

వ. విదురుండును వడివడిం గడచి చని మంగళోపచారంబులతో సత్రణయంబుగా నంబు జాతు నెమర్కొని తనగృహంబునకుం దోడ్కొనిచని యథావిధినపర్యలం గావించి భయభక్తివినయవినమితోత్తమాంగుండై సాష్టాంగదండప్రణామం బాచరించి విరించిజనకుం గాంచి యిట్లనియె. 254

ఆ. పుష్కరాక్ష నీదుమూర్తిదర్శనమున, నెట్టిపాపి నాకుఁ బుట్టియుండె
నో వచింప నేల నీ వీనమస్తభూ,తాంతరాత్మ వెఱుఁగ నట్టిఁ డగుదె. 255

వ. అని విన్నవించి పాండవులు కుశలం బున్నవారే యని యడిగినం బన్నగశయనుండు వారివృత్తాంతం బంతయు నవిస్తరంబుగ నెఱింగించి వెనుక వానితోడం గూడి తనమేనయత్త యగుపృథాదేవి యున్న చోటి కరుగుటయు నామె తనమేనయల్లు నల్లంతచెంతల గని లేచి కొన్నియడుగులు వాచి కంఠాశ్లేషంబు చేసి చిరకాలంబు నకుం జూచినదిగావునం గొమార్లం దలంచుకొని యడలు పుట్టఁ జిత్తంబునఁ దత్తఱించుచు నెలుం గెత్తి యేడ్చుచు బాష్పపూర్ణనయనయుగళియై గాద్గదికంబు వొడమ నిట్లనియె. 256

కొడుకులం దడవుకొనుచుఁ గుంతి దుఃఖించుట.

సీ. బుధతపాగ్రయముఖుండి ధర్మవరు ధర్మాత్మ, గురుశిక్ష విద్యలం గొనినవారు
శూరాగ్రగణ్యులు శుద్ధమనస్కులు, నొండొరుఁ బాయుక యుండువారు
సర్వసమ్మతులు విశాలవక్షులు సుహృత్ప్రియు లని విఖ్యాతిఁ జేలువారు
సత్కార్యనిరతులు సత్యవాదులు వినీతక్రోధు లనుపేరఁ దనరువారు
తే, నాకుమారులు వారు లోకైకవినుతు, లయ్యు వైరులనికృతి రాజ్యంబు విడిచి
కన్నతల్లినిఁ బాసి సౌఖ్యంబు వీగి, యేగి రక్కట వనభూమి కేమి యందు. 257

ఉ. కంటికి మంటి కేక మయి కాలువ లయ్యెనుధార గట్ట నే
వెంటన మాన కేడ్చెమనవిత్రిని న న్నిటఁ బెట్టి పోవ వె
న్వెంటన వారి నంటి చనె వీడి మనం బిఁక గట్టి నైననే
నొంటరి నుంటి నిట్టివెత లొందఁగ నెవ్వరుసేని యుందురే. 258

ఆ. కాలధర్మమునను గడతేఱఁగాఁ దండ్రి, పంచబిడ్డ లిట్లు వాసి తల్లి
నివుడు తల్లిదండ్రు లిద్దఱు లేనివా, రగుచు నెట్లు వడిరో యెఱుఁగఁ దండ్రి.

శా. పాసాదాగ్రములందు రేల్ మృదులతల్పంబందు నిద్రించి సం
తోసం బేర్పడ మాగధస్తుతిరుతిఁ దుంగేభగంధర్వభే
రీనంరావమున న్నిరంతరమునుఁ రేపాడి మేల్కాంతు ర
య్యో సింహాదులబొబ్బ మేలుకొనునై యున్నారొకో నాసుతుల్. 260

తే. బ్రాహ్మణస్వస్తిపుణ్యాహ♦వాచనములఁ, బ్రాహ్మకాలములం దెవ్వఁ♦ బరఁగువారు
కుక్కలును నక్కలును గూడి♦ కూయ వినఁగ, నుండిరే ఘోరవనములఁ♦నోమురారి.

వ. అని మఱియును. 262

సీ. ప్రేమంతుఁడుఁ♦ సత్య♦ధృతియును దాంతుండు, శాంతుండు సజ్జన♦నన్నుతుండు
విశ్వజ్ఞుఁడుఁ♦ శీల♦వృత్తనంపన్నుఁ డ,జాతశత్రుఁడు సర్వ♦నమ్మతుండు
త్యక్తకామద్వేషుఁ♦ డాత్తభూతదయుండు, మతిమంతుఁ డమలధ♦ర్మజ్ఞవార్తి
కురుకులశ్రేష్ఠుండు♦ గుణనిధానము శ్రుత,నృత్తాధికుఁడు సాధు♦వృద్ధసేవి

తే, యంబరీషమాంధాతృయ♦యాతినహుష,భరతశిబిదిలీపాదివూ♦ర్వపసిద్ధ
రాజతల్లజులం బోలి♦క్రాలువాఁడు, ధర్మనుతుఁ డిప్పు డెట్లుండెఁ♦ దండ్రి చెపుమ.

మ. సకలక్షత్రియలోక మెన్నఁ గలనఁ♦ శౌర్యం బవార్యంబుగా
బకకిమ్మీరహిడింబకీచకముఖ♦ప్రత్యర్థులం బట్టి బా
హుళశాకాశల మేర్పడఁ దనిమి కో♦హో ద్యోగవేగాదులం
బ్రకటింపం బడి భ్రాతృశాసనమునఁ♦ వర్తించువాఁ డల్పుఁడే. 264

తే. అరయ నాగాయుతప్రాణుఁ♦ డైనభీముఁ, డనిలవేగుఁ డింద్రపరాక్రి♦మాంచితుండు
రుద్రికోపుఁడు శాంతుఁడై♦ మాద్రిమాటి,యెట్టు లుండెనో నా కాన♦తీవె కృష్ణ.

సీ. వేయిచేతులు గల్గి♦ వెలసినకార్తవీ,ర్యార్జును♦ నెదిరింప♦ నైనవాఁడు
బడి నొక్కతూకునఁ♦ బడఁగ నేనూఱమ్ము, లేయుకైవడి గల్గి♦ యెసఁగువాఁడు
వేయిచేతులఁజేసి♦ వెలుఁగున కెనవచ్చు,నచ్చంపుఁ దేజున♦ నలరువాఁడు
దమమునఁ♦ శమమునఁ♦ దబిసిరాయల కెత్తు,వచ్చి సత్యంబున♦ వఱలువాఁడు

తే, *క్షమను భూదేవిఁ బురుడించి♦ శౌర్యమునను
వాసవుఁ కైన యయి రాజ♦వరుల గెలిచి
కురుకులంబునకు స్వస్తి♦ గూర్చి వాసిఁ
గన్ననీభాతి విజయుఁ డై♦ ట్లున్నవాఁడు. 266

చ. దయ గలవాఁడు ధార్మికుఁడు♦ తత్త్వవిదుం డఖలాత్మశత్రుచ
ర్చయనుతుఁ డూర్జితుం డఖల♦నమ్మతుఁ డిమ్మహి నాకు నెంతయుఁ
బ్రియమున కైనవాఁడు మృదు♦విగ్రహుఁ డానహదేవుఁ డిప్పు డే
నయమున నొప్పుచుండెనో జ♦నార్దన నాకు నెఱుంగఁ జెప్పవే. 267

మ. సుకుమారుండు కుమారుఁ డూర్జితజన♦స్తోత్రాతిపాత్రుండు శ
త్రుకలాకోవిదుఁ డన్నదమ్ములబహిఃప్రాణంబు నా ప్రీతికిఁ

---

* సంస్కృతభాషయందు బాడబముఖదులకు భాతృసంజ్ఞ కలదు.

సుకృతాస్థానము నాకుఁ గన్నకొడు కాఁశూరాగ్రగణ్యుండు మా
నకులుం డేమయిపోయె నేమమున నుఁన్నాఁడో కడే మాధవా. 268

ఆ. తెప్ప వ్రాల్చినప్ప ♦ డెప్పుడు నాకన్న, కొడుకు కన్నుఁగవకుఁ ♦ బొడముచుండు
వాని నింక నెన్నఁడేని చూచెదుభాగ్య, మున్నదయ్య నాకుఁ ♦ గన్నతండ్రి. 269

క. ఇన్నా ళ్లెట్లో కడపితిఁ, గన్నకుమారులను జూడఁ ♦ గానక యింకన్
గిన్నులఁ గనకుండితి నే, నన్నా నాప్రాణ ముండుఁ♦నది కాదు నుమీ. 270

తరళము. కొడుకు లందఱుకన్న మిన్నగఁ ♦ గోడలిం గని కూర్తు స
ప్పుడఁతి కాయమ సద్గుణంబులఁ ♦ బర్వి సర్వవిధంబులన్
గడిమిఁ గాంచినసాధ్వి పుత్రుల♦కంటె హెచ్చని భర్తలన్
విడక వారలతోడ గోడడ♦విఁ భజించిన దక్కటా. 271

ఆ. అగ్నికల్పు లైన♦యట్టిపతుల్ గల్గి, పాటు లెన్నియేసి ♦ వడియె నకట
యూజ్ఞసేని నేఁటి ♦ కైన సుఖం బంద, కున్నఁ బుణ్య మనఁగ ♦ నున్నె జగతి. 272

ఉ. నాసుతు లందఱుఁ వనము♦నం బడుపాటులకన్న వేయిరె
ట్లాసతి నాఁడు సభ్యు లగు♦నందఱముందఱఁ బడ్డపాటు హె
చ్చై సమకూరి నామనము♦నందు నలందురఁ జేయు నక్కటా
యేసమయంబునం దయిన ♦ నివ్వరునే నటు లొంద నుందురే. 273

ఉ. ముందలఁ బట్టి యీడ్చి తమ♦ముందఱఁ జందనగంధి నట్లు చే
యుం దలకొన్నవానిఁ గని ♦ యుందఱు మందులువోలె నుండి రే
మందు ముకుంద దానియెడ ♦ రారసి మావిదురుం డొకండు తా
నందఱి దూఱె వానిఁ గొని♦యాడఁ దగుం గద వేయినోళ్లుల. 274

క. వానిమహత్త్వము శీలము, గానంబడి దెందునేని ♦ కమలాక్ష యొకం
డే నామగౌరవంబున, కైనట్టిదు వానిఁ బోలు♦నార్యులు గలరే. 275

వ. అని శోకవ్యాకులితాంతరంగయై తమకు దాయాదు లొనరించినయెడరు లెల్ల ననుక్రమంబుగం జెప్పి చెప్పఁ జాలనిజాలిక యయి తండోపతండం బగుకష్టంబు లెల్లం ద్రవ్వుకొన త్రెవ్వనిదైన్యంబునం బొంచజన్యధరుం జూచి వెండియును. 276

క. ఈకష్టము లొకయె త్తే, నీకష్టులపీట నుండి ♦ యీపదుమూఁడిం
డ్లీకరణి నొంటి నుంటల్, వాకొన నొకయెత్త యయ్యె ♦ వారిజనాభా. 277

తే. నాకుమారుల ధృతరాష్ట్రు♦నందనులను, నే నొకతెఱంగునం జూచు♦దాన నైన
బ్రకృతిదుష్టులు నా కిట్లు ♦ నికృతిఁ జేయు, చున్నవారి కేమందు ♦ నోముతుంద.

తే. నామనం బిట్టి దగునేని ♦ నలిననాభ, నాదునత్యంబునంజేసి ♦ నాకొమాట్లు
నీవు నరులను మను మాడి ♦ తీవి మెఱయ, మీవిజయ మేను గని మెత్తు♦భావముందు.

ఉ. ఇంతకు వారి నన్నఁ బని♦యేమి దయ న్వీడి కన్నతండ్రి న
న్నింతకుఁ గాఁగ భోజనకు ♦ నిచ్చెను బెంప నతం డెఱుంగ కీ
వంతున వీయింటి కిడె ♦ వారిజనాభ నినుంగు నైననాఁ
డంతకు నైతి నేఁ డిచట ♦ నంతకును న్మఱియంగ కైతిఁ బో. 280

ఆ. బాల్య మాదిగాఁగ ♦ బహుదుఃఖముల కైన,ననుఁ బోలువనిత ♦ లున్నవారె
వారిజాక్ష నాదు♦ బ్రదుకు దుఃఖములకుఁ,గాక యొక్కఫలము ♦ గలదె చెపుమ.281

ఉ. విజయుఁడు పుట్టినప్డు పృథి♦వీతల మెల్ల జయించి దిక్కులన్
నిజయశో మెక్కఁ జేయుచు న♦నిం గురువీరులఁ ద్రుంచి రాజ్యముల్
బ్రజ లలరంగ నొంది తన♦భ్రాతలతోడ సుఖించు నంచు న
క్కజముగ నభ్ర వాణి వలు♦క నిన్ని రెల్లరు తేటతెల్లఁగఁ. 282

క. అప్పలుకు రిత్తపోవునె, యెప్పటికే ధర్మ మనుచ ♦ దెనఁగెడునేనిఁ
జెప్పితి నిర్వాహకుఁడవు, దప్పింపఁగ నేరితరము ♦ దానవవైరీ. 283

తే. నాకు వైధవ్యమును ధన♦నాశనంబు, వైరమును గీడు సేయవు ♦ వాసుదేవ
కన్న బిడ్డలఁ బాసి యీ♦కరణి నుంట, చావుకన్నను గీడని ♦ చాటుచుంటి. 284

వ. కావున నీ వాధర్మరాజుం జూచినప్పుడు నామాటగా నిట్లు చెప్ప మని మఱియును.

కుంతి తనపుత్రులకుం జెప్ప మని కృష్ణునోఁ గొన్నిమాటలు చెప్పుట.

ఆ. పరుల నాశ్రయించి ♦ బ్రదుకుట నింద్యము, క్షత్రధర్మ మనికిఁ ♦ గడఁగు టరయ
ధర్మహీనుఁ డైన ♦ధరణీశ్వరుని బొంసు, నప్రతిష్ఠ దాన ♦ నఘము తెనయు. 286

వ. భీమార్జునులతోఁ ని ట్లని బోధింపుము. 287

తే. పుత్రులం గాంచు టేటికో ♦ క్షత్రియునకి, దాని కిడె పాపవిత్రకాలము ♦ దారసించె
ధర్మమును బెడఁ బాసిన♦దానికంటెఁ, బ్రాణమును బాయు మైనను ♦ బాడి యనరె.

ఆ. కపటతోడ నిట్లు ♦ తవిలి చెప్పము వికృ,తమున నైనజీవ♦నము జనునన
జీవనంబు గాని ♦ జీవనంబా మఱొం, డవని రాదవుట్టు ♦ వవుననయేని. 289

చ. అని మఱియుఁ దచించుఁ బవ♦నాత్మభవుండును ఫల్గునుండు న
చ్చెనటులమాటలుఁ మఱియుఁ ♦ జేసినచేఁతలు నంస్మరింపరో
యనఁ దగు నట్లు కా కలిగి♦నట్టిరయో నలపాండునందనుల్
గొనకొని ముజ్జగంబులను ♦ గూల్పక కాల్పక మిన్న కుందురే. 290

తే. క్షత్రియుం డగువాని కీ♦మండ భావ, మొప్ప దని నీవు తగునట్లు ♦ చెప్పి వారి
మదికి నుత్తేజ మొనరంగ ♦ మాటలాడి, యనికి మొనకట్టఁ జేయు మో♦వనజనాభ.

ఉ.*మాటలు వేయి నేటికి ర♦మాధవ మమ్మిఁకఁ బాల ముంచినఁ
నీటను ముంచినఁ గలవు ♦ నీవ భరం బిది యెల్ల నీపయిఁ
బాటిలు నీవు రాముఁడను ♦ బంచశరుండును మాకు నేడ్డడల్
మేటులు మిమ్ము నమ్ముకొని ♦ మే మిటు లుంటిమి భూమిపై మనఁ. 292

క. పుత్రసముఁడ వగునీవుఁ, బుత్రులు జీవించి యుండఁ ♦ బురుషోత్తమ నే
ధాత్రీస్థలిఁ గష్టములకుఁ, బాత్రమ నై యిట్టు లుండ ♦ భావ్యమె చెపుమా. 293

వ. అని యనేకవిధంబులం జెప్పి చెప్పి యేడ్చుచున్న మేనయత్త నూరార్చి పురుషో
త్తముం డిట్లనియె. 294

శ్రీకృష్ణుండు కుంతి నూరార్చుట.

మత్తకోకిలము. వీరపత్నివి వీరపుత్రివి ♦ వీరవిక్రముఁ డైన మా
శూరసేనునికిం జనించితి ♦ చొచ్చి తిక్కురువంశముఁ
ధీరచిత్తవు సద్గుణంబుల♦దీవి వెవ్వరు సాటి నీ
క్షీరసాగరయాంబునం దగు♦సీశ్వరేశ్వరి వెన్నఁగఁ. 295

ఆ. పాఱ్ఱురాల వట్టు ♦ లజ్జురాలితెఱంగు, దోఁప నోపరాని♦దుఃఖ మొంది
కుందఁ దగునె యోర్చి ♦ యుందురు సుఖదుఃఖ,ముల కెడంద నిన్నుఁ ♦ బోలువారు.

క. నీ కేను జెప్పవలయునె, లోకచరిత్రంబు లెల్ల ♦ లోఁ దెలిసినవై
నాకుందునె యిఁక మీఁదఁ, మీ కావదు లెల్ల బాయ ♦ మే లంద నగుఁ. 297

తే. నీఁకమారులు సామాన్య♦లోకులట్లు, తుచ్ఛసుఖములఁ గోరరు ♦ స్వచ్ఛ మైన
వీరసుఖమును బొందఁగఁ ♦ గోరుచుందు, రలఁతులం దీరువారె వా ♦ రమలచరిత. 298

ఉత్సాహము. సమయ మెల్లఁ గడవ నీఁది ♦ సాధ్వి నీకుమాఱ్లు నే
మమున నున్నవారు వారి♦మగువతోడ నిష్ఠ సీ
కమితభ క్తి మ్రొక్కినార ♦ మనుచుఁ జెప్ప మనిరి మీ
పాముననఁ జూతు వీవు వై భ♦వమున నొప్పవారలఁ. 299

వ. అని బహుప్రకారంబుల నాశ్వాసించిన సంతసించుచుం గుంతి మఱియు నిట్లనియె.

చ.‡ఎఱుఁగుదు నీవుభావ మఖ♦లేశ్వర నీనుడి తప్ప దెప్పుడుఁ
నెఱవేఱుఁ బాండుపుత్రులకు ♦ నెయ్యము వియ్యముఁ గూర్చుచుట్టముఁ

---

* బంచశరుండు = ప్రద్యుమ్నుఁడు. ‡ నెఱవేఱు = సిద్ధించు.

*గఱవుగురుండు కోర్కులిడఁ ♦ గల్గినదైవము నీవ కావునన్
దుఱఁగలి గాఁగ నీమదికిఁ ♦ దోఁచినరీతిని జేయు మీయెడన్. 301

క. నీవే బ్రహ్మము నీయం, దే వెలయుఁ బ్రపంచ మెల్ల ♦ దీనశరణ్యా
నీవాశ్యము వేదం బగుఁ, గావున నే నూఱడిల్లఁ ♦ గల నిఁకమీఁదన్. 302

వ. అనిన నౌఁగాత మని జనార్దనుం డద్దేవి నామంత్రణంబు చేసి ప్రదక్షిణనమస్కారంబు లర్పించి కదలి కతిపయపరివారపరివృతుండై పోయి నానాలంకారాలంకృతంబును బురందరగృహోపమంబు నగుమరోధ్యనునినగరు సొచ్చి మూఁడుకక్ష్యాంతరంబులు దాఁటి పరమశ్రీవిలసితంబును బర్వతోపమంబును నగుతదీయప్రాసాదరాజం బధిరోహించుటయు నట రాజసహస్రపరివృతుండై కొలువుదీరి యున్నసుయోధనుం డల్లంతదవ్వులం గని లేచి ప్రత్యుత్థానంబు చేసి తొడితెచ్చి జాంబూనదమయోన్నతాసనంబున నాసీనుం గావించి పూజించె నంతఁ గృష్ణుండు వారి నెల్లం గూరుచుండ నియోగించి నమయోచితసంభాషణంబులం బ్రొద్దుపుచ్చుచుండ గాంధారేయాగ్రజుండు గదాగ్రజుం గాంచి నేఁడు నాయందిరంబున వీం దారగింపవలయునని నిమంత్రించిన నతండు దాని కభినందింపమిం దెలిసిం దెలిసి యభ్యర్ణంబున నున్నకర్ణున కయ్యర్థం బెఱిఁగించి మరల మాధవుం దిలకించి మృదుపూర్వంబును శ్లోదర్కంబు గా నిట్లనియె. 303

శ్రీకృష్ణుండు దుర్యోధనునింటి కరుగుట.

మ. ప్రియబంధుండవు ధార్తరాష్ట్రులకు నీ♦ బ్రేమించు మాతండ్రి నీ
నయము న్మెత్తురు నీకుఁ గా నివుడు వి♦న్నాణంబునన్ భక్ష్యభో
జ్యయుతాన్నంబులు గూర్చి యుంచితిమి నీ ♦ వవ్వానిఁ గైకో విదే
మయ వారి న్మము నొక్కచక్కిఁ గని సా♦హాయ్యంబు గావింపవో. 304

క. ఈగతిఁ గావించుట కే, దేఁ గలదే కారణంబు ♦ తేటపడంగా
లోఁగక చెప్పుము నావుడు, గోవిందుఁడు వానికేలు ♦ గొని యిట్లనియెన్. 305

క. వచ్చినకార్యం బైనన్, ముచ్చటపడి కుమువవచ్చు ♦ మునుముగ గుమువన్
వచ్చునె దూతల కవ్వల, నిచ్చిన నీపూజఁ గొందు ♦ నే ననునంతన్. 306

మ. ధృతరాష్ట్రాత్మజుఁ డిట్లు వల్కె మధుపై ♦రీ లెస్స మాటాడవీ
పతిథిత్వంబును గొంటి కావునను గా♦ర్యం బైనఁ గాకున్న నా
తతభక్తిన్ భజియించు టొప్పు నని పా♦ద్యం బిచ్చి పూజింప నెం
చితి దానిం గొన నంటి వి ట్లనుట శ్వ♦శ్రేయుండె నీ కచ్యుతా. 307

* ఱుఱఁగలి = చిరకాలము.

క. నీకు న్మాకుఁ బైరము, పోకంతయు నైన లేదు ♦ పురుషోత్తమ నీ
వీకరణి నానతిచ్చుట, కేకతముం దోప దిట్టు ♦ లేటికి నాడన్. 808

వ. అనిన మందస్మితంబు చేసి గోవిందుం డమాల్యసహితుం డైనదుర్యోధనుం
దిలకించి యి ట్లనియె. 809

తే. కామమున లోభమున నర్థ♦కారణమున, ద్వేషమున సంభ్రమంబున ♦ రోషమునను
ధర్మముం బెడఁబాసి య♦ధర్మమునకు, నునికిపట్టయి పర్తింప ♦ నొప్ప దెవఁడు. 810

ఉ. ప్రేముడి నాదరించి తగఁ ♦ బెట్టినయన్న మొకంబు లేమిఁ జే
దీమన మేద డెప్పరవుఁ♦డెప్పర మైనవు డిడ్డయన్న మొం
డేమతినే భుజింప నగు ♦ నీవు ప్రియుండవు కావు మాదెనఁ
లేమిఁడి లేదు మా కిచట ♦ లియ్యము కాదు మనంబు తిండికిన్. 811

ఉ. వగతుఁడ వీవు పాండవులు ♦ పాణినమానులు నాకు వారితో
దెగనిపగన్ వహించితివి ♦ దెప్పరముల్ దగిలించి ధర్మముఁ
దెగడితి న్యాయ మన్ననుడి ♦ నీదెన నున్న కిరాతధర్మముఁ
దగిలితి విట్టినీగృహము♦నఁ మముబోంట్లు భుజింప నొప్పనే. 812

మ. *గుణసంపన్నులు పాండవేయు లని నీ♦కుం దోప దాధర్మర
క్షణలగ్నాత్ముల నీవు పుట్టినమొదల్ ♦ గా నిట్లు కష్టంబునం
దణుమాత్రంబును గొంక కుంచితివి స♦ర్వానర్థమూలంబ వీ
పణిపాతంబులు నీమ్మదూక్తులును జె♦స్పంబోక మే నెన్గదున్. 813

శా. ఏకత్వంబును బొంది పాండవులు నే♦నే యూటఁ దచ్ఛాత్రవుల్
నాకుఁ ఖాత్రివు లమ్మహాత్ముల ప్రియుల్ ♦ నాకుఁ బ్రియుల్ గావునఁ
నీకంటెం బరుఁ డొక్కరుండు నఁటె యీ♦నిర్మాణమం దెందునే
నీకుఁ లాతిని నే నసత్య వలయునే ♦ నీచిత్త మూహింపదే. 814

క. కామక్రోధవశంబున, నై మానమున నెఱుక లేని♦యట్టిం డగుచున్
సామాన్యబుద్ధి గుణవ,ద్రామణులం గలఁచువాఁడు ♦ దగు నధముఁ డనన్. 815

తే. సుగుణవంతుల జ్ఞాతులఁ ♦ జూచి యోర్వ్, లేనివాఁ డింతనే చచ్చు ♦ మానసమునఁ
బ్రియులు గాకున్న వారినిఁ♦బేమఁ జూచు, వాఁడు చిరకీర్తి కై యెప్ప♦వనుధయందు.

క. పగతురయింటం గుడుచుట, పగతురకుం బెట్టు టుచిత♦పద్ధతి గా దీ
బగతుఁడను మీకు దుష్టం, బగుమీకుం దారగింప ♦ ననుమతి నీయన్.

---

* పణిపాతము=అభివాదము.

శ్రీకృష్ణుండు విదురునింటికిఁ జని భుజించుట.

క. ఒకవిదురునియన్నము నే, నకలంకము సాపడంగ ♦ నగు ననుచుఁ నం
దకపాణి వాని వీడ్కొని, నుకలుం డగువిదురునింటఁ ♦ జొరఁబాఱఁ జనెన్. 318

వ. అంత శాంతనవభారద్వాజకృపభాహ్లికాదు లనుసరించి చని విదురగృహంబున విశ్రమించినవానుదేవుం గని దేవా మేము మామాయిండ్లకడ దేనర నర్చింప నానావిధాన్నంబు లాయితంబు గావించుకొని నీరాక కెదురుసూచు చున్నవార మని విన్నవించిన నతం డందఱి నన్నిచందంబుల నానందసాగరంబునం దోలలాడంజేసి మీాయిచ్చునర్వాపచితులు నాకు వచ్చె మీరు విచ్చేయుం డని వారి నంపివుచ్చె వారును వాని నామంత్రణంబు నేసి నిజనివాసంబులకు నిర్గమించి రనంతరంబ విదురుండు తననదనంబున సర్వలోకపూజార్హుం డైనదాశార్హునకు మజ్జనాద్యుపచారంబు లాచరించి యనేకవిధాన్నపానంబులు నివేదించిన నతం డన్నియుం బరిగ్రహించి మించి నవేడ్క వేదవిప్రుల రావించి ముందఱి నాని కందఱికును మృద్రసోపేతంబుగా మృష్టాన్నంబు వెట్టించి వెట్టించినదవిణం బర్పించి సత్కరించి పిమ్మటం దాను మరుద్గణపరివృతుం డగుమరుత్పతియుండును బోలె నకలపరివారపరివృతుండై విదుర దత్తంబులును శుచిత్వోల్లసితంబులును గుణవంతంబులు నగుచతుర్విధాన్నంబు లారగించి విశ్రమించె నంత దినాంతం బగుటయు మృదులశయ్యాతలంబున సౌఖ్యారంబుగం బండుకొనియున్నపుండరీకాక్షు నిరీక్షించి విదురుండు వినయవినమితోత్తమాంగుండై యిట్లని విన్నవించె. 319

విదురుండు కృష్ణునితో సంభాషించుట.

క. భవదాగమనము సఫలం, బవునది కా దనుచుఁ దలఁతు ♦ నభిమానఘనుం
డవమతి నేయఁ జూచెనుఁ, దివువారిలనేని నీవు♦తెంబునఁ జనునే. 320

సీ. అర్థధర్మాతిగుం ♦ డసృతప్రియుఁడు మందబుద్ధి మానఘ్నుఁడు ♦ మూర్ఖమానిఖలుఁడు కృతఘ్నుఁ డాఁగ్రహనమాపిష్టుఁడు, నీతిబాహ్యుఁ డధర్మ ♦నిరతుఁ డలఁతియకృతనిశ్చయుఁడు కా♦మానుసారి దురాత్ముఁ, డింద్రియవశగుఁడు ♦ హీనచరితుఁ దకృతమనీషుఁడు ♦ నికృతిప్రియుఁడు మిత్ర,విద్వేషి మూర్ఖన♦విశ్రుతుండు

తే, మతియు బహువిధదోషస♦మన్వితుండు,ధార్తరాష్ట్రుఁడు నీమాట ♦ తనకు శ్రేయమైన విని యట్లు నడచెనుఁ♦నట్టివాఁడు, కాఁడు కానప్ప డిట్లగుం ♦ గార్య మనఘ.

వ. మతియు దురభిమానఘనుం డగుదుర్యోధనుండు తనకు భీష్మద్రోణకృపాశ్వత్థామ జయద్రథాదియోధాగ్రగణ్యులపెనుఁబాఁవును దేశదేశాగతమహారాజలోకసాహాయ్యంబునుం గల దని గర్వించుటయ కాక కర్ణుం డొక్కరుండు పాండవుల నుక్క-

డంచి నిజమనోరథంబు నెఱవేర్చు నని నిశ్చయించుకొని యున్నవాఁ డివుడు నిన్ను మన్నించి నంధి గావించుకొనం దలంచినవాఁడు కాఁడు నీ విట వత్తు వని వినిన యప్పుడ తానుం దనపరివారంబును బాండవుల కేమియు నీక యి మ్మనునమ్మురా రాతితో నెక్క-నక్కెంబు లాడి పుత్త మని తమలోఁ దారు నిశ్చయించుకొని యున్న వారు వారికడ నీసంధివచనంబులు చెవిటివానికడ శంఖం బూఁదినట్లు నిరర్థకంబు లగు నిర్మర్యాదు లగువారియొద్ద నీప్సితంగము మూలసల్లెలోని వేదఘోషముం బలె నగు నింతియ కాక దిగ్విజయంబునాఁ డర్జునుచే నోటుపడినరాజు నెల్లరును వీరికి భీతి యై ప్రాణంబు లర్పింప నైన నున్నవారు కాన విజయంబు తమక యగు ననియుఁ దామ నిష్కంటకంబుగా రాజ్యం బేలువార మనియు నువ్విళ్లూరుచున్న వారు వారు క్రూరులు వారితలంపులు క్రూరంబులై యుండుం గావున నీ వాశ్రమ మధ్యంబునకుం బోయి ప్రసంగించుట పొసంగియుండ దని నామనంబు శంకించుచు న్నది నీవు మహానుభావుండవు దేవదానవాదు లైన ని న్నెదిరింప నోపరు నీబుద్ధివి భావపారుషాదు లే నెఱుంగనివి కా వైన నీ సందుఁ బోవలదు నాకుఁ బాండవుల యందును నీయందును గలభక్తిసాహార్దబహుమానాదులంజేసి యిట్లు చెప్పుచుంటి సర్వదేహాంతర్యామి వగునీవు నాచిత్తం బెఱుంగకుండ వని సాహసించితి నని చెప్పిన విని శ్రీకృష్ణుం డతని దిక్కు మొగంబై సగౌరవంబుగా నిట్లనియె. 322

శ్రీకృష్ణుండు విదురునితోఁ బ్రసంగించుట.

ఆ. ప్రాజ్ఞ డెట్లు చెప్ప ♦ పండితుం డెట్టులు, పలుకు నుహ్యదుఁ డెట్లు ♦ తెలియఁ జేయుఁ
దల్లిదండ్రు లెట్లు ♦ తవిలి బోధించుర, ట్లీవు చెప్పనట్టి ♦ దెల్ల హితము. 323

తే. నిజము ధర్మార్థయుక్తము♦నీదువచన,మెఱుఁగుదు సుయోధనుని రాజు♦లెల్ల నివుడు
వైరమున వచ్చి వానిని♦జేరుటయును,గర్వి యగువాఁడు నామాట♦కాద యనును.

వ. అయిన నాకారకుఁ గారణంబు సెప్పెద నవహితుండవై విను మని మఱియును.

తే. సాశ్వరథకుంజరంబుగ ♦ నఖిలజగతి, ఘోరమృత్యుముఖంబునఁ ♦ గూలునప్పు
డుద్ధరింపఁ బ్రయత్నము ♦ బుద్ధిమంతుఁ, డైనవాఁడు పొనర్పంగ ♦ నగును గాదె.

తే. కార్య మైనను గాకున్నఁ ♦ గాని నరుఁడు, మంచిచెడ్డలు సేయంగ ♦ నెంచినంతఁ
దక్కలము నొందఁ గలఁ డని ♦ధర్మవిదులు, పలుకుదురు గాన వచ్చితిఁ♦దలఁచి యిట్లు.

ఉ. చుట్టములందు వైర మది ♦ సూరెలవారికిఁ జేరఁ బాఱుచో
నట్టియెడ నసమర్థుఁ డగునట్టిఁడు దాని నడంచుయత్నముఁ
బట్టి యొనర్ప నే ననుచుఁ ♦ బల్కుఁడు రందున నిందు నందునుఁ
బుట్టినవైరముం దొలఁగి ♦ పోవఁ బ్రయత్నము సేయ నెంచితిఁ. 328

ఉ. పొందు పొసంగఁ జేయుటకుఁ ♦ బూనిననాఁడి విందురేని యిం
దందును సౌఖ్య మందుటకు ♦ నయ్యెడు నందున నేను బుణ్యముం
గందును లేకయుండిన జ♦గంబున నీధృతరాష్ట్రనందనుల్
పొందుగ రాజ్య మేలఁగల♦పోఁడి నెనంగ రటంచు నెంచెదఁ. 329

తే. నేను మాధ్యస్థమును బూని ♦ వీనికడకు, రాయబారము నడపంగ ♦ రాకయున్నఁ
జాలి తా నుండి కృష్ణుఁడు ♦ సంధిసేయఁ, బోవఁడయ్యె నటంచు రీ♦భూమిజనులు.

వ. అట్టినిందం దొలంగించుకొనుటట్టిదియు నిందు నాకు సిద్ధించు శుద్ధమనస్కుండగు ధర్మజునిమతంబు నిట్టిదియు కావున నే నిట వచ్చితి నాసంధివచనంబు వీరికి నచ్చక నాపైఁ గోపించి కానిపనులకుం గడంగుదురేని నాముందు నిలుచువా రిందు మందున కైనం గానరా రని యెఱుంగుదు మనిన విని వివరుండు వివేకవినయుండు నావున నట్లగుం గాక యని వాని నామంత్రణంబు చేసి నిజశయనతలంబునకు నిర్గమించె నంత ననంతశయనుండు నాహంసతూలికాతల్పంబున శయనించి సుఖనిద్రాం గాంచె నని చెప్పుటయును. 331

క. అని చెప్పిన విని శౌనక,మునిముఖ్యులు సూతుఁ జూచి ♦ కురుపురు షాంతం
బొనరించినమహనీకార్యము, విన నిష్ట మొ మాకుఁ దెలుప ♦ వే సూతసుతా. 332

వ. అని యడుగుటయును. 333

ఆశ్వాసాంతము.

మ. భగవంతుండవు నీకటాక్షమునకుం ♦ బాత్రుండ నే నన్నిటఁ
దగ నీసేవ యొనర్చినందులకు నా♦దైవంబ వై వీడిపో
వఁగ నుంకించెదు ప్రాణవాయువుల ని♦ల్వం బెట్టి నాపట్టఁ గా
చి గటాక్షించితి విట్టిదిఁ మహితునే ♦ చిత్తంబునం దీశ్వరా. 334



శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—పంచమాశ్వాసము.

———o———



కరుఁడై సచరాచర
లోకంబుల నెల్లఁ బోచు♦లోకేశుఁడు సు
శ్లోకుని ముక్తిలపురీ
శ్రీకలితుని ఁ బద్మదళాక్షీ ♦ జేకొని పోచుఁ. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సుఖనిద్రం గాంచినకాంచ
నాంబరధరుండు మఱునాఁ డరుణోదయంబుఁ వేణువీణాదిమంగళవాద్యత్రంబులవల
నను పంచిమాగధగానంబులవలనను మేలుకాంచి కాల్యకరణీయంబులం దీర్చి జప
హోమసూర్యోపస్థానాదులం గావించి భూసురోత్తముల కుత్తమగోహిరణ్యర త్నాదు
లొసంగి పూజించుచుండె నాసమయంబున సుయోధనుండు సౌబలసమేతుండై
వచ్చి కురుముఖ్యుండు భీష్మముఖ్యులతోడం గూడి కొలువుదీరి నీరాక కెదురునూచు
చున్నవాఁ డని విన్నవించినం బొంచెజన్యధరుండు వారి నాదరంబునం దిలకించి నే
నిచె వచ్చుచుంటి ననుచుండ దారుకుండు తే రాయితంబుచేసి తెచ్చినం గని తాను
ధౌతాంబరకౌస్తుభాద్యలంకారాలంకృతుండై యగ్నిహోత్రసకును బ్రాహ్మణో
త్తములకునుం బ్రదక్షిణసమస్కారంబు లాచరించి గరుడకేతనవిరాజితంబును
రత్నరాజివిభూషితంబును నగునిజరథం బధిష్ఠించి కురుజనపరివేష్టితుండును వృష్ణిజన
పరిక్షితుండును నై కదలె నప్పుడు. 2

శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రునికొలువుకూటంబున కరుగుట.

సీ. దాశార్హుననుమతి ♦ ధర్మవిదుం డైన,విదురుండు హరివెనక్కఁ ♦ వేడ్కఁ నిలిచె
శకునిమనోజ్ఞను ♦ లోకరథంబున నెక్కి, వనజనాభునిరథం ♦ బనునరించి
రచ్యుతునిపిఱుంద ♦ నానన్నముగఁ గృత,వర్మసాత్యకులతే ♦ ర్వఁటలుచుండె
వృష్ణిభోజాంధక ♦వీరులు రథగజ,తేజులతో హరి నంటి ♦ చనిరి వెంటఁ

లే, బ్రాసకుంతాసితోమర♦పరశుపాణు, లై నవీరభటుల్ కూడి ♦ వేనవేలు
మాధవునితేరిముందఱఁ ♦ గోధరసము, కనుల నొల్కుచు నడచిరి ♦ గండుమిగిలి. 3

వ. మఱియు నేనూఱు గజంబులు వేయి రథంబులును వేనవేలు గుఱ్ఱంబులును నగర
వీథిం జనుదాళార్వ్ నర్వగతి ననుసరించె నట్టినంకులనమయంబునం దెగసినఘరా
గంబు మాతంగమదధారాసిక్తంబై రాజమార్గం బలంకరించె శంఖభేర్యాదినినాదం
బులతో ఛత్రచామరాదిరాజోపచారంబులు విరాజమానంబు లయ్యె ని ట్లతిశ్వై భ
వంబునం దరలునప్పు డప్పురంబునం గలవా రెల్లరు నెల్లవోటులనుండి చూచుచుం
దోచిన క్లిల్లఁ బ్రస్తుతించి రమ్మధురాలాపంబు లాలించి సంతసించి సాదరంబుగ
వారిం గటాక్షించి మందగమనం బవధరించి ముదరధరుండు పుండరీకాక్షుం డేతెం
చుండై సభాభవనంబున కింతదూరంబుం జేరుటయుఁ దదాగమనాభిజ్ఞాంబుగ
నై నవీనాదినినాదంబునం దెలిసి సభాసదు లెల్లరు నల్లంతదవ్వుల నెదుర్కొని రంత
రథాకాంతుం డవతరధాపతరణంబు చేసి విదురసాత్యకులిరుగడం గైకొండ లోనంగఁ
గర్ణదుర్యోధనులగ్రిభాగంబున నడచిం దొలంగఁ గృతవర్మాదియాదవులు వెన్నంటి
నడువ గదలి నుధర్మోపమంబై రమణీయకం బై నకురురాజసభాభవనంబునకుం
దతీయ నరిగె నవుపు భీష్మద్రోణాదు లాహృతరాష్ట్రుం బురస్కరించుకొని పురుషో
త్తమునకుఁ బ్రత్యుత్థానంబు చేసి మోదితెచ్చి కనకమయాసనంబున నానీ
గావించి పూజించి రంత. 4

క. పూజితుఁడై భద్రాసన, రాజితుఁడై శార్ఙ్గపాణి ♦ రాజుల కెల్లం
దేజ మెసఁగించుచు న, న్యాజకృపం దేల్చుమండె ♦ నానమయమునన్. 5

ఆ. అంతరాళమందు ♦ నట సహూగతులై న, దేవయునులఁ గాంచి ♦ దేవదేవుఁ
డాపగాతనూజు ♦ నరసి వారి మునీంద్రు, లేగుదెంచుచుండి ♦ రిలకుఁ గంటె. 6

క. వారలు రాజుల నెల్లన్, గారవ మూరంగఁ జూడఁ♦గా నిచ్చోటికిం
గోరికమెయిఁ జనుదెంచి, వారల కాసనము లిచ్చి ♦ వలయుం గొలువన్. 7

క. దేవర్షులఁ బూజింపక, యేవారుం గూరుచుండ ♦ నివు డొప్ప దనన్
దేవనదీసూనుఁడు ముని, దేవేంద్రుల నెదుటఁ గాంచి ♦ లేరినభక్తిన్. 8

వ. సంభ్రమించి లేచి సభాద్వారంబుకడకుం జని వారి నెల్లం దోడ్కొనివచ్చి కాంచన
మణిమయచిత్రాసనంబులం గూరుచుండంబెట్టి పూజించె నంతఁ గసాంతకుండును
దక్షిణరాజలోకంబునుం గూరుచుండి రయ్యవసరంబున. 9

సీ. హరిచెంత రాజరా♦జానుజుం డిడినగ, ద్దియమీఁద సాత్యకి ♦ తేజరిల్లె
నట వివింశతిదత్త ♦ వసుషేణముల ముద, మారంగఁ గృతవర్మ ♦ గూరుచుండెఁ

గర్ణదుర్యోధనుల్ ♦ కమలాయతాక్షుని,చెంత నేకాసనా♦సీను లైరి
యిట్టమితాదులు ♦ వేష్టింప గాంధార,విభుఁ డొక్కచో నుప♦విష్టుఁ డయ్యె
లే, విదురుఁ డావాసుదేవుని♦పెనుకచక్కి, వానివీరముపైఁ జేయి ♦ వైచి కూరు
చుండెనొకపీఁటమీఁదఁగు♦రూద్వహులును,గూరుచుండియందందుఁ♦గోర్కిఁదీఱ. 11

వ. తదనంతరంబ.

క. ఆతనిసుమనమదేహ,ద్యుతు లెల్లెడ వెల్లివిరియ ♦ ద్యుమణి యసు మహో
న్నతిఁ దగెఁ బీతాంబరుఁ డా,శ్రితజనులకు నింపు నింపు♦చెల్వం బొప్పన్. 12

తరళము. కొలువుపుకూటమునందుఁ బొం దయి ♦ కూరుచుండినదండివా
రలమనోహరమూర్తిచెల్వము ♦ నారఁ గ్రోలిరి కన్నులన
మ్ములు నొగిం దనుపార వేల్పుల♦బువ్వఁ గ్రోలినలీలమై
వెలసి యక్కొలు వప్ప డొప్పెను ♦ వింజ మాఁ కసినట్టు లై. 13

వ. ఇట్లు నిశ్శబ్దంబై యున్నసమయంబున. 14

ఆ. రాజు లెల్ల వినఁగ ♦ రాజీవనేత్రుండు, కాలమేఘగర్జ♦కరణిఁ గ్రాలు
నులివు కలయఁ బర్వ♦ జలుపుచు ధృతరాష్ట్రి,మనుజవిభునిఁజూచి ♦ యనియె నిట్లు.

కృష్ణుండు ధృతరాష్ట్రునితోఁ దనవచ్చినకార్యంబు నివేదించుట.

ఉ. భూవర వారు వీరు పొర ♦ పొచ్చెము లే కెదఁ బొంది యుంటకుఁ
భావముచేసి సంధి సలు♦పం జనుదెంచితి నిన్ను వేఁడికో
నీవు సమస్తము దెలియ ♦ నేర్చినవాఁడవు నీకుఁ దెల్పఁగా
నేవియు నెంచనుం గలుగ ♦ వేమని నీకు వచింతు ధర్మముల్. 16

ము. శ్రుతముఁ వృత్తము నానృశంస్యమును గా♦రుణ్యంబు సత్యంబు స
న్నుతశీలంబును నార్జవంబు ఋమయుఁ ♦ శుద్ధస్వభావంబు ను
న్నతవిఖ్యాతియుఁ గల్గి వంశములలో♦నం బేర్మి నొ యున్న భా
రతవంశం బిటు నీనిమిత్తమునఁ బో♦ర్మానంగ నో టొప్పనే. 17

తే. నీవు శాసించువాఁడవు ♦ నిఖిలశలుష,ములను నీవుత్రు ల్పిట్లు క్రూ♦రులవిధమున
ధర్మ మర్థము వెనుఁజెట్టి ♦ దైత్యవృత్తి, దవిలి యుండ నుపేక్షింపఁ ♦ దగునె నీకు.

చ. వినుము నరేంద్ర లోభగుణ♦విశ్రుతులై భవదీయనందనుల్
మనమునఁ దారతమ్య మను♦మాట యెఱుంగక శిష్టు లైనవా
రినిఁ దెగనాడి బంధువుల ♦ రిత్తగలంచి వివేకశూన్యతం
గొని కులనాశనం బగుట♦కుం దలపోయుచు నుండి రార్యు. 19

క. కొడుకులకు బుద్ధి సెప్పక, యెడ నొప్పరికించుచుంటి♦వే నీకమ్మాదక్
బుడమికి నెల్లం జేటగు,నెడ రగు దెంచెడిని నిక్క♦మిది పృథివీశా. 20

ఉ. ఈ వొకయింత యెంచితివ♦యేని శమం బగు నెంతవాటి యో
భూవర భార మంతయును ♦ బోల్పగ నీతల నిల్చియుండె నీ
పీవరకౌరవాన్వయము ♦ నేలఁ దలంచితివేని పుత్రులం
బోవఁగనీకు మెండుగతిఁ ♦ బ్రోవఁగఁ జూపుము పాండవేయులన్. 21

క. నీమాటకు నెదురాడఁగ, నేమెయిఁ దలపోయ రెవరు♦నేని శమంబే
నీసుది కైనం బుత్రుల, కే మేమి వచింతొ నిట్లు ♦ మెల్లకులంబున్. 22

తే. కౌరవులుఁ బాండవులు లోనఁ ♦ గలఁతిలేక, నాఁతిఁ గైకొని యుందురే ♦ సర్వలోక
ములకు మే లగుఁ బోరితం ♦ బలముకొనిన,యేని తలఁదన్నునాపద ♦ లెన్నొ వచ్చు.

ఉ.*పొందు పొసంగఁ జేసితివ♦పో భవదీయుల కారె పాండవుల్
దందన లేనిచిత్తములఁ ♦ దారు మెలంగుదు నీవిధేయులై
యుందురు నిన్ను మార్కొనఁగ ♦ నోపఁడు దేవసమేతుఁ డింద్రుఁడున్
బందలఁ దక్కునుంగలుగు♦పార్థివులన్ వచియింప నేటికిన్. 24

వ. మతియు భీష్మద్రోణకృపాశ్వత్థామవికర్ణబాహ్లికసోమదత్తాదు లైనయిందలివీరులును
యుధిష్ఠిరభీమార్జుననకులసహదేవసాత్యకిధృష్టద్యుమ్నధృష్టకేతుప్రభృతు లైనయం
దలివీరులుసుం గలసి నీవారై నీ కైశ్వర్యంబు సంపాదించుచుండ నిన్నుఁ గలహించి
కన్నెత్తి యైనం జూడఁ గలవాఁడు మొదునకైనం గానంబడండు నీవు లోకేశ్వ
రుండవై పుత్రపౌత్రమిత్రకళత్రపితృభ్రాతృసహితుండవై సుఖజీవనంబు సేయుచు
శ్రేయంబు లందఁగల వాకర్ణింపుము. 25

స్రగ్ధర.†నీవారై పాండవేయుల్ ♦ నిఖిలవసుమతిన్ ♦ గెల్చి నీ కిత్తు రంతన్
నీవే సర్వేశ్వరుండై ♦ నెతిఁగొని జగతిన్ ♦ నిల్తు వైశ్వర్యయుక్తిన్
దేవాధీశుండు నీకుం ♦ దిరుగుసుపడుచుం ♦ దేబెయై చేతఁ జిక్కున్
దేవా నీచిత్తమందుం ♦ దెరలనికరుణం ♦ దేల్పుమా ధర్మసూతిన్. 26

క. కొడు కాడించెనుఁ ట్లా,డెడివాఁడవ యగుదువేఁగ♦డిందిరణంబై
కొడుకులు కొడుకులకొడుకులు, పుడమిఁ బడ స్వినఁగఁ గందు ♦ పో యింతటిలోన్. 27

ఆ. తాను గన్నవారుఁ ♦ దమ్ముఁడు గన్నవా, రెన్న నొక్కరూప ♦ యిభపురీశ
పాండురాజపుత్ర ♦ లొండె నీపుత్రకు, లొండెఁ గలన నీల్గ ♦ నోగె నీకు. 28

---

* దందన = మాయ; † దేబె = దీనుఁడు;

మ.¶కృతశస్త్రాస్త్రులు వారు వీరు రణకాం♦క్షీత్వంబు మీఱ న్మహీ
క్షీతులం బెక్కుఱఁ గూర్చుకొంచు రణముం ♦ జేయంగ నైనంతటఁ
క్షీతినాథోత్తము రెండువీడులవ్రజల్ ♦ క్షీణింతు రద్దానికిఁ
మతి నూహించిన నీవ కారణమయై ♦ మండ్రాడు దామోదరా. 29

వ. కావున. 30

ఉ.స్వమేలు దలంచి కోపమును ♦ మ్రింగి శమంబునఁ జేరియున్నభూ
పాలుర నెల్ల సత్కృతులఁ ♦ బొత్తులఁగా నొనరించి యిండ్లకుఁ
బో లలి వీడుకొల్పు టది ♦ పోలును నీకును నీప్రజాలికిఁ
మేలిమియుఁ సుఖం బనము ♦ మిమ్మటమై లభియించు భూవరా. 31

వ. అని మఱియును. 32

ఆ. విన్ననాఁటనుండి ♦ పితృవిహీనులఁ భ్రాంసురాజసుతులఁ బెంచి ♦ రాజులంగఁ
జేసి నివును కరుణఁ♦జేసి రక్షింపుము, కన్నకొడుకులట్లు ♦ గాంచి వారి. 33

వ. మఱియు వారు నీకేటికో ల్లిడి విన్నవింపు మన్న తెఱం గెఱింగించెద నాకర్ణింపుము.

సీ. అధిప నీశాసన ♦ మూదలం గొని మేము, వనవాస మజ్ఞాత♦వాసము నొగిఁ
గడతేర్చి మముఁ బో్వఁ ♦ గలపు నీ వనునాస, నుంటిమి ధర్మంబు♦వెంట నీవు
మారాజ్యభాగంబు ♦ మా కిచ్చి మనుపుము, నమ్ముకొంటిమి నిన్ను ♦ నెమ్మనమునఁ
దల్లియుఁ దండ్రియు ♦ దైవంబ వీ వని, తలఁచును మ్మేలంగఁ ♦ దగును నీకు

ఆ, మంచిమార్గమందు ♦ మమ్ముఁ బ్రవర్తించు,నట్లు చేసి నీవు ♦ నట్టిమార్గ
మందుఁ బాఁదుపడిన♦యట్టిఁడవై లోక, మందుఁ బెంపు సొంపు ♦ నందు మధిప.

వ. మఱియును. 36

ఉ. ధర్మ మధర్మవిద్ధ మయి ♦ తప్పెసునప్పుడు ధర్మవేత్త లా
ధర్మము నిల్పఁగా వలయుఁ ♦ దా రటు వోవక మిన్నకున్నచో
ధర్మమ శేల్యమట్టు లయి ♦ లా నది యొడ్డున నున్న చెట్ల న
ట్లూర్మికఁ గూల్చివైచు సభ ♦ నుండినవారల నెల్లఁ దెల్లఁగన్. 37

వ. అని చెప్పి యీయర్థంబ సభానదులకుం జెప్ప మనిరి దీని కెవ్వ రెట్లు చెప్పుదురో
చెప్పం డని ధృతరాష్ట్రుఁడెసం గని వెండియును. 38

తే. ధర్మ మర్థంబు విడువని♦దారి వట్టి, నత్య మేను వచించితి ♦ శాంతిఁ బూని
వారిహితంబ మెల్లను ♦ వాని కిచ్చి, మి త్తివాతఁ బడక యుండ ♦ మెలపు వ్రజల. 39

¶ మండ్రాడు = నంతాపించు. § మిమ్మటము = మిక్కుటము.

చే. ఎఱుఁగుదు వజాతశత్రుని♦వృత్త మెల్ల, నతఁడు నీయందు నీపుత్రు♦లందు నెట్టి
చిత్తమున నుండునది యు నే♦ఁజెప్పనేల, యెట్లు చేసిన ని న్నాశ్రి♦యింప నెంచె. 40

మ. వెడలంగొట్టినఁ జిచ్చువెట్టినను హృ♦ద్వీధిఁ విరోధం బతం
డిముకో కెప్పుడు భక్తితత్పరత ని♦న్నే కొల్చుమఁ రాజ్య మే
లెమునాఁ డెల్లనృపాలురఁ గెలిచి దో♦ర్లీలా దదీయోన్నతుల్
వఱిఁ దాఁ గైకొని వచ్చి నీ కొనఁగె దే♦వవ్రాత మగ్గింపఁగఁ. 41

ఉ. ఈకరణిఁ ధరాతలము ♦ నేలుచునుండఁగఁ గన్నుఁ గుట్టునో
నీ కనునట్లు తోఁచెడిని ♦ నిక్కొను కానుబలాత్మజన్మునిఁ
గైకొని చూడమాడి కుతు♦కంబునఁ దద్ధనముఁ హరించుటే
కాక సభాస్థలిఁ ద్రుపద♦కన్యక ముం దలఁ బట్టి యీడ్చఁడే. 42

ఉ. ఇంతయు నీ వెఱింగియు స♦హించితి కా నిది కూడ దంచు నా
క్కింతయు నీకుమారు నన ♦ నెంచవు కించుఁదనంచు దోష ని
ర్లింతవివత్తునం బడియు ♦ నించుక ధర్మము తప్పఁడయ్యె దు
ర్దాంతపరాక్రముం డయిన♦ధర్మతనూజుఁడు పేర్మిఁ బెంపుఁ గ. 43

క. కాని మ్మే డెట్లయినను, నే నిడె యిరువాఁగునందు ♦ హితకాముఁడనై
పూని యొనర్పఁగ సంధిఁ, మానసమున నెంచి వచ్చి♦నాఁడను వింటే. 44

ఆ. ఇంక నైన దెలిసి ♦ యీవు ధర్మార్థము,లకుఁ గొఱంత లేని♦లాగు లెంచి
కొమకు నిగ్రహించు♦కొని ప్రజాక్షయము గా,కుండఁ జేసి ప్రోవు ♦ ముర్వి యెల్ల. 45

ఉ. పెక్కులు పల్క నేమిటికిఁ ♦ బృథ్వీపతల్లజ పాండుపుత్రు లీ
వొక్కఁ డొనర్చుఁగుఁగా నయిన ♦ నుల్లముఁ శేను మొత్తుపేని నిఁ
మ్మొక్కఁడఁగ లేనిచో సమర♦ముం బొనరింపఁగ నున్నవాఁ డిం
దొక్కటి నిశ్చయింపు మెది♦యో ప్రియమైనది దాన నిచ్చుటన్. 46

క. అని వాసుదేవుఁ డాడిన, విని కొలువున నున్నవారు ♦ విస్మయచిత్తం
బున నుత్తరంబు సెప్పఁగ, మన మైనం జేయరైరి ♦ మైమఱవుమెయిఁ. 47

—◆◆◆ జామదగ్న్యమునిదుర్యోధనునకు దంభోద్భవోపాఖ్యానము చెప్పుట. ◆◆◆—

వ. ఇ ట్లున్నయవసరంబున జామదగ్న్యుండు దుర్యోధనుం గనుంగొని. 48

క. దీనికిఁ దార్కాణముగా, నే నొకయితిహాస మిపుడు ♦ నీ కెఱిఁగింతుఁ
మానసమునయుం దయ్యుచి, యీ నని తోఁచినను శ్రేయ ♦ [illegible] దానఁ. 49

వ. అని యి ట్లనియె. 50

సీ. దంభోద్భవుం డనఁ ♦ దనరురాజేంద్రుఁడు, వరఁగుఁ దొల్లిట సార్వ♦భౌముఁ డగుచు
సర్వనర్వంసహా♦చక్రి మేలుచుఁ దన, కెదు రెవ్వ రనుచు లో ♦ నెవుసు క్రొవ్వి
బ్రాహ్మణక్షత్రియ♦పరివరులఁ బిలిచి నా, కీసు జో డయి పోరు♦వాఁడు గలఁడె
తెలుపుండు నా కని ♦ పలుమఱు దర్పించి, పలికిన వారించి ♦ పలికి పలికి

తే, విభు లుడుగనివానిపై ♦ వినివినికినసి, నరుఁడు నారాయణుఁ డను♦పరమమునులు
గంధమాదనమునఁ దప♦కలస నున్న, వారు వారికి నీ వోటు♦పడుదు నిజము. 51

వ. అనిన విని దంభోద్భవుండు నానావిధసేనాసమేతుండై గంధమాదనంబునకుం బోయి
యందు శీతవాతాతపకర్శితులై యున్ననరనారాయణులం గాంచిన వా రాతని
నాదరించి యర్ఘ్యపాద్యాదివిధులంజేసి పత్కరించుటయు నొల్ల కతండు నేను నాబా
హుబలంబున నెల్లశత్రువులం జయించినవాఁడ మీతోడిపో రవేక్షించి వచ్చితి
నాకాంక్షితం బగునాతిథ్యం బొనఁగుఁ డనిన వారు వానించియుం దీరకున్నంత. 52

చ. నరుఁ డొకదర్భముష్టిఁ గొని ♦ న న్నెదిరింపుము సర్వశస్త్రముల్
కరములఁ బూని ర మ్మనికిఁ ♦ గ మ్మన నమ్మతి నమ్మహీశ్వరుం
డరుదుగ నస్త్రవర్షమున ♦ నమ్మునినాథుఖ్యుని ముంచి నొంచుక
గర మలుకఁ నమంత్రకముగా విసరెం దృణముష్టి వానిపైఁ. 53

చ. విసరిన భూనభోంతరము ♦ వింతగ నంతయుఁ గప్పి విప్పునఁ
వెస నరనాథశస్త్రముల ♦ వీల్వడఁ జేసి తదీయసైన్యముఁ
మునరి సమస్తజంతువుల♦ముక్కులు చెక్కి- చెవుల్ నడల్చి సా
ధ్వసముగఁ గన్నులం బొడిచి ♦ తత్తతిలం బొనరించె నప్పతిఁ. 54

వ. అట్లున్న భయభ్రాంతస్వాంతుండై దంభోద్భవుండు చేయునది లేక నరునిపాదంబుల
వ్రాలి శరణంబు వేఁడి తదనుగ్రహంబున భయవిముక్తుండై గర్వంబు సర్వంబునుం
దిగఁద్రావి తనపురంబునకుం జనియె నిప్ప డానరనారాయణులే యిట్లు జిష్ణుండనుం
గృష్ణుండనై పుట్టి యున్నవారు వారి నెదిరి జీవించుట దేవతల కైనం దరంబు
గాదు కామ క్రోధ లోభ మోహ మద మాన మత్స రాహంకారమ్ము లనునెనిమి
దియుం గ్రిమంబునఁ గాఱడీక శుక నాకాంక్షి నంతర్జన నంతానసర్తక ఘోరాస్య
మోరక నామకంబు లై ననిశితాయుధంబులై సమాశ్రితజనంబులకు నున్మాద
చేతనాభ్రంశ స్వాప్నవన వమన మూత్రణ రోదన హసనములను నెనిమిదింటిం గూర్చి
మృత్యుషుఖన్నభుసం బడవైచుం గావున నీవు శ్రేయఃకాముండవై కామ
క్రోధాదులం దవులక దురభిమానంబు విడిచి సకలలోకారాధ్యు లైననరనారాయ

ఱుల నారాధించి జీవింపుము యుద్ధంబుమీఁదిబుద్ధిం క్రోచి కులంబు రక్షించుకొ
మ్మని బోధించుచున్నంతఁ గణ్వుండు దుర్యోధను నుపలక్షించి యిట్లనియె. 55

సీ. వినుము దుర్యోధన ♦ ఘనుఁడ క్షయుఁ డవ్య,యుండు లోకపితామహుండు బ్రహ్మ
తీరున నరుఁడును ♦ నారాయణుండును, భగవంతు లవ్యయుల్ ♦ పరమమునులు
విష్ణుదేవుఁ డొకండ ♦ వెలయు నాదిత్యుల,లో నక్షరుఁడు ప్రభు ♦ వై నెఱిఁ గొని
భూమ్యాదిభూతము ♦ ల్ పూషయుఁ జంద్రుండు,మొదలగునన్నియుఁ ♦ బూడఁబడుఁగు

తే, క్షణములోన మనుష్యమృగవిహగముఖ,జంతుజాలము పుట్టుచుఁ ♦ జచ్చుచుండు
రాజు లందఱు రాజ్యము ♦ లోజ నేలి, చచ్చి జన్మాంతరము లెత్త ♦ వచ్చుచుండ్రు.

క. క్షణభంగురకాయమానం, బణుమాత్రాసుఖవిహీన ♦ మగునీభవమున్
గణుతించి ధర్మపథమున్, గణుతింపకయుంట మేలె ♦ కౌరవనాథా. 57

ఉ. నీవు వివేకముం గలిగి ♦ నిర్మలధర్మముపొంతఁ బోవుచుం
బూనినమూర్తులై తనరు ♦ పాండుకుమారులతోడి మైత్రికిఁ
దావలమై ధరాతల ము ♦ దారత నేలుచునుండు మున్నతిం
జేవ గలాఁడ నే ననుచుఁ ♦ జెడ్డతలంపునఁ గాకు మెప్పుడున్ 58

మ. బలవంతుండ నటంచు గర్వమున నే ♦ వాఁడుం బ్రవర్తింపరా
దిల నవ్వానికి మించినట్టిఘను లెం ♦ దే కల్గియుం డ్రింద జే
బలవంతుల్ గుమిగూడి యెట్టిబలికిం ♦ బాటుండఁ గావింత్రు నీ
బల మాపాఁ మకుమారులం దొకనికిం ♦ బా లందగాఁ జాలునే. 59

వ. ఈయర్థంబు చేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 60

—●● ◆◀ కణ్వమునిదుర్యోధనసమాగమప్రకారంబు చెప్పుట. ▶◆ ●●—

తరువోవ. అమరాధిపతిమూర్తుఁ ♦ డైనమాతలి నిజాత్మజ గుణకేశి ♦ యనియెడుదాని
నమరినవరునకు ♦ నర్పించి పెండ్లి ♦ నాచరింపఁగ నెంచి ♦ నాకాదిలోక
సముదయంబునయందు ♦ సమకూర్ప లేక ♦ సతి సుధర్మాదేవి ♦ స్వాంతంబు పట్టి
క్రమమున మెట్టుచుం ♦ గలచోట్ల నెల్ల ♦ కదలిచనెం భూజం ♦ గమలోకమునకు. 61

వ. అనురూపవరాన్వేషణంబు సేయ నాగలోకంబునకుం బోవువాఁడు ముందఱి వరుణ
దేవుం జూడఁ బోవువాఁడై యేమరుపడిననారదు నాకస్మికంబుగం జూచి నమస్క
రించుటయు నతండు. 62

క. ఎం దేగుచుంటి మాతలి, బృందారకవిభునివనియొ ♦ యిచి నీవనియో
నందేహింపక చెప్పు మ,నం దనకార్యంబు సెప్పె ♦ నారదమునికిన్. 63

తే. అట్లు చెప్పిసమాతలి ♦ నాదరించి, నారదుం డేను వరుణునిఁ♦నగరమునకు
సరుగుచుంటిని నావెంట ♦ నరుగుదెమ్ము, వరుని వెదకుచ ముందము ♦ వరుస వెట్టి. 64

వ. అనిన నతండు ప్రసాదం బనియె నంత వారు వరుణలోకంబునకుం జని వానిచేతం బూజింపంబడి తదనుజ్ఞం గొని చనుచుండ సర్వభూతత్వజ్ఞుం డైన దేవముని దేవేం
ద్రినూతుం గాంచి యిట్లనియె. 65

సీ. ఇది వరుణస్థాన ♦ మిట్టిదివె సర్వ,తోభద్రమై యొప్పు ♦ వైభవమున
నిం దపాంపతిపుత్రుఁ♦డైనగు బుష్కరుఁడు భోగ్య,తాన్నదేవితోఁ బుత్ర♦సమితితోడ
నిచటఁ గాఁపురముండి♦యే సురలు సురత్వ, మంది మహాప్రభా♦వాఢ్యు లైరి
దీప్తిమంతంబులై ♦ తేజరిల్లెడు నిందు, నమరనిర్జితదనుజా♦యుధములు

తే, బంది వెట్టంగఁబడి రిందు ♦ బహుసహస్ర, దైత్యదానవనాథులు ♦ నిత్య మిందు
వారుణహ్రదమున యందు♦వహ్ని వెలుఁగు,చుండు వైష్ణవచక్ర మిం♦దొప్పుమిగులు.

ఉ.* వారుణ వహ్ని మధ్యమున ♦ వైష్ణవచక్రమునొంతఁ జెల్వగుం
బేరిమి గాండివం బనఁగఁ ♦ బేరునఁ దీరినవిల్లు శత్రుసం
హారమునందు దీని కెన ♦ యైనమహాయుధ మొండు లేదు ముఁ
సారసగర్భుఁ డీధను వొ♦సఁగ్చెను దాల్తురు దీని వారుణుల్. 67

ఆ. ఇందు ఛత్రగ్రహము♦నం దపాంపతి ఛత్ర, మగుఁ దమఃపరీత♦మయి ఘనాఘ
సంబురీతి శీత♦లాంబువుల్ గురియుచు, సకలజీవలోక♦సౌఖ్య మెసఁగ. 68

వ. మఱియు నిందనేకాద్భుతరూపంబులు దర్శనీయంబులై యున్నయవి గాని భవ
త్కార్యోపరోధంబు గాకుండం బోవలయుఁ గావున రిమ్మని వానిం దోడ్కొని
దైత్యదానవసేవితం బగుపాతాళంబునకుం జని. 69

పాతాళలోకవర్ణనము.

సీ. ఇయ్యది పాతాళ ♦ మెల్లసలిలపాత, మాఁగుటఁ బాతాళ ♦ మనఁగ నయ్యె
నిచ్చటిజలము లం♦దొచ్చి భయంబున, నాక్రోశ మొనరించు ♦ నఖిలజంతు
లిం దాసురాంగన♦ లెపుడు నీజల మాని, వెలుఁగుచుండును నిజ♦వీర్యమునను
నిలు నిహతవిపక్షు♦ లెల్లవేలువు లమృతముఁ ద్రావి మిగిలి♦దాని దాఁచి

తే, రీనిమిత్తమునఁ జెల ♦ వృద్ధి హీయము, నొంద నయ్యెను బ్రతిపర్వ♦ముందు నిందు
హాటకశిరో♦రుహుఁడగు నాదిత్యుఁ♦డఖిలజగము, బూరటిల్లఁగఁ బల్కుచుం♦బొదలు లేచి.

సీ. ఈవారిఁ ద్రావి యై♦శావత మది మేఘ,ములపై విమువ వర్ష ♦ ములరుచుండు
నిందు జలచరంబు ♦ లిందు పరిభం గోర్లు,చు సంతతము సౌఖ్య♦మున మెలంగుఁ

---

* వారుణులు = వరుణపుత్రులు.

భవలిందుఁ గొన్నిజం♦తువులు సూర్యపథం, జచ్చి బ్రదుకుచుండు♦నంజవడఁగఁ
జలివెలుం గుదయించి ♦ జగముపై వెదజల్లు, నిందలియమృత ంబు ♦ నెల్లవేళ
లఁ, వానవార్దితులై యిందు ♦ దోసకారు, లై నరక్కసు లెండలో ♦ గాని బంది
వెట్టఁబడియున్నవా రిట ♦ వివిధలోక,హితముపొంకెఁ దపించు భూ♦దేశ్వరుండు.

శా. ఎందేఁ బండి క్షుధార్తి బాపుకొని యె♦ల్లే దేనినేఁ గట్టి తా
మెందుం సర్వసమత్వ మంది ధరపై ♦ నింపొందుటల్ గోవితం
బిందుఁ గోవితు లైనవిప్రులు మహా♦ర్షిందుల్ జితస్వర్గులై
క్రందై యుందురు వేదకర్మితులు ము♦క్తప్రాణు లీక్షించి శే. 73

తే. సుప్రతీకాన్వయసపర్వ♦సూతము లగు,వారణస్థు లై రావణ♦వామనకుము
దాంజనాదు లీస్థానము♦నందు వెసల, కెంతయుం జాలి యుండె వీ♦ఱిఁ దెసూత
తే స్పష్టిమొద లీజలజాబుల ♦ నెనఁగుఁ బెద్ద,గు డ్రొక్కఁడు దీనివుట్టున్నఁ♦గూను నెనఁగు
నెఱిఁగి చెప్పినవాఁడు లే♦ఁడిది చలింప,దవియు దగ్గి యుండయి యోర్చు♦న ట జగంబు.

క. ఇచ్చో నీకన్నెకు జత,వచ్చెనువరు నరయుబుద్ధి ♦ వచ్చునె యనుచున్
ముచ్చటఁ జూపక సూతులి, వచ్చదు నా కిందు ననియె ♦ నారదుఁ డంతన్. 75

వ. కదలి హిరణ్యపురంబుకుం దోడ్కొనిపోయి పురుహూతసారథిం బొడగాంచి యి
ట్లనియె. 76

హిరణ్మయపురాభివర్ణనము.

సీ. ఇది హిరణ్మయపురం ♦ బెనఁగుచుండును దీని, విశ్వకర్మ మయుండు ♦ వెలయఁ జేసె
నిందు మాయానహ♦నిర్దిబుద్ధులు దైత్య,దానవుల్ పెక్కండ్రు ♦ తనిలి యుండ్రి
కాలకంజనివాత♦కవచాసురులు నురా,జేయులై యిచట వ♦సింతు రిచ్ఛ
సివు గోముఖుఁ డను♦నీపుత్త్రుఁడును శచీ,విభుఁ డొడితిరి గాదె ♦ వీరిఁ దాఁకి
తే, చూడుము హిరణ్మయంబులు♦సురుచిరమణి,గణవిరాజితములు మహా♦గుణవిలసిత
ములు నసుజ్జ్వలములు వీరి♦లలితభవన,ములును శయనాసనంబులు♦పొలుపుమీఱు.

క. ఇందుఁ గలదైత్యదానవ,బృందంబులయందు మదికిఁ ♦ బ్రియము మగువానిఁ
సుందరి యగునీసుతకుం, బొందింప వరింతువట్టి ♦ పురుహూతసఖా. 78

క. నావును మాతలి యిట్లను, దేవర్షికు వైరు లైన♦దితిజులతోడఁ
భావింపను సంబంధము, గావింపను గాన నొండు♦కడ కరుగ నగున్. 79

వ. అనిన వల్లె యని నారదుం డటఁ దరలి సుపర్ణలోకంబునకుం జని మాతలి యిది
సుపర్ణలోకం బిందు వైనతేయపుత్రులు సుముఖ సునామ సునేత్ర సువర్చ స్తురుచి
సుబలు లనునార్వురును వంశకర్తలై వినతాకులం బభివృద్ధినొందు చేసిరి వీరిపుత్ర

పౌత్రులు సువర్ణచూడ నాగాశి దారుణ చండతుం డాసి లానల విశాలాక్ష కుండలి వం
కజి ద్వజినమ్మకంభ వైనతేయ వామన వాతవేగ నిమి మోనిమిష త్రివార నవ్త వార
వాల్మీకి దీపక దైత్యదీప పరిద్వీప సారస పద్మకేశ సుముఖ చిత్రకేతు చిత్రబర్హ మేఘ
హృత్కుముద దక్ష నర్వాంతక సోమభోజన గురుభారకిపోత సూర్యనేత్రి చిరాంతక
విష్ణుధర్మ కుమార పారిబర్హ హరి సుస్వర మధుపర్క హేమవర్ణ మలయ మాతరిశ్వ
నిశాకర దివాకర ప్రముఖులు శేతసహస్రసంఖ్యాకు లాశ్వేయవంశదీపకులై పుట్టి
నర్వలక్షణలక్షితులై నిజాక్షీణబలప్రభావంబున నిర్భృణులై ఋతియులట్లు క్రౌర్యం
బున కొడంబడి సర్పంబులం జంపి తినుచుండు రాజ్ఞాతిద్రోహంబునంజేసి బ్రాహ్మ
ణ్యంబు చెడినను విష్ణుభక్తిపరాయణులై ప్రవర్తిల్లుచుండు రిం దొకని నీకుఁ
జామాత్రం గావించుకొందువే యని వానియనుంకారం బెఱింగి వానితోడ రసాత
లంబునకుం జని. 80

రసాతలలోకాభివర్ణనము.

సీ. ఇది సప్తనుం బయి ♦ పొదలురసాతల, మిం దండు గోమాత ♦ పొందుపడఁగ
నమృతతృప్తం డగు ♦ నబ్జజువదనంబు, నందుఁ డి వ్వుట్టి నీ ♦ వావు సురభి
నాఁబడి వీనకు నే ♦ నాఁటికి మడ్రన, సారంబు తత్క్షీర ♦ ధారవలన
క్షీరనిధి యనంగఁ ♦ జెలఁగె హ్రదం బందు, ఫేనముం గ్రోలుచు ♦ ఫేనపు లన

తే, నొప్పునునిసత్తములు గొంద ♦ ఱుగతపము, చేయుచుండురు వారికిఁ ♦ జిత్తమంను
వేలుపులు పిచ్చలింతు రె ♦ వ్వేళ సురభి, కొదవె నాలుగుధేనువుల్ ♦ ముదము పొదల.

వ. సుహవయు హంసికయు సుభద్రయు సర్వకామదుఘయు ననునాలుగును గ్రమంబున
నాలుగుదిక్కులకుం జాలియుండె వీనిపాలు పాలకడలిం గలిపి మున్ను దేవదానవులు
మందరంబును మథించుటంజేసి యుం దిందిరయు నమృతంబు నుచ్చైశ్శ్రవంబును
గాస్తుభంబును గల్పకంబును లోనగునవి యుద్భవించె నీలోకంబునం గలసుఖం
బేలోకంబునఁదును లేదని పురాతనగాధ గల దని బోధించుచు నింపుక చని యిది
వాసుకిపాలితం బైనభోగవతీపురం బిది యమరావతికిం బోలు నిందు శ్వేతాచలని
భాకారుండు దివ్యభరణభూషితుండును జ్వలాజిహ్వుండు నై నిజఫణాసహస్రంబున
ధరాతలంబుఁ ధరించుశేషుం డధివసించు మఱియు నిట నానావిధాకారులు నానా
విధవిభూషణులు నేక ద్వి త్రి పంచ నప్త శత పంచశత సహస్రశీర్షులు సురసాపుత్రులు
నగువానుకి తక్షక కర్కోటక ధనంజయ ధార్తరాష్ట్ర కౌరవ్య కాళి యైరావ తార్యక
నహుష సుముఖ వ్యోముఖు లైనవెక్కండ్రు మహాభోగు లున్నవారు వీరిలోఁ జూత

మెవ్వరేని నీకూఁతుకుం దగియుందురే యనిన సంక్రందనసారథి నారదమహర్షిఁగాంచి సంతసించుచు నిట్లనియెఁ. 82

మాతలి నాగలోకమున వరుని వెదకుటకు.

శా. కౌరవ్యార్యకులందు ముం దగుచు వి॥ఖ్యాతద్యుతిం బొల్చుసి
గౌరాంగుం డెవఁ డేకులంబునను వే॥డ్కఁ జెంది యుండెఁ మహా
ధీరుం డీతనిఁజెల్లిదండ్రు లెవ రీ॥దివ్యుండు ఛ్వావ్యాకృతిం
దారుణ్యంబున నాతుకూఁతుమడిఁ బొం॥దం గాంచు నా నెంచెదఁ. 83

తే. అనుచు నారదుం డైరావ॥తాస్తేయధృఁ, డార్యకునిపౌత్రుఁడును జికు॥రాత్మజుండు
సుముఖుఁ డనువాఁడు వీఁడు వి॥శుద్ధచరితుఁ, డైణవాముసుహోత్రుఁ॥డనుచుఁ దెలిపె.

క. తెలిపిన మాతలి యిట్లను, సలలితమతి యైనవీని॥నంబంధంబుఁ
గలిగింపు మెద ముదంబున, నలరెడు నన నతఁడు పలికె ॥ నార్యకుఁ గనుచున్. 85

నీ. ఇతఁడు దేవేంద్రున ॥ కిష్టసఖుండు మంత్రియు నూతుఁ డై వేర్మి ॥ దేలువాఁడు
మాతలి యనువాఁడు ॥ మఘవంతు డెక్కటి, సమరంబులఁ వీని॥సాయమునను
విజయమ్ము నొందును ॥ వీనిపూర్వీమేటి,పవనాశ్వముల తేరు ॥ జైత్ర మూర్తి
వీనికి గుణకేశి ॥ నా నెప్పకన్నియ, కలదు రూపగుణాది॥విలసిత యయి

తే. దాని నీపౌత్రునకు నీయఁ ॥ దలఁచి వచ్చి,నాఁడు తండ్రిని బాసిన॥వాఁడ యైన
నిన్ను నై రావతునిఁ జూచి ॥ నెమ్మనముఁగ, దగినసంబంధ మనుచును॥దనరుచుండె.

మ. ఎదకుఁ వచ్చినయీని పౌత్రునకు న॥య్యిందీవరాక్షిం గొనం
గఁ దలంపం దగు నామె మీకులమునం ॥ గన్పట్టినం జక్కియిం
టఁ దగఁ లక్ష్మియు నింద్రునింట శచియుఁ ॥ దళ్కొత్తి ట్లుండు నీ
మదఁ గా దంచను కింద్రసారథిని స॥మ్మానింపఁగా నొప్పెడిఁ. 87

వ. అని న హర్షదైన్యంబులు మనంబునం బెనంగొన నార్యకుండు నారదుం జూచి యిట్లనియెఁ. 88

చ. సురపతియంతవానిరథ॥చోదకుఁ డై తగువీనిమైత్రికిం
గర మనురక్తి నొందెదను ॥ గాని విచార మొకంత గల్గెఁ
గరుణుఁడు వీనితండ్రి దిని ॥ క్రమ్మఱి వచ్చునెలఁ భుజింతు నీ
తరుణి నటంచుఁ బల్కి చనె ॥ దానఁ బ్రమోదము గాదు దీనికిఁ. 89

వ. అని చెప్పిన విని మునీశ్వరనూతుం డార్యకుం జూచి వీనియందు నాకు జామాతృ భావంబు స్థిరీకృతం బయ్యె నీ విందులకుఁ గొందలం బందకుము వీని మాతోడం

బంపుము నే నింద్రునకుం జెప్పి వీనిం జిరాయురుపేతుం జేయుదు నని యొడంబ
డిచి సుముఖుం డోడ్కాని నారదసహితుండై భాగ్యవశంబున నింద్రోపేంద్ర లో
క్కచోఁ గూడియున్న సమయంబునం జని కార్యంబు నివేదించుటయు ననుగ్రహించి
విష్ణుండు జిష్ణుం జూచి నీవు వీని కమృతం బొసంగి యమబలం దొక్కరునిం జేసి
వీరిమనోరథంబు దీర్పు మని నియోగించినం బురందరుండు వైనతేయపరాక్రమం
బునకుం దలఁకి దేవా నీవ యిక్కార్యంబు దీర్పు మనిన నారాయణుండు నీవు చరా
చరంబుల కధీశుండవు నిన్నుఁ గా దనువా రెవ్వ రని నిర్బంధించుటం జేసి యతం
డమృతప్రాశనంబు సేయింపకయ యముఖునకుఁ బరమాయుర్దాయంబు ప్రసాదించె
నంత మాతలి తనకూఁతు నాతని కిచ్చి పెండ్లిచేసె నార్యకుండును నారదుండును నంత
సించుచు దేవరాజుం బూజించి యథాగతకృతగమనులై రనంతరంబ నాగాంతకుం
డదియంతయును విని నితాంతక్రోధసంరుద్ధాంతరంగుండై పటువాతంబున భువనంబు
లెల్లం బ్రకంపింపంజేయుచు వానుదేవ్యనితో నున్నవానవునొద్దకు వచ్చి పెచ్చుపెరి
గినమచ్చరంబున ని ట్లనియె. 90

మ. భగవంతుం డగు బ్రహ్మదేవుఁడు దయం ♦ బాటించి మాజాతికిఁ
దగఁ జేసెఁ భుజగాశనం బది చెడం ♦ దై్రలోక్యనాథుండ వీ
వగుదే నిట్లు మదీయవృత్తికిని బ్ర♦త్యాఖ్యానముం జేయుదే
యిఁగ నే నింతటివాఁడనై జగమునం ♦ దేరీక్ జీవించెదఁ. 91

ఆ. వృత్తి కొరులచెంత ♦ భృత్యత్వమును బూనఁ, జాల దీన నాదు♦జనము నేను
నెట్లు బ్రిదుకువార ♦ మిటఁ గారణము విష్ణు, దేవుఁ డనఁగ రాదు ♦ నీవ నూవె. 92

ఉ. నీ వదితిప్రభూతుఁడవు ♦ నే వినతానుతుఁడం దలంపఁగా
నీవును నేను గశ్యపము♦నింద్రునివృత్తుల మగ్రజుండ నే
నీ వనుజుండ వౌదు పత♦గేంద్రుఁడ లోకము లెల్ల మోయు మో
శేవ గలాఁడ నేను మును ♦ జేసినచేత లెవం డెఱుంగఁడో. 93

మ. దితినంజాతులఁ బెక్కురం దునిమితిఁ ♦ దే వేంద్రుఁడఁ నేను నా
జత యెవ్వా రని గర్వ మందెనవు నా♦సామర్థ్య మగ్గింపవే
శ్రుతసేనుండు సురోదనాముఖుఁడు కూ♦రుం డైనకాలాత్ముఁడుఁ
నుతగా నెందఱనో వధించితిని న♦న్నుం జూడ వావంతయున్. 94

తే. నన్నుఁ బోలుబలాఢ్యులు ♦ నన్నుఁ బోలు, భారసహులును లే రని ♦ పలుక నేల
లీలమైఁ ద్రిలోకేశుఁడై ♦ ప్రకాలునిన్ను, నొక్కయీఁతన మోయఁగా♦నోపియుందు.

ఉ. తమ్ముఁడ వయ్యు నిట్టినను ♦ దక్షుని రాక్షసవంశఘన్మరు
నెమ్మదిలోన సీ పెఱుఁగ♦నేరక నావగుభోజనార్థముఁ
బమ్మగఁ జేసి నా కిటు ల♦వజ్ఞ నొనర్చినరీతి శ్రీతి గో
పమ్మున నైన న న్నెఱుఁగు♦వాఁ డెవఁ డుండెడు నోయి వానవా. 96

వ. అని గర్వించి పలికిన విని గర్వించుచుం బాంచజన్యధరుండు గరుత్మంతునిం గాం
యి ట్లనియె, 97

విష్ణుండు గరుత్మంతువిగర్వం బడుపుట.

శా. చాలుం జాలుఁ బురే ఖగేశ్వర భవ♦చ్ఛ్రోక్తు లాత్మస్తవా
భీలంబుల్ భువనైకవీరులు వినఁ ♦ విఖ్యాత మయ్యె న్ననుం
దై ్రలోక్యంబును మోయుఁజాల దని చి♦త్తంబయ్యె సీ వోపుదే
నిలా నెల్లను జూతుఁగాత మనుచు ♦ నిష్ణుండు రోచిష్ణుఁడై. 98

మ. తనసవ్యేతరవా స్తముం గరుడిన్కఁ♦ధంబందు నెక్కించి వె
ట్లిన చిట్టూర్చుచు ప్రేఁగునఁ బ్రివశుఁడై ♦ డీల్పట్టుచి త్తంబుతో
డను త్రెక్కల్ విడఁబాటు నో ర్రెఱుచి గా♦ఢప్రక్రియం గ్రక్కుచుం
దను వెల్లకఁ బడఁకఁ జిత్తచనుఁడునై ♦ తాఁ ద్రెళ్లె నల్లార్చుచున్. 99

వ. అట్లు త్రెళ్లి విహ్వలుండై దీనుం డైనపన్నగాశనుం డావన్నప్రసన్నుం డైనపుండ
రీకాక్షు నక్షీణభక్తితాత్పర్యంబునం గని నమస్కరించి యి ట్లనియె. 100

మ. బలదర్పంబులు సెల్లె విహ్వలుఁడ నై ♦ భారంబునం దెల్లితిఁ
ఘనబాహాబల మోపువాఁడ ననునా♦గర్వంబు సర్వంబును
న్జనియె న్నాయుపరాధముఁ జయించి ప్రాణం బాఁగవే మ్రొక్కెద
మునిలోకాంచితపాదపీఠ కరుణా♦ముద్రీ జగద్రక్షకా. 101

తే. అనుచు నఱచిన నోడకు ♦ మని మురాది
కేలు దెమలించి గరుడుని♦కేలన సుప్ర
సాద మొనరించి స్నేహంబు ♦ పాముకొలిపె
నెపుము నిటు గాకు మని బుద్ధి ♦ యెనఁగఁ జెప్పి. 102

క. అప్పుడు వచ్చినసుముఖుని, నప్పురుషోత్తముఁడు గరుడి♦యూదలఁ బడఁగా
గుప్పెఁ బవాంగుష్ఠమునఁ, జొప్పడ నప్పాము మోయుఁ♦జామి యలఁ డెవుసుఁ.

వ. దుర్యోధనా దురభిమానంబున మిట్టిపమగరుత్మంతునంతటివాఁడు తనగర్వంబు
సర్వంబునుం దిగఁద్రావి యెట్టు లయ్యెనో వింటి కదా నీవు నీదురభిమానంబు మాని

దేవవుత్రు లైన పాండవులతో వైరంబు పెట్టుకొని ప్రాణంబులమీఁదికిం దెచ్చుకొన కీవాసుదేవునను గ్రహంబునకుఁ బాత్రుండవై కులంబు రక్షించుకొనుము మీనారదుం డింతకుం బ్రత్యక్షదర్శియై యున్నవాఁడు ప్రభవిష్ణుఁ డగునాదివిష్ణుం డీకృష్ణుం డని యెఱుంగు మని కణ్వుండు చెప్పిన నవ్వలుకు లాదరింపక కుటిలుం డగునుయో ధనుండు భృకుటీముఖుండై నిట్టూర్పు నిగిడించి రాధేయునిదిక్కు మొగంబై నిజో రుతలం బప్పళించుకొనుచు నట్టహాసంబు గావించి కణ్వమహర్షి గాంచి యిట్లనియె.

ఆ. ఈవ్రతాపమేల ♦ యే నెఱుంగుదు నెల్ల, దైవ మెట్లు సేయఁ ♦ దలఁచియుండె
నట్లు కాక మాన ♦ దంతయు మీరింత, చెప్ప నేమి వచ్చెఁ ♦ జెప్పఁ డయ్యఁ. 105

వ. అని యనర్థజాతనిర్బంధుండును బరార్థలోభమోహితుండును ననార్యకార్యాభిర తుండును మరణకృతనిశ్చయుండును బాంధుశోకవర్ధనుండును నై దుర్యోధనుండు వానుదేవ దేవప్రభావములమాటలు పాటింపకున్నంత నారదుం డతని కిట్లనియె. 106

తే. హితము సెప్పెడునహృద్యుఁడు ♦ హితము వినెడు
సుహృదుఁడును దుర్లభులు ధర ♦ సుహృదుఁ డుండ
కున్నచో బంధువుఁడు నుండఁ ♦ డెన్న హితము
సెప్పువాఁడును వినువాఁడు ♦ సొప్పు నుండ. 107

ఆ. ఎట్టినాఁడు విడని♦పట్టు పట్టఁగరాదు, పట్టువలనఁ జాల ♦ రట్టు వచ్చుఁ
దొల్లి గాలవుండు ♦ తొడిబడి నిర్బంధ,మునను బడినపాటు ♦ వినుము వత్స. 108

—●◆● నారదుండు దుర్యోధనునకు గాలవోపాఖ్యానము చెప్పుట. ●◆●—

తరు. మున్ను విశ్వామిత్ర♦ముని ఘోరతపము♦చొనరించునాఁడు ధ♦ర్మ్యుఁడు వానితపము
నెన్ని వసిష్ఠుఁడై ♦ యేతెంచి కాశి♦కేద్దాశిమంబున ♦ కిప్పు డాఁకొంటి
నన్నంబు పెట్టి న ♦ న్నరయుము నాఁగ ♦ నాతఁడు సంభ్రాంతుఁ ♦ డై చేసి చరువు
వన్నుగా నగువేఁడి♦పరమాన్న మవుసు ♦ భ క్తిమై నొనితెచ్చి భ♦క్షింపు మనియె.

వ. అసనం గృతకపిష్ఠుండు నే నింతకుమున్న యెరు లిడినయన్నంబు దిని తృప్తుండ నై యున్న వాఁడ ననల వచ్చి నీయన్నంబు నారగించెద నంతదనుక నీ విట్లు వేచియుండు మని యంతర్ధానంబు నొందె నంత నవ్విశ్వామిత్రుండు నవ్వాయసపాత్ర నాదలం గొని తదాగమనంబు ప్రతీక్షించుచుఁ బెద్దదవ్వు స్థాణువువలెం గదలక మారుతా శనుండై నిలిచియుండె నాసమయంబున గాలవుం డనుమునికుమారుండు వచ్చి వాని కతిగారవంబున శుశ్రూష గావించుచుండె నంత. 110

సీ. శతవర్షములు కడ♦చినినంత నెప్పటి,వలెవసిష్ఠాకృతి ♦ నలరఁ దాల్చి
ధర్మ్యస్వరూపుఁ డా♦ధర్మదేవత వచ్చి, వాయుభక్షుం డై న♦వాని నరసి

మానసంబున మెచ్చి ♦ వానిమస్తకమున, వాడక వేడిమి ♦ వీడ కున్న
పరమాన్నమును గొని ♦ భక్తించి కాశిక, ప్రీతుఁడ నై తి నీ♦చేత కనుచు
ఆ, నతఁ డనుగ్రహించి ♦ యరిగె నందున ఋతి,యత్వ మీఁగి బ్రాహ్మ♦ణత్వ మొంది
గాధిసుతుఁడు శిష్య ♦ గాలవు నీక్షించి,పలికె నిట్లు ప్రేమ ♦ గడలుకొనఁగ. 111
తే. వత్స నీచేతకుఁ మెచ్చు ♦ వచ్చె నీవు,పండితుఁడ వై తి చను మిచ్చ ♦ వచ్చినట్లు
నావుము గాలవుఁడు ముద ♦ మావహిల్ల, భక్తిభరితాంతరంగుఁడై ♦ పలికె నిట్లు.
ఉ. దక్షిణనీచేత వితీ♦థం బగుఁ గావున యజ్ఞకర్మముల్
దక్షిణతోడఁ గూడికొని ♦ తద్ద ఫలం బిను నట్లు విద్యలుఁ
దక్షిణ లేనివై చెడును ♦ నాకు గురుత్వముఁ గొన్న నీకు నే
దక్షిణ నీఁ దలంచితిని ♦ దావకవాంఛిత మెద్ది చెప్పుమా. 113
క. నావుము విశ్వామిత్రుఁడ, నీవలనం గొంటిఁ జూల ♦ నే శుశ్రూషల్
గావలయునట్టిదక్షిణ, లీ వలయునె దీని కెక్క ♦ నే యేవేనిఁ. 114
తే. వలదు గురుదక్షిణ యెనుఁగ ♦ వత్స నీవు, స్నాతకుండవు గాఁ బొమ్ము ♦నాకు వచ్చె
నీ వొనఁగెడు దక్షిణ♦లెన్ని యేనిఁ,మాఱుమాట లాడకు మనఁగ♦మతియు నతఁడు.
చ. శిష్యుఁడ యేమి కావలయు♦నో యచియింపుము దక్షిణార్థముల్
కష్టుకొని తెచ్చి యిచ్చి కుతు♦కంబునఁ బోయెద నంచు నెన్ని యేఁ
దడవలు మాన కాముఁబుము♦తం బురుడించెఁ దవాని కల్గుచుఁ
గనువడి నిట్లు పల్కెఁ గుశి♦కప్రభవుండు మహాప్రభావుఁడై. 116
ఆ. కాయమందుఁ జంద్రి♦కాంతియు నొకచెవి, నిందీవరకాంతి ♦ నొనర మెనఁగు
నశ్వరాజములను ♦ నష్టశతముఁ దెచ్చి,యిమ్ము దక్షిణార్థ ♦ మిత్తువేని. 117
వ. అని పీడ్కొల్పిన నతం డట్టిగుఱ్ఱంబుల నెందుఁ బడసెదు నోపుదునో గురుఋణం
బెట్లు తీర్చుకొందునో యని యెందంబునం గుందుచు నిద్రాహారంబులు మాని యిందు
నందుం దిరుగుచుఁ త్రిగస్థిమాత్రావశిష్టుండై. 118
చ. గురునకు దక్షిణార్థ మిడఁ ♦ బోరినగుఱ్ఱము లెందునేనియుఁ
దొరకకయున్న వో దురిత♦దుఃఖమునం బడిపోదు నిట్టినా
కరయఁగ నిదరా దెవుడు ♦ నాఁకలి గాదు సుఖంబు లేదు దు
ర్భర మగునట్టి దయ్యె మెయి ♦ భాగ్యము లేటికి భార్య లేటికిఁ. 119
తే. హరుల సాధింప నెది యుపా♦యంబు దోఁప, దేమి సేయుదు నెటు చొత్తు♦నేది దిక్కు
నాకు నీజీవనముధార♦ణమున ఫలము, లేదు గాన నంబుధిఁ బడి ♦ పోదు నింక.

తే. †ఆప్తహీనుఁడు నకృతార్థుఁ ♦ డాధిబాధి,తుండు ఫలశూన్యకర్ముఁడు ♦ దుర్హృదుండు
హీనసేవోపజీవి భూ♦యిష్ఠఋణున,మావృతుండును సుఖమొందు ♦ టరిది జగతి.

సీ. ప్రణయంబునకు సుహృ♦ద్ధనము గైకొని దాని,నీయఁ జాలనివాఁడు♦మృతసముండు
చేసెద ననిచెప్పి ♦ చేయకుండినవాని, కరయ నిష్టాపూర్తు ♦ లవి నశించు
నసృతంబునకుఁ జాలి♦నట్టిపాతక మొందు,గానఁగరాదు లో♦కములయందుఁ
దెలియఁ గృతఘ్నున ♦ కిలలోన నిష్కృతి, గలుగఁ బో దని వేద♦ములు వచించు

తే. నేను బాపిఁ గృతఘ్నుఁడఁ ♦ గృపణుఁడను న,సత్యవాదిని ఖలుఁడ నా♦చార్యకార్య
మాచరింపనివాఁడఁ నా♦ప్రాణములను, విసువ నుంటిని నరికంబు ♦ వడయ నుంటి.

తే. వేల్పులందొట్టి యెవ్వరి ♦ వేఁడలేను, వేడినఁ వారి లిత్తురో ♦ వేఁడ వీవు
లేదు హా మ్మందురో జన్న ♦ మీఁదరి నగు,వీరు న న్నాదరింతురో ♦ విత్త మిచ్చి.

వ. అని కొంత చనియంతలోన. 124

ఉ. ఎవ్వరి నాశ్రయింపఁ బని ♦ యేమి చరాచరభూతసంచయం
బెవ్వని రక్షణంబున ర♦హిం జనుచుండు సధీశ్వరుండు తా
నెవ్వఁ డనాదిమధ్యలయుఁ ♦ డెవ్వఁడు వాని జనార్దనున్ హరిన్
దెవ్వనిభక్తిఁ గొల్చి చని ♦ దేశికరాజఋణంబుఁ దీర్చెదన్. 125

వ. అని నిశ్చయించియున్నసమయంబున నట నతనిబాలసఖుం డగుగరుముండు దర్శనం
బిచ్చి సంప్రీతాంతరంగుండై యి ట్లనియె. 126

చ. సుహృదుఁడ వీవు ని న్నిపుడు ♦ చూడఁగ వచ్చితి విష్ణునాశ్రిత
సుహృదభిలాషమున్ జలుపఁ ♦ జూచినవాఁడ సుహృద్వరుండు నీ
సుహితముఁ దీర్ప నాకు విధి♦చోదితకార్యము సూవె యోమహా
మహ నను నాపరిభావమును ♦ మానసమందు నెఱింగియుండవో. 127

వ. గాలవా నీవు నీకార్యంబున కేయేదిక్కునకుం బోవం దలంతు వాయాదిక్కునకు
నిన్నుం గొనిపోదు ర మ్మని మతియును. 128

—♦♦◆ గాలవునకు గరుత్మంతుఁడు ప్రత్యక్షమై పూర్వాది దిగ్విశేషంబు లెఱింగించుట. ◆♦♦—

తే. తనరు దిక్కులు పూర్వము ♦ దక్షిణమ్ము,పశ్చిమ మ్మత్తర మ్మన ♦ బ్రాహ్మణేంద్ర
యందు నందు విశేషము♦లమరియుండు,నందుఁ బ్రాగ్దిశే పేర్కొందు♦నాది వినుము.

సీ. *సవిత్రఁ డెం దుదయించి ♦ సావిత్రితో యజు,ర్వేదం బెఱింగించె ♦ విపులతతిఁ
దొలుదొల్త మతి యెందు ♦ వెలసి లోజంబున, నఖిలజగంబుల ♦ నావరించె

† దుర్హృదుఁడు = చెడ్డహృదయము గలవాఁడు. * సావిత్రి = గాయత్రి.

సాధ్యాదులకుఁ దవఃస్థాన మా నెట ధర్మచక్రమున్నులవర్తిష్ఠ ♦ నలువఁబడియె
హుతవహుఁ డెచ్చో నుఁ♦హుతహవ్యముం గొని, సకలదిక్కు-ల సుర♦నమితి కొనఁగు
తే, †నెచట దాక్షాయణులు పుట్టి ♦ రెచటఁ గశ్య
పుఁడు ప్రజలఁ గాంచె నెచట ఋ♦భుక్షుఁ డమర
రాజ్యము దభిషిక్తుఁడై ♦ క్రాలెఁ బూర్వ
మమరు లావరించుటఁ బూర్వ ♦ మయ్యె నద్ది. 180

సీ. అం దాదిసోమము ♦ నమరులు ద్రావిరి, హుతవహుల్ సంతృప్తి ♦ నొంది రందు
నం దభిషిక్తుఁడై ♦ పొందె నవ్వతి రాజ్య,మును నసిష్ఠుఁడు ఖ్యాతిఁ ♦ బొందె నందు
నందు హవిర్ధామ ♦ మూహరింతురు మును, లుదితారుఁ-డు ఖలాళిఁ ♦ జిదిమె నందు
నం దమరుల్ గొంద్రు ♦ యజ్ఞాదిభాగముల్, నాకపురద్వార ♦ మలరు నందు

తే, నందుఁ బోయిన నీకార్య ♦మగు నటంచుఁ,దోఁచెనేనియుఁ జైత్యము♦ఖోడ్కొనిచను
నాఁడ నిన్నని చెప్పి యం♦వై వస్వతేయుఁ,డలరఁ బేర్కొనె దక్షిణం♦బపుకు మతియు.

క. మున్ను వివస్వంతుం డొక,జన్నము గావించి యద్ది♦నఁ దక్షిణ గా
నెన్న నిడె గురున కందున, నన్నుత మగు దక్షిణాఖ్య ♦ సార్థం బగుచుఁ. 182

సీ. ‡పితృపథ మటఁ బ్రతి♦ష్ఠితము లోకత్రయ,మున నూష్మపులు వేల్పు♦లొనరుదు రట
లలి నుండు పితృదే♦వతలు విశ్వేలును నై దృ,తులు రాజఋషులనుఁ♦దోయములయి
తృటిలవాదిగఁ గాల ♦ మట నిశ్చయ మగు ద్వి,తీయధర్మద్వార ♦ మై యగు నది
ధర్మంబు నన్యాబు ♦ కర్మంబు నట కొవ్వ, కార్మికులకు నది ♦ గతి యనఁ దగు

తే, నచట మందరకుంజము♦లందు విప్ర,గృహములందును గంధర్వ♦ లెల్లనేఁ
గాన మొనరింతురట సా♦మగానము విని, రైవతుఁడు రాజ్య మిఁకఁ గి♦కాగి యయ్యె.

క. ఆవలనఁ సావర్ణియు, యూనక్రతుఁ డనఁ జేసి♦నట్టినియమమునఁ
వేవెలుఁగు దాఁట కుండెను, నేవేళఁ దానిమహిమ ♦ మే మన వచ్చుఁ. 184

సీ. అటఁ దపస్తప్తుఁడై ♦ యమరత్వమును గాంచె, రాక్షసేశ్వరుఁ డైన♦రావణుండు
వృత్రాసురుం డట ♦ వృత్తబుఁ జేసి, యింద్రశత్రుం డయి ♦ యెనక మొనఁగె
నందుఁ బొందినయెల్ల♦ప్రాణములుఁ బాండి, పంచవిధంబు లై ♦ పరఁగుచుండు
సుఖదుఃఖముల కది ♦ చోటు దుష్కృతకర్మ, లందు విక్లేశము ♦ నొందు చుండు

తే, రందు వైతరణీనది ♦ పొందువసును, నార్యుఁ డుదుండి వర్షించుఁ ♦ జుట్టి మరల
నుత్తరాయణగతుఁ డయి ♦ యుర్వి సర్వ,రనములం బీల్చుచుండు న♦రాగుఁ డగుచుఁ

† దాక్షాయణులు = దక్షపుత్రికలు; ఋభుక్షుఁడు = ఇంద్రుఁడు. ‡ ఊష్మపులు = ఆవిరిం దినువారు.

ఉ. ఆకట నే నటన్ మెలఁగు♦నట్టిఁడ నై గజకచ్ఛపంబులన్
వీకమెయిన్ వధించి తిని ♦ విక్రమవంతుఁడ నైతి భాస్కరుం
డాకడి నుండి చక్రిధనుఁ ♦ డవరపుత్రునిఁ గాంచె ముగ్ధతం
డే కపిలుండు సాగరుల ♦ కెల్ల మహర్షిని గూర్చినట్టిఁడున్. 136

తే. అదట శివ యనుబ్రాహ్మణి♦యఖలవేద,ములు సదివి సిద్ధిఁబొందె న♦ప్పాంత భాస్క
రాగ్నుల కభేద్య మగుతమం ♦ బలరఁ గ్రాలు, వాసుకిపా♦లితభోగ♦వతిపురంబు. 137

క. ఇది యాదక్షిణదిశకుం, బొదలెడుమార్గంబు నీకుఁ ♦ బో నిష్టమొ చె
ప్పుదువే కాదేఁ బల్కిమ,పదముం బోర్కొఁందు వినుమ♦వహితాత్ముఁడ వై. 138

క. దినవహ్నిమభాగంబున, వనజప్రియుఁ డఁదుఁ దనదు♦వరకిరణము లె
ల్లను విడిచినకారణమున, ననువొందుం దిక్కు♦ పశ్చి♦మాహ్వయముగ నై. 139

సీ. *అచటఁ గశ్యపునాజ్ఞ ♦ నభిషిక్తుఁడై జల,రక్ష సేయుచుఁ బాశి ♦ రాజ్య మేలు
నందు షడ్రసముల ♦ నానిచందు్రఁడు శుక్ల,పక్షబునం బుట్టి ♦ పరిబలుచుండు
నట వాయునంయుతుఁ♦డై దైత్యు లెందఱో, కదల నేరక యుండు♦ గర్వ ముడిగి
కడసంఁ ప్రసరించు♦కడ నస్తశిఖరిపై, భ్రణతుఁడై సూర్యుండు ♦ పతిఫలించు

తే, సంజవడ నిద్రయా♦ను రాతి♦ నరగి వచ్చి, యాయుర్ధమును హరించు♦నఖలజనుల
కచట నిదిరించుదితిగర్భ ♦ మచలభేది, వ్రక్కలింప మరుద్గణ ♦ మొక్కఁ డొదవె.

సీ. అట హిమవన్మూల ♦ మది ముందరముదాఁక, వ్యాపించు నంతము ♦ వడని దగుచు
నటఁ గనకాంబురు♦హాంచితం బగునబ్ధి,కడఁ బాఁడిఁ బీదుకును ♦ గామసురభి
యట సముద్రమునందు ♦ నగపడు రాహుక,బంధము శశిసూర్య♦భయద మగుచు
నట నదృశ్యుం డైన♦హరిరోము డనువాని,గాంధర్వ మది వినఁ ♦ గలుగు నెవుడు

తే, నచట హరమేధనునిపుత్రి♦యగుధ్వజవతి,మిహిరశానమున మింట♦మెలఁగుచుండు
నచట వాయ్వగ్ని వారివి♦హాయసమ్మ,లాహ్నికము నైతి మగుదుఃఖ♦మడఁచివైచు.

క. అచ్చటనుండి సూర్యగమనంబు తిర్యక్ప్రచారంబు నొందు నం దష్టావింశతిరాత్రం
బులు నక్షత్రంబులును నాదిత్యమండలంబు నొంది సోమనంయోగంబున వెండియుం
బాయుచుండు నదియే ప్రపంచులకును సాగరంబులకును నుదయస్థానం బటఁ బన్న
గేశ్వరుం డగుననంతునినివేశనంబును ననాదినిధనుం డగునారాయణునినికేతనంబును
ననలసఖుం డగుననిలునాయతనంబును మరీచిపుత్రుం డగుకశ్యపమహర్షి మహితా

---

* * శి=వరుణుఁడు.

శ్రీమంబు నున్నయవి చూపు మిది యేతన్మార్గంబు నీ విందుఁ బోవుదువేనిం
బొమ్మ్ము కాదేని యుత్తరదిగ్విశేషంబు లెల్లం జెప్పెద నాకర్ణింపుము. 142

ఆ. పాప ముత్తరించి ♦ పడయంగఁ జేయు ని, శ్శ్రేయసంబు గానఁ ♦ జెప్ప నొప్పె
ను త్తరం బనంగ ♦ ను త్త మో త్తమ మైన, దిగ్వరంబు సకల♦దిక్కులందు. 143

తే. పూర్వపశ్చిమదిఙ్మధ్య♦భూమి యగుట, నుత్తరహిరణ్యనూర్గ ము♦య్యుత్తరమున
మధ్యమం బని పేరొందె♦మనలఁ డుమ, నధముఁడు నధార్మికుఁడు ఖలుం♦డైన వాఁడు.

సీ. అట బదర్యాశ్రీము♦నందు బ్రహ్మయు నరనారాయణులు ననుఁ♦వార లుందు
వటులు నచ్చో హిమ♦వత్ప్రస్థమున మహే,శ్వరుఁ డగ్ని నా వెల్లుఁ♦బ్రకృతిఁ గూడి
దేవగంధర్వసం♦సేవితుం డయి మహా,విష్ణువు మాయచే ♦ వెలుఁగు నచట
నభిషిక్తుఁ డయ్యె న♦య్యనులపతి దేశము,నఁ ద్విజరాజుగా ♦ నలినవైరి

తే. యందు నగనమ్యతం బగు♦నమలగంగ, శివుఁడు దలఁ దాల్చి పుడమికిఁ ♦ దేర ననిచె
నచట జనియించి పార్వతి♦యభవుఁగూర్చి, తప మొనర్చె జగం బెన్న♦నెపుడు విడక.

సీ. అట నున్న కైలాస♦మందుఁ గుబేరుండు, యక్షరక్షఃపతి ♦ యై తలిర్చు
వైఖానసాశ్రమ♦ధరితత్రైత్యరథంబు, మందాకినియు నందుఁ ♦ బొందుపడును
గదళీవనంబు సౌ♦గంధికవనమును, సంతానవృక్షముల్ ♦ చనెడు నందుఁ
గామభోగ్యంబులు ♦ గలవు సిద్ధవిమాన,ములు వేనవే లందు ♦ లలిఁ దలిర్చి

తే. యందు నప్తమహర్షులు ♦ పొందువడి ర,రుంధతీదేవి ఋషులందు ♦ రూఢి మెఱయు
స్వాతి యుదయించు నాచక్రి♦జలజభవుఁడు, సప్తతంతు వొనర్చి ప్ర♦శస్తిఁ గాంచె.

వ. ‡అందుఁ జంద్రసూర్యాదిగ్రహంబులు నక్షత్రంబులును నిత్యంబుఁ బరివర్తనంబు గావించు నట నున్నగాయంతికాద్వారంబును ధ్రువమాను లగుమహాముని లజ వ్రంబు రక్షించుచుండు శైలబిలస్థానంబున విష్వక్సేనభాగధాన లగునప్సరసలు పదుంపుర్వి జనించి రాప్రదేశంబున హరి త్రివిక్రమావతారంబునఁ ధారణీక్రమ ణార్థంబు వెట్టినవిష్ణుపదంబు గల దట నుశీరబీజస్థానంబున జాంబూనదసరంబున మరు త్తుం డనురాజర్షి జన్మం బొనరించె నచ్చోట జీమూతుం డనువిప్రర్షి తనకుం దొర కినజైమూతం బనుకనకాకరంబు భూసురాధీనంబు గావించె నందు దిక్పా లురు పరితిదినంబునుం గూడి తమతమకార్యంబులు నిర్వహించుకొందు రని యిట్లగ రుత్మంతుం డెల్లదిక్కుల నెఱింగించి మన మివు డెందుఁ బోవుద మెఱింగింపు మనిన గాలవుండు ధర్మచక్షుస్సులు గల్గి దేవతాసాన్నిధ్యంబున కైనపూర్వంబునఁ బూర్వ

* సప్తతంతువు = యజ్ఞము: ‡ క్రమణము = కొలత.

మరుగ నిట్టం బనుటయు నతం డతనిం దనవీపున నెక్కించుకొని గగనంబునకు లంఘించి మహావేగంబునం బఱచుచుండం గాంచి శీకుండై గాలవుం డిట్లనియె.

గాలవుండు గరుత్మంతునితో జేరాటనంబు సేయుట.

సీ. వఱచునీరూపంబు ♦ పార్శ్వంబున సహస్ర, భానునిరూపంబుఁ ♦ బరిఢవించుఁ
బఱ్ఱువాతాహతిఁ ♦ వృక్షము లెల్ల ని, న్ననుసరించెడునట్లు ♦ లయ్యెఁ గనుము
వనధులుం గొండలు ♦ వనములుఁ మనతోడ, వచ్చునట్టిన యయ్యె ♦ నుచ్చలించి
నాగనక్రాదులతో ♦ గగనంబున, నెక్కి మట్టాడెడు ♦ నెల్లజలధు

తే, లివుడు నీతెక్క మ్రోతచే ♦ నెంతయేని, నాచెవులు వీరిలేఁ జెవు డయ్యె ♦ నాదుకన్నుఁ
గవకుఁ జీకట్లు గా కొండు ♦ గానరాదు, భ్రమణ మొందు మనం బది ♦ బమ్మరిల్లి.

ఉ. నీతను విట్టు లుండు నన ♦ నేరను గాని త్వదీయనేత్రముల్
జాతిమణుల్ బలెఁ బెలిఁగి ♦ సారెకును న్నిఱుమిట్లు గొల్పెడుఁ
నీతనునంభవాగ్ని ధర ♦ణీధరముల మెల్ల వెలుంగఁజేయు నే
నీతతిఁ దాళఁజాల నొక ♦యించుక నీగమనంబు నాఁగవే. 149

మ. అటు గాకుండిన నాకు మృత్యుముఖమం ♦ దొనట్టిచందం బగుఁ
గట! గుర్వర్థము నాదుబాస వితమై ♦ గన్పట్టు నే దుర్గతిఁ
బటతాటంబుగఁ బొంద నై చెడుదు నో ♦నీ ద్రోహవాధీశ య
క్కటికం బేర్పడ నన్నుఁ జూడు మనుచుఁ ♦ గాటంబు గుయ్యెట్టుచున్. 150

క. నవ్వుచు నవ్వినగేంద్రుఁడు, జివ్వునఁ జనుచుండి యిట్లు ♦ తిచ్చపడి మదిఁ
నెవ్వగ నొందకు మరణం, బెవ్వలనఁ వచ్చుఁ గాల ♦ మేర్పడ కుండఁ. 151

వ. నీ కంతభయంబయే నడె నముద్రాంతికంబున ఋషభ పర్వతంబు గల దందుఁ గొంత సేవు విశ్రమించి భుజించి పోవుద మని నిమేషాంతరంబున నవతరించి గాలవుం డించె నంత వా రిర్వురు నాచ్ఛాంతంబునఁ దపంబున్నకొండిలి యను బ్రాహ్మణిం గాంచి నమస్కరించి తత్కృతాతిథ్యంబు గ్రహించి మంత్రోపబృంహితసిద్ధాన్నంబు భుజించి భూతలంబున శయనించి ముహూర్తాంతరంబునన మేలుకాంచి గమనోన్ముఖు లై రంతలో గరుత్మంతుండు దనతనూరుహంబు లన్నియుం డుల్లి యొడ లెల్ల మాంసపిండోపమంబై యుండం గాంచి గాలవుండు విషణ్ణహృదయుండై యిది యేమి నీ కిట్లయ్యె నయ్యో మన మిం దెంతకాల ముండఁగలయునో కదా యిది యం తయు నాదురదృష్టంబ కాని వేఱు కా దని వగచుచున్నం గని పన్నగాశనుండు శాం డిలిం బోల్కొని యతని కిట్లనియె. 152

తరుమోడ. కడఁకతో నీదేవి ♦ కమలజాండమున్న ♦కడకును విష్ణుని♦కడకును మృడుని
కడకును ధర్ముని♦కడకును నిన్నుఁ ♦ గయికొని పో నెంతుఁ.♦ గాన లోఁ గనలి
కడుకొని కోపియించెఁ♦గాఁబోలు నీమెఁ♦గము భక్తి భజియింతుఁ ♦ గాక చను నామె
కడ కేగి ప్రణతుఁడై ♦ గరుడుండు తల్లి ♦ కాచిరక్షింపవే ♦ కరుణ నన్ సైఁచి. 153

వ. అని యనేకవిధంబులం బ్రార్థించిన, బనన్నయై శాండిలి వాని నెప్పటియట్ల గావించి మముఁబోంట్ల కపచారంబు గావింప కుండునది యని చెప్పి యంపి పుచ్చె గరుత్మంతుండును దొంటియట్లు బలవీర్యసమన్వితుండై శాండిల్యానుమతంబు నడసి గాలవుం గొని చనియె సమ్యగ్దర్శనంబున విశ్వామిత్రుఁ డెదురుపడి వైనతేయుండు వినుచుండ గాలవుం బిలిచి నీయిచ్చగురుదక్షిణకై ప్రతీక్షించుచుంటి నని యథేచ్ఛం జనియె నంత సుపర్ణుండు గాలవా నీచేత ధనంబు లేక ఘోటకంబులం బడయుటరిది ధనార్జనం బవశ్యకర్తవ్యంబు గావున మన మిపుడు సోమాన్వయాభరణుండును నహుష పుత్రుండు నగుయయాతికడకుఁ బోవుద మాతండు ధర్మాత్ముండు నాకు మిత్రుండు నీమనోరథం బీడేర్చు నని వానిం దోడ్కొని ప్రతిష్ఠానపురంబున కరిగి యయాతిం గని తమవచ్చినకార్యం బెఱిఁగించి యిట్లనియె. 154

గాలవుఁడు గుఱ్ఱంబులకై యయాతిని యాచించి మాధవి యనుకన్యం గొనుట.

ఉ.*నాహుషరాజ గాలవుఁడు ♦ నాఁబడు విప్రసుతుం డితండు వి
ద్యాహతకల్మషుండు కుశి♦కాత్మజశిష్యుఁడు నాకు మిత్రుఁ డు
త్సాహముతోడఁ దాన గురు♦దక్షిణ నీయఁ దలంచి వీథిసం
దోహము నీయఁ జాలక ని♦నుం గన వచ్చెను దగ్ధనార్థి యై. 155

క. నీవలన భిక్షుఁ గైకొని, దేవాభుఁ డితండు గురుని♦దెస ఋణముక్తుం
డై వెలయఁ జేయుఁ దప మది, గావించును నీకు శుభము ♦ ఘనతరకీర్తీ. 156

ఉ. దాతవు నీవు పాత్ర మగు♦ధారణిదేవుఁ డితండు దానముల్
ఖ్యాతికి వచ్చు శంఖమునఁ ♦ గ్రాలెడుదుగ్ధమురీతిఁ బూతమై
భూతలనాథ నీతపము ♦ పూర్ణతఁ గాంచినయట్టి దౌను నా
నాతఁడు గాలవుం గరుడి ♦ నారసి యిట్లను సత్యసంధుఁడై. 157

మ† కల రర్కాన్వయసంభవుల్ నృపతు లీ♦హ్మాభాగమం దెందఱో
తులితశ్రీదులు వారిఁ గా దనుచు నెం♦దుం బొందఁగాఁ బోనినా

---

* నాహుషుఁడు = నహుషపుత్రుఁడు, యయాతి. వీథి = గుఱ్ఱము.

† శ్రీదుఁడు = కుబేరుఁడు.

కెలనం బొల్చితి రీరు ధన్యుఁడను నేఁ ♦ గీర్తింపఁగా నైతి మ
తృకులమున్ భావన యయ్యె దేశమును బే♦రొక్క నయ్యె నెయ్యంబునన్. 158

క. మీకోరిక చెల్లించుట, నాకున్ విధి యైన నట్టి♦నవ్యాశ్వంబుల్
నాకడన లేవు తొలుతన్, వానొనఁ దగునర్థ మివ్వుము ♦ వఱలదు నాకున్. 159

తే. అర్థి వచ్చి నిరాశుఁడై ♦ యరిగెనేని, భవనభర్తకుఁ గీడని ♦ పలికి రార్యు
లందునన్ యుష్మదాగమ♦నార్థ మెల్ల, మోహ మొనరింప నోప ఁక♦తాపులారఁ. 160

సీ. దీని కొక్కయుపాయ ♦ మేను గంటి వినుండు, గలదు మాధవి యనఁ ♦ గన్య నాకు
రూపయౌవనముల ♦ రూఢి కెక్కినయది, దాని సీగాలవ♦మాని కిత్తు
నీతఁ డాయమఁ గొని ♦ యేరాజునకు నైన, నిచ్చిన సామ్రాజ్య♦మేని యిచ్చు
వార్వంబు లనఁగ నే♦పాటి దౌహిత్రీలా,భము నాకుఁ గలుగు సి♦ద్ధక్కివలన

తే, ననుచు మాధవిఁ దెచ్చి యు♦య్యనుజవిభుఁడు
గాలవున కిచ్చి వీడ్కొ♦ల్పె ♦ గాలవుండు
గన్నియం గొని గరుడితోఁ ♦ గదలి చనియె
హరుల నీఁజాలునా శ్రేందుఁ ♦ బఱఁగు ననుచు. 161

ఆ. అంతలోన గరుడుఁ ♦ డశ్వములకు మ్రొగ్గి, యనువువఁపడియె నింకఁ ♦ జనియెద నని
వీడుకోలు వడసి ♦ వెన నేగె స్వనికేత,నంబుదారి పట్టి ♦ యంబరమున. 162

గాలవుఁడు మాధవిపలన గుఱ్ఱంబులం బడయుట.

శా. అంత గాలవుండును గొంత చింతించి కన్యానహితుండై యయోధ్యాపురంబున
కరిగి ప్రజాభికాముండై పరమతపంబున్నహర్యశ్వుం డనునిక్ష్వాకులరాజన్యుం
గని కన్యం జూపి నాకు నేకకర్ణసీలంబులు చంద్రికాభ్రంబు లగునెనమనూఱుహరు
వంబు లుంకువయిచ్చి దీనిం గైకొను మనుటయుం దదీయరూపశ్రీవిమోహితుం
డగునతం డాలక్షణవతిం గొన నెంచియు నించుకదైన్యంబు దోపఁ దనకడ నట్టిహా
యంబు లిన్నూఱుమాత్రమ కలవు వీనిం జేర్చి కొదవ కీతరాశ్వంబు లెన్నియేని సీ
కిచ్చెద నిచ్చిగురాకుఁబోఁడి నా కీ మ్మని ప్రార్థించిన గుర్వర్థంబు దానం బూర్ణంబు
గామికిం గొందలం బందుగాలవుం గని మాధవి యిట్లనియె. 163

ఆ. మునివరేణ్య నాకుఁ ♦ బుత్త్రులు గలిగినఁ, గన్యకాత్వ మిద్ది ♦ కదలకుండ
వర మొకండు మున్ను ♦ కరుణించె నొకమాని, న న్నినంగ నొప్ప ♦ నల్వురకును.

శా. ఇట్లు సమయంబుచేసి నన్ను వీని కిచ్చి వచ్చినగుఱ్ఱంబులం బుచ్చుకొని మతియు
నొండుచో నిట్లు చేయుచు వచ్చిన నీగుర్వర్థంబు సంప్రాప్తం బగు నాకును నల్వురు

కొడుకులు పుట్టుదు రనిన నతం డా నని సంకేతంబు సేసి హార్యశ్వున కచ్చంద్రాస్య నిచ్చి యశ్వంబులం బుచ్చుకొని వలసినప్పుడు గొంపోదు నని వాని వానికడన యుంచి గమించె హార్యశ్వుండును దానితోడం గ్రీడించుచుఁ గులదీపకుం డయిన కుమారుం గాంచె నక్కుమారుండు వసువులకన్న వసువసుత్తరుం డగుటంజేసి వసు మనసుండు నాఁ బరఁగె నంతఁ గొంతకాలంబునకు గాలవుండు వెండియుఁ వచ్చి మాధవిం గొనిపోయి కాశీశ్వరుం డగుదివోదాసునకుం దొంటియట్ల సమయంబు చేసి యిచ్చి యిన్నూఱు తురగంబులం బుచ్చుకొని వాని నందయుంచి చనియె నంత దివోదాసుండును స్వాహాయందు వహ్నియుఁ, బ్రభావతియందు భాస్కరుండును, శచియందు వానవుండును, రోహిణియందుఁ జంద్రుండును, నూర్మిళయందు యముం డును, గౌరియందు వరుణుండును, బుద్ధియందు ధనేశ్వరుండును, లక్ష్మియందు నా రాయణుండును, జాహ్నవియందు సముద్రుండును, రుద్రాణియందు రుద్రుండును, సరస్వతియందు బ్రహ్మదేవుండును, నదృశ్యంతియందు వాసిష్ఠుండును, సుకన్య యందుఁ జ్యవనుండును, సంధ్యయందుఁ బులస్త్యుండును, వైచర్చిలియందు నగస్త్యుం డును, సావిత్రియందు సత్యవంతుండును, బులోమయందు భృగుండును, నదితి యందుఁ గశ్యపుండును, రేణుకయం దర్చీకుండును, హైమవతియందుఁ గౌశికుం డును, దారయందు బృహస్పతియును, శతపర్వయందు శుక్రుండును, నూర్వశియందుఁ బురూరవసుండును, సత్యవతియందు ఋచీకుండును, సరస్వతియందు మనువును, శకుంతలయందు దుష్యంతుండును, ధృతియందు ధర్ముండును, దమయంతియందు నలుండును, సత్యవతియందు నారదుండును, జరత్కారువునందు జరత్కారుండును, బ్రతీచ్యయందుఁ బులస్త్యుండును, మేనకయం దూర్ణాయువును, రంభయందుఁ దుం బురుండును, శతశీర్షయందు వాసుకియును, మారుర్చయందు ధనంజయుండును, వైదేహియందు రాముండును, రుక్మిణియందు జనార్దనుండును, బోలె నాహుధవి యందు నభిమతక్రీడలం దేలుచుఁ బ్రతర్దనుం డను నొక్కపుత్రుం గనియె నప్పుడు గాలవుం డెప్పటియట్ల వచ్చి కన్యం గొనిపోయి భోజనగరాధీశుం డగునుశీనరునకు నెప్పటిచొప్పున నిచ్చి యిన్నూఱు వారువంబులం బుచ్చుకొని వాని నచ్చటన యుంచి చనియె నుశీనరుండును దానితోడ నానావిధభూధరకందరంబులందును నదీ నదపులీనప్రదేశంబులందును వాతాయనవిమానంబులందును గర్భగృహంబులందును వివిధనిధ్యానంబులందును రేయుంబవ ళ్లిష్టోపభోగంబులం దేలుచు శిబి యను పుత్రుం గనియె నంతలో నగ్గాలవుం డెప్పటియట్ల వచ్చి కన్యం దోడ్కొనిపోవుచుం

డక్క-నయిన్నూఱు గుఱ్ఱంబు లెక్క-డ లభించునో యని చింతించుచున్నంత నంత రిఱ్ఱుంబునుండి పక్షీశ్వరుండు సాక్షాత్క-రించి నీ వెంత ప్రయత్నించిన నిక్క-గొఱంత గుఱ్ఱంబుల నెందునుం బొందఁజాలవు వినుము మున్ను కాన్యకుబ్జదేశంబున కధీశుం డైన గాధిరాజకూఁతురు సరస్వతి యనుదాని ఋచీకుం డనుతపసి తన కాలుగా నిమ్మని యర్థించిన నతం డక్క-న్నెమిన్నకు శుల్క-ంబుగా నేకకర్ణనీలంబు లగు శ్వేతాశ్వంబులు వేయి యొసంగుము నీకోరినట్ల చేసెద ననుటయు నమ్మునీం ద్రుండు పల్లె యని వరుణాలయంబునకుం జని వరుణుం బ్రార్థించి యశ్వతీర్థంబున నశ్వసహస్రంబు వడసి వానిం దెచ్చి గాధి కిచ్చి కన్యావరిగ్రహణంబు గావించె గాధియు వానిం బొండరీకయాగంబున ఋత్విజులకు దక్షిణగా నొసంగె వారు నవ్వారుపంబుల నిన్నూఱు తీన్నూఱుగా మువ్వురురాజులకు విక్రయించిరి తక్కి-నయి న్నూఱును నష్టంబయ్యె నివుడు నీ కుపలబ్ధంబు లయిన వవ్వియే నీ పీయూన్నూఱుమ హార్ఘంబులం గొనిపోయి గురునకు సమర్పించి తక్కటివానికిం దొంటియ ట్లిక్క-న్ని య నిచ్చి కృతకృత్యుండవగు మనిన గాలవుండు దాని కియ్యకొని వైనతేయసహి తుండై తా నాయాచోటులం గలఘోటకంబులం గొని పాటలగంధితో విశ్వా మిత్రునికడకుం జని సర్వంబు నెఱింగించి నమస్క-రించి యిట్లనియె. 165

మ. ఇటు లారూన్నూఱుతురంగమంబులను నీ ♦ నీదేశికార్థంబు దీ
ర్చుటకుం దెచ్చితి నింక నిట్టిహరు లెచ్చోఁ గాని చూపట్ట వో
పటుతేజోంచితమూర్తి తక్కి-నశత♦ద్వంద్వంబునుం గూర్చు ని
చ్చటులాపాంగ నొసంగుదుం గొని ననుఁ ♦ సత్యవ్రతుం జేయవే. 166

వ. అని సమయం బెఱింగించి సమర్పించుటయు నతండు. 167

శా. అంతేవాసి వసంగ నీ వగుదు గు♦ర్వర్థంబు తీరెం గడుం
గ్లాంతిం బొంద క్రియార్థుఁ డైతి వనుచుం ♦ గైకొంచు నక్క-న్నియ-
సంతోషించుచు నష్టకాఖ్య సుతు నా♦చంద్రార్కయం దంది సు
స్థాంతుండై సతి నిచ్చి పుచ్చె నతనిఁ ♦ సంకేతకాలంబునఁ. 168

తే. అష్టకుఁడు తండ్రి యిచ్చిన♦యశ్వములను, బొంది సోమపురప్రభఁ ♦ బొందుపడిన
స్వపురమునఁ బట్టభద్రుండై ♦ సకలవైభ,వములతో రాజ్య మేలె ని♦వ్వనుధయందు.

వ.*గాలవుండును గరుడసమేతుండై మాధవిం దోడ్కొ-ని చని దాని దానితండ్రి కిచ్చి సుపర్ణాభ్యనుజ్ఞాతుండై తాను దపోవనంబున కరిగె మాధవియును గంగాయమునా

* ఇందున్న యయాతికథ విపులముగా నాదిపర్వమున పర్వసంగ్రహపర్వమున విస్తరింపబడినది.

నంగమంబునం దనకుఁ దండ్రి చేయించినస్వయంవరం బొల్లక యుపవాసదీక్షాది
వివిధవ్రతపరాయణయై తపోధర్మంబున నుండె యయాతియును బహుసంవత్సరసహ
స్రంబు లీధరావలయంబు పాలించి బహువిధయజ్ఞదీక్షితుండై స్వర్గంబునకు నిర్గ
మించి దుర్మానంబునంజేసి క్షీణపుణ్యుండై స్వర్గచ్యుతిం బొంది దేవదూతం
ప్రార్థించి తదనుగ్రహంబున సైమిశారణ్యంబున యజ్ఞదీక్షితులై యున్నవనుమునీ
ప్సితదర్శనశిబ్యష్టకనాము లగునిజదౌహిత్రులమధ్యంబునం బడియె నంతలో మృగచ
ర్యాక్రమంబునం బరిభ్రమించు మాధవి యట వచ్చి కొమరులనమునం బడియున్న
తన్నతండ్రిం జూచి వాని వారి కెఱిఁగించె వారును మాతామహునిఁ గారవించి
తమతమసుకృతఫలంబు లెల్ల వాని కొనంగిరి మాధవియునుం దండ్రికిఁ దనతపఃఫ
లంబునం దర్ధం బొనంగె నక్కాలంబున గాలవుండును వచ్చి నిజతపంబునం దప్తభాగం
బొనంగె నట్లు వా రందఱును దనకు సుకృతపూర్తి గావించిన నతనిఁ విగతజ్వరుం
డును దివ్యమాల్యాంబరధరుండును దివ్యాభరణభూషితుండును దివ్యగంధగుణోపే
తుండు నై దేవయానం బధిష్ఠించి దివంబున కరిగి పితామహులు గాంచి మీనా
నాచేసినసుకృతఫలం బంతయు నొక్కదుర్మానంబునం బోవునే యనిన నతనిమ
పోవు ననుటయు నాటనోలె నతనిఁ తనమర్మానంబు విడిచి తొల్లింటిచందంబున
నెల్లసౌఖ్యంబులం బొందుచు సురలోకపూజ్యుం డయ్యె దుర్యోధనా దుర్మానంబున
యయాతి మెట్లయ్యెనో నిర్బంధంబున గాలవుం డెట్లు వడెనో వింటివా నీ వట్టి
నిర్బంధంబును దుర్మానంబును మాని క్రోధంబువాఁడవు గాక పాండవులతోడ సంధి
గావించుకొని భూభవ్యసామ్రాజ్యం బేలుచు సుఖంబుము మనిన మొండితనంబున
నమ్మూఢుం డమ్మునులమాటలఁ దన నానాదంబు సూపుచుం గానున్నది కాక మానదు
మీ రింక నిట్టిమాటలు చెప్పవల దని నిరాకరించుటయు ధృతరాష్ట్రుం డుదరివడి
క్రూరాత్ముండు వీఁడు మహాములులమాటలుం బాటింపఁ డే నేమి సేయుదు నని
వగచుచు వాసుదేవునితిక్కఁ మొగంబై దేవా మందబుద్ధియగువీఁ డొంద తెన్ని
చెప్పినను వినకున్నవాఁడు నీ వైనను వీని ననునయించి బోధించి చక్కఁజేయు మని
ప్రార్థించిన జిత్తగించి రమాధవుం డాసుయోధనుం బిలిచి యిట్లనియె. 170

—◆◆◆— శ్రీకృష్ణుఁడు దుర్యోధనునకు హితము చెప్పుట. —◆◆◆—

ఉ. ఓయి సుయోధనా శమము ♦ నుల్లమునం దలపోసి మీకు నే
నీయెడఁ బల్కువాక్యముల ♦ నెల్ల సమాహితచిత్తవృత్తి వై
నీయెడ నిల్పు మల్పులను ♦ నీచులు సేయుఁగ నైనకర్మముల్
బాయవు నక్కులంబునను ♦ భూసిలుమేటివి నీకటొప్పనే. 171

తే. నీప్రవృత్తి యధర్మమై ♦ నింద్యమై యనర్థదాయకమై ఘోర♦మై నవుస్త
బంధునాశకమై యుండెఁ ♦ బ్రాప్తివేఁడ, దాని విడనాడి శ్రేయము♦లూనవయ్య.172

చ. తులువలబుద్ధులం దగిలి ♦ దుష్టపథంబున మెట్టఁబోక పు
త్రులఁ బ్రియమిత్రులం బ్రజలఁ ♦ బ్రోచెదువాఁడవయేని పాండుపు
త్రులనరమైతి వై మనుము ♦ ద్రోణులు భీష్ములు బాహ్లికాంబికే
యులు గృపులుఁ మహీజనులు ♦ నుల్లమునం దగ మెత్తురిత్తఱిఁ. 173

మ. శ్రుతవంతుండవు నీవు నీపితృజనుల్ ♦ సూచించుచందంబునం
గృతకృత్యుండవు గమ్ము మే లగు ధరి♦త్రి న్నీకు లోకమ్మునఁ
మతిసుంతుండు విపత్తు లైనతిఁ రా ♦ మన్నించి మాతాపిత్ర
పితిపన్నార్థము నర్థసిద్ధి సుఖముఁ ♦ బ్రాపించి దీపించెడుఁ. 174

ఆ. తనకుఁ గూర్చుహితుల♦ధర్మోపదేశంబు, వినఁగ నొల్లనట్టి♦వెడఁగు తాను
దవకుఁ దోచినట్లు ♦ చని తులువలమాట, విని విపత్తు లంది ♦ వెగడు గుడుచు.175

క. ముఖ్యామాత్యులవాక్యము, సఖ్యంబునఁ జేసి వినక ♦ జ్ఞాతులతోడఁ
బ్రఖ్యాతవైరముం గొని, ప్రఖ్యాతిం గాంచఁ డెట్టి♦ప్రభుముఖ్యుండుఁ. 176

ఉ. పుట్టిన దాదిగా నెపుడుఁ ♦ బుణ్యచరిత్రులఁ బాండుపుత్రులఁ
గట్టిడి వై మహాపదలఁ ♦ గట్టుపడం బొనరించుచుఁ టి వీ
విట్టిడ వైన నీవయి నొ♦కింతయునేఁ బగ సేయఁ బోరు వా
రట్టివరాక్రమంబుగల ♦ రైనను శాంతమ సంతరించుచుఁ. 177

సీ. ప్రాజ్ఞుఁ డెవ్వుఁ దివర్గ♦భాసురంబుగఁ జేయు, నారంభ మపాజ్ఞుఁ ♦ డట్లు గాక
యుత్థకామంబుల ♦ నాశించి పోకడఁ, బెట్టు ధర్మంబు దా ♦ నెట్టియెడలఁ
బ్రాకృతుం డింద్రియ♦వశ్యుఁడై బాలుసి, పగిదిఁ గామంబునే ♦ తగిలి యుండు
ధర్మవిహీనుఁడై ♦ ధరణిఁ గేవల మర్థ,కామంబులను బూని ♦ ఖలుఁడు చెడును

తే, గ్రోధవశుఁ డయి యొండు గ♦న్నోఁగ లేక, చేయరానిపనుల్ చేసి ♦ చెనుట నిజము
నీవు పాండుపుత్రులపట్ల ♦ నికృతిఁ జేసి,నట్టిచేఁతలు కీడున ♦ కాకరములు. 178

ఉ. సంధి యొనర్పు పాండవుల♦సంగతి గల్గిన నీకు నెట్టిగ
ర్వాంధులు నైన వశ్యు లయి ♦ ప్రాంగణమం దరిగాఁపులై నినుఁ
బంధురభక్తిఁ గొల్చెదరు ♦ పార్థివతల్లజ సర్వకామముల్
నంధిలు నీకు రాజ్యరమ ♦ సతతముఁ నినుఁ గూడియుండెడిఁ. 179

క. సర్వసమర్థులఁ బార్థుల, గర్వంబున నవలఁ దోచి ♦ కర్ణాదులపై
నుర్వీభర మిడి భూతిం, బర్వం దలపోయు దిట్లు ♦ భావ్యం బగునే. 180

క. క్రుద్ధుడయి భీమసేనుఁడు, యుద్ధోర్వి న్మెట్టుచుండ ♦ నుండినసేనా
రుద్ధతి విడి పోదురు గా, కిద్ధం బగువాని మోము♦నేఁ గన నుండే. 181

ఉ. ఎక్కటికయ్యమందు జగ♦దీశ్వరు నీశ్వరు నొక్కతూకునన్
మొక్కడపడంగఁ జేసినస♦మున్నత తేజుఁడు పర్వసాచి కిం
విక్కడ మొక్కలీం డనఁగ ♦ నెంచెడుకర్ణుఁడు ద్రోణభీష్ములుం
దక్కినవారు నే రయినఁ ♦ దారు జయింపఁగఁ జాలియుందురే. 183

క. రిత్తజనక్షయ మేమిటి, కిత్తఱిఁ జేయంగ నెంతు ♦ వీ వోకుమతీ
మొత్త మయి వేల్పు లెత్తిన, నత్తేజోనిధుల గెల్వ ♦ నరిదియ నూవే 183

తే. *చివ్వ యగునేని యెల్లరుఁ ♦ జెడకపోరు, భ్రాతలన్ జ్ఞాతిబాంధవ♦వ్రాతములను
జూచుకొమ్ము కులఘ్నుఁ డీ♦శుంతుఁ డనుచు, నుర్వి నపకీర్తి పాలు గా♦కుండవయ్య. 184

చ. సిను యువరాజుగా నిలిపి ♦ నీజనకుండు సుహోమహీశ్వరుం
డసి మది నెంచి కొల్చుటకు ♦ నాన్యపనఁ దను లున్నవారు నీ
వనుఁగులమాట వెంటఁ జన ♦ నై నయిదోసులఁ బాండవేయులన్
జనువునఁ దెచ్చి రాజ్యమున ♦ సా మిడి పొం దొడఁగూడి నుండుమా. 185

—●●◆ భీష్మద్రోణాదులు దుర్యోధనునకు హితము చెప్పుట. ◆●●—

శా. అంతన్ శాంతనవుండు శౌరివచనం ♦ బౌ నంచు లో నెంచి దు
స్సాంతుం డైనసుయోధనుం బిలిచి వ♦త్సా వింటివే కృష్ణుఁ డ
త్యంతార్థప్రతిపత్తిగాఁ బలికె నీ ♦ కాబుద్ధి గాకుండినం
గొం తైనన్ సుఖ ముండఁజాల వని నా♦కుం దోఁచి వాకుచ్చితిన్. 186

తే. క్రీయములఁ బొంద నెంచిన♦ధీయుతుండ, వేని నున్యవశుండవై ♦ కానఁబడక
హరి వచించినవిధ్మమున ♦ నాచరించి, కులము రక్షించుకొనుమయ్యా♦కలత మాని. 187

మ. ధృతరాష్ట్రుండు సజీవుఁ డై ధరణిపై ♦ దీపించుచుండంగ నీ
వతికార్పణ్యముతోడ బంధుజులతో ♦ నత్యున్నతైరింబు బూ
ని తగం జెప్పినవాఁడమాట విన కీ♦నీ భ్రాతలుం జుట్టలున్
సుతులుం బోవఁ గులక్షయం బు సలుపన్ ♦ జూడంగఁబోఁ బాడియే. 188

ఆ. కావథంబు వట్టి ♦ కావురుషుఁడవై, మాద్యశులు ఎచించు♦మాటఁ గొనక
చెడఁ దలంపకయ్య చెప్పితి ♦ శోకాబ్ధి, ముంపకయ్య నీదు♦ముఖ్యజనుల.. 189

వ. అనిన నమర్షవశుండై బిట్టు సిట్టూర్పు నిగిడించుచుం గూరుచున్నదుర్యోధనుం
గాంచి చాపాచార్యుం డిట్లనియె. 190

---

* చివ్వ = యుద్ధము.

క. శౌరియు శాంతనవుండును, ధీరులు మేధావు లిట్లు ♦ తెలిపిరి నీకున్
వారలహితంబు చేకొని, ధారుణి మన నెంచవయ్య ♦ కార్పర్యమునన్. 191

ఆ. నిన్నుఁ బ్రోత్సహించుఁనీచు లెల్లరు పోరు, పడఁగఁ జూడఁ దలఁచు♦వార కాని
కర్జ మరయువారు ♦ కారు పరులనెప్పి, తవకు నెప్పియూనె ♦ తలఁచి చూడ.

తే. వానుదేవార్జునుల్ గల♦వలన విజయ, మగుట నిక్క-ము చెప్పితి ♦ నవల వగచి
ఫలముఁగాంచవుచుట్టాలఁ♦బజల నెల్లఁ, జంపుకొనఁగయ్య మాపంపు♦సలుపుమయ్య.

మ. జమదగ్నిప్రభవుండు నీ కివుడు వా♦త్సల్యంబునం జెప్పెఁ గృ
ష్ణమహత్వంబును జిష్ణుశక్తియును ద♦త్సర్వంబు నాలించియున్
గ్రిమముం దప్పినవాఁడ వైన నినుఁ దీ♦ర్పం జాలు నెవ్వాఁడు నీ
ప్రముదం బె ట్లగు నట్లు సేయు మిఁకఁ జె♦ప్పంబోము మే మెప్పుడున్. 194

వ అనఁ, తరంబ విదురుం డి ట్లనియె. 195

శా. నీకై శోకము నొందఁ గాని విను మీ♦నీతల్లియుం దండ్రియున్
జీఁకుల్ వృద్ధులు వీరికై నగతు ని♦న్నీ నీవు దుష్టుండవై
కాఁకఁజేసి కులక్షయంబు నలుపం♦గా డిక్కు-లే కార్తులై
శోకింపంగల రంచు నాయనము నే♦చుం జింత దావాగ్నియై 196

వ. అనంతరంబ సకలపరివారవృతుండై యున్నకన్నకొడుకుం బిలిచి ధృతరాష్ట్రుం డి
ట్లనియె. 197

మ. విను మోతండ్రి దయాళుఁ డీతఁడు జగ♦ద్విఖ్యాతచారిత్రుఁ డీ
తనివాక్యంబునఁజేసి శాంతమతివై ♦ తర్కింప కొం డమ్మహా
త్మునిఁ గాంఁ జేయుని గాన నేగి చెలిమిం ♦ దోతెచ్చి తత్ప్రీతిగా
జను ము ల్లైన సమస్తలోకమునకుఁ ♦ సౌఖ్యంబు సంధిల్లెడిఁ. 198

వ. అని పలుకుచున్న సమయంబున భీష్మద్రోణాదులు వెండియును. 199

సీ. ఏకరథారూఢుఁ♦లై కృష్ణ లిద్దఱు, వీక సన్నద్ధులు ♦ గాకమున్న
గాండివంబుననుండి ♦ చండకాండంబులు, పిడుగులై నీమీఁదఁ ♦ బడకమున్న
కుంతీసుతాగ్రజు♦కోపధాత్రోక్తులు, నీదుసేనలమీఁద ♦ నిలకమున్న,
గదఁ బూని భీముఁడు♦గజయూథములమీఁద, బడి కుప్పఁగూల్చుచు♦నడకమున్న

తే, నకులసహదేవులు విరాట♦నందనులును, యజ్ఞసేనుఁడు నాత్మజు ♦ లాది గాఁగ
యోధవీరులు నీబలం♦బుక్క-డంప, దిగకమున్న సంధిం జేయ ♦ మొగిఁగుమార.

ఉ. మ్రొక్కిన నిన్ను ధర్మజుఁడు ♦ మూర్కొని మూర్ధము గ్రుచ్చి యెత్తెడున్
జక్కఁ గవుంగిలించెదును ♦ సారెకు భీముఁడు నవ్యసాచియున్

మొక్కెడు మూర్ధినందనులు ♦ మోమునుఁగే లెలఁగఁ భజింతు నీ
విక్కరణిం బొనర్చిన మహీక్షితు లిండఱుకు న్మదం బగున్. 201

వ. అనిన విని దుర్యోధనుండు మధుసూదనుఁ గాంచి యి ట్లనియె. 202

దుర్యోధనుండు శ్రీకృష్ణునితోఁ దనతప్పులేమి నెఱిఁగించుట.

మ. *తగ వీక్షించి రచించు టొప్పు నెదియే ♦ దామోదరా నీవు నీ
భగతీనాథుఁడు భీష్ముఁడున్ విదురుఁడున్ ♦ జాపేజ్యుఁడున్ నన్నునే
లెగ నాడం గమకింతు పాండవులపై ♦ ద్వేషింతు నం చెంచి నా
దగుతిప్పో యది యొడ్లతిప్పో తలపోయం బోవ నెల్లప్పుడున్. 203

తే. పాండుపుత్రులపై నీకు ♦ భక్తి యగును, గాన నీ వెట్లు పలికినఁ ♦ గాని చెల్లు
వీర లందఱు నన్నేల ♦ వితఁగ నాడ, నాదునపచార మింతయు ♦ లేదు వినుము.

సీ. ద్యూతప్రియుం డయి ♦ యే తెంచి శకునితో, నాడి ధర్మజుఁ డోడె ♦ నఖలరాజ్య
మవలఁ బునర్ద్యూత ♦ మయ్యె నందును నోటు, పడుట వారికి వన♦వాస మయ్యె
నిందు నాత ప్పింత♦యేఁ గల్గునే వీరు, నీవును జెప్పంగ ♦ నేతురయ్య
మతియు నిష్టును వారు♦మాత్స్యపాంచాలాది,మనుజేం[1]దులంగూడి♦మత్సరమున

తే; వచ్చుచుండిరిమముఁ దాఁకి ♦ వారి నాఁగ,నేము సన్నద్ధులము గాక♦యెట్టులుండఁ
గలమొచెప్పుమేమున్నగ♦కర్మమునకుఁ,బూనుకొంటిమొవార లే♦పూనుకొనిరొ.

ఉ. మార్తురు దాడి గా నెఱిఁగి ♦ మానసమున్ గలజేఁడు వారికిఁ
గూర్తు నటంచు మొక్కఁడ జనఁ ♦ గూడునె హితియుఁ డైనవాఁడ నే
నార్తికి నై మహేంద్రుఁడ డగు♦నంతటివాఁ డెదిరించి వచ్చెనే
నోర్తుమ కాని బీరమున ♦ నోటిలఁబోము పరాఙ్ముఖమ్మునన్. 206

మ. కులధర్మంబునఁ జేసి బీరమున మా♦కుం జోరుఁ బ ముఖ్యమై
తలపోయం దగఁ గెల్తుమేని యసహ♦త్నం బై నరాజ్యంబునం
బొలుపుం గందుము కాదయే నరిధను♦ర్ముక్తాస్త్రపాతంబునన్
లలి మే నీగి సురాలయంబునను మే ♦ లైకొందు మెల్లప్పుడున్. 207

ఆ. పోర మేమకాని ♦ వారకాసీ రాజ్య, మేలుకొనుట యొకఁడు ♦ పోలుఁ గాని
మాకు సంధి యనెడు♦మాటయే గలుగదు, నిక్క మింతవట్టు ♦ నీరజాక్ష. 208

ఉ. బాలుఁడనై యొకీ♦తయును ♦ బ్రౌఢత లేక మెలంగునాఁడు మా
పాల వసించి పాండవులు ♦ పార్థివతల్లజు నాశ్రయించి సా

---

* చాపేజ్యుఁడు = ద్రోణాచార్యులు.

చాలు గ్రహించి రుర్వి యొక ఫక్కిని మా కది దక్కి నింక నీ
బోలదు వాడినూదియొన మో పెడినంతటినేలయేనియున్.

209

కృష్ణుండు దుర్యోధనునకుం బ్రత్యుత్తరంబు చెప్పుట.

క. అని తెంపరి నై పలికిన, విని వనజాక్షుండు కోపవిక్షతాక్షుండై
తనుహసన మెనగ నిట్లని, యెను దుర్యోధనునిఁ జేరి యెల్లరు వినఁగన్. 210

క. నీకోరినరీతిన్ రణ, మే కాఁగల దందు నీవు మృత్యుముఖం బా
లోకించుచు శరశయ్యం, గాకుండవు దిరుఁడ వగుము గలవారలతోన్. 211

చ. కొలఁదికి మీఱునెగ్గులను గూరిచి వారికిఁ దప్ప లేదు నా
వలన సమస్తదోషములు పాండవులం దగు నందు వక్కటా
తెలియకయున్నవారె జగతీపతు లెల్లను నిన్ను వారిన్
దెలియనిచోట నెట్లనుచుఁ దెల్పినఁ జెల్లును జెల్లునే యిటన్. 212

నీ. ఈవు పుట్టినకోలె నెగ్గులే వారికిఁ, జేసితి వినుము నీ చేత లెల్ల
విషము చెట్టించితి విషసర్పములఁ గఱి,పించితి కట్టి తోయించి తబ్ధిఁ
బ్రో ల్వెడలించితి పాలిపోవ లక్క యింటం జిచ్చు వెట్టించి తంజ కెడఁదఁ
గపటంపుజూదంబు గల్పించి సిరు లెల్లఁ, గొల్లగొట్టించితి తెల్లముగను
తే, దెలియ నీ లోకు లిట్లీవు పలుదెఱఁగులఁ, బాండవేయులుమరణింపఁబన్ని తెన్ని
యేని కీడులు నాత ప్పాకింత యైన, లేదు నీ దని వాదింతు వోదురాత్మ. 213

చ. పిలువనిపేరటఁబుగను బ్రోవుమడినేసి యుధిష్ఠిరుండు నీ
వలనికి వచ్చి జూఁదమును వర్తిలఁజేసెనె దోసకారి! నీ
పిలుపునఁ గాదె వచ్చె గుణవిఖ్యాతుఁ డాతఁడు జూద మాడ సౌ
బలు నికృతిం బొనర్చుటకుఁ బంచి హరింపవె వారిసంపదల్. 214

మత్తకోకిలము. ద్యూతి మాడెడువార లుడిన నుండ్రుగా కెవఁడేనియున్
భూతలంబున నీవలెం గుల భూషణం గలభాషిణిన్
భ్రాతృభార్యఁ బతివ్రతాం దల వట్టి యీడిచి కొల్వ్సినన్
నీతిమాలినచేత చేసిన నీచుఁ డొక్కఁడు గల్లునే. 215

చ. అడవుల కేగునాఁడు ముద మందుచు నీవును దుస్సహేనుఁడున్
జెడుగఁడు కర్ణుఁడుం దెగి వచించినవాక్యము లీసభాసదుల్
వెడచెవిఁ బెట్టియుండి రఁట ప్రేలరి! మీ రిటు లున్నఁ బాండవుల్
దొడిబడఁబోరు వీరు లయి తోఁచియు రాచికపుంశేవలన్.

216

---

* తనుహసనము = చిఱునవ్వు. † ఆంజు = భయపడు.

తే. ఇన్నితప్పులు చేసి నీ ♦ విట్లు మొండెకట్టెవై తల్లిదండ్రులఁ♦కఱపుబుద్ధు
లైన విని శాంతమతివి కా♦వైతి కానఁ, జేటుకాలము వచ్చెనీ ♦ కోటి కింక. 217

దుశ్శాసనుండు దురాలోచనంబు సేయుట.

వ. అనినం గటకటంబడి దుశ్శాసనుం డన్న కిట్లనియె. 218

శా. కుంతీసూనులతోడ సంధి నలుపం ♦ గోరంగ నీ వుండవే
నంతక్ శాంతనవుండు తండ్రియును ద్రో♦ణాచార్యుఁడుం గ్రుద్ధులై
పంతం బొప్పఁగఁ గర్ణునిక్ నిను ననుఁ ♦ బంధించి వీ రింతలోఁ
జెంతక్ జేరినశౌరిచేతి కిడుటల్ ♦ సిద్ధంబు రాజోత్తమా. 219

వ. అని చెప్పిన దాని కొప్పుగోలుగా నప్పు డప్పాపాత్ముం డగుసుయోధనుండు
మెండుగ నిశ్వసించుచు నిరపత్రపుండై యొండొకం డరయ నేరక వీతమర్యా
దుండై భీష్మద్రోణకృపబాహ్లికసోమదత్తవిదురజనార్దనాదుల నెల్ల ననాదరించి
లేచిపోయె నంత నతనితమ్ములు నమాత్యులు ననుచరులు లోనగువారు కొం
దఱు సందడించుచు వాని ననుసరించి రప్పు డప్పితామహుం డెల్లవారిం గలయం
బరికించి యిట్లనియె. 220

ఉ. తా నొకరాజుగాఁ దలఁచి ♦ తమ్ములతోడ వృథాభిమానియై
మానసమందు మోహమును ♦ మత్సరముక్ మదముం గలంపఁగా
నీసృపశుండు కన్నుగన ♦ కేగె నమాత్యులు వెంట నంట నే
మానెఱిఁగి కాలపక్వ మగు ♦ నంచుఁ దలంచెద వీరి కియ్యెడన్. 221

మహాస్రగ్ధర. అనుచుండం జండకోపుం ♦ డగుహరి గురుభీ♦ష్మాదియోధాళి నెల్లం
గని యీదుర్యోధనుం డీ♦కరణి నవమతిం ♦ గెల్లఁ జేసెక్ సదస్యం
బునకుక్ నే నిట్టివేళం ♦ బూనరువఁ గలరూ♦పు న్నిరూపింతు దానిక్
విని మీకుం బోలునే న♦విద్ధముననఁ బని గా♦వింప యత్నింపుఁ డంచున్. 222

వ. మఱియు ని ట్లనియె. 223

ఉ. తండ్రి సమర్థుఁడై బ్రబికి ♦ తా నలరారుచు నుండఁ గంసుఁ డే
వాండ్రకుఁ గాక కాఁకమెయి ♦ వ్రాలుచు వంశవినాశహేతువై
తీండ్ర నెసంగుచున్నతఱిఁ ♦ దీఱిచిపుచ్చి కులంబుఁ గాచితిం
దండ్రికి రాజ్య మిచ్చితిని ♦ దద్విధ మింతయు మీ రెఱుంగరే. 224

ఆ. ఉక్కడించి కంసు ♦ నుగ్రసేనుఁడు కులం, బుద్ధరించినట్లు ♦ లొక్కవాని
నుక్కడంచి లోక ♦ ముద్ధరింపుఁడు నింపుఁ, డెల్లనంశమందుఁ ♦ జల్లఁదనము. 225

వ. మఱియుం జెప్పెద నాకర్ణింపుఁడు మున్ను దేవాసురయుద్ధంబు పూనంగి దైత్య దానవు లుద్రేకించి హానిం గలిగింప నుండునప్పు డప్సరమేష్ఠినియోగంబున ధర్మ్మండు వారి సెల్లం బట్టి బంధించి పాశాయుధున కొసంగుటయు నతండాలోక కంటకుల నెల్ల సాగరోదరంబునం బెట్టి రక్షించుచుండె నట్లీసమయంబున మీరును దుర్యోధనదుశ్శాసనకర్ణసౌబలాదులం బట్టి పాండవులచేతఁ బెట్టి కులంబు రక్షింపుఁడది యెల్లలోకంబులకు హితంబు గావున నుచితపడి విదురుం బిలిచి ధృతరాష్ట్రుండు.

ఆ. చక్కవఱచు నేమొ ♦ జనయిత్రి గాంధారి, కొడుకులకొయ్యతనము ♦ వెడల నడిచి
తడయ కీవు వ్రాయి ♦ దానిఁ దెమ్మనుటయు, నతఁడుతోడి తెచ్చె♦నామె పటకు.

మ. ధృతరాష్ట్రుండు పటు పచ్చియున్నసతి నం♦ర్థిం జేరఁగాఁ జీరి యో
సతి నీపుత్రుఁడపాత్రవర్తనమునం ♦ జా నెంచె నైశ్వర్యగ
ర్వితుఁ డాతం డిపు డెన్ని చెప్పినను నం♦ద్వేగంబునం ద్రోచి దు
ష్టతలం గూడి గమించె వింటివె విసృ♦ష్టప్రాక్తనాచారుఁడై. 228

గాంధారి ధృరాష్ట్రుం బడరి దుర్యోధనునకు హితంబు చెప్పుట.

చ. అనవుడు రాజపుత్రి వినఁ♦యంబున నిట్లను నార్యపుత్ర! నీ
తనయుఁ డధర్మవర్తి యని ♦ తద్గుణ మెల్ల నెఱింగి నీవు వా
నిని గొని వానిచెడ్డియుల ♦ నెమ్మది నెంచుచు నుండు విందు ని
న్ననఁ దగుఁ గాని వాని ననుఁ♦నట్టి దొకింతయునేని కల్గునే. 229

ఆ. కొడుకుమీఁదఁ బెట్టి ♦ కూళ యియ్యకొనండు, మీరు వానిఁ దేర్చు♦ డీరు దేర్చు
డందు వీర్ప పాండు♦నందనులం బిల్చి, పాలొసఁగు మాఁగఁ ♦ జాలు నెవఁడు. 230

ఆ. నీయు మీపుత్రులఁ♦ నీ యిన్నచేటులు, సంభవించు సాము♦సాధ్యు లైన
వారిమీఁదఁ గట్టి ♦ నట్ట నెంచి సుతుండు,చెడునం వానిఁ బట్టి ♦ చెడుదు వీవు. 231

వ. అనుచున్నసమయంబున విదురుండు వారిశాసనంబున దుర్యోధనుం దోడ్కొని వచ్చి చూపుటయుం జూచి గాంధారి క్రోధతామ్రాక్షుం డగువాని కిట్లనియె.

తే. అన్న నాయాట వినుము మీ♦యన్న చెప్పి♦నట్లు భీష్ముండు బోధించి♦నట్లు గురుఁడు
కృపుఁడు విదురుండు గఱపిన♦ట్లిపుడు నీవు, చేయు మిట్లైన నుమ్మ్మఁ బూ♦జించినట్లె.

నీ కామమునఁ నాకె ♦ కావలె నన్న భూ,వలయ మంతయు రాదు ♦ వచ్చెనేని
కాచి రక్షించుట ♦ కాదు కామమున కె,వ్వానికినేనియు ♦ వలయు మేర
కామము క్రోధము ♦ ఘనశాత్రవులు వాని, గెలిచినరా జేలఁ ♦ గలఁడు జగతి
గెలువనిరాజు ముం ♦ గలదానినిం బాసి, యిహపరదూరుఁడై ♦ తహతహపడు

తే, నంతరింద్రియశత్రుల ♦ నాఁగ లేని
జనుఁడు బాహ్యశత్రుల నేయఁ ♦ జాలఁ డొకులఁ
జెఱువఁ బూనినవాఁడు కా ♦ జెడినవాఁడ
కూటికిని గుడ్డకును బాసి ♦ కుతలమందు. 234

న. నీ వట్లు కాక కామక్రోధాదులం బరిత్యజించి పాండ్యు లైనపాండుపుత్రులతో సంధి చేసికొని సామ్రాజ్యం బేలుచు సుఖింపుము నీకు హితోపదేశంబు సేయ వచ్చినయీవాసుదేవుండు జీవజీవుం డనియు సర్వసముం డనియు భావించి సేవింపుము నీకు లగ్గయ్యెడు నని మఱియును. 235

క. మీకును వారికి భేదము, గాకుండఁగ నెంచి తండ్రి ♦ పలిగించెను బా
లాకాలమందు దానిని, నీకుం టది నీకుఁ బోలు♦నే తనుజన్మా. 236

చ. తులువలు మెచ్చ నైనయనిఁ ♦ దోడుగఁ గైకొని భీష్మముఖ్యులఁ
గెలువఁ దలంతు పాండవుల ♦ గెల్చుట దుర్లభ మీశ్వరుండు నా
వెలసినకృష్ణుఁ డండఁ గల♦వీరుల కేడ్డడ గాన వారలే
గెలుతురు నీవ యోమదువు ♦ కీ డగు నాలము వీడు మాత్మజా. 237

చ. గురుఁడును భీష్ముఁడుం గృపుఁడు ♦ గొప్పసహాయులు వారి మాఱొక్కనిం
గర మరు దెట్టివారి కని ♦ గర్వము సూపుదు వెల్లనాఁడు వా
రిరుగడఁ దుల్యు లయ్యుఁ బడ ♦ నెంతురు ధర్మమునం దధైన మీ
రరసి యొకింతపిండ మిడు♦నందున మీకుఁ దఱ్ఱిఁతు మే ననిఁ. 238

క. రిత్తజనక్షయ మేటికి, నిత్తఱిఁ గావింతు వీసు♦హృద్వాక్యమునఁ
జిత్తమున శాంతిఁ గైకొని, సత్తము లగువారిలోఁడి♦సఖ్యముఁ గొనుమా. 239

క. నరనారాయణు లిర్వురు, దురమున నెకరథము నెక్కి ♦ తోడ్పడఁగ యుధి
ష్ఠిరుఁ డరుణనయనుఁ డగుచుఁ, బరిసరమునఁ గాఁగనంగి ♦ బ్రహ్మకుఁ దరమే.

న. అని యనేకవిధంబుల బుజ్జగించి బోధించినతెల్లివచనంబు లాదరింపక మొగంబు గంటు వెట్టుకొని నెట్లనం గొలువుకూటంబు విడిచి కర్ణశకునిదుశ్శాసను లున్న చోటికిం బోయి వారితో మంతనంబుండి 241

దుర్యోధనాదులు శ్రీకృష్ణునిఁ జెఱఁ బెట్టం దలంచుట.

చ. మనల జనార్దనుండు మతి♦మాలినమంత్రులతోడుపాటునఁ
గానకొని పట్ట నెంచు తెఱఁ♦గుల్ గననచ్చెను గాన వానినే
మును మున మేచి పట్టి చల♦ముం బలముం దగ బంది వైత ము
క్కఁన విని పార్థు లోడుదురు ♦ కోపులు వచ్చినపాములో యనఁ. 242

క. వల దని ధృతరాష్ట్రాదులు, పలుమఱు కుయి వెట్టికొనుచు ♦ వారించిన యే
దలఁకక కడిమిం గృష్ణుని, బలుతాళ్లం గట్టివై చు♦పని మన కొప్పన్. 243

వ. అని కృతనిశ్చయులై. 244

చ. గుజగుజలాడుచున్ నగుచుఁ ♦ గూడుచు వీడుచు నల్క చూచుచుం
గజబిజి సేయుచున్ దెనలఁ ♦ గాంచుచు లెం డని వేగిరించుచున్
గుజనులతోడికూటమిని ♦ గోరుచు నొండొరు మాటలాడుచుం
బ్రజలను హెచ్చరించుచు సె♦బా సని బాహువు లప్పళించుచున్. 245

వ. ఇట్లు దురాలోచనంబు సేయువారిదుశ్చేష్టితంబు లెల్ల నల్ల నల్ల నెఱింగి యింగి
తజ్ఞుం డైనసాత్యకి కృతవర్మం జీరి వారిపాపాభిప్రాయం బెల్లఁ దెల్లంబు గావించి
నీ వెల్లసేనల సన్నద్ధంబు గావించుకొని సభాద్వారంబుకడఁ గాచుకొని యుండు
మేను లోనికిం జని జనార్దనున కిది యంతయు నెఱింగించి వత్తు నని సత్వరంబుగాఁ
జనుదెంచి కాంచనాంబరుం గాంచి విన్నవించి తదనుమతంబునఁ గౌరవేశ్వరుని
దిక్కు మొగంబై యి ట్లనియె. 246

ఉ. దుష్టచతుష్టయం బనఁగఁ ♦ దోఁచినకర్ణసుయోధనాదు లు
త్కృష్టకులో త్కృధర్మమునఁ ♦ దీరక కోరిక లీఁ జేసి మూఢులై
శిష్టత లేక వీఁకమెయిఁ ♦ జేలచెఱంగున నగ్నిఁ గట్టఁగా
నిష్టము సేయునట్లు జగ♦దీశ్వరుఁ గట్టఁ దలంచి రెంచఁగన్. 247

క. అనిసన్ విదురుఁడు ధృతరా,ష్ట్రునిదిక్కు మొగంబుఁ ద్రిప్పి ♦ సుహృదులు సభ్యుల్
విన నిట్లు పలికె మే నె, ల్లను గంపము నొందఁ బలుకు♦లలిఁ దొట్రిలఁగన్. 248

మ. భగవంతుం డగువాసుదేవుని జగ♦త్ప్రఖ్యాతమాహాత్మ్యముం
దగ నూహింపఁగ లేక నీకొడుకు లా♦త్మ మర్త్యుఁగా నెంచుచుం
దెగి బంధింపఁ దలంచుచుండి రకటా ♦ తెల్లంబుగా వీరికిం
దెగుకాలం బగుదెంచె నగ్ని మిడుతల్ ♦ ద్రెళ్లంగ నైన ట్లగున్. 249

తే. వీతమర్యాదులై తన♦వెన్నఁ దన్ని, వచ్చి పట్టంగ నెంచిన♦వారి నెల్ల
లీల మురవైరి కృద్ధుఁడై ♦ కాలుప్రోలి, కనుచు మృగరాజు గజరాజి♦నట్లు పట్టి.

వ. అని పలుకుసవసరంబున నంబురుహలోచనుం డెల్లరు విన విచిత్రవీర్యాత్మజుం
గని యి ట్లనియె. 251

శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రునితో దుష్టసహవాదులదురాలోచనంబు చెప్పుట.

ఉ. నీకొడుకుల్ ననుం బొదువ ♦ నెమ్మది నెంచుచునుంట వింటివే
వాకొనినేల నే నయిన ♦ వా రయినన్ విజయంబు నొందుటల్

నీకు నెఱుంగవచ్చు ధరణీధవ నే నొకనింది తార్థముఁ
జేకొనువాఁడఁ గా నయినఁ ♦ జిత్తమునం దెటు లెంతో యిత్తఱిఁ. 252

శా. *లోభస్వాంతులు నీతనూభవులు మే ♦ లొ్యందంగఁబో రెట్లుఁ దా
మే భక్షింపఁగఁ గూడి కూడ దనున♦న్నే కట్ట నుంకించి రే
నీభేలాత్ములఁ నెల్ల నెంచి కడిమిఁ ♦ హింసించి సిద్ధార్థుఁడై
మాభూపాలుఁడు మెచ్చఁ దన్ముఖమునఁ ♦ మానెంద నర్పించెదఁ. 253

క. నీసన్నిధి దుర్యోధనుఁ, డీసరణిం గష్టకార్య ♦ మెసఁగించుఁ గదే
తా సమకట్టినయ ట్లగు,నే సర్వముఁ జూతుఁ గాత ♦ మొతయుఁ బ్రీతిఁ. 254

వ. అనిన విని వైచిత్ర్యవీర్యుండు విత్రస్తచిత్తుండై తత్తఱంపడి విదురుం బిలిచి నీవు పోయి సహామిత్రుఁడు సహాసూత్యుండు సహానుజుండు సహానుగుండు నగునయో ధనుం దోడ్కొని రమ్మని నియోగించిన నతం డట్లు కాక యని చని వానిం దోడితెచ్చి సభాప్రవేశంబు గావించె నంతఁ గురుమహీకాంతుండు కర్ణదుశ్శాసనాదినమస్తపరివారపరివృతుం డైనదుర్యోధనునదిక్కు మొగంబై యి ట్లనియె. 255

శా. †ఓపాపాత్ముఁడ పాపవర్తనుఁడ పా♦పం బైనకార్యంబు నీ
వీపట్లం బొనరింప నెంతువఁట యి♦న్నీ! నీచుఁడా నీవు గా
వీపద్మాలుగులోకములో గలిసియుఁ ♦ గృష్ణుఁ మహావిష్ణునిఁ
సాపత్న్యంబునఁ గన్ను విప్పి కన నై♦నం జాల వూహింపఁగఁ. 256

తే. మంచుఁడా! చంద్రునిం బట్ట ♦ మదిఁ దలఁచు,బాలకునిలీల నీ విట్లు ♦ ప్రజ్ఞ లేక
లోకరక్షకుఁ బట్టంగ ♦ లోఁ దలఁతఁట, తరమె సురదైత్యగంధర్వ♦తతుల కైన.

మ. జగదారాధ్యున కోఁగు నేయుటకు వాం♦ఛ న్నీవు నీవారు నుం
టఁ గనం జేతుల వాతపోతమును బ♦ట్టఁ నహ్నా వజ్రంబున
న్మొగిఁ గట్టఁ ధరణిఁ శిరంబునను మో♦పుం బెట్ట నూహించుచ
ట్లగుఁ గా కేటికి నిట్లు చేసి చెడఁ జె♦ట్టా చేటు వాటిల్లెడిఁ. 258

వ. అనినంత విదురుండును. 259

విదురుండు దుర్యోధనుని మందలించుట.

సీ. వినుము దుర్యోధన ♦ సును ద్వివిమిఁడు సౌభ,మున.శిలావర్షము ♦ నెనరఁ జేసి
వీనిఁ బట్టఁ దలంచి ♦ విగతవీర్యుం డయ్యె, మత్సహ్రాసుర♦నమిత్తోడఁ
బ్రాగ్జ్యోతిషమున నీ♦పద్మనాభునిఁ దాఁకి, నరకుండు మడిసె దా♦నవులతోడఁ
బా లిచ్చి చంపంగ ♦ వచ్చినవూతన, సీతఁ డింతటిలోన ♦ నేవు మాపె

* భేలము = మూర్ఖము. † సాపత్న్యము = విరోధము.

లే, నాలఁ గావఁగ గోవర్ధనాద్రి నెత్తె, నమరపతి మొత్తి పారిజాతమును దెచ్చె
ధేనుకునిఁ ద్రుంచెఁ గంసునిఁ ద్రెళ్ల నేసె,నితఁడుసామాన్యుఁ డనవచ్చునేకుమార.

తే. మఱి జరాసంధశిశుపాల నుజపతుల, ఖలులఁ జాణూరముఖ్యుల గండడంచె
నితఁడు నేయఁ దలంచిన నెద్దియేని, చేయఁ జాలనివాఁడు గా డోయి వత్స.261

శా. తేజోరాశి యితండు మాధవుఁడు వాఁడిం దొల్లి కల్పంబున
నాఁజై రాజిలి యోగనిద్రిమెయి నుండఁ దండిజేజేలకుఁ
జేజేలై మధుకైటభాసురులు వాఁసిం జూప రా వారి న
వ్యాజప్రౌఢిమ నోర్చివచ్చెఁ ద్రిజగద్వర్ణ్యప్రభావాఢ్యుఁడై. 262

ఆ. ఎఱుఁగఁ జాల వైతి వీ వితం డెవ్వఁడో, మర్త్యమాత్రుఁ డనుచు మదిఁ దలంచి
పట్టి కట్ట నెంతు పతగంబు వహ్నిలోఁ, బశి నశించునట్లు చెపుమదివుడ. 263

వ. అయ్యువనరంబున నంబురుహోత్థుండు ధార్తరాష్ట్రు నిరీక్షించి యిట్లనియె. 264

ఉ. ఈకడ నొంటి నుంటి నని యీవు దలంచుచు నుంటివేమొ నన్
గైకొన కోర్వ నెంచెదవు గా దటులింప సమస్తలోకముల్
లోకపతుల్ పృథాతనయులున్ యదునృష్ణిముఖాదియోధులున్
నాకనివాసులుం గలరు నన్ గనుమం చొగి నవ్వె నవ్విభుఁడ. 265

శ్రీకృష్ణుండు విశ్వరూపముం జూపుట.

వ. అవ్వానుదేవునివదనంబున వైశ్వానరజ్వాలలం గూడి విద్యుద్వాహులు నంగుష్ఠ
మాత్రులు నైనయిందాదిబృందారకబృందంబులును వసురుద్రాదిత్యసిద్ధసాధ్యయ
క్షరక్షోగంధర్వకిన్నరాశ్వివిశ్వేదేవాదులును, ఫాలభాగంబునం బరమేష్ఠియు, వక్షస్థ
లంబున విరూపాక్షుండును, దక్షిణభుజంబున నగ్నినుండును, వామభుజంబున బలభ
ద్రుండును, పృష్ఠభాగంబున యుధిష్ఠిరభీమసేననకులసహదేవులును, ప్రద్యుమ్నసాం
బప్రముఖు లైనయదువృష్ణిభోజాంధకవీరులు సుదృఢంబైనవైనుక నేతాశోభితహస్తా
ద్యన్వయవంబుల శంఖచక్రగదాసిశక్తి ముసలముద్గరశూలాంగలనందకాద్యాయుధం
బులు నుత్పన్నంబు లయి దీప్యమానంబు లయ్యె నేత్రశ్రోత్రనాశికాదివివరంబులం
దును లోమకూపంబులందును సూర్యమరీచులం బోనిధూమవిస్ఫులింగంబు లతికా
ద్ధంబులై పొదుపుచ్ఛాతంబు లయ్యె నపుడు భూమి యంతయుం జలించె సముద్రం
బులు గలంగె నిట్లు దుర్నిరీక్ష్యం బగునమ్మహాదివ్యతేజోరూపంబు గాంచి చూడం
జాల కెల్లరాజలోకంబును సాధ్వసత్రస్తులై నేత్రంబులు మొగిడ్చి నప్పు డవ్వండ
రీకాత్మునికరుణాకటాక్షంబునంజేసి నారదాదిమహర్షులును భీష్మద్రోణవిదురసంజ

యులును దివ్యదృష్టిం గలిగి మహదాశ్చర్యకరం బైనయవిశ్వరూపంబుఁ గాంచి
సేవించుచుండి రంత నంతరిక్షంబున దేవదుందుభులు ప్రమోదం బ్రసూనవర్షంబు
హర్షోత్కర్షం బాపాదించె నది యాతతయు శ్రీమహావిష్ణువిశ్వరూపవిజృంభణం బని
నిశ్చయించి వినుతించుచు ధృతరాష్ట్రుండి ట్లనియె. 268

క. నానేత్రంబుల కంత, ర్ధానముఁ దొలఁగించి నాకుఁ ♦ గావక దివ్యా
నూనస్వరూప మొకపరి, గానం గృపఁజేయు నవ్య ♦ కరుణాభర్తీ. 267

క. అని పార్థించెఁ బృథరా, ష్ట్రుని నిఁ గరుణాదృష్టిఁ జూచి ♦ త్రిలోకేశ్వరుఁ డీ
కను లొప్పఁగ నీకుఁ గను, వరజాక్షుఁ గరఁగరించెదన్ ♦ వాని నెఱుఁగఁడ, 270

వ. అంత ధృతరాష్ట్రుండు. 269

చ. కమలములట్లు విచ్చి తనఁగందొఁ విందుగ నిందిరేశునిఁ
సముఖమునందు జూపుటయు ♦ సంభ్రమధృతియావృతాత్ముఁడై
ప్రమసన విశ్వరూపమును ♦ గన్గొని మ్రొక్కి కృతార్థుఁడం దిని
క్రమ యిఁక నొడ్డఁ జూచుపతిఁ ♦ గా దని వేఁడె వినీతవేషుఁడై. 270

ఆ. లబ్ధచక్షు వగుచు ♦ లలిఁ జూచుధృతరాష్ట్రుని, నటఁ నున్నమునులు♦నఖిలజనులుఁ
జూచి విస్మితాత్ము ♦ లై చక్రధరుఁ బరి, పరి భజించి రవుడు ♦ ప్రస్తుతించి. 271

♦◆♦ శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రు వీడ్కొని కుంతియనుఁ జూడఁ బోవుట. ♦◆♦

వ. ఇంతఁ గొంతలో నాలోకరక్షకుం డాక్షితిపతిఁ జన్ను లెవ్వటియట్ల కావించి విశ్వరూ
పప్రపంచం బుపసంహరించి మహర్షిజనానుజ్ఞాతుండై లేచి పాత్యకీకృతవర్మ లీరు
గడం గొదండి లోసంగి మొగంబు గంటువెట్టుకొని కొలువుకూటంబు వెడలె నార
దాదులు నంతర్ధానంబు నొంది రవు డింపుగ నెలవారి ల చటఁ నమ్ముకొంచు వెంట
నంటి చని రట్లు వచ్చి యం యి చెల్లఁ గని ♦ ♦ ♦

బరఁగ దటంచుఁ జెప్పెడిని ♦ బండితులార గ్రహింపుఁ డీవిభూ
త్తరునుడి పోయివచ్చెద నెఁద న్ముద మందుచుఁ బార్థపాలికిఁ. 275

తరువోజ. అని వారి కండఱ ♦ కామంత్రణంబు ♦ లాచరించి ప్రయాణ♦మైన వా రెల్లఁ
దనవెంటఁ బడి రా న♦తఁడు గొంతియింటి♦ద్వారంబుకడ నర♦దము డిగ్గి లోని
కనువొందఁ జని యామె♦యనుగుఁదమ్ములకు ♦ నభినందనము చేసి ♦ యమ్మ కొరవుల
కును దీతెఁ గాల మే♦గుము నేను నీదు♦కొడుకుల కేమి వా♦రొందో వారొనుము.

వ. అనిన నద్దేవి వానుదేవున కిట్లనియె. 277

మ.*తెలియం జెప్పము ధర్మరాజునకు ను♦త్తేజంబుగా ధర్మముం
దొలఁగం ద్రోయకుమయ్య శ్రోత్రియునియం♦దుం బోలె నీయందుఁ బెం
పలరఁ ధర్మ మధర్మ మయ్యు నరి న♦భ్యామర్దమం దోర్చి భూ
తలముం బ్రోచెడురాజధర్మము గదా ♦ ధర్మంబు నీ కారయఁ. 278

క. చాతుర్వర్ణ్యమునకును వి,ధాత వినిర్మించెఁ దొల్లి ♦ ధర్మము లొప్పఁ
భూతలమున వానిఁ విను, నాతఁడధర్మస్థవర్తి ♦ యగు నని రార్యుల్. 279

వ. ఈయర్థంబు తేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 280

—●—◆— ఇంతి శ్రీకృష్ణునకు ముచికుందునికథ చెప్పి రాజధర్మం బెఱిఁగించుట. —◆—●—

తరు. ముచికుందుఁ డనురాజు♦ము నొక్కనాఁడు♦పొడకట్టుటయు యత్న♦వుంగవుం డతని
నుచరిత్రతకు మెచ్చి ♦ క్ష్మాతలంబుఁ ♦ జూపి నీకిచ్చెదం ♦ జుమి దీని నంచు
వచియింప నాతఁడు ♦ వలికె నాబాహు♦బలసమాహృత మైన♦వసుమతి కాని
రుచియింప దే నొల్ల ♦ రూఢి మాక్షత్రి♦రుచిగాన్వయమునధ♦ర్మమున గాదె యిట్లు.

క. అనవుడు వైశ్రవణుండును, మనమున హర్షించి చనియె ♦ మాన్యుఁడు ముచికుం
దనరేంద్రుఁడు నిజభుజబల,మున ధారణి గెల్చి యేలె ♦ ముద మొందఁ బొదలఁ.

వ. కావున. 289

సీ. అనుకూలపరిపాల♦నాంచితుం డగురాజు, ప్రజధర్మమునఁ జతు♦ర్భాగ మొందు
ధర్మతత్పరుఁ డైన♦ధరణీధవుఁడు స్వర్గ, మన్యుండు నరకంబు ♦ నందఁ గలఁడు
నిజధర్మమున దండ♦నీతిఁ బ్రయోగించి, పతి కృతయుగమును ♦ బర్వఁ జేయుఁ
గాల మగుం ధర్మ♦కారణం బనరాదు, కాలంబుసకు రాజె ♦ కారణంబు

తే, నాల్గుయుగముల నడపింప ♦ నరపతి దగు, నడపి క్రియమున స్వర్గము♦నఁ గతతసు
ఖము ననంతతసుఖమును ♦ ఖండసుఖము, నరకదుఃఖమునుం బొందు ♦ నాఁగ వినమె.

---

* అభ్యామర్దము = యుద్ధము.

తే. రాజదోషము లోకము ♦ రాజు లోక,దోషమును బొందుచుందురు ♦ దోషరహిత
ధర్మమున లోన మేలండఁ ♦ దగు నహింస,ధర్మ మని యుద్ధములు విడఁ♦దగదు పతికి.

మ. తనధర్మంబు లెఱింగి తండ్రులను దాఁతల్ వోవుమార్గంబునఁ
జని జన్యంబుల శత్రులం దునిమి రాఁజ్యం బేలి పూజ్యంబుగా
ఘనదానంబులు నధ్వరంబులు యథో♦క్తప్రకియం జేసి భూ
జననంస్తుత్యచరిత్రుఁడై నృపతి శ♦శ్వత్కీర్తికిం బాత్ర మౌ. 286

ఉ. బ్రాహ్మణునకు భిక్ష ♦ రాజునకుం బ్రజాపాలనంబు వైశ్య♦వంశజునకుఁ
గృషియు శూద్రునకును ♦ గేవలశుశ్రూష, వంశధర్మము లని ♦ వలయుఁ దెలియుము.

తే. నీవు నీతండ్రితాతలు ♦ నేర్చినట్టి,నీతులు నేర్చి క్షాత్రంబు ♦ నిలువఁబెట్టి
ధర్మమును గావవయ్య యో♦తనయ నీకు, భైక్ష్యము నిషిద్ధ మని వేఱె♦పలుక వలెనె.

వ. సామదానభేదంబులం దీరనినాఁడు దండంబునం గాక కార్యం బెట్లు పోనంగనేర్చు
నీవు నీయోపినంత ప్రయత్నించి తింక దండంబు గా కొండుపాయంబు లేదు దానం
జేసి మునింగిపోయిననీవిత్యంశమ్ము నుద్ధరింపు మని చెప్పి మఱియును. 289

మ. జనలోకోత్తరుఁ డైననిన్నుఁ గని విశ్వప్రస్తుతప్రాభవం
బున కై నే నివు డాత్మబంధువిరహఁబుం బొంది తావంబునం
దను వెండు బరపిండముం గుడుచుచున్ ♦ నా ల్లిట్లు వేఁగించుదా
నన యై యుంటిని దీనికంకె నవనిన్ ♦ గష్టంబు వే ఱున్న దే. 290

తే. రాజధర్మమున న్నీవు ♦ రణ మొనర్చు, ముద్ధరింపుము పెతరుల ♦ నోకుమార
క్షీణపుణ్యుఁడ వై పావ♦సింధునందుఁ, బడి చెడకు మీవుఁ దమ్ములు♦వెడఁగు లగుచు.

వ. ఈయర్థంబునందును విదులాపుత్రసంవాదం బనునొక్కపురాతనేతిహాసంబు గల దాకర్ణింపుము. 292

కుంతి విదులాపుత్రసంవాదం బెఱింగించుట.

చ. *విదుల యనంగ నొక్కసతి ♦ విశ్రుతరాజకుల ప్రసూత యై
కొక్కదినమునందు సంగరము♦ఖంబున సింధురాపురందర
ప్రదరసమర్దితుం డయి క♦రంబు భయంబున నోడి వచ్చి తా
నదనమునందు నున్ననుతు ♦ నంజయనామునిఁ గాంచి యి ట్లనున్. 293

శా. †ఓరీ పౌరుషహీన నాకడుపునం ♦ దుక్కోఁడ వై పుట్టి తీ
వేరా మండునిరీతి సాధ్వసమునన్ ♦ వీక్షింప నై కోపి మన్

* ప్రదరము = బాణము. † ఉక్కోడు = మూర్ఖుడు

వైరినం దలపోయ కిట్లు బ్రదుకక ♦ విచ్చేసితే శత్రుసం
హారంబుం బొనరింప లేనినరుఁ డేఁలా నిష్ఫలం గాల్పనా. 294

క. పోతవలె నేల పండెద, వోతులువా లెమ్ము భీతి ♦ నుడుగుము శత్రు
వ్రాతముపైఁ బడి శౌర్య,స్ఫీతుఁడ వగు మేల చెప్పఁ ♦ జేయుము ప్రీతిన్. 295

క. నిర్మానుఁడవై యిటు దు,ష్కర్మంబునఁ గాక బంధుఁజనదుఃఖము వో
నిర్మలవంశావమతిన్, వర్మముఁ దొడి వాపవయ్య ♦ వంగన మెన్నన్. 296

తే. అల్పుఁ డల్పసంతోషి యూ ♦ నధికుఁ డైన
రాజు తన కెంత యున్నను ♦ రాజ్యములను
మఱియు మఱియును బడయుంగ ♦ మది యెనర్చు
నిట్లు క్షత్రియధర్మ మై ♦ యెసక మెసఁగు. 297

అ. కుక్క పాముఁ బోఁట ♦ గొఱకఁ బై బడి దాని,కాటువలనఁ దాన ♦ కడచనుగతి
శత్రు నోర్వ నీవు ♦ చని చచ్చి వచ్చితి, వచ్చు టొప్ప దిట్లు ♦ వంశరీతి. 298

శా. పాణిత్రాణయుము వచ్చు నంచు బెదరన్ ♦ భాన్యంబు గా దండజ
శ్రేణిం గన్గొని డేగ పై దుముకఁ బోఁ♦ర్కిం జేయుచందంబునన్
బాణాసారము నోర్చి సందుగొని భూ♦పాలుం డనిన్ శాత్రవ
త్రాణాసీకినిపైఁ బడన్ వలయు గో♦త్రం గీర్తి నర్థించుచున్. 299

తే.*తిందుకాలాతమట్టులు ♦ తేటి వెలుఁగు
మొకముహూర్తమేని తుషాగ్ని ♦యో యనంగఁ
బొగ రవుల నుండఁబోకుము ♦ పొమ్ము రణము
ఖమునయం దమానుష్యపరా♦క్రమము నెఱపి. 300

చ. జయ మగుఁ గాకయుండు నని ♦ నల్పుట రాజకులై కధర్మ మ
ట్లయమునఁ గాక ప్రాణముల ♦ నాఁగఁగ డాఁగినఁ గీర్తి వోయెడున్
భయ మగు భోగముల్ సెడును ♦ బాలిశుఁడై చెడు నీవు పుట్టి య
న్వయమును నేటిలోఁ గలపు♦వాఁడవు గాకుము వంశపావనా. 301

తే. శౌర్యధానధనాదుల ♦ సద్యశంబు, నొందినట్టిడ పురుషుఁ డన్యుండు పురుషుఁ
డనఁగ స్త్రీ యన నొప్ప ది♦య్యవని నీవు, వేడివై భైర్యమున మన ♦ వెలసి తకట.

సీ.*అవమానభాజనం ♦ బై ననీకతమున, మే మెల్ల బ్రీదుకంగ ♦ లేము గదర
నిరమర్షమతి వై న♦నీవు పావుఁగలి,వే కాని నుతుఁడవు ♦ నాకుఁ గావు

---

* తిందుకాలాతము = తుమ్మికొఱవి. తుషాగ్ని = పొరనిప్పు. ‡ నిరమర్షమతి = రోషము లేనిబుద్ధి.

నీయట్టివుత్తు నేఁనీరజాక్షీయుఁ గన, కుండుఁ గా కని మొక్కుఁచుండు విధికిఁ
గానిమ్ము నీ వింక ♦ నై నను బురుషుండ, వగుదేని పోరి కాఁయ త్తపడుము
శే, శాంతిదయు లిడ్డు దగ వాయఁనంబు గాఁగ
హృదయమును జేసి యిది దుఃఖ ♦ మిది సుఖంబు
నాక తెవరి వై పోయి ♦ లోక మెన్నఁ
బగఱ సాధించి సత్కీర్తిఁ ♦ బడయవయ్య. 803

క. అనినం దల్లికిఁ గొమ కిట్లనియెఁ నేఁ బోరిఁ బాలిసిఁన ట్లయినను నీ
మనమున దుఃఖము గా కొం, డొనరునె భాగ్యాదు లేటిఁకో తలపోయఁ. 804

వ. అనిన విదుల వెండియును. 805

తే. అయిన లోకనింద్యచరిత్రు ♦ లైనవారి, లోకముల నెల్లశత్రులు ♦ లోకవంద్య
చరితు లగువారిలోకముల్ ♦ స్వజనమందఁ, గలుగు నని సమ్మతించితిఁగలని కేను.

చ. అని మొఱకట్ట కింట నిటు ♦ లాడుదివోలె మెలంగుదేని నీ
ఘనతరకీర్తి వోవ్రుటయు ♦ కాక కులస్థులకీర్తియు జెడుఁ
దనయ భుజాబలంబున ధనంబు గణించి మహీనురావళిం
దనుపు ముఖంబులఁ గలుపు ♦ దాన నిహంబుఁ బరంబుఁ గల్గెనుఁ. 807

చ. తులువలతోడి నలుదుఁ బడి ♦ దోర్బలముం బ్రకటింప కున్నరా
జిల గడిదొంగ నాఁబడు నపీనవరాక్రమ సింధురాజు నీ
బలమున కార్తుఁ డొట్ట వినఁవచ్చె బలంగము లెల్లఁ గూర్చి పొ
మ్మిలఁతులు వారు వారిఁ దునుఁమూపుము వీమము సాధ్యసం బెదఁ. 808

వ. ఈదేహం బెప్పటి కైనం బ్రెట్లునదియ కాని జరామరణనర్జితం బయి యోండ్లు వ్రూం
డ్లుండునది కాదు నీవు సమ్యగ్జయంబు నొందఁగలవాఁడ వని నీతండ్రి నీకు సంజ
యుం డని పేరిడియె నది సార్థకంబు గావింపు మితియ కాక నీవు బాలుండవై
యున్ననాఁ డొక్కబ్రాహ్మణుండు దర్శనం బిచ్చి నిన్నుం గాంచి యీతండు పెఱఁగి
పెద్దవాఁడై పాణిగ్రహ్మచ్ఛంబునం బొందియు నభివృద్ధిం గాంచి మహారాజ్యం బేలు
ననియు నానతిచ్చె దానంజేసి కదా యిపుడు నీవిజయంబు సిద్ధాంతీకరించి ని న్నిట్లు
ప్రేరేపించుచుంటి నిది యంతయు నెఱింగి యుద్ధంబునకు సన్నద్ధుఁడ వగుము మా
తాడకు మూరకున్న నీపయిఁ బడి నీరాజ్య మరులు హరించిన మన మెల్లఁ గూటి
వేదల మై పరుల నాశ్రయించి జీవింపవలయు నంతకన్నఁ జింతాకరం బెద్దియు

---

1 అనునంబు=ఇనుమైనది.

నుండదు నే నుత్తమకులంబునం బుట్టి యుత్తమో త్తమకులంబు సొచ్చి యుత్తముఁ డైన పతిగౌరవంబున నీ నిన్నువంటికొడుకుం గాంచి తుద కిట్లు పరపిండాశనంబు సేయువల సిన దాన నగుదునో యని చింతింతు నిట్లు నన్నును నాకోడలినిం జూచి చూచి నీ వెట్లు సైఁతువో యాచకుల కిట్లు లే దందువో తలంచుకొనిన నాగుండియ లవియుచు న్నయవి నా కిట్టికష్టసాటు వాటిలనీయకుము పేరుగలవాని నొక్కని నుక్కడంచిన వృత్రుం జంపినయింద్రునకుం బోలెఁ బేరిగుం గావునఁ జేవమెయి శత్రుసంహారంబు గావించి సుప్రతిష్ఠితుండవై తొంటియట్ల సావీరకన్యకల కానందం బాపాదించుచు స్వర్గద్వారోపగుం బయిరాజ్యసుఖం బనుభవింపు మనిన నందయుఁడు తల్లి కిట్లనియె. 309

మ. అకటా నీహృదయం బయోమయము కష్టాచారభూయిష్ఠమై
పరికటింపంబడుఁ ద్రిధర్మమును నం॥భావించి కీర్తించుచున్
వికలస్వాంతత నేకపుత్రుని ననుఁ ॥ స్వీకీంప వన్యుంబలెన్
విక్రుతార్థంబున నొచ్చి చంపఁ దలఁ తుం॥ద్వేగిల్ల కొక్కింతయున్. 310

వ. అనినం గొడుకునకుఁ దల్లి మఱియును. 311

నీ. ధర్మార్థములకు వి॥ద్వాంసు లవసలం, బడక తీరదు గానఁ ॥ బలికితి నిటు
కులధర్మమును దీర్ప ॥ దలఁచి యిట్లుపదేశ, మిమట వాత్సల్య మే॥యెఱిఁగి కొనఁగఁ
నే నుపేక్షించితి॥నేని నీ కపకీర్తి, దగిలించి దయ లేని॥దాన నగుదుఁ
దెలివి లేకుండుట॥వలనఁ గార్యాకార్య, ములు నీ వెఱుంగని॥మూఢుఁడ వయి
లే, ప్రాణముల కాసపడక ఔ॥త్రిమునఁ బోరి
జయ మొందఁ గొని రాజ్యసుఖమును ॥ జచ్చి స్వర్గ
సౌఖ్య మందు మీ రెంటిలోఁ ॥ జలుప కొకటి
జరుపుచుండిన నామన॥శ్శాంతి గాదు. 312

తే. ప్రాజ్ఞుఁడు ప్రియాప్రియంబులు ॥ పరఁగినప్పు, డుచితరీతిని వర్తించు ॥ నుర్వి నెనఁడు
నీవలెం బ్రాణములమీఁద ॥ నెమ్మిఁజేసి, తనదుకర్తవ్య మెప్పుడుం ॥ దప్పఁ డరయ. 313

ఉ. నాపుడు సంజయుం డనియె ॥ నావయిఁ బ్రేముడి వీడి యిట్లనం
బోవుట పాడియే పెడఁగుఁ॥బోకలఁ బోకుము నాకు సేనలున్
లేవు ధనంబు లే దరుల ॥ నే నెటు లోర్వఁగఁ జాలువాఁడఁ ద
ల్లీ వివరించి చెప్పఁగద॥వే యన నాయమ వాని కిట్లనున్. 314

క. దయ లేక వనువఁ బుత్రుని,నయిఁ దల్లికిఁ బ్రేమ లేమి ॥ పలుకఁగ నవునే
నయమున జతనించిన నగు, జయ మని నే నెటిఁగి పలుక ॥ జంకను దండీ. 315

వ. ప్రాజ్ఞుఁడైనవాఁడర్థానర్థవిచారంబు గావించి కార్యంబునకుం గడంగవలయు మొఱ
కుఁదనంబునంజేసి కేవలకోపావేశంబునం జేసినకార్యంబు సెడు నే నెట్లు చేయుదు
నని కడగండ్లకుం జంకుచున్నవాఁ డెన్నటికిని గార్యంబు సేయంజాలండు సుప్ర
యత్నుం డెప్పటికి నర్థంబు గాదు పరిక్రియాలంబు పరిత్యాజ్యంబ కాని యది తెలి
యుట దుర్లభంబు గావునఁ గార్యంబు కర్తవ్యం బని తలిద్రిక్రిం దగినయుపాయంబు
పన్నవలయు నాకర్ణింపుము మున్ను నుగ్రభావుఁడుపూర్వసంబుగా బ్రాహ్మణుల
నారాధించి తత్ప్రసాదంబున నస్త్రశస్త్రబలం బలవదంచితంబుగా పురుషార్థంబుఁ
గుర్వుల లుబ్ధులు పరిభవిష్ణులు మోసగుఁడుఁ గిచ్చటి మొ బ్రియంబు లాడుటయు
మున్నుగా ననేకపరిహారంబుల భేదంబు పుట్టించిన వారు ని న్నెనువర్తింతు రిట్లు
పెక్కండ్రు నీకుఁ దోడ్పడినవదంపడి శత్రురాజు నీకు వెఱచుటచి యుండు నీవు
సామ్రాజ్యసుఖం బనుభవింతు వట్లు కాక నిరుత్సాహంబున నుంటివేని న్నెవ్వరు
నాశ్రయింపరు బంధుమిత్రాదులుం బరిత్యజింతురు భయతప్తుండయినరాజు
నమాత్యులును ధిక్కరింతురు కావున నీవు భయం బుడిగి పరిహర్తింపుము నీ
వెఱుంగనికోశము లెన్నియో కలవు నే నెఱుంగుదు నవి యన్నియుం గొని సుహృదు
లగువారు పెక్కండ్రు గలరు వారి నెల్లం గూర్చుకొని శత్రుంజయుండవగు మనిన
సంజయుండు తల్లీ నీయుపన్యాసం బమృతపాయం బయ్యె నామనోగతంబు వాసె
నే నింక నెట్టిదుష్కరకార్యంబు లయినం జేయ నోపుదు నని సంజయుండు తల్లి
చెప్పినచొప్పునం జేసి సింధురాజుం జయించి జనయిత్రికి మనఃప్రియం బాపాదించె
నని చెప్పి. 316

కుంతి తనకొడుకుల కుత్సాహంబు గలుగఁ జెప్పి ప్రస్తుతం బగుట.

చ. ఇది బయనామకం బయి మహిం బొలుపొందుమహేతిహాస మి
య్యది వినినఁ విభుం డరిజయంబునఁ బొంది పొసంగు నెట్టియా
పదలును వాని నంటవు శుభం బగు భామిని నీరుమోసి సం
పదలకు నాలవాల మయి ♦ భాసిలుపుత్రునిఁ గాంచి మించెదన్. 317

వ. అని యిట్లు నే జెప్పితి నని శత్రుపీడితుం డయిన మాయజాతశత్రునకుం జెప్పి. 318

ఉ. తృతియుఁ డైనవాఁ డెవుఁడు ♦ శౌర్యము సెంపున విక్రమించి తా
శత్రుల నుక్కడంచి ధర ♦ శాశ్వతకీర్తి గాంచి యెంచు నే
మాత్రముఁ దీసిపోవక సమంచితరీతి నెసంగఁ బోలుఁ గా
కాత్రిముతోఁ బరాన్నమున ♦ కంజలిసేయుచు నుంటఁ బోలునే. 319

వ. పిమ్మట భీమార్జుననకులసహదేవులం బిలిచి. 320

తే. ఉత్తమక్షత్రియకులమునం ♦ దెత్తి జన్మ, మిట్టినీచవుఁగూటికి ♦ నియ్యకోలు
నేయు టుచితమొ కాదొ మీ♦రే యెడంద,నరసి తగునట్లు నడుఁ డను ♦ మంబుజాక్ష.

శా. వివ్వచ్చుండు జనించి నన్ను మొయు లీ♦వీరుండు స్వారాట్సమున్
డివ్విళ్వంబున నెల్లశత్రుల శరా♦హీనప్రభావంబునన్
ద్రవ్యం జేయును వానుదేవుచెలిమిం ♦ దీపించి యంచుం గడున్
మవ్వం బైనరవంబునం బలికెఁ గృ♦ష్ణా వ్యర్థమే యంతయున్. 322

క. ధర్మమ యుండినయేనిన్, నిర్మల మగువింటివాకు ♦ నిశ్చయ మగు నో
ధర్మావతార నే నిదె, ధర్మమునకు మ్రొక్కుఁ-దానఁ ♦ దద్దయు భక్తిన్. 323

తే. విజయునిం గాంచి వినువాకు ♦ వితఱఁ జేయ, కెల్లకొరవులం దున్మి ♦ యీవు నష్ట
మైనపిత్ర్యాంశమును మెచ్చు♦నట్లు మరల, నుద్ధరింపు మనుచుఁ జెప్పు ♦ ముద్ధ రేజ.324

తే. భీమసేనునిఁ గని నీవు ♦ భీమబలుఁడ, వరులు చేసినచేఁతలు ♦ నట్టినీదు
ప్రతినలుం దలపోసి క్షా♦త్ర మగునేని, యార్యధర్మము పాటింపు ♦ మనుము కృష్ణ.

తే. నకులనవాదేవులం బిల్చి ♦ నాఁడు దేవు,రింత యంతయుఁ దెలిపి ♦ తియవధూటి
పుత్రులం గన్నఫల మెట్లు♦పొందఁ గలదొ, తెలిసి వర్తింపఁ దగు నని♦ తెలుపుమయ్య.

ఉ. కోడలు పడ్డపాటు లవి ♦ కొంచెము గావు సభాస్థలంబునం
దీడిచివుచ్చి వేలి రవి♦యెల్లఁ దలంచినఁ గారవాళిపై
వీడదు కోవ ముల్లమును ♦ వేఁచెము దుఃఖము చిచ్చుకోలె నై
కూడునె యిట్టు లొ డ్లిడిన♦కూటివయిం జవిసేయ వీరికిన్. 327

తే. ద్రౌపదిం బిల్చి లాలించి ♦ దేవి నీవు, నీపడినపాటు లెల్లను ♦ నీపతులకు
నోలి నెఱిఁగించి తల్లి యౌ ♦ ట్లోపి తెలుపు,నట్లు బోధించి పురికొల్పు ♦ మనుము దేవ.

చ. ఇటు లిటు లంచు నేమిటికి ♦ నే నివు డంట వృకోదరార్జునుల్
దిటపడి నీదుసాయమున ♦ దేవనదీసుతకుంభన-భవో
త్కటపరిరక్షణాంచితము ♦ దాయలసైన్యము కుప్పగూల్చిన
ప్పటికిఁ గదా సుఖంపఁగలఁ ♦ బంకరుహోక్షణ నామనంబునన్. 329

క. వేలుపుల నైన నేలకు-, గోలకునుం దేరఁ గలుగు♦కోవిదుఁడవు నీ
వాలమునఁ బ్రాపు గల వని, నాలోనన్ నమ్మియుంటి ♦ నలినదళాక్షా. 330

వ. దేవా నే నిట్లు కుశలంబున నున్నదాన ననియు వారికుశలం బడిగితి ననియు నాకొ
డుకులకుం గోడలికిం జెప్పు మీవు పోయిగమ్మ నీమార్గంబున శుభం బగుఁ గాత
మని దీవించి యంపివుచ్చుటయు నప్పుండరీకాక్షుండు పాండురాజమహిష్మతీం బ్రవి

తీర్థప్రణామంబు లాచరించి పంచాననగమనంబునం బరిక్రమించి యించుక చని తన్ననుసరించినభీష్మద్రోణాదుల నెల్ల నిలువ నియమించి మించువేడ్క సాత్యకితో రథావరోహణంబు గావించి కానీనుం గాంచి నీవు నన్నంపివత్తు రమ్మని రథం బెక్కించుకొని కదలిపోయె నంతఁ బౌరు లెల్లరుం బిండుగట్టి తమలోన. 331

మ. హితవుం గోరి జనార్దనుం డిటకుఁ దా నేతెంచి యెన్నేనియుఁ
గతులం జెప్పుచు బుజ్జగించియును వి్కాంతిం బ్రయోగించుచుఁ
మతిఁ గోపించియు సంధినేయుఁ దలఁచెఁ మాత్సర్యమగ్నాత్ము లీ
ధృతరాష్ట్రాత్మజు లియ్యకో రతనిబు్ధిం జావ నైపోవ నై. 332

వ. అని యనేకప్రకారంబుల గుజగుజలుమోవ్రచుండఁ బుండరీకాక్షుండు పురంబు వీడి చనియె ధృతరాష్ట్రాదులును మగిడి కొలువుదీరి రప్పుడు భీష్మద్రోణు లక్కుంతీవాక్య శ్రవణసంజాతనంబ్రస్వరు లై సుయోధనుం దిలకించి. 333

భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు చెప్పుట.

ఉ. *వింటివె ధార్తరాష్ట్ర యదు వీరునినిన్నిధిఁ గుంతి యెంతగాఁ
గంటకమాడెనో వినిన కాలమున న్మదు లక్కసించె న
వ్వెంటన చేసితీరుదురు విక్రమసింహులు పాండుపుత్రులో
తుంటరి మీఁ డెఱుంగ కిటు త్రుళ్లుచునుంటిని చెప్ప నేటికిఁ. 334

వ. అప్పాండురాజనందనులు. 335

మత్తకోకిలము. ‡తల్లి చెప్పినచొప్పునం దెగి తా రొనర్తురు గాని ని
న్నల్లనల్లనఁ బోవనీయ రి యత్త లేనిబలంబునఁ
జెల్లియుండిరి రాజ్యభాగము జెందకుండఁగ సంధికిఁ
వల్లె నాఁగఁ దలంప రెంతయు వాదులాడుదు రోర్చునఁ. 336

తే. ఎన్ని యిమ్ములఁ జెట్టిన నీవు వారు, సైచియుండిరి ధర్మపాశములఁ జిక్కి
యిన్నినా ళ్లింక నిట్లుండ రెన్న దుర్విపద,సుత కొనర్చిన పాట్లు సైచునవియొక్కో. 337

మ. సుకృతాస్త్రుండు కపిధ్వజుండు భుజసంస్తుత్యుండు వాతాత్మజుం
డకలంకప్రతిభాంచితుండు నకులుం డాయోధనాసాధ్యది
వ్యకలుం డాసహదేవుఁడున్ సకలలోకాధ్యుండు కృష్ణుండు ర
క్షకులై యుండ యుధిష్ఠిరుం డనిఁ బూనం జేయ కే లుండెనఁ. 338

మ. వినయం బాచియు నుంటి కాదె నరుదో ధీర్యప్రభావంబు నిం
ద్రునకుం దీరనికాలకేయుల ననిం ద్రుంచె న్వీరాటావనిఁ

* ఆక్కసించె=సంతాపించె. ‡ ఇయత్త=హద్దు.

నిను నీవారిని దోలి లేళ్లవగిదిఁ ♦ బెట్టించె గోవ్రాతముఁ
మనిచెఁ మిమ్ముల ఘోషయాత్ర కరుగఁ ♦ ప్రేమందించి గంధర్వులఁ. 339

ఉ. ఇప్పటి కైన శాంతిని వహించి నృపాత్మజ నీవుఁ దమ్ములుం
దప్పినుమంత లేని గుణధన్యుల మాన్యులఁ భాండవేయులఁ
మెప్పొడఁగూడ నేగి కని ♦ మొత్తనిచిత్తముతోడ వేఁడుకో
నెప్పను వారు నిన్నుఁ బర మోత్సుకతం గని మెత్తురిత్తిఁ. 340

క. తనకాళ్లఁ బడిననిన్నుం, గని ధర్మజుఁ డెత్తి క్రుచ్చి ♦ కౌఁగిట నిడి నీఁ
డనుజులకంటెం గారవ, మున మన్నించెడిని నేర్మముం దలఁప కెదఁ. 341

క. కరుణాళుఁ డాతఁ డీ వ, క్కరణిం గావించి వాని, కరుణకు నెలవై
ధర యేల నగుచు బ్రిదుకుము, వెరవరివై యనికిఁ గాక ♦ వెలయుము వత్సా. 342

చ. అని మొనకట్టఁబోకు మది ♦ యందఱకుఁ హిత మెల్లరాజులుఁ
జనుదురు వీండ్ల కాప్తవచనంబు సమాదరణీయ మట్లు చే
యనియెడలం బ్రజాక్షయము ♦ యయ్యెడు దాని కొగిఁ నిమిత్తముల్
గన నగుచుండు నీ కవలఁ ♦ గాతియనొందఁగ నౌ ననర్థముఁ. 343

వ. అనిన నధోముఖుండై దుర్యోధనుండు బాములు ముడివడ నూరక కోఱచూపులం
జూచుచుండె నట్టియెడ దేవవ్రితుండు వెండియును. 344

క. గానములఁ బ్రో వై సత్యం, బునకుం దా వైనపార్థుఁ ♦ బోర నెదుర్పం
జనువాఁడ నింతకంటెఁ, ఘనతరదుఃఖం బొకండు ♦ గల్గునె యెందుఁ. 345

వ. అంత భారద్వాజుండును. 346

శా. అశ్వత్థామకు మించినట్టితనయుం ♦ డై భక్తివిశ్వాసముల్
శశ్వద్ధీతి మనంబునం దగుల నిశ్చల్ ననున్ సేవించునా
విశ్వప్రస్తుతవిక్రమాంచితు నరుఁ ♦ వేరంబున న్మార్కొనఁ
విశ్వాసం బొనరించినాఁడ నిసి నీ ♦ నే నెంత క్రూరుండనో. 347

తే. బ్రాహ్మణుఁడ నయ్యు క్షత్రధర్మంబ పూని, పుత్రకులఁ బోనివారితోఁ ♦ బోరొనర్చి
నుంటి నోడై వమా యిట్లు ♦ లోపి తకట, క్షత్రజీవిక యెంతటి ♦ కష్ట మొక్కొ. 348

వ. అని మఱియు గాంధారేయుదిక్కు మొగంబై. 349

ఉ. తాతయుఁ దండ్రియుఁ గురువు ♦ దైవము చెప్పినమాట లైన నీ
చేతమునం దొకింతయును ♦ జేరకపోయెను మేటిసైన్యముల్
నాతల నుండెఁ బాండుసుతు ♦ లఁ బడియించెద నంచు నెంచె దీ
భూతల మెల్ల వారికయి ♦ పోకడఁ బెట్టగ నుండెఁ బ్రాణముల్. 350

శా. వారుఁ వీరును లెక్క యేమిటికి దేఁవవ్రాతముఁ వారికై
పోరఁ వచ్చుఁ గుబేరుఁ డెల్లధనముం ♦ బొందించు నింద్రుండునుం
గ్రూరాస్త్రంబుల నిచ్చు మూను లని మేల్ ♦ గొండంచు దీవింత్రు లో
కారాధ్యుం డగుకృష్ణుఁ డందుఁ గలఁ డీ♦వా గెల్తు వావీరులన్. 351

చ. కుడిచితి మెల్లభోగములు ♦ కొల్చితి మార్యుల కిచ్చి వేల్కిఁ
దొడరితి మెల్లవిద్యలనుఁ ♦ దోఁగితి మింతకు మాకు నాయువ్ర
గడననవచ్చె నె ట్లయినఁ ♦ గాని విచారము లేదు పెక్కు లేం
డ్లడరఁగ నైననీ వీటు మ♦హాపద నందుదు వంచుఁ గుందుదున్. 352

తే. బ్రాహ్మణుండను గావునఁ♦బలుకుచుంటి,మఱియు మఱియును వత్స నా♦మూట వినుము
పాండవులతోడఁ బోరాడి ♦ బ్రదుకు చెఱచు,కొన్న వాఁడవు కాకు మో♦యన్న నీవు.

వ. అని పలుకుచున్న వారి నిరాకరించి దుర్యోధనుఁ డూరకుండె నంత నం దున్న వా
రందఱును లేచి నిజనివాసంబులకుం జనిరి ధృతరాష్ట్రుండును సభ్యాంతరమందిరంబున
కరిగి సంజయు రావించి రహస్యంబున ని ట్లనియె. 354

శ్రీకృష్ణుఁడు కర్ణునితో రహస్యోక్తులు చలుకుట.

క.*రాధేయుం డనరథమున, మాధవుఁ డిమకొంచుఁ బోయె ♦ మన్నించి యటన్
బోధించె నె ట్లతని కా,బోధలు మృదులములులో తీక్ష్ణ♦ములుగా తెలుపఁ గడే. 355

వ. అనిన నతండు వాని కి ట్లనియె నట్లు వాసుదేయుం డు రాధేయుం గొని కొంత చని
యేకాంతంబున ని ట్లనియె. 356

తే. నీవు కడుఁ బెద్ద లగువారి♦సేవ చేసి, ధర్మశాస్త్రరహస్యములన్ ♦ దగ నెఱింగి
నట్టివాఁడవు చెప్పెద ♦ నాలకింపు, మవహితాత్ముఁడ వై కురు♦పవర తెలియ. 357

సీ. కన్నియయై కుంతి ♦ యున్నప్పు డామెకు, వఱలితి నీ వర్కు♦వరములనఁ
గాంతేయుఁడవు గాని ♦ కావు రాధేయుఁడ, వరయఁ బాండవులకు ♦ నగ్రజుఁడవు
తండ్రివంకను వారు ♦ తల్లివంకను మేము, నీకు సంబంధుల♦మే కదయ్య
నావెంటఁ జనుదెమ్ము ♦ నీ వన్న వని వారి, కెఱిఁగింతు నెఱిఁగి వా ♦ రెల్ల నిన్ను

* శ్రీకృష్ణుండు కర్ణునితోఁ జెప్పినరహస్యము ధృతరాష్ట్రునకు సంజయుండు చెప్పినట్లును ధృత
రాష్ట్రుఁడు దెలిఁగినట్లును దిక్కనసోమయాజిభారతమున లేదు. అన్ని సంస్కృతభారతులందు నిట్లు
న్నది. ఇది సమంజస మనియే నాయభిప్రాయము. కర్ణుఁడు సహజకవచకుండలములతో నూర్య
నకుఁ బుట్టినమహానుభావుఁ డని యెఱిఁగినచినుకఁ దనకొడుసునకు విజయము సిద్ధాంతీకరింపకొని
దృఢనిశ్చయముతో నుండుటకుఁ గారణ మగును.

తే. మొక్కి తండ్రివలెఁ భక్తి ♦ నొక్కొనంగ, నేవ సేయుదు రంతకు ♦ నీవ దొరవు
వృష్ణిభోజాంధకులు పాండ♦వేయు లెల్ల, నీదులెంకలు నీయాజ్ఞ ♦ నిలుచు జగము.

తే. నిన్నుఁ గురుదేశపతిఁ గాఁగ♦నెమ్మిఁ జేసి, నేను నీతమ్ములను సుతుల్♦నిఖిల ధరణి
ధవులు ధౌమ్యులు సుదకుంభ♦తతులు దెచ్చి, వేడ్కఁ బట్టాభిషిక్తుఁగా♦వింతు మిపుడ.

సీ. రాజ్యాభిషేకవి♦రాజమానుం డయి, మంగళోత్సవములఁ ♦ బొంగుసిరుపు
నీరథంబున నుండి ♦ నీకు వీనన లిమ, యుపరాజజాతశ్రీ♦ప్రౌఢుఁడు భక్తి
శ్వేతాతపత్రిమ♦ వాతాత్మజుఁడు వట్టు, సారథ్య మొసరించు ♦ నవ్యసాచి
కవలు పృతాసనన్ను ♦ లవునుఁ సేవింతురు, ద్రౌపదేయానులుం ♦ దవిలి యుండ్రు

తే. మఱియుఁ బొంచాలయాదవ♦పుత్స్యకేక, యాదిభూపతులును నేను ♦ నన్ని యెడల
బలసి నిఁ బరివేష్టించి ♦ కొలుచుచుందు, మలరి జేవేంద్రివైభవ ♦ మందు మీవు.

క. ద్రోవది ని న్నాఁపవతి, గా వరుసం బొందఁగలదు ♦ కొతుకవిధమ్మే
గావింపు సగ్నికార్యము, దా వేలుపుటొజ్జఁ బోలి ♦ ధౌమ్యుఁడు నికుఁ. 361

వ. ఇ ట్లఖండమండలాధిపతి నైననీకుం బుణ్యోగములై దర్విడులు నాంధ్రులుం గుంత
లులుఁ దాలచరులుం జుచుపులు రేణుపులు లోనగువా రెల్లనాఁడుం గొలుచు
చుండురు సివు భ్రాతృపుత్రపరివారపరివృతుండవై నతీతపరివృతుం డైనచంద్రుని
మాడ్కిం దేజరిల్లుచు రాజ్యపాలనంబు గావింపు మి ట్లైన నిన్నుఁ గన్నతల్లికిని
బంధుమిత్రాదులకును నుల్లంబు వల్లవింపం జేసినవాఁడ వగుదు వాలసింపక ఎమ్మె
పాండవులతోడ సౌభ్రాత్రంబు నెఱపు మనిన విని కర్ణుం డప్పాండరీకాక్షు నికీక్షించి
యి ట్లనియె. 362

—●●◆◆ కర్ణుండు కృష్ణునకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట. ◆◆●●—

శా. సౌహార్దంబునఁజేఁ జెప్పితివి నా♦శ్వేశ్వేయుసు బెంచి సం
దేహం బిం దిసుమంత లే దయిన♦ నో♦ దేవా వచింతుఁ వినం
గా హర్షింపుము నీవు చెప్పినది ని♦క్కం బంచు నూహించితిఁ
మోహింపం జుమి పాండుపుత్రుఁడను నే♦నుం ధర్మమార్గంబునఁ. 363

ఉ. కన్నియ యైననాఁడు ననుఁ ♦ గాంచి విభావనుభాసనంబున
న్నన్నె చెడంగ నేటఁ బడ♦వైచి చనెం బృథ ప్రేమ లేక తా
నన్నదినీటిలో నధర♦థాఖ్యుఁడు సూతుఁడు వట్టెలెచ్చి యి
చ్చ న్ననుఁ బెంచె రాధ యను♦సాధ్వికి నిచ్చి ప్రియంబు హెచ్చఁగఁ. 364

ఆ. చేతులందు రాధ ♦ చిన్ని బాలుని నన్నుఁ, బెట్టుకొన్నయంత ♦ బిట్టు చేఁపె
జన్నుదోయి స్నేహ♦సౌహార్దమునఁజేసి, తాన కన్నయట్లు ♦ తలఁచి పెంచె. 365

క. లాలామాత్రపురీషము, లోలిం దనమేన నింక ♦ నోడక నా కే
వేళం బెట్టుచుఁ బోయుచు, లాలించుచుఁ బెంచె రాధ ♦ లలితవిభవమునన్. 366

తే. జాతకర్మాదిసకలసం♦స్కారములను
సోహ్యదంబున నూతుఁడు ♦ నలిపి నాకు
నిలిపె వసుషేణుఁ డనువేరు ♦ నేను వాఁడఁ
దలఁచి తలిదండ్రు లని భ♦క్తిఁ గొలుచుచుందు. 367

క. తెలిసినవాఁడవు నీ వని, పలికితి కద నన్ను నేన ♦ పరికింపక వా
రలకున్ సుతకృత్యములు, జలుపక విడనాడి రాఁగఁ ♦ జనునే చెపుమా. 368

తే. మతియు ననుజులుఁ దనుజులు♦మానినులును,గలరు పెక్కండ్రివారిపైఁ♦గలదునాకుఁ
దెగనిప్రేముఁడి దానిని ♦ ద్రెంచివైచి, వెడలిపో మది గొల్వునే ♦ జలజనాభ. 369

మ. ఇదియుం గాక నయోధనుండు వసుధా♦ధీశుండు తా నయ్యు న
న్మది సోదర్యులకన్న మిన్న యనుచున్ ♦ మన్నించి నాయందు సౌ
హృదముం బెంచి తనంతవానిగ ననున్ ♦ హెచ్చిల్లఁగాఁ జేసి వా
సి దలిర్పన్ సకలంబు నాపయిఁ బ్రతి♦ష్ఠించెం గదా పేముడిన్. 370

క. ఓళుదు నరునకు నే నని, భూపాలాత్మజుఁడు పాండు♦పుత్రులతోఁ దా
నీవగిదిఁ బగకుఁ జొచ్చెం, గావురుషుఁడ నగుచుఁ బోవఁ♦గా నా కగునే. 371

క. కట్టినఁ గొట్టినఁ గిట్టిన, నెట్టిభయం బైనఁగాని ♦ యే లోభమునన్
బట్టు విడి యనృతగతికిం, బట్టగుటకు నుత్సహింపఁ ♦ బంకజనాభా. 372

ఉ. ఈవు హితంబు గోరి వచి♦యించితి నీవచనంబుపెంపునన్
నావలనం బ్రియంబునఁ జ♦నంగల రాపృథగగ్నిబీడ్డ లే
దేవిధ మైన నా ననుచు ♦ నే నట వచ్చితి నంచు నెంచు మ
ద్దేవిధ మ్రతిష్ఠ కయి♦న ట్లగు నాకును నవ్యసాచికిన్. 373

మ. మనయామ్నాత్రము బాహిరంబు నెనరిం♦పం బోకు మీ మన్న న
న్ననఘుం డాయమనందనుం డెఱిఁగెనే ♦ నర్పించు సిరాజ్య మె
ల్లను నా కీధృతరాష్ట్రనందనునికే♦లం బెట్టుదుం ధార్మికుం
డని పేరొందినవాఁ డతండు యొడమో♦డై యుండ నర్హుం డిగుఁ. 374

వ. మతియు మరున్నందన, మాద్రేయ, ద్రౌపదేయ, సౌభద్రేయ, సాత్యకి, ధృష్ట
ద్యుమ్న, శిఖండి, చేకితాన, కేక, యోత్తమౌజో, యుధామన్యు, చైద్య, కుంతి
భోజ, శ్యేనజి, ద్విరాట, ద్రుపద, వృకోదరాత్మజ నయోధాగ్రగణ్య లెల్లం దనకుఁ

దోడుసూప జగదారాధ్యుండ వైననీవు సారథ్యంబు సాగింపం బెంపుమిగిలి నిలింప నాధనంజయనుండు యోద్ధయై మహాయుద్ధంబునకు సన్నద్ధుం డైనధర్మరాజునకు విజయంబు సిద్ధాంతం బని యెఱుంగుదు నాకర్ణింపు మింక నీ వుపదిష్టవై యాధ్వర్యం బొనగ్చుచుండ ధర్మరాజు బ్రహ్మయు, భీభత్సుండు హోతయు, భీముండు ప్రస్తోతయు, సాధదుం దుద్గాతయు, సాత్యకి ప్రతిప్రస్థాతయు, మాద్రేయులు శామిత్రకార్యధుర్యులును, కృపద్రోణశిష్యులగు రాజన్యులు సదస్యులును, ఘటోత్కచుండు శంఖమురజభేరీసింహనాదంబుల సుబ్రహ్మణ్యాహ్వానం బొనరించువాఁడు నైతమతమకార్యంబులు నిర్వర్తించుచుండ గాండీవంబును గవదోనలును స్రుక్స్రువంబులుగా రథధ్వజపతాకలు యూపస్తంభంబులుగా వత్సనాళీకనారాచాదులు సోమకలశంబులుగా నానావిధకపాలాదులు పురోడాశంబులుగా రుధిరపూరం బాజ్యదిహవిస్సుగా గదాశక్తితోమరాదులు లిధ్మపరిధులుగా నైంద్రపాశుపతాదులు మంత్రంబులుగా వివిధధనుర్ముక్తేషువ్రజలు స్తోమంబులుగా ధార్తరాష్ట్రసైన్యంబు పశుసమూహంబుగా దుశ్శాసనరుధిరంబు సోమపానంబుగా పశుత్వయునుం గలరణసాధనంబులనేకవిధయజ్ఞసాధనంబులుగాఁ బాండవసైన్యంబు దీక్షితాయనిగాఁ గొని కాలపురుషుండు దీక్షితుండై రణయజ్ఞంబు సేయువాఁ డందు నాపతనంబు చయనంబును భీష్మద్రోణాదిపతనంబు యజ్ఞావసానంబును దుర్యోధనాదినిధనంబు యజ్ఞసమాప్తియును హతనాథాత్మజ లగుకురుస్త్రీలపరిదేవనం బవభృథంబును నై కురుక్షేత్రంబున విద్యావయోవృద్ధు లగుక్షత్రియులకు వ్యర్థమరణంబు గాక సార్థకం బైనపార్థశస్త్రనిధనంబు నొందఁ గలిగి వీరస్వర్గంబు నివాసయోగ్యం బగుం గావున సంగ్రామంబు సర్వవిధంబుల విధినంకల్పితంబు దాని కెవ్వ రెవ్విధంబున నడ్డం దలంచిన నొక్కించుకయు నడ్డంకి రాఁబో దని రాధేయుండు వెండియును. 375

ఉ. భూరిధరంబు లెందనుకఁ ♦ బొల్పగుచుండునొ వార్ధు లావగల్
ధారణి యెంతదాఁకఁ బ్రథి♦తస్థితి నుండునొ యంతదాఁక నీ
భారతయుద్ధముఁ బుధులు ♦ ప్రస్తుతి సేయుచునుండు రందునఁ
గీరితి రాజచంద్రులకుఁ ♦ గ్రిందును మీఁదును బొందఁ గల్గెడిఁ. 376

వ. అది యట్టిద కావున. 377

క. వెనుదీయనీక ధర్మజు, నునికిం బురికొల్పి తేర ♦ నాయితపదు మో
ఘనభుజ నావుపు సవ్వీచు, పనజాక్షుఁడు పలికె నిట్లు ♦ వానికి మఱియున్. 378

శ్రీకృష్ణుఁడు కర్ణుని వీడ్కొని యుపప్లావ్యంబునకుం జనుట.

చ. ప్రభు వయి రాజ్య మేలుకొనుఁ♦భాగ్యము నీదిలలాటపట్టికన్
శుభముగ వ్రాయఁ డేమొ విధి ♦ చూడఁగ నేన సమస్తరాజ్యముఁ

విభవముతోడ నీ కిమ్ము ♦ వేడ్క మెయిం గొని యేలుకొమ్ము నా
నభము శుభం బెఱుంగ నటు ♦ లాడెద వేటికి నీవు వెట్టివో. 879

క. పో రైన జయము పాండు, కుమ్మారమణాత్మజుల కగును ♦ సందేహము లే
దో రాజప్రియ వినుమీ, కౌరవసంతతికిఁ జేటు♦కాలమ్ము యగున్. 880

సీ. జపహోమనిష్ఠలం ♦ జలిపి ధర్మజుఁ డుగ్ర, తేజుఁడై మానేనఁ ♦ బ్రేంచుసపుసు
కపికేతనము గ్రాల ♦ గాండీవి భీష్మాది, యోధుల సుఱుమాడుఁ♦చున్నయపుడు
గుడిచే బూని భీముండు ♦ కదిసి దుశ్శాసనుం, గూల్చి వక్షము నెత్తు ♦ గ్రోలునపుడు
మా ద్రేయు లెంతయు ♦ కౌరవ్యబుమై ధార్త, రాష్ట్రులఁ దూలించి ♦ గ్రాలునపుడు

తే, కృతయుగాదిధర్మము లయి ♦ యెసఁగుధైర్య, సాహసాదుల విడనాడి ♦ స్వాంతమందుఁ
గలియుగంబున ధర్మమై ♦ కానఁబడుభ, యోదులం బొంది కుందెద♦వయ్య నీవు. 881

వ. కానిమ్ము నీవు నామాట విని పాండవులం గూడ రాని మాయ నిక్కువంబేని నీ విటనుండి మరలిపొమ్ము పోయి పోయిరపోక నీకాలంబు సమస్తోష్ణంబును దృణజల కాష్ఠసమృద్ధంబును సరసౌషధీఫలభరితంబును నై యున్నయు నేటి కేడునాళ్లమీఁద నమావాస్య వచ్చు శకలదేవలోకం బైనయప్పుణ్యదినంబు నాయోధనారంభంబుం జేయ నొప్పు నని భీష్మద్రోణాదియోధాగ్రగణ్యులకును సుయోధనాదికుమారవర్గం బునకును దక్కిన రాజలోకంబునకునుం జెప్పు మేమును సన్నద్ధులమై యుద్ధంబునకు సిద్ధంబయ్యెద మెల్లవారు నెల్లవిధంబుల శస్త్రాస్త్రవినిష్ణులై యుత్తమగతులం బడయఁ గలుగుదురు గాక యనిన రాధేయుండు రాధాపుత్రుం గాంచి యిట్లనియె.

ఆ. ఎఱిఁగి యెఱిఁగి యిట్టు ♦ లేటికి నన్ను మో, హింపఁ జేయఁ దలఁతు ♦ వెన్నియేని
మిత్తములును దోఁచు ♦ నిత్తఱిఁ గురుపాండ, వులకు ఘోరసమర ♦ మిలఁ బొసఁగు.

తే. ఆజిముఖమున రాజులు ♦ రాజపుత్ర, లెల్ల శస్త్రాస్త్రదగ్ధులై ♦ వెల్లఁగలరు
ధరణి యంతయు రుధిరకర్దమము గాఁగ, నగు నెఱింగుదుఁ జెప్పనే♦లయ్య నాకు. 884

తే. జయము పాండవులకు సప♦జయము ధార్త, రాష్ట్రులకుఁ దప్ప దానమ♦రంబునందు
నేను నాద్రోణభీష్ములు ♦ నిఖిలజనులు, గాండిసగ్నిఁ బ్రవేశింప♦ఁ♦గలమ సూవె.

వ. అని మఱియును. 886

క. జీవించియుంటినే నని, కావల దర్శింతు నన్న ♦ నటు కాదేనిఁ
జేవరదర్శన మాస్వ, ర్గావరణమునంద కల్గు♦ నది నిశ్చయమై. 887

వ. అని చెప్పి యెప్పించి యప్పుండరీకాక్షుం గౌగిలించుకొని కానీనుం డారథంబు డిగ్గి నిబరథం బెక్కి మమ్ముం గలిసికొని మాయింట నిట వచ్చె నచ్యుతుండును స్వాత్యకి

నమేతుండై నడుము నమ్ము మని సారథిం బఱిమిపలుకుచు వాయువేగంబున నుప్లా
వ్యపురంబునకుం జనియె నని చెప్పి సంజయుండు ధృతరాష్ట్రానుజ్ఞాతుండై నిజనివా
సంబునకుం జనియె నవ్వసు విదురుండు పృథాదేవిమందిరంబునకుం జని పాదాభివం
దనంబు చేసి యిట్లనియె. 388

విదురుండు కుంతిం గని సంధి కుసురమి యెఱింగించుట.

మ. భగవంతుం డగువాసుదేవుఁడు దగన్ వాటిల్చి సామం బొన
ర్పఁగఁ జూచెఁ గాని నొల్ల రీతులువ లభ్యామర్దమం దెల్లరుం
దెగ నుత్కల్పనఁ జేసి రక్కట కటా దీనుండుమోలెఁ గ్రమ్మరం
డగుసేపుత్రుఁడు సౌహృదంబునను జేయం జూచు సంధి న్మదిన్. 389

ఉ. కాలము దీటినట్టి డగు కౌరవనాథుఁడ ధర్మవర్తి యై
బాలికవృత్తికిం దిగిన భంగ బతుభం బిది యిద్ది యంచు లో
బోలుప లేక పుత్రు డెటు పోయిన దా నటు వోయి సంధికిన్
మేలొడఁగూడఁ జేఁ బటుకు మేకొనఁడయ్యె నిఁ కేమి చెప్పుదున్. 390

తే. కర్ణశకునిదుశ్శాసనుల్ కలఁచువారు, గాఁగ దుర్యోధనాదుల కారణమునఁ
గురుకులవినాశ మగునఁ గో యటన్న వగను గుక్కవట్టదు నాకుఁ బగలు రేలు.

వ. అనిన విని కుంతి చింతించుచు. 391

మ. నయంబు న్నెఱవేర్చి పిచ్చి యిటు యాచ్ఞావృత్తికిం జొచ్చియుం
దమపా లీయనికారణంబునను గ్రోధస్వాంతులై నానుతుల్
సమరంబుం బొనరించి బంధుజనముం జంపంగఁ దా రుండిరం
చున్జెప్పఁదగుఁ గాని దార్తరాష్ట్రులపనుల్ నమ్మింతకున్ హేతువుల్. 392

వ. మన మేమి సేయువార మని వీరం బభినయించుచు సంభావించి విదురు నంపి
పుచ్చి తా నొక్కతెయుం గూరుమండి దుర్యోధనుండు భీష్మద్రోణకర్ణులబలంబునం
గదా యింత వంతుకెక్కి యున్నవాఁ డిందుఁ గర్ణుం డొక్కరుండు దక్కఁ దక్కిన
వారు పాండవపక్షపాతు లని నే నెఱుంగుదుం గావున నే నివుడ పోయి కర్ణుం
నానూనుం డగు నెఱింగించి పాండవులు డగునట్లు గావింతుఁ గాక యని నిశ్చ
యించి యతం డప్ప డనుష్ఠానార్థం భాగీరథీతీరంబున కరిగియుంటం దెలిసి తా
నచిరకర్మంబునం గదలి చని సూర్యాభిముఖుండై యూర్ధ్వబాహుండై జపిం చు

చున్నవైకర్తనుం గాంచి వానివెనుచక్కిం గూరుచుండె నంతఁ గొంతవడికి జపాంతం
బగుటయు నతండు కన్ను విచ్చి తన్ను వెన్నంటి కూరుచున్నకన్నతల్లిం గని కృతాం
జలియై రాధాధిరథులగోత్రనామంబులు సెప్పి పాదాభివందనంబు గావించి దేవీ నీ
విట విజయంచేయుట కేమికతంబు నేఁ జేయం గలకార్య మెద్ది యానతి మ్మనిన
నయ్యమ్మ నయమ్మున నమ్మార్తాండనందనునిం గారవించుచు ని ట్లనియె 394

—●—◆ కుంతి కర్ణునకుఁ దన పుత్రుం డని తెలుపుట. ◆—●—

సీ. ఈవు కౌంతేయుఁడ♦వే కాని రాధేయుఁ,డవు గావు సూతకు♦లంబుగంము
సధిరథునకుఁ బుట్ట ♦ వరుసఁ నేఁ గుంతిభో,జునియింటఁ గన్నచె ♦ తనసనాఁము
నాకుఁ బుట్టితి వరు♦ణపరిపాదంబునఁ, గానీన పాండవా♦గ్రజుఁడ వగుదు
ధర్మజాదులు నీకుఁ ♦ దమ్ములు వారితోఁ, గలహించి పరులతోఁ ♦ గలియఁ దగునె

ఆ, వీరి విడిచి నీవు ♦ వారితోఁ గూడి నీ,తండ్రిరాజ్య మేలఁ ♦ దలఁచు టొంత
యెవ్వ నిట్లు నేయు ♦ మోతండ్రి యిచినారు, సకలలోకముఁకు ♦ నంతనంబు. 395

శా. సౌభ్రాతంబున రామకృష్ణులబలెఁ ♦ సంధించి కర్ణార్జునుల్
విభ్రాజద్గతి నుండి రన్న వినియుఁ ♦ విఖ్యాతి కై భ్రాతృను
ధ్యభ్రాభిష్ణుఁడ వైనసిన్నుఁ గనియుం ♦ దారాగణాస్పీతు నా
శుభ్రాంశుఁ వని కన్నయట్లు జగముల్ ♦ శోభించు నోభానుజా. 396

ఆ. సకలలోకకర్మ♦సాక్షికిం బుట్టియుఁ, బాండవుత్రుఁ డైన♦వాఁడ వీవు
సూతపుత్రుఁ డనెను♦సాంపుమాలినపేరు, తగునటయ్య నీకుఁ ♦ దనయ చెపుమ.

కి. అని పలుకుమున్ననుయు,బునఁ గుంతీదేవి నత్య♦ము వచించె నిటుల్
పానరింపు మనుచుఁ గర్ణుఁడు, పిన సేనమండలమునుండి ♦ వెడలె న్నుడువుల్. 398

వ. అని తల్లిదండ్రు లిద్దఱుం బెద్దదడవు దనిలిచెప్పిన నప్పుమహాగ్రగణ్యుండు దానికి
మెత్తఁబడక నిశ్చలచిత్తుండై తల్లి కి ట్లనియె. 399

ఉ. ఈవచనంబు నత్య మగు♦నేనియు నేను గ్రహింప నెల్ల నో
దేవి దయావిహీన వయి ♦ లెంపుర నన్ను నదీజలంబునం
బోవఁగ వైచి తప్ప లెగి♦పోయెను నీకును నాకు బాంధవం
బీవగ వేటి కీవ్డు ననుఁ ♦ నెవ్వరు క్షత్రియుఁ డంచు చెప్పుమా. 400

తే. ఉత్తనస్కారములకు నే ♦ గాక శూద్రజాతినంస్కారముల కయి ♦ సూతసూతి
నై తి నీచెయ్యినంజేసి ♦ మాతృచేష్టి,తం బిటుండఁగ ననుఁ బిల్వఁ ♦ దగునె యిట్లుం.

ఉ. నెమ్మది నీవు నాహితవు♦నే తలపోయుచు నిన్ను నన్ను రా
ర మ్మని పిల్చుచుంటి విది ♦ రమ్యమొకో మును గాక నేడు మా
తమ్ములు పాండవుత్రు లని ♦ దగ్గఱ జేరితినేని విన్న వా
రెమ్మెయిఁ జెందనాడుదురొ ♦ యెట్లగుదెంచునొ చెప్ప నేటికిన్. 402

అ. కృష్ణసహితుఁ డైన♦జిష్ణునిఁ గని పోరు, తారసిల్లెననుచుఁ ♦ దాను జంకి
లేనిబాంధవంబు ♦ లేకయై మైకొని, కలసె వారితోడఁ ♦ గర్ణుఁ డనరె. 403

ఉ. ఇయ్యకొఁకొర్తి మోయుటకు ♦ నేను సమర్థుఁడఁ గాను గాక న
న్నెయ్యెడ నాదలం గొని న♦రేశ్వరుఁ డీఁ గల నంచు నమ్మి తా
నొయ్యనఁ బోరికిం దిగియె ♦ నోచెల మొట్టఁగ వచ్చినవ్డు నా
కయ్యవసీశుఁ బాసి చను♦నట్టిది ద్రోహము కాదె చెప్పుమా. 404

తే. ధార్తరాష్ట్రాన్నమును దిని ♦ తనరునాకు, రాజఋణ మిఁకఁ దీరె వచ్చె ♦ నోపనిఁతి
కారవహితార్థమై నేను ♦ బోరువాఁడఁ, బాండవులతోడ భుజశక్తి ♦ పర్వినట్లు. 405

మత్తకోకిలము. వీరమాలెవు నీవు న న్నిటు ♦ వేఁడ వచ్చితి కాన నా
పోర ధర్మజభీమసేనయ♦ముల్ కయిం బడిరేని నే
వారిఁ జంపఁ దలంప నిక్కము ♦ వానవాత్మజు నొక్కనిన్
స్సారసాయకవిద్ధుఁ జేసి యు♦శంబు గాంచెద నెంచఁగన్. 406

పంచచామరము. బలాఢ్యుఁ డైనసవ్యసాచిఁ ♦ బట్టి చంపుటొండె నే
బలంబు వోవఁ జచ్చుటొండె ♦ భండనంబునం దగున్
జెలంగు నాకు రెంట గీర్తి ♦ నీకు నేవురే కుమా
రు లేను బో నతం డతండు ♦ ద్రుంగ నే నెసంగుదున్. 407

తరలము. అనినఁ గర్ణునివల్కు ముల్కు క♦ల్పమై యెదఁ బొచ్చుకొన్
వనట నొందుచు దైవ మిట్టులు ♦ వాయ నెట్టులు తప్ప నో
తనయ నీ విపు డన్నమాటను ♦ దప్ప కర్జునుఁ డెట్టు లై
న నగుఁ గాని రణాంగణంబున ♦ నల్వురక మటకుండుమా. 408

అ. అనుచు నట్లుగాత ♦ మనువానిఁ గౌఁగిటఁ, గదియఁ జేసి కొలిచి ♦ కదలి చనియెఁ
గర్ణుఁ డామెపాద♦కమలంబులకు మ్రొక్కి, నిజనివాసమునకు ♦ నిర్గమించె. 409

క. అని సూతుఁడు వినిపించిన, విని శౌనకముఖ్యు లట్లు ♦ వృష్ణివరుం డే
గిన పెనుక నేమి యయ్యెనొ, వినిపింపుము మాకు వినఁగ ♦ వేడుక యనుచున్ 410

ఆశ్వాసాంతము

శా. శ్రేయోదాయక మైనకార్యములకున్ ♦ జెప్పంగ నెన్నేనియున్
ప్రాయశ్చిత్తక్రియ నంతరాయ ములు నంప్రాప్తించు నంచున్ వచిం
తీయాశ్వాసము నన్నిదర్శన మై ♦ యీమూఁడునర్థంబు లి
చ్చె యుండెఁ మనుజవ్యయత్నము లిలన్ ♦ వ్యర్థంబు లూహింపఁగన్. 411

ఉ. చేయుచు జేయఁబండఁగను ♦ జేసిన దంతయు నొక్కరీతిగాఁ
జేయ సమర్థుఁడై సకలజీవులయందు వెలుంగుచుండి తే
జోయుతుఁడై మహత్త్వమునఁ ♦ జొప్పడియున్నమహానుభావునిన్
భాయక సన్మరించెదను ♦ భారతవార్ధి దరింపఁ జేయఁగన్. 412

క. కనుఁగొనక నే నిన్నుం, గనుఁగొని సేవింప లేని♦కష్టుఁడ నైతిన్
గినియకుము నీకు మ్రొక్కెద, గనికరమున నన్నుఁ గావఁ♦గా నగు మీశా. 413

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్వంశపవిత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునఁ బంచమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—షష్ఠాశ్వాసము.

—ఁ ం ఁ—



[illegible]

వ. [illegible] కృష్ణుండు గౌరవాధిపుపురోహితుండు కిట్లనియె నట్లు కృష్ణుండు పుపప్లావ్యపురంబు చక్రం జని భీష్మద్రోణాదులసమక్షంబున దేవగ్రహపరివారవిభూతులతోడం గొలువుకూటి యు న్నవసరంబున నాంచి కరిపురంబునకుం దాను బోయిపట్టిరావృత్తాంతం బంతయు సంక్షేపంబుగా నెఱిగించి నిగ్రహానుగ్రహంబు నిజనివాసంబునకు నిర్మించె నంతఁ గాఁ తే యోగ్యంబు దెల్లవారి నంపింపుచ్చి సాయంసమయం బగుటయుం దానుఁ దనతమ్ము లతోడం గూడి సంధ్యోపాసనంబు గావించి కార్యగతమానసుండై వానుదేవ్ర రావించి గారవించి యిట్లనియె. 2

సీ. నాగపురంబున ♦ కేగి నీ వానథ, ధృతరాష్ట్రసుతులకుఁ ♦ దెలిపి తెల్లు
మి న్నంటి కనుగాన ♦ కున్నవానికిఁ గురు,నృద్ధు పితామహుఁ ♦ డెట్లు దెల్పె
నాచార్యుఁ డోరీతి ♦ నాడె మాపెదతండ్రి, ధృతరాష్ట్రుఁ డేమని ♦ హితము సెప్పె
గాంధారి యెద్దానిఁ ♦ గతిపె మాపితతండ్రి, విదురుఁ డేధర్మము ♦ బూనలఁజేసె
నే, నందుఁ గలకాజలోక మే ♦ నుగొయె ధార్తరాష్ట్రుఁ డెట్లు ప్రవర్తించె ♦ నగను మెఱుఁగ
నంతయు సవిస్తరంబుగ ♦ నాకిపఁడు, చిత్తమున్కెను జెప్పవే ♦ చిత్తగించి. 3

ఆ. దేవ నీవ మాకు ♦ దేవుఁడ వైనను, గూర్చుచ్చరిభువు వైన ♦ గురుఁడ వైన
నిన్ని నమ్మి యుంటి ♦ మన్ని తెఱంగుల, నీదు భార మేము ♦ నేర మింత. 4

కృష్ణుండు ధర్మజునకు భీష్మద్రోణాదులవధనంబు తెలిపెనంట.

చ. అనుచు జనార్దనుం డనియె ♦ నాధృతరాష్ట్రునికొల్వులోన నే
నను దగినట్లు పథ్య మగునట్లు ప్రియం బగునట్లు నిట్టి నా
యనువులు చెల్ల నొల్లక న♦రాధముఁ డాధృతరాష్ట్రనందనుం
డనువలి యూఁతలుగ ♦ నాడి హాలాహలి నవ్వో ప్రస్తావన. 5

వ. నవ్విధానికిం గోపించి యూపగానందనుం డాలనిం జూచి. 6

సీ. భువనైకపవిత్రుఁడం ♦ డవుగాంతెనున కేక,పుత్రుఁడనై నేను ♦ బుట్టియుండ
నోపుత్రుఁ డహపుత్రుఁ ♦ డే యని కులవృద్ధిఁ, గోరినజనకుని♦ కొక్క సరసి
పృథ్వీపతినిఁ గాక ♦ పెండ్లియాడిక యుఁడు, నని భావించేసి నే ♦ జనులు మెచ్చ
సత్యవతిం దెచ్చి ♦ జనకుఁ గిచ్చితి, నతఁ డామె దెంచ్లాడి ♦ యూమెవలన

తే. ‡వెలయఁ జిత్రాంగదవిచిత్ర♦వీర్యు లనెటు,నాత్మజులఁ గాంచె నంచుఁ జిత్రాంగదుండు
గలన గంధర్వనిహతుఁ డై ♦ పిలుకుమూల, రా జయి విచిత్రవీర్యుఁడు ♦ రాజ్య మేలె. 7

క. రాజ్యగ్రహణంబునకై, రాజాన్యలఁ దెచ్చి యిరువు♦రం బరిణయముల్
తేజరిలఁ జేసి నే, నాజవ్వనులందుఁ బ్రీతి ♦ నాతఁడు నేసెఁ. 8

వ. అత్యంతకామాసక్తుం డగునతం డమ్మత్తకాశినులతో నిత్యరతులంగసి రోగగ్రస్తుఁ డై
స్వర్గతిం గాంచె నంత రాజ్యం బరాజకం బగుటఁ బ్రజ లాధివ్యాధిపీడితులై భృ
త్యామాత్యహితపురోహితపురస్సరంబుగా నాకడకు వచ్చి నీవు రాజవై రాజ్యం
బేలు మని విన్నపించినంత సత్యవతియు నట్లు చేయు మని శాసించె నేనును సత్యం
బును ధర్మంబును బురస్కరించుకొని దాని కంగీకరింప కులాభివృద్ధిం గోరి భార్య
భార్యాలయమం బారాశర్యప్రసాదంబున ముప్పురుషమారులం బుట్టించితి నంచు
నీతండ్రి జాత్యంధుం డగుటంజేసి రాజ్యార్హుం గాఁజాలఁడయ్యె బాహ్యులకు రా
జ్యమహీరాజ్యంబుం బభిషిక్తుం డయ్యె గావున నిప్పు డాపదలవృత్తు లగుపాండవులకు
రాజ్యార్హులు నీవు కావరంబునంజేసి నిలహాంబుకుం గాలుద్రోవక నే శెప్పినయో
వ్వన నప్పాండవుల కర్ధరాజ్యం బిమ్మ మేలు జీవించియుండ నీ విల్లు నీయుట
ధర్మంబు గాదు నేను నీతల్లివంశకులును వినుదుందుకు నీహితంబు గోరి చెప్పఁ
చుంటి మట్లు సేయకున్న నీకును లోకంబునకును వినాశనంబు గా కుండ దనివలన
ద్రోణుండు వాని కిట్లనియె. 9

---

* ఈఱులోఁబు – ఐశ్వర్యము, పురుషము. మాళ మాళి – పలకఁ వ్రాసి. ‡ వెలయఁ – చిత్ర.

ఉ. మున్ను ప్రతీపభంతనులు ♦ వ్రాలెఁ గులంబున భీష్ముఁ డొప్పె నం
త స్మరనాథుఁడై ధర ను♦దారతఁ గైకొని పాండురాజు రా
జ్యోన్నతి నేలి రాజ్యరమ ♦ నొయ్యన నయ్యెడ నన్నదమ్ములం
దు న్నటి మీఱఁ బెట్టి తన♦తొయ్యలులం గొని పోయెఁ గానకున్. 10

ఆ భ్రాత యట్లు వోవఁ ♦ బ్రభ్రజితుం డను, ఎనరుఁ డెల్లపనులు ♦ పొదివి నేయ
మీఁద కీష్ముఁ డరయ ♦ మీఁదజనకుఁడు రాజ్యపీఠ మెక్కఁ నిట్లు ♦ వినవె వత్స. 11

ఉ. నా దని పట్టుఁ బట్టకుము ♦ నాకొడి విన్ము కులక్షయార్థముఁ
బ్రోది యొఁర్పఁ బోకుము వి♦రోధముతోఁ జిటు లంట గాదు వో
సిద్ధయుఁ గోరి యుంటి నని ♦ నీవు దలంపకు మీనదీసుతుం
డే గొర కూరు సీఁడు ను ♦ చేగుగా హేగుడు మేము నట్టులే. 12

ఆ. విరగఁ జెడక నీవు ♦ వీనిమాటలు విని, కుపుప యున్నఁ దీఁ ♦ గుచి పాంకు
రాచపుత్తులోడ ♦ నాజికిఁ గా రు, వారఁ గలసి మెలసి ♦ మాల నొమ్ము. 13

ఖా. వారు స్మితమును శిష్యులే యు యుత స♦శ్రేష్ఠాయకంబొ గసుఁ
గారా ంబునఁ జూచుచుండు నగునిఁ ♦ న న్నాతఁడుం దండ్రికిఁ
మా రంపుఁ బదిఁ గొనించెఁ గని ధ♦ర్మం బై ంచో నా జయం
బో రాజ! నిజంబు సెప్పినిఁ బో ♦ నూహించి సీఁజేసుముఁ. 14

వ. అని ద్రోణుండు చెప్పినవచనంబు విని దుర్యోధనుండు దేవవ్రతునిదెస్సఁ బొగఁ బై ము ట్లనియె.

సీ. ముప్పు ప్రణష్టమై ♦ పో నాకులకులంశ, ముద్ధరించినవాఁడ ♦ వో యి తండ్రి
నామొఱ్ఱలకు విసం♦గా మదిసేయు ము, పేక్షించి యుండకు ♦ మీక్షణమునఁ
గులపాంసనుండును ♦ స్మారకధ్వంసి నగు,నుగ్రోధనినల్ల ♦ పోనఁగ పోనఁడ
వీఁ డన నెవ్వఁడు ♦ వీనిమతం బనుఁ,వర్తింప నీటికి ♦ వశుఁడీవ

తే, నన్ను ధృతరాష్ట్రుఁ డెరమీఁద ♦ నున్నబొమ్మ
లట్లు లోకములకు బెట్టి నీ ♦ కైనయట్లు
వంగసముఁ గావు మిట్లు నీ♦వలనఁ గాద
యే సడవిఁ బాత్ర మిట నుండ ♦ నేల మనకు. 16

ఉ. ఈ విటు లూరకుండఁ దగ ♦ దీనొఅమాలినధార్తరాష్ట్రునిఁ
జేవమెయిఁ గ్రాసించి పెడ♦చేతులు గట్టి యడంచివైచుచుఁ

దేవనమ్రప్రభావుని యుధిష్ఠిరునిం గానివచ్చి భూప్రజా
బ్రోవఁగఁజేయుశాసనము ♦ పూనుము మాను ముపేక్ష దక్షతన్. 17

వ. అని పలికి విదురుండు దీనమానసుండై యూరకుండె నంత గాంధారి చింతాశోకసం
తప్తచిత్తయై కొడుకుం బిలిచి గోపించుచు నిట్లనియె. 18

—●●◆◆ గాంధారీకృతధృతరాష్ట్రులహితబోధసంబు ◆◆●●—

ఉ. ఏలర నీతిమాలి యిటు ♦ లేటిఁ గొయ్యతనంబు ప్రాణదో
కూల కులాగతక్రమము ♦ గూడని లోభముఁ గూడఁ జూచిన
న్నీ లగునే నృపాలుఁడవు ♦ నీ వెఱుఁగంగల పెద్దఁ బొందుమా
పాలుము రాజ్య మేలె మును ♦ పాండవులన్ బ్రతికింపలేదకా. 19

కే. పుత్రపౌత్రానుగామియై ♦ పుడమియెల్లఁ, గాంక్షఁబడ్డఁ బుణ్యులలోఁ బాటుఁబడ్డి
ధర్మసుతుఁ జేటు న్యాయమార్గవర్తురాజ్య, మీవు నీ బిడ్డ లెవరలాఁటివారు గాక. 20

కే. తండ్రి యుసి గాక యిచ్చునే ♦ దగవరి దమ్ము, లున్న భూమి పాండవులకుఁ బ్రాణజీవకు
రాజ్య మియ్యఁగించి బ్రీతియుఁ ♦ బూజ్యతఁ జెక్కఁ, దొలఁకిరవసుధ కై వెఱఁపఁ దెచ్చుకొమ్ము. 21

వ. అనంతరంబ ధృతరాష్ట్రుండిట్లనియె. 22

కే. అర్మజునిఁ బిల్చి యిట్లను ♦ రయ్య నేను, నీమహత్తుఁ గోరి చెప్పెద ♦ నెఱిఁగి విని
చెప్పినట్లుండు నరకంగఁ ♦ బ్రీతి బ్రాపు, చేసి యిద్ధాత్ర భద్రము ♦ నీకు నిచ్చి. 23

వ. విను మురుకురువంశేబుసకు గర్తనైయొకయొకానొక కాలంబున మృగయావినోదాభ్యా
సగుణయుతుండై శంతనుండు గంగాతీరవనాంతరంబున నుండి యందు నిర్మలతరంగిణీ
పులినంబున వృషసర్వపుత్రి యగుపాలకన్యకం గని యమ్మహాకన్యకాపూర్వ లలనాముఖ్యురాలు
పుట్టిరండు యనుపపత్తిపూర్వకంబుగా నిశ్చయించి యమ్మగువ యెవ్వరి కొడలు నీ
వెవ్వరి కూఁతురవు నీ వెవ్వరి పెండ్లాడెదవు నీ వెవ్వరి వనిత వనిన నమ్మగువ నిట్లనియె.
నేను దాశరాజపుత్రిక నా తండ్రి యాజ్ఞ నిలింపనదీవాహంబున నాపనులు సేయుచుండుదు
నాకు నీవు పతివి గావలయు నేనిట్లు సేయుదు నీవు నాకు నిట్లు సేయవలయు నని
యమ్మగువ పలికిన నమ్మహీపతి యమ్మగువ కిట్లనియె. నీ కిచ్చెద నీ తండ్రి కిచ్చెద
నని యమ్మగువ కిట్లనియె. నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ తండ్రి
నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము
నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు
సేయుము నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ తండ్రి నన్ను నీ కిచ్చు
నట్లు నీవు సేయుము నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ తండ్రి నన్ను
నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ తండ్రి నన్ను నీ కిచ్చునట్లు నీవు సేయుము నీ

శంబునకు రాజుగాని నేను రాజ్యపాలనార్హుండఁ గానినాఁడు నీ వెట్లు రాజ వగుదువో యేటి కిట్లసంబద్ధము లాడుచుంటివో తెలియకున్నయది సర్వలక్షణలక్షితుండగుధర్మరాజే మనకౌరవవంశంబున కర్తయుఁ సర్వనమ్మతుండు నీవు లుబ్ధుండవై పరదార్వ్యవహరణంబు నేయ నొచి చెడక వారిరాజ్యంబు వారి కిమ్మని యనేక పరికారంబుల బోధించె న ట్లైశ్వర్యవిధంబులఁ జెప్పి బోధించినను గాకొనక మూఢుండై యెల్లవారిం దిరస్కరించి దుర్యోధనుండు క్రోధనరక్తలోచనుండై లేచి విడిచి నడచిపోయి త న్ననుసరించినవారిం బిలిచి యీపుణ్యంబున మీ రెల్లరును గురుక్షేత్రంబునకుం బదుం డని నియమించి తనపదునొకండక్షౌహిణులకుఁ భీష్మ నధినాథుం జేసి యంపిపుచ్చె నేను నానేర్చినకొలంది సామంబున కార్యంబు సాధింప నెంచి దానం దీరకున్న భేదంబు గల్పించి దారుణంబులు నద్భుతంబులు నగుదేవమానుషకర్మంబు లెన్నియేనియుం గానిపించి రాజుల నిర్భర్త్సించి సయోధనుం దృణీకరించి రాధేయుం బెదరించి కార్యానుసంధానంబునకై మరల సామంబు సంధించి పాండుపుత్రుల కైదూ ల్లిచ్చినం జాలు నని హెచ్చరించి చెక్కుపోకలం బోయితిం గాని ఫలంబు సున్న యయ్యె దండంబునం గాని దురాత్ముండు వాఁడు సాధ్యుండు గామి లెల్లం బయ్యె నెల్లసైన్యంబులును దమతమప్రాణంబులం గోలుపోఁ గురుక్షేత్రంబునకుం బోవుచుండె నింక నేమి సేయవచ్చు భండనంబునఁ గాని వాఁడు మీకు రాజ్యం బొనఁగువాఁడు కాఁ డని కుంతి చెప్పినవాక్యంబులుం జెప్పిం గాంతేయాగ్రజుండు గదాగ్రజసమక్షంబునం దమ్ములం గాంచి యిట్లనియె.

సైన్యనిర్యాణపర్వము.

ధర్మరాజాదులు సర్వసేనానాయకు నిర్ణయించుకొనుట.

ఉ. 'వింటిరె తమ్ములార కురువీరసభం బ్రభవించినట్టియుం
గొంపలు చేసినట్టియును గోవిదు లాడినయట్టియుం బనుల్
వెంటనమూల్ మహాత్ముఁడగు కృష్ణునివాకులఁ దెల్ల మయ్యె నే
వెంటన కార్యసాధనము విక్కలి గాదు రణంబు దక్కఁగన్. 25

వ. కావున మనయేడక్షౌహిణులసైన్యంబును వేర్వఱుచి వేఱువేఱ యేకైకసేనానాయకుల నేర్పఱుపవలయు నిందు ద్రుపదుండును, విరాటుండును, సాత్యకియు, జరాసంధాత్మజుం డైన సహదేవుండును, శిశుపాలసుతుం డైన ధృష్టకేతుండును, యదువర్యుం డైన నకులుండును, శిఖండియును, బ్రకోపితత్వంబు సహింప సమర్థులు వీ రెల్ల

వీరులు ధీరులు శూరులు సుచరిత్రవ్రతులు సర్వశస్త్రాస్త్రనిపుణులు యుద్ధనిహారదులుం గాని గ్రీష్మభానుం బోనిభీష్ముం బోర్చి వీరి నందఱ నడపింపఁగలనేర్పరి యగు శూరాగ్రగణ్యు నొక్కని సర్వసేనాధిపతిగా నియమింపవలయు నట్టివాఁడు మనలో నెవ్వండో నిరూపింపుఁ డనిన సహదేవుఁ డిట్లనియె. 26

తే. మనకు నజ్ఞాతవాసప్రమయసు నంచు, మంచి పురసుఖములఁబాసి ♦ తెనవిగాఁ దలంచువాఁడును భీష్ముఁ బోఁటించువాఁడు, నగునివాఁడు వానికిం ♦ దగు మహీశ.

వ. అనిన నకులుండు. 28

[illegible]

వ. అని చెప్పినఁబండుఁడి సవ్యసాచి యిట్లనియె. 30

సీ. ఋష్యశృంగాత్రిజులుఁ ♦ గణ్వవసిష్ఠభృగ్వాదులు, నియమించె ద్రోణుఁడె ♦ మంత్రపదికి
గ్రీష్మర్తుగర్భ ♦ రథాంగమీయ, వెల్ల నాఁడిదోఁపఁ ♦ బాండవేయులకు
బిసుగుల కెత్తరు ♦ భీష్మఁడు లుడుఁ, బ్రతిభోగ మొసఁగు ♦ వాలువాఁడు
సింహాసంబుఁ బో ♦ నిమ్మహీపతియు, సింహాటలు పు ♦ ట్టింపఁగలుఁడు.

తే. సర్వశస్త్రాస్త్రనిపుణుండు ♦ సత్యవాది, శీఘ్రహస్తుఁ డమేధావి ♦ చిత్రయోధి
ఘనభుజుండు ధృష్టద్యుమ్నుఁ ♦ డొనరి యుండు, సర్వసేనాధిపత్యంబు ♦ ధరణిపాలి.

వ. అనినంత భీమసేనుండును. 32

తే. భీష్ముఁడుం జంపఁ దగుఁబండి ♦ మోర్మిఁ గర్ణుఁ, వాఁడు కురుసేన ద్రోణుఁడు ♦ వాఁడి గలఁడు
మునులు వర్ణింత్రు వాని నా ♦ ఘనభుజుండు, ప్రస్థపరిపూర్తిశిఖుఁడి ♦ సైన్యపతి యగుత.

వ. అంతరంబ యుధిష్ఠిరుండు శ్రీకృష్ణుం జూచియు. 34

శా. సారాసారములుఁ ♦ బలాబలములుఁ ♦ సర్వం బెఱుంగుండ ♦ మహా
ధీరుం బ్రభుత్వోన్నతుం జితనిశ ♦ క్తిఁ బాల్చి లోకత్రయం
బేరాజీవితుఁడుం బ్రవీణుఁడు ♦ నీవే గాని వేఱుండ రీ
నారూఢస్థితి నున్నవాఁడ వ్రథివా ♦ క్యం బంచు భావింపఁగన్. 35

ఉ. పిన్న యైనఁ గాని ♦ పెద్దయే యయినఁ గాని, నీచుఁ డున్నఁ గాని ♦ నీరజాక్ష
గాని దేవదేవుఁ ♦ డైనఁ బూర్వాపరాలు చెప్పి పట్టువాఁడె విభుఁడ ♦ వర్హుఁడ వగుదు. 36

ఉ. ఈతలసౌఖ్యమంచె మన ♦ కింతకును న్నిజయార్థమూల మా
సీతనియంచె సిద్ధియును ♦ బుద్ధియు సర్వము సుప్రతిష్ఠితం
బీతని కప్పనంబు మన♦యిందఅపాణము లెల్లయర్థముల్
చేతమునందు నీతని భ♦జించినవారల కబ్బు శ్రేయములు. 37

ప. ఇన్మహాత్ముండు చెప్పినవాని మనమూఁకల కెల్లం బడవాలుగాఁ జేసి యాచార్యి
శేషంబు వచ్చి రేపకడన మన మెల్లఁ గురుక్షేత్రంబునకుం బ్రయాణంబు సేయ
వలయు ననిన విని వానుదేవుండు వాసవిం జూచి ధర్మరాజున కిట్లనియె. 38

క. ఈ పనివార లండఱుఁ, దావకసైన్యముల నడపఁ ♦ దగియుండుదు నే
భావింతు వీరి నోర్వఁ, జేవేఁదున కైనఁ గామి ♦ లెల్లం బధిపా. 39

క. దక్షుఁడు ధృష్టద్యుమ్నుం, డక్షౌహిణు లేటి కతని ♦ నధిపతి గాఁగఁ
లక్ష్మించి చేయు మాతఁడు, రక్షించుఁ నీదుసేన ♦ రణరంగమునఁ. 40

ఉ. పోరికి గానియట్లు పలు♦పోకలఁ బోయుచి నీమ్రవీతి నై
కారవు లీయ్యకోక మొన♦కట్టిరి కయ్యము సేయఁ ద్రవ్వుచుఁ
నేరము లేదు నీవలన ♦ నేఁడు బలంగముఁ గూర్చి పోరికిం
దీరుము నీకు గెల్పగుట ♦ నిక్కము చెప్పితి విశ్వసింపుమీ. 41

క.*సీయనుజులు నీతనుఁ బ, లేయులు జేజేల కైనఁ ♦ జియ్యయు సారం
బై యొప్ప ధార్తరాష్ట్రుల,లాయసములు గుప్పగూలు ♦ నాహవభూమిఁ. 42

—●●◆ యుధిష్ఠిరుండు ధ్వనేనాపమేతుండై కురుక్షేత్రంబునకుం జనుట. ◆●●—

ప. అని జనార్దనుం డెల్ల తా ననం బలికి నిజనివాసంబునకుం జనియె యుధిష్ఠిరుండు
ననుజనహితుండై సుఖనిద్రం గావించి రేపకడన మేలుకాంచి కాల్యకరణీయంబు
లెల్ల సాకల్యంబుగం దీర్చి సకలపరివారపరివృతుండై వేగోలగంబుండి కార్యం బెఱిం
గించి వాసుదేవశాసనంబున విరాటద్రుపదప్రభృతుల నేడ్వుర నేడక్షౌహిణుల కధినా
థులు గా నభిషేకించి ధృష్టద్యుమ్నునకు సర్వసేనానాయకత్వంబున సమున్నతాభి
షేకంబు గావించి సముచితాలాపంబుల నెల్లవారి కుల్లాసం బాపాదించి మించినవేడ్క
బ్రహ్మస్థానభేరి వేయించుటయు నాభేరీభాంకారనిక్వాణంబుతో సమరోత్సాహనంభృమ
ద్వీరయోధపరస్పరాహ్వాననినదంబులును సింహనాదంబులును శంఖమందుభిధ్వానం
బులును శూరవారణస్వనంబులును నేమిఘోషంబులును నేకీభవించి భూనభోంతరం
బెల్లఁ గలయం బర్వి ప్రళయకాలసంక్షుభితమహోదధివందం బయ్యె నయ్యెడ

* చియ్య=కంఠ.

సంగిరోత్సాహదోహలచిత్తంబుతో సకలసైన్యంబులును యుద్ధసన్నద్ధంబు లైనంతఁ
గుంతీనందనులు కాంతాజనసహస్రపరివృతులై యున్నపాంచాలరాజనందినిపరిసరం
బునకుం జని యద్దేవి నామంత్రణంబుచేసి భూసురులకుం గోభూహిరణ్యాదిదానంబు
లొసంగి వా రొసంగుమంగళాశీర్వాదంబులం గొని వండమాగధస్తోత్రంబులు చిత్ర
గించుచు శుభసూచకంబు లగుశకునంబుల కానందించుచు శంఖమృదంగాదితూర్య
నినాదంబులు సెలఁగఁ దరలి రవ్వఁడు నానావిధశస్త్రాస్త్రప్రసమలంకృతు లగుభీమ
సేనమాద్రేయులును సాధ్వీద్రౌపదీయపరివృతుం డగుధృష్టద్యుమ్నుండును రెండు
వేలగజంబులు పదివేలతురంగంబులు పదివేవురుపదాతులును బంచశతరథంబు
లును దమ్మంటి సమవ నగ్రిభాగంబునం భాసిల్లిరి విరాటజయస్యేనాదులు నానావి
ధవాహినులతో నావెంట నంటి నడిచిరి వారివెనుక వాఁడిదోడసారథిగం బగుదివ్య
రథం బధిష్ఠించి గాండీవదేవదత్తాదిసకలసాధనసనాథుం డగుసవ్యసాచి యధామ
ధ్యాహ్నమోజపాంచాలకుమారపరిష్కృతుండై వీక్షింపం దగిన బంచమహాస్రోతం
గంబులు నన్నిరథంబులు సరువదివేలతురంగంబులు సనేకసహస్రసంఖ్యాకవీరభటులుం
బరివేష్టింప యుధిష్ఠిరుం డుత్తమరథారూఢుండై సైన్యమధ్యంబున మధ్యందిన
మార్తాండునవిధంబున విరాజిల్లె వానివెనుక వేకిలానధృష్టకేతులు సైన్యసమేతులై
పింఛుండం జనిరి శతసహస్రరథపరివృతుండై సాత్యకియును నిజకుమారాంచితుండై
పాంచాల్యుండును సత్యధృతిశ్రేణిప్రముఖులును బహుసహస్రసుదాతిపృష్ఠంబు పరి
వేష్టింపఁ దోడనడి రివ్విధంబున నెల్లసైన్యంబులును సన్నద్ధంబులై యెడలె నంత
నాసేనాసముహంబు నెదుటఁ బరిచారకులను బటుకిరాటసాధనబలంబులను విని
పదార్థపరిపూర్ణంబు లగునాపణంబులును సర్వోపకరణసమేతంబులై స్త్రీవిహారకు
లైనవైద్యశిఖామణులును నడిచి రిట్లు పయనంబై గంగానదీతీరంబు పరిసిం ఒ
పైనసైన్యంబు ధృష్టద్యుమ్నుపాలింపఁ యుండ నెల్లవారుం బెట్లకు బోవుదండం
బున నానందంబునం బొదచుచుఁ దన్నభీనందించుచుండ ధర్మజుండు నిరుత్సేకంబు
డాయం జని యట విజయసూచకంబుగా నిజశంఖం బొత్తి పూరించి దేవదత్తంబును
బూంచజన్యంబు ననన్యసామాన్యనిస్వనంబున మొరసె భీమసేనాదులశంఖంబులను
బుంఖానుపుంఖంబుగా స్తోమయం బొచ్చె నచ్చటిహిరణ్వతీతీరంబున జేకొనాయత
నంబులను బుష్యాశ్రమంబులను బుణ్యతీర్థంబులను బ్రసవనంబులను బరిహరించి
తృణజలకాష్ఠసమృద్ధంబును సమూషరంబును సమచతురశ్రంబును సగుపరిశుద్ధప్ర

దేశంబున ధృష్టద్యుమ్నుండు విడిదలం గావింప శిల్పినరుల నియమించి వారిచే నట
నొక్కరమ్యప్రదేశంబున రాజనుదిరంబును నుచితప్రదేశంబుల దక్కునుంగలవారి
కిం దగుపటకుటీరంబులును భక్ష్యభోజ్యాన్నపానసమృద్ధంబులుగా వినిర్మించి దాని
చుట్టునుం దాను జుట్టివచ్చి సురక్షితంబు గావించె విమానప్రతిమానంబు లగునాశి
బిరంబులం డెల్లయెడల ధనుర్బాణతూణీరఖడ్గవరచర్మోపరభిందిపాలపరశుపట్టసమున
లమున్గరాదిసాధనంబులును మహాయంత్రంబులును విరాజమానంబు లయ్యె గజ
తురగరథసమూహంబు లాయాస్థానంబులం దలంకరించె ని ట్లెల్లరు సెల్లకడల యథో
చితంబుగ విడిసి విశ్రమించినంతఁ గొంతేయాగ్రజుండు మంత్రిసామంతపురోహిత్రభ్రా
తృపరివారపరివృతుండై వాసుదేవు రావించి యి ట్లనియె. 43

—••—◆— యుద్ధప్రేరణంబు శ్రీకృష్ణుం బిలువనంపి సంభాషించుట. —◆—••—

మ. భగవత్ప్రతిముండవు వారి మది మెచ్చుకొఱకు మాభావంబు లెల్ల స్ఫుటి
దగ నూహింపుము ప్రస్తుతిన్నుతరము లాధారం బవర్తిల్లు నే
డొగుఁజేసి యి చేపడెంచితిని గాదే యింతయుం దోఁచి నీ
కగుచిత్తం బచియింపు మెట్లనుచు మేలై యుండు నో మా కిలన్. 44

వ. అనిన పద్మనాభుండు మేఘగంభీరనిస్వనంబున ని ట్లనియె. 45

శా. నేఁడీ భీష్మకుఁడు ద్రోణుఁడున్ విదురుఁడున్ సీచిత్తముం బట్టియే
పోనాపుష్యముగా నచించితిరి మాప్రజ్ఞాపరిభావంబునన్
గానంజాలఁడు బాలిశుండు ఖలుఁ డాకార్యవ్యవాధ్యుం
డూనెన్ రోమము దోమ యుగ్రము లో నూహింప నిం జేయుమా. 46

మ. గెలిపించుం దనుఁ గర్ణుఁ డొక్కఁ డని చక్కిం దప్పి నడ్పించి దో
ర్బలశౌర్యంబులు వెల్లడించుచును గర్వస్ఫూర్తి వర్తించునా
ఖలుఁ డేవారిని లక్ష్యపెట్టఁడు ననుం గట్టం దలంచె న్మదాం
ధుఁబు కర్ణాము లయుక్తయుల్ వలికి రెం దుం గానిచంగఁబోరన్. 47

ఉ. దానంజేసి కదా మనము యుద్ధంబునకు సన్నద్ధుల మైతి మిపుడు దీనికన్నఁ గర్తవ్య
ము వేఱొండు లే దనిన విని నిట్టూర్పు నిగిడించుచు సజాతశత్రుండు భీష్మార్జునులం
దిలకించి మన మెంత కూడ దనియున్నను యుద్ధమే సిద్ధంబయ్యె నం దవధ్యు
లగుగురువులు వృద్ధు లగువారి వధ్యులం గావించి విజయం బెట్లు పొందఁ గలుగు
దుమో యని విషణ్ణహృదయుండై యున్నయన్నం గాంది విజయుం డి ట్లనియె.

క. ఇదమిత్థ మనుచుఁ గుంతియు, విదురుఁడు వాక్రుచ్చినట్లు ♦ విసిచెం గృష్ణుం
డిది వోల దనిమునింకఁ, వదలు మధర్మంబు వారు ♦ పలికెదువారే. 49

క. పో రీగి పోక మనకుఁ, మీరియె నావుమను శౌరి ♦ మే ల్మే లనియెఁ
బోరునఁ గృతనిశ్చయులై, శూరులు సైనికులు రాతి ♦ సుఖముండి రటఁ. 50

వ. అంత సక్కఁడ దుర్యోధనుండును మాధవుండు మగిడి పోయినంతఁ గర్ణదుశ్శాసన శకునులం బిలిచి యి ట్లనియె. 51

చ. తనపని గాకయుంట నిటఁ ♦ దామరసాక్షుఁడు రోహిణీపుత్రుఁడై
చని వినిపించి పాండవుల ♦ సంగరకేళికి హత్తఁ జేయు నా
తని కడియే హితం బతని ♦ దారిన వోదురు భీమపార్థు లా
యనుజులమాట పాటిగొను ♦ నాయమసూతియుఁ బొట్టు లెంచుచుఁ. 52

మ. మనపై నిసుఁ నున్నవా రచట న ♦ మ్మాత్సర్యుండుఁ బాంచాలుఁడుఁ
మనమం దాహవిమాట దాఁట రెపుడుఁ ♦ సూత్కర్షకోరోజ్జ్వలుల్
ఘనసంగ్రామము కాక పూన దిఁకఁ ద ♦ త్కార్యంబు లెల్లం బ్రియు
ల్మనిరూఢిఁ బొనరించు టొప్పు మనకుఁ ♦ నానాప్రకారంబులఁ. 53

క. పురిలోనఁ జాటఁ బంపుఁడు, కిం మరుదుగ నెల్లి దండు ♦ గానలె ననుచుఁ
దోరలకు బడి సేయుంచు శిబిరములు కురుభూమియందు ♦ వేయింపుఁ డిఁకఁ. 54

వ. ఆశిబిరంబులు సుపర్యాప్తావకాశంబులును శత్రుదురాదేయంబులును నానావిధాన్నపానంబులును సచ్ఛేద్యాహరిమార్గంబులును నానావినోదయుధపరిపూర్ణంబులును బలాభిశోభితంబులును గా నుండునది వానికిం జాట్టునుం గలమార్గంబు లన్నిప్రచారంబులై తీరియుండవలయు ననినవారు వల్లె యని వానిచెప్పినచొప్పుం గావింపంబంపి రవంతరంబ.

55

దుర్యోధనబలంబు యుద్ధనువకు సన్నద్ధ మగుట.

సీ. ఆరాజశాసన ♦ మట నున్నపార్థివుల్, వని సంగరోత్సాహ ♦ మున నెలంగి
నానావిధాయోధ ♦ నపరాయుధాదిసా, ధనసమూహాయుధం బ ♦ నొనరఁ గూర్చి
మణికిరీటాదిభూ ♦ షణభూషితాంగులై, దివ్యాంబరంబులు ♦ దవిరి తాల్చి
హయహస్తిరథముల ♦ నశ్వకోటింబుగా, నమరించి సన్నద్ధు ♦ లై మెలంగి

తే. రవుసు పత్తులు వివిధశ ♦స్త్రాస్త్రములను, దాల్చి కనచంబులం దొడి ♦ తాను పెట్టి
కరుగువిధమున నుత్సాహ ♦ భరితు లైరి, తనరెఁ గరిపురి నుల్లసి ♦ల్లఁగి మగుఁడు.

సీ. జననసమూహంబులనుచలనంబులు, సుల్లు గా హరులు కరర్లు గాగ
గజరథవ్రాతంబు ఘనమీనపంక్తిగా, కేడ్రుమ్యుతుల్ ఫేన సమితి గాగ
నిస్సాణముల్ మహానిస్వనములు గాగ, సౌధవీథులు గిరి చయము గాగఁ
గోశసంచయములు కోట్లు రత్నములు గా, రథ్యావణము మహాహ్రదము గాగ

తే, డౌఢచంద్రోదయంబున నొప్పు మిగిలి, రాజరాజమహోత్సవ రాజధాని
సంగరోత్సాహమునఁజేసి పొంగి పొరలి, భూవారాన్నిధియువంగఁ బోలె దనరు.

వ. అమ్మహాసేనాసాగరోదయమ్మున దుర్యోధనుండు రథహస్తిహయపత్తిసంఘాతముల సారాసారంబు లెఱింగి విభజించి త్రితిరథంబుసందును ధనుర్బాణహస్తులతోమరభింది పాలకరక్షితపట్టసకులముద్గరకుంతాదిసాధనంబులం బెట్టించి చుట్టును వ్యాప్తుఁజేసి సామ్రాణంబు గావించి ధ్వనంబు లెడ్డించి హయకవచస్యవేషయుతు నిపుణులు నగువారిచే నన్నం బాధ్యంబు నియోగించి రథికు లందఱకును నాలుగేసి వ్యజనంబులు బూన్పించి మహోత్సాహంబు గొనకొని క్రక్కఱఁగ నిచ్చి వేసవేలై సేనానాథు నాత్మకు నిష్ట్రేశ్వరంబు పాంచసుమ్ము లగుదేవతలను బొగ్గి సారథ్యం బిచ్చుటకు దక్షిణపు పిచ్చుటకు రథి యుగ్మంబు గా నేకస్వరనియమించి చతురంబులంబోలె గుప్తంబు గావించి తదిగ్ధంబునన నగంబులం బోనినాగంబులును నాగంబునకు నిద్ద ఱంకుశధరులు నిద్ద ఱత్యుగ్రయోధులు నిద్దఱు ఖడ్గధరులును శక్తినారాచధారి యొక్కండును గా నేకాదశ బలియుతుల నిల్పి పొల్పు మీఱునానాసైన్యశోభనంబు లనేకశతసహస్రంబులు సారసంఖ్యంబుల జెల్లి వారికిం జాలినట్టివారి వివిధాయుధపాణు లగుపదాతులు బదిలపఱచి నుతకీయ నొక్కరథంబునకుఁ బదిగజంబులు నొక్కగజంబునకుం బదిహయంబులును నొక్కహయంబు నకుఁ బదుగురు పదాతులుం గా భావనఁజేసి యందు బలి స్వస్థ రథంబున కేఁబది నాగంబులును నాగంబునకు నూఱుహయంబులును హయంబులకు నేఁబదిభిన్నసంధానకారులు పురుషులుం గలుగునట్లుగా నియమించి యీక్రమంబున సైన్యనాయకులు నాగంబులు గలది యొక్కనేన యనియు నన్నియ రథంబులఁ బెన్నిచ్చపెఱిగినపదిరెట్లనేన యొక్కపృతన యనియు దానికిం బదిరెట్లయిన వాహిని యనియు నేఁబదియైదుగురు నరులు గలది పత్తి యనియు నట్టిపత్తులు మూఁడైన గుల్మం బనియు నట్టిగుల్మంబులు మూఁడైన గణం బనియు నివి యన్నియుం గలది యొకయక్షౌహిణి యనియుం జెప్పు నొప్ప నట్టియక్షౌహిణులు పదునొకండుగా సంవిధానంబు చేసి వానికన్నిటికిని వేఱువేఱఁ గృపద్రోణ శల్య సైంధవసు

పక్షిణకృతవర్మాశ్వత్థామకర్ణభూరిశ్రవశ్శకునిబాహ్లీకుల నధినాథులం జేసి పూ
జించి సకలమహీశ్వరపరివృతుండై పితామహుపాలికిం జని ప్రాంజలి యై వినయంబు దోప నిట్లనియె. 58

—●●◆◆ దుర్యోధనుఁడు భీష్మునకు సర్వసైన్యాధిపత్య మిచ్చుట. ◆◆●●—

ఉ. మూఁకల కెల్ల మేటి యొక◆పోటరినాయకుఁ డున్నఁగాని యు
మ్మూఁకలు నీకుచాలువలే◆ బోవును బాండవులందఁ బ్రాణ
భీకమఖంబు గామి నవి◆ చెట్టులు పోయినఁ బూర్వ శౌర్యసుగ
ర్భాకొనియుంట నేతలను◆ సైకొన రొక్కనిచేర్కి నొక్కఁడా. 59

క. పెండారులు స్పృహ సేయుచు, నుండెడుకతమునఁగు బడుగ◆ లొక్కింతటిలో
దొడ్డనసి రాదు, గావున, దండింపుగఁ దొరఁతు◆ మరుసు◆ లల్లన్. 60

తే. తొల్లి హైహయు◆ హేహయు◆ లల్లరులను గాచి◆ బొబ్బిలి◆ బోరాళ్ళయుపిపుల్లులను
నల్లసురు బాలుకాలుచి◆ లోలో నోడి◆ యు రేగుదొరల్ప◆ రాజులొక్కఁగరా దనుచు
నల్లఁ దడవోసి◆ యయ్యలిచ్చిరి బలు◆ సైన్యాధులం జేసి◆ వడిగి కోరాజ
తల్లజులార మఁ◆దు డెంత యున్నఁ◆ డబ్బిబ్బుఁడు నేమి◆ చ్చూడు ప్రౌఢుఁడ. 61

మ. అనిసన్ హైహయు లిట్లు వల్కిరి యథా◆స్థాలాపములో దోషనో
ఘనతేజోంచితమూర్తులార వినుఁ డే◆కస్వామిబద్ధక్రియు
బున మే మాల మొనర్తు మీ రొకనిపం◆పుం బొందఁగాఁ బోక యో
చినరీతిం బరిరంతు గాన నిటు వి◆చ్చేదంబు మీ కయ్యెడిన్. 62

తే. అనుడు వా రొక్కనేనాని◆ననుపుపఱచి, వానినుడి నుండి యందఱుం◆బూని పగఱ
గెలిచిరని వింటి మిదిగాన◆ గెలుగునెల్ల, బలుఁగమున కొక్క చేవాలు◆ నిలువ నెంతు.

క. అందులకు నీవు గా కొకఁ, డిందలమనవారిలోన◆ నెవ్వఁడు గాఁడో
యందాఁటనుమూరు, పొలయుము సం◆ప్రతిపత్తి◆ మీఁదఁ బుట్టఁగరుదుగా. 64

సీ. నీవు తేజస్వుల◆లో వివస్వంతుని, బోలినవాఁడవు◆ బుద్ధిగరిమ
జీవుల కెనవత్తు◆ చేవమై దంభోళి, నీవంక నింపుక◆ నెక్కి దొరంగు
ధైర్యంబునఁ◆ మేరు◆ధరణీధరంబవు, విక్రమంబున రామ◆విభుని గెలుతు
పట్టులలోన సు◆పర్ణుండను సువర్చ, నమితిలో శతమన్యు◆ డమరు నట్లు

తే. *జగతిపై నీవు మేటివై◆ తగితి వనఘ, నిన్ను సేనానిఁగా గొని◆ నేను వీరు
నగ్నిభూశ్రీశామరు◆లట్లు చనరి, ప్రతిథ గాంతుము రొమ్ము నా◆ప్రార్థనంబు. 65

* అగ్నిభూశ్రీ = కుమారస్వామి;

తే.*త్రోసిరా జనఁబోక నా♦వాసి నిలుపునట్టిఁడవ యైన నర్వ్వసై♦న్యాధిపత్య
పట్ట మీవు వహించి నా♦ప్రజల నెల్లఁ, గాచి రక్షింపు మని మ్రొక్కి♦గాపులఁ బఱిఁ.

వ. మందాకినీనందనుండునుం గొండొక వితర్కించి గాంధారీనందనుం గాంచి యి
ట్లనియె. 67

చ. ఇది నరి కాని పాండునుతు ♦ లీరును నా కొకతీరువారలై
పొదలెద రట్లు గావునను ♦ బోరున వారికి మే ల్దలంచుటల్
పదుగురిలోన నీకొఱకుఁ ♦ బ్రాణము డాపక పో రొసర్చుటల్
మదిఁ గృతనిశ్చయంబు లయి ♦ మాటువడుం గలమాట చెప్పితిఁ. 68

శా. సేనాధీశుఁడ నైననాకుఁ బురుఁడై ♦ చివ్వఁ బసమర్థత్వముం
బూసం జాలినయోధుఁ డీధరణి నె♦ప్పుం గల్గుటల్ కల్లయే
మైన న్మించి ధనంజయుం డొకరుఁ డొ♦ప్పారుఁ ధనుర్విద్య నా
శౌనాసీరి యొజుంగు దివ్యములు శ♦స్త్రంబు ల్మహాస్త్రంబులుఁ. 69

ఉ. అతఁడు గాక లోకమున♦యం దెటనే నని న న్నెదుర్చుగా
లాతి యొకఁడు లేఁడు శర♦లాఘవ మేర్పడ నింతలోన నీ
భూతల మెల్ల నాసిరిలి ♦ పో నొనరించెదువాఁడఁ గాని నే
నేతటిఁ బాండుపుత్రకుల ♦ నేయుఁ దలంపను వారు సట్టులే. 70

క. తక్కటివారల నెల్లం, జక్కాడిద వేనవేలు ♦ సంగ్రామమునఁ
నిక్కముగ దీని కిష్టము, నొక్కనినే నిమ్ము నాకు ♦ నేతృత్వంబుఁ. 71

తే. మఱియు నొండొక్క-సమయంబు ♦ మనసు వినుము
తొలుత నేఁ గాని సూతపు♦త్రుండు గాని
పోవలయుఁ బోరి కిర్వుర♦ముం గడంగి
పోవరా డెప్పు వాఁడు నా♦త్రోవ రాఁడు. 72

క. నాతోడ స్పర్ధ గైకొని, సూతసుతుం డెవ్వఁడు లోనఁ ♦ జుర చురవోవుఁ
ఖ్యాతి మిది నాఁగఁ గన్నఁడు, భూతలపతిఁ గాంచి యనియె ♦ భూరిరవమునఁ. 73

తే. మున్న చెప్పితిఁ గాదె భీ♦ష్ముండు వడిన, వడపడిన గాని యని కేను♦ మొదలు వెట్ట
ననుచు నివు డేల చెప్ప నీ♦ఘనభుజుండు, దెగినవడి నేఁ గిరీటితో♦దిగుదు ననికి.

* త్రోసిరా జనఁబోక = అనఁగా నంగీకారమును జూపక యని యభిప్రాయము.

మ. అనుచుఁ మేలని పల్కు-భీష్ముఁనకు నత్యంతప్రియం బేర్పడఁ
బనుజేంద్రుం డభిషేకముఁ నలిపి సన్మానంబునఁ నర్వసై
న్యనియంతృత్వమునం బదస్థునిఁగ నుం ధానించి పట్టంబుఁగ
ట్టెను నానావిధతూర్యముల్ మొరయ నుద్దీపంబుగా నెల్లెడఁ. 75

ఆ. ఆపగాతనూజు ధనభిషేక మొనరించి
పట్టినమయియమందు ధనేనిపాఠ
మిలును నుచితవర్ష ధములు పల్కలుఁ దోడఁ
బుడమి వడఁకె వలుపు ధలర ధంబరి. 76

హా. ధ్వతాశంబు లనేకముల్ గలుగుటఁ ధయోధ్యాగణ్యుల్ నుము
వ్యక్తీనావృతగాత్రు లై చెలఁగునం తేక ధాంత్రాష్ట్రపుం బుట్టఁ
సత్వాతిక్రిం బగుధానురోత్తమతతిం ధర్చించి దానాదు లం
చత్పూర్ణవ్రిగదీక్ష బూని నలిచెఁ ధాంతు ల్పతిపింపుమఁ. 77

వ. అనంతరం బమ్మహీకాంతుండు శాంతులనప్రు బురస్కరించుకొని గ్రామజనపరివృ
తుండై యదునాకండఱొహీణులం గూడి నసభ్యుంబుగఁ గూర్చుండి యుం
నరిగి యటు నొక్కసమప్రదేశంబున శిబిరంబులు నిర్మించి కర్ణసమేతుండై తా
నెల్లవారల నందు విడియించుటయు వారు నానావరణపూర్ణసౌధంబులందుం బరి
నందు విశ్రమించి రి ట్లిరువీములును గురుక్షేత్రంబునం గూడియున్నసమయంబున.

బలభద్రుండు పాండవులకుఁ జెప్పి తీర్థయాత్రకుం బోవుట.

మ. బలభద్రుండు గదోద్ధవానులు గరుఁ ధ భక్తి భజింపఁగ ని
శ్చలచిత్తంబునఁ బాండవేయులకడ ధ సాహాత్కరించెఁ జలాం
చలకైలాసమహీధ్రరం బనఁగఁ జేధరాస్థ్రీ ధవిద్యోతి
వెలుఁగం జేయుచు సింహళగతి సుధ్వికచకై ముల్లాడఁగఁ. 78

వ. అట్లు సాహాత్కరించినహలాయుధు నల్లంతదవ్యులం గని ధర్మతనయుండు నపరివా
రంబుగా నెదురువోయి వానియడుగుదమ్ములకు మ్రొక్కి- తోడితెచ్చి యున్న
తాసనంబున నాసీనుం గావించి పూజించె నంత నతండును మనకు మ్రొక్కినవాఁ
డేవభీష్మార్జుననకులసహదేవాదుల గాఢాలింగనంబున నాదరించి వృద్ధు లగువిరాట
ద్రుపదుల కభివందనంబు చేసి యందఱను విశేషించి యున్ననపుడుంబున వాసు
దేవుం జూచి యెల్లరు విన నిట్లనియె. 80

† పీనము = చెమ్మట.

మ. అతిరౌద్రంబు బహుప్రజాక్షయకరం ♦ బై పోరు గా నుండె నీ
తీతిన్ గృష్ణునియంతవానికి నడం♦గింపంగ శక్యంబు గా
నితెఱం గయ్యె నయో సుహృజ్జనముగా ♦ నే నెంచువా రందఱున్
వితగాఁ బోవఁదలంచి రే మనుచు నా♦ర్వేరంబు వాక్రుచ్చెదన్. 81

ఉ. అందును నిందు నున్నదొర ♦ లందఱు నీకును నాకు బంధుగుల్
పొం దొడఁగూర్పు మిర్వురకుఁ ♦ బొందిపొనంగెనునట్లు వీరు వా
రుం దెగి పోరికిం దిగెదు♦ ప్రౌఢులు పుట్టఁగ నీకుమయ్య గో
విందుఁడ యంచు నే దవిలి ♦ వీనికిఁ జెప్పితిఁ జేసెఁ జూతురే. 82

ఉ. ఇరుగడ సాయముం జలుప ♦ నీవు దలంపుము వేఱు గాకు మో
మురహర యన్న నానుములఁ ♦ బోవక పాండవపక్షపాతియై
దుర మగునట్లు చేసి యిటఁ ♦ దూఱి నితం డిఁక నేమి చెప్పుదున్
హరహర భూతలంబు రుధి♦రార్ణవమై చెడిపోవకుండునే. 83

క. మేటి యగునాదుతమ్ముఁడు, పోటరి యై చేయుంటఁ ♦ బోరున విజయం
బేటికిఁ గాకుండెను నిట, మాటికి మాటికిని రిత్త♦మాట లిఁ కేలా. 84

శా. తమ్ముని కీష్ట మ్మని ప్రే♦మముమ్మున నిం దుండ నాకు ♦ మన సొప్పదు కోరి
ధర్మ్మున వీని నిర్వడి యం, దెమ్మొయిఁ బోవంగనేర ♦ నే నకట కటా. 85

మ. ధృతరాష్ట్రాత్మజుఁడున్ వృకోదరుఁడు నా♦దివ్యప్రయోగంబునన్
బ్రతి లేకుండ గదాప్రవీణు లయి వి♦శ్వఖ్యాతి కె క్కిరి నా
హితులున్ శిష్యులు వార లిర్వురు బగ♦ హీనంబుగాఁ బోరుచో
నితరుల్ ద్రెళ్లెడుచోఁ గనుంగొనుచు నే ♦ నిం దుండ శక్తుండనే. 86

మ. కావున నే నిక్కాలంబున సరస్వతీతీర్థంబుల సేవింపం బోయెద నని బలరాముండు
పాండవానుజ్ఞాతుండై కృష్ణాదులం బీఁకఁబాసి చనియెఁ నయ్యుపసరంబున. 87

రుక్మి పాండవులం గలయువచ్చి నిరాకరింపఁబడుట.

సీ. ఇంద్రసఖుండు భో♦జేంద్రుండు భీష్మకుం, డనునృపతికిఁ బుత్రుఁ ♦ డైనవాఁడు
గంధమాదనమందుఁ గలఁడు కింపురుషుండు, వానికడకఁ బిల్లు ♦ పట్టినతఁడు
నాల్గుపాదములతో ♦ నలువొందు నాధను, ర్వేదంబు నేర్చిన♦వీరవరుఁడు
ఖ్యాతిగాండీవముల్ ♦ నరివచ్చు ననఁ జాలు, విజయనామక మైన♦విల్లుఁ గలఁడు

తే, రుక్మిణికి సగ్గిజన్ముఁడు ♦ రుక్మి యనెను,వాఁడు ద్రుమదత్తసరమున ♦ వఱలువాఁడు
బనుల సేనానమేతుఁడై ♦పాండురాజ,సుతులచెంతకుఁ జనుదెంచె♦హితము గోరి.

శా. ఏకాక్షౌహిణితోడ వచ్చునతనిఁ ♦ వీక్షించి భూమీశ్వరుల్
వాఁ ధర్మజుఁ డేగి తెచ్చి యొకచో ♦ వాసింపఁగాఁ జేసి పూ
జాకల్పంబున నాదరించుటయు నా♦హృక్రీజాని సంతుష్టుఁడై
పాకారిప్రభవుం గనుంగొని యహం♦భావంబుతోఁ నిట్లనున్. 89

తే. దారుణమై రణం బిప్పు ♦ డారసిలెం గద నీకుఁ జిత్తమం
దీనసాగరంబుఁ దరి♦యింప భయం బగునేని తెమ్ముఁడా
వీరుఁడ నేను ని న్నెప్పు ♦ డీడక సాయము సేయ వచ్చితిం
గౌరవసేనలం జెనసి ♦ గండడఁగించెద భీష్మముఖ్యులన్. 90

శా. ఇందఱు నిం దుండఁగ నే, నందులకుం బోయి పగఱ ♦ నందఱ కొకఁడన్
జిందుఱవందఱఁ జేసెద, నందించెద నీకు నేల ♦ యంశయ మింతన్. 91

ఉ. అని గర్వించి చలికిం విని నవ్యక్రమ సవ్యసాచి సర్వరాజసమూహంబున నగ్రోక్తజాగ్ర
జ్జలు వినుచుండ వానిం గని స్నేహపూర్వంబుగా నిట్లనియెం. 92

మ. కురువంశంబున బుట్టి పాండవవ్రజ మై ♦ కోదండవిద్యాగురుం
ధరుఁ డాద్రోణనిశిష్యులు దనయుఁడుం ♦ డ్రక్షత్తి గాండీవమున్
గరమండుం గొని వానుఁ జేర్వనిమహా♦కారుణ్యసాహాయ్యముల్
పరఁగం గాంచిననేను భీతుపడి యొ♦ల్లన్ వేఁడఁగా బోదునే. 93

సి. గంధర్వపీరుల ♦ గండడంగించెను,నాఁడు సహాయుఁ డై♦వ్వాఁడు నాకు
ఖాండవంబందు నా♦ఖండలు నోర్చెను,నాఁడు సహాయుఁ డై♦వ్వాఁడు నాకుఁ
గాలకేయనివాత♦కవచములతోఁ బోరు,నాఁడు సహాయుఁ డై♦వ్వాఁడు నాకు
నోగ్రహంబుసయందుఁ♦గురుపుంగవులఁ దోలు,నాఁడు సహాయుఁ డై♦వ్వాఁడు నాకు

తే, సర్వలోకేశ్వరుం డైన♦శౌర్యతోడ, నెక్కఁ దొక్కాటిఁ బోరంగ ♦ నుక్కుమిగిలి
యొక్క వోవక యెవ్వని ♦ కిక్క సగుము, నాయనాఁడు సహాయుఁ డై♦వ్వాఁడు నాకు.

తే. క్రాలు నాకడ వరుణుఁ డై♦శ్రీవణరుద్ర,పావకేంద్రయముఁడ్రో♦వానుదేవ
దత్తదివ్యాస్త్రశస్త్రములఁ♦చిత్తమందు, భయముపడి యొడ్డలో డాన♦పడుచున్నట్టి.

ఉ. అంతటిచెద్దను మేదియు నో♦కప్పఁడు బుట్టఁడు నాకు నీకయ్యెఁ
గొంతటిలోన వచ్చి శర♦కోటి పయిం బడి వచ్చుచున్న నే

నింతయు నంచలింప నిటు ♦ లేటికిఁ బల్కులు చాలు నింక నీ
వెంకటివాఁడ వైన నగు ♦ చేగుము తోడగు మేరికేనియున్. 96

వ. అని నిరాకరించి పలికిన నతండు ప్రత్యాఖ్యాతుండై స్వీతం బగునిజసైన్యంబు వర
లించుకొని దుర్యోధనుపాలికిం బోయి ఘాల్లుననితోడం జెప్పినట్లు చెప్పుటయు
నతండును. 97

క. శూరంబన్యుఁడ వీ వో,వీరుఁడ నీసాయ మెల్ల ♦ విచ్చేయుము నా
నారుక్మి సిగ్గుచూలిన,కారణమున వగిడెఁ దనదు♦కటకంబునకున్. 98

వ. ఇ ట్లాబలరామునక్కు లిద్దఱకుం దక్కఁ దక్కినరాజలోకం బిరువాగునందును
యుద్ధంబునకు సిద్ధంబై యుండి న ట్లాయుభయసైన్యంబులును గురుక్షేత్రంబున
విడిసలం గావించుకొని యుండి నని విని ధృతరాష్ట్రుండు సంజయుదిక్కు
మొగంబై యి ట్లనియె. 99

ఉ చెప్పము దెండువీఁక్లు నటు ♦ చేరిన పిమ్మట వీరు వారు నే
చొప్పునఁ గర్జము న్నడవఁ ♦ జూచిరి విందునుగాని సంజయా
చెప్పఁగలంతవ ట్లదిమి ♦ చెప్పితిఁ జెప్పినయట్లు చేయఁగా
నొప్పఁడు మానుయోధనుఁ డ♦యోగ్యచరిత్రుఁడు కేమి సేయుదున్. 100

తే. పోరునం బెక్కుదోషముల్ ♦ పొడము ననియె
తీగియునుం బ్రతు వారింవఁ ♦దగుల నైతి
నాత్మహిత మని యూహింప ♦ నైతిఁ గానఁ
బొరుషముకన్న దైవమే ♦ ప్రబల మకట. 101

క. ఎఱిగియుఁ దనుఁజం డగపము,తఱి నంతయు మఱతు నెట్లు ♦ తలఁపఁగ వచ్చున్
నెఱి మీఱు యుద్ధమరణము, నెఱిజోదుల కనుచు శాంతి ♦ నే గొనియుండున్.102

ఉ. నా విని సంజయుండు నర♦నాథ యొకండు నెఱుంగనట్లుగా
నీవు సమస్తదోషములు ♦ నీసుతునొదలఁ బెట్టఁజూతు వౌ
నో విను మాత్మదోషమున ♦ నంటినకీ డది కాలమందునున్
దైవముసందు మోపెమున♦తండు వినిందితుఁ డెల్లభంగులన్. 103

తే. లోకనింద్యకార్యంబులలో మెలంగు,వాఁడు వధ్యుఁడు నీవోడు ♦ కీడఁబోక
నిక్కృతిఁ గావించె బొండ్రవు♦త్రికుల కకట, దాన సకలంబుఁ జెడ నుండెఁ♦ధరణినాథ.

ఆ. ఇందు నీయుపేక్ష♦యే కాని కా దొండు, గడవఁబడియెఁ గార్య♦గతి దిరుండ
వగుచు విను మనర్థ ♦ మగుదెంచు ననిలోన, వగలఁ బాగులఁ దగదు ♦ వసుమతీశ.

ఉలూక దూతాగమనపర్వము.

శ. ఆవధరింపు మట్లుభయసైన్యంబులును హిరణ్వతీతీరంబునం దిగియున్నపదంపడి గాంధారీనందనుండు స్కంధావారంబునకుం దగిననంరక్షణంబు గావించి కర్ణదుశ్శా సనశకునులతోడం గొంతవడి మంతనంబుండి యులూకుం డనుకితవపుత్రునిం బిల్పించి రహస్యంబునం గొన్నివికత్థనావాక్యంబు లెఱింగించి నీవు పోయి వాసుదేవ సహితు లగుపాండవులతోడం బల్కి రమ్మని పంచుటయు నతండు పాండవస్కం ధావారంబునకుం జని సకలపరివారసమేతుండై కొలువుకూటియున్నధర్మనందనుం గాంచి దుర్యోధనుం డెల్లవారు విన నీతోడం బలుకు మన్నపలుకులు కొన్ని గల వలుకనేయు కవధరింపు మనిన నతండు దుర్యోధనసమాదేశంబు గావున దూతుండ వైనవలన దోషంబు లేమిండ్రేసి నిన్నుఁ గోపింతు మని వెఱవం బని లే దెఱిం గింపు మనిన నతం డతనిదిక్కు మొగంబై యిట్లని చెప్పం దొడంగె. 106

ఉలూకుండు వచ్చి ధర్మజునకు దుర్యోధనసందేశం బెఱిగించుట.

సీ. ద్యూతజితుండవై భూతలరాజ్యంబు, గోల్పోయి వని నున్నఁగోరు దలఁచి
ద్రువదపుత్రిక కైనదోసగులు మది నెంచి, కులధర్మమునఁజేసి క్రోధ మూని
పర్వితిన వట్టినవాయునుతునిచే మాదున్న, నీనునిరుధిరంబు నానఁ జేసి
ద్రోణభీష్మాదియోధులతోడ నెదిరింప, సవ్యసాచిని బుచ్చి సమరమునకు

తే, దిగుము నీకట్లు గా కొండుతెఱఁగు లేదు, కాకయుండిన వెండియుం గాంచిశీఘ్రు
డగుచుఁ బ్రవర్తితుండవై యరుగు మనికి, నే నిదే వచ్చియున్నాఁడ నేనతోడ.

సీ. *బహువత్సరములు పూచి వట్టినకయ్యము, నాకనుపార్థివ మీనాటి కయ్యె
నీవుఁ దమ్ములు వాసుదేవుండు ప్రేలిన, పల్లగంబు లెఱుంగ నచ్చె నెల్ల
నోటికి వచ్చిన ట్లాటిచేదలవలెఁ, నంజయుతో వాఁగు టొండిలిఁ
మాటలం జూపి పోటుబంటుతనంబు, నేటులం జూపుట లెంతె యెప్పుఁ

తే, బొడమునే మేలు తముఁ దాము పొగడుకొనినఁ
బొగడితె ల వెల్లఁ దలపోసి మగిడిపోక
పోటుమానిసి వై వచ్చి పొడిచి గెలుము
పిఱికికండ లేకుండిన బిరుద వేని. 108

వ. నుతీయును. 109

ఉ. ధార్మికమూర్తి ధర్మజుఁ డధర్మమువంకఁ జనండు వానికిఁ
ధర్మము భూతరక్షణము నా వినియుండుము భూతలంబునఁ

* బంజరి=పక్షిముగలది.

నిర్మలకీర్తి కైతి విటు ♦ నీవు నృశంసునిఁ బోనియట్టిఁడై
ధర్మము లేక లోకమును ♦ దగ్ధముసేయఁ దలంచు టొప్పనే. 110

వ. *సురాధ్వజంబుపోలె నుచ్ఛ్రితం బైనధర్మధ్వజం బెత్తించి ప్రచ్ఛన్నపరికారంబున్న బాపంబు లాచరించుట బైడాలవ్రతంబు నాఁబడు నని తొల్లి ప్రహ్లాదుఁడు తనరాజ్యంబు సురాపహృతం బైనప్పుడు చెప్పె నని తద్వ్రతస్వరూపం బెల్ల నారదుండు మాతండ్రి కొక్కనందగ్ధంబునం జెప్ప విఁటి నాకర్ణింపుము. 111

—◆◆◆ ఉలూకుండు పాండవులకుం జెప్పినపిల్లికథ. ◆◆◆—

చ. కల దొకపిల్లి తొల్లి యొకకాలమునం దది దుష్ట మయ్యు లా
తులు గనఁ గష్టకర్మములతోడివ మెలంగనిదానిభంగి వ
ర్తిలుచు నయంబుపెంపునను ♦ దీరి జగజ్జన మెల్ల మెచ్చఁగా
తల కయి చేతు లెత్తుకొని ♦ తా దపముండెను గంగయొడ్డునన్. 112

ఆ. కపటధర్మనిష్ఠ ♦ గలది యై తన మన్ననల్ది యొల్లవారుఁ ♦ జూచి లోన
నమ్మునట్లు వంచనాక్రమంబునఁ బిల్లి, సంచరించు మూని ♦ చంద మమర. 113

వ. ఇట్లు పెద్దకాలంబు గడచినఁ నంత దానిమోసం బెఱుంగఁజాలక వినంభంబున వివిధాండజంబులుం గూడి చెంతకుం జనుదెంచి దానిం బ్రశంసించుచుం బూజించుచుండె నదియును దనకార్యంబు సఫలం బైనదికా యని సంతసించుచుండె నంతలోనం గొన్నిమూషికంబులు దానితపశ్చర్య కచ్చెరువడి మెచ్చుచుఁ దమ్మది జాతివైరంబునంజేసి చంపు నని తలంపక తమకుఁ గలమాతులభాగినేయసంబంధంబుఁ దలంచి రక్షించు నని నిశ్చయించి మాయావి యగునమ్మార్జారంబుకడకు నచ్చి శరణంబు వేఁడుచు ని ట్లనియె. 114

ఉ. మేము భవత్ప్రసాదమున ♦ మేదినిపై సుఖముండ నెంచి నీ
గీమున కేగుదెంచితిమి ♦ కేవలధార్మికమూర్తి వీవు నీ
వే మముఁ బ్రోవ దిక్కనుచు ♦ వేఁడఁగ వచ్చితిమయ్య మాతులా!
ప్రేమము మీఱ మమ్ముఁ గని ♦ పెంపును నింపును పెల్మి మావయిన్. 115

మ. అని ప్రార్థించెమూషికంబులకు మా♦యావల్లి యాపిల్లి యి
ట్లనియెన్నాదుతపఃప్రయోగమును మీ ♦ ర్థించుటిక్కార్యమిం
బొనరింపం గడు దుర్ఘటంబు లయినన్ ♦ మోమోడితి న్నిమ్ముఁ గై
కొని రక్షించెద మీరు నానొడుల వీఁడో్ కుంఁడఁ డెల్లప్పుడున్. 116

---

* సురాధ్వజంబు = కల్లుకెండా; కల్లంగడికడఁ గట్టుపది.

క. వ్రతనియమంబుగఁ జిక్కితి, నతిమాత్రంబు నమున నోన ; ననుదిన మిట్టకుం
గొనివచ్చుట మీకర్జ, మ్మనుచుఁ మూషికము లట్ల ; యఁగుఁగా కనుచుఁ. 117

క. తమలోనివృద్ధబాలగ,ణముల బిడాలమున కప్ప ; నము చేసి స్వకా
ర్యముమీఁద నుండె మార్జా,రము సయ్యెలుకలను బట్టి ; క్రమమున మిం(గెఁ.

వ. అ ట్లాపృష్ఠదంశైకంబు దినంబున కొండు రెండుగా నెల్లయెలుకలం దిని నానాటం
బియ్యఁబట్టి బలనమన్వితంబై యుండుటయుఁ దనుబలంబు క్షీణించుచుండుటయుం
గని మూషికరాజంబు లెల్లఁ గలయం గూడి తమలోనం దాము చింతించుచున్నంత
డిండికం బనునొక్కవృద్ధమూషికంబు వాని కిట్లనియె. 119

మ. ఇనుఁగుంజుట్టనులారి మీరలు నదీ ; ప్రాంతంబుఁ జేరంగఁ బూం
చు నయం బేర్పడ నేను మామ యనుకం ; దో డయ్యెద న్నేఁడు నా
విని మే ల్మే లని చేసె న ల్లెలుక లా ; వి న్నాణియుం బిల్లితోఁ
జనియెం బిల్లియు దానిఁ బట్టి మెసవెం ; జా నేసి రోసంబునన్. 120

వ. అంతఁ గొంతకాలంబున కెల్లమూషికంబు లొక్కచోటు గూడి మంతనంబుండి
డిండికంబు గానరామికిఁ గారణం బరయుముఁడఁ గోకిలనామకం బైనవృద్ధమూషి
కంబు పచ్చి తమవారిం జూచి యి ట్లనియె. 121

చ. ‡తప మొనరించుచున్న గల ; దానివలెం గనుపట్టి నెట్టనం
గపటము చేసి వాసి చెడఁ ; గా మనవంశమువారిఁ బిల్లియే
కృప విడి పుట్టఁ బెట్టుకొని ; యెం దలపోయఁగ దానివిశ్వలో
నివుసు నెఱుల్ గనంబము ని ; దే తినియుండును డిండికంబునున్. 122

వ. మన కింక దీనిసోష్టిపాస్తు వలు వర్ధిల్లఁ దని పరిహారము చేయఁగలయది. ఏనిమిత్తు
విశ్వసించి బిడాలంబుం జెడఁబాసి యెటయేని యుడవనింబాడె బిడాలంబును దన
గుట్టు బట్టబయ లగుటఁజేసి పుట్టకుం గామిఁ బరితపించుచు నొండొక్కచోటికిం
బోయె దుష్టాత్ముఁడ వైనసీవు సల్లే వైడాలవ్రతంబు పట్టి మూషికంబులలో బిడా
లంబువోలె నీజ్ఞాతులలోనం దిరుగుచున్నవాఁడవు నీవేదాధ్యయనంబును శమం
బును లోకదర్శనార్థంబ కాని మఱియొక్కటి కాదు నీవు ధర్మనిష్ఠుండ వగుదేని
నీశపటంబు మాని పాత్రధర్మంబునం బ్రవర్తించి కార్యంబు నిర్వర్తింపుము నీవీర్యం
బున నీవసుధాతలం బెల్ల సాధించి నానావిధదానంబు లొనరింపుము పెక్కేల నీకు
నీకై పెక్కుమలం గుడిచిన నీ తల్లిగన్నీరు పాయఁజేయుట నీకుఁ బాడి

‡ విష్ఠ = పురీషము. నెఱులు = వెండ్రుకలు.

† పుయిలోడి మా కైదూ ల్లిచ్చినం జాలు నంటి వంతమాత్రమే నీ సీకొవక మేము సీతోఁ బోర వచ్చియున్నవారము జతుగృహదాహం బాది మీకు మేము చేసిన యెగ్గు లైనం దలంచుకొని యైన మగఁటిమిఁ వాటించి మాతో నెదిరింపు మిదె పార్థివకాలం బుత్తమక్షత్రియాన్వయంబునం బ్రభవించి ద్రోణాచార్యశిష్యుండ వైనసీ వనికి వెనుదీయుట పౌరుషంబు గా దని పలికి భీమసేనుం గాంచి యిట్లనియె.

ఉలూకుండు భీమాదులం గర్వించి పలుకుట.

ఉ. ¶వంటలవాఁడవై విరటుఁపాల మెలంగుచుఁ బొట్టకూటికై
గెంటఁగ రానికష్టములఁ ♦ గింజఁడ వైతివి నీకుఁ బౌరుషం
బంట ప్రతిజ్ఞ చేసితి వ♦యూరె సమర్థుఁడ వేని త్రావు మో
తుంటరి దుస్సనేనునెదఁ ♦ దోఁచిన నె త్రిక జాగు లేటికిఁ. 124

తే. తిండిపో తేడ కయ్యమ్ములుఁ♦దెరువు లేడ, రజ్జు లాడితి వెన్నేని ♦ రమ్ము రణము
దాపరించెను నాలావు ♦ చూపి నిన్ను, నలిపి తొలిముద్ద వెట్టెద ♦ నాదుగదకు.

వ. అని సవ్యసాచిం జూచి. 126

ఉ. ఈ వొకపోటుమానిసివఁ♦యే నభిమానధనుండవేని గాం
డీవము గల్గు నా కనుచు ♦ నిక్కెడువాఁడవయేని కొల్వునం
ద్రోవది వడ్డభంగము గ♦నుంగొనఁ జాలనివూరుషుండవే
నీవగ వేల రమ్మనికి ♦ నేఁ గన వచ్చితి నీప్రతాపమున్. 127

ఆ. ఆఁకుదానిఁ దిగుచు♦నట్టిచో నాఁడుది,వోలె నేడ్చి తవలఁ ♦ బోయి విరటు
పాల నాఁడుపేడి ♦ వై లలనల కాటఁ, బాటఁ గఱపి తీవు ♦ పోటరి వఁట. 128

చ. *వెఱచినఁ బోదు సంగరము ♦ వెచ్చనిపి డ్డయి వచ్చె నెత్తిపై
కతీముతీఁ జచ్చుటే నిజము ♦ యయ్యెడు నీకు నదీసుతాదులన్
మఱుకువ మార్కొనం దలఁచు♦మర్త్యుఁడు మృత్యువుఁ జూడకుండునే
యెఱుఁగక నూతికప్పవలె ♦ నే ననుచుందువు మందబుద్ధివై. 129

ఉ. క్రుక్కఁడిమూఁకలం దఱిమి ♦ ముట్చటలాడుచుఁ జెప్పకొందు వీ
వెక్కటికార్య మయ్యెడిని ♦ నే నొకరుండన చాలు నీకు నీ
విక్కుట లెల్లఁ దీఱుతఱి ♦ వే చనుదెంచెను గృష్ణభీములం
బ్రక్కన నిల్పుఁ మ్మెటకుఁ ♦ బొటిసిఁ దప్పదు మృత్యు విం కిటఁ. 130

† పుయిలోడు = వెనుదీయు; వంకోచించు; ¶ కింజఁడు = నిరర్థకజన్మము గలవాఁడు;
* ఆతీముతీ = సంభ్రమము;

చే. ఇవుడు కృష్ణునిమాయలు ♦ నింద్రజాల,ములును నీబెదరింపులు ♦ ఫలము నిడవు
విష్ణులును జిష్ణులును వేన♦వేలు వచ్చి, రేని వెనుదీయ మాలము ♦ మాన మింక.

తే.‡ఎంత మిడికినఁగాని పా♦లీము మేము, మీపరాక్రమ మంతయు ♦ మెలఁతమిన్నఁ
దిగిచికొన్నప్పుడే మాకుఁ ♦ దెలియవచ్చె, నాన విను మెల్లి బవరంబు♦డాసి వచ్చె.

వ. అని నకులనహదేవులం జూచి. 133

క. మఱియుఁడు కృష్ణాపరిభవ, మఱిముఱి పడఁబోకుఁ డాల ♦ మగుదెంచెదు మీ
మ్మఱవఱలు నీయ నుండిరి, బిఱుసులు మూలెంక లెల్ల ♦ బెదరరు మీకున్. 134

వ. అని విరాట్ప్రదుపదులం జూచి. 135

క. చుట్టఱికపుమోమోటన్, నెట్టన మీ రింపుఁ జేసి ♦ నిలుతురు మీమీ
చుట్టములు మీరు మీప్రజ, లెట్టును జముఁ గొల్వకుండ ♦ రేమందు మిమున్.

వ. అని ధృష్టద్యుమ్నుం జూచి. 137

క. నివ్వలలోఁ బుట్టితి ననిఁ, జెప్పుచు మావోఁకిఁ జంపఁ ♦ జేసితి ప్రతినన్
దప్పదు నీ కాయనచే, ముప్పగుకాలంబు వచ్చె ♦ మొరయుము పెనఁగన్. 138

వ. అని శిఖండిం జూచి. 139

ఆ. ఆఁడుదాన వనుచు ♦ నాపగాతనయుండు, నిన్నుఁ జూడ నోడు ♦ నీవు బిరుదు
మగఁడవేని కలన ♦ మడమోఁ ద్రిప్పక యుండు, మరసికొందు రెల్ల ♦ రాఁపు తనము.

వ. అని జనార్దనుం జూచి. 141

ఉ. గారడివానిచంద మునఁ ♦ గౌరవరాజసభాస్థలంబునన్
భీరులు బెగ్గడిల్లి కనఁ ♦ బెక్కులు వన్నితి విం[1]దజాలముల్
బీకము గల్గుమానిసులు ♦ వీనిని గన్గొని రాజ్య మీయఁగాఁ
దీరుదురే రణంబునన ♦ తీఱఁగఁ జూతురు గాని యీదవా. 142

క. నాతోడుపాటు గలిగిన, శ్వేతాశ్వునితోడఁ బోరు ♦ నేయించి కురు
వ్రాతముల నెల్లఁ గూలిచి, భూతల మే నిత్తుఁ బాండుపుత్రుల కంటే. 143

ఆ. అన్నమాట నమరు♦నట్టిడ వే రేవ, భండనంబ గాన ♦ గండు మిగులు
మాలఁ గాయుపనుల ♦ కగునీదుపౌరుషం, బెంత గలదో చూతు ♦ రెల్లవారు. 144

ఆ. మాయచేసి గెలువ ♦ మదినేయఁ జూడకు, మీ వెఱుంగుమాయ ♦ లెల్ల మేము
నెఱిఁగియుందు మనుచు ♦ నెంచుము నీశక్తి, తెలియనట్టివాఁడు ♦ గలుగఁ డెవఁడుం.

---

‡ మిడుకు=పరితపించు;

క.*అనమర్థుఁడ వగుసీకుఁ, బొనఁగెను బ్రఖ్యాతి పూర్వ♦పుణ్యవశమునఁ
బసిఁ గాచునీవు చేయం, గసిమసఁగెడుకార్య మేది ♦ గలుగునొ చెపుమా. 143

వ. అని దుర్యోధనుండు చెప్ప మనియె నని చెప్పిన విని మొగంబులు జేవురింపఁ
గ్రోధతామ్రాక్షులై కొలువునం గలమహీక్షీతు లెల్లరు నాసనంబులు విడిచి బాహు
విక్షేపంబు సేయుచు నొండొరుఁ బ్రతీక్షించుచుండి రవు డవాక్భీరుండై వృకోద
రుండు వేడినిట్టూర్పు నిగిడించుచుఁ గన్నుఁగవ నంగారకణంబు లొలుక నలుక
మొయి శ్రీకృష్ణుం దిలకించుటయు నతండు వానికింకరిపా టెఱిఁగి కైతవ్యం మని
నీ వన్నమాటలంజేసి నీరాజుదురభిప్రాయం బెఱుంగనయ్యె నయ్యనివేకి యున్నయట్ల
యఁగుం గావుత మని నీవు పోయి వానికిం జెప్ప మని చెప్పి యవ్వండరీకాక్షుండు
పాండవాగ్రజునానానంబునం జూడ్కి నిలిపి యుండ నులూకుండు వెండియు రాజ
మండలి వినుచుండఁ గృష్ణార్జునుల నధిక్షేపించి పలికె నవ్వలుకులకుఁ బార్థుండు
క్రుద్ధుండై ఫాలభాగసమ్మార్జనంబు సేయుచుండె భీమసేనసాకులసహదేవులును
ధృష్టద్యుమ్నధృష్టకేతు శిఖండిసాత్యకిపురోత్తమ్రచంద్రాపదేయాభిమన్యుపరిభృతులం
దఱును సాంద్రసున్యపరీతాంతరంగులై బాహాబాహి లప్పళించుచు దంతనిష్పీడనంబు
సేయుచు సెలవ్వలు నాకుచు మొగంబులు బిగించి మీఁదికిం దుముకఁ దమకించు
చుండి రాలోనం బ్రభంజనాత్మజుండు విజృంభించి కుటిలభ్రూకుటులు వడ నంగార
సదృక్షంబు లగునేత్రంబు లెఱయ బిగువునం బండ్లు పటపటం గొఱుకుచు హస్త
నిష్పీడనంబు సేయుచు రౌద్రమూర్తియై యిట్లనియె.

భీముడు లులూకున కుత్తరంబు లిచ్చుట.

తే. మూఢచిత్తుఁడ మీరాజు ♦ మూర్ఖుఁ డగుచుఁ, బీఱికిపందలఁ బ్రోత్సాహ♦పెట్టినట్లు
మమ్ము బెదరించుటకుఁ బోలెఁ ర మ్మటంచుఁ, గలనికిం బిల్చుఁ బెల్చునఁ ♦ గాఱు లఱచి.

వ. నీవు వోయి సర్వక్షితీశ్వరసమక్షంబునఁ గస్ప్రాష్మి లగుకర్ణశకునిసుయోధనాదులు
వినుచుండ దుర్యోధనునితో నామాటగాఁ జెప్ప మని యిట్లనియె. 146

కా. వంశక్షేమము గోరి సంధిఁ బొనరిం♦పం జిత్తము జేసి మ
ద్వంశశ్రేష్ఠుఁడు నిమిషాంత కనిచెఁ ♦ దా నార్హ్య సర్వ క్రియా
వంశద్రోహివి కాలమోదితుఁడవై ♦ దాసిం బెడంబాసి లో
నంశాతిం గొన కెక్కసక్కములకుఁ ♦ సంధిల్లి తండ్రండవై. 150

క. ఓటమిఁ గొని సంధికి నై, పాటుపడుమ నుండి రిట్లు ♦ పాండవు లనుచుఁ
బాటుపడఁ బడఁగొ ట్టీ,చూటలఁ గుందింతు వెఱుఁగ♦మా నీనడతల్. 151

* కసిమసఁగు = విజృంభించు, అతిశయించు.

ఉ. భండన మెల్లి గాఁగలదు ♦ బాహుబలాఢ్యుఁడ వైనసీవు నీ
తుండినమూఁకతో నెదుర ♦ నుండుము ధూర్తుల ధార్తరాష్ట్రులన్
ఖండిగఁ జేసి నాగదయుఁ ♦ బ్రీతి యొనర్చెదఁ బేర్చెదన్ ధరన్
గండరగండనై యశము ♦ గాంచెద మించెద రాజమండలిన్. 152

ఉ. వాసి దొరంగి భూధ్రములు ♦ వర్షిసినఁ గంధులు మేర మీఱినన్
జేసినబాస చెల్లునటు ♦ చేసెద నే నని దుస్ససేను నో
నేసి తదీయరక్తము ర♦హిం గొని క్రొవ్వెద నాగదాహతిం
జేసి తొడల్ తునిఁగి పడఁ ♦ జేయుదు నిన్నమహేంద్రు లడ్డినన్. 153

మత్తకోకిలము. ¶వాఁడు వీఁ డన నేల నామొఱఁ ♦ బడ్డవారల నెల్లరన్
బోడు గొట్టినయట్లు గొట్టుచుఁ ♦ బోరఁ గాకులు గ్రద్దలున్
గూడి మెక్కఁ గొనర్తు భీష్ముని ♦ గూడి యుండినమాత్రఁ మే
మీడఁబోదుమె పౌరుషం బగు♦నేని రమ్మని కెత్తుచున్. 154

వ. అని పలుకుచున్నంఁ గోపనరక్తలోచనుండై సహదేవుం డులూకుం దిలకించి
నామాటగా దుర్యోధనునితోడం జెప్పు మని యిట్లనియె. 155

ఆ. సీవు పుట్టి తండి♦ నిందపాల్ సేసితి, పుట్ట కున్నఁ బోరు ♦ పుట్ట దిట్లు
కారవాళి యెల్లఁ ♦ గడలేరుటకు నీవ, మూల మైతి వోరి ♦ మూర్ఖచిత్త. 156

మత్తకోకిలము. నీవు పుట్టినకోలెఁ దండ్రియు ♦ నీవయిం గలపోముడిన్
దోవ దప్పి పొనర్చు మా కెద ♦ ద్రోహముం దలపోయుచున్
నీవ కారణ మింతకు న్నిను ♦ నీతికిం బెడఁబాపుమ
ర్భవు సాబలుఁ బట్టి గిట్టఁగ ♦ భండనంబునఁ గొల్చెదన్. 157

వ. అని గర్వించిపలుకుచున్నంతఁ గుంతీనందనావరజుండు మందస్మితసుందరవదనారవిం
దుండై మరుగ్గనందనుం దిలకించి. 158

ఆ. నీతోడఁ బగగొన్నవార లమరా♦నీకఁబులఁ వీక్షణై
ఖ్యాతిం గాంచినవార లైన ననుర♦క్షోనాథు లైనం దను
ప్రీతిం బాసినవార కాఁ దలఁతు వీ♦రిం జెప్పఁగా నేల యీ
దూతుం డాడినమాట కింతకినుక♦ దూఁగాడఁగా నేటికిన్. 159

వ. అని పలికి ధృష్టద్యుమ్నాదియోధవరుల నవలోకించి. 160

¶ పోడు = చిన్నయడవి;

ఉ. వీఁటిరె ధా ర్తరాష్ట్రనవి ♦ వేకవచోరచనావిశేషముల్
తుంటి యై నను న్మతియుఁ ♦ దోయజనాభుఁడు దూలనాఁడె మీ
కంటికిఁ గెంపు గూర్చె నవి ♦ గావున నొన్నిటి కిద్ది చెప్పి య
న్నింటికి రేపు చెప్పెదను ♦ నే నని వానికి గాండివంబునన్. 161

వ. అనవుడు నం దుగ్ధవా రందఱు నవ్వీరశేఖరుం బ్రశంసించి రంత నతం డిట్లనియె. 162

క. దుర మని వెఱపించెద వో, పురుషాధమ మేము వెఱచి ♦ పోదుమె మా కా
దురమే పఁడుపు దాని కెమరునూచుచు నుంటి మనుచుఁ ♦ దోఁపదొ నీకున్. 163

చ. నిజభుజబదర్పముం గలిగి ♦ నే నని చెప్పఁగఁ జాలి శాత్రవ
ప్రజమును బోఁకిం బిలుచు ♦ వాఁడె మగం డన నొప్పుఁ గాని లాఁ
తిజనులచేతిలాపునఁ బ్ర ♦ తిష్ఠ గొనం గమకించువాఁడు బా
హుజుఁడును బూరుషుం డనఁగ ♦ నొప్పఁడు మానుఁ డనంగ నొప్పెదున్. 164

మ. పరవీర్యంబునఁ జేసి నే ననుము గ ♦ ర్వస్ఫూర్తి వర్తించునీ
కు రవంతేని పరాక్రమం బగుట గ ♦ న్గోఁబోదు లోకంబు బా
పురె యిట్టిండవు నీవ మా కనికిఁ బ ♦ ల్కుం దెల్కుమన్నాఁడ వో
కురువంశాధమ నిగ్గుమాలినినినుం ♦ గొండాడఁగా నుండెడిన్. 165

తే. వృద్ధు విఁ గోందిరీయుని ధనుఃశ్రేష్ఠవిమునిఁ, గుపితామహుఁ జంపుకోఁ ♦ గోరి యెల్ల
దడములకుఁ బడవాలుగా ♦ నిడికొని మను,ననిమొనం జంప నెంతు నెట్లొనరు నట్లు. 166

చ. ఎదిరిన నూరకుండు మని ♦ యొంచకు మాలమునందు జాలి నో
మొదల నదీతనూభవుని ♦ పొం గడఁగించి గురున్ వధించి నీ
యెద కగునూలెజాం దునిమి ♦ యేఁ డ్తెఱఁ జూపెద నేరణంబున
న్బిదవ వృకోదరుండు నిను ♦ నీయనుజన్ములఁ గూల నేసెదన్. 167

తే. మమ్ము సత్యప్రతిజ్ఞల ♦ మది నెఱింగి, నీవు చేసినతప్పుల ♦ కీవ కుండు
నట్టిఁ డగుమువు ప్రతియుం ♦ డగుదు వేని, వీఁగిపోవక పోరికై ♦ వెడలి రమ్ము.

చ. ‡ తెలివి యొకింత లేనియొఱ ♦ దేపురుగొట్టవు నీవు ద్రోణభీ
ష్ములు మమ్ముఁ బంపి నీకు దయ ♦ ముం గలిగింపు రటంచు నెంచి తో

‡ దేపురుగొట్టు = దీనుఁడు.

బలి బలి సీదురాకలెటు ♦ పక్వీము సొందునొ విందుగానిలే
లెలలెల వేగుపడతకును ♦ దెమ్మనికిం జతకూర్చి సైన్యముల్. 169

వ. పదంపడి వాసుదేవుం డలూకునిం జూచి నామాటగా సుయోధనునకుం జెప్ప
మని యిట్లనియె. 170

ము. అగుదెంచుక రణ మెల్లి నీవు పురుషుం ♦ డా దేసి చేవాడి చూ
పగ యత్నింపుము కత్తిగట్టి పెనగం ♦ బర్వండు కృష్ణుం డనిక్
దగ సారథ్య మొనర్పు నుండె నని చి♦త్తంబందు నిర్భీతివై
మొగియం బోకుము గిన్కఁ జూపితినయోఁ ♦ బోకారు నీలోకముల్. 171

తే. మాయమై నీవు మింటికిఁ బోయితేని, సాగరముల డాగితివే ర♦సాతలంబుఁ
బొచ్చితేనియు నీ వెల్లి ♦ చిచ్చుఱపిడు, గగుచు జిష్ణురథంబు ని ♦ న్నంటి వచ్చు.172

క. రజ్జులవాఁడే భీముఁడు, ముజ్జగము లెఱింగి తనదు♦భుజవిక్రమముల్
మజ్జా యని మెచ్చఁగ నీ♦ప్రజ్ఞ నిభ్రాతృర క్త♦పానము నేయన్. 173

వ. అంతఁ గాంతేయాగ్రజుం డలూకుం బిలిచి మీరాజుతో నామాటగాఁ జెప్ప
మని యిట్లనియె. 174

శా. పాపాత్ముండవు నీచవృత్తమున కొ♦ప్పన్నన్ను వంచించుచున్
నాపై పాపము మోప నోపి శిఖుల♦న్యాయంబు న్యాయంబునున్
రూపింపంగల దీజగంబు వినుమే♦రూపంబునం గాని నీ
నీపృథ్విం గలచీమ కైనఁ జెడు గూ♦హింపంగఁ బో నెప్పుడున్. 175

ఆ. దీనఁడైన కాఁపు ♦ మానసంబునఁ గుల,హీని కొల్ల కేను ♦ హానిఁ బుచ్చి
యడిగినాఁడ మాకు ♦ నైదూళ్ల ని మ్మని, యంతమాత్రి కొల్ల ♦ నైతి వీవు. 176

శ. నీకొనవు వాసుదేవుని, నీ కాహితవచన మెల్ల ♦ నెమ్మది కహితం
బై కానఁబడియె నంధికిఁ, గా కుంటివి పెక్కు లేల ♦ కలనికి దిగుమా. 177

వ. అనినంత నకులుం డలూకునిదిక్కు మొగంబై నామాటలు గొన్ని గల వవి మీదొ
రకు నేఁ జెప్పినట్లు చెప్ప మని యిట్లనియె. 178

తే. వింటి సీమాట లన్నియు ♦ వీను లలర, నీవు చెప్పినయ ట్లప్పన ♦ నేను జేయ
నున్నవాఁడన నీవు నీ ♦ తున్నవారుఁ, డధ్వ్యముగఁ బత్తు రిందు మా♦తప్ప లేదు.179

వ. అంత విరాటదుర్యోధనులును. 180

ఆ. బాంధవంబుకన్న ♦ బహులధర్మం బింకుఁ, గలదు గాన మేము ♦ గండు మిగిలి
వచ్చియున్నవార ♦ మిద్ధ నేఁ డెల్లి నీ,వాఁడి చెడఁగఁ జూడ ♦ వత్తు మందు. 181

వ. అనిన శిఖండియును. 182

ఉ. పుట్టితి నేను శాంతనవుఁ ♦ భోరున బూరువుఁ బోలెఁ గూల్చు నా
పుట్టువు సార్థకం బనుచు ♦ భూజకు లెన్నఁ బరాక్రమించెదన్
బట్టెను వట్టి యున్ననను ♦ బంధుజనావళితోడఁ గాంచి నీ
నోట్టు చలింప కుండెదవో ♦ యేన కనుంగొనుపాఁప నీ పటున్. 183

వ. అంత ధృష్టద్యుమ్నుండును. 184

చ. అనలసముద్భవుండ నగునట్టిఁడ నేను రణాంగణంబునన్
జనకుఁడయం బియంబుగను ♦ జావగురుం డెగటార్చి నీకు నీ
యనుజులకున్ సహాయులకు ♦ నందఱకున్ భయ మావహిల్లఁగా
నోనమితు నింకు నందుఁ గల♦మోఘులు నాడెస గాంచి యెంచఁగన్. 185

వ. అనంతరం బక్కొండేయాగ్రజుం డయినాకుం బహూకరించి వీరులారా మీరలు పుట్టయు నతం డెల్లవారి నామంత్రణంబు చేసి చనియె నపు డజాతశత్రుండు ధృష్టద్యుమ్నుం బిలిచి నేనల కెల్ల నెల్లి సంగ్రామం బని చాటం బుచ్చి సర్వసన్నాహసన్నద్ధుండ వై యుండు మని నియమించి కొలువు చాలించె నంత నప్పాంచాలరాజనందనుండు చాపాచార్యుం దలఁపడం గంటి నని నంతసించుచు నర్జునుండు కర్ణుని భీముండు దుర్యోధనుని ధృష్టకేతుండు శల్యుని నుత్తమౌజుండు కృపుని నకులుం డశ్వత్థామను శైబ్యుండు కృతవర్మను సాత్యకి సైంధవుని శిఖండి భీష్ముని సహదేవుండు శకునిని జేకితానుండు శలుని ద్రౌపదేయులు త్రిగర్తపతులను సౌభద్రుండు వృషసేనుని దక్కటివారు దక్కినవారినిం దాఁకునట్లు నియమించి సర్వసేనాధిపతి యగుతానుద్రోణాచార్యునిం దాఁకి నిర్ణయించుకొని మూఁకల నెల్ల మొల్లం బగుమొగ్గరంబు వన్ని సన్నద్ధుండ్ వై యుండ నంత నట నుండుండు పోయి వారు వారు చెప్పినవాక్యోపవాక్యంబు లెల్లం జెప్పిన విని దుర్యోధనుండు కర్ణశకునిదుశ్శాసనులం జూచి రేపక డన సంగ్రామం బని సర్వసైన్యంబుల కెతింగించి సకలసాధనంబులును సమకట్టుండని నియోగించిన వా రుత్సాహంబునం బొదలుచు రాజశాసనంబు నిర్వర్తించిరని చెప్పిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 186

రథాతిరథసంఖ్యానపర్వము.

సీ. గంగానుతునిఁ జంపఁగాఁ బ్రతిజ్ఞ జేసి, విజయుం డనెడుమాట ♦ వినినయంత
నానందనులు చెట్టనుచు యేమి చెప్ప మొనసంజయ నాతఁడి ♦ చచ్చినట్ల
యని నేఁ దలంచెద ♦ నంత వచ్చినమోదమట్లు గా కిట్లగు ♦ నాముసలికి

నుండని మ్మామాట ♦ లోలగంబున విని, కురుపితామహులు డెల్లు ♦ కుదిరియుండి తే, బలగముల కెల్ల నెడయయ్యె ♦ భారవాహులు, శగుటఁ దా నివ్విధంబుఁ ♦ నాదరించి విన నభిలషింతు నెఱిఁగింపు ♦ మనిన సూత, తనయుఁ డిట్లను ధృతరాష్ట్ర ♦ ధరణిపతికి.

శా.* కైతవ్యుం డటు చెప్పఁగా వినిమదిం ♦ గైకోక ముద్యోధనుం
బ్రీతిం గన్గొని కౌరవప్రవరుఁ డా ♦ర్తిం బాపుచుఁ సర్వలో
కాతీతప్రతిభానిధిఁ విబుధలో ♦కాధీశసేనాపతిఁ
జేతోపీఠిఁ దలంచి యిట్లను బలశ్రేణుల్ ప్రశంసింపఁగన్. 188

తే.† కైగ్గడిలంగ నేమిటికిఁ ♦ బేర్చుపడిన సైన్యముల సెల్లఁ దీర్చుగా
మొగ్గరములో ఘటింపఁగను ♦ ముంగలిగా నడిపింపఁ బెంపుమీఱ
డీగ్గక మోహరింపఁగను ♦ నేర్తురుఁ గాడుతు మాయ లెల్ల నే
నిగ్గెడువాఁడఁ గాను సుమ ♦ లేఁ డిఁక జాపుము నెత్తిపట్టుఁడా. 189

కం.* తమమూఁక కెల్ల గొనసెన, నామంగళము సేన చెప్ప ♦ నాయము గా దీ
నీమానసజ్వరము విను, మో మానవనాథ సిగ్గు ♦ నొప్పింపు నఁటన్. 190

వ. అనిన నుద్యోధనుం డత్యంతపరితూహలాయత్తచిత్తుఁడై పెరామయిం గాంచి యిట్లనియె. 191

క. దళవాయి వగుచు నీవుఁ, దమ్ములలోఁ జేరి యుప్పుమఁ ♦ దక్కిత్తఁగ వే
ల్పుల కైన నేను వెలుతును, కలమాట వినుము జయము ♦ గలిఁ చు నాకున్. 192

వ. అని మఱియు నోపితామహా నీవుఁ దుత్తారతమ్యం బెఱింగియున్నవాఁడవు కావున మనవారియందును వారివారియందునుం గలరథసంఖ్యయు మతిరథమహారథాదులయు విధం బేర్పరించి చెప్ప మనిన నతండిట్లనియె. 193

—●—◆— భీష్ముండు కౌరవబలాబల రథాతిరథులు నిర్ణయించుట. —◆—●—

క. కోటానఁగోట్లు రథములు, గోటానంగోట్లు రథులు ♦ గూడఁబడి రీ
మేటిరణంబున ముఖ్యుల, నేఁ టాఁతించుచు వినుము ♦ నోప్పడ వినుమా. 194

తే. అతిరథుఁడ వీవు నీతమ్ము ♦ లందఱు సమ, రథులు కృపునితో ద్రోణునితో ♦ రథరణపరీ
కారములు గజరణచమ ♦ త్కారములును, నేర్చి యస్త్రాస్త్రవేత్తలై ♦ మెచ్చి రవని. 195

మ. ధృతరాష్ట్రాత్మజు లెల్లఁ బాండవులపై ♦ ద్వేషించి తా రుంకువం
బితి లే కాలమునందుఁ బొందుకొని ధైర్యస్థైర్యయుతాత్ములై

---

* కైతవ్యుఁడు = కితవపుత్రుఁడు, ఉలూకుఁడు. కౌరవప్రవరుఁడు = భీష్ముఁడు.

† మోహరింపము = ఎదిరింపము. ఇస్సు = వెనుక కొంతగు. గొనసెన = మీశాగులమీఁదియొఱ; అనఁగా రక్షక మని యిట వళిప్రాయము.

ప్రతిపక్షధ్వజినీసహస్రములు కుప్పల్ తిప్ప లై కూలున
ట్లతిలేజబున నిల్వరింపఁ గల రా ♦ నా నాఁగఁ బొంచాలురన్. 196

తే. నను నేన చెప్పికొనఁ జాలను నీ వెఱుఁగుదువు నాకొలఁది యంతయు నే
ననిమొన నరులం దతిగెదఁ, దనివి సనం బొందనుతులు ♦ తల్లడ మందన్. 197

సీ. ¶కృతహస్తులకు మేటి ♦కృతవర్మ యతిరథుం, డతఁ డర్థసిద్ధి నీ ♦ కాచరించు
శల్యుం డతిరథుండు ♦ శౌరిపైఁ గలహించు, వాఁ డల్లుర న్వీడ♦నాడి వచ్చె
భూరిశ్రవసుఁడు ప్ర♦భూతవీర్యుం డతిరథుఁడు నీపీఁతికొ ♦ వ్రాలుచుండు
నని జయద్రథుఁడు మ♦హారథుం డీవఁబోఁ, దరి నోర్వఁ దపియించి ♦ వరము వడసి

తే. సమరథుఁడు కాంభోజభూ♦జాని వాని, పాల రథబృందములు వేలు ♦ వ్రాలుచుండు
నతిరథుఁడు నీలుఁ డాలసు♦నందుఁ దేజుఁ, గలఁడు సహదేవుపైఁ బగఁ ♦ గలిగియుండు.

వ. అవంతిదేశాధీశు లగువిందానువిందు లిద్దఱు నర్ధరథులు వా రొండొరుం బెడఁబా
యక సాంపరాయగంబునం బ్రవర్తింతురు త్రిగర్తపతు లేవ్వురు సోదరులును మహార
థులు వారు గోగ్రహంబునాఁటిపగం బాటించి పాండవుల గీటడంపం దలంతురు
వారిపరాక్రమం బనకొంబు నీవుత్రుంచు లక్ష్మణుండును మొగ్గాసనవుత్రుంచును
సమరథులు వారు మి మ్మెల్ల మిగిలి పోరంగల రాదండధారుం డేకరథుండు కోసలే
శ్వరుం డగుబృహద్బలుండు సమరథుండు. 199

తే. కాక్షికేయునిఁ బోలిన ♦మనభుజుండు, కృపుఁ డతిరథోత్తముం డగ్ని ♦ కెత్తు వచ్చి
నీకుఁ గాఁ బ్రాణముల నేని ♦ కైకొనండు, పెనఁకువల లావు గలఁ డరి♦భీకరుండు.

శ. సీమామనుబలవుత్రుఁడ, సామాన్యపరాక్రముండు ♦ సమరథుఁ డతఁ డెం
తే మూఁకతోడఁ గొంతే, యూమేయబలాళిఁ గూల్చు ♦ నతిరథనమునన్. 201

మ. నీకిలుకాఁ డ్రిందఱుకొన్న మిన్న యనుచుఁ ♦ విఖ్యాతికై యస్త్రశ
స్త్రలసత్తేజమునం గీటి కెన మై ♦ సర్వప్రపంచంబుఁ జూ
పులఁ గాల్పం దగుద్రోణపుత్రుఁడు లయాగ్నిం బోలు నా వానికిఁ §
గలుగుం బ్రాణభయంబు తద్రథికతం ♦ గా దేర్పడుం జెప్పఁగన్. 202

ఉ. రౌడువీళ్లలోన ♦ నుండ రాతనిఁ బోలి, చఱచి కొండ పిండి ♦ నలుపఁ జాలు
వేల్పు లైన వాని ♦ విని పిచ్చలింతురు, కాలకాలుఁ డనఁగఁ ♦ గాలు నాజి. 203

¶ ఈడఁబోవు = వెనుదీయు;

§ ఇందు ద్రోణపుత్రుఁడు లయాగ్నివంటివాఁడ కాని వానికిఁ బ్రాణభయము కలదు గావున వాని రథికత్వము చెప్పఁ బలనుపడకుండు నని యొఱుంగునది.

సీ. అతిరథోత్తములకు ♦ నగ్రగణ్యుఁడు ధను,ర్ధరుల కెల్ల గురుండు ♦ రణవిదుండు
వృద్ధయ్య యువకున ♦ ట్లసిద్ధ కేజంబునఁ, బ్రబలి పాండవసేన ♦ బడలువఱుచు
దేవదానవు లొక్క-♦ కీఱుపఁ బై నెత్తి, వచ్చిన వెసుదీయఁ ♦ డెచ్చి వెసఁగఁ
బొంచాలబలములఁ♦ పాలింటిమృత్యు వై, సీకుఁ బ్రియుం బగు♦వీక నుండుఁ

తే, గాని పుత్రునికన్న నా♦ఘనభుజుండు, ఘనతరప్రీతి నగ్గునఁ ♦ గాంచుఁ గాన
వాని నోనేయఁ డెప్పుడు ♦ ప్రాణములకు, నెఱవఁ డాబోడబుద్ధిసొమ్ము ♦ విక్రమంబుఁ.

వ. ‡మతియు నాకర్ణింపు మప్పారవుండు సుహోత్రుండు కఱెన్నిలోలే బొంచాలురం గాల్చిపుచ్చు బృహద్బలుం డగునత్యుత్సాహసుండు సంసర్గుఁడు కర్ణపుత్రుం డగుప్రమతి నుండు మహోరస్కుండు జలసంధుం డేకరథుం డతిరథుఁ గజయుద్ధంబున నైపుణ్యం బగ ణ్యంబు బాహ్లీకుం డతిరథుం డతలపుత్రుం డగుసోమదత్తుండు నతిరథుండు రాజ్ఞ సేంద్రుం డైనయలంబసుండు మహోరస్కుండు రణంబున నెన్నిజోలి మాయలం బన్న నేర్చు బ్రాగ్జ్యోతిషాధిపతి యగుభగదత్తుండు సమర్థుం డతం డైనావణారూ ఢుం డైనదేవేంద్రుం బోలి గజాహ్వాసుండై శాత్రవులం జక్కాడు గాంధారాధీశు లగునచలవృషకు లిర్వురును సమర్థులు సమరకర్కశులై శత్రువిశ్వాసనోపాయు లెఱింగి నీ కుత్సాహం బాపాదింతురు. 205

గాంగేయుండు కర్ణుఁ డర్ధరథుం డనిన నర్థంబు గ్రహించుట.

సీ. నీ కేమగడయు మం♦త్రియుఁ జెలికాఁడును, బంధు వై గౌరవ♦పాత్రుఁ డైన
కర్ణుఁ డెల్లప్పుడుఁ ♦ గయ్యంబునకుఁ గాలు,ద్రవ్వుచు నుండెడు♦రజ్జులాఁడు
పుట్టుకతో నైన♦బొందళంబును గుండ,లములు వోయినకార♦ణమునఁ జేసి
విగతవీర్యుం డయ్యె ♦ భృగురామునొసఁగు,వలన దివ్యాస్త్రములు ♦ దెలివి దప్పి

తే, విప్రశాపము సుతీయెండు ♦ వెలయ నెయ్యె, బూని సన్ధించు డుఁ ♦ దగునితండు
భండనంబున నెదు రొడ్డి♦ఫాల్గునునకుఁ, బ్రాణమును మోనమును గోలు♦పడు నిజంబు.

వ. అనిన నాచార్యుం డిట్లనియె. 207

అ. ఇది యథార్థ మిం దో♦కింత యేనియు మిథ్య, లేనిపూట నిజము ♦ మానవేంద్రీ
కర్ణుఁ డేమఱిల్లుఁ ♦ గినికరంబును గలఁ, డగుటఁ జెప్పనొప్పఁ ♦ డర్థిఁ దొడఁ. 208

వ. అనిన రాధేయుండు క్రోధావిధేయుండై కను వెట్టిచేసినాని గాంచేయుదిక్కు మొ గంబై యిట్లనియె. 209

ఉ. నోటికి వచ్చిన ట్లిపుడు ♦ నొవ్వఁగ నాడితి నన్ను దీని కే
నేటికి నూరకుండితినొ ♦ యీవ యెఱుంగుము రాజకార్యముల్

‡ మతము=ఎండిపోవ.

మేటిగఁ జేసి యోరిమిని ♦ మేకొని యుండినమాత్ర నాభుజా
పాటవ మీగిపోయె ననిఁ ♦ పల్కఁగ వచ్చునె నీకు దుర్మతీ. 210

తే. కురుకులాహితుఁడవు నీవు ♦ కురువిభుఁడు,కలఁతపడి యొండుగతి గాఁగఁ ♦ బలికి తిట్లు
తెలిసి పలుకవు ముదిమిమైఁ ♦ దెలివి తప్పి,యుఁటి వర్ధర్ధుం డన ♦ నొప్ప నిన్ను.

ము. అని దుర్యోధనుఁ జూచి యి ట్లనియె దు♦ష్టాత్ముండు ని న్నిట్టు వం
చన సేయం గమకించుఁ గిం చితని ని♦చ్చం ద్రోచివుచ్చంగ నొఁ
ప్పను దేజోవధ మాచరించి బలము ♦ బో కార్చునల్పజ్ఞుఁ డీ
తనికిఁ యోధులతారతమ్య మెఱఁదం ♦ దర్కింపఁగా శక్యమే. 212

చ. ముదుకఁ డితండు వోయిన న♦మోఘపరాక్రమ మేర్పడంగ నే
గదనము పూని పాండవుల♦గం డడఁగించెద నెల్లమూఁకలుం
జిదురుపలై పడం బుడమిఁ ♦ జిందఱవందఱ చేసివుచ్చెదఁ
వదలుము నందియం బెఱఁద ♦ వంశవిభూషణ భాష లేటికిఁ. 213

క.కడిమిఁ నే నొకరుండన, మడియించెదువాఁడ నగుము ♦ మనకొత్తఱివుల
బడవా లస మందెము ననిఁ, విడిచితిఁ గద తోడుపాటు ♦ వెడఁ గీతనికిఁ. 214

కాంతకవుండు గర్ణుం జెందనాడుట.

వ. అనుచున్నంత శాంతనవుం డావైకర్తనుం గాంచి యి ట్లనియె. 215

తే. పెద్దభారంబు నాతలఁ ♦ బెట్టె నీసు,యోధనుం డిద్ధు భేద మొం♦దొరుల కైనఁ
జెడును గార్య మటంచు నే ♦ విడినకతన, బ్రబికితివి నీవు కాకున్న ♦ బ్రబుకఁ గలవె.

చ. ముదునలివాఁడ వంటి నను ♦ మూర్ఖుఁడ వై భుజవిక్రమంబుఁ
బొదలెనుమేటి వీ పయినఁ ♦ బోర నెమర్కొ నను మెట్టు లుండునో
తుది మొద లే మెఱుంగుదువు ♦ దుర్మతి! నీసుతు వైనభాగ్యపుం
డెదిరి పరాజయంబుఁ గొన ♦ నీ వొకమానిసివే తలంపఁగఁ. 217

శ. తనుఁ దాన మెచ్చుకొనియెడు,మనుజుఁడు డగ్గుఁగాఁకు గాన ♦మాన్యుఁడు లెవు డ
ట్లౌనరింపఁ దలఁప రోరీ, మనుజాధిప నిన్ను నమ్మి ♦ మహిపతి చెడియెఁ. 218

ఈ. ఏ నని కొట్టుకొంచు నివు ♦ డింతకుఁ దెచ్చిరి వెంత తెత్తువో
కాని సరుఁ జయింతు ననిఁ ♦ గాదె వచింతువు వచ్చె నాల మే
దీ నెఱకాఁడవై యలని ♦ దీకొనఁ మవ్వలఁ జూతు రందఱుఁ
నీనెఱి నీవపరాక్రమము ♦ నీభుజగర్వము నీపరిభావముఁ. 219

శ్లో చడవాలు=నేనాని;

వ. అని కోపాటోపోద్దీపితమానసుండై మండిపడి పలుకుచుండ వినయం బభినయించుచు
సుయోధనుండు సురనదీసూనుడైన మొగంబై యిట్లనియె. 220

శా. ‡గంగానందన నన్నుఁ జూచి నయినం ♦ గా రాదె మీ రిర్వు రీ
భంగిఁ భేదము పుట్ట నాడుకొనుటల్ ♦ భావ్యంబె భావింప ను
త్తుంగగ్రామమహోలె భార మగుచుం ♦ దోలెందెఁ గార్యంబు న
ర్వాంగం బొక్కటి యై వహింప నగుఁ గా ♦ కొనయ్య యీచందముల్. 221

వ. అని ప్రార్థించి ప్రసన్నుం జేసికొని పాండవబలంబులం గలవారితారతమ్యంబులును
వినువాఁడై విన్నవించిన నతం డతని కిట్లనియె. 222

తే. ఇత్త పాండవబలమున ♦ వాసిగలుగు, వారలబలాబలంబుల ♦ నారయుమతి
యయ్యెనేనియుఁ జెప్పెద ♦ నాలకింపు, మతిశ్రమహాధాముల ♦ నవహితగతి. 223

ఈ మ్రాండు పాండవబలంబుం గలయుగిరథాదులఁ జెప్పుటకు ఉపక్రమించుట

క. అతిరథుఁడు పాండవాగ్రజుఁ, డతులితవిక్రముఁడు సమరఁ♦డుం దర్మి యనం
బ్రతిపక్షయోధవీరుల, మితి లే కడఁగించి మించు ♦ మీఁతిన చేర్కిన్. 224

క. ఎనమండ్రనుహార్యులకు, నెన నాగాయుతబలుం డ♦హీనగదాయు
ద్ధనిపుణుఁ డనిలజు నరివ,చ్చినయోధుం డిందు లేఁడు ♦ చెప్పఁగఁ జెల్లున్. 225

క. మాద్రీనందను లిద్దఱు, మాద్రికి మీఁతిపరాక్ర♦మము గల వాఁడిన్
రుద్రునకు సీదు వచ్చెద, రద్రులు ధైర్యమున సము♦ద్రాగ్రిణు లెన్నన్. 226

వ. ఆపాండునందను ♦ లండఱును దపస్వు, లై బ్రహ్మచారులై ♦ యలరుచుండ్రు
సింహనాదహసనులు ♦ సింహపరాక్రములు, మార్తురకు నశేషు♦మూస్త్ర లక్ష
ణాతు లావీరుల♦చేతివిం ట్లెక్కిడ, నైన నేరరు వార ♦ లధికబలులు
రాజన్యమహోగ్ర♦రమునాటినుండియు, నీ వెఱుంగుదు వారి♦చేఁ యెల్ల

వ. నీవు వారిఁ జేసిన ♦ యెగ్గు లెల్ల, నుల్లమం దిడికొని మిమ్ముఁ ♦ దెల్లనేయ
నెంచి లయకాలరుద్రుల ♦ మించి రౌద్ర, మునఁ జరించిన రెదిరింప ♦ మనకు నరిది.

ఉ. ఇట్టికొలందివాఁడు దివి♦జేంద్రతనూజుఁ డనంగ శక్యమే
పుట్టినవారిలోన మఱి ♦ పుట్టఁగ నుండినవారిలోన నా
జెట్టిని బోలువాఁ డొకఁడు ♦ చెప్పఁగ రాఁడు జగత్త్రయంబునన్
గట్టిగఁ జెప్పుచుంటి లయ♦కాలుఁ డతం డగు నీదుసేనకున్. 228

క. కృష్ణుఁడు నెప్పుడిష్ణుఁడు, జిష్ణునకు సహాయుఁ డైనఁ ♦ జిర్వమొనఁ రో
చిష్ణు వయి నిలువఁ జాలిన,నిష్ణాతుఁడు లేనిమాట ♦ నిక్కము బగిలిన్. 229

‡ లోతెంచెఁ = వచ్చె; § నిష్ణాతుఁడు = నేర్పరి;

మ.†రథికుం డగ్గునుఁ డెల్లలోకముల సంహరింపఁ జాల్చక్రి సా
రథి గాండీవము విల్లు నస్త్రములు రాఁ ద్రభ్రాహ్మ్యయామ్యాదు లా
రథరథ్యంబులు దివ్యముల్ కొరఁతు లుగ్రింపన్యశాతాంబక
పృథితాక్షయ్యము లట్టిచోదు నెదిరింపం జాలునే శూలియున్. 230

మ.‡తనపై సారథిపై రథాశ్వములపైఁ ♦ దన్నేనపై గాలిపోఁ
కును రానీయ కనీకముం జలిపి లోఁకు ల్మెచ్చ శత్రువ్రజం
బును నుగ్గాడును గాలకేయదనుజవ్యూహంబు లవ్వాని మా
ర్కొని కాలాతిథు లౌట నీ వెఱుఁగ వోఁకో ధార్తరాష్ట్రాగ్రజా. 231

తే. గాఢుతోడ్పాటునం బేర్చు♦కారుచిచ్చు
పగిదిఁ గృష్ణునితోడ్పాటు♦నలనఁ బేర్చు
నతని మార్కొన నేనుఁ జా♦పార్యుఁ డైనఁ
జాలుదుమొ లేదొ యని నాకు ♦ సంశయంబు. 232

క. అని పలుకుచున్నసమయం,బునఁ గొలువుర నున్నవీర♦పురుషనకేణ్యుల్
మనముల నిశ్చేదించుచుఁ, దనువులపై నాన విడిరి ♦ తద్దయు భీతిన్. 233

